రఘువంశము.

మహాకవి కాళిదాసప్రణీతము.

వేదము - వేంకటరాయశాస్త్రిచే

మల్లినాథవ్యాఖ్యతోను

తెనుఁగునఁ బ్రతిపదార్థతాత్పర్యాదులతోను

చెన్నపురిలో

స్వకీయ

జ్యోతిష్మతీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

All Rights Reserved.

1911.

[Price Rs. 2

University of Hyderabad
LIBRARY
Acc. No. 29415
Dated 17-9-87
Hyderabad - 500 134.

T
891.21
K12R

శ్లో.		పుట.
అకార్యచిన్తా	...	302
అతిప్రబన్ధ	...	160
అతోఽయమర్థః	...	154
అథనయన	...	114
అథప్రజానా	...	62
అథప్రదోషే	...	60
అథప్రభాతే	...	257
అథయాన్తాగ	...	37
అథవాకృత	...	4
అథవిధిమున	...	276
అథసపిపయా	...	168
అథస్తుతే	...	281
అథాఙ్గదాక్లిష్ట	...	312
అథాఙ్గరాజా	...	296
అథాధర్వ	...	41
అథాధిశిశ్య	...	241
అథాన్ధకారం	...	94
అథాభ్యర్చ్య	...	25
అథాస్యగోదాన	...	142
అథేప్సితంభర్తు	...	116
అథేశ్వరేణ	...	248
అథైకధేనోరప	...	96
అథోపనీతం	...	138
అథోపరిష్టా	...	251
అథోరగాఖ్యస్య	...	316
అథోష్ట్రివామీ	...	243
అదూరవర్తినీం	...	56
అధ్యాస్యచామ్భః	...	810
అనప్రమాణాం	...	190
అనాకృష్టస్య	...	18
అనేనచేదిచ్ఛసి	...	292
అనేన పర్యాస	...	295
అనేన పాణౌ	...	319
అనేనయూనా	...	300
అనేనసాకం	...	315
అన్యేద్యురాత్మా	...	80
అపనీతశిర	...	206
అపిప్రసన్నేన	...	228
అప్యగ్రణీర్మన్త్రి	...	223
అభ్యభూయత	...	202
అభ్యుత్థితాగ్ని	...	37
అముం సహానేన	...	137
అముంపురః	...	87
అమోచ్యమశ్వం	...	165
అరిష్టశయ్యాం	...	127
అలంమహీపాల	...	85
అలంహ్రియా	...	261
అవకాశంకిలో	...	208
అవజానాసి	...	51
అవాకిరన్	...	186
అవన్తినాథోఽయ	...	298
అసఙ్గమద్రి	...	163
అసహ్యపీడం	...	48
అసహ్యవిక్రమః	...	199
అసౌకుమారః	...	329
అసౌమహాకాళ	...	299

శ్లో.		పుట.
అసౌమహేన్ద్రాద్రి	...	312
అసౌశరణ్యః	...	290
అస్యప్రయాణేషు	...	298
అస్యాఙ్కలక్ష్మీః	...	305
అస్త్రంహరా	...	318
ఆకారసదృశ	...	12
ఆకీర్ణమృషి	...	35
ఆకుఞ్చితాగ్రా	...	286
ఆతపాత్యయ	...	36
ఆధారబన్ధ	...	225
ఆపాదపద్మ	...	191
ఆపీనభారో	...	74
ఆనోదధనే కృష్ట	...	304
ఆరూఢమద్రీన్	...	328
ఆశాస్యమన్యత్	...	245
ఆస్వాదవద్భిః	...	65
ఇక్షుచ్ఛాయ	...	181
ఇక్ష్వాకువంశ	...	259
ఇక్ష్వాకువంశ్యః	...	324
ఇతిక్షితీశో	...	167
ఇతిజిత్వా	...	218
ఇతిప్రగల్భం	...	90
ఇతిప్రగల్భం రఘు	...	152
ఇతివాదిన	...	54
ఇతివిజ్ఞాపితో	...	49
ఇతివిరచిత	...	275
ఇత్థంక్షితీశేన	...	108
ఇత్థంద్విజేన	...	237
ఇత్థంప్రయుజ్యా	...	245
ఇత్థంవ్రతం	...	79
ఇత్యర్ఘ్యపాత్రా	...	229

శ్లో.		పు
ఇత్యాప్రసాదా	...	
ఇన్దీవరశ్యామ	...	3
ఈప్సితంతద	...	
ఉత్తిష్ఠవత్స	...	1
ఉపపన్నం	...	
ఉపాత్తవిద్యం	...	2
ఉపేత్యసాద్రో	...	1
ఉమావృషాఙ్క	...	1
ఉవాచధాత్ర్యా	...	1
ఏకాతపత్రం	...	
ఏతావదుక్త్వా	...	
ఏతావదుక్త్వాప్రతి	...	2
ఏవంతయోక్తే	...	2
ఏవంతయోర	...	2
ఐరావణాస్ఫా	...	3
కణ్డూయమానేన	...	
కథన్నుశక్యోను	...	1
కళత్రవన్తమా	...	
కశ్చిత్కరాభ్యా	...	2
కశ్చిద్యథాభాగ	...	2
కాఽప్యభిఖ్యా	...	
కామంకర్ణాన్త	...	1
కామంనృపాః	...	2
కామరూపేశ్వర	...	2
కామ్భోజాస్సమ	...	2
కాయేనవాచా	...	2
కింతువధ్వాం	...	
కిమత్రచిత్రం	...	24
కిమప్యహింస్యః	...	1
కుమారభృత్యా	...	12
కులేనకాన్త్యా	...	32

శ్లో.		పుట.
కుశేశయాతా	...	288
కైలాసగౌరం	...	86
క్రమేణనిస్తీర్య	...	121
క్రియానిమిత్తేష్వ	...	226
క్రియాప్రబన్ధా	...	291
క్వసూర్య	...	3
క్షతాత్కిలత్రా	...	99
ఖర్జూరీస్కన్ధ	...	202
గురోస్సదారస్య	...	77
గుర్వర్థమర్థీ	...	238
గృహీతప్రతి	...	195
గ్రహైస్తతః	...	125
గ్రామేష్వాత్త	...	32
చకమ్పేతీక్ష్ణ	...	216
ఛాయామణ్డల	...	172
జగాదచైనా	...	294
జనస్యసాకేత	...	242
జనాయశుద్ధాన్త	...	128
జహారచాన్యేన	...	159
జాతఃకులే	...	326
జుగోపాత్మాన	...	16
జ్ఞానేమౌనం	...	17
జ్యాఘాతరేఖే	...	818
జ్యాబన్ధనిష్పన్ద	...	303
తంకర్ణభూషణ	...	266
తంతస్థివాంసం	...	263
తంప్రాప్యసర్వా	...	322
తంభూపతిర్భా	...	242
తంవిస్మితం	...	105
తంవేధావిద	...	22
తంశ్లాఘ్య	...	249
తంసన్తః	...	9
తతఃపరంతేన	...	147
తతఃపరందు	...	297
తతఃప్రకోష్ఠే	...	161
తతఃప్రజానా	...	147
తతఃప్రతస్థే	...	207
తతః ప్రహస్యా	...	155
తతస్సమానీయ	..	107
తతస్సునన్దా	...	330
తతోగారిగురుం	...	210
తతోనిషఙ్గా	...	164
తతోనృపాణాం	...	289
తతోమృగేన్ద్రస్య	...	82
తతోయథావ	...	234
తతోవేలాతటే	...	195
తత్త్రమ్యాభి	...	34
తత్రజన్యం	...	213
తత్రస్వయంవర	...	265
తత్రహూణా	...	208
తత్రాక్షోభ్యం	...	215
తథాపిశస్త్ర	...	163
తథాగతాయాం	...	331
తథేతికామం	...	166
తథేతిగాం	...	103
తథేతిప్రతిజగ్రా	...	59
తథేతితస్యా	...	239
తథేత్యుపస్పృశ్య	...	262
తదఙ్గనిష్యన్ద	...	148
తదఙ్గమగ్ర్యం	...	151
తదన్యతస్తావ	...	233
తదన్వయేశుద్ధి	...	100

శ్లో.		పుట.
తపానసంమృత్యుసరద్ధి	...	118
తదాప్రభృత్యేవ	...	88
తదీయమాక్రన్దిత	...	81
తద్రక్షకల్యాణ	...	97
తమబ్జమారో	...	136
తమధ్వరేవిశ్వ	...	221
తమభ్యనన్దత్	...	167
తమాశ్రయిత్వా	...	222
తమాతిథ్యక్రియా	...	40
తమాపతన్తం	...	256
తమార్యగృహ్యం	...	85
తమాహితౌత్సుక్య	..	112
తమీశః కామ	...	217
తయాస్రజా	...	333
తయాహీనం	...	47
తయోరుపాన్త	...	159
తయోర్జగృహ	..	39
తద్వల్గునా	..	269
తనమస్త్రిక్రృశో	...	42
తవార్హతో	...	228
తస్మాన్ముచ్యే	...	48
తస్మిన్క్షణే	...	104
తస్మిన్నభిద్యోతి	...	300
తస్మిన్ సమావే	...	323
తస్మిన్విధానాతి	...	283
తస్మై సభ్యాః	...	38
తస్మై సమ్యగ్	...	184
తస్యదాక్షిణ్య	...	23
తస్యసంవృత	...	15
తస్యాం రఘోః	...	322
తస్యాఃఖురన్యాస	...	63
తస్యాధికార	...	264
తస్యానీకైర్వి	...	200
తస్యాన్వయే	...	303
తస్యాఃప్రసన్నేన్దు	...	109
తస్యాఃప్రకామం	...	306
తస్యామాత్మాను	...	24
తస్యాలమేషా	...	89
తస్యైకనాగస్య	...	254
తస్యోత్సృష్టనివా	...	213
తస్యోపకార్యా	...	250
తాంసైవవేత్రగ్ర	...	293
తాందేవతాపిత్ర	...	72
తాంపుణ్యదర్శ	...	56
తాంప్రత్యభివ్యక్త	...	284
తామగ్రతస్తామరసా	...	301
తామన్తికన్యస్త	...	78
తామ్బూలీనాందళై	...	194
తామ్బూలవల్లీ	...	319
తామ్రపర్ణీసమేత	...	199
తామ్రోదరేషు	...	270
తాసుశ్రియారా	...	279
తేరేఖాధ్వజకల	...	220
తేషాంసదశ్వభూ	...	209
తేషాంమహార్హాసన	...	280
త్యాగాయసంభృతా	...	7
త్యాజితైఃఫల	...	189
త్రస్తేనతార్క్ష్యాత్	...	309
త్రిలోకనాథేన	...	151
త్వచంసమేధ్యాం	...	140
త్వమేవంచిన్త్య	..	44
దివేషుగచ్ఛత్సు	...	121

శ్లో.		పుట.
దిలీపసూనోః	...	157
దిలీపానన్తరం	...	170
దిశంమరుత్వానివ	...	118
దిశఃప్రసేదుః	...	127
దిశిమన్దాయతే	...	198
దీర్ఘేష్వమీ	...	273
దుదోహగాం	...	20
ద్విషాంవిషహ్య	...	194
ద్వేష్యోఽపిసమ్మతః	...	21
ధనుర్భృతోఽప్యస్య	...	69
ధర్మలోపభయా	...	50
ధియఃసమగ్రైః	...	139
నకిలానుయయుః	...	20
నప్రసేహేసరుద్ధా	...	216
నమేహ్రియాశంస	...	119
నయవిద్భిర్నవే	...	175
నరేన్ద్రమూలా	...	144
నసంయతస్తస్య	...	131
నిద్రావశేనభవతా	...	268
నిధానగర్భామివ	...	122
నియుజ్యతం	...	146
నిర్దిష్టాంకుల	...	61
నిర్బన్ధసంజాత	...	236
నిర్వర్త్యతేయై	...	225
నిర్వృష్టలఘుభి	...	178
నివర్త్యరాజా	...	63
నివాతపద్మ	...	129
నివేశ్యవామం	...	287
నిశమ్యదేవాను	...	98
నిశ్శ్వాసబాష్పాలిత	...	252
నిసర్గభిన్నాస్పద	...	295
నీపాన్వయః	...	307
నీవారపాకాది	...	227
నూనంమత్తః	...	45
నృపంతమావర్త	...	311
నేత్రవ్రజాః	...	281
పఞ్చానామపి	...	176
పరస్పరాక్షి	...	29
పరస్పరేణవిజ్ఞా	...	215
పరార్ధ్యవర్ణాస్త	...	279
పరికల్పితసాన్ని	...	178
పవనస్యానుకూల	...	31
పాణ్డ్యోఽయమంసా	...	317
పారసీకాంస్తతో	...	204
పితుఃప్రయత్నాత్	...	133
పుణ్డరీకాతప	...	179
పుత్రోరఘుస్తస్య	...	327
పురన్దరశ్రీః	...	113
పురస్కృతావర్త్మని	...	75
పురాశక్రము	...	50
పురుషాయుష	...	43
పురుహూత	...	171
పురోపకణ్ఠోప	...	282
పృక్తస్తుషారైర్గిరి	...	71
పౌరస్త్యానేవమా	...	190
ప్రజానామేవ	...	14
ప్రజానాంవినయా	...	18
ప్రతాపోఽగ్రేతతః	...	187
ప్రతిజగ్రాహ	...	193
ప్రత్యబ్రవీచ్చైన	...	91
ప్రదక్షిణీకృత్య	...	76
ప్రదక్షిణీకృత్యహుతం	...	111
ప్రముదితవరపక్ష	..	334

శ్లో.	పుట.
ప్రలోభితాప్యా ...	315
ప్రవేశ్యచైనంపుర ...	264
ప్రసవైస్సప్తపర్ణా ...	183
ప్రససాదోదయా ...	182
ప్రసాదసుముఖే ...	180
ప్రస్థితాయాంప్ర ...	57
ప్రాతః ప్రయాణాభి ...	241
ప్రాతర్యథోక్త ...	110
ప్రియానురాగస్య ...	123
బలైరధ్యుషితా ...	197
బాహుప్రతిష్టమ్భ ...	84
బ్రాహ్మేముహూర్తే ...	246
భక్తిః ప్రతీక్ష్యేషు ...	231
భక్త్యాగురౌ ...	106
భయోత్సృష్ట ...	201
భల్లాపవర్జితై ...	206
భవతివిరళభ ...	274
భవానపీదం ...	101
భీమకాన్తైర్నృపగుణై ...	12
భువంకోష్ణేన ...	55
భూతానుకమ్పా ...	95
భూర్జేషుమర్మరీ ...	211
భోగివేష్టనమార్గేషు ...	198
మఖాంశభాజాం ...	150
మతఙ్గశాపాద ...	258
మత్తేభరదనో ...	203
మత్పరందుర్లభం ...	46
మదోదగ్రాః ...	182
మనుప్రభృతి ...	173
మనుష్యవాహ్యం ...	288
మనోభిరామాః ...	27
మన్దః కవి ...	4
మన్దోత్కణ్ఠాః ...	175
మరుత్ప్రయుక్తా ...	68
మరుపృష్ఠాన్యు ...	188
మహేన్ద్రమాస్థాయ ...	325
మహోక్షతాం ...	141
మాన్యస్సమే ...	92
మాభూదాశ్రమ ...	26
మురళామారు ...	201
యథాప్రహ్లాద ...	176
యథావిధి ...	6
యథాసవృత్తా ...	165
యదాత్థరాజన్య ...	152
యమాత్మనః ...	314
యవనీముఖ ...	204
యస్మిన్మహీం ...	327
యస్యాత్మగేహే ...	308
యస్యావరోధ ...	308
యావత్ప్రతాప ...	271
యువాయుగ ...	143
రఘుర్భృశం ...	162
రఘూణామన్వ ...	8
రఘోరవష్టమ్భ ...	156
రజఃకణైః ...	55
రజోభిస్స్యన్ద ...	187
రతేర్గృహీతా ...	277
రథాఙ్గనామ్నో ...	134
రాత్రిర్గతా ...	267
రూపంతదోజ ...	247
రేఖామాత్ర ...	18
లతాప్రతానో ...	67

శ్లో.		పుట.
లబ్ధప్రశమన	...	177
లలాటోదయ	...	54
లోకాన్తర	...	47
వర్గానుత్థాయ	...	191
వత్సస్యహోమా	...	108
వత్సోత్సుకాఽపి	...	77
వధూర్భక్తి	...	58
వనాన్తరాదుపా	...	35
వన్యవృత్తిరిమాం	...	57
వసిష్ఠధేనో	...	74
వసిష్ఠమన్త్రో	...	240
వాగర్థావివ	...	2
వామేతరస్తస్య	...	83
వార్షికంసంజహా	...	179
విధేఃసాయన్త	...	39
వినయాన్తేస్మ	...	207
వినీతాధ్వశ్రమా	...	208
విన్ధ్యస్యసంస్తమ్భ	...	317
విభావసుస్సార	...	145
విలాసినీవిభ్రమ	...	288
విశ్రముగ్నమే	...	212
విషాదలుప్త	...	147
విసృష్టపార్శ్వ	...	68
విస్రస్తమంసాద	...	285
వృన్తాచ్ఛ్లథ	...	270
వైదర్భనిర్దిష్ట	...	278
వైవస్వతోమను	...	10
వ్యూఢోరస్కో	...	11
వ్రతాయతేనా	...	64
శతైస్తమక్ష్ణా	...	149
శయ్యాంజహత్యు	...	272
శరీరమాత్రేణ	...	282
శరీరసాదాదస	...	117
శరైరుత్సవసం	...	214
శశంసతుల్యస	...	211
శశామవృష్ట్యా	...	71
శశినముపగతే	...	338
శైలోపమః	...	253
శైశవేఽభ్యస్త	...	7
శ్రుతస్యయాయా	...	132
శ్రేణీబన్ధా	...	80
శ్రోత్రాభిరామ	...	112
సంగ్రామనిర్విష్ట	...	301
సంగ్రామస్తుము	...	205
సంచారపూతాని	...	72
సంచారిణీదీప	...	321
సంతానకామాయ	...	107
సంతానార్థాయ	...	24
సంబన్ధమాభా	...	103
సంభావ్యభర్తా	...	310
సంరుద్ధచేష్టస్య	...	92
సంహారవిక్షేప	...	253
సఏవముక్త్వా	...	155
సకీచకైర్మారుత	...	70
సగుప్తమూల	...	185
సచానునీతః	...	258
సచాపముత్సృజ్య	...	161
సచ్ఛిన్నబన్ధ	...	255
సజాతకర్మ	...	180
సతత్రమఞ్చేషు	...	277
సత్త్రాన్తేసచివ	...	219
సత్యామపితపః	...	60

శ్లో.	పుట.
సతీ వ్యాకపిశాం ...	192
సత్వంనివర్తస్వ ...	89
సత్వం ప్రశస్తే ...	239
సత్వంమదీయేన ...	98
సదుష్ప్రాపయశాః ...	34
సనన్దినీస్తన్య ...	110
సనర్మదారోధసి ...	251
సనిర్వాశ్యయథా ...	199
సన్నశిస్తచిహ్న ...	66
సపల్వలోత్తీర్ణ ...	78
సపాటలాయాం ...	82
సపూర్వతఃపర్వత ...	149
సప్తచ్ఛదక్షీర ...	254
సప్రతాపంమహే ...	192
సమమేవసమా ...	172
సమాప్తవిద్యేన ...	285
సమృణ్మయేవీత ...	222
సమ్మోచితస్సత్వ ...	260
సమ్మోహనంనామ ...	260
సయయౌప్రథమం ...	186
సరశ్యాసక్తమాతఙ్గ ...	212
సరసీష్వరవిన్దా ...	31
సరాజ్యంగురు ...	170
సర్వత్రనోవార్త ...	230
సర్వాతిరిక్త ...	11
సరితఃకుర్వతీ ...	184
సవిద్ధమాత్రః ...	257
సవిశ్వజిత ...	218
సవృత్తచౌల ...	138
సవేలావప్ర ...	22
సశాపోనత్వయా ...	52

శ్లో.	పుట.
ససఝురశ్వ ...	197
ససేనాంమహతీం ...	188
సస్వైన్యపరిభోగే ...	196
సహిసర్వస్య ...	174
సామార్ణగౌరం ...	332
సాదుష్ప్రధర్షా ...	80
సాయూనితస్మి ...	331
సాశూరసేనాధి ...	306
సుఖశ్రవామఙ్గ ...	130
సుతాంతదీయాం ...	53
సురేన్ద్రమాత్రా ...	124
సేకాన్తేముని ...	86
సేనాపరిచ్ఛద ...	14
సేయంస్వదేహా ...	100
సేవ్యమానాసుఖ ...	27
సోఽపశ్యత్ప్రణి ...	49
సోఽహంసపర్యా ...	237
సోఽహమాజన్మ ...	5
సోఽహమిజ్యా ...	46
స్థానేభవానేక ...	232
స్థితఃస్థితా ...	66
స్థిత్యైదణ్డయ ...	19
స్నిగ్ధగమ్భీర ...	25
స్వాసుర్విదర్భ ...	321
హంసశ్రేణీషు ...	180
హరిర్యథైకః ...	158
హరేఃకుమారో ...	158
హవిరావర్జితం ...	48
హవిషేదీర్ఘ ...	53
హేయాఙ్గవీన ...	33

శ్రీ

రఘువంశము.

ఉపోద్ఘాతము.

కవిప్రశంస.

కవికులగురు వగుశ్రీమత్కాళిదాసుని కబ్బంపురసాయనంబు విద్వత్సార్వభౌమ శ్రీమన్మల్లినాథసూరి వ్యాఖ్యానానుపానముచే నమృతీభూతమై యాస్వాదింపఁబడుచుంట జగద్విదితముగదా. అట్టి యీమహాకవిజీవితమును గుఱించిన విషయములు ఇప్పటికిని విశేషముగా తెలియవు. ఈమహాపురుషుఁడు క్రీస్తుశక పూర్వప్రథమశతాబ్దమున శ్రీవిక్రమార్క మహారాజసభాలంకారంబై యున్నట్లు ఇప్పటికి చరిత్రోద్ధారకుల కడపటి యూహ ప్రాయముగా నున్నది. తత్సాధనభూతము లయినవిషయముల వివరణమును గ్రంథవిస్తరభీతిచేత కాళిదాసీయ ప్రబంధాంతరముద్రణావసరమునకై మిగతపెట్టుకొని యిట రఘువంశమునుగూర్చియే కొన్ని లఘువిషయములను ప్రస్తావింపం దలకొంటిని.

వ్యాఖ్యాతృప్రశంస.

ఈమహాకావ్యమునకు టీకాకారులు 1. మల్లినాథ, 2. హేమాద్రి, 3. చారిత్రవర్ధన, 4. దక్షిణావర్త, 5. నాథ, 6. సుమతివిజయ, 7. వల్లభ, 8. ధర్మమేరు, 9. విజయగణి, 10. విజయానందసూరిచరణసేవక, 11 దినకరమిశ్రప్రభృతులు పలువురు కలరు. అందు మల్లినాథసూరి కడపటివాఁడు. ఇతఁడు క్రీ. శ. 14. వ శతాబ్దమువాఁడు. కావ్యపంచకమునకు ఈతనివ్యాఖ్యచే తత్పూర్వులవ్యాఖ్యలు మూలఁబడినవి. ఈయన ఇతరులవ్యాఖ్యలకును తనవ్యాఖ్యకును గల భేదమును ‘ఇహాన్వయముఖే నైవ ‘ భారతీ కాళిదాసస్య’ అను శ్లోకములచేత ఏతద్గ్రంథవ్యాఖ్యావతారికయందు తెలియఁబఱిచినాఁడు. అందలి ‘ వాణీం కాణభుజీమ్ ’ శ్లోకముచేతను, పదవాక్య ప్రమాణేత్యాది గద్యముచేతను, ఈయన సర్వవిద్యాపారగుఁ డని విశదపడుచున్నది.

మహామహోపాధ్యాయ పండిత తారానాథ తర్కవాచస్పతి నిజవిరచిత బృహదభిధానమందు కొన్ని యర్థములకు నిఘంట్వాది ప్రమాణములు అలవడనప్పుడు మల్లినాథసూరివ్యాఖ్యను ప్రమాణముగా నుదాహరించుకొని యున్నాఁడు. మదరాసు హైకోర్టు పండితులుగానుండిన చతుశ్శాస్త్రపారీణులు శ్రీమద్గుఱ్ఱము అప్పన్నశాస్త్రులవారును

వారితమ్ములును మాఘకావ్యమును శిష్యులకు చెప్పుచు నొకచో రెండుశ్లోకములకు మల్లినాథవ్యాఖ్య వ్రాతపుస్తకములలో దొరకనందున పిమ్మట తారతమ్యమును పరికించు కుతూహలంబున తామే వ్యాఖ్య రచించి శిష్యులకు బోధించిరనియు, అనంతరము మల్లినాథటీక దొరకఁగా దానిముందఱ తమటీకను కరము మందముగా నెంచి చింపివైచిరనియు ప్రతీతి కలదు.

ఆక్షేపములకు సమాధానములు.

అట్టి యీ మహనీయుని సంజీవినీవ్యాఖ్యను రఘువంశవిమర్శనము నాధునిక గ్రంథములో తత్కర్తగారు రసజ్ఞతాహీనునిఁగాను, సమంజసముగా వ్యాఖ్య వ్రాయుటకు పురాణవిద్యాది పరిచయము లేమింజేసి నైపుణి చాలనివానినిగాను, పెక్కువిధముల మిక్కుటముగా నపకర్షించి యున్నారు. అయ్యపకర్షణము సమంజసము గాదని మదభిప్రాయ మగుటంబట్టి అందులకు యథామతి సమాధానములం దెలిపెద.

I. విమర్శకులు 'వాగర్థావివ' యనుకావ్యాది మంగళ శ్లోకము శుష్కవైదికోచితముగాను ఉత్తమకావ్యానర్హముగాను మహాకవ్యనర్హముగాను ఉన్నదనియు, దానంజేసి అది కాళిదాసీయము కాదనియు, ప్రక్షిప్తముగా నుండనోపు ననియు, దానిని కాళిదాసగ్రంథాదిగా గైకొనుట మల్లినాథుని పొరఁబాటనియు, ఆక్షేపించినారు.

ఈశ్లోకముంగూర్చి ప్రాచీనమహావిద్వాంసులు ఒకకొందఱు ఏమేమి యభిప్రాయపడిరో ఇదే కననగు.—

(1) శ్రీమదప్పయదీక్షితులవారి చిత్రమీమాంసయందు—

"తత్ర పూర్ణాయాం ధర్మస్యానుగామితా యథా.—'వాగర్థావివ....' ఔత్పత్తికస్తు శబ్దార్థయోః సంబన్ధ ఇతి వాగర్థయోర్నిత్యసంబన్ధిత్వం ప్రసిద్ధమ్; ఉమామహేశ్వరయోరప్యనయోర్న పృథగ్భావః చన్ద్రచన్ద్రికయోరివేతి తత్ప్రసిద్ధమ్; తథాచ, నిత్యసంబన్ధిత్వరూపోఽత్ర సాధారణో ధర్మోఽనుగామితయా నిర్దిష్టః. యద్యప్యుమామహేశ్వరయోర్వాగర్థవన్నిత్యసంబన్ధిత్వవర్ణనేన తయోర్నిరతిశయ పరస్పరప్రేమశాలిత్వం మహామహిమత్వమిత్యాది వ్యజ్యతే తథాఽపి—."

(2) రసగంగాధరమందు—

"యత్తు చిత్రమీమాంసాయాం 'వాగర్థావివ సంపృక్తా' విత్యత్ర రసధ్వనిః నిరతిశయప్రేమశాలితావ్యఞ్జనాత్ తద్ధ్వనిమార్గానాకలన నిబన్ధనమ్; పార్వతీపరమేశ్వరవిషయకకవిరతౌ ప్రధానే నిరతిశయప్రేమ్ణో గుణీభావాత్; న హి గుణీభూతస్య రత్యాదే రసధ్వనివ్యవహారహేతుత్వం యుక్తమ్...."

(3) హేమచంద్రుఁడు తనకావ్యానుశాసనమునకుం దానే రచించిన వివేకాఖ్య టీకయందు కవనశిక్షా ప్రకరణములో—

"పురాతన వృత్తేషు పదపరావృత్త్యభ్యాసో యథా: 'వాగర్థా వివ...'

వాగర్థావివ సంయుక్తౌ వాగర్థ ప్రతిపత్తయే
జగతో జనకౌ వన్దే శర్వాణీ శశిశేఖరౌ.

ఏవం మహాకావ్యార్థచర్వణ పరకృతకావ్యపాఠాద్యాః శిక్షా అభ్యూహ్యాః."

(4) భోజరాజకృత సరస్వతీకంఠాభరణమందు—

"యత్ర సంపూర్ణవాక్యత్వ మర్థవ్యక్తిం వదన్తి తామ్.
యథా:— 'వాగర్థా వివ....'

అత్ర వాక్యపరిపూర్ణతయాఽర్థ సమర్థకత్వా దర్థవ్యక్తిః."

(అర్థవ్యక్తి యనునది భోజోక్త కావ్యగుణము లేనింటిలో నొకటి.)

(5) మఱియు సరస్వతీకంఠాభరణమందు—

"సమాసేఽపి ఇతరేతరయోగా దనుభయాశ్రితః సముచ్చయభేదో యథా.—
'వాగర్థా వివ....'

అత్ర 'వాగర్థా వివ' ఇతి పదవల్లిఙ్గతా, 'సంపృక్తౌ పితరౌ' ఇతి అత్ర యోఽయం 'పుమాన్ స్త్రియా' 'పితా మాత్రా' ఇతి చ ఏకశేషః, తే నైవ విశేషలక్షణ యోగాత్ వక్రోక్తిత్వే సతి అలంకారతాం లభతే ఇతి న ధవఖదిరాదిషు అతిప్రసఙ్గః ఇతి అయ మపి సముచ్చయభేదః.

(6) ప్రసిద్ధ సమస్యలలో—

'వాగర్థావివ సంపృక్తౌ శతకోటి ప్రవిస్తరం
తురాసాహం పురోధాయ నేము స్సర్వే సురాః శివౌ.'

(7) శ్రీరామకృష్ణగోపాలభాండారకారపండితునికి G. N. R. అనువారిచే అంకితము సేయఁబడిన బొంబాయిముద్రణ రఘువంశములో ప్రకృతశ్లోకముమీఁది వ్యాఖ్యలలో నడుమనడుమ చారిత్రవర్ధన - సుమతి విజయ - విజయానందసూరిచరణసేవకుల వ్యాఖ్యలనుండి టీకాభాగములు ఉదాహరింపఁబడి యున్నవి.

పైవిస్తరమువలన ఈశ్లోకము కడుం బ్రాచీనమనియు, దీనిని రాజమాషనిభదంత శ్లోకశత్రు చ్ఛాందస ప్రణీత 'భోజనం దేహి రాజేన్ద్ర ఘృతసూపసమన్వితమ్' వంటి దానినిగాఁ గాక, కాళిదాసీయ 'మాహిషం చ శరచ్చన్ద్రచన్ద్రికాధవళం దధి'వంటి

దానినిగానే ఈయిండియాదేశమందలి రసిక విద్వద్విమర్శకాలంకారికశిరోమణులు గణించిరనియు విశద మగుచున్నది.

(8) ఇది యెల్ల నిటుండ ఈ శ్లోకమందలి యుపమార్థము కాళిదాసునకు ఎంత ప్రియముగా నుండెనో, దీనిని కుమారసంభవ షష్ఠసర్గలో 79 - వ శ్లోకములోఁ గూడ ప్రయోగించుకొనుటవలననే ఎఱుంగవచ్చును.

'త మర్థ మివ భారత్యా సుతయా యోక్తు మర్హసి
అశోచ్యా హి పితుః కన్యా సద్భర్త్రే ప్రతిపాదితా.'

(9) ఇందుపై మల్లినాథవ్యాఖ్య.—"తమితి.—తం శమ్భుం, భారత్యా వాచా, అర్థ మభిధేయ, మివ, సుతయా దుహిత్రా, యోక్తుం సంఘటయితు మర్హసి, అత్ర వాగర్థయో రుపమానత్వ సామర్థ్యా చ్ఛివయో ర్నిత్యయోగో వివక్షిత ఇ త్యుక్తం 'వాగర్థా వివ సంపృక్తౌ' ఇ త్యత్రాపి,..."

ఇందుపై చారిత్రవర్ధన టీకాభాగము.— 'అర్థ మివ - ఏతేన వాగర్థయోః యథా నిత్యః సంబన్ధః తథా అనయో రప్యర్ధనారీశ్వరత్వేన భవిష్యతీతి సూచ్యతే.'

(10) ప్రకృత రఘువంశమంగళశ్లోకార్థమున కుపబృంహకముగా మల్లినాథసూరి యుదాహరించిన వాయుపురాణ సంహితా వచనముయొక్క యర్థమునే విజయానంద సూరిచరణసేవకుఁడు తన రఘువంశవ్యాఖ్యలో

'శివా శబ్దమయీ ప్రోక్తా, శమ్భు రర్థమయః స్మృతః,
అతః శబ్దార్థ నిష్పత్తి సిద్ధయే తౌ నతౌ మయా.'

అని యనువదించినాఁడు.

(11) సుమతివిజయ విజయగణి విజయానందసూరిచరణసేవకులు తమ రఘువంశవ్యాఖ్యలలో—"న న్వన్యేషు గణేశాది దేవేషు సత్సు ఉమామహేశ్వరయో ర్నమస్కారం కథం కృతవాం స్తత్రాహ.—

'ఈశ్వరాజ్ జ్ఞాన మన్విచ్ఛేత్ ముక్తి మిచ్ఛేజ్ జనార్దనాత్
ఆరోగ్యం భాస్కరా దిచ్ఛే ద్ధన మిచ్ఛే ద్ధుతాశనాత్ ఇతి.' "

అని వ్రాసియున్నారు.

(12) ఉక్త వాయుసంహితా వచనలోహము మహాకవి ప్రతిభాన స్పర్శవేధి సోఁకినంతట సువర్ణీభూత మయిన వింతం బరికించినయెడల గ్రంథ మెల్ల నొకయెత్తును ఈ శ్లోక మొక్కటియు నొకయెత్తునుంగా సహృదయులకు తోఁపకమానదు. సంహితా వచనమందు పార్వతీపరమేశ్వరులు శబ్దార్థ స్వరూపులుగా చెప్పఁబడియున్నారు; ఈ శ్లోకమందు వానివలె కూడియున్నట్లు చెప్పఁబడియున్నారు. ఈ యౌపమ్యముచేత తత్త్వ

రూపతామాత్రకథనమువలన తెలియనట్టిది పార్వతీపరమేశ్వరులయొక్క నిరతిశయా న్యోన్య ప్రేమాతిశయము తెలియనగుచున్నది. ఉపమ లింగవ్యత్యయ దూషితంబు గాకుండుటకై శబ్దశ్లేషము వాక్యశ్లేషముగా మాఱినది.

సంహితావచనములోలేని జగత్పితృత్వముచే భక్తానుగ్రహమును కవీప్సితసిద్ధియు సూచితము లయినవి. అన్యోన్యవిమనస్కు లయిన తల్లిదండ్రులు పుత్త్రుని మనోరథమును నెఱవేర్చుట సందిగ్ధమును అన్యోన్యానురక్తులు నెఱవేర్చుట యసందిగ్ధమును గావున మహాకవి అన్యోన్య నిరతిశయ ప్రేమవిశిష్టులనుగా స్మరించినాఁడు. ఇతని నాలుక యందు కాళికాదేవి వ్రాసిన బీజాక్షరద్వయమునా నొప్పు నీ యివాక్షరద్వయముచే కవిలోకమెల్ల ఇతనియొక్కని సామ్యని యంగీకరించిన యుపమాలంకారము ఇందుం బొందు పడి యింత కవనోత్కర్షను దీనికొడఁగూర్చినది.

ఇది యుత్తరరామచరితనాందికి

'ఇదం కవిభ్యః పూర్వేభ్యో నమోవాకం ప్రశాస్మహే
విన్దేమహి చ తాం వాచ మమృతా మాత్మనః కలామ్.'

అను శ్లోకమునకు రాకపోయినదా? ఉ. రా. లో భవభూతి 'విశిష్యతే' అఁటఁగదా.

II. కావ్య నామ చర్చ.

ఈకావ్యమునకు రఘువంశ మని పేరిడినందులకు ఉపపత్తిగా పూర్వోక్తవిమర్శ గ్రంథమందు ఇంద్రవిజయవిశ్వజిద్యాగముల వలని యుత్కర్ష చెప్పఁబడినది. ఇందలి యింద్రవిజయోక్తి ఔపచారిక మని సవనాశ్వమును మరల్చుకొనలేమిచేత నే తెలియ నగుచున్నది. ఈగౌణజయముచే నితఁడు ఇంద్రునెక్కి స్వారిచేసిన కకుత్స్థునికన్న నధి కుఁడా? ఇంద్రజేతను రావణుని రూపుమాపిన శ్రీరామునికన్న గొప్పవాఁడా? విశ్వజి ద్యాగము విష్ణుదేవునింగూడ మించునా? ఇట గొప్పతనము కారణముగా నగపడదు.

ద్వితీయసర్గలోని

'తతః సమానీయ సమానితార్థీ హస్తౌ స్వహస్తార్జిత వీరశబ్దః
వంశస్య కర్తార మనన్తకీర్తిం సుదక్షిణాయాం తనయం యయాచే.'

అనుశ్లోకమునకు వ్యాఖ్యయందు మల్లినాథసూరి 'వంశస్య కర్తారంప్రవర్తయితా రమ్, అత ఏవ రఘుకుల మితి ప్రసిద్ధమ్' అని వ్రాసిన వంశకర్తృత్వ కారణమే సమం జసముగా నున్నది. రఘుకుల మని ప్రసిద్ధియేగాని రామకులమని ప్రసిద్ధి లేదు గదా.

III. 'సోఽహమాజన్మశుద్ధానామ్' అని ప్రథమసర్గ పంచమశ్లోకములో 'ఆజన్మశు ద్ధానామ్, అనఁగా 'నిషేకాది సర్వసంస్కారసంపన్నానామ్' అను మల్లినాథసూరి వివ రణము త్రేతాయుగమందు ఆసంస్కారములు సర్వసాధారణముగా అనుష్ఠితము

లగుటచేత విశేషాధాయకములు కానందున సమంజసము గాదనియు కామధేనువుకూఁతు పాలచే జనించుటవలనఁ గలిగిన శుద్ధి యిట వివక్షితమనియు విమర్శకుల యభిప్రాయము. ఇదియే సాధుమతమేని రఘువునకు ఆసంస్కారములు అక్కఱలేదా? చేయలేదా? 'రఘూణామ్' అను బహువచనముచేత అతనికి ఆపాలవలనం గలిగిన శుద్ధి విశేషము తద్వంశ్యులకెల్లఁ గలదని యభిప్రాయమేని వారికెల్ల ఆసంస్కారములను మానినారా? చేసినట్లే రఘువంశములో చెప్పఁబడియున్నది. కవి ఆజన్మశుద్ధ్యాదిగుణములు తన్ను ప్రేరింపఁగా తా నీకావ్యమును రచించినట్లు చెప్పకొనియున్నాఁడుగదా; ఈపాలశుద్ధి శ్రీరామజననకారణభూతమయి ఆద్యపురుషానుప్రవేశదుర్వహమయిన పయశ్చరుశుద్ధికన్న ఎక్కుడా? వంశములో రామునినుండి ఆ చరుశుద్ధి, అంతవఱకు ఈ పాలశుద్ధి యని వ్యవస్థితియా? ఈపాటిశుద్ధి సూర్యునివలన నుత్పన్నమయినందునఁ గలుగదాయెనా? ఈవిషయము లెల్ల పరికింపఁగా మల్లినాథప్రోక్త శుద్ధియే కవిహృదయముగాఁ గానిపించుచున్నది. తత్పూర్వవ్యాఖ్యాతలమతమును అదియే.

'ఆజన్మశుద్ధానామ్ గర్భాధాన మారభ్య స్మృత్యుక్తైః సంస్కారైః పరిహృతబీజాదిదోషాణామ్' అని చారిత్రవర్ధనుఁడు.

మఱియు ఈనిషేకాదిజనితశుద్ధికి విమర్శకులు చేసిన యాక్షేపమునకు నిమిత్తముగా ఈ సంస్కారసంపన్నత త్రేతాయుగమందు సర్వసాధారణ మగుటయు అందులకు నిమిత్తముగా ఆయుగమందు త్రైవర్ణికుల కెల్లరకు స్మార్తకర్మశ్రద్ధ మెండుగా నుండుటయు వ్రాసినారు. ఈయాక్షేపప్రకారం మే సాధువేని ఆయుగమందు ఉక్తకర్మయందు మాత్రమే గాక సకలయోగ్యతలయందును శ్రద్ధ అట్లే యుండును గావున ఇందలి కడమవిశేషణములందును ప్రాయికముగా త్రేతాయుగ సామాన్యచరిత్రము నతిక్రమించిన విశేషమేమియు నుండదు. ఒక్క రఘుమహారాజునకుమాత్రము అన్వయించునట్లుగా 'యథావిధిహుతాగ్నీనామ్' అన్నమాటకు విశ్వజిద్యాగముచేసి సర్వస్వదక్షిణ యిచ్చినవారు అని వ్రాయుట సరిగాదు; ఏలయన వ్రాసినవిశేషము ఆవంశమువారికెల్ల అన్వయింపవలయును; కానిచో ఆబహువచనములేల? వంశముచెప్పెద నననేల? వంశమును చెప్పనేల? రఘువిజయముమాత్రమే వ్రాసి మానరాదా? 'యథాపరాధదణ్డానామ్'— ఉక్తయుక్తిచే ఆకాలపురాజులకెల్ల ఈయోగ్యత యుండునని తలంపవలయును; పయిగా ఈయోగ్యత రాజమాత్రునికెల్ల నుండవలసినట్టిదిగదా, అది లేనివాఁ డొకరాజా! 'శైశవేఽభ్యస్తవిద్యానామ్' 'యౌవనే విషయైషిణామ్'— వీనియం దేమి విశేషము?

ఈ యన్నివిశేషణములచేతను లోపములేమియు సకలసద్గుణానన్యసాధారణప్రభావ సద్భావంబును ముఖ్యముగా వివక్షితము లని గ్రహించుట యుక్తము.

IV. షష్ఠసర్గలో ‘శృఙ్గారరసస్య పరాం కాష్ఠా మధిరూఢః కవిః’ అని విమర్శకులు వ్రాసినారు. ఇందలి 12 - వ శ్లోకము పైవ్యాఖ్యలో మల్లినాథసూరి ‘శృఙ్గారాభాసశ్చాయ మేక త్రైవ ప్రతిపాదనాత్’ అని వివరించినాఁడు.

V. ఈసర్గలో పేర్కొనఁబడిన మగధావంతీ మాహాయ శూరసేన రాష్ట్రములు కాళిదాసుకాలములో నుండినవనియు అట్లున్నను చతుర్థసర్గలో దిగ్విజయములో వానిని చెప్పమికి కారణము విచారణీయ మనియు, విమర్శకులు వ్రాసినారు. ఈరెండుసర్గలలోను ప్రసక్తమైనట్టివి ఆ దిగ్విజయ స్వయంవరకాలములరాష్ట్రములు గాని కవికాలపు రాష్ట్రములు గావు. కావున ఆకాలములవానినిగా కవి చెప్పినట్టివి ఆకాలములం దుండెనా లేదా అని పరీక్షింపవలసినదే గాని తనకాలపువానిని చెప్పలేదేమని పరీక్షింప ప్రసక్తి లేదు. ఒక కాలపువారిని మఱియొక కాలపు వారినిగా చెప్పుట కవియందు లోపము గాని గుణము గాదు.

మఱియు ఆనాలుగురాష్ట్రములను నాలవసర్గలో పేర్కొనమికి ఒక కారణముగా విమర్శకులు అవి ఆసర్గలో రఘువు పోయినదిగా చెప్పఁబడిన మార్గమున లేమిని ప్రదర్శించినారు; మఱియొక కారణముగా, కొందఱను రఘువు పరాక్రమముచే జయించె ననియు, కొందఱను అజుఁడు సౌభాగ్యపరాక్రమములు రెంటిచేతను జయించె ననియు, వర్ణించుటకై కవి అవకాశమును కల్పించుకొన్నాఁ డని తెలిపినారు.

రఘువు ఆరాష్ట్రములను దిగ్విజయములో తాఁకెనా లేదా? తాఁకెనేని చెప్పిన దారి అసమగ్రమా? తాఁకలేదేని విశ్వజిత్తు సేయుటను విశ్వజయ మెక్కడిది? కావున దారిలో లేవనుకారణము హృదయంగమముగా నుండలేదు. మఱియు కొందఱను రఘువు జయించినట్లును, కొందఱను అజుఁడు జయించినట్లును, చెప్పుటయందు స్వారస్యమేమి? అపౌనరుక్త్యము కొఱకా? అటులయిన కళింగపాండ్యులవలన ఆయపౌనరుక్త్యము భగ్నమయినది. పితృజితులనే జయించుట సుతునికి ఉత్కర్షాధాయకము గాదా? ఆయుత్కర్షయు ఆకళింగపాండ్యులవలననే భగ్నమయినది. అందుకై కొందఱ నైనను పితృజితులను జయించినట్లు చెప్పం దలంపా? అదియును సరిపడదు. ఏలన - ఈయజజితులు తత్పూర్వము రఘుజితులే యని సప్తమసర్గలో కవి చెప్పినాఁడు.

‘ఇతి స్వసు ర్భోజకులప్రదీపః సంపాద్య పాణిగ్రహణం స రాజా
మహీపతీనాం పృథగర్హణార్థం సమాదిదే శాధికృతా నధిశ్రీః. 29
లిఙ్గై ర్ముదః సంవృతవిక్రియా స్తే హ్రదాః ప్రసన్నా ఇవ గూఢనక్రాః
వైదర్భ మామన్త్ర్య యయు స్తదీయాం ప్రత్యర్ప్య పూజా ముపదాచ్ఛలేన. 30
స రాజలోకః కృతపూర్వసంవి దారమ్భసిద్ధౌ సమయోపలభ్యమ్
ఆదాస్యమానః ప్రమదామిషం త దావృత్య పన్థాన మజస్య తస్థౌ.’ 31

ప్రమన్యవః ప్రాగపి కోసలేన్ద్రే ప్రత్యేక మాత్తస్వతయా బభూవుః
అతో నృపా శ్చక్షమిరే సమేతాః స్త్రీరత్నలాభం న తదాత్మజస్య. 34.

ఇందులకు G. R. N. పండితుల యాంగ్లేయానువాదము.

29. At last that excessively prosperous king, The light of the Bhoja family, having thus completed the marriage of his sister, gave orders to his officers for separate reception of the other kings.

30. Those kings who had suppressed all outward feeling of dissatisfaction under the garb of joy, like pleasant (i. e. clear) lakes with alligators lurking in them, bade good bye to the lord of the Vidarbhas, and went away, having repaid the (same kind of) honour under the pretext of marriage presents.

31. That multitude of kings, who hod previously formed a plot for the accomplishment of their object, and who were thus bent on snatching away that bait of a young damsel obtainable at the time (of his departure) stood obstructing the way of Aja.

34. Every one of them had already become irritated against the lord of the Kosalas(i.e. Raghu)on account of having been deprived of his wealth(by Raghu), and hence the kings who were assembled there for conspiracy could not endure the acquisition of that jewel-of-a woman by his son.

కావున ప్రముఖులయిన యీరాజులం జేర్చుకొనుట ప్రధానముగా స్వయంవరోత్కర్షాధానార్థము. ఏతజ్జయముచే అజుని జయకీర్తియు ప్రస్తుతోచితమే.

రఘువు పరాక్రమముచేతను అజుఁడు పరాక్రమసౌభాగ్యములు రెంటిచేతను జయించె ననుటలో రఘువునకు ఈరాజులపాటి సౌభాగ్యము లేదాయె నని భావమా? నందినీవరప్రసాదజాతునికి అట్టిలోపము ఉండునా? మఱి వీరు రఘువునకు సుహృత్తులై యుందు రనియు, దానం జేసి అతఁడు వీరిని జయింపలేదనియు నభిప్రాయమేని అందులకు ఈరాజులు సప్తమసర్గలో అజునిజాయను హరించుటకై అతనితో పోరుట విరుద్ధముగా నున్నది పోరినవారు వీరుగాక అన్యులందుమేని ప్రముఖులయిన వీరినిమాని అనామధేయులను జయించినమాత్రాన అజునికే ముత్కర్ష? వీరిలోనే కొందఱు రఘుమిత్త్రులు ఇతరులు తజ్జితులు అని భేదమా? అగుఁగాక. మగధుఁడు మేనమామయో, మేనబావయో; అతఁడు మిత్త్రుఁ డనియు, అతఁడు ఆవైరులతో చేరలే దనియు, భోజుఁడు ఈవివాహసంబంధ

మున కనుకూలముగా మిత్రుఁడే అనుకొందము. అంగరాజు 'నరేన్ద్రకన్యాస్తమవాప్య' (IV-33) అన్నందున రఘువునకు మామగారనియేని 'పౌరస్త్యాన్' (I - 34) అనుటచే జితుఁడనియేని సూచితమగుఁగాక. కళింగపాండ్యజయము స్పష్టోక్తమేగదా. మఱి శూరసేనావంతీహేహయరాజులు మిగిలియున్నారు. వారును 'శుద్ధపార్ష్ణిః' (IV-26) ['ఉద్ధృతపృష్ఠశత్రుః' అని వ్యాఖ్య] అనువచనముచేత జితులని యెన్నదము. అతని దేశమునకు పూర్వేతరదిక్కులందు వెంబడివియు ఇంచుమించుగా వెంబడివియు వీరిరాష్ట్రములే గదా; కావున అతని పార్ష్ణిగ్రాహులు వీరే. మఱి కళింగపాండ్యులను దిగ్విజయమందేని స్వయంవరమందేనియు నొక్కటమాత్రమే పేర్కొనరాదా యనిన, ఉత్కలము మొదలు హూణదేశమువఱకు ఏరాజులును ఇంతగొప్పవారు లేనందున దిగ్విజయ వర్ణనయందు వారిని పేర్కొనమి రాత్రి మేజువాణిలో దీపములార్పుట వంటిదిగా నుండును. మిక్కిలి గొప్పరాజులు గనుకనే స్వయంవరమందును వారిని పేర్కొని వర్ణించుట అవశ్యముగానున్నది. కావున ఇఱుమాఱు పేర్కొనుట.

VI. 'త్రస్తేన తార్క్ష్యాత్కిల కాళియేన మణిం విసృష్టం యమునౌకసా యః
వక్షఃస్థలవ్యాపిరుచం దధానః సకౌస్తుభం హ్రేపయతీవ కృష్ణమ్.

అనుశ్లోకములో ఔచిత్యమును మఱచినవాఁడై కాళిదాసుఁడు స్వయంవరములోని మథురానాథుని సుషేణుని త్రేతాయుగమువానిని, ద్వాపరాంతమున నవతరింపఁబోవు శ్రీకృష్ణులవారితో సునంద పోల్చి వర్ణించినట్లు రచించినాఁడని విమర్శకులు ఆక్షేపించినారు. ఈశ్లోకములోని కృష్ణశబ్దమునకు వైకుంఠవాసి యగు విష్ణుమూర్తి యర్థముగాని ద్వారకావాసి యగు శ్రీకృష్ణులవారు అర్థముగారు. అట్లే మల్లినాథసూరియు 'కృష్ణమ్' అనుపదమునకు 'విష్ణుమ్' అని యర్థము వ్రాసినాఁడు. ఇందులకు సంవాదాంతరముం గనవచ్చును.

'కార్ష్ణేన పత్త్రిణా శత్రుః స భిన్నహృదయః పతన్
ఆనినాయ భువః కమ్పం జహౌ రాశ్రమవాసినామ్.'

ఇందులకు మల్లినాథవ్యాఖ్య — "స శత్రుః లవణః, కార్ష్ణేన వైష్ణవేన, పత్త్రిణా బాణేన, - ఉక్తం చ రామాయణే 'ఏవ మేష ప్రజనితో విష్ణో స్తేజోమయః శరః' ఇతి [రామేణ హి వ్రజతోఽస్య వైష్ణవః శరో దత్తః–హేమాద్రిః] 'విష్ణు ర్నారాయణః కృష్ణః' ఇత్యమరః...."

ఇందులకు G. N. R. పండితుల యాంగ్లానువాదము.—

'The fall of the enemy whose heart was split by the arrow presided over by Vishnu, shook the ground, while it put an end to the trembling of the hermits.'

VII. మఱియు — ఔచిత్యమును మఱచినవాఁడై కవి స్వయంవరములోని రాజులలో మధురానాయకు నొకనింగా వర్ణించినాఁడుగదా, అప్పటికి మధురయే లేదు, పిమ్మట ఎప్పుడో ఇందుమతిమనుమఁడు శత్రుఘ్నుఁడు మధురను నిర్మించినాఁడు.—అనియును విమర్శకుల యాక్షేపము.

మధురను శత్రుఘ్నుఁడు బాగుచేసినవాఁడే గాని, లేని పట్టణమును తాను క్రొత్తగా కట్టినవాఁడు గాఁడు. కంకంటిపాపరాజుగారి యుత్తరరామాయణము 7-వ యాశ్వాసమునం గనుఁడు. ఇందు లవణుఁడు అడవినుండి మధుపురిని (అనఁగా మధురను) చొత్తెంచుచున్నప్పుడు పురద్వారము వెలుపల శత్రుఘ్నుఁడు అడ్డగించి మడియించినట్లును, ఆ మధుపురిని ఇంద్రాదులవరముచేత శత్రుఘ్నుఁడు మధురాకృతింజేసినాఁడనియు నున్నది.

(కం. పా. ఉ. రా. 7- ఆ.)

" శత్రుఘ్నుండు లవణాసురుని సంహరించి తత్పురంబు నేలుట.

... ...

మ. అలశత్రుఘ్నుఁడు శక్రముఖ్యులకు సాష్టాంగంబు లర్పించి యం
జలి గావించి మహాత్ములార భవదంచత్పాదము లొల్వఁగాఁ
గలిగెం జాలదె? యైన నిమ్మధుని ప్రోల్ గన్గొన్నఁ దొల్లింటికం
టె లసత్సంపదమీఱఁజేయు తమిపుట్టెన్ గల్గనిం డట్టులన్.

మ. అనినన్ నీవు దలంచినట్టు లతిరమ్యంబై ధరాస్వర్గమో
యన నింపొందెడు నిప్పురం బనుచు వా రంతర్ధిఁ జెందన్ ముదం
బున శత్రుఘ్నుఁడు శత్రుసంహరణ మాత్రోద్దే రఘుస్వామికిన్
వినిపింపం దగువారిఁ బంచి హితము న్మిత్రశ్రేష్ఠులే తెంచినన్.

ఆ. వారినాదరించి వచ్చినసేనలఁ । గలయ విజయసూచకంబు లయిన
పటహగోముఖాది బహుళవాద్యంబులు। బోరు కలుగ మధునిపురము సొచ్చె.

... ...

వ. అప్పుడు.

తే. రంగదుత్తుంగతరగోపురములు గలిగి । కలితగృహవర్గ విపణిమార్గములు గలిగి
వికచ కల్హారహారి దీర్ఘికలు గలిగి । పొలిచె శత్రుఘ్నుకలన నప్పురవరంబు. "

ఇందులకు మూల మయిన సంస్కృతము ఉత్తరకాండ, 71-వ సర్గ.

" హతే తు లవణే దేవా స్సేన్ద్రాః స్సాగ్ని పురోగమాః
ఊచు శ్చ మధురాం వాణీం శత్రుఘ్నం శత్రుతాపనమ్.
దిష్ట్యా త్వం విజయీ వత్స దిష్ట్యా లవణరాక్షసః

హతః పురుషశార్దూల వరం వరయ రాఘవ.
వరదాః స్మ మహాబాహో సర్వ ఏవ సమాగతాః
విజయాకాఙ్క్షిణ స్త్వభ్య మమోఘం దర్శనం హి నః.
దేవానాం భాషితం శ్రుత్వా శూరో మూర్ధ్ని కృతాఞ్జలిః
ప్రత్యువాచ మహాబాహుః శత్రుఘ్నః ప్రయతాత్మవాన్.
'ఇయం మధుపురీ రమ్యా మధురా దేవనిర్మితా
నివేశం ప్రాప్నుయా చ్ఛీఘ్ర మేష మేఽస్తు వరః పరః.'
తం దేవాః ప్రీతమనసో బాఢ మి త్యేవ రాఘవం
'భవిష్యతి పురీ రమ్యా శూరసేనా న సంశయః.'
తే తథోక్త్వా మహాత్మానో దివ మారురుహు స్తదా
శత్రుఘ్నోఽపి మహాతేజా స్తాం సేనాం సముపానయత్.
సా సేనా శీఘ్ర మాగచ్ఛ చ్ఛ్రుత్వా శత్రుఘ్నశాసనం
నివేశనం చ శత్రుఘ్నః శ్రావణేన సమాగభత్.
సా పురీ దివ్యసంకాశా వర్షే ద్వాదశమే శుభా
నివిష్టా శూరసేనానాం విషయ శ్చాకుతోభయః.
... ...
యచ్చ తేన పురా శుభ్రం లవణేన కృతం మహత్
శోభయామాస శత్రుఘ్నో నానావర్ణై స్త ద్గృహామ్."

కృతయుగములో జరిగిన దమయంతీస్వయంవరమునకు మధురాధీశుఁడు వచ్చినట్లు శ్రీహర్షుఁడును నైషధమందు 11-వ సర్గలో వర్ణించినాఁడు.

"ప్రత్యర్థిపార్థివ పయోనిధి మాథమర్థ
పృథ్వీధరః పృథు రయం మధురాధినాథః,
అ స్త్రశ్రుజాత మనుయాతి న శర్వరీశః
శ్యామాఙ్కకర్బురవపు ర్వదనాజ్జ మస్య. 108.
గోవర్ధనాచల కలాపిచయ ప్రచార
నిర్వాసితాహిని ఘనే సురభిప్రసూనే
త స్మి న్ననేన సహ నిర్విశ నిర్విశఙ్కం
బృన్దావనే వనవిహారకుతూహలాని." 107,

మఱియు, శత్రుఘ్నుఁ డేలినమధుర కృతయుగమునుండియుం గలదు. ఎట్లనఁగా, లవణపిత మధుదైత్యుఁడు కృతయుగమువాఁడు.

ఉత్తరకాండ 61-వ సర్గలో చూడుఁడు.—

"పూర్వం కృతయుగే రామ దైతేయ స్సుమహాబలః
లోలా పుత్త్రోఽభవ జ్జ్యేష్ఠః మధు ర్నామ మహాసురః. ...
ఏవం మధు ర్వరం లబ్ధ్వా దేవా త్సుమహా దద్భుతం
భవనం చాసురశ్రేష్ఠః కారయామాస సుప్రభమ్.
తస్య పత్నీ మహాభాగా ప్రియా కుంభీనసీతి యా ...
తస్యాః పుత్త్రో మహావీర్యో లవణో నామ దారుణః."

తిక్కన నిర్వచనోత్తర రామాయణములో మధునిపై రావణుఁడు దండెత్తు ఘట్టములో

'క. చని మధురాపురి ముట్టిన । ...'

అని వ్రాసియున్నాఁడు....'

పై ప్రమాణములంబట్టి చూడఁగా రఘువంశము 15-వ సర్గలో

'ఉపకూలం స కాళిన్ద్యాః పురీం పౌరుషభూషణః
నిర్మమే నిర్మమోఽర్థేషు మధురాం మధురాకృతిః.' 28.

అను శ్లోకమున మధురను మధురాకృతిని గాఁ గావించె ననియు అనఁగా బాగుచేసి యలంకరించె ననియు అర్థముగా 'మధురాకృతిమ్' అని కవి రచించియుండఁబోలు ననియు, ఆ ద్వితీయ అన్యుల ప్రమాదముచే ప్రథమగా మాఱియుండెనోపు ననియు నూహించుట సమంజసము.

ఉక్తస్వయంవరముల యప్పటికి మధుర లేదనుటకంటె — ఆకాలములలో ఆపట్టణము మధునిదో వానిసుతుఁడు లవణునిదో అయియుండఁగా, దాన నివసించుచు దానిని ఏలుచు ఆరాజుండెను ఈరాజుండెను, అని వర్ణించుట ఎట్లు? — అని యాక్షేపించుట మేలు. అందులకు 6-వ సర్గలో 'కళిన్దకన్యా మధురాం గతాఽపి' అనుచో 'యద్వా సాఽన్యా' (ఆ మధుర వేఱు) అని మల్లినాథసూరి వ్రాసిన సమాధానమే శ్రేష్ఠముగా అగపడుచున్నది.

మఱియు 'మన్ది వాశి మథి చతి చ ఙ్క్యఙ్కిభ్య ఉరచ్' అనెడి యుణాది సూత్రమువలన నిష్పన్నమయినట్టిది థకారమధ్యము మథురాశబ్దము. 'మధుం రాతీతి మధురా' అని ధకారమధ్య మొకటి కల దనియు, 'యద్వా సాఽన్యా' అను వ్యాఖ్య కనుగుణముగా స్వయంవరములయందలి రాజులనగరము మథుర యనియు, శత్రుఘ్నపురి మధుర యనియు, గ్రహించుట యుక్తమని కొంద ఱాధునికుల మతము.

VIII. స్వయంవరసర్గలో కాళిదాసు అజునిఁ గాక మగధ - అఙ్గ - అవన్తి - మాహిష్మతీ-శూరసేన- మహేన్ద్ర - పాండ్య లనెడి యేడుగురు రాజులను పేర్కొని వర్ణించినాఁడు. అందులకు ముందు ఏడుశ్లోకములఁ (13-19) పేర్లు చెప్పక, 'కశ్చిత్' 'కశ్చిత్' అని రాజుల శృంగారచేష్టలను వర్ణించినాఁడు. దీనింబట్టి విమర్శకులు 'ఆయేడుగురచేష్టలనే

యీ యేడుశ్లోకములయందును వరుస తప్పక కవి వర్ణించినాఁడని యొక చమత్కారమును ఊహించినారు. అట్టి సంబంధము ఏమియు లేదని మల్లినాథసూరి యభిప్రాయముగా తోఁచుచున్నది.

ఇట స్వయంవరమునకు వచ్చినవారు ఎనమండుగురే నా?

'తాం స శ్రియా రాజపరంపరాసు ప్రభావిశేషోదయదర్శనీయః
సహస్రధాఽఽత్మా వ్యరుచద్విభక్తః పయోముచాం పఙ్క్తిషు విద్యుతేవ. 5

'సహస్రధా' 'పరంపరాసు' అనుటచే పెక్కువందలమంది. ఎనిమిదవవానికి అజునికిమాత్రము శృంగారచేష్టలను వర్ణింపమికి కారణమేమి? ఈ యేడుగురకే గాని స్వయంవరమందలి కడమ రాజులకు శృంగారచేష్టలు లేవా? కథితనామావృతుల చేష్టలను మాత్రమే వర్ణింపవలసినదని నియమము కలదా? ఇంతకన్న మల్లినాథాదులవలెనే అకథిత నాములను కశ్చిచ్ఛ్లోకములును కథితనాములకు సవిశేషవర్ణనలును అని గ్రహించుట యుక్తము. మఱి, విమర్శకులు కశ్చిచ్ఛ్లోకములయందు చూపినట్టి యా (యేడుగురు రాజుల) సూచనలు ఏపాటి సమర్థకములో విచారింపవలయును.

ఈసూచనలు ఆయా రాజుయొక్క రాజధానినో దేశమునో తెలుపునట్టివి గాని వేఱువిషయమును తెలుపునవిగా లేవు. ఆచేష్టలచేత ఆయా రాజు తాను పలానివాఁడని ఇందుమతికి తెలుపుకొన్నాఁడా? రాజని ఆమెకు తెలిసియే యున్నది. ఏయూరిరాజో (తెలియనీకుండ) తెలుపుకొన్నమాత్రాన ఆమె వరించునా? 'తెలియనీకుండ' అననేల యనఁగా, ఈసూచనల యభిప్రాయము గ్రంథమునెల్ల పలుమాఱు పూర్వాపరపరామర్శపూర్వకముగా పరీక్షించిన మహాపండితులగు వ్యాఖ్యాతల కెవ్వరికిని గోచరించినట్టిది కాదు. ఆబాలికకెట్లు తెలియును! ముందుగా— ఈచేష్టలన్నియు రాజవిశేషసూచనము లని ఒక హెచ్చరికయు, అందును రాజధానీ రాష్ట్రాదిరాజవృత్తాంతాన్యతమ సూచకములే యని మఱియొక హెచ్చరికయు, ఈ యీచేష్టయందు ఈ యీయది సూచకము అని మూఁడవ హెచ్చరికయు వలసియున్నవి.

13-వ శ్లో.— కశ్చిత్కరాభ్యామ్.— ఇందు అరవిందము సూచకమఁట. దానిచే కుసుమపురము తెలియునఁట. తెలియుటయే కలదేని కుసుమపురముకన్న పద్మపురమేని పద్మావతియేని తెలియుననుట మేలు. పద్మపురము భవభూతియొక్క యభిజనము. పిండినపుర్వీ రాజామాత్యకుమారుఁడు పద్మావతీపురి రాజామాత్యకుమారిని వివాహమాడుటయే మాలతీమాధవేతివృత్తము. మఱియు అనంతరశ్లోకమందు విమర్శకులు చూపిన సూచనాప్రకారము నే ఇటను అవలంబింతుమేని,— ఇందలి పజస్సుచేత 33-వ శ్లోకమందలి వాజిరశ్మోవ్యాప్త ఎవని సేనదిగా కాళిదాసువర్ణించెనో ఆయతఁడు అవంతినాథుఁడు సూచితుఁడగును.

14-వ శ్లో.— 'విస్రస్త మంసాత్'—ఇందు ప్రాలంబోత్కర్షణము సూచకమఁట, దానిచేత సూత్రహీనహారములుగా నుత్ప్రేక్షింపఁబడిన శత్రుస్త్రీబాష్పములకు కారణ భూతునిఁగా ఏరాజును సునంద వర్ణించెడినో ఆరాజు అంగరాజు సూచితుఁడఁట. ఇందుమతినిగూర్చి యీసూచన వాగ్రూపముగా మాఱినచో ఈతీరున నుండును. 'ఓ బాలికా, నే నెవరనో వినుము! నేను ఏరాజును ఇఁకను సునంద శత్రుస్త్రీల స్తనములమీఁద అశ్రుబిందువులనే సూత్రములులేని హారములనుగా రచించినవానినిగా వర్ణించునో ఆరాజను అనఁగా అంగరాజును జుమా! కావున నన్ను వరింపుము.' ఏదే నొకరాజసూచన తప్పదేని ప్రాలంబముచే ఇంతకన్న సులువుగా మౌక్తికాకరములయిన తామ్రపర్ణీ దక్షిణాంబుధుల నాథుఁడు పాండ్యుఁడు సూచితుఁ డగును.

15-వ శ్లో.— 'ఆకుఞ్చితాగ్రాఙ్గులినా'— ఇందు సూచకము 'విలిలేఖ' యఁట. 'ఎవనిని తరిమెనఁబెట్టఁబడిన సూర్యునివలె నున్నాఁడని సునంద వర్ణించునో ఆయవంతిరాజను నేను జుమా' అనుట సూచితమఁట. ఇంతకన్న 'హైమపీఠమును లిఖించుచున్న నేను సూర్యుని తరిమెనంబెట్టిన త్వష్టను జుమా' యనుసూచన సూటి; ఈ సూచన యందు కర్తృత్వకర్తృత్వములును వివక్షితములు.

16-వ శ్లో.— 'నివేశ్య వామమ్' — ఈశ్లోకముచేత అరసికత సూచితమఁట, అరసికుఁ డనఁగా మాహిష్మతీనాథుఁడని స్పష్టమఁట. ఇది ఇందుమతింగూర్చిన వాగ్రూపమున 'ఓయిందుమతీ నేను అరసికచక్రవర్తిని, (మహిషుఁడను), మాహిష్మతీనాథుఁడను, కావున నన్ను మాని నీవు అన్యుని వరింపవు అని నాకెఱుక సుమా;'—అని పరిణమించును. ఈతని వరింపమికి కారణముగా 44-వ శ్లోకమునం జెప్పఁబడిన భిన్నరుచిత్వము ఈయరసికతను విరోధించును. మఱియు ఇందలి హారముచే పాండ్యుఁడును అంగరాజును సూచితు లగుదు రనియు చెప్పవచ్చును.

17-వ శ్లో.— 'విలాసినీ'— ఇందు సూచకము కేతకపత్త్రము. దానిచే బృందావనోద్యానావరోధస్తనచందనపాండురయమునలనాథుఁడు సూచితుఁడఁట. బృందావనములోఁ దప్ప మఱెక్కడను కేతకము లేదా? కేతకముచేత సహజశ్వేత గంగ యేల సూచిత గాదు? మఱి బృందావనమే చాలును, యమునయేని చాలును, రెంటిని సూచించుట యేల?

18-వ శ్లో.— 'కుశేశయాతామ్ర'- ఇందు రేఖాశబ్దము సూచకమఁట. సూచితుఁడు మహేంద్రనాథుఁడఁట. సంబంధము తద్వర్ణనాపర శ్లోకములలో నొకట రేఖాశబ్దముండుటయే. ఈసూచన యిందుమతింగూర్చి వాగ్రూపమున నిట్లగు.—'ఓయిందుమతీ, దవ్వుచేత నీ కగపడకున్నను నాచేతిలో రేఖ లున్నవి. సునందా శ్లోకములో ఎవనివర్ణన యందు రేఖాశబ్దముండునో ఆరాజను నేను. ఆరాజు మహేంద్రనాథుఁడు, కాన నేను ఆమహేంద్రనాథుఁడను.'

19 - వ శ్లో.— 'కశ్చిద్వ్యథాభాగమ్'—ఇందు వజ్రశబ్దము సూచకమఁట. సూచితుఁడు పాండ్యుఁడఁట. సంబంధము పాండ్యవర్ణనలో రత్నశబ్దము ఉండుట యఁట.

ప్రయోగవశమున ఒకశ్లోకమునందుబడిన శబ్దమేని తత్పర్యాయమేని మఱియొకటం బడుట ఇట్టిసూచక మగునేని, ఉక్తశ్లోకములలోనే సూచనాసాంకర్యములు మెండుగాఁ గలుగును. ఈసూచనలు ఇందుమతికై రాజు లుద్దేశించినచో ఇన్నిటిని ఏకకాలమందు ఆమె యెట్లు పరికించును? ఒకరివెంట నొకరు చేసిరనుచో అందుకైన యొడంబడిక యెప్పుడు చేసికొనిరి? ఇట్లు వీరు మూఁగసంజ్ఞలు చేసి బాధపడ నేల? సునంద తమ్ము నందఱను వర్ణింపనే వర్ణించునుగదా. మఱియు తా నరసికుఁడని యొక రాజు సూచించుకొనునా? ఇవి రాజులు ఇందుమతికై యుద్దేశించినవి గావనియు, కవి యుద్దేశించినవనియు, తలంపుద మన్న, ఆపక్షమందును వీనివలన ఏప్రయోజనమును లేదు. కావున ఈజంటింపు కవిదిగాదు. ఈకశ్చిచ్ఛ్లోకముల వరుస యేమాత్రము మాఱినను ఈజంటింపు చెడును. రాజసప్తకోత్కర్ష వర్ణనలలోని అనామనిర్దేశ శ్లోకములు ఎవరివర్ణనలోనివి మఱియొకరి వర్ణనలోఁబడినను ఈజంటింపు చెడును. సంబంధమును ఉద్దేశించినకవి దానిని ఇట్లు గాలిలోని దీపముగా నుంచునా.?

IX. మఱియు నామగ్రహణపూర్వకముగాఁ జేయఁబడిన యాయేడుగురు రాజుల ప్రభావవర్ణనములలో ఒక్కొక్కనికిని 'నాసౌనకామ్యః' (30) ఏవమాది విధమున ఉత్కర్షనే కవి చెప్పియుండఁగా ఆయేడ్గురురాజులనే గుఱించినట్టి దయిన యీశృంగారచేష్టాశ్లోకములయొక్క వ్యాఖ్యలో మల్లినాథసూరి ఆయారాజులకు అపకర్షనే తెలిపినాఁడని ఆయనపై విమర్శకులు ఆక్షేపము చేసియున్నారు. ఆయాక్షేపము విమర్శక కల్పితమయిన జంటింపుతోడిదే గాన నిరాక్షేపమే.

X. మఱియొకయాక్షేపము.— ఈశృంగారచేష్టాశ్లోకములకులో మల్లినాథసూరి తెలిపిన యిందుమత్యభిప్రాయములు సరిగావఁట. గ్రంథవిస్తరనివారణార్థము, దిక్ప్రదర్శనముగా, ఆయాక్షేపమును ఒక శ్లోకమున మాత్రము చర్చించెద.

13 - వ శ్లో.— అరవిందభ్రామణముచేత నీవు నన్నిట్లు త్రిప్పఁదగును అని రాజాభిప్రాయమనియు, ఈరాజు హస్తఘూర్ణకుఁడుగాన నవలక్షణుఁడని యిందుమత్యభిప్రాయమనియు, మల్లినాథవ్యాఖ్య. ఇందుమతికి శృంగారచేష్టయందు స్మృత్యుక్త నింద్యాచారభావనమును చెప్పుటచేత సూరి ఆమెకు కుక్కుతాపసీత్వము నారోపించినాఁడనియు, విమర్శకభావము.

సదాచారమనఁగా మంచినడువడి, దురాచారమనఁగా చెడ్డనడువడి. ఇవి శ్రుతిస్మృత్యుక్తము లయినమాత్రాన అన్నియు సామాన్యులకు తెలియనివే అని తలంపఁగూడదు. సత్కుటుంబములలో ఈకలికాలమందు సయితము పెద్దలు పిన్నలకు సదాచారమును

నేర్పుచునే యుందురు, దురాచారమును నివారించుచునే యుందురు. త్రేతయందు జనులు సదాచార తత్పరులే గావున అప్పటి సామాన్యకుటుంబముల పిన్నలకు తజ్జ్ఞానము వెన్నతోఁ బెట్టినదే. ఇఁక మహారాజ కుటుంబముల పిన్నల మాట చెప్పవలయునా. రాజకుటుంబములయందు యువతులకు సద్విద్యాభ్యాసము సయితము ఎప్పుడును ప్రసిద్ధమే. కావున హస్తఘర్షణాదికములు దురాచారము లని యెఱుంగుటకై ఇందుమతికి శుష్కతాపసీత్వము అనావశ్యకము. శుష్కతాపసియు శృంగారచేష్టయందలి శృంగారభావమును గ్రహింపనేరదేమో గాని పద్మము ప్రత్యక్షముగా నుండఁగా తద్ఘర్షణమును నింద్యమయిన హస్తఘర్షణముగా భావించు ననుటకు యుక్తి చాలదు. మఱి యిది యిందుమతి యొక్క భ్రమయునుం గాదు. 'బల్లనిమగనికి ఈలకూరలో ఉప్పుతక్కువ' అన్న సామెత ప్రకారము సాదృశ్యమును బట్టి శృంగారచేష్టయందు నింద్యాచారత్వము నారోపించుటయే జాణతనము. ఇదే యిందలి చమత్కారము. ఇట్లే కడమ యాఱుశ్లోకములయందును నెఱుంగ వచ్చును. మఱియు నీయిందుమత్యభిప్రాయములు 'వైదికశిరోమణి' యని విమర్శక పరిహసితుఁడయిన 'మల్లినాథభట్టుఁడు' కల్పించినట్టివి గావు. ఇవి అతనికి మున్నె తార్కికశిరోమణియు బోపదేవపండితుని గురువును దేవగిరి యాదవరాజులగు మహాదేవ రామరాజుల మంత్రియు నగు హేమాద్రిపండితుఁడు తన రఘువంశవ్యాఖ్యానములోఁ జెప్పినట్టివే.

ఈ యేడుచేష్టలును గాంభీర్యహీనులయిన యకథితనాములవే గాని, ఉత్తమగుణభూషితులయిన కథితనాములవి గావనియు, ఇవి యవలక్షణము లని సునందకు సయితము ఎఱుకయే యనియు, అందువలననే సునంద ఈచేష్టలవారిని మాని అన్యులనే వర్ణించినదనియు గ్రహించుట యొప్పును.

చతుర్థసర్గయందలి దిగ్విజయవర్ణనముంగూర్చి యించుక:—

ఈవర్ణనను ఇంతకన్న ప్రాచీనమయిన బృహత్కథలో వత్సరాజదిగ్విజయవర్ణనముతో పోల్చి చూచిన అనేక సంవాదములు అగపడును. వానిం గనిన, కాళిదాసుని జ్ఞానమునకైన యానందమునకు కొలఁది సరిగా ఏర్పడును. బృహత్కథ నందామాత్య వరరుచివలన విని కాణభూతి చెప్పఁగా గుణాఢ్య పండితుఁడు రచించిన దగుటచే రఘువంశమునకన్న ప్రాచీనము. దాని సంస్కృతానువాదమైన కథాసరిత్సాగరము

'యథా మూలం తథైవేదం న మనాగప్యతిక్రమః
గ్రన్థవిస్తరసంక్షేపమాత్రం భాషా చ భిద్యతే.'

అని అనువాదకుఁడు వ్రాసి యుండుటంబట్టి మూలమును సంక్షేపతచేతం దక్క నతిక్రమింపదు కావున అందుండి యాదిగ్విజయవర్ణనము నుద్ధరించెద.—'

కౌశాంబీపతి యగు వత్సరాజునకు మగధరాజు పార్ష్ణిగ్రాహుఁడు:

'తతః స వత్సరాజ్యం చ ప్రాప్య పిత్రా సమర్పితం
కౌశామ్బ్యవస్థితః సమ్యక్ఛశాస సోదయనః ప్రజాః.' ల. 2, త. 3.

'పరిపన్థీ చ తస్యైకః ప్రద్యోతో మగధేశ్వరః
పార్ష్ణిగ్రాహః స హి సదా పశ్చాత్కోపం కరోతి నః.' ల. 3, త. 1.

'యుక్త్యా లావాణకం యామః సహ దేవ్యా నృపేణ చ,
పర్యన్తో మగధాసన్నస్తత్ర హి విషయోఽస్తి నః.' ల. 3, త. 2.

తస్మాద్యథావత్సంమాన్య సిద్ధయే మన్త్రిమణ్డలం
కురు దిగ్విజయం దేవ లబ్ధుం ధర్మోత్తరాం శ్రియమ్. ...
యస్త్వేష బ్రహ్మదత్తాఖ్యో వారాణస్యాం మహీపతిః
నిత్యం వైరీ స తే తస్మాద్విజయస్వ తమగ్రతః. ...
వత్సరాజోఽపి తం ప్రాప్తం ప్రదత్తోపాయనం నృపం
ప్రీత్యా సంమానయామాస శూరా హి ప్రణతిప్రియాః. ...
ఇత్థం తస్మిఞ్జితే ప్రాచీం శమయన్నమయన్మృదూన్
ఉన్మూలయంశ్చ కఠినాన్నృపాన్వాయురివ ద్రుమాన్.
ప్రాప చ ప్రబలః ప్రాచ్యాం చలద్వీచివిఘూర్ణితం
వఙ్గావజయవిత్రాసవేపమానమివామ్బుధిమ్.
తస్య వేలాతటాన్తే చ జయస్తమ్భం చకార సః
పాతాలాభయయాచ్ఞార్థం నాగరాజమివోద్గతమ్.
అవనమ్య కరే దత్తే కలిఙ్గైః కరదైస్తతః
ఆరురోహ మహేన్ద్రాద్రిం యశస్తస్య యశస్వినః.
మహేన్ద్రాభిభవాద్భీతైర్విన్ధ్యకూటైరివాగతైః
గజైర్జిత్వాటవీం రాజ్ఞాం స యయౌ దక్షిణాం దిశమ్.
తత్ర చక్రే స నిస్సారాన్పాణ్డురానపగర్జితాన్
పర్వతాశ్రయిణః శత్రూఞ్ఛరత్కాల ఇవామ్బుదాన్.
ఉల్లఙ్ఘ్యమానా కావేరీ తేన సంమర్దకారిణా

చోలకేశ్వరకీర్తిశ్చ కాలుష్యాయ యయతుః సమమ్.
న పరం మురళానాం స సేహే మూర్ధసు నోన్నతిం
కరై రాహన్యమానేషు యావత్కాన్తాకుచేష్వపి.
యత్తస్య సప్తధా భిన్నం పపు గోదావరీపయః
మాతఙ్గాస్తన్మద వ్యాజాత్ సప్తధైవాముచన్నివ.
అథోత్తీర్య స వత్సేశో రేవా ముజ్జయినీ మగాత్
ప్రవిశేశ చ తామ్ ద్రాఘుహానేన పురస్కృతః. ...
విశ్రమ్య చ దినాః కాంశ్చిత్ప్రీతో నస్సేశ్వర తః
అన్వితః శ్వాశురైః సైన్యైః ప్రయయా పశ్చిమాం దిశమ్.
తస్య ఖడ్గలతా నూనం ప్రతాపానల ధూమికా
యచ్చక్రే లాటనారీణా ముశ్రుకలుషా దృశః.
అసౌ మథితు మమ్భోధిం మామా ముద్గలయిష్యతి
ఇతీవ లగ్గజాఘ్రాత వసూంఽవేపత మన్సరః.
తతః కుబేర తిలకా మాలకాసఙ్గశంసినీం
కైలాసహాసి సుగా మాశా మభిససార సః.
సిన్ధురాజం వశీకృత్య హార్దిసైన్యైరనుద్రుతః
తుపయామాస స మ్లేచ్ఛా న్రాఘవో రాక్షసానివ.
తురుష్కతురగవ్రాతాః స్కన్ధ స్యాప్తేరివోర్మయః
తద్గజేన్ద్రగిరాగ్రవేలావనేషు దళశో యయుః.
గృహీతారకరః శ్రీమాన్ పాపస్య పురుషోత్తమః
రాహోరివ స చిచ్ఛేద వారసేకపతేః శిరః.
హూణాహానికృతిస్తస్య ముఖరీకృతదిఙ్ముఖా
కీర్తిర్ద్వితీయగఙ్గేవ విచచార హిమాచలే.
నటస్త్రీష్వస్య సేనాసు భయస్తిమితవిద్విషః
ప్రతీపః శుశ్రువే నాదః శైలరన్ధ్రేషు కేవలమ్.
అపచ్ఛత్త్రేణ శిరసా కామరూపేశ్వరోఽపితం
సమద్విచ్ఛాయతాం భేజే యత్తదా న తదద్భుతమ్.
తద్దత్తై రన్వింశో నాగైః సమ్రాడ్ వివవృతేఽథ సః
అద్రిభి ర్జఙ్గమైః శైలైః కరీకృత్యార్పితై రివ.

ఏవం విజిత్య వత్సేశో వసుధాం సపరిచ్ఛదః
పద్మావతీపితుః ప్రాప పురం మగధ భూభృతః. ...
తతో మగధ భూభృతా సనగరేణ తే నార్చితః
సమగ్రజన మానసై రనుగతో ఽనురాగాగతైః
నిగీర్ణవసుధాతలో బలభరేణ లావాణకం
జగామ విషయం నిజం స కిల వత్సరాజో జయీ. ల. 3, త. 5.

మఱియాంధ్ర కథాసరిత్సాగరములో నిందుగల యనువాదము:—

ఇనుఁడు శాన్త్యసిద్ధికై మాతృమంత్రములను యథావిధిగా నభ్యసించి, దేవా, ధర్మోత్తరమైన సిరిని పొందుటకై దిగ్విజయము చేయుము: ... కాశీరాజు బ్రహ్మదత్తుఁడు నీకు ఎప్పుడును శత్రువు కనుక వానిని ముందుగా జయింపుము. ... అంతట మంచిదినము గాఁగా జయశకునము కాఁగా వత్సరాజు దాడి వెడలి ముందుగా బ్రహ్మదత్తునిమీఁదికి పోయెను. ... అతఁడు వచ్చి ప్రణతుఁడు కాఁగానే వత్సరాజు అతనిని ప్రీతితో సమ్మానించెను; శూరులు నమస్కార ప్రియులు గదా. ... ఈప్రకారము అతఁడు జితుఁడు కాఁగానే వత్సరాజు తూర్పును శమింపఁ జేయుచు వాయువు చెట్లనుంబోలె సామంతరాజులను వంచుచు కరచులను పెకలించుచు ప్రబలుఁడై వంగదేశాపజయభయముచే వణఁకుచున్నట్లున్న తూర్పుసముద్రమునకు పోయి దానియొడ్డున పాతాళమునకు భయమును సూచింపవచ్చిన నాగరాజోయన నొప్పు జయస్తంభమును నాటెను. కాళింగులు ఎదురువోయి ప్రణమిల్లి కప్పము కట్టఁగా అతనికీర్తి మహేంద్రాద్రి నెక్కినదాయెను. మహేంద్రపరాభవముచేత భయపడి ప్రణమిల్ల వచ్చిన వింధ్యశిఖరములోయన రాజులయేనుఁగులు వెంటరా వత్సరాజు అడవిని జయించి దక్షిణదిక్కునకు తిరిగెను. అచ్చట పర్వతాశ్రితు లయినశత్రువులను శరత్కాలము మేఘములనుంబోలె నిస్సారపాండురులను గాను అపగర్జితులనుగాను చేసెను. సమ్మర్దముతో అతఁడు దాఁటుటచేత కావేరియు చోళరాజుయొక్క కీర్తియు ఏకకాలమందే కలుషములైనవి. అతఁడు మురళదేశస్థుల తలయౌన్నత్యమును మాత్రమే గాక చేతులతో వక్షస్సును బాదుకొనుచున్న వారి కాంతల కుచౌన్నత్యమును కూడ సహింపఁడాయెను. ఏడుపాయలుగా చీలిన గోదావరీ జలమును దాఁటినందుననే కాఁబోలు అతనియేనుఁగులు ఆజలమును మద

వ్యాజముచేత పైన కోట్లనుండి కార్చినవి. ... పిమ్మట వత్సరాజు రేవానదిని దాఁటి ఉజ్జయినికి పోఁగా చండమహాసేనుఁడు అతని కెదురువచ్చి తీసికొనిపోయెను.... అచట కొన్నాళ్లు విశ్రమించి వత్సరాజు ప్రీతుఁడయి మామగారును సైన్యములును వెంట రాఁ పశ్చిమదిక్కుపై దాడి వెడలెను. అతనికత్తి వాస్తవముగా ప్రతాపాగ్నియొక్క పొగ, కాకేని యేల యట్లు లాటస్త్రీల నేత్రములను బాష్పపూర్ణములను జేయును. ఇతఁడు సముద్రమును త్రచ్చుటకై తన్ను పెకలించును. అనుభయమునం బోలె మందరము అతని యేనుంగులతాఁకున కంపిల్లుచుండెను.

పిమ్మట వత్సరాజు కుబేరతిలకయు అలకాసంగశంసినియు కైలాసహాససుభగయు నగు నుత్తరదిశను అభిసరించెను. రఘువుఁబోలె వత్సరాజు సింధురాజును వశీకరించి హరిసైన్యములు వెంట రా రాక్షసులనుం బోలె మ్లేచ్ఛులను నాశముచేసెను. తురుష్కుల గుఱ్ఱపుసమూహములు కలఁగిన సముద్రంపుఁదరంగములవోలె అతనిగజేంద్రసంఘము లనెడు చెలియలికట్టయుదవ్వులలో చీలి పోయినవి. శ్రీమంతుఁడయిన యాపురుషోత్తముఁడు గృహీతారికరుఁడై రాహువుంబోని పారసీకరాజుతలను ఖండించి వేసెను. హూణహానికరుఁడైనయాతనికీర్తి దిక్కుల నెల్ల క్రమ్మిఁగించి అపరగంగవోయన హిమాచలమును వ్యాపించెను. భయస్తిమితశత్రుఁడైనయాతని సేనల సింహనాదములకు ప్రతినాదము కేవలము గిరిగహ్వరములయందే ఉద్భవించుచుండెను. అప్పుడు కామరూపేశ్వరుఁడు కూడ ఛత్త్రశూన్యమాయనశిరస్సుతో నతనికి నమస్కరించి వినమ్రత్వము పొందుట ఆశ్చర్యము గాదు. కామరూపేశ్వరుఁడు వత్సరాజున కిచ్చిన యేనుఁగులం జూడఁగా జంగమాకారములను స్వీకరించి శైలములు ఇచ్చెనా యనునట్లుండెను. అక్కడియానాగములను గొని యతఁడు మరలి పోయెను.

ఈప్రకారము వత్సరాజు ససైన్యుఁడయి విజయము చేసి మగధరాజయినపద్మావతీజనకుని నగరము చేరెను.... జేతయయినవత్సరాజు తన్ను పౌరులందఱితోను మగధరాజు గౌరవింపఁగా అనురాగాగతము లైనసమస్తజనచిత్తములచేతను అనుగతుఁడై నేలయీనినయట్లు లెక్కలేని సేనలు వెంటఁగొలుచుచు రాఁగా తనలావాణకమునకు పోయెను.

వేదము వేంకటరాయశాస్త్రి.

శ్రీ

రఘువంశమ్.

సంజీవిన్యా సమేతమ్.

ప్రథమః సర్గః.

మాతాపితృభ్యాం జగతో నమో వామార్ధజానయే
సద్యో దక్షిణదృక్పాత సంకుచ ద్వామ దృష్టయే.
అన్తరాయతిమిరోపశాన్తయే శాన్తపావన మచిన్త్యవైభవమ్
తం నరం వపుషి కుఞ్జరం ముఖే మన్మహే కి మపి తున్దిలం మహః.
శరణం కరవాణి శర్మదం తే చరణం వాణి చరాచరోపజీవ్యమ్,
కరుణామసృణైః కటాక్షపాతైః కురు మా మమ్బ కృతార్థసార్థవాహమ్.
వాణీం కాణభుజీ మజీగణ, దవాసాసీ చ్చ వైయాసికీ,
మన్తస్తన్త్ర మరంస్త, పన్నగగవీ గుమ్ఫేషు చాజాగరీత్,
వాచా మాచకల ద్రహస్య మఖిలం యశ్చాక్షపాదస్ఫురాం,
లోకేఽభూ ద్యదుపజ్ఞ మేవ విదుషాం సౌజన్యజన్యం యశః.
మల్లినాథకవిః సోఽయం మన్దాత్మానుజిఘృక్షయా
వ్యాచష్టే కాలిదాసీయం కావ్యత్రయ మనాకులమ్.
కాలిదాసగిరాం సారం కాలిదాసః సరస్వతీ
చతుర్ముఖోఽథవా సాక్షా ద్విదు ర్నాన్యే తు మాదృశాః.
తథాఽపి దక్షిణావర్తనాథాద్యైః క్షుణ్ణవర్త్మసు
వయం చ కాలిదాసోక్తిష్వవకాశం లభేమహి.
భారతీ కాలిదాసస్య దుర్వ్యాఖ్యావిషమూర్ఛితా,
ఏషా సంజీవినీ టీకా తా మద్యోజ్జీవయిష్యతి.
ఇహాన్వయముఖే నైవ సర్వం వ్యాఖ్యాయతే మయా
నామూలం లిఖ్యతే కిఞ్చి న్నానపేక్షిత ముచ్యతే.

ఇహ ఖలు సకలకవిశిరోమణిః కాలిదాసః—

'కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే కాన్తాసమ్మితతయోపదేశయుజే.'

ఇత్యాద్యాలంకారిక వచన ప్రామాణ్యాత్ కావ్యస్యానేకశ్రేయఃసాధనతామ్, 'కావ్యాలాపాంశ్చ వర్జయేత్' ఇత్యస్య నిషేధశాస్త్రస్యాసత్కావ్యవిషయతాం చ పశ్యన్, రఘువంశాఖ్యం మహాకావ్యం చికీర్షుశ్చికీర్షితార్థావిఘ్నపరిసమాప్తి సంప్రదాయావిచ్ఛేదలక్షణ ఫల సాధనభూత విశిష్టదేవతానమస్కారస్య శిష్టాచార ప్రాప్తత్వాత్, 'ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాఽపి తన్ముఖమ్' ఇత్యాశీరాద్యన్యతమస్య ప్రబన్ధముఖలక్షణత్వాత్ కావ్యనిర్మాణస్య విశిష్ట శబ్దార్థప్రతిపత్తిమూలకత్వేన, విశిష్టశబ్దార్థయోశ్చ

'శబ్దజాతమశేషం తు ధత్తే శర్వస్య వల్లభా,
అర్థరూపం యదఖిలం ధత్తే ముగ్ధేన్దుశేఖరః.'

ఇతి వాయుపురాణసంహితావచనబలేన పార్వతీపరమేశ్వరాయత్తత్వదర్శనాత్, తత్ప్రతిపిత్సయా తావేవాభివాదయతే.—

వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే
జగతః పితరౌ వన్దే పార్వతీపరమేశ్వరౌ. 1

టీక. వాగర్థావివ.—వాక్ - శబ్దము - అర్థౌ = అర్థము - ఇవ = (అనువాని) వలె, సంపృక్తౌ = కూడియున్నవారును, జగతః = లోకమునకు, పితరౌ = తల్లిదండ్రులును, (అగు), పార్వతీ పరమేశ్వరౌ - పార్వతీ = గౌరిని - పరమేశ్వరౌ = శివుని, వాగర్థప్రతిపత్తయే—వాక్ = శబ్దము - అర్థ = అర్థము (అనువానియొక్క) - ప్రతిపత్తయే జ్ఞానముకొఱకు, వన్దే = నమస్కరించుచున్నాను.

తాత్పర్యము.—వాక్కును అర్థంబును ఒండొకటితో నిత్యముగాఁ గూడియున్న విధమున ఒండొకరితో నిత్యము గూడియున్న పార్వతీ పరమేశ్వరులను వాగర్థజ్ఞానమును నాకు అనుగ్రహించుటకై నమస్కరించుచున్నాను.

వ్యా.— వాగర్థావితి.—వాగర్థావివేత్యేకం పదమ్ * ఇవేన సహ నిత్యసమాసో విభక్త్యలోపశ్చ పూర్వపద ప్రకృతిస్వరత్వం చేతి వక్తవ్యమ్-ఏవమన్యత్రాపి ద్రష్టవ్యమ్ - వాగర్థావివ శబ్దార్థావివ, సంపృక్తౌ - నిత్యసంబద్ధావిత్యర్థః - నిత్యసంబద్ధయోరుపమానత్వేనోపాదానాత్ * 'నిత్యః శబ్దార్థసంబన్ధః' ఇతి మీమాంసకాః, జగతో లోకస్య, పితరౌ - మాతా చ పితా చ పితరౌ * 'పితా మాత్రా' ఇతి ద్వన్ద్వైకశేషః * 'మాతాపితరౌ పితరౌ మాతరపితరౌ ప్రసూజనయితారౌ' ఇత్యమరః - ఏతేన శర్వశివయోః సర్వజగజ్జనకతయా వైశిష్ట్యమిష్టార్థప్రదానశక్తిః పరమకారుణికత్వం చ సూచ్యతే, * పర్వతస్యాపత్యం స్త్రీ పార్వతీ * 'తస్యాపత్యమ్' ఇ

త్యణ్ 'టిడ్ఢాణఞ్-' ఇత్యాదినా జీప్ - పార్వతీ చ పరమేశ్వరశ్చ పార్వతీ పరమేశ్వరౌ - పరమశబ్దః సర్వోత్తమత్వద్యోతనార్థః - మాతు రభ్యర్హితత్వా దల్పాచ్తరత్వా చ్చ పార్వతీశబ్దస్య పూర్వనిపాతః, వాగర్థప్రతిపత్తయే శబ్దార్థయోః సమ్యగ్జ్ఞానార్థం, వన్దేఽభివాదయే.

అత్రోపమాలంకారః స్ఫుట ఏవ - తథోక్తమ్.—

'స్వతఃసిద్ధేన భిన్నేన సమ్మతేన చ ధర్మతః
సామ్య మన్యేన వర్ణ్యస్య వాచ్యం చే దేక దోపమా.' ఇతి;

ప్రాయిక శ్చోపమాలంకారః కాలిదాసోక్తకావ్యాదౌ. భూదేవతాకస్య సర్వ గురోర్మగణస్య ప్రయోగా చ్ఛుభఫలాభః సూచ్యతే - తదుక్తమ్ * 'శుభదో మో భూమిమయః' ఇతి. వకార స్యామృతబీజత్వాత్ ప్రచయగమనాదిసిద్ధిః.

సంప్రతి కవిః స్వాహంకారం పరిహరతి 'క్వ సూర్య -' ఇత్యాదిశ్లోకద్వయేన.—

క్వ సూర్యప్రభవో వంశః! క్వ చాల్పవిషయా మతిః!
తితీర్షు ర్దుస్తరం మోహా దుడుపే నాస్మి సాగరమ్. 2

టీక. సూర్యప్రభవః.— సూర్య=సూర్యుఁడే-ప్రభవః = కారణముగాఁ గలదైన-వంశః = కులము - (అనఁగా సూర్యవంశము), క్వ=ఎక్కడ! అల్పవిషయా—అల్ప= కొంచెమయిన - విషయా = జ్ఞేయార్థము (తెలిసికొనఁదగిన యర్థము)కలదైన, మతి శ్చ= ప్రజ్ఞయు, క్వ = ఎక్కడ! (తథా అపి = అటు లైనను), దుస్తరమ్=దాఁటశక్యము గాని, సాగరమ్ = సముద్రమును, మోహాత్ - తెలివిలేమివలన, ఉడుపేన = తెప్పతో, తితీర్షుః = దాఁటఁగోరువాఁడను, అస్మి = అగుచున్నాను.

తా.—అంతటి మహిమగలది యగు సూర్యవంశమును ఇంత స్వల్పమయిన నా తెలివితో నేను వర్ణింపఁగోరుట ఎట్లున్న దనఁగా సముద్రమును తెప్పకొయ్యతో దాఁటఁగోరుట వలె నున్నది.

వ్యా.— క్వ సూర్యేతి.— ప్రభవ త్యస్మా దితి ప్రభవః కారణమ్ * 'ఋదోరప్' * 'అకర్తరి చ కారకే సంజ్ఞాయామ్' ఇతి సాధుః - సూర్యః ప్రభవో యస్య స సూర్యప్రభవో, వంశః, క్వ, అల్పో - విషయో జ్ఞేయోఽర్థో - యస్యాః సా, మే, మతిః ప్రజ్ఞా చ, క్వ - ద్వౌ క్వశబ్దౌ మహ దన్తరం సూచయతః - సూర్యవంశమాకలయితుం న శక్నోమీ త్యర్థః - తథా చ తద్విషయప్రబన్ధనిరూపణం తు దూరాపాస్త మితి భావః; తథా హి - దుస్తరం తరితు మశక్యమ్ * 'ఈషద్దుఃసుషు -' ఇత్యాదినా ఖల్ప్రత్యయః, సాగరం, మోహా దజ్ఞానా దుడుపేన ప్లవేన * 'ఉడుపం తు

ప్లవః కోలః' ఇత్యమరః- అథవా చర్మావనద్ధేన యానపాత్రేణ' * 'చర్మావనద్ధ ముడుపం ప్లవః కాష్ఠం కరణ్డవత్' ఇతి సజ్జనః, తితీర్షుః తరీతు మిచ్ఛుః, తరతేః సన్నన్తా దుప్రత్యయః - అల్పసాధనై రధికారమ్భో న సుకర ఇతి భావః. ఇదం చ వంశోత్కర్షకథనం స్వప్రబన్ధమహత్త్వార్థ మేవ, తదుక్తమ్ * 'ప్రతిపాద్యమహిమ్నా చ ప్రబన్ధో హి మహత్తరః' ఇతి.

మన్దః కవియశఃప్రార్థీ గమిష్యా మ్యుపహాస్యతామ్
ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహు రివ వామనః. 3

టీక.—మన్దః=మూఢుఁడ(నై), కవియశఃప్రార్థీ—కవి=కవులయొక్క-యశః=కీర్తిని - ప్రార్థీ = కోరుచున్న, అహమ్ = నేను, ప్రాంశులభ్యే—ప్రాంశు = పొడుగువానికి - లభ్యే = అందుకొనశక్యమైన, ఫలే = ఫలమునందు, లోభాత్ =ఆసచే, ఉద్బాహుః - ఉత్ = ఎత్తఁబడిన - బాహుః = చెయిగల, వామన ఇవ = పొట్టివానివలె, అపహాస్యతామ్ = గేలిసేయఁబడుటను, గమిష్యామి = పొందనున్నాను.

తా.— మూఢుఁడ నయ్యును కవికీర్తిం బొంద యత్నించుచున్న నేను, ఉన్నతునికి అందునట్టి పండును కోసికొనుటకై చేయెత్తుచున్న పొట్టివానివలె, వేళాకోళము నకు పాత్రమును కానున్నాను.

వ్యా.—మన్ద ఇతి.— కిం చ మన్దో మూఢః * 'మూఢాల్పపటు నిర్భాగ్యా మన్దాః స్యుః' ఇత్యమరః, తథాఽపి కవియశఃప్రార్థీ - కవీనాం యశః కావ్యనిర్మాణేన జాతం తత్ప్రార్థనాశీలోఽహం, ప్రాంశు నోన్నతపురుషేణ - లభ్యే ప్రాప్యే - ఫలే ఫలవిషయే, లోభా, దుద్బాహుః ఫలగ్రహణా యోచ్ఛ్రితహస్తో, వామనః ఖర్వ - ఇవ * 'ఖర్వో హ్రస్వ శ్చ వామనః' ఇత్యమరః, అపహాస్యతా ముపహాసవిషయతామ్ * 'ఋహలోర్ణ్యత్' ఇతి ణ్యత్ప్రత్యయః, గమిష్యామి ప్రాప్స్యామి.

మన్ద శ్చేత్తర్హి త్యజ్యతా మయ ముద్యోగ ఇత్యత ఆహ.—
అథవా కృతవాగ్ద్వారే వంశే ఽస్మిన్ పూర్వసూరిభిః
మణౌ వజ్రసముత్కీర్ణే సూత్రస్యే వాస్తి మే గతిః. 4

టీక.—అథవా =అట్లుగాక, పూర్వసూరిభిః - పూర్వ=తొల్లింటి - సూరిభిః=(వాల్మీకి లోనగు)విద్వాంసులచేత, కృతవాగ్ద్వారే—కృత = చేయఁబడిన - వాక్ = గ్రంథములే - ద్వారే = ప్రవేశోపాయముగాఁగలదైన, అస్మిన్ = ఈ, వంశే =

సూర్యకులమందు, వజ్రసముత్కీర్ణే - వజ్ర=వజ్రపుసూదితో - సముత్కీర్ణే = తొలువఁబడిన - మణౌ = రత్నమందు, సూత్రస్యేవ = దారమునకుఁ బోలె, మే = నాకు, గతిః = ప్రవేశము, అస్తి = కలదు.

తా.—అట్లు నేను పరిహాసాస్పదమను గాక నా యుద్దేశ్యమును నెఱవేర్చుకొనను పాయ మున్నది. అది యెట్లన?— వజ్రపుసూదితో ముందుగా రత్నమున బెజ్జము వేయఁబడిన తర్వాత ఆబెజ్జముగుండ ఎట్లు రత్నమున దార మెక్కునో, అట్లే, వాల్మీకి మొదలయిన తొంటిపెద్దలు ఈ సూర్యవంశచరిత్రమును రచించిన రామాయణాది గ్రంథముల ననుసరించి నేనును ఈ వంశమును వర్ణించెదను.— సూర్యవంశము రత్నమువంటిది, రామాయణాదిగ్రంథములు బెజ్జమువంటివి, వాల్మీక్యాది సూరులు వజ్రసూచివంటివారు, తాను (కాళిదాసు) దారమువంటివాఁడు. రత్న వజ్ర సూత్రోపమానములచే క్రమముగా ప్రాశస్త్యము పటిమ మందతయు సూచితములు.

వ్యా —అథ వేతి —అథవా పక్షాన్తరే, పూర్వైః - సూరిభిః కవిభి ర్వాల్మీక్యాదిభిః, కృతవాగ్ద్వారే కృతం రామాయణాదిప్రబన్ధరూపా యా వాక్ సైవ ద్వారం ప్రవేశో యస్య తస్మిన్, అస్మిన్ సూర్యప్రభవే, వంశే కులే - జన్మనైకలక్షణః సంతానో వంశః, వజ్రేణ మణివేధకసూచీవిశేషేణ * 'వజ్రం త్వస్త్రీ కులిశశస్త్రయోః. మణివేధే రత్నభేదే' ఇతి కేశవః - సముత్కీర్ణే విద్ధే, మణౌ రత్నే, సూత్రస్యేవ, మే మమ, గతిః సంచారోఽస్తి - వర్ణనీయే రఘువంశే మమ వాక్ప్రసరోఽస్తీ త్యర్థః.

ఏవం రఘువంశే లబ్ధప్రవేశ స్తద్వర్ణనాం ప్రతిజానానః 'సోఽహమ్' ఇత్యాదిభిః పఞ్చభిః శ్లోకైః కులకే నాహ.—

సోఽహ మాజన్మశుద్ధానా, మాఫలోదయకర్మణామ్,
ఆసముద్రక్షితీశానా, మానాకరథవర్త్మనామ్, 5

5. సః అహమ్=ఆ నేను, ఆజ...నామ్ —ఆజన్మ=పుట్టువు మొదలుగా - శుద్ధానామ్ = పవిత్రులయినట్టియు, ఆఫ...ణామ - ఆఫలోదయ = ఫలసిద్ధివఱకు - కర్మణామ్ = పనిగలయట్టియు, ఆస...నామ్ — ఆసముద్ర = కడలివఱకు - క్షితి = భూమియొక్క - ఈశానామ్ = ఏలికలైనట్టియు, ఆనా...నామ్—ఆనాక=స్వర్గమువఱకు - రథ=తేరియొక్క-వర్త్మనాం=దారిగలయట్టియు, రఘూణామ్=రఘువంశపురాజులయొక్క, అన్వయం = వంశమును, వక్ష్యే=చెప్పెదను;—(అని ఇఁక రాఁగల తొమ్మిదవ శ్లోకమందలి దానితో నన్వయము.)

భా.—(నేను రఘువంశపురాజులను వర్ణించెదను. వా రెట్టివా రనఁగా:—) నిషేకాది సకలసంస్కారములచేతను పుట్టువు మొదలుగా పవిత్రులు, తొడంగిన పనిని నెఱ

గ్వక మానరు, సముద్రవఱకుం గలభూమిని అనఁగా సర్వభూమండలమును ఏలినవారు, తమ తేరిలో స్వర్గమునకు రాకపోకలు చేసినవారు.

వ్యా.— సోఽహ మితి.— సోఽహమ్ - ‘రఘూణా మన్వయం వక్ష్యే’ ఇత్యుత్తరేణ సంబన్ధః, కింవిధానాం రఘూణా మిత్య త్రోత్తరాణి విశేషణాని యోజ్యాని; ఆ జన్మనః - జన్మారభ్యే త్యర్థః * ‘ఆఙ్ మర్యాదాభివిధ్యోః’ ఇత్యవ్యయీభావః - శుద్ధానామ్ * సుప్సుపేతి సమాసః - ఏవ ముత్తరత్రాఽపి ద్రష్టవ్యమ్ - ఆజన్మశుద్ధానామ్ - నిషేకాది సర్వ సంస్కార సంపన్నానా మిత్యర్థః, ఆఫలోదయ మాఫలసిద్ధేః - కర్మ యేషాం తే తథోక్తా స్తేషామ్ - ప్రారబ్ధాన్తగామినా మిత్యర్థః, ఆసముద్రం క్షితే రీశానామ్ - సార్వభౌమాణా మిత్యర్థః, ఆనాకం రథవర్త్మ యేషాం తేషామ్ - ఇన్ద్రసహచారిణా మిత్యర్థః, అత్ర సర్వత్రాఙోఽభివిధ్యర్థత్వం ద్రష్టవ్యమ్ - అన్యథా మర్యాదార్థత్వే జన్మాదిషు శుద్ధ్యభావప్రసఙ్గాత్.

యథావిధి హుతాగ్నీనాం, యథాకామార్చితార్థినాం,
యథాపరాధ దణ్డానాం, యథాకాల ప్రబోధినామ్, 6

6. యథావి...నామ్—యథా విధి=శాస్త్రము నతిక్రమింపక - హుత=వేల్వఁబడిన - అగ్నీనామ్=నిప్పుగలయట్టియు - యథాకామా...నామ్—యథా కామ=కోరిక నతిక్రమింపక - అర్చిత = సత్కరింపఁబడిన - అర్థినామ్ = యాచకులు గలయట్టియు, యథాప...నామ్—యథాపరాధ = నేరమిని అతిక్రమింపక - దణ్డానామ్ = దండన గలయట్టియు, యథాకాల ... నామ్— యథాకాల = కాలమును అతిక్రమింపక - ప్రబోధినామ్ = మేలుకొనునట్టియు,—

తా.—(ఆ రఘువంశపు రాజులు ఇంక నెట్టివా రనఁగా:—) శాస్త్రప్రకారము హోమములు సేయుదురు, యాచకులకు తనివి తీఱ నొసంగుదురు, తప్పునకు తగిన దండన విధింతురు, ఆయా కాలములయందు తాము సేయవలసిన పనులను మెలఁకువతో చేయుదురు.

వ్యా.—యథావి ధీతి.— విధి మనతిక్రమ్య యథావిధి * ‘యథా సాదృశ్యే’ ఇత్యవ్యయీభావః-తథా హుతశబ్దేన * ‘సుప్సుపే’తి సమాసః-ఏవం ‘యథాకామార్చిత-’ ఇత్యాదీనా మపి ద్రష్టవ్యమ్ - యథావిధి హుతా అగ్నయో యై స్తేషాం, యథాకామ మభిలాష మనతిక్ర - మ్యార్చితార్థినామ్, యథాపరాధ మపరాధ మనతిక్రమ్య - దణ్డో యేషాం తేషామ్, యథాకాలం కాల మనతిక్రమ్య - ప్రబోధినాం ప్రబోధనశీలానామ్; చతుర్భి ర్విశేషణై ర్దేవతాయజనార్థిసత్కార దణ్డధరత్వ ప్రజాపాలనసమయజాగరూకత్వాదీని వివక్షితాని.

త్యాగాయ సంభృతార్థానాం, సత్యాయ మితభాషిణాం,
యశసే విజిగీషూణాం, ప్రజాయై గృహమేధినామ్, 7

టీక.—త్యాగాయ=(పాత్రమయినవారికి)ఇచ్చుటకు, సం...నామ్—సంభృత=కూర్పఁబడిన - అర్థానామ్= ధనముకలయట్టియు, సత్యాయ=సత్యముకొఱకు, మితభాషిణామ్ - మిత = కొంచెముగా - భాషిణామ్ = పలికెడునట్టియు, యశసే = కీర్తికొఱకు, విజిగీషూణామ్ = జయింపఁగోరునట్టియు, ప్రజాయై = సంతానముకొఱకు, గృహమేధినామ్ = గృహస్థులైనట్టియు;—

భా.—(ఆ రాజులగొప్పతనము ఇంక నెట్టి దనఁగా:—వారు ధనమార్జించుట పాత్రులకిచ్చుటకే గాని దుర్వ్యయమునకుఁ గాదు, కొంచెముగా పలుకుట ఎక్కువగా పలికినచో నసత్యము రాట వచ్చునో యను భయముచేతనే గాని తిరస్కరించుటకుఁ గాదు, జయింపఁ గోరుట కీర్తికే గాని అర్థార్జనమునకుఁ గాదు, భార్యలను గూడుట సంతానార్థమే గాని భోగార్థము గాదు.— పరోపకారశీలురు, సత్యపరులు, యశఃకాములు, పితౄణవిముక్తి శ్రద్ధాళువులును అని తాత్పర్యము.

వ్యా.— త్యాగాయేతి.—త్యాగాయ - సత్పాత్రే వినియోగస్త్యాగస్తస్మై * 'త్యాగో విహాపితం దానమ్' ఇత్యమరః, సంభృతార్థానాం సంచితధనానామ్ - న తు దుర్వ్యయాయ, సత్యాయ, మితభాషిణాం మితభాషణశీలానామ్ - న తు పరాభవాయ, యశసే కీర్త్యే * 'యశః కీర్తిః సమజ్ఞా చ' ఇత్యమరః, విజిగీషూణాం విజేతుమిచ్ఛూనామ్ - న త్వర్థసంగ్రహాయ, ప్రజాయై సంతానాయ, గృహమేధినాం దారపరిగ్రహిణామ్ - న తు కామోపభోగాయ, అత్ర 'త్యాగాయ' ఇత్యాదిషు *'చతుర్థీ తదర్థ-'ఇత్యాదినా తాదర్థ్యే చతుర్థీసమాసవిధానజ్ఞాపకాచ్చతుర్థీ, గృహైర్దారైర్మేధన్తే సంగచ్ఛన్త ఇతి గృహమేధినః * 'దారేష్వపి గృహాః' ఇత్యమరః * 'జాయా చ గృహిణీ గృహమ్' ఇతి హలాయుధః * 'మేధృ సంగమే' ఇతి ధాతోర్ణినిః; ఏభిర్విశేషణైః పరోపకారిత్వం సత్యవచనత్వం యశఃపరత్వం పితౄణవిముక్తిశ్రద్ధాళుత్వం చ వివక్షితాని.

శైశవేఽభ్యస్తవిద్యానాం, యౌవనే విషయైషిణాం,
వార్ధకే మునివృత్తీనాం, యోగే నాన్తే తనుత్యజామ్, 8

టీక —శైశవే = బాల్యమందు, అభ్య...నామ్—అభ్యస్త = నేర్వఁబడిన - విద్యానామ్ = విద్యలుగలట్టియు, యౌవనే = జవ్వనమందు, విష...మ్— విషయ = భోగమును - ఏషిణామ్ = కోరునట్టియు, వార్ధకే = ముదిమియందు, ముని...నామ్-

మునీ = ఋషులయొక్క - వృత్తీనామ్ = వ్యాపారమువంటి వ్యాపారముగలయట్టియు, అన్తే = కడపట, యోగేన = పరమాత్మధ్యానముచేత, తనుత్యజామ్—తను = దేహము - త్యజామ్ = విడుచునట్టియు,—

భా.—(ఆ రఘువంశపు రాజులు ఇంక నెట్టివా రనఁగా:—)బాల్యమందు బ్రహ్మచర్య పూర్వకముగా వేదాది విద్యలు నేర్చి, యౌవనమందు గృహస్థాశ్రమ ధర్మము నడపి, ముసలితనమున వానప్రస్థాశ్రమము నవలంబించి, అంత్యకాలమందు పరమాత్మధ్యానముచే దేహమును వదలినవారు.

వ్యా.—శైశవ ఇతి.—శిశో ర్భావః శైశవం బాల్యమ్ * 'ప్రాణభృజ్జాతివయో వచనోద్గాత్ర -' ఇత్యఞ్ప్రత్యయః * 'శిశుత్వం శైశవం బాల్యమ్' ఇత్యమరః - తస్మిన్ వయ, స్యభ్యస్తవిద్యానామ్ - ఏతేన బ్రహ్మచర్యాశ్రమో వివక్షితః, యూనో భావో యౌవనం తారుణ్యమ్ * యువాదిత్వా దణ్ప్రత్యయః * 'తారుణ్యం యౌవనం సమమ్' ఇత్యమరః - తస్మిన్ వయసి, విషయైషిణాం భోగాఽభిలాషిణామ్ - ఏతేన గృహస్థాశ్రమో వివక్షితః, వృద్ధస్య భావో వార్ధకం వృద్ధత్వమ్ * 'ద్వన్ద్వమనోజ్ఞాదిభ్యశ్చ' ఇతి వుఞ్ప్రత్యయః * 'వార్ధకం వృద్ధసంఘాతే వృద్ధత్వే వృద్ధకర్మణి' ఇతి విశ్వః- సంఘాతార్థేఽత్ర * 'వృద్ధాచ్చ' ఇతి వక్తవ్యాత్ సామూహికో వుఞ్ - తస్మిన్ వార్ధకే వయసి, మునీనాం వృత్తి ర్యేషాం తేషామ్ - ఏతేన వానప్రస్థాశ్రమో వివక్షితః- అన్తే శరీరత్యాగకాలే యోగేన పరమాత్మధ్యానేన * 'యోగః సంనహనోపాయ ధ్యాన సంగతియుక్తిషు' ఇత్యమరః-తనుం దేహం త్యజన్తీతి తనుత్యజః * 'అన్యేభ్యోఽపి దృశ్యతే' ఇతి క్విప్ - తేషాం తనుత్యజాం దేహత్యాగినామ్ * 'కాయో దేహః క్లీబపుంసోః స్త్రియాం మూర్తి స్తను స్తనూః' ఇత్యమరః-ఏతేన భిక్ష్వాశ్రమో వివక్షితః.

రఘూణా మన్వయం వక్ష్యే తనువాగ్విభవోఽపి సన్,
తద్గుణైః కర్ణ మాగత్య చాపలాయ ప్రచోదితః. 9

టీక.—(సోఽహమ్=లబ్ధప్రవేశుఁడనైన నేను, అని 5-వ శ్లోకమునుండి తెచ్చుకొనవలయును,) తను...సన్—తను=కొంచెమే అయిన (విభవమునకు విశేషణము)-వాక్=వాక్కుయొక్క-విభవః అపి సన్=ప్రసరణము కలవాఁడను అయ్యును, తద్గుణైః-తత్=ఆరఘువంశ రాజులయొక్క - గుణైః=పూర్వోక్తములయిన గుణములచేత, కర్ణమ్=(నా) చెవిని, ఆగత్య = పొంది (పొందినవి గుణములు), చాపలాయ = అవిమృశ్యకరణము కొఱకు, ప్రచోదితః సన్ = ప్రేరింపఁబడినవాఁడను అగుచు, (అనఁగా వారిగుణములు నా చెవికడకు వచ్చినవై నన్ను అవిమృశ్యకరణమునకు ప్రేరించినవి గావున - అవిమృశ్య

కరణ మనఁగా సాధకబాధకము లాలోచించుకొనక ఒకపని సేయుట.) రఘూణామ్ = రఘువంశపురాజులయొక్క, అన్వయం = వంశమును (వంశచరిత్రమును), వక్ష్యే = చెప్పఁబోవుచున్నాను.

తా.—ఆరఘువంశ రాజుల గుణములు నాచెవిం జొచ్చి నన్ను సాధకబాధకము లాలోచించుకొననీయక ప్రేరేంచినందున నేను నావాగ్విభవము కొంచెమే యైనను, వారి వంశచరిత్రమును చెప్పం గడంగినాఁడను.

వ్యా.—రఘూణా మితి.—సోఽహం లబ్ధప్రవేశః, తను వాగ్విభవోఽపి స్వల్పవాణీప్రసారోఽపి సన్, తేషాం రఘూణాం గుణైః స్తద్గుణైః - ఆజన్మశుద్ధ్యాదిభిః కర్ణ్యభిః, కర్ణం మమ శ్రోత్ర, మాగత్య, చాపలాయ చాపలం చపలక ర్మావిమృశ్యకరణరూపం కర్తుమ్ * యువాదిత్వాత్ కర్మణ్యణ్ * 'క్రియార్థోపపదస్య' ఇత్యాదినా చతుర్థీ, ప్రచోదితః ప్రేరితః సన్, రఘూణా, మన్వయం తద్విషయప్రబన్ధం, వక్ష్యే. కులకమ్.

సంప్రతి స్వప్రబన్ధపరీక్షార్థం సతః ప్రార్థయతే. —

తం సన్తః శ్రోతు మర్హన్తి సదసద్వ్యక్తిహేతవః,
హేమ్నః సంలక్ష్యతే హ్యగ్నౌ విశుద్ధిః శ్యామికాఽపి వా. 10

టీక.—తం=రఘువంశమనెడి నాప్రబంధమును, సద...వః—సత్ = గుణములు- అసత్ = దోషములు-(వీనియొక్క) - వ్యక్తి = వివేచనయందు - హేతవః = కర్తలగు, సన్తః = విద్వాంసులు, శ్రోతుమ్ = వినుటకు, అర్హన్తి = తగుదురు; (తథా) హి = అది సరి, హేమ్నః = బంగారముయొక్క, విశుద్ధిః = పారిశుద్ధ్యముగాని, శ్యామికా అపి వా = మాలిన్యముగాని, అగ్నౌ = నిప్పునందు, సంలక్ష్యతే = కానఁబడును.

తా.— బంగారముయొక్క పరిశుద్ధిగాని ఇతరలోహముతోడి కలపడముచేతనయిన మాలిన్యముగాని నిప్పులోఁ దప్ప వేఱొకటఁ దెలియదు, అట్లే ప్రబంధముయొక్క గుణదోషములు విద్వాంసులచే స్పష్టపడునుగాని, ఇతరులచేత స్పష్టపడవు; కావున విద్వాంసులే నాప్రబంధమును విన నర్హులు, ఇతరులు గారు.

వ్యా.— త మితి.— తం రఘువంశాఖ్యం ప్రబన్ధం, సదసతో ర్గుణదోషయో ర్వ్యక్తే - ర్హేతవః కర్తారః, సన్తః శ్రోతు మర్హన్తి; తథా హి, హేమ్నో, విశుద్ధి ర్నిర్దోషస్వరూపం, శ్యామికాఽపి లోహాన్తరసంసర్గాత్మకో దోషోఽపి వా,ఽగ్నౌ సంలక్ష్యతే నాన్యత్ర - తద్వదత్రాపి సన్త ఏవ గుణదోషవివేకాధికారిణః - నాన్య ఇతి భావః.

వర్ణ్యం శ స్తూపక్షిపతి.—

వైవస్వతో మను ర్నామ మాననీయో మనీషిణామ్
ఆసీ న్మహీక్షితా మాద్యః ప్రణవ శ్ఛన్దసా మివ. 11

టీక.—మనీషిణామ్=విద్వాంసులకు, మాననీయః = పూజ్యుఁడై, ఛన్దసామ్ = వేదములకు, ప్రణవ ఇవ = ఓంకారము వలె, మహీక్షితామ్ = రాజులకు, ఆద్యః = మొదటివాఁడై, వైవస్వతో నామ = వైవస్వతుఁడు అని ప్రసిద్ధుఁడైన, మనుః=మనువు, ఆసీత్ = ఉండెను.

తా.—విద్వాంసులకు పూజనీయుఁడై వేదముల కెల్ల ఓంకారము ఎట్లో అట్లే రాజుల కెల్ల ఆద్యుఁడై వైవస్వతుఁ డని ప్రసిద్ధుఁ డయిన మనువు ఉండెను.

వ్యా.—వైవస్వత ఇతి.—మనస ఈషిణో మనీషిణో ధీరాః - విద్వాంస ఇతి యావత్ * పృషోదరాదిత్వాత్ సాధుః-తేషాం, మాననీయః పూజ్యః, ఛన్దసాం వేదానామ్ * ఛన్దః పద్యే చ వేదే చ' ఇతి విశ్వః, ప్రణవ ఓంకార, ఇవ, మహీం క్షియన్తీశత ఇతి మహీక్షితః క్షితీశ్వరాః * క్షిధాతో రైశ్వర్యార్థాత్ క్విప్ తుగాగమ శ్చ - తేషా మాద్య ఆదిభూతః, వివస్వతః సూర్య స్యాపత్యం పుమాన్ వైవస్వతో నామ వైవస్వత ఇతి ప్రసిద్ధో, మను రాసీత్.

తదన్వయే శుద్ధిమతి ప్రసూతః శుద్ధిమత్తరః
దిలీప ఇతి రాజేన్దు రిన్దుః క్షీరనిధా వివ. 12

టీక.—శుద్ధిమతి = పరిశుద్ధికలదైన, తదన్వయె - తత్ = ఆమనువుయొక్క - అన్వయే = వంశమందు, శుద్ధిమత్తరః మిక్కిలి పరిశుద్ధికలవాఁడైన, దిలీప ఇతి = దిలీపుఁడు అనెడు, రాజేన్దుః = రాజశ్రేష్ఠుఁడు, క్షీరనిధా=పాలకడలియందు, ఇన్దు రివ = చంద్రుఁడుంబోలె, ప్రసూతః = పుట్టెను.

తా.—పరిశుద్ధ మయిన పాలసముద్రమందు పరిశుద్ధతరుఁ డయిన చంద్రుఁడు జనించినట్లు పరిశుద్ధ మయిన యా మనువంశమందు పరిశుద్ధతరుఁ డైన దిలీపమహారాజు జనించెను.— ఆమహావంశమునకుఁ దగినవాఁడును సర్వలోకాహ్లాదకరుఁడు నను నిత్యాదికము భావము.

వ్యా.—తదన్వయ ఇతి.—శుద్ధి రస్యా స్తీతి శుద్ధిమాన్ - తస్మిన్ శుద్ధిమతి, తదన్వయే తస్య మనో రన్వయే వంశే * 'అన్వవాయోఽన్వయో వంశో గోత్రం చాభిజనః కులమ్' ఇతి హలాయుధః - అతిశయేన శుద్ధిమాన్ శుద్ధిమత్తరః * 'ద్వివచన విభజ్యోప -' ఇత్యాదినా తరప్, దిలీప, ఇతి ప్రసిద్ధో, రాజా ఇన్దు రివ రాజేన్దూ రాజశ్రేష్ఠః* ఉపమితం వ్యాఘ్రాదిభి రిత్యాదినా సమాసః, క్షీరనిధా విన్దు రివ, ప్రసూతో జాతః.

'వ్యూఢ-' ఇత్యాదిభి స్త్రిభిః శ్లోకై ర్దిలీపం విశినష్టి.

వ్యూఢోరస్కో వృషస్కన్ధః సాలప్రాంశు ర్మహాభుజః
ఆత్మకర్మక్షమం దేహం క్షాత్రో ధర్మ ఇవాశ్రితః. 13

టీక.—వ్యూఢోరస్కః - వ్యూఢ = విశాలమైన - ఉరస్కః = ఱొమ్ముగలవాఁడును, వృషస్కన్ధః—వృష=ఎద్దుయొక్క - స్కన్ధః = మూఁపురమువంటి మూఁపులుగలవాఁడును, సాలప్రాంశుః—సాల=మద్దిచెట్టువలె - ప్రాంశుః = ఉన్నతుఁడును, మహాభుజః - మహత్ = గొప్పవైన - భుజః = బాహువులుగలవాఁడును, (అయి), ఆత్మ...మమ్—ఆత్మ=తనయొక్క (అనఁగా క్షాత్త్రధర్మముయొక్క) -కర్మ=వ్యాపారమునకు - క్షమం = తగినట్టి, దేహమ్ = శరీరమును, ఆశ్రితః = తాల్చిన, క్షాత్త్రః = క్షత్త్రసంబంధి యగు, ధర్మ ఇవ=ధర్మమో యనునట్లు, (అనఁగా పరాక్రమమో యనునట్లు), (స్థితః = ఉండెను.)

తా.—వెడందఱొమ్ము, ఎద్దుమూఁపురమువంటి మూఁపులు, మద్దిచెట్టుయొక్క పొడుగవంటిపొడుగు, నిడుపులయిన బాహువులును, గలవాఁడై యారాజు క్షత్త్రవృత్తముయొక్క పనులకుఁ దగినట్టి దేహమును దాల్చిన క్షత్త్రధర్మమో యనునట్లు ఉండెను.

వ్యా.— వ్యూఢేతి.— వ్యూఢం విపుల ముఱో యస్య స వ్యూఢోరస్కః * 'ఉరఃప్రభృతిభ్యః కప్' * 'వ్యూఢం విపులం భద్రం స్ఫారం సమం వరిష్ఠం చ' ఇతి యాదవః - వృషస్య స్కన్ధ ఇవ స్కన్ధో యస్య స తథా * 'స ప్తమ్యుపమాన -' ఇత్యాది నోత్తరపదలోపీ బహువ్రీహిః, సాలో వృక్ష ఇవ ప్రాంశు రున్నతః సాలప్రాంశుః * 'ప్రాకారవృక్షయోః సాలః సాలః సర్జతరుః స్మృతః -' ఇతి యాదవః *'ఉచ్చప్రాంశూన్నతోదగ్రోచ్ఛ్రితా స్తుఙ్గే' ఇత్యమరః, మహాభుజో మహాబాహుః, ఆత్మకర్మక్షమం స్వవ్యాపారానురూపం, దేహ మాశ్రితః ప్రాప్తః, క్షాత్త్రః క్షత్త్రసంబన్ధీ, ధర్మ ఇవ స్థితః - మూర్తిమాన్ పరాక్రమ ఇవ స్థిత ఇత్యుత్ప్రేక్షా.

సర్వాతిరిక్తసారేణ సర్వ తేజోఽభిభావినా
స్థితః సర్వోన్నతే నోర్వీం క్రాన్త్వా మేరు రివాత్మనా. 14

టీక.—(ఆరాజు), సర్వా...ణ—సర్వ=ఎల్లభూతములకంటె - అతిరిక్త=ఎక్కువయైన - సారేణ = బలముగలిగినట్టియు, సర్వ...నా--సర్వ=సకలభూతములను - తేజః = తేజస్సుచేత - అభిభావినా = తిరస్కరించునట్టియు, సర్వోన్నతేన - సర్వ=అన్నిటికంటెను, ఉన్నతేన = పొడుగైనట్టియు, ఆత్మనా=ఒడలిచేత, మేరు రివ = మేరుపర్వతము వలె, ఉర్వీమ్=భూమిని, క్రాన్త్వా=ఆక్రమించి, స్థితః=ఉన్నవాఁడు.

తా.— ఎల్లభూతములకంటె బలాధిక మగుట, ఎల్లభూతములను తేజస్సుచేత తిరస్కరించుట, అన్నిటికంటెను ఔన్నత్యము కలిగి యుండుట, భూమిని ఆక్రమించుట,- అను నీ ధర్మములయందు అతనిదేహము మేరుపర్వతమును బోలి యుండెను.

వ్యా.— సర్వాతిరిక్తేతి.— సర్వాతిరిక్తసారేణ సర్వేభ్యో భూతేభ్యోఽధికబలేన * 'సారో బలే స్థిరాంశే చ' ఇత్యమరః, సర్వాణి భూతాని తేజసాఽభిభవతీతి సర్వతేజోఽభిభావీ తేన, సర్వేభ్య ఉన్నతేన, ఆత్మనా శరీరేణ * 'ఆత్మా దేహే ధృతౌ జీవే స్వభావే పరమాత్మని' ఇతి విశ్వః, మేరురివ, ఉర్వీం క్రాన్త్వాఽఽక్రమ్య స్థితః; మేరావపి విశేషణాని తుల్యాని.

'అష్టాభిశ్చ సురేన్ద్రాణాం మాత్రాభిర్నిర్మితో నృపః;
తస్మా దభిభవ త్యేష సర్వభూతాని తేజసా.'

ఇతి మనువచనా ద్రాజ్ఞః సర్వతేజోఽభిభావిత్వం జ్ఞేయమ్.

ఆకారసదృశప్రజ్ఞః, ప్రజ్ఞయా సదృశాగమః,
ఆగమైః సదృశారమ్భ, ఆరమ్భసదృశోదయః. 15

టీక.— ఆకార...జ్ఞః— ఆకార = స్వరూపముతో - సదృశ = సమమయిన - ప్రజ్ఞః = తెలివిగలవాఁడును, ప్రజ్ఞయా = ప్రజ్ఞతో, సదృ...మః — సదృశ = సమమైన - ఆగమః = శాస్త్ర(జ్ఞాన)ముకలవాఁడును, ఆగమైః = శాస్త్రజ్ఞానముతో, సదృ...మ్భః — సదృశ = సమమైన - ఆరమ్భః = పని కలవాఁడును, ఆరమ్భ...యః — ఆరమ్భ = పనితో - సదృశ = సమమైన - ఉదయః = ఫలముకలవాఁడును.

తా.— ఆ దిలీపమహారాజు ఆకారమునకు తగిన తెలివియు, ఆ తెలివికి తగిన శాస్త్రజ్ఞానమును, ఆ శాస్త్రజ్ఞానమునకు తగిన కార్యములును, ఆ కార్యములకు తగిన ఫలములును, కలవాఁడుగా నుండెను.

వ్యా.— ఆకారేతి.— ఆకారేణ మూర్త్యా - సదృశీ ప్రజ్ఞా యస్య సః ప్రజ్ఞయా సదృశాగమః ప్రజ్ఞానురూపశాస్త్రపరిశ్రమః, ఆగమైః సదృశ ఆరమ్భః కర్మ యస్య స తథోక్తః, ఆరభ్యత ఇత్యారమ్భః కర్మ - తత్సదృశ ఉదయః ఫలసిద్ధిర్యస్య స తథోక్తః.

భీమకాన్తై ర్నృపగుణైః స బభూవోపజీవినామ్
అధృష్య శ్చాభిగమ్య శ్చ యాదోరత్నై రివార్ణవః. 16

టీక.— సః— ఆ, దిలీపమహారాజు, భీమకాన్తైః— భీమ = భయంకరములును -

కాన్తైః=మనోహరములును, (అయినట్టి), నృపగుణైః—నృప=రాజులయొక్క-గుణైః=గుణములచేత, ఉపజీవినామ్ = ఆశ్రితులకు, యాదోరత్నైః—యాదః = జలజంతువుల చేతను-రత్నైః = మణులచేతను, అర్ణవః ఇవ = సముద్రుఁడు ఎట్లో అట్లే, అధృష్య శ్చ=చెనకరానివాఁడును, అభిగమ్య శ్చ=ఆశ్రయింపఁదగినవాఁడును, బభూవ= ఆయెను.

తా. సముద్రము, తన్నాశ్రయించి జీవించునట్టి (యోడవర్తకులు లోనగు) వారికి, మొసళ్లు తిములు తిమింగిలములు లోనగు జంతువులమూలముగా భయంకరముగాను, ముత్తెములు పగడములు లోనగు రత్నములమూలముగా ఆశ్రయణీయముగాను, ఉన్నది గదా; అట్లే తన యాశ్రితులకు ఆ దిలీపమహారాజు, భయంకరములయిన తేజః పరాక్రమాది రాజగుణముల మూలముగా చెనకుటకు అశక్యుఁడుగాను, మనోహరములయిన కులశీల దాక్షిణ్యాది రాజగుణముల మూలముగా సేవనీయుఁడుగాను ఉండెను.

వ్యా.—భీమేతి.— భీమైశ్చ కాన్తైశ్చ, నృపగుణై రాజగుణై స్తేజః ప్రతాపాదిభిః కులశీలదాక్షిణ్యాదిభి శ్చ, స దిలీప, ఉపజీవినా మాశ్రితానామ్, యాదోభి ర్జలజన్తుభిః - 'యాదాంసి జలజన్తవః' ఇత్యమరః - రత్నైః, శ్చార్ణవ ఇవ, అధృష్యోఽనభిభవనీయ, శ్చాభిగమ్య ఆశ్రయణీయ శ్చ, బభూవ.

రేఖామాత్ర మపి క్షుణ్ణా దామనో ర్వర్త్మనః పరం
న వ్యతీయుః ప్రజా స్తస్య నియన్తు ర్నేమివృత్తయః. 17

టీక.—నియన్తుః= దండించువాఁడయిన - సారథియయిన (అనియు), తస్య= ఆ దిలీపమహారాజుయొక్క, నేమి వృత్తయః - నేమి = చక్రాగ్రముయొక్క (=బండి కంటి యంచుయొక్క) - వృత్తయః = వ్యాపారమువంటి వ్యాపారము కలవారయిన, ప్రజాః = ప్రజలు, ఆ మనోః=మనుచక్రవర్తి మొదలుకొని, క్షుణ్ణాత్ = ఆచరింపఁబడిన - నలిఁగింపఁబడిన(నలిఁగిన) (అనియు), వర్త్మనః =అచారమునకంటె - దారికంటె(అనియు), పరం = ఎక్కువగా, రేఖామాత్రమ్ అపి= ఒకగీఁతపాటి యయినను, న వ్యతీయుః=అతిక్రమింపరైరి.

తా. — నేర్పరి యగుసారథి బండిచక్రమును నలిఁగిన జాడలోనే ఇంచుకయైనను అటు ఇటు ఒసిలిపోనీక యెట్లు నడుపునో, తప్పు చేసినవారిని సరిగా దండించువాఁడయిన యారాజు అట్లే ప్రజలను మనుచక్రవర్తినాఁటినుండి వాడుకలో నున్న సదాచారమును కొంచెమయినను అతిక్రమింపకుండునట్లుగా నడుపుచుండెను.

వ్యా.— రేఖామాత్ర మితి.— నియన్తుః శిక్షకస్య సారథే శ్చ, తస్య దిలీపస్య సంబన్ధిన్యో, నేమీనాం చక్రధారాణాం వృత్తి రివ వృత్తి ర్వ్యాపారో యాసాం తాః

*'చక్రధారా ప్రధి ర్నేమిః' ఇతి యాదవః * 'చక్రం రథాఙ్గం తస్యాన్తే నేమిః స్త్రీ స్యాత్ప్రధిః పుమాన్' ఇత్యమరః, ప్రజాః, ఆ మనోః మను మారభ్యే త్యభివిధిః- *పదద్వయం చైతత్-సమాసస్య వైభాషికత్వాత్, క్షుణ్ణా దభ్యస్తాత్ ప్రహతా చ్చ, వర్త్మనః ఆచారపద్ధతే రధ్వన శ్చ, పర మధికమ్ - ఇత స్తత ఇ త్యర్థః, రేఖా ప్రమాణ మ స్యేతి రేఖామాత్రం రేఖాప్రమాణమ్ - ఈష ద పీ త్యర్థః * 'ప్రమాణే ద్వయసచ్-' ఇత్యాదినా మాత్రచ్ ప్రత్యయః - పరశబ్దవిశేషణం చైతత్, న వ్యతీయు ర్నాతిక్రాన్త వత్యః; కుశల సారథి ప్రేషితా రథనేమయ ఇవ తస్య ప్రజాః పూర్వక్షుణ్ణమార్గం న జహు రితి భావః.

ప్రజానా మేవ భూత్యర్థం స తాభ్యో బలి మగ్రహీత్,
సహస్రగుణ ముత్స్రష్టు మాదత్తే హి రసం రవిః. 18

టీక.—సః=ఆదిలీపమహారాజు, ప్రజానాం = జనులయొక్క, - భూత్యర్థమ్ ఏవ=మేలుకొఱకే, తాభ్యః=వారివలననుండి, బలిమ్=పన్నును, అగ్రహీత్ = కైకొనెను; తథాహి=అది సరియే; రవిః=సూర్యుఁడు, సహస్రగుణమ్ (యథాతథా) = వేయిరెట్లుగా, ఉత్స్రష్టుం = ఇచ్చుటకొఱకు, రసమ్ = జలమును, ఆదత్తే = గ్రహించును.

తా.— సూర్యుఁడు వేయింతలుగా వర్షించుటకొఱకే భూమినుండి జలమును పీల్చును, ఆదిలీపమహారాజును అట్లే ప్రజలకు దొంగతనములు కఱవులు మొదలయిన బాధలను తొలఁగించి వేయింతలు మేలుచేయుటకై వినియోగించుటకొఱకే వారివలననుండి పన్నును కైకొనెను.

వ్యా.—ప్రజానా మితి.— స రాజా ప్రజానాం, భూత్యా అర్థాయ భూత్యర్థం వృద్ధ్యర్థ మేవ * అర్థేన సహ నిత్యసమాసః సర్వలిఙ్గతా చ వక్తవ్యా - గ్రహణక్రియా విశేషణం చైతత్, తాభ్యః ప్రజాభ్యో బలిం షష్ఠాంశరూపం కర మగ్రహీత్ *'భాగధేయః కరో బలిః' ఇత్యమరః, తథా హి - రవిః సహస్రం గుణా యస్మిన్ కర్మణి తద్యథా తథా సహస్రగుణం సహస్రధా, ఉత్స్రష్టుం దాతుమ్ - ఉత్సర్జన క్రియావిశేషణం చైతత్, రస మమ్బు, ఆదత్తే గృహ్ణాతి.

'రసో గన్ధే రసే స్వాదే తిక్తాదౌ విషరాగయోః,
శృఙ్గారాదౌ ద్రవే వీర్యే దేహధాత్వమ్బుపారదే.' ఇతి విశ్వః.

సంప్రతి బుద్ధిశౌర్యసంపన్నస్య తస్యార్థసాధనేషు పరానపేక్షత్వ మాహ.—

సేనా పరిచ్ఛద స్తస్య, ద్వయ మే వార్థసాధనమ్.—
శాస్త్రే ష్వకుణ్ఠితా బుద్ధి, ర్మౌర్వీ ధనుషి చాతతా. 19

టీక.—తస్య = ఆదిలీపమహారాజునకు, సేనా = దండు, పరిచ్ఛదః = పరిజనమాత్రముగా నుండెను, అర్థసాధనమ్—అర్థ=ప్రయోజనముయొక్క - సాధనం = సాధనమన్ననో, శాస్త్రేషు=శాస్త్రములయందు, అకుణ్ఠితా = మొక్కవోనియట్టి, బుద్ధిః= తెలివియు, ధనుషి = వింటియందు, ఆతతా=ఎక్కుపెట్టఁబడినటువంటి, మౌర్వీ చ = అల్లెత్రాడును, ద్వయమేవ = (అను) నీ రెండే.

తా.— ఆ దిలీపమహారాజు చతురంగబలమును రాజపరిఛవమాత్రమునకే ఉంచుకొనెను గాని కార్యములను సాధించుటకుఁ గాదు. అటుయిన కార్యములను ఎట్లు సాధించె ననఁగా, శాస్త్రములయందు అప్రతిహత మయిన బుద్ధిచేతను ఎక్కుపెట్టిన వింటిచేతను అనఁగా నీతియు క్త విక్రమముచేత స్వశక్తిచేతనే సాధించెను.

వ్యా.— సే నేతి.— తస్య రాజ్ఞః సేనా చతురఙ్గబలమ్, పరిచ్ఛాద్యతేఽనేనేతి పరిచ్ఛద ఉపకరణం బభూవ - ఛత్త్రచామరాదితుల్య మభూ దిత్యర్థః*'పుంసి సంజ్ఞాయాం ఘః ప్రాయేణ' ఇతి ఘుప్రత్యయః * 'ఛాదే ర్ఘేఽద్వ్యుపసర్గస్య' ఇత్యుపధాహ్రస్వః, అర్థస్య ప్రయోజనస్య తు - సాధనం, ద్వయమేవ, శాస్త్రే, ష్వకుణ్ఠితాఽవ్యాహతా బుద్ధిః - 'వ్యాపృతా' ఇత్యపి పాఠః, ధను, ష్యాతతాఽఽరోపితా, మౌర్వీ జ్యా చ, * 'మౌర్వీ జ్యా శిఞ్జినీ గుణః' ఇత్యమరః; నీతిపురస్సర మేవ తస్య శౌర్య మభూ దిత్యర్థః.

తస్య సంవృతమన్త్రస్య గూఢాకారేఙ్గితస్య చ
ఫలానుమేయాః ప్రారమ్భాః సంస్కారాః ప్రాక్తనా ఇవ. 20

టీక. —సం...స్య.—సంవృత = దాఁపఁబడిన - మన్త్రస్య = కార్యాలోచనల వాఁడును, గూఢా...స్య చ—గూఢ = మఱుఁగుసేయఁబడిన - ఆకార = ముఖవికారములును - ఇఙ్గితస్య = చేష్టలును కలవాఁడును, అయిన, తస్య = ఆ దిలీపమహారాజుయొక్క, ప్రారమ్భాః = సామాద్యుపాయ ప్రయోగములు, ప్రాక్తనాః = పూర్వజన్మమందు పుట్టిన - సంస్కారా ఇవ = వాసనలుం బోలె, ఫలానుమేయాః—ఫల= కార్యసిద్ధిచేత - అనుమేయాః = ఊహింపఁదగినవి (గా నుండెను).

తా.—ఆరాజు కార్యలోచనను మూఁడవవానికి తెలియనీకయు తన శోక హర్షాదులను ముఖరాగాది వికారములచేతఁగాని చేష్టలచేతఁగాని తెలియనీకయు సామాదులను ప్రయోగించుచుండెను. మఱి అవి యితరులకు తెలియుటయె ట్లనఁగా—లోకములో ఒకరు అనుభవించుచుండు సుఖదుఃఖములను బట్టి వారు పూర్వజన్మమున పుణ్యము చేసినవా రనియు పాపముచేసినవా రనియు ఇతరులు ఊహించునట్లుగానే, ఆరాజుయొక్క కార్యసిద్ధులను బట్టి 'ఇందునిమిత్తమై యీప్రయోగము గావించి యుండును, అందునిమి

త్తమై యాప్రయోగముం గావించియుండును.' అని యితరులు ఊహించి తెలిసికోవలసి యుండెను.—అతని ప్రారంభములు అంత గుప్తము లని భా.

వ్యా.— త స్యేతి.— సంవృత మన్త్రస్య గుప్తవిచారస్య * 'వేద భేదే గుప్త వాదే మన్త్రః' ఇత్యమరః - శోకహర్షాదిసూచకో భ్రుకుటీ ముఖరాగాది రాకారః- ఇఙ్గితం చేష్టితం హృదయగతవికారో వా,* 'ఇఙ్గితం హృద్గతో భావో బహిరాకార ఆకృతిః' ఇతి సజ్జనః - గూఢే అకారేఙ్గితే యస్య, స్వవాక్చాపలా దాప్తపరమ్పరయా ముఖరాగాది లిఙ్గై ర్వాఽతృతీయగామి మన్త్రస్య తస్య, ప్రారభ్యన్తే ఇతి ప్రారమ్భాః సామా ద్యుపాయప్రయోగాః, ప్రా గిత్యవ్యయేన పూర్వజ న్మోచ్యతే - తత్ర భవాః ప్రాక్తనాః * 'సాయం చిర -' ఇత్యాదినా ట్యుల్ప్రత్యయః - సంస్కారాః పూర్వకర్మవాసనా ఇవ, ఫలేన కార్యే - ణానుమేయా అనుమాతుం యోగ్యా, ఆసన్. అత్ర యాజ్ఞవల్క్యః—

> 'మన్త్రమూలం యతో రాజ్య, మతో మన్త్రం సురక్షితం
> కుర్యా ద్యథా తన్న విదుః కర్మణా మాఫలోదయాత్.' ఇతి.

సంప్రతి త్రాసా ద్యుపాధీ న్వినై వాత్మరక్షాదికం కృతవా నిత్యాహ.—

> జుగోపాత్మాన మత్రస్తో, భేజే ధర్మ మనాతురః,
> అగృధ్ను రాదదే సోఽర్థ, మసక్తః సుఖ మన్వభూత్. 21

టీక.—(ఆ దిలీపమహారాజు), అత్రస్తః సన్ = భయపడనివాఁ డయ్యును, ఆత్మానం = శరీరమును, జుగోప = కాపాడుకొనెను. అనాతురః = రోగికానివాఁ డయ్యును, ధర్మం = పుణ్యమును, భేజే = ఆచరించెను. అగృధ్నుః = కాంక్షలేనివాఁ డయ్యును, అర్థమ్ = ధనమును, ఆదదే = పుచ్చుకొనెను. అసక్తః = సక్తిలేనివాఁ డయ్యును, సుఖం = సౌఖ్యమును, అన్వభూత్ = అనుభవించెను.

తా.—ఆదిలీపమహారాజు శరీరము ధర్మసాధనములలో ప్రధాన మయినది గావున ధర్మాదికములు సాధించుటకై శరీరమును కాపాడుకొన్నవాఁడేగాని శరీరమునకు అపాయము కలుగు నను భయముచేత కాపాడుకొన్నవాఁడు గాఁడు. ఆయన వ్యాధిరహితుఁ డయ్యును ధర్మమును చేయుచుండెను; ఆచేయుట ధర్మముకొఱకేగాని వ్యాధిశాంతికిఁ గాదు. ధనమును తత్తద్వినియోగార్థము స్వీకరించెనే గాని ధనకాంక్షచేత స్వీకరింప లేదు. భోగములను ప్రాప్తము లగుటచేత అనుభవించెనేగాని ఆసక్తిచేత అనుభవింప లేదు.

వ్యా.—జుగో పేతి.—సః అత్రస్తోఽభీతః సన్ * 'త్రస్తో భీరు భీరుక భీలుకాః' ఇ త్యమరః-త్రాసోపాధి మన్తరే ణైవ - త్రివర్గసిద్ధేః ప్రథమ సాధనత్వా దే వాత్మానం

శరీరం జాగోప రక్షితవాన్, అనాతురో౽రుగ్ణ ఏవ, ధర్మం సుకృతం, భేజే అర్జితవానిత్యర్థః, అగృధ్ను రగర్ధనశీల ఏవ - కాఙ్క్షారహిత ఏ వే త్యర్థః, అర్థ, మాదదే స్వీకృతవాన్ * 'గృధ్నుస్తు గర్ధనః । లుబ్ధో౽భిలాషుక స్తృష్ణక్ సమౌ లోలుపలోలుభౌ' ఇత్యమరః * 'త్రసి గృధి ధృషి క్షిపేః క్నుః' ఇతి క్నుప్రత్యయః, అసక్త ఆసక్తిరహిత ఏవ, సుఖ మన్వభూత్.

పరస్పరవిరుద్ధానా మపి గుణానాం తత్ర సాహచర్య మాసీ దిత్యాహ.—

జ్ఞానే మౌనం, క్షమా శక్తౌ, త్యాగే శ్లాఘావిపర్యయః,
గుణా గుణానుబన్ధిత్వాత్ తస్య సప్రసవా ఇవ. 22

టీక.—జ్ఞానే = ఎఱుకగలిగి యున్నను, మౌనం = చెప్పకుండుట, శక్తౌ = సామర్థ్య మున్నను, క్షమా = ఓర్చుట, త్యాగే= ఈవి కలిగియు, శ్లాఘావిపర్యయః- శ్లాఘా = పొగడుకొనుటయొక్క - విపర్యయః = లేమియు; తస్య = ఆరాజుయొక్క -గుణాః = జ్ఞానాది గుణములు, గుణానుబన్ధిత్వాత్ - గుణ = ఆ మౌనాది గుణములతో - అనుబన్ధిత్వాత్ = కూడుకొని యుండుటవలన, సప్రసవా ఇవ = తోడఁబుట్టినవియుం బోలె, (ఉండినవి).

తా.— ఆరాజు ఒరులవృత్తాంతముల నెఱింగియు వెలిఁ బుచ్చఁడు, తన కపకారము చేసినవారికి ప్రత్యపకారము చేయ సమర్థుఁ డయ్యును అట్లు చేయక ఓర్చును, ఇచ్చియు పొగడుకొనఁడు; ఈ ప్రకారము జ్ఞానమౌనములు, శక్తిక్షమలు, ఈవియు పొగడుకొనమియు, అను నీ పరస్పరవిరుద్ధగుణములు ఆతనియందు ఒకటితో నొకటి కలసియే తోడఁబుట్టువులు అనునట్లు ఒప్పుచుండినవి.

వ్యా.—జ్ఞాన ఇతి.—జ్ఞానే పరవృత్తాన్తజ్ఞానే స త్యపి, మౌనం వాఙ్నియమనం - యథాహ కామన్దకః * 'నాన్యోపతాపి వచనం మౌనవ్రత మిహోచ్యతే' ఇతి, శక్తౌ ప్రతీకార సామర్థ్యే౽పి, క్షమా౽పకారసహనమ్ - అత్ర చాణక్యః *'శక్తానాం భూషణం క్షమా' ఇతి, త్యాగే వితరణే స త్యపి, శ్లాఘాయా వికత్థనస్య - విపర్యయో౽భావః- అ త్రాహ మనుః * 'న దత్త్వా పరికీర్తయేత్' ఇతి; ఇత్థం తస్య గుణా జ్ఞానాదయో, గుణై ర్విరుద్ధై ర్మౌనాదిభి - రనుబన్ధిత్వాత్ సహచారిత్వాత్,సహ ప్రసవో జన్మ యేషాం తే సప్రసవాః సోదరా ఇ వాభూవన్; విరుద్ధా అపి గుణా స్తస్మి న్నవిరోధే నైవ స్థితా ఇ త్యర్థః.

ద్వివిధం వృద్ధత్వం జ్ఞానేన వయసా చ - తత్ర తస్య జ్ఞానేన వృద్ధత్వ మాహ.—

అనాకృష్టస్య విషయై ర్విద్యానాం పారదృశ్వనః
తస్య ధర్మరతే రాసీ ద్వృద్ధత్వం జరసా వినా. 23

టీక.—విషయైః = ఇంద్రియార్థములచేత, అనాకృష్టస్య = ఆకర్షింపఁబడనివాఁడును, విద్యానాం = విద్యలయొక్క, పారదృశ్వనః - పార = అంతమును - దృశ్వనః = చూచినవాఁడును, ధర్మరతేః - ధర్మ = ధర్మమందు - రతేః = ఆసక్తి గలవాఁడును, (అగు), తస్య = ఆదిలీపమహారాజునకు, జరసా వినా = ముదిమి తప్ప తక్కిన, వృద్ధత్వమ్ = వార్ధకము, ఆసీత్ = కలిగెను.

తా.—ఆదిలీపమహారాజునకు వయస్సు యౌవనమే అయినను, వృద్ధున కుండునట్టి యోగ్యత యెల్లను - అనఁగా శబ్దాది విషయములందు వైరాగ్యమును, వేదావేదాంగాది విద్యలయందు సంపూర్ణపాండిత్యంబును, ధర్మమందు ఆసక్తియును, కలిగి యుండెను.

వ్యా.— అనాకృష్టస్యేతి.— విషయైః శబ్దాదిభిః * 'రూపం శబ్దో గన్ధ రసస్పర్శాశ్చ విషయా అమీ' ఇత్యమరః - అనాకృష్టస్యావశీకృతస్య, విద్యానాం వేదవేదాఙ్గాదీనాం, పారదృశ్వనః - పార మన్తం - దృష్టవతః * దృశేః క్వనిప్, ధర్మే రతి ర్యస్య, తస్య రాజ్ఞో, జరసా జరయా, వినా * 'విస్రసా జరా' ఇత్యమరః * 'షిద్భిదాదిభ్యోఽఙ్' ఇత్యఙ్ ప్రత్యయః * 'జరాయా జర సన్యతరస్యామ్' ఇతి జరసాదేశః, వృద్ధత్వం వార్ధక - మాసీత్, తస్య యూనోఽపి విషయ వైరాగ్యాది జ్ఞానగుణసంపత్త్యా జ్ఞానతో వృద్ధత్వ మాసీ దిత్యర్థః; నాథ స్తు చతుర్విధం వృద్ధత్వ మితి జ్ఞాత్వా 'అనాకృష్టస్య' ఇత్యాదినా విశేషణత్రయేణ వైరాగ్య జ్ఞాన శీల వృద్ధత్వా న్యుక్తానీ త్యవోచత్.

ప్రజానాం వినయాధానా ద్రక్షణా ద్భరణా దపి
స పితా; పితర స్తాసాం కేవలం జన్మహేతవః. 24

టీక.—ప్రజానాం = ప్రజలకు, వినయాధానాత్ - వినయ = శిక్షయొక్క - ఆధానాత్ = చేయుటవలనను, రక్షణాత్ = కాపాడుటవలనను, భరణాత్ అపి = పోషించుటవలనను, సః = ఆరాజు, పితా = తండ్రిగా నుండెను. తాసాం = వారికి, పితరః = తండ్రులు, జన్మహేతవః కేవలమ్ - జన్మ = పుట్టుకకు - హేతవః కేవలమ్ = కారణభూతులు మాత్రమే.

తా.—ప్రజలకు తండ్రులు వారి జన్మమునకు హేతుభూతు లగుటచేత మాత్రమే తండ్రులుగాని, సన్మార్గమును నేర్పుటచేతను, అపాయములనుండి రక్షించుటచేతను, అన్నపానాదు లొసంగి పోషించుటచేతను, అతఁడే తండ్రిగా నుండెను.

వ్యా.— ప్రజానామితి.— ప్రజాయన్త ఇతి ప్రజా జనాః * 'ఉపసర్గే చ సంజ్ఞాయామ్' ఇతి డప్రత్యయః * 'ప్రజా స్యాత్ సన్తతౌ జనే' ఇత్యమరః - తాసాం, వినయస్య శిక్షాయాః - ఆధానాత్ కరణాత్ - సన్మార్గప్రవర్తనాదితి యావత్, రక్షణాద్భయహేతుభ్యస్త్రాణాత్ - ఆపన్నివారణాదితి యావత్, భరణాదన్నపానాదిభిః పోషణాదపి - అపిః సముచ్చయే, స రాజా పితాఽభూత్, తాసాం పితరస్తు, జన్మహేతవో జన్మమాత్రకర్తారః కేవలముత్పాదకా ఏవాభూవన్; జననమాత్ర ఏవ పితౄణాం వ్యాపారః - సదా శిక్షారక్షణాదికం తు స ఏవ కరోతీతి తస్మిన్ పితృత్వవ్యపదేశః; ఆహుశ్చ - 'స పితా యస్తు పోషకః' ఇతి.

స్థిత్యై దణ్డయతో దణ్డ్యాన్, పరిణేతుః ప్రసూతయే,
అప్యర్థకామౌ తస్యాస్తాం ధర్మ ఏవ మనీషిణః. 25

టీక.— దణ్డ్యానేవ = దండార్హులను మాత్రమే, స్థిత్యై = లోకప్రతిష్ఠకొఱకు, దణ్డయతః = దండించువాఁడును, ప్రసూతయే = సంతానముకొఱకు, పరిణేతుః = భార్యను గ్రహించువాఁడును, మనీషిణః = విద్వాంసుఁడును, (అయిన), తస్య = ఆ రాజునకును, అర్థకామౌ = అర్థము కామము (అనెడు పురుషార్థములు), అపి = సయితము, ధర్మాయ ఏవ = ధర్మముకొఱకే, ఆస్తామ్ — ఐనవి.

తా.— లోకక్షేమమును సాధించు నిమిత్తమై యీ రాజు దండార్హులను మాత్రమే దండించి వారివలన మాత్రమే దండుగ స్వీకరించుటచేతను, భోగార్థము గాక సంతానార్థము మాత్రమే భార్యను స్వీకరించుటచేతను, విద్వాంసుని కాతనికి అర్థకామముల చేత సయితము ధర్మమే వర్ధిల్లుచుండినది.

వ్యా.— స్థిత్యా ఇతి.— దణ్డమర్హన్తీతి దణ్డ్యాః * 'దణ్డాదిభ్యో యః' ఇతి యప్రత్యయః -

'అదణ్డ్యాన్ దణ్డయన్ రాజా దణ్డ్యాంశ్చైవాఽప్యదణ్డయన్
అయశో మహదాప్నోతి నరకం చైవ గచ్ఛతి.' ఇతి శాస్త్రవచనాత్,

తాన్ దణ్డ్యానేవ, స్థిత్యై లోకప్రతిష్ఠాయై, దణ్డయతః శిక్షయతః, ప్రసూతయే సన్తానాయైవ, పరిణేతుర్దారాన్ పరిగృహ్ణతః, మనీషిణో విదుషః - దోషజ్ఞస్యేతి యావత్ *'విద్వాన్ విపశ్చిద్దోషజ్ఞః సన్ సుధీః కోవిదో బుధః । ధీరో మనీషీ' ఇత్యమరః, తస్య దిలీపస్యార్థకామావపి ధర్మ ఏవాస్తాం జాతౌ * అస్తేర్లఙ్ - అర్థకామసాధనయోర్దణ్డవివాహయోర్లోకస్థాపన ప్రజోత్పాదన రూప ధర్మార్థత్వే నాఽనుష్ఠానాదర్థకామయోరపి ధర్మవిశేషతామాపాదయన్ స రాజా ధర్మోత్తరోఽభూదిత్యర్థః; ఆహ

గౌతమః— * 'న పూర్వాహ్ణ మధ్యన్దిన నాపరాహ్ణ నఫలా న్కుర్యాత్ । యథాశక్తి చ ధర్మార్థకామేషు తేషు ధర్మోత్తరః స్యాత్.' ఇతి.

దుదోహ గాం స యజ్ఞాయ, సస్యాయ మఘవా దివం;
సంపద్వినిమయే నోభౌ దధతు ర్భువనద్వయమ్. 26

టీక.— సః = ఆదిలీప మహారాజు, యజ్ఞాయ = జన్నము చేయుటకొఱకు, గాం = భూమిని, దుదోహ = పిదికెను, మఘవా = ఇంద్రుఁడు, సస్యాయ = పైరును పెంచుటకొఱకు, దివం = స్వర్గమును, దుదోహ = పిదికెను ; ఉభౌ = ఇరువురును, సంపద్వినిమయేన - సంపత్ = తమతమ సంపదలయొక్క - వినిమయేన = ఒండొకరికి ఇచ్చుకోలుచేతను పుచ్చుకోలుచేతను, భువనద్వయం - భువన = లోకముల యొక్క - ద్వయం = జంటను, దధతుః = పోషించిరి.

తా.—ఆదిలీపమహారాజు భూమినుండి పన్ను గ్రహించి దానితో ఇంద్రాది దేవతలకు హవిర్భాగములు దొరకునట్లుగా యజ్ఞములు కావించి స్వర్గమును పోషించెను ; ఇంద్రుఁడు అందులకు సంతుష్టుఁడై ఈతని సస్యములు పెరుఁగునట్లుగా స్వర్గమునుండి వర్షమును కురియించి భూలోకమును పోషించెను ; ఇట్లు ఈ యిరువురును పరస్పరము ఇచ్చుటచేతను పుచ్చుకొనుటచేతను ఈ రెండు లోకములను పోషించుచుండిరి.

వ్యా.— దుదో హేతి.— స రాజా, యజ్ఞాయ యజ్ఞం కర్తుం, గాం భువం, దుదోహ కరగ్రహణేన రిక్తాం చకారే త్యర్థః, మఘవా దేవేన్ద్రః, సస్యాయ సస్యం వర్ధయితుం, దివం స్వర్గం, దుదోహ ద్యులోకా న్మహీలోకే వృష్టి ముత్పాదయామాసే త్యర్థః * 'క్రియార్థోపపదస్య-' ఇత్యాదినా యజ్ఞసస్యాభ్యాం చతుర్థీ, ఏవ ముభౌ, సంపదో వినిమయేన పరస్పర మాదానప్రతిదానాభ్యాం, భువనద్వయం, దధతుః పుపుషతుః; రాజా యజ్ఞై రిన్ద్రలోక మిన్ద్ర శ్చోదకేన భూలోకం పుపోషే త్యర్థః; ఉక్తం చ దణ్డనీతౌ -

'రాజా త్వర్థాన్ సమాహృత్య కుర్యా దిన్ద్రమహోత్సవమ్,
ప్రీణితో మేఘవాహ స్తు మహతీం వృష్టి మావహేత్.' ఇతి.

న కిలానుయయు స్తస్య రాజానో రక్షితు ర్యశః,
వ్యావృత్తా యత్ పరస్వేభ్యః శ్రుతౌ తస్కరతా స్థితా. 27

టీక.—యత్ = ఏకారణమువలన, తస్కరతా = దొంగతనము, పరస్వేభ్యః - పర = ఇతరులయొక్క - స్వేభ్యః = ధనములనుండి, వ్యావృత్తా సతీ = వెనుకకు మరలి

నట్టిదై, శ్రుతౌ = ఆతస్కర శబ్దమందు మాత్రమే, స్థితా = నిలిచినదో, (తత్ = ఆకారణము వలన), రాజానః = (కడమ) రాజులు, రక్షితుః = (చోరాదులనుండి) కాపాడువాఁడయిన, తస్య = ఆ దిలీపమహారాజుయొక్క, యశః = కీర్తిని, న అనుయయుః కిల = పొందరైరి గదా.

తా. — ఆదిలీపమహారాజు లోకములో దొంగతనము ఇతరుల సొత్తులకు కలుగకుండ దొంగతన మనుశబ్దమునకే గలుగునట్లుగా - అనఁగా దొంగతన మన్నమాట ఎక్కడను లేకుండ - చేసినందున, ప్రజారక్షణవిషయమున ఆతని కీర్తిని మఱియే రాజును పొందఁడాయెను.

వ్యా. — న కిలేతి. — రాజానోఽన్యే నృపాః, రక్షితు ర్భయేభ్య స్త్రాతు, స్తస్య రాజ్ఞో, యశో, నానుయయుః కిల నానుచక్రుః ఖలు, కుతః, య ద్యస్మాత్కారణాత్, తస్కరతా చౌర్యం, పరస్వేభ్యః స్వవిషయభూతేభ్యో, వ్యావృత్తా సతీ, శ్రుతౌ వాచకశబ్దే స్థితా ప్రవృత్తా - అపహార్యాన్తరాభావాత్ తస్కరశబ్ద ఏ వాపహృత ఇత్యర్థః - అథవా * 'అత్యన్తాసత్యపి హ్యర్థే జ్ఞానం శబ్దః కరోతి హి' ఇతి న్యాయేన శబ్దే స్థితా స్ఫురితా న తు స్వరూపతోఽస్తీత్యర్థః.

ద్వేష్యోఽపి సమ్మతః శిష్ట స్తస్యార్తస్య యథౌషధం,
త్యాజ్యో దుష్టః ప్రియోఽప్యాసీ దఙ్గుళీ వోరగక్షతా. 28

టీక. — శిష్టః = యోగ్యుఁడు, ద్వేష్యోఽపి = శత్రువైనను, ఆర్తస్య = రోగికి, ఔషధం యథా = మందువలె, తస్య = ఆదిలీపమహారాజునకు, సమ్మతః = అనుమతుఁడు, ఆసీత్ = ఆయెను, దుష్టః = దుర్జనుఁడు, ప్రియోఽపి = ఇష్టుఁడు అయినను, ఉరగక్షతా - ఉరగ = పాముచేత - క్షతా = కఱవఁబడినట్టి, అఙ్గుళీ ఇవ = వ్రేలివలె, త్యాజ్యః = విడువఁదగినవాఁడు, ఆసీత్ = ఆయెను.

తా. — ఆదిలీపమహారాజు మందును చేఁదయినను రోగి ఎట్లు ప్రేమించునో అట్లే యోగ్యుని పగతు నైనను ప్రేమించును; పాము కఱచిన వ్రేలిని ప్రియము నయినను ఎట్లు కోసివైతురో అట్లే దుష్టుని ఎట్టిమిత్త్రు నైనను త్యజించును.

వ్యా. — ద్వేష్య ఇతి. — శిష్టో జనో, ద్వేష్యః శత్రు రపి, ఆర్తస్య రోగిణ, ఔషధం య థౌషధ మివ, తస్య సమ్మతోఽనుమత, ఆసీత్, దుష్టో జనః, ప్రియోఽపి ప్రేమాస్పదీభూతోఽపి, ఉరగక్షతా సర్పదష్టా, ఽఙ్గుళీవ * 'ఛిన్ద్యాద్బాహుమపి దుష్టమాత్మనః' ఇతి న్యాయాత్, త్యాజ్య ఆసీత్; తస్య శిష్ట ఏవ బన్ధు ర్దుష్ట ఏవ శత్రు రి త్యర్థః.

తస్య పరోపకారిత్వ మాహ.—

తం వేధా విదధే నూనం మహాభూతసమాధినా,

తథా హి సర్వే తస్యాస న్ పరార్థైకఫలా గుణాః. 29

టీక.—వేధాః=బ్రహ్మ, తం=ఆదిలీపమహారాజును, మహా...నా—మహత్ = శ్రేష్ఠమయిన(సమాధికి విశేషణము) - (భూత=భూమి లోనగు పంచ(భూతములయొక్క- సమాధినా = కారణసామగ్రిచేత, విదధే= సృజించెను, నూనం = నిశ్చయము; తథాహి = అది యుక్తమేగదా; తస్య=ఆదిలీపమహారాజుయొక్క, సర్వే=సమస్తమయిన, గుణాః= గుణములు, పరా...లాః—పర = ఇతరులయొక్క - అర్థ=ప్రయోజనమే-ఏక=ముఖ్య మయిన - ఫలాః = ప్రయోజనముగాఁ గలవి, ఆసన్ = ఐనవి.

తా.—బ్రహ్మ ఏకారణసామగ్రితో పృథివ్యాదిపంచభూతములను సృజించెనో, నిశ్చయముగా ఆ సామగ్రియొక్క సారముతోనే ఆ దిలీపమహారాజును సృజించెను. కావుననే, ఆపృథివ్యాది పంచభూతములయొక్క రూపరసాది గుణములు ఎట్లు పరులకే ఉపయోగపడుచుండునో అట్లే యతనిగుణము లన్నియు పరులకే మేలు సమకూర్చు చుండెను.

వ్యా.—త మితి.—వేధాః స్రష్టా * 'స్రష్టా ప్రజాపతి ర్వేధాః' ఇ త్యమరః తం దిలీపం, సమాధీయ తేఽ నే నేతి సమాధిః కారణసామగ్రీ - మహాభూతానాం యః సమాధి స్తేన మహాభూత సమాధినా, విదధే ససర్జ, నూనం ధ్రువమ్ - ఇ త్యుత్ప్రేక్షా; తథా హి, తస్య రాజ్ఞః, సర్వే గుణా, రూప రసాది మహాభూతగుణవ దేవ, పరార్థః పరప్రయోజన మే - వైకం ముఖ్యం - ఫలం యేషాం తే తథోక్తా ఆసన్; మహాభూత గుణోపమానేన కారణగుణాః కార్యం సంక్రామ న్తీతి న్యాయః సూచితః.

స వేలావప్రవలయాం పరిఖీకృతసాగరామ్

అనన్యశాసనా ముర్వీం శశా సైకపురీ మివ. 30

టీక.—సః = ఆదిలీపమహారాజు, వేలా...యాం - వేలా = చెలియలికట్టయే- వప్ర వలయాం = ప్రాకార వేష్టనముగాఁ గలదియు, పరి...రాం—పరిఖా=అగడిదగా- కృత= చేయఁబడిన - సాగరాం = సముద్రములు కలదియు, అనన్యశాసనామ్ = అన్య రాజాజ్ఞలేనిదియు, (అయిన), ఉర్వీమ్ =భూమిని, ఏకపురీ మివ = ఒక్కనగరమునుం బోలె, శశాస = పాలించెను.

తా.—అగడిదయు ప్రాకారంబును, గలిగినయొకపట్టణమును అందులోనున్న రాజు ఎంతచక్కఁగా సులువుగా ఎదురులేకుండపరిపాలింపవచ్చునో, అంతచక్కఁగాను

సులువుగాను ఏకచ్ఛత్రాధిపత్యముగాను ఆరాజు సముద్రములే కందకమువలెను చెలియలి కట్టయే ప్రాకారమువలెను ఒప్పునట్లుగా భూలోకము నెల్ల పరిపాలించెను.

వ్యా.—స ఇతి.—వేలాః సముద్రకూలాని *'వేలా కూలేఽపి వారిధే రి'తి విశ్వః-తా ఏవ వప్రవలయాః ప్రాకార వేష్టా - యస్యా స్తాం * 'స్యా చ్చయో వప్ర మస్త్రి యాం। ప్రాకారో వరణః సాలః ప్రాచీనం ప్రాన్తతో వృతి రి'త్యమరః, పరితః ఖాతా పరిఖా దుర్గవేష్టనఖాతం * 'ఖేయం తు పరి ఖే' త్యమరః * 'అన్యే ష్వపి దృశ్యత'ఇ త్యపిశబ్దాత్ ఖనతే ర్డప్రత్యయః - అపరిఖాః పరిఖా స్సంపద్యమానాః కృతాః పరిఖీ కృతాః - సాగరాః య స్యా స్తామ్ * అభూతతద్భావే చ్విః, అవిద్యమానమ్ అన్యస్య రాజ్ఞః శాసనం యస్యా స్తామ్ అనన్యశాసనా,మూర్వీమ్,ఏకపురీమివ శశాస అనాయాసేన శాసితవా ని త్యర్థః.

తస్య దాక్షిణ్యరూఢేన నామ్నా మగధవంశజా
పత్నీ సుదక్షి ణే త్యాసీ దధ్వర స్యేవ దక్షిణా. 31

టీక.—తస్య = ఆదిలీపమహారాజునకు, మగ...జా - మగధ = మగధరాజు యొక్క - వంశ = కులమందు - జా = పుట్టినదై, దా...న - దాక్షిణ్య = పరాభిప్రాయానువర్తనముచేత - రూఢేన = ప్రసిద్ధమైన, నామ్నా = పేరిచేత, సుదక్షిణా ఇతి - సుదక్షిణ యని ప్రసిద్ధురాలైన, పత్నీ = భార్య, అధ్వరస్య = యజ్ఞనామకగంధర్వునకు, దక్షిణా ఇవ = దక్షిణాఖ్య పత్నివలె, ఆసీత్ = ఆయెను.

తా.— ఆదిలీపమహారాజునకు ఉత్తమమైన మగధరాజవంశమును పుట్టినట్టిది ప్రశస్తమయిన దాక్షిణ్యము కలదగుటచేత సార్థకనామధేయయైన సుదక్షిణాదేవి యజ్ఞుం డనెడు గంధర్వునికి దక్షిణ యనెడు నచ్చరవలె ఎంతయుం దగినట్టి భార్య ఆయెను.

వ్యా.—త స్యేతి.—తస్య రాజ్ఞః, మగధవంశే జాతా మగధవంశజా * 'సప్తమ్యాం జనే ర్డ' ఇతి డప్రత్యయః-ఏతే నాభిజాత్య ముక్తం, దాక్షిణ్యం పరచ్ఛన్దాను వర్తనం * 'దక్షిణః సరళోదార పరచ్ఛన్దానువర్తిషు' ఇతి శాశ్వతః - తేన - రూఢం ప్రసిద్ధం - తేన, నామ్నా, సుదక్షిణేతి ప్రసిద్ధా, పత్నీ, అధ్వరస్య యజ్ఞస్య, దక్షిణా దక్షిణాఖ్యా, పత్నీ, వాసీత్ ; అత్రశ్రుతిః * 'యజ్ఞో గన్ధర్వ స్తస్య దక్షిణా అప్సరస' ఇతి, దక్షిణాయా దాక్షిణ్యం నామ ఋత్విజాం దక్షిణత్వ ప్రాపకత్వం * 'తే దక్షన్తే దక్షిణాం ప్రతిగృహ్యే'తి శ్రుతేః.

కళత్రవన్త మాత్మాన మవరోధే మహ త్యపి
తయా మేనే మనస్విన్యా లక్ష్మ్యా చ వసుధాధిపః. 32

టీక.— వసుధాధిపః = ఆ పుడమిఱేఁడు, అవరోధే = అంతఃపురస్త్రీజనము, మహతి సతి అపి = గొప్పది ఉన్నటికిని, మనస్విన్యా=దృఢచిత్తయైన, తయా = ఆసుదక్షిణాదేవిచేతను, లక్ష్మ్యా చ = రాజ్యలక్ష్మిచేతను, ఆత్మానం = తన్ను, కళత్రవన్తం = భార్యావంతునిఁగా, మేనే = తలఁచుకొనెను.

తా.—ఆదిలీపమహారాజు తనకు అంతఃపురస్త్రీలు ఎంద ఉన్నను ప్రశస్తమయిన మనస్సుగలదైన యా సుదక్షిణాదేవిని భూదేవిని రాజ్యలక్ష్మిని మాత్రమే ముఖ్యభార్యలనుగా తలంచుకొని యుండెను.—ఆమెను అందఱిలోను ఎక్కువగాను భూదేవితోను రాజ్యశ్రీతోను సమానము గాను గణించుచుండెను, అనుట.

వ్యా.—కళత్రవన్త మితి.—వసుధాధిపః, అవరోధే అన్తఃపురే, మహతి సత్యపి, మనస్విన్యా దృఢచిత్తయా - పతిచిత్తానువృత్త్యాది నిర్బన్ధతుమ యేత్యర్థః, తయా సుదక్షిణయా, లక్ష్మ్యా చ, ఆత్మానం, కళత్రవన్తం భార్యావన్తం, మేనే * 'కళత్రం శ్రోణి భార్యయో రి'త్యమరః; వసుధాధిప ఇత్యనేన వసుధయా చేతి గమ్యతే.

తస్యా మాత్మానురూపాయా మాత్మజన్మసముత్సుకః
విలమ్బితఫలైః కాలం స నినాయ మనోరథైః. 33

టీక.—సః = ఆదిలీపమహారాజు, ఆత్మా...యామ్ - ఆత్మ = తనకు అనురూపాయాం= తగినదైన, తస్యాం = ఆసుదక్షిణాదేవియందు, ఆత్మ...కః స్సన్ - ఆత్మజన్మ = పుత్త్రునియందు - సముత్సుకః సన్ = కోరికగలవాఁడై, విలమ్బిత = జాగుపడిన - ఫలైః = పుత్త్రప్రాప్తికలిగినటువంటి, మనోరథైః = కోరికలతో, కాలం = కాలమును, నినాయ = కడపెను.

తా.—ఆరాజు తనకు తగినదైన, యా సుదక్షిణాదేవియందు తనకు కొడుకు కలుగవలయు నని యపేక్షించెనుగాని, చిరకాలమువఱకు ఆయపేక్ష తీఱకయే యుండెను.

వ్యా..— తస్యా మితి.— స దిలీపః, ఆత్మానురూపాయాం, తస్యాం, ఆత్మనో జన్మ యస్య సః ఆత్మజన్మా పుత్త్రః తస్మిన్ - సముత్సుకః - య ద్వా - ఆత్మనః- జన్మని పుత్త్రరూపేణోత్పత్తౌ - సముత్సుకః సన్ * 'ఆత్మా వై పుత్త్రనామాఽసీ'తి శ్రుతేః, విలమ్బితం - ఫలం పుత్త్రప్రాప్తిరూపం - యేషాం తైః, మనోరథైః కదా మే పుత్త్రో భవే దిత్యాశాభిః కాలం, నినాయ యాపయామాస.

సంతానార్థాయ విధయే స్వభుజా దవతారితా
తేన ధూర్జగతో గుర్వీ సచివేషు నిచిక్షిపే. 34

టీక.—తేన = ఆ దిలీపమహారాజుచేత, సంతానార్థాయ—సంతాన = సంతానమే - అర్థాయ = ప్రయోజనముగాఁ గలదైన, విధయే = అనుష్ఠానముకొఱకు, స్వభుజాత్—స్వ = తనదయిన - భుజాత్ = బుజమునుండి, అవతారితా = దింపఁబడినటువంటి, జగతః = లోకముయొక్క, గుర్వీ = గొప్పదైన, ధూః = బరువు, సచివేషు = మంత్రులయందు, నిచిక్షిపే = ఉంపఁబడెను.

తా.—ఆరాజు సంతతిని గలిగించునట్టి వ్రతానుష్ఠానము చేయువాఁడై గొప్పదైన తన రాజ్యభారమును మంత్రులకు అప్పగించెను.

వ్యా.—సంతానేతి.—తేన దిలీపేన, సంతానః - అర్థః ప్రయోజనమ్ - యస్య తస్మై సంతానార్థాయ, విధయే అనుష్ఠానాయ, స్వభుజాత్, అవతారితా అవరోపితా, జగతః, గుర్వీ, ధూర్భారః, సచివేషు మన్త్రిషు, నిచిక్షిపే నిక్షిప్తా.

అథాభ్యర్చ్య విధాతారం ప్రయతౌ పుత్త్రకామ్యయా
తౌ దమ్పతీ వసిష్ఠస్య గురోర్జగ్మతు రాశ్రమమ్. 35

టీక.—అథ = అనంతరము, పుత్త్రకామ్యయా = తమకు పుత్త్రుఁడు వలయు నను కోరికచేత, తౌ = ఆ, దంపతీ = భార్యాభర్తలు (సుదక్షిణాదిలీపులు), ప్రయతౌ సన్తౌ = పరిశుద్ధులై, విధాతారం = బ్రహ్మను, అభ్యర్చ్య = పూజించి, గురోః = (కుల) గురువయిన, వసిష్ఠస్య = వసిష్ఠునియొక్క, ఆశ్రమం = మునిపల్లెకు, జగ్మతుః = పోయిరి.

తా.—పిమ్మట దిలీపమహారాజును సుదక్షిణాదేవియు పుత్త్రునిం బడయు కోరికచే పరిశుద్ధులై బ్రహ్మను పూజించినవారై, సంతతిప్రద మయిన వ్రత మాచరించుటకై కులగురువయిన వసిష్ఠమహర్షి యొక్క యాశ్రమమునకు వెళ్లిరి.

వ్యా.—అథేతి.— అథ జగద్భారావతరణానన్తరం, పుత్త్రకామ్యయా - ఆత్మనః పుత్త్రేచ్ఛయా * 'కామ్య చ్చే'తి పుత్త్రశబ్దాత్ కామ్యచ్ * 'అ ప్రత్యయా ది'తి పుత్త్రకామ్యశబ్దా దకారప్రత్యయః - తత ష్టాప్ - తయా, తౌ, దమ్పతీ జాయాపతీ * రాజదన్తాదిషు జాయాశబ్దస్య దమ్భావ నిపాతనాత్ సాధుః, ప్రయతౌ నియతౌ భూతౌ, విధాతారం బ్రహ్మాణమ్, అభ్యర్చ్య - స ఖలు పుత్త్రార్థిభి రుపాస్యత ఇతి మాన్త్రికాః, గురోః కులగురోః వసిష్ఠస్య, ఆశ్రమం, జగ్మతుః - పుత్త్రప్రాప్త్యుపాయాపేక్షు యేతి శేషః.

స్నిగ్ధగమ్భీరనిర్ఘోష మేకం స్యన్దన మాస్థితౌ
ప్రావృషేణ్యం పయోవాహం విద్యుదైరావతా వివ,— 36

టీక.—స్నిగ్ధ...షమ్—స్నిగ్ధ = ఇంపయినటువంటి - గమ్భీర = నిండయినటువంటి - నిర్ఘోషం = ధ్వనికలదైన, ఏక స్యన్దనమ్ = ఒక్క తేరిని, ప్రావృషేణ్యం = వర్షాకాలమందుఁబుట్టిన, పయోవాహం = మేఘమును, విద్యు...వ—విద్యుత్ = మెఱుపును - ఐరావతౌ ఇవ = ఇంద్రగజంబునుంబోలె, ఆస్థితౌ సన్తౌ = ఎక్కినవారై, జగ్మతుః = పోయిరి.

తా.—ఇంపై నిండయిన మ్రోఁత గల యేకరథమందే కూర్చుండి ఆసుదక్షిణాదిలీపులు ఇరువురును తరలిరి. అపుడా సొంపు ఎట్లొప్పుచుండెననఁగా - ఇంపుగాను నిండుగాను ఉఱుముచుం బోవుచున్న వర్షాకాలపు మేఘము నొక్క దానినే మెఱుపుఁదీఁగయు ఐరావతహస్తియు రెండును ఎక్కియున్నట్లు ఒప్పుచుండునో అట్లు ఒప్పుచుండెను.—సుదక్షిణాదేవి తొలకరి మెఱుపువలె దేదీప్యమానురాలుగాను, దిలీపమహారాజు ఇంద్రుని వెల్లయేనుఁగువలె మహోన్నతుఁడును బల్లిదుఁడును ప్రకాశమానుఁడునుంగాను, తేరు వర్షాకాలపు మేఘమువలె నల్లనిదిగాను మహోన్నతమునుంగాను, ఆయిరువురును ఒక తేరియందే యుండుట ఆరెండును ఒక మేఘముమీఁదనే ఉండినట్లుండునో అట్లుగాను, తేరియొక్క శ్రావ్యగంభీర ఘోషము వర్షామేఘముయొక్క శ్రావ్యగంభీర గర్జితమువలెను, అట్లు ఆ తేరు తరలుట, అట్టి యా మేఘము జరుగుటవలెను ఉండెననుట.

వ్యా.—స్నిగ్ధగమ్భీ రేతి.—స్నిగ్ధో మధురః - గమ్భీరో నిర్ఘోషో యస్య తమ్ - ఏక మేవ - స్యన్దనం రథం, ప్రావృషి భవః ప్రావృషేణ్యః * 'ప్రావృష ఏణ్య' ఇతి ఏణ్యప్రత్యయః - తం ప్రావృషేణ్యం, పయోవాహం మేఘం, విద్యుదైరావతా వివ, ఆస్థితౌ ఆరూఢౌ, జగ్మతు రితి పూర్వేణ సంబన్ధః, ఇరాః ఆపః * 'ఇరా భూ వాక్సు రాప్సు స్యా ది'త్యమరః-ఇరావాన్ సముద్రః - తత్ర భవః ఐరావతః *'ఐరావతోఽభ్రమాతఙ్గైరావ ణాభ్రముభవల్లభా'ఇత్యమరః - అభ్రమాతఙ్గత్వం చాస్య అభ్రస్థితత్వా దభ్రరూపత్వా ద్వేతి క్షీరస్వామీ - అత ఏవ మేఘారోహణం విద్యుత్సాహచర్యం చ ఘటతే - కిం చ - విద్యుతః ఐరావతసాహచర్యా దేవ ఐరావతీ సంజ్ఞాఽపి * 'ఐరావతస్య స్త్రీ ఐరావ తీ'తి క్షీరస్వామీ - తస్మాత్ సుష్ఠూక్తం విద్యు దైరావతా వి వేతి; ఏకరథారోహణోక్త్యా కార్యసిద్ధే ర్బీజం దమ్పత్యో రత్యన్తసౌమనస్యం చ సూచితమ్.

మా భూదాశ్రమపీడేతి పరిమేయపురస్సరౌ
అనుభావవిశేషాత్తు సేనాపరివృతావివ,— 37

టీక.—ఆశ్రమపీడా - ఆశ్రమ = మునిపల్లెకు - పీడా = బాధ, మాభూత్ = కాకలదు, ఇతి = అనుహేతువువలన, పరి...రౌ—పరిమేయ = స్వల్పమయిన - పురస్సరౌ = పరివారము కలవారయినను, అను...త్తు—అనుభావ = తేజస్సుయొక్క -

విశేషాత్తు = విశేషమువలన నయినన్నూ, సేనా...వివ—సేనా=దండులచేతను - పరివృతౌ ఇవ = చుట్టుకొనఁబడినవారువలె, (స్థితౌ = ఉన్నవారై), (జగ్మతుః=పోయిరి).

తా.—వసిష్ఠాశ్రమమునకు బాధ కలుగరాదని వారు కొంచెముగానే పరివారమును తోడ్కొని వెళ్లిరి. అయినను వారితేజస్సే వారికి సేనలు చుట్టును కూడ వచ్చుచున్నట్లు ఒప్పుచుండెను.

వ్యా.— మేతి.— పునః కథంభూతౌ దమ్పతీ:—ఆశ్రమపీడా, మాభూత్ - మాస్తు, ఇతి హేతోః * 'మాఙి లుఙ్'ఇత్యాశీరర్థే లుఙ్ * 'న మాఙ్ యోగ' ఇత్యడాగమప్రతిషేధః, పరిమేయపురస్సరౌ పరిమితపరివారౌ, అనుభావవిశేషాత్తు తేజోవిశేషాత్ పునః, సేనాభిః పరివృతావివ స్థితౌ.

సేవ్యమానౌ సుఖస్పర్శైః సాలనిర్యాసగన్ధిభిః
పుష్పరేణూత్కిరైర్వాతైరాధూతవనరాజిభిః,— 38

టీక.—సుఖస్పర్శైః - సుఖ = సుఖకరమయిన - స్పర్శైః - తాఁకుడుకలవియు, సాల...భిః—సాల = సర్జవృక్షములయొక్క - నిర్యాస = బంకయొక్క - గన్ధిభిః=తావికలవియు, పుష్ప...రైః - పుష్ప = పువ్వులయొక్క - రేణు - ధూళిని - ఉత్కిరైః = వెదచల్లుచున్నవియు, ఆధూత...భిః—ఆధూత = కొంచెముగా ఊఁపఁబడిన - వన= అడవులయొక్క - రాజిభిః = వరుసలుకలవియు, (అయిన), వాతైః= వాయువులచేతను, సేవ్యమానౌ = వీవఁబడుచున్నవారై, (జగ్మతుః).

తా —వారిని దారిలో - అడవివరుసలను ఇంచుకంత ఆడించిన వగుటచేత చల్లనివియు మెల్లనియు పరిమళవంతంబులును అయి పిల్లతెమ్మెరలు సర్జవృక్షముల బంకయొక్క వెత్తావిని వీచుచు పుష్పాడిని వెదచల్లుచు ఒడలికి హాయి కలుగునట్లుగా తగులుచు సేవించుచుండినవి.

వ్యా.—సేవ్యమానా వితి.—పునః కథంభూతౌ:—సుఖః శీతలత్వాత్ ప్రియః- స్పర్శో యేషాం తైః, సాల నిర్యాస గన్ధిభిః సర్జతరు నిష్యన్ద గన్ధవద్భిః * 'సాలః సర్జతరుః స్మృత' ఇతి శాశ్వతః, ఉత్కిరన్తి విక్షిపన్తీ త్యుత్కిరాః * 'ఇగుపధే'త్యాదినా కిరతేః కప్రత్యయః - పుష్పరేణూనా ముత్కిరాః - తైః, ఆధూతాః మాన్దాద్దీషత్కమ్పితాః - వనరాజయో యైస్తైః, వాతైః సేవ్యమానౌ.

మనోఽభిరామాః శృణ్వన్తౌ రథనేమిస్వనోన్ముఖైః
షడ్జసంవాదినీః కేకా ద్విధాభిన్నాః శిఖణ్డిభిః,— 39

టీక.—రథ...ఖైః—రథ=తేరియొక్క - నేమి=చక్రములయంచులయొక్క - స్వన=ధ్వనులచేత - ఉత్=ఎత్తఁబడిన - ముఖైః = ముఖములుకల - శిఖణ్డిభిః=నెమళ్లచేతను, ద్విధా=రెండుభాగములుగా, భిన్నాః=పంపకముచేయఁబడినట్టివి గనుకనే, షడ్జసంవాదినీః- షడ్జ=షడ్జస్వరముతో- సంవాదినీః=సరిపోలుచున్నవియు, మనోభిరామాః- మనః = మనస్సునకు - అభిరామాః = ప్రియములును, (అయిన), కేకాః = (నెమలి) కూఁతలను, శృణ్వన్తౌ=వినుచు, (జగ్మతుః.)

తా.—దారిలో వారి రథచక్రఘోషమును విని, మేఘధ్వని యని భ్రమపడి, నెమళ్లు, మేఘధ్వనికి హర్షోత్కర్షముచే కూయునట్టి స్వభావము కలవి గావున, ముఖము లెత్తి కూఁతలు కూసినవి. ఆకూఁతలు షడ్జస్వరమువలె రెండు రెండు భాగములుగా విడఁబడి, మనోహరములయి యుండినవి. వానికి ఆనందించుచు వారు పయనము సాఁగించిరి.

వ్యాఖ్యా.—మన ఇతి - రథనేమిస్వనోన్ముఖైః మేఘధ్వనిశఙ్కయా ఉన్నమితముఖై రిత్యర్థః, శిఖణ్డిభి ర్మయూరైః, ద్విధా భిన్నాః - శుద్ధ వికృత భేదేన వా వికృతావస్థాయా మేవ చ్యుతాచ్యుతభేదేన వా షడ్జో ద్వివిధః - తత్సాదృశ్యాత్ కేకా అపి ద్విధా భిన్నా ఇత్యుచ్యన్తే - అత ఏ వాహ షడ్జసంవాదినీ రితి - షడ్భ్యః స్థానేభ్యో జాతః షడ్జః, తదుక్తమ్ -

'నాసా కణ్ఠ ముర స్తాలు జిహ్వా దన్తాంశ్చ సంస్పృశన్
షడ్భ్యః సంజాయతే యస్మాత్ తస్మాత్ షడ్జ ఇతి స్మృతః.' ఇతి;

స చ తన్త్రీకణ్ఠ జన్య స్వరవిశేషః -

'నిషా దర్షభ గాన్ధార షడ్జ మధ్యమ ధైవతాః
పఞ్చమ శ్చే త్యమీ సప్త తన్త్రీకణ్ఠోత్థితాః స్వరాః' ఇ త్యమరః.

షడ్జేన సంవాదినీః సదృశీః - తదుక్తం మతఙ్గేన * 'షడ్జం మయూరో వదతీ'తి, మనోఽభిరామాః మనసః ప్రియాః, కే మూర్ధ్ని కాయన్తి ధ్వనన్తీతి కేకాః మయూరవాణ్యః * 'కేకా వాణీ మయూరస్యే'త్యమరః - తాః కేకాః, శృణ్వన్తౌ; ఇతి శ్లోకార్థః.

ఇతః పర మపరిచిత స్వరతత్త్వానా మనుగ్రహాయ కిఞ్చి దుచ్యతే - ప్రథమం తావత్ స్వరాణాం స్వరూప ముచ్యతే;—శ్రుత్యారబ్ధ మనురణనం స్వరః - త దుక్తం రత్నాకరే -

'శ్రుత్యనన్తర భావీ యః స్నిగ్ధోఽనురణనాత్మకః
స్వతో రఞ్జయతి శ్రోతు శ్చిత్తం స స్వర ఉచ్యతే.' ఇతి.

తే ద్వివిధాః- శుద్ధా వికృతా శ్చేతి; తత్ర నియతశ్రుతిసంపన్నాః శుద్ధాః - అవికృతా ఇత్యర్థః, శ్రుత్యుత్కృష్టాపకృష్టా స్తు వికృతాః; శ్రుతినియమ శ్చోక్తో దత్తిలేన -

'చతుశ్చతుశ్చతుశ్చైవ షడ్జమధ్యమపఞ్చమాః
ద్వే ద్వే నిషాదగాన్ధారౌ త్రిస్త్రి ఋషభధైవతౌ.' ఇతి.

తత్ర శుద్ధాస్సప్తైవ; తదుక్తమ్-

'శ్రుతిభ్యః స్యుః స్వరాః షడ్జర్షభగాన్ధారమధ్యమాః
పఞ్చమో ధైవతశ్చాథ నిషాదశ్చేతి సప్త తే;
తేషాం సంజ్ఞాః సరిగమపధనీత్యపరా మతాః'.

ఇతి వివేక్తవ్యమ్. వికృతాస్తు ద్వాదశ; తదుక్తం - 'త ఏవ వికృతావస్థా ద్వాదశ ప్రతిపాదితా' ఇతి. తదేవం శుద్ధవికృతభేదేన సర్వస్వరద్వైవిధ్యే షడ్జస్యాపి ద్వైవిధ్యం, తత్సదృశత్వాత్ కేకా అపి ద్వివిధా ఇతి 'ద్విధా భిన్నా' ఇత్యుక్తమ్.

అథవా వికృతషడ్జ ఏవ చ్యుతాచ్యుతభేదేన ద్వివిధః; స హి ద్విశ్రుతిః - యదా నిషాదో ద్విశ్రుతిశ్చతుశ్శ్రుతేః షడ్జస్య శ్రుతిద్వయమాశ్రిత్య కాకలీత్వమాపద్యతే తదా షడ్జో ద్విశ్రుతిర్వికృతో భవన్ స్వస్థానాచ్చతుర్థశ్రుతేరచ్యుతత్వాదచ్యుత ఇత్యుచ్యతే. యదా షడ్జః పూర్వోత్తరయోర్నిషాదర్షభయోరాద్యన్తశ్రుతిదానేన స్వయం సాధారణ్యమాపద్యతే త్రిశ్రుతిఋషభశ్చతుశ్శ్రుతిర్భవతి తదా స్వస్థానచ్యుతేః చ్యుత ఇత్యుచ్యతే; తదప్యుక్తమ్ -

'చ్యుతోఽచ్యుతో ద్విధా షడ్జో ద్విశ్రుతిర్వికృతో భవేత్,
సాధారణే కాకలీత్వే నిషాదస్య చ దృశ్యతే;
సాధారణీం శ్రుతిం షాడ్జీమృషభః సంశ్రితో యదా
చతుశ్శ్రుతిత్వమాయాతి తదైకో వికృతో భవేత్.' ఇతి.

తదేతద్ద్వైవిధ్యం సాదృశ్యాత్ కేకాస్వప్యాహ 'ద్విధా భిన్నా' ఇతి. 'షడ్జసంవాదినీ' రిత్యత్రాపి సంవాదినీశబ్దః సాదృశ్యమాచష్టే, న తు సంవాదినీ స్వరమ్; స్వరో హి స్వరం ప్రతి సంవాదినీ భవతి, కేకా తు న స్వరః; తథాహి -

'మయూరచాతకచ్ఛాగక్రౌఞ్చకోకిలదర్దురాః
గజశ్చ సప్త షడ్జాదీన్ క్రమాదుచ్చారయన్త్యమీ.
షడ్జం మయూరో వదతి.'

ఇత్యాదేః కోఽర్థః? షడ్జాదిసదృశం మయూరాదయో వదన్తీత్యర్థః. అథ కేకాఽపి స్వరః, తథాఽపి తస్య షడ్జత్వాత్ కథం షడ్జసంవాదినీత్వమ్? న హి స్వయమేవ స్వస్య సంవాదీత్యలమతివిస్తరేణ లఘుటీకాయామిత్యుపరమ్యతే.

పరస్పరాక్షిసాదృశ్యమదూరోజ్ఝితవర్త్మసు
మృగద్వన్ద్వేషు పశ్యన్తౌ స్యన్దనాబద్ధదృష్టిషు,— 40

టీక.— అదూ...సు - అదూర=సమీపముగా - ఉజ్ఝిత=విడువఁబడిన, వర్త్మసు=దారికలవై, స్యన్ద...షు—స్యన్దన = తేరియందు -ఆబద్ధ = ఉంపఁబడిన - దృష్టిషు =చూపుగలవైన, మృగద్వన్ద్వేషు—మృగ=జింకలయొక్క - ద్వన్ద్వేషు = పోతు పెంటి జతలయందు, పర...శ్యం - పరస్పర = ఒకరొకరి యొక్క - అక్షి=కన్నుల యొక్క = సాదృశ్యం = సాటిని, పశ్యన్తౌ - చూచుచు, (జగ్మతుః).

తా.— చెలువు గలుగ దను నమ్మకముచేత తేరికి కొంచెమే దారి తొలఁగినవై తేరిని తేటి చూచుచున్న జింకదంపతులయందు ఒండొరుల కన్నులసామ్యమును - అనఁగా మగజింక కన్నులయందు దిలీపమహారాజుకన్నుదోయి సామ్యమును సుదక్షిణాదేవియు - ఆఁడుజింకకన్నులయందు సుదక్షిణాదేవికన్నుదోయి సామ్యమును దిలీపమహారాజును - చూచుచు ఆనందించుచుండిరి.

వ్యా.—పరస్ప రేతి.—విస్రమ్భాత్, అదూరం సమీపం యథా భవతి తథా - ఉజ్ఝితం వర్త్మ యై స్తేషు, స్యన్దనాబద్ధదృష్టిషు - స్యన్దనే రథే - ఆబద్ధా ఆసక్తా - దృష్టయో యై స్తాని * 'దృగ్దృష్టీ నేత్రలోచన చక్షు ర్నయనామ్బ కేక్షణాక్షీ' తి హలాయుధః - కౌతుకవశాత్ రథాసక్తదృష్టిషు, మృగ్య శ్చ మృగా శ్చ మృగాః * 'పుమాన్ స్త్రియే' త్యేకశేషః- తేషాం - ద్వన్ద్వేషు మిథునేషు* 'స్త్రీపుంసౌ మిథునం ద్వన్ద్వ' మి'త్యమరః, పరస్పరాక్షిసాదృశ్యం పశ్యన్తౌ - ద్వన్ద్వశబ్దసామర్థ్యాత్ మృగీషు సుదక్షిణాక్షిసాదృశ్యం దిలీపః - దిలీపాక్షిసాదృశ్యం చ మృగేషు సుదక్షిణే త్యేవం వివేక్తవ్యమ్.

శ్రేణిబన్ధా ద్వితన్వద్భి రస్తమ్భాం తోరణస్రజం
సారసైః కలనిర్హ్రాదైః క్వచి దున్నమితాననౌ,— 41

టీక.— శ్రేణిబన్ధాత్ - శ్రేణీ = బారులయొక్క - బన్ధాత్ = తీరుటవలన - అస్తమ్భాం = కంబములులేనిదైన, తోరణస్రజం - తోరణ = బహిర్ద్వారమందలి - స్రజం = మాలికను, వితన్వద్భిః = చేయుచున్నవై, కలనిర్హ్రాదైః - కల = అవ్యక్త మధురము లయిన - నిర్హ్రాదైః = ధ్వనులుకలిగిన, సారసైః = సారసపక్షులచేత, క్వచిత్ = ఒకానొకచోట, ఉన్న...నౌ - ఉన్నమిత= పయి కెత్తఁబడిన - ఆననౌ - ముఖములు కలవారై, (జగ్మతుః).

తా.—ఒక్కొక్కచోట వారు కంబములులేకయే బహిర్ద్వారమునందు నిరాధారముగా కట్టిన తోరణములో యనునట్లు ఒప్పుచున్న సారసపక్షుల బారులను వాని కలకూజితములు వినఁబడినంతట తలయెత్తి చూచుచు పయనము సాగించిరి.

వ్యా.—శ్రేణీతి.—శ్రేణీబన్ధాత్ పఙ్క్తిబన్ధనా ద్ధేతోః, అస్తమ్భామ్ ఆధారస్తమ్భరహితాం, తోరణం బహిర్ద్వారం * 'తోరణోఽస్త్రీ బహిర్ద్వార' మి త్యమరః - యాత్రాదౌ తత్ర యా స్రగ్విరచ్యతే తాం తోరణస్రజం, వితన్వద్భి రి వే త్యర్థః - ఉత్ప్రేక్షావ్యఞ్జకేవాది శబ్దప్రయోగాభావేఽపి గమ్యోత్ప్రేక్షే యం, కలనిర్హ్రాదైః అవ్యక్తమధురధ్వనిభిః, సారసైః పక్షివిశేషైః కరణైః, క్వచి దున్నమితాననౌ *'సారసో మైథునీ కామీ గోనర్దః పుష్కరాహ్వయ' ఇతి యాదవః.

పవన స్యానుకూలత్వాత్ ప్రార్థనాసిద్ధిశంసినః
రజోభి స్తురగోత్కీర్ణై రస్పృష్టాలకవేష్టనౌ,— 42

టీక.— ప్రార్థ...నః— ప్రార్థనా = కోరికయొక్క - సిద్ధి = ఈడేరుటను - శంసినః = చెప్పుచున్నటువంటి, పవనస్య = గాలియొక్క, అనుకూలత్వాత్ = అనుకూల్యముకలన, తురగోత్కీర్ణైః - తురగ = గుఱ్ఱములచేత - ఉత్కీర్ణైః = రేఁగఁగొట్టఁబడిన, రజోభిః = దుమారములచేత, అస్పృ...నౌ - అస్పృష్ట = తాఁకఁబడని - అలక = ముంగురులును - వేష్టనౌ = పాగాయును కలవారై, (జగ్మతుః).

తా.—పయనము నడచు వారికి గాలి యనుకూల మగుట యనఁగా వారివెనుక నుండి వారిముందటికి వీచుట ; అట్టి గాలి కార్యసిద్ధిని సూచించును. ఆరాజదంపతులకు అట్లే గాలి అనుకూల మయి వారికోరిక యీడేరు నని తెలుపుటయేగాక తేరిగుఱ్ఱములు రేఁపిన దుమారమును సుదక్షిణాదేవియొక్క ముంగురులకును దిలీపమహారాజుయొక్క పాగాకును తగుల నీక ముందటికి కొనిపోవుచు వారిని సేవించుచుండెను.

వ్యా.—పవన స్యేతి.— ప్రార్థనాసిద్ధిసూచకస్య పవనస్య, అనుకూలత్వా ద్గన్తవ్యదిగభిముఖత్వాత్, తురగోత్కీర్ణైః, రజోభిః, అస్పృష్టాని - అలకా దేవ్యాః - వేష్టనం ఉష్ణీషో రాజ్ఞః - శ్చైతాని యయో స్తౌ - 'శిరసా వేష్టనశోభినా నృప' ఇతి వక్ష్యతి చ.

సరసీ ష్వరవిన్దానాం వీచివిక్షోభశీతలమ్
ఆమోద ముపజిఘ్రన్తౌ స్వనిశ్వాసానుకారిణమ్,— 43

టీక.—సరసీషు = కొలఁకులయందు, వీచి...లం - వీచి = అలలచేతి - విక్షోభ = కలఁతచేత - శీతలం = చల్లనిదై, స్వ...ణం— స్వ = తమవైన - నిశ్వాస = నిట్టూర్పులను - అనుకారిణమ్ = పోలుచున్నదైన, అరవిన్దామ్ = తామరల యొక్క, ఆమోదమ్ = పరిమళమును, ఉపజిఘ్రన్తౌ = ఆఘ్రాణించుచు, (జగ్మతుః).

తా.— వారు దారిలో కొలఁకులలోని యలలకలఁతవలన చల్లనైన తామరల పరిమళము, ఉత్తమమైన పుట్టుకగల తమనిట్టూర్పుల తావిని పోలినదై, వీతెంచుచుండఁగా దానిని ఆఘ్రాణించుచు, చనిరి.

వ్యా.—సరసీ ష్వితి.—సరసీషు, వీచి విక్షోభ శీతలం ఊర్మి సంఘట్టనేన శీతలం, స్వనిశ్వాస మనుకర్తుం శీల మ స్యేతి స్వనిశ్వాసానుకారిణమ్ - ఏతేన తయో రుత్కృష్టస్త్రీపుంజాతిత్వ ముక్తమ్, అరవిన్దానామ్, ఆమోదం పరిమళమ్, ఉపజిఘ్రన్తౌ ఘ్రాణేన గృహ్ణన్తౌ.

గ్రామే ష్వాత్మవిసృష్టేషు యూపచిహ్నేషు యజ్వనాం
అమోఘాః ప్రతిగృహ్ణన్తా వర్ఘ్యానుపద మాశిషః,— 44

టీక.— ఆత్మవిసృష్టేషు— ఆత్మ - తమచేత - విసృష్టేషు - ఈఁబడినట్టియు, యూపచిహ్నేషు.— యూప = యూపస్తంభములే - చిహ్నేషు = గుర్తులుగాఁ గలిగినట్టియు, గ్రామేషు = ఊళ్లయందు, యజ్వనాం - యథావిధిగా యాగముచేసినవారి యొక్క, అమోఘాః=వమ్ముగానటువంటి, ఆశిషః= ఆశీర్వాదములను, అర్ఘ్యానుపదమ్ - అర్ఘ్య = పూజాద్రవ్యస్వీకారమునకు - అనుపదం = తర్వాత, ప్రతిగృహ్ణన్తౌ=స్వీకరించుచు, (జగ్మతుః).

తా.—తామే దానముచేసినట్టియు యజ్ఞములందు నాటఁబడిన యూపస్తంభములే గుర్తుగాఁగలయట్టియు అగ్రహారములయందు తమకు యథావిధిగా యాగములు చేసిన బ్రాహ్మణులు అర్ఘ్యము నొసఁగి అనంతరము ఆశీర్వచనములు కావింపఁగా క్రమముగా గ్రహించుచుం బోయిరి.

వ్యా.— గ్రామే ష్వితి.— ఆత్మ విసృష్టేషు స్వ దత్తేషు, యూపో నామ యజ్ఞీయ పశుబన్ధన దారువిశేషః - యూపా ఏవ చిహ్నాని యేషాం తేషు, గ్రామేషు, అమోఘాః సఫలాః, యజ్వనాం విధి నేష్టవతాం * 'యజ్వా తు విధి నేష్టవా ని'త్యమరః * 'సుయజో ర్జ్వనిబి' తి జ్వనిప్ ప్రత్యయః, ఆశిషః ఆశీర్వాదాన్, అర్ఘః పూజా విధిః - తదర్థం ద్రవ్య మర్ఘ్యం * 'పాదార్ఘాభ్యాం చే' తి యత్ ప్రత్యయః * 'షట్తు త్రి ష్వర్ఘ్య మర్ఘార్థే పాద్యం పాదాయ వారి ణీ' త్యమరః - అర్ఘ్యస్య - అనుపద మన్వక్ - అర్ఘ్యస్వీకారానన్తర మి త్యర్థః, ప్రతిగృహ్ణన్తౌ - స్వీకుర్వన్తౌ - పదస్య పశ్చా దనుపదం * పశ్చాదర్థేఽవ్యయీభావః * 'అన్వ గన్వక్షు మనుగేఽనుపదం క్లీబ మవ్యయ మి' త్యమరః.

హైయఙ్గవీన మాదాయ ఘోషవృద్ధా నుపస్థితాన్
నామధేయాని పృచ్ఛన్తౌ వన్యానాం మార్గశాఖినామ్. 45

టీక.—హైయఙ్గవీనమ్=సద్యోఘృతమును, ఆదాయ = తీసికొని, ఉపస్థితాన్-వచ్చినటువంటి, ఘోషవృద్ధాన్ - ఘోష = గొల్లపల్లెల యందలి - వృద్ధాన్ = ముదుసళ్లను, వన్యానాం = వనమందు పుట్టినటువంటి, మార్గ శాఖినాం - మార్గ = దారి యందలి - శాఖినాం = వృక్షములయొక్క, నామధేయాని - పేరులను, పృచ్ఛన్తౌ = అడుగుచు, (జగ్మతుః).

తా.—దారిలో ఆ రాజదంపతులు తమ్ము గొల్లపల్లెలలోని ముసలివాండ్రు నిన్నటి పాలవెన్నను కాచి అప్పుడే చేసిన నేతిని కానుకపెట్టి దర్శింపఁగా వారిని ఆ దారిలోని యడవిచెట్లయొక్క పేరులను అడుగుచు వినోద మొందుచుండిరి.

వ్యా.— హైయఙ్గవీన మితి.— హ్యస్తన గోదోహోద్భవం ఘృతం హైయఙ్గవీనం - హ్యః పూర్వేద్యుః * 'తత్తు హైయఙ్గవీనం యద్ధ్యోగోదోహోద్భవం ఘృత మి'త్యమరః * 'హైయఙ్గవీనం సంజ్ఞాయా మి'తి నిపాతనాత్ సాధుః - తత్ సద్యోఘృత, మాదాయ, ఉపస్థితాన్ ప్రాప్తాన్, ఘోషేషు వృద్ధాన్ * ఘోష ఆభీరపల్లీ స్యా ది'త్యమరః, వన్యానాం వనోద్భవానాం, మార్గశాఖినాం నామధేయాని, పృచ్ఛన్తౌ * 'దుహ్యాజి' త్యాదినా పృచ్ఛతే ర్ద్వికర్మకత్వమ్.

కాఽప్యభిఖ్యా తయో రాసీ ద్వ్రజతోః శుద్ధవేషయోః
హిమనిర్ముక్తయో ర్యోగే చిత్రాచన్ద్రమసో రివ. 46

టీక.—వ్రజతోః = చనుచున్నట్టియు, శుద్ధవేషయోః - శుద్ధ = వెలుంగుచున్న-వేషయోః = ఆకల్పములు కలిగినట్టియు, తయోః = ఆసుదక్షిణాదిలీపులకు, హిమ నిర్ముక్తయోః - హిమ = మంచుచేత - నిర్ముక్తయోః=విడువఁబడినట్టి, చిత్రా చన్ద్రమసో రివ = చిత్రానక్షత్రమునకును చంద్రునకునుం బోలె, యోగే సతి = కూడిక కలిగియుండఁగా, కా అపి = చెప్ప నలవిగా నటువంటి, అభిఖ్యా = శోభ, ఆసీత్ = కలిగి యుండెను.

తా.— దేదీప్యమానము లయిన వేషము గలవారై కూడి చనుచున్న యాసుదక్షిణాదిలీపులకు, మంచుకాలము గతించినంతట చిత్రాపూర్ణిమారాత్రియందు ఒక్కచోటనే కూడి యున్నట్టి చిత్రాచంద్రులకుం బోలె, చెప్పనలవిగాని శోభ కలిగి యుండెను.

వ్యా.—కాఽపీతి.— వ్రజతోః గచ్ఛతోః, శుద్ధ వేషయోః ఉజ్జ్వల నైపథ్యయోః, తయోః, శ్చిత్రాచన్ద్రమసో రివ, యోగే సతి ఏకస్థానే విద్యమానయోః సతో రి

త్యర్థః, కా ప్యనిర్వాచ్యా, అభిఖ్యా శోభా, ఆసీత్ * 'అభిఖ్యా నామశోభయో' రిత్యమర శాశ్వత విశ్వప్రకాశాః * 'ఆత శ్చోపసర్గే' ఇ త్యఙ్ప్రత్యయః, చిత్రా నక్షత్ర విశేషః - శిశిరాపగమే చైత్ర్యాం చిత్రా పూర్ణచన్ద్రమసో రివే త్యర్థః.

తత్తద్భూమిపతిః పత్న్యై దర్శయన్ ప్రియదర్శనః
అపి లఙ్ఘిత మధ్వానం బుబుధే న బుధోపమః. 47

టీక.—ప్రియదర్శనః - ప్రియ = ఇష్టమయిన - దర్శనః = దర్శనము కలవాఁడును, బుధోపమః - బుధ = బుధుఁడు - ఉపమః = సాటి గాఁగలవాఁడును, (అయిన), భూమిపతిః = దిలీపమహారాజు, పత్న్యై = భార్యకు, తత్ తత్ = ఆయా (యద్భుత) వస్తువును, దర్శయన్ = చూపించుచు, లఙ్ఘిత మపి = దాఁటఁబడిన దైనప్పటికిని, అధ్వానం = దారిని, న బుబుధే = ఎఱుఁగఁడయ్యెను.

తా.—దర్శనీయుఁడును వస్తు పరిజ్ఞానమందు బుధునికి సమానుఁడును అయిన యా దిలీపమహారాజు భార్యకు ఆయావస్తువులను చూపుచుండిన వినోదములో ఉండి పయనము సేసిన దని సయితము ఎఱుఁగఁ డాయెను.

వ్యా.—తత్తదితి.— ప్రియం దర్శనం స్వరూపం యస్యాసౌ ప్రియదర్శనః - దర్శనీయ ఇత్యర్థః, బుధోపమో, భూమిపతిః, పత్న్యై తత్త దద్భుతం వస్తు దర్శయన్ లఙ్ఘిత మపి అధ్వానం, న బుబుధే న జ్ఞాతవాన్; * బుధః సౌమ్య ఉపమా ఉపమానం యస్యేతి విగ్రహః - ఇదం విశేషణం 'తత్త ద్దర్శ'యన్నిత్య ర్థోపయోగిత యేతస్య జ్ఞాత్వ త్వసూచనార్థమ్.

స దుష్ప్రాపయశాః ప్రాప దాశ్రమం శ్రాన్తవాహనః
సాయం సంయమిన స్తస్య మహర్షే ర్మహిషీసఖః. 48

టీక.— దుష్ప్రాపయశాః— దుష్ప్రాప = ఒరులకు పొంద శక్యము గానట్టి - యశాః = కీర్తిగలవాఁడును, శ్రాన్తవాహనః - శ్రాన్త = అలసి నటువంటి - వాహనః = గుఱ్ఱములు గలవాఁడును, మహిషీసఖః = పట్టపుదేవితో కూడుకొన్న వాఁడును, (అయిన), సః = ఆదిలీపమహారాజు, సాయం = సాయంకాలమునందు, సంయమినః = నియమవంతుఁడయిన, తస్య మహర్షేః = ఆవసిష్ఠ మహామునియొక్క, ఆశ్రమం = తపోవనమును, ప్రాపత్ = చేరెను.

తా.—ఇతరులకు లభింపని కీర్తి గలవాఁ డయిన యాదిలీప మహారాజు సాయంకాలమున తన తేరిగుఱ్ఱములు బడలిన సమయమునకు తానును భార్యయును నియమవంతుఁ డయిన యా వసిష్ఠమహామునియొక్క యాశ్రమమును చేరెను.

వ్యా.—స ఇతి దుష్ప్రాపయశాః దుష్ప్రాప మన్యదుర్లభం యశో యస్య స తథోక్తః, శ్రాన్తవాహనః దూరగమనాత్ క్లాన్తయుగ్యః, మహిష్యాః సఖా మహిషీసఖః * 'రాజాహస్సఖిభ్యష్టజ్' ఇతి టచ్ప్రత్యయః - సహాయాన్తరనిరపేక్ష ఇతి భావః, స రాజా, సాయం సాయంకాలే, సంయమినః నియమవతః, తస్య మహర్షేర్వసిష్ఠస్య, ఆశ్రమం, ప్రాపత్ ప్రాప్తః * పుషాదిత్వాదఙ్.

వనాన్తరాదుపావృత్తైః సమిత్కుశఫలాహరైః
పూర్యమాణమదృశ్యాగ్నిప్రత్యుద్యాతైస్తపస్విభిః,— 49

టీక.—వనాన్తరాత్ = వేఱొక అడవి నుండి, ఉపావృత్తైః = మరలి వచ్చినవారును, సమిత్...హరైః - సమిత్ = సమిధలను - కుశ = దర్భను - ఫల = పండ్లను - ఆహరైః = తెచ్చువారును, అదృ...తైః - అదృశ్య = కనఁబడనట్టి అగ్ని = యాగాగ్నులచేత - ప్రత్యుద్యాతైః = ఎదురుకొనఁబడినవారును, (అయిన), తపస్విభిః = మునులచేత, పూర్యమాణమ్ = నింపఁబడుచున్నదైన, ఆశ్రమం = మునిపల్లెను, (ప్రాపత్ = చేరెను.)

తా.—ఆరాజు చేరిన సమయమునకు వేఱువనములనుండి చిదుగులు దర్భలు పండ్లను తెచ్చుకొని మునులు, తమకు త్రేతాగ్నులు అదృశ్యరూపులై యెదురేఁగుదెంచుచుండఁగా, వచ్చి, ఆశ్రమమందు నిండుచుండిరి.

వ్యా.—తమాశ్రమం విశినష్టి.—వనాన్తరాదితి.—వనాన్తరాదన్యస్మాద్వనాత్, ఉపావృత్తైః ప్రత్యాగతైః, సమిధశ్చ కుశాశ్చ ఫలాని చ ఆహర్తుం శీలమేషామితి సమిత్కుశఫలాహరాః - తైః, * 'ఆఙి తాచ్ఛీల్యే' ఇతి హరతేరాఙ్పూర్వాదచ్ప్రత్యయః, అదృశ్యైర్దర్శనానర్హైః - అగ్నిభిర్వైతానికైః - ప్రత్యుద్యాతాః ప్రత్యుద్గతాః - తైః, తపస్విభిః, పూర్యమాణం వ్యాప్యమానం; ప్రోష్యాగచ్ఛతామాహితాగ్నీనామ్ అగ్నిప్రత్యుద్యానం శ్రుతిప్రసిద్ధమేవ.

ఆకీర్ణమృషిపత్నీనాముటజద్వారరోధిభిః
అపత్యైరివ నీవారభాగధేయోచితైర్మృగైః,— 50

టీక.—నీవా...తైః—నీవార = నివ్వరిధాన్యములయొక్క - భాగధేయ — పాళ్లకు - ఉచితైః = అలవాటుపడినవిగనుకనే, ఉట...భిః— ఉటజ = పర్ణశాలలయొక్క - ద్వార = వాకిండ్లను - రోధిభిః = అడ్డగించునటువంటి, మృగైః = లేళ్లచేత, ఋషిపత్నీనాం = మునిభార్యలయొక్క, అపత్యైరివ = బిడ్డలచేతనుంబోలె, ఆకీర్ణమ్ = వ్యాప్తమయినదానిని, (ఆశ్రమమునకు విశేషణము) (చేరెను.)

తా.—మఱియు, ఆ సాయంసమయమున పర్ణశాలల వాకిండ్లకడ మునిపత్నులు ఒక్కొక్కదానికి కొంతకొంత పంచిపెట్టునట్టి నివ్వరిధాన్యముకొఱకు-అందులకు అలవాటు పడిన పైనలేళ్లు - ఆమునిపత్నుల బిడ్డలా ఇవి అనునంతమచ్చికతో - మూఁగుచు ఆశ్రమ మెల్ల నిండియుండినవి.

వ్యా.— ఆకీర్ణ మితి.— నీవారాణాం తృణధాన్యానాం - భాగ ఏవ భాగ ధేయ మంశః * 'భాగరూపనామభ్యో ధేయః వాచ్య' ఇతి స్వార్థే ధేయప్రత్యయః- త స్యోచితైః, అత ఏవ - ఉటజానాం పర్ణశాలానాం - ద్వారరోధిభిః - ద్వారావ రోధకైః, మృగైః, ఋషిపత్నీనామ్, అపత్యైరివ, ఆకీర్ణం వ్యాప్తమ్.

సేకాన్తే మునికన్యాభి స్తత్క్షణోజ్ఝితవృక్షకం

విస్రమ్భాయ విహఙ్గానా మాలవాలామ్బుపాయినామ్,— 51

టీక.—సేకాన్తే—సేక = నీరుపోయుటయొక్క - అన్తే = సమాప్తియందు, మునికన్యాభిః = మునులకుమారికలచేత, ఆల...నాం—ఆలవాల = పాదులయందలి - అమ్బు = నీటిని - పాయినాం= త్రాగునవైన, విహఙ్గానాం = పక్షులకు, విస్రమ్భాయ = విశ్వాసమునకై, తత్...కమ్ - తత్ క్షణ=ఆనీటిపోఁతమానిన నిముసమందే - ఉజ్ఝిత= వదలఁబడిన - వృక్షకమ్ = గున్నచెట్లుగలదానిని (ఆశ్రమమునకు విశేషణము).

తా.—ఆ సమయమందు ఆశ్రమములో మునికన్యలు గున్నచెట్లకు నీళ్లు పోసి పాదులలోని యానీళ్లను త్రాగునట్టి పక్షులు బెదరిపోకయుండుటకై, ఆచెట్లను వెంటనే వదలి యివలికి వచ్చుచుండిరి.

వ్యా.—సేకాన్తే ఇతి - సేకాన్తే వృక్షమూల సేచనావసానే, మునికన్యాభిః సేక్త్రీభిః - ఆలవాలేషు జలావాపవలయేషు - య దమ్బు - తత్పాయినాం * 'స్యా దాలవాల మావాల మావాప' ఇత్యమరః, విహఙ్గానాం పక్షిణాం, విస్రమ్భాయ విశ్వా సాయ * 'సమౌ విస్రమ్భవిశ్వాసౌ' విత్యమరః, తత్క్షణే సేచనక్షణే - ఉజ్ఝితాః - వృక్షకాః బాలవృక్షాః - య స్మిన్ - తమ్ * అల్పార్థే కన్ప్రత్యయః.

ఆతపాత్యయసంక్షిప్త నీవారాసు నిషాదిభిః

మృగై ర్వర్తితరోమన్థ ముటజాఙ్గణభూమిషు,— 52

టీక.— ఆత...రాసు—ఆతప = ఎండయొక్క - అత్యయ = పోకయందు - సంక్షిప్త = ప్రోగుచేయఁబడిన - నీవారాసు=నివ్వరిధాన్యములుకలవైన, ఉట...షు—. ఉటజ = పర్ణశాలలయొక్క - అఙ్గణ = ముంగిళ్లయొక్క - భూమిషు = ప్రదేశముల

యందు, నిషాదిభిః = ఉపవిష్టములైన (పరున్నవైన), మృగైః = జింకలచేత, వర్తితరోమన్థమ్—వర్తిత = సాగింపఁబడిన - రోమన్థమ్ = నెమరువేయుటగలదానిని (ఆశ్రమమునకు విశేషణము).

తా.—ఆసమయమందు ఆశ్రమములో ఎండ పోయినందున పర్ణశాలల ముంగిళ్లలో నివ్వరిధాన్యమును ప్రోగుచేసినయనంతరము అందు వచ్చి పరుండి జింకలు నెమరువేయుచుండినవి.

వ్యా.—ఆతపేతి.—ఆతపస్యాత్యయే అపగమే సతి - సంక్షిప్తాః రాశీకృతాః - నీవారాః తృణధాన్యాని యాసు తాసు *'తృణధాన్యాని నీవారా' ఇత్యమరః, ఉటజానాం పర్ణశాలానామ్ - అజ్గణభూమిషు చత్వరభాగేషు *'పర్ణశాలోటజోఽస్త్రియాం' *'అజ్గణం చత్వరాజిరే' ఇతి చామరః, నిషాదిభి రుపవిష్టైః, మృగై, ర్వర్తితో నిష్పాదితో - రోమన్థ శ్చర్విత చర్వణం - యస్మిన్ ఆశ్రమే తమ్.

అభ్యుత్థితాగ్నిపిశునై రతిథీ నాశ్రమోన్ముఖాన్
పునానం పవనోద్ధూతై ర్ధూమై రాహుతిగన్ధిభిః,— 53

టీక.—అభ్య...శునైః— అభ్యుత్థిత = ప్రజ్వలితములయిన - అగ్ని = త్రేతాగ్నులయొక్క - పిశునైః = సూచకములును, పవనోద్ధూతైః— పవన = గాలిచే - ఉద్ధూతైః = పైకి విసరఁబడినవియు, ఆహుతిగన్ధిభిః - ఆహుతి = హవ్యములయొక్క - గన్ధిభిః = పరిమళముకలవియు, (అయినట్టి), ధూమైః = పొగలచేత, ఆశ్రమోన్ముఖాన్ = ఆశ్రమమును గూర్చి వచ్చుచున్న, అతిథీన్ = అతిథులను, పునానమ్ = పవిత్రీకరించుచున్నదానిని (ఆశ్రమమును అనుట).

తా.—త్రేతాగ్నులు ప్రజ్వరిల్లిన వనియు హోమ యోగ్యములుగా నున్నవనియు తెలుపుచు ఆహుతులపరిమళమును లేప తెచ్చుచు ఆసమయమున గాలి ఆశ్రమమునకు ఏతెంచుచున్న యతిథులను పవిత్రీకరించుచుండెను.

వ్యా.—అభ్యుత్థితేతి.—అభ్యుత్థితాః ప్రజ్వలితాః - హోమయోగ్యా ఇత్యర్థః * 'సమిద్ధేఽగ్నా వాహుతిం జుహోతీ'తి శ్రుతేః - తేషా మగ్నీనాం - పిశునైస్సూచకైః, పవనోద్ధూతైః వాయుక్షిప్తైః, ఆహుతీనాం గన్ధః ఏషా మస్తీ త్యాహుతిగన్ధినః - తైః, ధూమైః, ఆశ్రమోన్ముఖా నతిథీన్, పునానం పవిత్రీకుర్వాణమ్.

అథ యన్తార మాదిశ్య ధుర్యాన్ విశ్రామ యేతి సః,
తా మవరోహయత్ పత్నీం, రథా దవతతార చ. 54

టీక.—అథ = అంతట, సః = ఆ రాజు, ధుర్యాన్ = గుఱ్ఱములను, విశ్రామయ = అలపుదీర్పుము, ఇతి = అని, యన్తారమ్ = సారథిని, ఆదిశ్య = ఆజ్ఞాపించి, తాం పత్నీం = ఆ భార్యను, రథాత్ = తేరినుండి, అవారోపయత్ = దింపెను, అవతతార చ = తానును దిగెను.

తా.—అంతనా రాజు గుఱ్ఱములను అలపు దీర్పుమని సారథి కాజ్ఞాపించి రథము నుండి దేవిని దింపి తానును దిగెను.

వ్యా.—అథేతి.—అథ - ఆశ్రమప్రాప్త్యనన్తరం - స రాజా, యన్తారం సారథిం, ధురం వహన్తీతి ధుర్యాః * 'ధురో యడ్ఢకౌ' ఇతి యత్ప్రత్యయః * 'ధూర్వహే ధుర్యధౌరేయ ధురీణాః స్సధురన్ధరాః' ఇత్యమరః - ధుర్యాన్ రథాశ్వాన్, విశ్రామయ వినీతశ్రమాన్ కురు, ఇతి ఆదిశ్య ఆజ్ఞాప్య, తాం పత్నీం, రథాత్, అవారోపయత్ అవతారితవాన్, స్వయం చావతతార.

తస్మై సభ్యాః సభార్యాయ గోప్త్రే గుప్తతమేన్ద్రియాః
అర్హణామర్హతే చక్రుర్మునయో నయచక్షుషే. 55

టీక.—సభ్యాః = సభయందు సాధువులును, గుప్తతమేన్ద్రియాః—గుప్తతమ = మిక్కిలి నిగ్రహింపఁబడినవైన - ఇన్ద్రియాః = చక్షురాదీంద్రియములు కలవారును, (అయినట్టి), మునయః = తాపసులు, సభార్యాయ = భార్యతోఁ గూడుకొన్నవాఁడును, గోప్త్రే = రక్షకుఁడును, నయచక్షుషే—నయ = శాస్త్రమే - చక్షుషే = కన్నుగాఁగలవాఁడును, అర్హతే = పూజ్యుఁడును, (అయిన), తస్మై = ఆరాజునకు, అర్హణాం = పూజను, చక్రుః = కావించిరి.

తా.—అంతట, సభ్యులును మిక్కిలి యిన్ద్రియ నిగ్రహము గలవారును అయినట్టి మునులు, రక్షకుఁడును శాస్త్రజ్ఞుఁడై శాస్త్రము ప్రకారము వ్యవహరించువాఁడును అందుచేతనే పూజ్యుఁడును అయిన యా దిలీపమహారాజునకును అతని భార్యకును మర్యాదలు గావించిరి.

వ్యా.—తస్మా ఇతి.—సభాయాం సాధవః సభ్యాః * 'సభాయా య' ఇతి యత్ప్రత్యయః, గుప్తతమేన్ద్రియాః అత్యన్తనియతేన్ద్రియాః, సభార్యాయ, గోప్త్రే రక్షకాయ, నయః శాస్త్రమేవ - చక్షుః తత్త్వావేదకం ప్రమాణం - యస్య తస్మై నయచక్షుషే, అత ఏవ, అర్హతే ప్రశస్తాయ - పూజ్యాయేత్యర్థః * 'అర్హ ప్రశంసాయా'మితి ధాతోః శతృప్రత్యయః, తస్మై రాజ్ఞే, అర్హణాం పూజాం, చక్రుః * 'పూజా నమస్యాఽపచితిః సపర్యాఽర్చాఽర్హణాః సమా' ఇత్యమరః.

విధేః సాయన్తనస్యాన్తే స దదర్శ తపోనిధిమ్
అన్వాసిత మరున్ధత్యా స్వాహ యేవ హవిర్భుజమ్. 56

టీక.—సాయన్తనస్య = సాయంకాలపు, విధేః = అనుష్ఠానమునకు, అన్తే = తుదను, అరున్ధత్యా = అరుంధతీదేవిచేత, అన్వాసితమ్ = ఉపాసింపఁబడినవాఁడును, తపో నిధిం= తపస్సులయొక్క నిక్షేపభూతుఁడును, అయినవసిష్ఠమహామునిని, స్వాహయా = స్వాహాదేవిచే, అన్వాసితం = ఉపాసింపఁబడుచున్న, హవిర్భుజం = హవ్యభుజునింబోలె, సః = ఆరాజు, దదర్శ = కాంచెను.

తా.—ఆరాజు వసిష్ఠమహామునియొక్క సాయంకాలానుష్ఠానము సమస్తము తీఱు నంతవఱకు కనిపెట్టికొనియుండి, అనంతరము, స్వాహాదేవిచే ఉపాసింపఁబడుచున్న హవ్యభోజునివలె అరుంధతీదేవిచేత ఉపాస్యమానుఁడై ప్రకాశించుచున్న యా వసిష్ఠ మహర్షిని దర్శించెను.

వ్యా.—విధేరితి.— సాయన్తనస్య సాయంభవస్య * 'సాయం చిర మి'త్యాదినా ట్యుప్రత్యయః, విధేః జపహోమాద్యనుష్ఠానస్య, అన్తే అవసానే, అరున్ధత్యా, అన్వాసితం పశ్చాదుపవేశనేన ఉపాసితం * 'కర్మణి క్తః' ఉపసర్గవశాత్ సకర్మకత్వమ్ - 'అన్వాస్యైన మి'త్యాదివ దుపపద్యతే, తపోనిధిం వసిష్ఠం, స్వాహయా స్వాహాదేవ్యా * 'అథాగ్నాయీ స్వాహా చ హుతభుక్ప్రియే'త్యమరః, అన్వాసితం హవిర్భుజ మివ దదర్శ;

'సమిత్పుష్పకుశాగ్న్యమ్బుమృదన్నాక్షతపాణికః
జపం హోమం చ కుర్వాణో నాభివాద్యో ద్విజో భవేత్.'

ఇత్యనుష్ఠానమధ్యేఽభివాదననిషేధాత్ - విధేరన్తే దదర్శే త్యుక్తమ్; అన్వాసనం చాత్ర పతివ్రతాధర్మత్వే నోక్తం న తు కర్మాఙ్గత్వేన - విధేరన్తే ఇతి కర్మణః సమాప్త్యభిధానాత్.

తయోర్జగృహతుః పాదాన్ రాజా రాజ్ఞీ చ మాగధీ,
తౌ గురుర్గురుపత్నీ చ ప్రీత్యా ప్రతినన్దతుః. 57

టీక.—మాగధీ = మగధరాజపుత్రికయిన, రాజ్ఞీ = సుదక్షిణాదేవియు, రాజా చ=దిలీపమహారాజును, తయోః = ఆ యరుంధతీ వసిష్ఠులయొక్క, పాదాన్ = అడుగులను, జగృహతుః = పట్టుకొనిరి ; గురుపత్నీ చ = గురుభార్యయయిన యరుంధతీదేవియు, గురుశ్చ=గురువయిన వసిష్ఠమహామునియు, తౌ = ఆసుదక్షిణా దిలీపులను, ప్రీత్యా = సంతోషముతో, ప్రతినన్దతుః = ఆశీర్వదించిరి.

తా.—సుదక్షిణా దిలీపులు అరుంధతీ వసిష్ఠుల పాదములు పట్టుకొని ప్రణామ మొనర్చిరి. గురుభార్యయు గురువును ప్రీతితో వారిని ఆశీర్వదించిరి.

వ్యా.—తయో రితి.—మాగధీ మగధరాజపుత్రీ, రాజ్ఞీ సుదక్షిణా, రాజా దిలీప శ్చ, తయో రరున్ధతీ వసిష్ఠయోః, పాదౌ జగృహతుః సపాదగ్రహణ మభివాదనం కృతవన్తౌ, గురుపత్నీ చ గురు శ్చ కర్తారౌ, సా చ స చ తౌ సుదక్షిణాదిలీపౌ కర్మభూతౌ, ప్రీత్యా హర్షేణ, ప్రతినన్దతుః ఆశీర్వాదాదిభి స్సంభావయాంచక్రతు రి త్యర్థః.

తమాతిథ్యక్రియాశాన్తరథక్షోభపరిశ్రమం
పప్రచ్ఛ కుశలం రాజ్యే రాజ్యాశ్రమమునిం మునిః. 58

టీక.—మునిః = వసిష్ఠమహాముని, ఆతిథ్య...మమ్ - ఆతిథ్య=అతిథి సత్కారముయొక్క - క్రియా=చేఁతచేత - శాన్త = శమించిన - రథ క్షోభ = తేరి కుదుపుచేతనయినట్టి - పరిశ్రమమ్=ఆయాసముకల వానిని, రాజ్యా...నిమ్ - రాజ్య = రాజ్యమనెడు - ఆశ్రమ = తపోవనమందలి - మునిం = తాపసుఁడైన, తం = ఆదిలీపమహారాజును, రాజ్యే=రాజ్యవిషయ మయిన, కుశలం = క్షేమమును, పప్రచ్ఛ = అడిగెను.

తా.—వసిష్ఠమహాముని ఆదిలీప మహారాజునకు తేరి కుదుపువలనం గలిగినయలపు తీఱునట్లుగా ఆతిథ్య మొసంగెను. ప్రజలను చక్కఁగా పరిపాలించుటచేత మునులతో సమానముగా తపఃఫలమును ఆర్జించుచున్నవాఁ డగుటచే పూజ్యుఁ డయిన యా దిలీప మహారాజును అలపు తీఱినతర్వాత 'నీరాజ్యమందు కుశలమా?' అని ప్రశ్న చేసెను.

వ్యా.—తమితి.—మునిః, ఆతిథ్య మతిథ్యర్థ మిదమ్ * 'అతిథే ర్ఞ్యః' ఇతి ఞ్యప్రత్యయః - ఆతిథ్యస్య క్రియా తయా శాన్తో రథక్షోభేణ యః పరిశ్రమ స్స యస్య తం తథోక్తం, రాజ్య మే వాశ్రమః తత్ర మునిం మునితుల్య మి త్యర్థః, తం దిలీపం, రాజ్యే, కుశలం పప్రచ్ఛ * పృచ్ఛతే ర్ద్వికర్మకత్వ ముక్తం ; య ద్యపి రాజ్యశబ్దః పురోహితాదిగతత్వా ద్రాజకర్మవచనః తథా ఽ ప్యత్ర సప్తాఙ్గవచనః 'ఉపపన్నం నను శివం సప్త స్వఙ్గేషు యస్య మే' ఇ త్యుత్తరానురోధాత్, తథాహ మనుః -

'స్వామ్యమాత్యౌ పురం రాష్ట్రం కోశదణ్డౌ తథా సుహృత్
స ప్తైతాని సమస్తాని లోకే ఽ స్మిన్ రాజ్య ముచ్యతే.' ఇతి.

కించ, 'బ్రాహ్మణం కుశలం పృచ్ఛేత్, క్షత్త్రబన్ధు మనామయం,
వైశ్యం క్షేమం సమాగమ్య, శూద్ర మారోగ్య మేవ చ.'

ఇతి మనువచనే సత్యపి - తస్య రాజ్ఞో మహానుభావత్వా ద్బ్రాహ్మణోచితః కుశలప్రశ్న ఏవ కృత ఇత్యనుసంధేయమ్ - అత ఏవోక్తం 'రాజ్యాశ్రమమునిం మునిరి'తి.

అథాథర్వనిధే స్తస్య విజితారిపురః పురః
అర్థ్యా మర్థపతి ర్వాచ మాదదే వదతాం వరః. 59

టీక.—అథ = అంతట, విజితారిపురః—విజిత = జయింపఁబడిన - అరి = శత్రువులయొక్క - పురః = పట్టణములు కలవాఁడును, వదతాం = భాషించువారిలో, వరః = శ్రేష్ఠుఁడును, (అయిన), అర్థపతిః = రాజు, అథర్వనిధేః - అథర్వ = అథర్వ వేదముయొక్క - నిధేః = నిక్షేపమయినట్టి యావసిష్ఠమహామునియొక్క, పురః = ప్రోలను, అర్థ్యామ్ = అర్థమునుండి యెడఁబాయని దైన, వాచమ్ = మాటను, ఆదదే = (చెప్పం) దొడంగెను.

తా.—శత్రునగరములను జయించినవాఁడును వాగ్మిశ్రేష్ఠుఁడును అయిన యాదిలీప మహారాజు అథర్వవేదనిధి యగుటవలన శాంతిక పౌష్టిక కర్మలచేత ప్రకృత పుత్త్రి కామ్యను నెఱవేర్చుటకు సమర్థుఁ డయిన యావసిష్ఠమహామునిప్రోల అర్థసంపన్న మయిన యీమాటను చెప్ప నారంభించెను.

వ్యా.—అథేతి.—అథ, విజితారిపురః నిర్జితశత్రునగరః, వదతాం వక్తౄణాం- వరః * 'యతశ్చ నిర్ధారణ మి'తి షష్ఠీ, అర్థపతిః రాజా, అథర్వణః అథర్వవేదస్య - నిధేః, తస్య మునేః, పురః అగ్రే, అర్థ్యామ్ అర్థా దనపేతాం * 'ధర్మ పథ్యర్థ న్యాయా దనపేత' ఇతి యత్ప్రత్యయః, వాచ, మాదదే వక్తు ముపక్రాన్తవా నిత్యర్థః; అథర్వనిధే రిత్యనేన పురోహితకృత్యాభిజ్ఞత్వాత్ ప్రకృతకార్యనిర్వాహకత్వం మునే ర స్తీతి సూచ్యతే; య థాహ కామన్దకః -
'త్రయ్యాం చ దణ్డనీత్యాం చ కుశలః స్యాత్ పురోహితః
అథర్వవిహితం కుర్యా న్నిత్యం శాన్తిక పౌష్టికే.' ఇతి.

ఉపపన్నం నను శివం సప్త స్వఙ్గేషు యస్య మే
దైవీనాం మానుషీణాం చ ప్రతికర్తా త్వ మాపదామ్. 60

టీక.—(హేగురో = ఓగురూ), సప్తసు అఙ్గేషు = ఏడు రాజ్యాంగములయం దును, శివమ్ = కుశలము, ఉపపన్నం నను = యుక్తమే; (ఎట్లనఁగా), యస్య మే = ఏ నాకు, దైవీనామ్ = దేవతలవలన వచ్చునట్టియు, మానుషీణాం చ = మనుష్యులవలన వచ్చునట్టియు, ఆపదాం = కీడులకు, త్వం = నీవు, ప్రతికర్తా = నివారకుఁడవుకలవో (ఆహేతువుచేత అని పూర్వమున కన్వయము).

తా.—ఓగురూ, నాకు దేవతలవలన వచ్చునట్టి కఱవులు మొదలయిన కీడులకును మనుష్యులవలన వచ్చునట్టి దొంగతనములు మొదలయిన కీడులకును ప్రతీకారము చేయు

వాఁడవు నీవు ఉన్నందున నాకు స్వామ్యమాత్యాదికము లయిన యేడు రాజ్యాంగముల యందును కుశలమే.

వ్యా.—ఉపపన్నమితి.—హేగురో, సప్తస్వఙ్గేషు స్వామ్యమాత్యాదిషు * 'స్వామ్యమాత్య సుహృత్కోశ రాష్ట్ర దుర్గ బలాని చ। రాజ్యాఙ్గా' నీత్య మరః, శివం కుశలం, ఉపపన్నం నను యుక్తమేవ - న న్వవధారణే * 'ప్రశ్నావధారణానుజ్ఞానునయామన్త్రణే నను' ఇత్యమరః, కథ మిత్య త్రాహ - యస్య మే దైవీనాం దేవేభ్య ఆగతానాం దర్భిక్షాదీనామ్, మానుషీణాం మనుష్యేభ్య ఆగతానాం చౌరభయాదీనామ్ - ఉభయత్రాఽపి * 'తత ఆగతః' ఇత్యణ్ * 'టిడ్ఢాణఞ్-' ఇత్యాదినా ఙీప్, ఆపదాం వ్యసనానాం, త్వం, ప్రతికర్తా వారయితాఽసి; అత్రాహ కామన్దకః -

'హుతాశనో జలం వ్యాధి ర్దుర్భిక్షం మరణం తథా
ఇతి పఞ్చవిధం దైవం; మానుషం వ్యసనం తతః,
ఆయుక్తకేభ్య శ్చౌరేభ్యః పరేభ్యో రాజవల్లభాత్
పృథవీపతిలోభా చ్చ నరాణాం పఞ్చధా మతమ్.' ఇతి.

తవ మన్త్రకృతో మన్త్రై ర్దూరాత్ ప్రశమితారిభిః
ప్రత్యాదిశ్యన్త ఇవ మే దృష్టలక్ష్యభిదః శరాః. 61

టీక.— దూరాత్ =పరోక్షమందే, ప్రశమితారిభిః - ప్రశమిత = కూల్పఁబడిన- అరిభిః = శత్రువులుగలవైన, మన్త్రకృతః = మంత్రములుకనిపట్టినవాఁడవయిన, తవ= నీయొక్క, మన్త్రైః = మంత్రములచేత, దృష్ట...దః - దృష్ట = ప్రత్యక్షమయిన - లక్ష్య = గుఱిని - (మాత్రమే)భిదః = భేదించునవైన, మే శరాః = నా బాణములు, ప్రత్యాదిశ్యన్త ఇవ = నిరాకరింపఁబడుం బోలును.

తా.—మంత్రములను కనిపట్టినవాఁడ వయిన నీమంత్రములు నాశత్రువులను పరోక్షమందే కూల్చినవై, ప్రత్యక్షమందుమాత్రమే గుఱిని తాఁకునవైన నాబాణములను కొఱగాని వని నిరాకరించుచున్న విగావలయును.—నాకు మనుష్యులవలన వచ్చునట్టి సకలాపదలును నీమంత్రప్రభావముచేతనే తొలంగుచున్నవి - అను ట

వ్యా.—త దేతి.—దూరాత్ పరోక్ష ఏవ, ప్రశమితారిభిః, మన్త్రాణ్ కృతవాన్ మన్త్రకృత్ * 'సుకర్మ పాప మన్త్ర పుణ్యేషు కృఞః' ఇతి క్విప్ - తస్య మన్త్రకృతో మన్త్రాణాం స్రష్టుః ప్రయోక్తు ర్వా, తవ, మన్త్రైః, కర్తృభిః, దృష్టం ప్రత్యక్షం - యల్లక్ష్యం తన్మాత్రం భిన్దన్తీ తి దృష్టలక్ష్యభిదో, మే శరాః, ప్రత్యాదిశ్యన్త

ఇవ - వయ మేవ సమర్థాః కి మేభిః పిష్టపేషక్తై రితి నిరాక్రియన్త ఇవ - ఇత్యుత్ప్రేక్షా * 'ప్రత్యాదేశో నిరాకృతిః' ఇ త్యమరః; త్వన్మన్త్రసామర్థ్యా దేవ నః పౌరుషం ఫల తీతి భావః.

హవి రావర్జితం హోత, స్త్వయా విధివ దగ్నిషు
వృష్టి ర్భవతి సస్యానా మవగ్రహవిశోషిణామ్. 62

టీక.— హోతః = హోమముచేయువాఁడా, త్వయా = నీచేత, విధివత్ = విధిప్రకారము, అగ్నిషు = త్రేతాగ్నులయందు, ఆవర్జితం = పెట్టఁబడినటువంటి, హవిః = నేయిలోనగుహవిస్సు, అవ...ణామ్ - అవగ్రహ = వఱపుచేత - విశోషిణామ్ = ఎండిపోవునట్టివైన, సస్యానాం = పైరులకు, వృష్టిః భవతి = వానగా పరిణమించును.

తా.— వఱపునకు ఎండి పోవున వైన పైరులను యథావిధిగా త్రేతాగ్నులయందు నీవు వైచునట్టి యాహుతులు వర్షరూపము గా పరిణమించి పోషించుచున్నవి.—నాకు దేవతలవలన వచ్చునట్టియాపదలు వఱపు లోనగునవి నీయగ్ని హోత్రములచేత తొలఁగింపఁబడుచున్నవి.

వ్యా.— సంప్రతి దైవీనా మాపదాం ప్రతీకార మాహ - హవి రితి.— హే హోతః, త్వయా, విధివ, దగ్నిషు, ఆవర్జితం ప్రక్షిప్తం, హవి రాజ్యాదికం కర్తృ, అవగ్రహః వర్షప్రతిబన్ధః * 'అవే గ్రహో వర్షప్రతిబన్ధే' ఇతి నిపాతనా దప్ప్రత్యయః - తేన - విశోషిణాం విశుష్యతాం, సస్యానాం - వృష్టి ర్భవతి వృష్టిరూపేణ సస్యా నుజ్జీవయ తీతి భావః ; అత్ర మనుః -

'అగ్నౌ దత్తాఽఽహుతిః సమ్య గాదిత్య ముపతిష్ఠతే,
ఆదిత్యా జ్జాయతే వృష్టిః, వృష్టే రన్నం, తతః ప్రజాః.' ఇతి.

పురుషాయుషజీవిన్యో నిరాతఙ్కా నిరీతయః
య న్మదీయాః ప్రజా, స్తస్య హేతు స్త్వద్బ్రహ్మవర్చసమ్. 63

టీక.— మదీయాః = నాసంబంధులైనటువంటి, ప్రజాః=జనులు, పురు...న్యః- పురుషాయుష = నూరేండ్లు - జీవిన్యః = బ్రదుకువారును, నిరాతఙ్కాః = భయము లేనివారును, నిరీతయః = ఈతిబాధలు లేనివారును, ఇతి యత్ = అనునది ఏది కలదో, తస్య = అందుల కెల్ల, త్వత్...స్వం - తత్ = నీయొక్క - బ్రహ్మవర్చసం = వృత్తాధ్యయన సంపదయే, హేతుః = కారణము.

తా.—నా ప్రజలు భయము లేకయు ఈతి బాధలు లేకయు నూరేండ్లు జీవించున్నందులకు నీ యొక్క వృత్త్యాధ్యయన సంపదయే కారణము.

వ్యా.—పురుషేతి.— ఆయుః జీవితకాలః - పురుషస్య ఆయుః - పురుషాయుషం శతవర్షమి త్యర్థః * 'శతాయుః పురుష' ఇతి శ్రుతేః * అచతురాదిసూత్రేణాచ్ప్రత్యయాన్తో నిపాతః, మదీయాః, ప్రజాః, పురుషాయుషం జీవ న్తీతి పురుషాయుషజీవిన్యః, నిరాతఙ్కాః నిర్భయాః * 'ఆతఙ్కో భయ మాశఙ్కే' తి హలాయుధః, నిరీతయః అతివృష్ట్యాదిరహితా ఇతి యత్, తస్య సర్వస్య, త్వద్బ్రహ్మవర్చసం తవ వృత్తాధ్యయనసంపత్తి రేవ, హేతుః * 'వృత్తాధ్యయనసంపత్తి రి త్యేత ద్బ్రహ్మవర్చసమి' తి హలాయుధః - బ్రహ్మణో వర్చో బ్రహ్మవర్చసం * 'బ్రహ్మహస్తిభ్యాం చ వర్చస' ఇ త్యచ్ ప్రత్యయః;

'అతివృష్టి రనావృష్టిః శలభా మూషికాః శుకాః
అత్యాసన్నా శ్చ రాజానః షడేతా ఈతయః స్మృతాః.' ఇతి కామన్దకః.

త్వ యైవం చిన్త్యమానస్య గురుణా బ్రహ్మయోనినా
సానుబన్ధాః కథం న స్యుః సంపదో మే నిరాపదః. 64

టీక.—బ్రహ్మయోనినా - బ్రహ్మ = బ్రహ్మదేవుఁడే - యోనినా = కారణముగాఁ గలిగినటువంటి, గురుణా = యాజకుఁడవైన, త్వయా = నీచేత, ఏవం = ఈ నా చెప్పిన విధముగా, చిన్త్యమానస్య = అరసికొనఁబడుచున్న వాఁడ నైనందునను, నిరాపదః = ఆపదలు లేనివాఁడ నయిన, మే = నాయొక్క, సంపదః = సిరులు, సానుబన్ధాః = వెంపులేనివి, కథం = ఏల, న స్యుః = కావు.

తా.—బ్రహ్మపుత్త్రుఁడ వయిన నీవు గురువవుగా నుండి యీప్రకారము నన్ను కామ మండఁగా నాకు ఆపద లేల కలుగును? సంపదల కెట్లు లోపము కలుగును?

వ్యా.—త్వ యేతి.—బ్రహ్మ - యోనిః కారణం - యస్య తేన బ్రహ్మపుత్త్రేణ, గురుణా, త్వయా, ఏవ ముక్తప్రకారేణ, చిన్త్యమాన స్యానుధ్యాయమానస్య, అత ఏవ నిరాపదః వ్యసనరహితస్య, మే సంపదః, సానుబన్ధాః అనుస్యూతాః - అవిచ్ఛిన్నా ఇతి యావత్, కథం న స్యుః స్యు రే వే త్యర్థః.

కిం తు వధ్వాం త వైతస్యా మదృష్ట సదృశ ప్రజం
న మా మవతి సద్వీపా రత్నసూ రపి మేదినీ. 65

టీక.—కింతు = మ రేమనిన, తవ వధ్వాం = నీకోడలైన, ఏతస్యాం = ఈ

సుదక్షిణాదేవియందు, అదృ...జమ్ - అదృష్ట = చూడఁబడని = సదృశ = అనురూపమైన - ప్రజం = సంతతిగలవానిని, మాం = నన్ను, సద్వీపా = ద్వీపములతోఁ గూడుకొన్నదియు, రత్నసూః - రత్న = రత్నములను - సూః = కనుచున్నదియు, అపి = అయ్యును, మేదినీ = భూమి, నావతి = సంతోషపెట్టకున్నది.

తా.—మఱియే మనిన - సప్తద్వీపములతోఁడి యీభూమి నాకు సర్వరత్నములను ఇచ్చుచున్నను, మీ కోడలయిన యీసుదక్షిణయందు తుల్యుఁడయిన పుత్త్రుఁడు గలుగనందున, నాకు సంతుష్టి లేదు.

వ్యా.—సంప్రత్యాగమనప్రయోజన మాహ - కింత్వితి.— కింతు, తవ ఏతస్యాం, వధ్వాం స్నుషాయాం * 'వధూ ర్జాయా స్నుషా స్త్రీ చే' త్యమరః, అదృష్టా - సదృశీ అనురూపా - ప్రజా సంతతి - ర్యేన తం, మాం, సద్వీపా, రత్నాని సూయత ఇతి రత్నసూ రపి * 'సత్సూద్విషే' త్యాదినా క్విప్, మేదినీ, నావతి నప్రీణాతి * అవ ధాతోః రక్షణ గతి కాన్తి ప్రీత్యాద్యర్థే ష్వూపదేశాత్; రత్నసూ రపీత్యనేన సర్వరత్నేభ్యః పుత్త్రరత్న మేవ శ్లాఘ్య మితి సూచితమ్.

నూనం మత్తః పరం వంశ్యాః పిండవిచ్ఛేదదర్శినః
న ప్రకామభుజః శ్రాద్ధే స్వధాసంగ్రహతత్పరాః. 66

టీక.—మత్తః = నాకంటె, పరం = తరువాతి, పిండ...నః—పిండ = పిండప్రదానముయొక్క - విచ్ఛేద = తెంపును - దర్శినః = ఊహించుచున్నవారై, వంశ్యాః = మావంశమందుఁబుట్టినపితృదేవతలు, స్వధా...రాః సన్తః - స్వధా = పితృభోజ్యముయొక్క - సంగ్రహ = స్వీకరించుటయందు - తత్పరాః సన్తః = ఆసక్తులయ్యును, శ్రాద్ధే = పితృకర్మమునందు, ప్రకామభుజః - ప్రకామ = తృప్తియగునట్లుగా - భుజః = భుజించువారు న భవన్తి = కారు, నూనమ్ = నిశ్చయము.

తా.—పితృభోజ్య స్వీకారాసక్తులయ్యును, నాపితృదేవతలు నా యొనరించు శ్రాద్ధకర్మలయందు నాయనంతరము తమకు పిండ మిడువారు లేరని యూహించుకొని, యీదుఃఖముచేత తృప్తిగా భుజింపరు. ఈమాట నిశ్చయము.

వ్యా.—తదేవ ప్రతిపాదయతి-నూన మితి.—మత్తః పరం మదనన్తరం *పఞ్చమ్యా స్తసిల్, పిండవిచ్ఛేద దర్శినః పిండదాన విచ్ఛేదముత్ప్రేక్షమాణాః, వంశే భవాః వంశ్యాః పితరః, స్వధే త్యవ్యయం పితృభోజ్యే వర్తతే - తస్య సంగ్రహే - తత్పరాః ఆసక్తాః - సన్తః, శ్రాద్ధే పితృకర్మణి * 'పితృదానం నివాపః స్యా చ్ఛ్రాద్ధం తత్క

ర్ణ శా స్త్రీతః' ఇత్యమరః, ప్రకామభుజః పర్యాప్తభోజినః, న భవన్తి * 'కామం ప్రకామం పర్యాప్త మి' త్యమరః, నిర్ధనా హ్యేపద్ధనం కియ దపి సంగృహ్ణా న్తీతి భావః.

మత్ పరం దుర్లభం మత్వా నూన మావర్జితం మయా
పయః పూర్వైః స్వనిశ్వాసైః కవోష్ణ ముపభుజ్యతే. 67

టీక.—మత్ = నాకంటె, పరం = అనంతరమందు, దుర్లభం = పొందుటకు సులువ యినది గా దని, మత్వా = తెలిసికొన్నవారై, మయా - నాచేత, ఆవర్జితం= వార్పఁబడినట్టి, పయః = జలము, పూర్వైః = నాపితృదేవతలచేత, స్వనిశ్వాసైః - స్వ = తమ వైన - నిశ్వాసైః = నిట్టూర్పులచేత, కవోష్ణమ్ = నులివెచ్చనిదిగా, ఉపభుజ్యతే = త్రాగఁబడును, నూనమ్ = నిశ్చయము.

తా.—నా పితృదేవతలకు నే నిచ్చెడు తిలోదకములు నా యనంతరము తమకు అవి దొరక వనెడుదుఃఖమువలని వారి వేఁడి నిట్టూర్పులచే నులివెచ్చన యగుచున్నవి; అట్టివానిని గదా వారు పానము సేయుచున్నారు.

వ్యా.—మత్ మత్తః, పర మనన్తరమ్ * 'అ న్యారా దితర ర్తే' ఇత్యాదినా మ దితి పఞ్చమీ, దుర్లభ మలభ్యం, మత్వా, మయా, ఆవర్జితం దత్తం, పయః, పూర్వైః పితృభిః, స్వనిశ్వాసైః దుఃఖజైః, కవోష్ణ మీషదుష్ణం యథా భవతి తథా, ఉపభుజ్యతే ఉపభోక్ష్యతే; కవోష్ణ మి త్యత్ర * 'కవం చోష్ణే' ఇతి కుశబ్దస్య కవాదేశః * 'కోష్ణం కవోష్ణం మన్దోష్ణం కదుష్ణం త్రిషు తద్వ తీ' త్యమరః.

సోఽహ మిజ్యావిశుద్ధాత్మా ప్రజాలోప నిమీలితః
ప్రకాశ శ్చాప్రకాశ శ్చ లోకాలోక ఇ వాచలః. 68

టీక.—ఇజ్యా...త్మా—ఇజ్యా = యజనముచేత - విశుద్ధ = పరిశుద్ధమయిన - ఆత్మా = జ్ఞానముకలవాఁడను, ప్రజా...తః—ప్రజా=సంతతియొక్క - లోప = లేమిచేత - నిమీలితః = మూఁతపడినవాఁడను, (అయినట్టి), సోఽహం = ఆనేను, లోకాలోకః అచల ఇవ = చక్రవాళ పర్వతము వలె, ప్రకాశ శ్చ=వెలుఁగుచుండువాఁడను, అప్రకాశ శ్చ = వెలుఁగకయున్నవాఁడను, అస్మి = అయియున్నాను.

తా.—నేను యజ్ఞములు చేసినందున పరిశుద్ధాత్ముఁడనై వెలుంగుచును సంతతి లేనందున వెలుంగకయు.—లోపల సూర్యతేజముచేత వెలుంగుచును వెలుపల అంధకారముచేత వెలుంగకయు నున్నట్టి చక్రవాళపర్వతమువలె నున్నాను.

వ్యా.—సోహ - మితి.— ఇజ్యా యాగః * 'వ్రజి యజో ర్భావే క్యప్' ఇతి

క్యప్ - ఇజ్యయా విశుద్ధాత్మా విశుద్ధచేతనః, ప్రజాలోపేన సంతత్యభావేన - నిమీలితః కృతనిమీలనః, సోఽహం, లోక్యత ఇతి లోకః - న లోక్యత ఇత్యలోకః - లోక శ్చాసావలోక శ్చ చక్రవాళాచల ఇవ * 'లోకాలోక శ్చక్రవాళ'ఇ త్యమరః, ప్రకాశత ఇతి ప్రకాశః దేవఋణవిమోచనాత్ - న ప్రకాశత ఇత్యప్రకాశ శ్చ పితృఋణావిమోచనాత్ * పచాద్యచ్, అ స్మీతి శేషః; లోకాలోకోఽప్యన్త స్సూర్యసంపర్కా ద్బహిస్తమోవ్యాప్త్యా చ ప్రకాశ శ్చాప్రకాశ శ్చేతి మన్తవ్యమ్.

లోకాన్తరసుఖం పుణ్యం తపోదానసముద్భవం;
సంతతిః శుద్ధవంశ్యా తు పరత్రేహ చ శర్మణే. 69

టీక.—తపో...వం...తపః = తపస్సును - దాన = దానమును - సముద్భవం కారణముగాఁ గలిగినట్టి, పుణ్యం = సుకృతము, లోకా...ఖం - లోకాన్తర = పరలోకమందు - సుఖం = సుఖకర మగునది; శుద్ధవంశ్యా = పరిశుద్ధవంశమందుఁబుట్టిన - సంతతి స్తు=సంతాన మైననో, పరత్ర = పరలోకమందును, ఇహ చ = ఈలోకమందును, శర్మణే = సుఖముకొఱకు.

తా.—తపోదానాది పుణ్యకార్యములచే పరలోకసుఖము మాత్రమే కలుగును; మంచివంశమందు కలిగెడు సంతానము ఇహలోకసుఖమును పరలోకసుఖమును రెంటిని సమకూర్చును.

వ్యా.— నను తవ తపోదానాదిసంపన్నస్య కి ముపత్యే నే త్యత ఆహ - లోకాన్తరేతి.— సముద్భవ త్యస్మా దితి సముద్భవః కారణం - తపోదానే సముద్భవో యస్య త త్తపోదానసముద్భవం, య త్పుణ్యం తత్, లోకాన్తరే పరలోకే - సుఖం సుఖకరం, శుద్ధవంశే భవా శుద్ధవంశ్యా, సంతతి స్తు, పరత్ర పరలోకే చ, ఇహ అముత్ర లోకే చ, శర్మణే సుఖాయ * 'శర్మ శాత సుఖాని చే' త్యమరః, భవ తీతి శేషః.

తయా హీనం విధాతర్మాం కథం పశ్యన్న దూయసే?
సిక్తం స్వయ మివ స్నేహా ద్వన్ధ్య మాశ్రమ వృక్షకమ్. 70

టీక.— హే విధాతః = ఓ సృష్టికర్తా, తయా = ఆసంతతిచేత, హీనం = కొఱవడిన, మాం = నన్ను, స్నేహాత్ = ప్రేమవలన, స్వయం = నీచేతనే, సిక్తం = తడుపఁబడినదై, వన్ధ్యం=గొడ్డయిన, ఆశ్రమవృక్షకమివ - ఆశ్రమ = తపోవనమందలి - వృక్షక మివ = గున్న చెట్టునుంబోలె, పశ్యన్ = చూచుచు, కథం = ఎట్లు, న దూయసే= సంతపింప కున్నావు.

తా.—ఓసృష్టికర్తా, నీవు ఆశ్రమములో స్వయముగా పెంచినగున్న చెట్టు ఫలహీనముగా నుండిన నీకు ఎట్లు వగపు గలుగునో, అట్లే, సంతతి లేనట్టి నన్నుం గాంచిన నీకు వగపు గలుగదా?

వ్యా.—తయేతి.— హే విధాతః స్రష్టః, తయా సంతత్యా - హీన మనపత్య మిత్యర్థః, మాం, స్నేహాత్ ప్రేమ్ణః, స్వయ మేవ, సిక్తం జలసేకేన వర్ధితం, వన్ధ్యమ్, అఫలం * 'వన్ధ్యోఽఫలోఽవకేశీ చే' త్యమరః, ఆశ్రమే - వృక్షకం వృక్షపోత, మివ, పశ్యన్, కథం, న దూయసే న పరితప్యసే ; విధాత రి త్యనేన సమర్థోఽప్యుపేక్షస ఇత్యవగమ్యతే.

అసహ్యపీడం భగవన్ ఋణ మన్త్య మవేహి మే,
అరున్తుద మివాలాన మనిర్వాణస్య దన్తినః. 71

టీక.—భగవన్ = షడ్గుణైశ్వర్య సంపన్నుఁడా, మే = నాయొక్క, అన్త్యమ్ ఋణమ్ = కడపటి ఋణమును (అనఁగా పితృఋణమును), అనిర్వాణస్య = స్నానములేని, దన్తినః = ఏనుఁగుయొక్క, అరున్తుదం = మర్మభేది యగు, ఆలాన మివ = కట్టుఁగంబము నుంబోలె, అసహ్యపీడమ్ - అసహ్య = ఓర్వశక్యముగాని - పీడం = దుఃఖము కలదానినిగా, అవేహి = ఎఱుంగుము.

తా.—ఓభగవానుఁడా, పుత్రోత్పాదనచే తీఱునదైన పితౄణమును తీర్పలేమి, వ్రణాదిబాధలచే స్నానము లేక కట్టివేయఁబడిన యేనుఁగునకు ఆయువుపట్టును ఒరయునదైన కట్టుఁగంబము ఎట్టిదుస్సహదుఃఖమును కలిగించునో, అట్టిదుస్సహదుఃఖమును కలిగించుచున్నది.

వ్యా.—అసహ్యేతి.— హే భగవన్, మే, అన్త్య మృణం పైతృక మృణమ్, అనిర్వాణస్య మజ్జనరహితస్య * 'నిర్వాణో నిర్వృతౌ మోక్షే వినయే గజమజ్జనే' ఇతి యాదవః, దన్తినో గజస్య, అరుః వ్రణం తుద తీతి అరున్తుదం మర్మస్పృక్ * 'వ్రణోఽస్త్రియా మీర్మ మరుః క్లీబ' ఇత్యమరః * 'అరున్తుద స్తు మర్మస్పృ గి'తి చామరః * 'విధ్వరుషో స్తుద ఇ'తి ఖచ్ ప్రత్యయః * 'అరుర్ద్విష ది'త్యాదినా ముమాగమః, ఆలానం గజబన్ధనస్తమ్భమివ * 'ఆలానం బన్ధనస్తమ్భ' ఇత్యమరః, అసహ్యా సోఢు మశక్యా - పీడా దుఃఖం - యస్మిన్ తత్ - అవేహి దుస్సహదుఃఖజనకం విద్ధీ త్యర్థః; నిర్వాణోత్థానశయనాని త్రీణి గజకర్మాణీతి బాలకావ్యే.

తస్మా న్ముచ్యే యథా తాత సంవిధాతుం త్వ మర్హసి;
ఇక్ష్వాకూణాం దురాపేఽర్థే త్వదధీనా హి సిద్ధయః. 72

టీక.—హేతాత = ఓబాబూ, తస్మాత్ = ఆపిత్ర్యాణమువలననుండి, యథా = ఎట్లు, ముచ్యే = విడువఁబడుదునో, తథా = అట్లు, సంవిధాతుం = చేయుటకు, త్వం = నీవు, అర్హసి = తగుదువు. హి = ఎందుచేత ననఁగా, ఇక్ష్వాకూణామ్ = ఇక్ష్వాకు వంశ్యులకు, దురాపే = పొందశక్యముగాని, అర్థే = ప్రయోజనమునందు, సిద్ధయః = సిద్ధులు, త్వదధీనాః - త్వత్ = నీకు - అధీనాః = స్వవశములు.

తా.—ఓతండ్రీ! ఏయుపాయమున ఈపిత్ర్యఋణము తీఱునో ఆయుపాయమును తమరే చేయవలయును? ఏల యన, ఇక్ష్వాకువంశజులకు అసాధ్యము లయిన ప్రయోజనములను సాధించు సమర్థులు తమరే గదా.

వ్యా.— తస్మా దితి.— హే తాత, తస్మాత్ పైత్ర్యకా దృణాత్, యథా, ముచ్యే ముక్తో భవామి * కర్మణి లట్, తథా, సంవిధాతుం కర్తుం, త్వమ్, అర్హసి, హి యస్మాత్ కారణాత్, ఇక్ష్వాకూణా మిక్ష్వాకుదేశాధీశానాం * తద్రాజత్వా ద్బహుష్వ ణో లుక్, దురాపే దుష్ప్రాపే అర్థే, సిద్ధయః త్వదధీనాః త్వదాయత్తాః; * ఇక్ష్వాకూణా మితి శేషే షష్ఠీ * 'న లోకే' త్యాదినా కృద్యోగషష్ఠీనిషేధాత్.

ఇతి విజ్ఞాపితో రాజ్ఞా ధ్యానస్తిమితలోచనః
క్షణమాత్ర మృషి స్తస్థౌ సుప్తమీన ఇవ హ్రదః. 73

టీక.—ఇతి = ఈ ప్రకారముగా, రాజ్ఞా = (ఆ) రాజుచేత, విజ్ఞాపితః = విన్నవింపఁబడినవాఁడై, ఋషిః = వసిష్ఠమహాముని, ధ్యాన...నః సన్—ధ్యాన = చిత్తైకాగ్రతచేత - స్తిమిత = నిశ్చలములైన - లోచనః సన్ = కన్నులు గలవాఁడై, క్షణమాత్రం = ఇంచుక సేపు, సుప్తమీనః - సుప్త = నిద్రించిన - మీనః = చేఁపలుగలదైన, హ్రద ఇవ = మడుగువలె, తస్థౌ = ఉండెను.

తా.—ఇట్లు దిలీపమహారాజు విన్నవించుకొన్నంతట, వసిష్ఠమహాముని, రాజునకు సంతతి గలుగమికి కారణ మెఱుంగుటకై క్షణముసేపు ప్రణిధానము నవలంబించి నిశ్చలనేత్రుఁడై - చేఁపలు నిద్రించుచున్న మడుగువలె - నుండెను.

వ్యా.— ఇ తీతి.— ఇ తీత్థం, రాజ్ఞా, విజ్ఞాపితః, ఋషి ర్వసిష్ఠః, ధ్యానేన స్తిమితే లోచనే యస్య స ధ్యానస్తిమితలోచనః నిశ్చలాక్షః సన్, క్షణమాత్ర మీషన్మాత్రం, సుప్తమీనో హ్రద ఇవ తస్థౌ.

సోఽపశ్య త్ప్రణిధానేన సంతతి స్తమ్భకారణం
భావితాత్మా భువో భర్తు రథైనం ప్రత్యబోధయత్.— 74

టీక.—సః = ఆవసిష్ఠమహాముని, ప్రణిధానేన = చిత్తైకాగ్ర్యముచేత, భావితాత్మా సన్ - భావిత = యథాస్వరూపముగా తెలిసికొనఁబడిన - ఆత్మా సన్ = జీవాత్మకలవాఁడై, భువః = పుడమియొక్క, భర్తుః = ఱేనియొక్క, సం...నం - సంతతి = సంతానముయొక్క - స్తమ్భ=ప్రతిబంధమునకు, కారణమ్ = నిమిత్తమును, అపశ్యత్ = కనుఁగొనెను, అథ = అనంతరము, ఏనం = ఈదిలీపమహారాజునకు, ప్రత్యబోధయత్ = తెలిపెను.

తా.— వసిష్ఠులవారు దిలీపమహారాజునకు సంతానము కలుగమికి కారణమును యోగదృష్టిచేత తెలిసికొని ఆతనికి ఇట్లు తెలిపినారు.

వ్యా.—స ఇతి.— స మునిః ప్రణిధానేన చిత్తైకాగ్ర్యేణ భావితాత్మా - భావితః యథాస్వరూపం బుద్ధః - ఆత్మా క్షేత్రజ్ఞః - యేన స తథోక్తః సన్, భువో భర్తుః నృపస్య, సంతతేః స్తమ్భకారణమ్ అపశ్యత్, అథానన్తరమ్, ఏనం నృపం, ప్రత్యబోధయత్ స్వదృష్టం జ్ఞాపితవా నిత్యర్థః ; ఏన మిత్యత్ర * 'గతిబుద్ధి' త్యాదినా కర్తుః కర్మత్వమ్.

పురా శక్ర ముపస్థాయ త వోర్వీం ప్రతి యాస్యతః
ఆసీత్ కల్పతరుచ్ఛాయా మాశ్రితా సురభిః పథి. 75

టీక.—పురా = పూర్వము, శక్రమ్ = ఇంద్రుని, ఉపస్థాయ = సేవించి, ఉర్వీం ప్రతి = భూమికి, యాస్యతః = తరలుచున్నట్టి, తవ = నీయొక్క, పథి = దారిలో, సురభిః = కామధేనువు, కల్పతరుచ్ఛాయాం - కల్పతరు = కల్పవృక్షముయొక్క - ఛాయామ్ = నీడను, ఆశ్రితా = ఆశ్రయించినదయి, ఆసీత్ = ఉండెను.

తా.—పూర్వ మొకప్పుడు నీవు ఇంద్రుని సేవించి మరల భూలోకమునకు తరలుచుండఁగా, నీదారిలో కామధేనువు కల్పవృక్షంపు నీడను ఆశ్రయించి యుండినది.

వ్యా.—పు రేతి.—పురా పూర్వం, శక్ర మిన్ద్రమ్, ముపస్థాయ సంసేవ్య, ఉర్వీం ప్రతి భువ ముద్దిశ్య, యాస్యతః ఆగమిష్యతః, తవ పథి కల్పతరుచ్ఛాయా మాశ్రితా, సురభిః కామధేనుః, ఆసీత్ తత్ర స్థితే త్యర్థః.

ధర్మలోపభయా ద్రాజ్ఞీ మృతుస్నాతా మనుస్మరన్
ప్రదక్షిణక్రియార్హాయాం తస్యాం త్వం సాధు నాచరః. 76

టీక.—ఋతుస్నాతాం - ఋతు = రజోనిమిత్తముచేత - స్నాతాం = నీరాడినదైన, రాజ్ఞీం = సుదక్షిణాదేవిని, ధర్మ...త్ - ధర్మ = ఋతుగమనలక్షణ ధర్మ

ముయొక్క - లోప = భ్రంశమువలని - భయాత్ = వెఱపువలన, అనుస్మరన్ = తలపోయుచు, ప్ర...యాం--ప్రదక్షిణ = వలగొనుటయొక్క - క్రియా = చేయుటకు - అర్హాయాం = తగినదయిన, తస్యాం = ఆకామధేనువునకు, త్వం = నీవు, సాధు = సరియైన ప్రదక్షిణాది సత్కారమును, నాచరః = చేయవైతివి.

తా.—అప్పుడు నీవు ఋతుస్నాతయైన రాణిని అభిగమింపనియెడల కలిగెడు మహాదోషమువలని వెఱపుచేత తలపోసికొనుచున్నవాఁడవై ప్రదక్షిణాదిసత్కారార్హయయిన యా కామధేనువును సత్కరింపవైతివి.

వ్యా.—తతః కి మిత్యత ఆహ - ధర్మలోపేతి.—ఋతుః పుష్పం రజ ఇతి యావత్ * 'ఋతుః స్త్రీ కుసుమేఽపి చే' త్యమరః - ఋతునా నిమిత్తేన - స్నాతాం, రాజ్ఞీం సుదక్షిణాం, ధర్మస్య ఋత్వభిగమనలక్షణస్య - లోపాత్ భ్రంశాత్ - యద్భయం - తస్మాత్, అనుస్మరన్ ధ్యాయన్,

'మృదఙ్గం దైవతం విప్రం ఘృతం మధు చతుష్పదం
ప్రదక్షిణాని కుర్వీత ప్రఖ్యాతాంశ్చ వనస్పతీన్.'

ఇతి శాస్త్రాత్ - ప్రదక్షిణక్రియార్హాయాం ప్రదక్షిణీకరణయోగ్యాయాం, తస్యాం ధేన్వాం, త్వం, సాధు ప్రదక్షిణాదిసత్కారం, నాచరః నాచరితవానసి; స్త్రీవ్యాసక్తా హి విస్మరన్తీతి భావః; ఋతుకాలాభిగమనే మనుః * 'ఋతుకాలాభిగామీ స్యాత్ స్వదారనిరతః సదే' తి; అకరణే దోష మాహ పరాశరః -

'ఋతుస్నాతాం తు యో భార్యాం స్వస్థః స నాభిగచ్ఛతి,
బాలగోఘ్నాపరాధేన యుజ్యతే నాత్ర సంశయః.' ఇతి.

అవజానాసి మాం యస్మాత్ తత స్తే న భవిష్యతి
మత్ప్రసూతి మనారాధ్య ప్రజేతి త్వాం శశాప సా. 77

టీక.—యస్మాత్ = ఎందువలన, మాం = నన్ను, అవజానాసి = తిరస్కరించుచున్నావో, తతః = అందువలన, మత్ప్రసూతిం - మత్ = నాయొక్క - ప్రసూతిం = సంతతిని, అనారాధ్య = సేవింపక, తే=నీకు, ప్రజా = సంతతి, న భవిష్యతి=కలుగఁబోదు, ఇతి = అని, సా = ఆకామధేనువు, త్వాం = నిన్ను, శశాప = శపించెను.

తా.—అంతట, కామధేనువు 'నీవు నన్ను ఇపుడు తిరస్కరించితివి గదా, ఇందువలన, నాసంతతిని పూజించిననే గాని, నీకు సంతతి గలుగదు.' అని నిన్ను శపించినది.

వ్యా.— అవజానా సీతి.—యస్మాత్ కారణాత్, మామ్, అవజానాసి తిరస్కరోషి, తతః కారణాత్, మత్ప్రసూతిం మమ సంతతిమ్, అనారాధ్య అసేవయిత్వా, తే తవ, ప్రజా న భవిష్య తీతి సా సురభిః త్వాం శశాప * 'శప ఆక్రోశే.'

స శాపో న త్వయా రాజన్ న చ సారథినా శ్రుతః
నదత్యాకాశగఙ్గాయాః స్రోతస్యుద్దామదిగ్గజే. 78

టీక.—ఉద్దామదిగ్గజే - ఉద్దామ = మదమెక్కిన - దిగ్గజే = దిగ్గజము, ఆకాశగఙ్గాయాః = మిన్నేటియొక్క, స్రోతసి = ప్రవాహములో, నదతి సతి=శబ్దించుచుండఁగా, హేరాజన్ = ఓ రాజా, సః శాపః = ఆ శాపము, త్వయా = నీచేతను, న శ్రుతః=వినఁబడలేదు, సారథినా చ= నీసూతునిచేతను, న శ్రుతః= వినఁబడలేదు.

తా.—ఓరాజా మిన్నేటి ప్రవాహములో ఆసమయమునందు మత్తదిగ్గజముచేసిన ఘీంకారములో ఆశాపము నీకుఁ గాని నీసారథికిఁ గాని వినఁబడ దాయెను.

[దొరకిన ముద్రణములలోని వ్యాఖ్యలో 'ప్రవాహే -' అను దానికి ... అని యున్నది. అదియు సరియేని, దిగ్గజఘీంకారములోను మిన్నేటి ప్రవాహములోను శాపము వినఁబడదాయె నని యర్థతాత్పర్యములు వ్రాయఁదగును. ఆపక్షమున మిన్నేటి ప్రవాహము సదా ఉండునని ... దానివలన నదిపట్ల ఎప్పుడును మాట వినఁబడమి యనునర్థము ... పొడసూపుచున్నది మఱియు ఘీంకారము ... గాని యుండుఁ ... ములను జెప్పుట మందముగ ... చుచున్నది కావున (-) కారము ... మల్లినాథీయముగ ... చుట యుక్తమని తోఁచుచున్నది]

వ్యా.— స ఇతి.— ఉద్దామ దిగ్గజే మత్తదిగ్గజే, ఆకాశగఙ్గాయాః స్రోతసి ప్రవాహే (చ?) నదతి సతి, హే రాజన్ స శాపః త్వయా న శ్రుతః సారథినా చ న శ్రుతః.

ఈప్సితం తదవజ్ఞానాద్విద్ధి సార్గళమాత్మనః;
ప్రతిబధ్నాతి హి శ్రేయః పూజ్యపూజావ్యతిక్రమః 79

టీక.—తదవజ్ఞానాత్ - తత్ = ఆకామధేనువుయొక్క - అవజ్ఞానాత్ = తిరస్కారమువలన, ఆత్మనః = నీయొక్క, ఈప్సితం = మనోరథమును, సార్గళం = ప్రతిబంధము కలదానినిగా, విద్ధి = ఎఱుంగుము; తథా హి=అట్లే, సరిగదా, పూజ్య... మః—పూజ్య = అర్చనార్హులయొక్క - పూజా = అర్చనయొక్క - వ్యతిక్రమః= ఉల్లంఘనము, శ్రేయః = శ్రేయస్సును, ప్రతిబధ్నాతి =అడ్డగించును.

తా.—కామధేనువును అవమానించినందున నీకోరిక నెఱవేఱుటకు అడ్డు కలిగినదని తెలిసికొమ్ము; అది సరియే; పూజార్హులను పూజింపక యుల్లంఘించుట శ్రేయస్సునకు అడ్డపడును.

వ్యా.—అస్తు; తేన ప్రస్తుతే కిమాయాత మిత్యత్రాహ-ఈప్సిత మితి.—తదవజ్ఞానాత్ - తస్యాః ధేనోః - అవజ్ఞానాదవమానాత్, ఆత్మనః తవ, ఆప్తుమిష్ట మీప్సితం మనోరథం * ఆప్నోతే స్సన్నన్తాత్ క్తః ఇకారశ్చ, సార్గళం సప్రతిబన్ధం, విద్ధి

జానీహి, తథా హి, పూజ్యపూజాయాః - వ్యతిక్రమః అతిక్రమణం, శ్రేయః ప్రతిబధ్నాతి హి ఫలస్య విఘ్నం కరోతీత్యేవే త్యర్థః.

హవిషే దీర్ఘసత్రస్య సా చేదానీం ప్రచేతసః
భుజఙ్గపిహితద్వారం పాతాళమధితిష్ఠతి. 80

టీక.—సా చ = ఆధేనువును, ఇదానీం = ఇప్పుడు, దీర్ఘసత్రస్య - దీర్ఘ = చిరకాలసాధ్యమయిన - సత్రస్య = యాగముకలవాఁడయిన, ప్రచేతసః = వరుణునియొక్క, హవిషే = ఆజ్యాదిహవ్యముకొఱకు, భుజ...రం - భుజఙ్గ = పాముల చేత - పిహిత = అరికట్టఁబడిన - ద్వారం = వాకిలికలదైన, పాతాళం = నాగలోకమునందు, అధితిష్ఠతి = ఉన్నది.

తా.—అపరాధశాంతికై యిప్పుడు పోయి కామధేనువును వేఁడుకొన శక్యము గాదు. ఏల యన, కామధేనువు ఇపుడు పాతాళములో వరుణుఁడు సేయుచున్న చిరకాల సాధ్యమయిన యాగమందు ఆజ్యాదిహవిస్సును సమకూర్చుటకై పోయియున్నది; త్వరలో రాదు; పాతాళద్వారమును మహాసర్పములు అరికట్టి యున్నందున అచటికే పోవుటకును సాధ్యపడదు.

వ్యా.—తర్హి గత్వా తా మారాధయామి సా వా కదాచి ద్దాగమిష్యతీత్యాశాన కర్తవ్యేత్యాహ - హవిష ఇతి.—సా సురభిః ఇదానీం, దీర్ఘం సత్రం చిరకాలసాధ్యో యాగవిశేషో యస్య తస్య, ప్రచేతసః, హవిషే, దధ్యాజ్యాదిహవిరర్థం, భుజఙ్గపిహితద్వారం భుజఙ్గై రావరుద్ధద్వారం తతో దుష్ప్రవేశం, పాతాళ మధితిష్ఠతి పాతాళే తిష్ఠతీ త్యర్థః * 'అధిశీఙ్స్థాసాం కర్మ' తి కర్మత్వమ్.

సుతాం తదీయాం సురభేః కృత్వా ప్రతినిధిం శుచిః
ఆరాధయ సపత్నీకః ప్రీతా కామదుఘా హి సా. 81

టీక.—తదీయాం = ఆకామధేనువుదైన, సుతాం = కూఁతును, సురభేః = కామధేనువునకు, ప్రతినిధిం = మాఱుగా, కృత్వా = చేసి, శుచిః సన్ = శుద్ధచిత్తుఁడవయి, సపత్నీకః = భార్యాసమేతుఁడవయి, ఆరాధయ = పూజింపుము; హి = ఎందువలన ననఁగా, సా = ఆకూఁతురు, ప్రీతా సతీ = సంతోషించినదై, కామ = కోరికలను - దుఘా = పిదుకునది, (భవతి=అగును.)

తా.—కావున నీవు పవిత్రాంతఃకరణముతో భార్యాసమేతముగా ఆకామధేనువునకు మాఱుగా తత్పుత్రికను పూజింపుము, ఆపుత్రి సంతసించెనేని అదియే నీకోరికను నెఱవేర్చును.

వ్యా.—తిష్ఠే కాగతి రిత్య త్రాహ - సుతా మితి.— తస్యాః సురభే రియం తదీయా తాం సుతాం, సురభేః ప్రతినిధిం కృత్వా, శుచిః శుద్ధచిత్తః సన్, పత్న్యా సహ వర్తత ఇతి సపత్నీకః సన్ * 'నద్యృత శ్చే' తి కప్ప్రత్యయః, ఆరాధయ, హి యస్మాత్ కారణాత్, సా, ప్రీతా తుష్టా సతీ, కామాన్ దోగ్ధీతి కామదుఘా భవ తీతి శేషః * 'దుహః కప్ ఘ శ్చే' తి కప్ప్రత్యయో ఘాదేశ శ్చ.

ఇతి వాదిన ఏ వాస్య హోతు రాహుతిసాధనమ్
అనిన్ద్యా నన్దినీ నామ ధేను రావవృతే వనాత్. 82

టీక.—ఇతి = ఇట్లని, వాదిన ఏవ = చెప్పుచు నేయున్నట్టి, హోతుః = హవన శీలుఁడైన, అస్య = ఈమునియొక్క, ఆహుతిసాధనం - ఆహుతి = హవిస్సులకు - సాధనం = సాధనమయిన, నన్దినీ నామ = నందిని అని ప్రసిద్ధ మయిన, అనిన్ద్యా = ప్రశస్తమయిన, ధేనుః = లేఁగటియావు, వనాత్ = అడవినుండి, ఆవవృతే = మరలివచ్చెను.

తా.—ఇట్లని హవనశీలురైన వసిష్ఠులవారు చెప్పుచున్న సమయమందే వారిహోమధేనువు నిందార్హముకానిది నందిని యనుపేరిది అడవిలోనుండి మరలి వచ్చినది.

వ్యా.—ఇ తీతి.—ఇ త్యనేన ప్రకారేణ, వాదినో వదత ఏవ, హోతు ర్హవనశీలస్య 'తృ న్ని' తి తృన్ప్రత్యయః, అస్య మునేః, ఆహుతీనాం - సాధనం కరణం, నన్దయ తీతి వ్యుత్పత్త్యా నన్దినీ నామ, అనిన్ద్యా అగర్హ్యా ప్రశస్తా, ధేనుః, వనాత్, ఆవవృతే ప్రత్యాగతా; * 'అవ్యాక్షేపో భవిష్యన్త్యాః కార్యసిద్ధే ర్హి లక్షణ' మితి న్యాయా దితి భావః.

లలాటోదయ మాభుగ్నం పల్లవస్నిగ్ధపాటలా
బిభ్రతీ శ్వేతరోమాఙ్కం సంధ్యేవ శశినం నవమ్. 83

టీక.—పల్లవ...లా - పల్లవ = చిగురుటాకులవలె - స్నిగ్ధ = సొంపైనదియు - పాటలా = ఎఱ్ఱనిదియు, లలాటోదయం - లలాట = నొసటియందు - ఉదయమ్ = పుట్టువు కలదై, ఆ భుగ్నం = ఇంచుక వంకరయైన, శ్వేత...ఙ్కం— శ్వేత= తెల్లని - రోమ = వెండ్రుకలనెడు - అఙ్కం = మచ్చను, బిభ్రతీ = తాల్చినదియు, (అందుచేత నే), నవం = క్రొత్తయైన, శశినం = చంద్రుని, బిభ్రతీ = తాల్చియున్న, సంధ్యేవ స్థితా = సంజవలె నొప్పుచున్నదియు, (అయిన నందినీధేనువు వచ్చెను అని పూర్వముతో నన్వయము).

తా.—నొసటియందు ఇంచుకవంకర యైన తెల్లని బట్ట (వెండ్రుకలమచ్చ) కలదై

చిరుగుటాకువలె సొంపై ఎఱుపైన ఆ లేఁగటియావు మొగమున నెలవంకం దాల్చిన యెఱ్ఱని సంధ్యాదేవివలె ఒప్పుచుండెను.

వ్యా.—సంప్రతి ధేనుం విశినష్టి - లలా టేతి.— పల్లవవత్ స్నిగ్ధా పాటలా చ - సంధ్యాయా ము ప్యేత ద్విశేషణం యోజ్యం, లలాటే ఉదయో యస్య సః లలాటోదయ - స్తమ్, ఆభుగ్న మీషద్వక్రమ్ * 'ఉగిత శ్చే' తి నిష్ఠానత్వమ్ * 'ఆవిద్ధం కుటిలం భుగ్నం వేల్లితం వక్ర మి త్యపీ' త్యమరః - శ్వేతరోమా ణ్యేవ అఙ్క - స్తం - బిభ్రతీ, నవం శశినం బిభ్రతీ సం ధ్యేవ స్థి తే త్యర్థః.

భువం కోష్ణేన కుణ్డోధ్నీ మేధ్యే నావభృథా దపి
ప్రస్రవే ణాభివర్షన్తీ వత్సాలోకప్రవర్తినా. 84

టీక.—కోష్ణేన = ఇంచుక వెచ్చనిదియు, అవభృథా దపి = దీక్షాంత స్నానము కంటెను, మేధ్యేన = పవిత్రమును, వత్సా...నా - వత్స = దూడయొక్క - ఆలోక - దర్శనముచేత - ప్రవర్తినా = చేఁపుచున్నదియు, (అయిన), ప్రస్రవేణ = క్షీరస్రావముచేత, భువం = భూమిని, అభివర్షన్తీ = తడుపుచు, కుణ్డోధ్నీ - కుణ్డ = కుండవంటి - ఊధ్నీ = పొదుగుగలదయిన, (నందినీధేనువు వచ్చె నని సంబంధము).

తా.—ఆనందినీధేనువునకు కుండయంత పొదుగు ఉండెను; దూడను చూచినంతట చేఁపినవై దీక్షాంతస్నానమునకన్న పవిత్రములై ఉప్పొంగి కాఱుచున్నపాలచే నేల తడియుచుండెను.

వ్యా.—భువ మితి.—కోష్ణేన * 'కవం చోష్ణే' ఇతి చకారాత్ కాదేశః, అవభృథా దపి అవభృథస్నానా దపి, మేధ్యేన పవిత్రేణ 'పూతం పవిత్రం మేధ్యం చే' త్యమరః, వత్స - స్యాలోకేన దర్శనేన - ప్రవర్తినా, ప్రస్రవేణ క్షీరాభిష్యన్దేన క్షీరప్రస్రవణే నేతి యావత్, భువ మభివర్షన్తీ సిఞ్చన్తీ, కుణ్డ మివ ఊధః యస్యాః సా కుణ్డోధ్నీ 'ఊధ స్తు క్లీబ మాపీన మి' త్యమరః * 'ఊధసోఽ న ఙ్' త్యనఙాదేశః *'బహువ్రీహే రూధసో ఙీష్'.

రజఃకణైః ఖురోద్ధూతైః స్పృశద్భి ర్గాత్ర మన్తికాత్
తీర్థాభిషేకజాం శుద్ధి మాదధానా మహీక్షితః. 85

టీక.—ఖురోద్ధూతైః - ఖుర = గొరిజలచేత - ఉద్ధూతైః = రేఁపఁబడినవై, అన్తికాత్ = చేరువను, గాత్రం = శరీరమును, స్పృశద్భిః = తాఁకుచున్న, రజః కణైః - రజః = ధూళియొక్క - కణైః = లేశములచేత, మహీక్షితః = (దిలీపమహా) రాజునకు,

తీర్థాభిషేకజాం - తీర్థ = తీర్థములయందలి - అభిషేక = స్నానముచేతను - జాం = పుట్టినట్టి, శుద్ధిం = పవిత్రతను, ఆదధానా = చేయుచున్నదై, (నందినీధేనువు వచ్చెను అని సంబంధము.)

తా.—ఆనందినీధేనువుయొక్క గొరిజలచేత రేఁగినధూళిలేశములు దేహమునకుఁ సోఁకఁగా దిలీపమహారాజునకు గంగాదిపుణ్యతీర్థములందలి స్నానముచే కలుగునట్టిపవిత్రత కలుగుచుండెను.

వ్యా.— రజ ఇతి.— ఖురోద్ధూతైః అన్తికాత్ సమీపే, గాత్రం స్పృశద్భిః * 'దూరాన్తికార్థేభ్యో ద్వితీయా చే' తి చకారాత్ పఞ్చమీ, రజసాం కణైః, మహీం క్షియతి ఈష్ట ఇతి మహీక్షిత్ - తస్య, తీర్థాభిషేకేణ జాతాం తీర్థాభిషేకజాం, శుద్ధిం, ఆదధానా కుర్వాణా; ఏతేన వాయవ్యస్నాన ముక్తమ్; తదుక్తం మనునా -

'ఆగ్నేయం భస్మనా స్నానం, మవగాహ్య తు వారుణమ్
ఆపోహి ష్ఠేతి చ బ్రాహ్మం, వాయవ్యం గోరజః స్మృతమ్.' ఇతి.

తాం పుణ్యదర్శనాం దృష్ట్వా నిమిత్తజ్ఞ స్తపోనిధిః
యాజ్య మాశంసితావన్ధ్యప్రార్థనం పున రబ్రవీత్. 86

టీక.—పుణ్యదర్శనాం - పుణ్య= పావన మయిన - దర్శనాం = దర్శనముకలదైన, తాం = ఆనందినిని, దృష్ట్వా = చూచి, నిమిత్తజ్ఞః = శకునము నెఱిఁగినవాఁడయిన, తపోనిధిః = వసిష్ఠమహాముని, ఆశం...నమ్-ఆశంసిత = ఇష్టార్థమందు - అవన్ధ్య = వమ్ముగాని - ప్రార్థనం = కోరికగలవాఁడును, యాజ్యం = తనకు యాజ్యుఁడును, (అయిన), పార్థివం = దిలీపమహారాజునకు, పునః = మఱల, అబ్రవీత్ = చెప్పెను

తా.—శకునజ్ఞుఁడయిన వసిష్ఠమహాముని అట్లు తాము తలంచుకొన్న వెంటనే శుభప్రదగా అగపడుచు ఆనందినీధేనువు రాఁగాఁ జూచి, ఆశకునముచేత రాజుయొక్క కోరిక నెఱవేఱు నని యూహించి, యాతనికి ఇట్లు వక్కాణించెను.

వ్యా.— తా మితి.— నిమిత్తజ్ఞః శకునజ్ఞః, తపోనిధి ర్వసిష్ఠః, పుణ్యం దర్శనం యస్యా స్తాం పుణ్యదర్శనాం తాం ధేనుం దృష్ట్వా, ఆశంసితం మనోరథః * 'నపుంసకే భావే క్తః' - తత్ర-అవన్ధ్యా సఫలా-ప్రార్థనా యస్య తమ్ ఆశంసితావన్ధ్యప్రార్థనం-అవన్ధ్యమనోరథ మిత్యర్థః, యాజయితుం యోగ్యం యాజ్యం పార్థివం, పున రబ్రవీత్.

అదూరవర్తినీం సిద్ధిం, రాజన్ విగణయాత్మనః;
ఉపస్థితేయం కల్యాణీ నామ్ని కీర్తిత ఏవ యత్. 87

టీక.—హేరాజన్ = ఓ రాజా, ఆత్మనః = నీయొక్క, సిద్ధిం = కార్యనిష్పత్తిని, అదూరవర్తినీం - అదూర = సమీపమందు - వర్తినీం = ఉన్నదానినిగా, విగణయ = ఎఱుఁగుము; యత్ = ఏలయనఁగా, కల్యాణీ = మంగళమూర్తియైన, ఇయం = ఈనందినీధేనువు, నామ్ని = పేరు, కీర్తితే ఏవ = ఉచ్చరింపఁబడఁగానే, ఉపస్థితా = వచ్చినది.

తా.—ఓరాజా నీకార్యము త్వరలో నెఱవేఱు నని యెఱుంగుము. మంగళమూర్తియైన యీనందిని తన్ను మనము పేర్కొన్న వెంటనే వచ్చుటయే అందుల కనుమ.

వ్యా.—అదూ రేతి.—హే రాజన్, ఆత్మనః, సిద్ధిం కార్యస్య, అదూరవర్తినీం శీఘ్రగామినీం, విగణయ విద్ధి, యదతః కారణాత్, కల్యాణీ మఙ్గళమూర్తిః * 'బహ్వాదిభ్య శ్చే'తి జీష్, ఇయం ధేనుః, నామ్ని నామధేయే, కీర్తితే కథిత ఏవ, ఉపస్థితా ఆగతా.

వన్యవృత్తి రిమాం శశ్వ దాత్మానుగమనేన గాం
విద్యా మభ్యాసనే నేవ ప్రసాదయితు మర్హసి. 88

టీక.—వన్యవృత్తిః - వన్య=వనమందు పుట్టిన ఫలమూలాదులే - వృత్తిః=ఆహారముగాఁగలవాఁడవై, ఇమాం = ఈ, గాం = నందినీధేనువును, శశ్వత్ = నిరంతరముగా, ఆత్మానుగమనేన - ఆత్మ = నీయొక్క - అనుగమనేన = వెంటఁబోవుటచేత, అభ్యాసనేన = అలవాటుచేత, విద్యా మివ = విద్యనుం బోలె, ప్రసాదయితుం = ప్రసన్నునుగా చేసికొనుటకు, అర్హసి = తగుదువు.

తా.—విద్యను అలవాటుచేత తేటగా చేసికొనురీతిని నీవు అడవిలోని ఫలమూలాదులనే భోజనముగా చేసికొని యీనందినిని, నిరంతరము వెంటఁబోయి కాచుచుండుట చేత, ప్రసన్నునుగా చేసికొనుము.

వ్యా.—వన్యవృత్తి రితి.—వనే భవం వన్యం - కన్దమూలఫలాదికం - వృత్తిరాహారో - యస్య సః - తథాభూతః సన్ * 'వృత్తి ర్వర్తన జీవనే' ఇ త్యమరః, ఇమాం గాం, శశ్వత్ సదా అప్రసాద మవిచ్ఛేదే నే త్యర్థః, ఆత్మన స్తవ కర్తుః, అనుగమనేన అనుసరణేన, అభ్యసనేన అనుష్ఠాతు రభ్యాసేన, విద్యా మివ, ప్రసాదయితుం ప్రసన్నాం కర్తుమ్, అర్హసి.

ప్రస్థితాయాం ప్రతిష్ఠేథాః, స్థితాయాం స్థితి మాచర,
నిషణ్ణాయాం నిషీ, దాస్యాం, పీతామ్భసి పిబే రపః. 89

టీక.—అస్యాం = ఈనందిని, ప్రస్థితాయాం సత్యాం = వెడలినది అగునప్పుడు,

ప్రతిష్ఠేథాః = వెడలుము, స్థితాయాం సత్యాం = నిలిచినది యగునప్పుడు, స్థితిం = నిలుచుటను, ఆచర=చేయుము, నిషణ్ణాయాం సత్యాం = కూర్చున్న దగునప్పుడు, నిషీద = కూర్చుండుము, పీతామ్భసి సత్యాం - పీత= త్రాగఁబడిన - అమ్భసి సత్యామ్= నీరుగలది అగునప్పుడు, అపః = నీళ్లను, పిబేః = త్రాగుము.

తా.—ఈనందినిని ఆరాధించు క్రమ మెట్టి దనిన—నీవు ఈధేనువు నడచుచున్నప్పుడు వెంట నడవుము, నిలిచినప్పుడు నిలువుము, కూర్చున్నప్పుడు కూర్చుండుము, నీళ్లు త్రాగునప్పుడు నీళ్లుత్రాగుము.

వ్యా.—గవానుసరణప్రకార మాహ - ప్రస్థితాయా మితి.—తస్యాం ధేన్వాం ప్రస్థితాయాం సత్యాం, ప్రతిష్ఠేథాః ప్రయాహి * 'సమవప్రవిభ్యః స్థః' ఇత్యాత్మనే పదం, స్థితాయాం నివృత్తగతికాయాం, స్థితి మాచర స్థితిం కురు - తిష్ఠే త్యర్థః, నిషణ్ణాయా ముపవిష్టాయాం, నిషీద ఉపవిశ * విధ్యర్థే లోట్, పీత మమ్భో యయా తస్యాం పీతామ్భసి సత్యామ్, అపః, పిబేః పిబ.

వధూ ర్భక్తిమతీ చైనా మర్చితా మాతపోవనాత్
ప్రయతా ప్రాత రన్వేతు, సాయం ప్రత్యుద్వ్రజే దపి. 90

టీక.—వధూః = నీభార్య, భక్తిమతీ సతీ = భక్తికలదై, ప్రయతా చ సతీ = నియమవంతురాలు నై, అర్చితామ్ = గంధమాల్యాదులతో పూజింపఁబడిన, ఏనాం = ఈనందినిని, ప్రాతః = ప్రాతఃకాలమందు, ఆతపోవనాత్ = ఆశ్రమముయొక్క యెల్లవఱకు, అన్వేతు = వెంటఁబోవలయును, సాయ మపి= సాయంకాలమందును, ప్రత్యుద్వ్రజేత్ = ఎదురుగా పోవలయును.

తా.—నీభార్యయు నియమవంతురాలై భక్తితో ప్రాతఃకాలమందు ఈనందినిని గంధమాల్యాదులతో పూజించి తపోవనసీమవఱకు కూడ నే పోవలయును; సాయంకాలమున నెదురేఁగి తోడితేవలయును.

వ్యా.—వధూ రితి.—వధూ ర్జాయా చ, భక్తిమతీ ప్రయతా సతీ, గన్ధాదిభిరర్చితా మేనాం గాం, ప్రాత, రా తపోవనాత్ * ఆఙ్ మర్యాదాయామ్, పదద్వయం చైతత్, అన్వే త్వనుగచ్ఛతు, సాయ మపి, ప్రత్యుద్వ్రజే త్ప్రత్యుద్గచ్ఛేత్ * విధ్యర్థే లిఙ్.

ఇ త్యాప్రసాదా దస్యా స్త్వం పరిచర్యాపరో భవ,
అవిఘ్న మస్తు తే, స్థేయాః పి తేవ ధురి పుత్రిణామ్. 91

టీక.—ఇతి = ఈప్రకారము, త్వమ్ = నీవు, ఆప్రసాదాత్ = అనుగ్రహమువచ్చు పర్యంతమును, అస్యాః = ఈనందినీధేనువుయొక్క, పరిచర్యాపరః - పరిచర్యా=

శుశ్రూషయందు - పరః = ఆసక్తుఁడవు, భవ = కమ్ము, తే = నీకు, అవిఘ్నమ్ = విఘ్నాభావము, అస్తు = అగుఁగాక, పితేవ = నీతండ్రివలె, పుత్రిణాం = సత్పుత్రులుగలవారిలో, ధురి = ముందు, స్థేయాః = ఉండువుగాక.

తా.— ఈప్రకారము ఈనందినికి అనుగ్రహము కలుగువఱకు ఆసక్తితో సేవ సేయుము; నీకు విఘ్నము రాకుండుఁ గాక; నీతండ్రివలె నీవును సత్పుత్రులుగలవారిలో అగ్రేసరుఁడ వగుదువుగాక.

వ్యా.—ఇతీతి.—ఇత్యనేన ప్రకారేణ, త్వమ్, ఆప్రసాదాత్ ప్రసాదపర్యన్తమ్ * 'ఆఙ్మర్యాదాభివిధ్యోః' ఇత్యస్య వైభాషికత్వాత్సమాసత్వమ్, అస్యాః ధేనోః పరిచర్యాపరః శుశ్రూషాపరో, భవ, తే తవ, అవిఘ్నం విఘ్నాభావః - అస్తు *'అవ్యయం విభక్తి' త్యాదినా అర్థాభావే ఽవ్యయీభావః, పితేవ, పుత్రిణాం సత్పుత్రవతాం *'ప్రశంసాయా మినిప్రత్యయః', ధుర్యగ్రే, స్థేయాః * తిష్ఠతేరాశీరర్థే లిఙ్ - తత ఏకారాదేశః, త్వత్సదృశ ఏవ తే పుత్రో ఽస్త్వితి భావః.

తథేతి ప్రతిజగ్రాహ ప్రీతిమాన్ సపరిగ్రహః
ఆదేశం దేశకాలజ్ఞః శిష్యః శాసితు రానతః. 92

టీక.— దేశకాలజ్ఞః - దేశ = (అగ్నిసన్నిధాన) ప్రదేశంబును - కాల = (అగ్నిహోత్రావసాన) కాలంబును - జ్ఞః = ఎఱిఁగినవాఁడు గనుకనే, ప్రీతిమాన్ = సంతోషముకలవాఁడై, శిష్యః = యాజ్యుఁ డయిన దిలీపమహారాజు, సపరిగ్రహః సన్ = భార్యతోఁ గూడుకొన్నవాఁడై, ఆనతః = వినయనమ్రుఁ డయి, శాసితుః = శిక్షకుఁడైన, గురోః = యాజకునియొక్క, ఆదేశం = ఆజ్ఞను, తథేతి = అట్లే చేసెదను అని, ప్రతిజగ్రాహ = అంగీకరించెను.

తా.— దేశకాలవిశేషముల మహిమ నెఱింగినవాఁడైన యాదిలీపమహారాజు అగ్నిసన్నిధానమందుండి అగ్నిహోత్రావసానమందు తన యాజకుఁడు ఆవసిష్ఠమహాముని చెప్పిన యావ్రతాచరణాదేశమును తానును భార్యయును సంతోషపడి శ్రద్ధాభక్తులతో నమ్రులై 'అట్లే చేసెద'మని యంగీకరించిరి.

వ్యా.—తథేతి.—దేశకాలజ్ఞః - దేశోఽగ్నిసన్నిధిః - కాలోఽగ్నిహోత్రావసానకాలః - విశిష్టదేశకాలోత్పన్నం మార్గజ్ఞాన మవ్యాహత మితి జానన్, అత ఏవ ప్రీతిమాన్, శిష్యః అన్తేవాసీ * 'ఛాత్రాన్తేవాసినౌ శిష్యే' ఇత్యమరః - స రాజా, సపరిగ్రహః సపత్నీకః సన్ *'పత్నీపరిజనాదానమూలశాపాః పరిగ్రహాః' ఇత్యమరః, ఆనతః వినయనమ్రః సన్నిత్యర్థః, శాసితు రాదేశితుః, గురో ర్వసిష్ఠస్య, ఆదేశ మాజ్ఞాం, తథేతి ప్రతిజగ్రాహ యథోద్దిష్టం తథైవ కరోమీత్యఙ్గీకృతవా నిత్యర్థః.

అథ ప్రదోషే దోషజ్ఞః సంవేశాయ విశాంపతిం
సూనుః సూనృతవాక్స్రష్టు ర్విససర్జోర్జితశ్రియమ్. 93

టీక.— అథ = తర్వాత, ప్రదోషే = రాత్రియందు, దోషజ్ఞః = విద్వాంసుఁడును, సూనృతవాక్ = సత్యప్రియవాక్కు-కలవాఁడును, స్రష్టుః = బ్రహ్మకు, సూనుః = పుత్త్రుఁడును అయిన వసిష్ఠమహాముని, ఊర్జితశ్రియమ్- ఊర్జిత = స్థిరమయిన- శ్రియం = సిరి గలవాఁడైన, విశాంపతిం = మనుజేశ్వరుని, సంవేశాయ = నిద్రకొఱకు, విససర్జ = ఆజ్ఞాపించెను.

తా.—విద్వాంసుఁడును సత్యప్రియవచనుఁడును బ్రహ్మపుత్త్రుఁడు నగు నావసిష్ఠమహాముని స్థిరశ్రీ కలవానిని ఆమహారాజును అటుతర్వాత రాత్రియందు నిదురింప నాజ్ఞాపించెను.

వ్యా.—అథేతి.— అథ, ప్రదోషే రజనీముఖే * 'ప్రదోషో రజనీముఖ మి' త్యమరః, దోషజ్ఞః విద్వాన్ * 'విద్వాన్ విపశ్చి ద్దోషజ్ఞ' ఇత్యమరః, సూనృతవాక్ సత్యప్రియవాక్ * 'ప్రియం సత్యం చ సూనృత మి'తి హలాయుధః, స్రష్టు స్సూనుః బ్రహ్మపుత్త్రః మునిః - అనేన ప్రకృతికార్యనిర్వాహకత్వం సూచితమ్, ఊర్జితశ్రియం విశాంపతిం మనుష్యేశ్వరం * 'ద్వౌ విశౌ వైశ్యమనుజా వి' త్యమరః, సంవేశాయ నిద్రాయై, విససర్జ ఆజ్ఞాపయామాస * 'స్యా న్నిద్రా శయనం స్వాపః స్వప్నః సంవేశ' ఇత్య పీ త్యమరః.

సత్యా మపి తపస్సిద్ధౌ నియమాపేక్షయా మునిః
కల్పవిత్ కల్పయామాస వన్యా మే వాస్య సంవిధామ్. 94

టీక.—కల్పవిత్ = వ్రతచర్యాప్రయోగజ్ఞుఁడయిన, మునిః = వసిష్ఠమహాముని, తపస్సిద్ధౌ - తపః = తపస్సుయొక్క - సిద్ధౌ = సిద్ధి, సత్యా మపి = ఉండినప్పటికిని, నియమాపేక్షయా - నియమ = గోసేవావ్రతచర్యయొక్క - అపేక్షయా = కోరికచేత - అస్య = ఈదిలీపమహారాజునకు, వన్యా మేవ = వనమందు పుట్టినట్టి, సంవిధాం = దర్భలపడక మొదలయినదానిని, కల్పయామాస = సమకూర్చెను.

తా.— వ్రతచర్యాప్రయోగము నెఱిఁగిన యావసిష్ఠమహాముని తనతపోమహిమచేత ఆమహారాజునకు సకలరాజభోగములను కల్పించుటకు సమర్థుఁడయ్యును, నాఁటినుండియే ఆవ్రతము నాచరింపింపఁ గోరినవాఁడై ఆతనకు వన్యములయిన ఫలమూలకుశాదులతోనే భోజనశయనములను సమకూర్చెను.

వ్యా.—సత్యా మితి.— కల్పవిత్ వ్రతచర్యాప్రయోగాభిజ్ఞః, మునిః, తపస్సిద్ధౌ సత్యా మపి తపసైవ రాజయోగ్యాహారసంపాదన సామర్థ్యే సత్యపీ త్యర్థః, నియ

మాపేక్షయా తదాప్రభృత్యేవ వ్రతచర్యాపేక్షయా, అస్య రాజ్ఞః, వన్యామేవ, సంవిధీయతే అన యేతి సంవిధా కుశాదిశయనసామగ్రీ - తామ్ * 'ఆత శ్చోపసర్గ ఇ' త్యఙ్ ప్రత్యయః * 'అకర్తరి చ కారకే సంజ్ఞాయా మి' తి కర్త్రర్థత్వం, కల్పయామాస సంపాదయామాస.

నిర్దిష్టాం కులపతినా స పర్ణశాలా
మధ్యాస్య ప్రయత పరిగ్రహా ద్వితీయః
తచ్ఛిష్యాధ్యయన నివేది తావసానాం
సంవిష్టః కుశశయనే నిశాం నినాయ. 95

టీక.—సః = ఆదిలీపమహారాజు, కులపతినా = మునికులేశ్వరుఁడయిన వసిష్ఠులవారిచేత, నిర్దిష్టాం = చూపఁబడిన, పర్ణశాలాం = పర్ణశాలయందు, అధ్యాస్య = వసించి, ప్రయత...యః - ప్రయత = పరిశుద్ధురాలయిన - పరిగ్రహ = పత్నియే - ద్వితీయః = తోడుగా కలవాఁడయి, కుశశయనే - కుశ = దర్భలయొక్క - శయనే = పడకయందు, సంవిష్టః సన్ = నిద్రపోయినవాఁడై, తచ్ఛి...నాం - తత్ = ఆవసిష్ఠులవారి - శిష్య = శిష్యులయొక్క - అధ్యయన = వేదపఠనముచేత - నివేదిత = తెలుపఁబడిన - అవసానాం = ముగింపుకలదైన, నిశాం = రాత్రిని, నినాయ = కడపెను.

తా.— దిలీపమహారాజు తనకు మునికులపతి యయిన వసిష్ఠులవారు ఏర్పఱిచిన పర్ణశాలయందు నియమముతో భార్యాసహితుఁడయి ఆరాత్రి దర్భపడకమీఁద నిద్రించి వేగుజామున వారిశిష్యులవేదపాఠముచేత మేలుకొన్నవాఁడాయెను.

వ్యా.—నిర్దిష్టా మితి.— స రాజా, కులపతినా మునికులేశ్వరేణ వసిష్ఠేన, నిర్దిష్టాం పర్ణశాలామ్ - అధ్యాస్య అధిష్ఠాయ - తస్యా మధిష్ఠానం కృత్వే త్యర్థః * 'అధిశీఙ్ స్థాసాం కర్మ' త్యనేన ఆధారస్య కర్మత్వే ద్వితీయా, ప్రయతో నియతః - పరిగ్రహః పత్నీ - ద్వితీయా యస్య స తథోక్తః, కుశానాం శయనే, సంవిష్టః సుప్తః సన్, తస్య వసిష్ఠస్య - శిష్యాణామ్ - అధ్యయనేన అపరరాత్రవేదపఠనేన - నివేదితః అవసానో యస్యా స్తాం, నిశాం, నినాయ గమయామాస; అపరరాత్రాధ్యయనే మనుః * 'న నిశాన్తే పరిశ్రాన్తో బ్రహ్మాధీత్య పునః స్వపేత్' - గౌతమశ్చ * 'న చా ప్యపరరాత్రాదా వధీ త్యపి పునః స్వపే ది' తి. ప్రహర్షిణీవృత్త మేతత్, ఉక్తం చ * మ్నౌ జ్రౌ గ స్త్రిదశయతిః ప్రహర్షిణీయ మితి.

రఘువంశే

ద్వితీయస్సర్గః

అథ ప్రజానా మధిపః ప్రభాతే జాయా ప్రతిగ్రాహిత గన్ధమాల్యాం
వనాయ పీత ప్రతిబద్ధ వత్సాం యశోధనో ధేను మృషే ర్ముమోచ. 1

టీక.—అథ = తరువాత, యశోధనః - యశః = కీర్తియే - ధనః = ధనము గాఁగలవాఁడయిన, ప్రజానాం=ప్రజలయొక్క, అధిపః=ప్రభువు (దిలీపమహారాజు), ప్రభాతే = ప్రాతఃకాలమునందు, జాయా...ల్యాం - జాయా=భార్య యయిన సుదక్షిణాదేవిచేత - ప్రతిగ్రాహిత = స్వీకరింపఁజేయఁబడిన - గంధ= పరిమళద్రవ్యములును- మాల్యాం = పూలదండలును కలదియు, పీత ... త్సాం - పీత = (పాలు) త్రాగుట కలదై - ప్రతిబద్ధ=కట్టివేయఁబడినట్టి - వత్సామ్=దూడకలదియు, (అయిన), ఋషేః = వసిష్ఠులవారియొక్క, ధేనుం=ఆవును, వనాయ=అడవికి, ముమోచ=పోనిచ్చెను.

తా.—తర్వాత తెల్లవాఱఁగానే దిలీపమహారాజు వసిష్ఠులవారిధేనువును తన భార్యచేత గంధద్రవ్యములతోను పూదండలతోను పూజ చేయించి, తర్వాత దూడను పాలు గుడిపించి కట్టివైచి, తర్వాత ధేనువును అడవికి బోవిడిచెను.

వ్యా.—అ థేతి.—అథ నిశాపనయనానన్తరం, యశ ఏవ ధనం యస్య స యశోధనః కీర్తిసంపన్నః, ప్రజానా మధిపో దిలీపః, ప్రభాతే ప్రాతఃకాలే, జాయయా సుదక్షిణయా - ప్రతిగ్రాహితే స్వీకారితే - గన్ధమాల్యే యయా సా జాయాప్రతిగ్రాహితగన్ధమాల్యా - తాం, పీతం పాన మస్యా స్తీతి పీతః - పీతవా నిత్యర్థః * అర్శఆదిత్వా దచ్ప్రత్యయః * 'పీతా గావో - భుక్తా బ్రాహ్మణా' ఇతి మహాభాష్య ప్రయోగదర్శనాత్ - పీతః ప్రతిబద్ధః వత్సో యస్యా స్తామ్, ఋషే ర్ధేనుం, వనాయ వనం గన్తుం - ముమోచ * 'క్రియార్థోపపదే' త్యాదినా చతుర్థీ; జాయాపదసామర్థ్యాత్ సుదక్షిణాయాః పుత్రజననయోగ్యత్వ మస్తీతి సూచితమ్; తథా చ శ్రుతిః -

'పతి ర్జాయాం ప్రవిశతి గర్భో భూత్వా స మాతరం,
తస్యాం పునర్నవో భూత్వా దశమే మాసి జాయతే,
త జ్జాయా జాయా భవతి య దస్యాం జాయతే పునః.' ఇతి.

'యశోధన' ఇ త్యనేన పుత్రవత్తాకీర్తిలోభా ద్రాజానర్హేఽపి గోరక్షణే ప్రవృత్త ఇతి గమ్యతే. అస్మిన్ సర్గే వృత్త ముపజాతిః -

'స్యా దిన్ద్రవజ్రా యది తౌ జగౌ గః । ఉపేన్ద్రవజ్రా జతజా స్తతో గౌ.'

ఇత్యత్రోక్తం కేదారేణ -

'అనన్తరోదీరితలక్ష్మభాజః పాదా యదీయా ఉపజాతయ స్తాః' ఇతి.

తస్యాః ఖుర న్యాస పవిత్ర పాంసు
మపాంసులానాం ధురి కీర్తనీయా
మార్గం మనుష్యేశ్వర ధర్మపత్నీ
శ్రుతేరి వార్థం స్మృతి రన్వగచ్ఛత్. 2

టీక.—అపాంసులానాం = పతివ్రతలయొక్క, ధురి=ముందఱను, కీర్తనీయా = పొగడఁదగినదైన, మను...త్నీ -మనుష్యేశ్వర=దిలీపమహారాజుయొక్క - ధర్మపత్నీ = సహధర్మచారిణి సుదక్షిణాదేవి, తస్యాః=ఆనందినీధేనువుయొక్క,ఖుర...సుం—ఖుర= గొరిజలయొక్క - న్యాస=ఉంచుటలచేత - పవిత్ర = పరిశుద్ధమయిన - పాంసుం = ధూళికలిగినట్టి, మార్గం - దారిని, స్మృతిః = మన్వాదిధర్మశాస్త్రము, శ్రుతేః = వేదముయొక్క, అర్థ మివ=అర్థమునుంబోలె, అన్వగచ్ఛత్ = అనుసరించిపోయెను.

తా.—పతివ్రతలలో వరేణ్యురాలుగా కొనియాడఁదగినట్టిది ఆదిలీపమహారాజు యొక్క ధర్మపత్నియైన సుదక్షిణాదేవి నందినీధేనువుయొక్క గొరిజల సోఁకుడువలన పవిత్రత మయినట్టిధూళిగల దైనదారిని మన్వాదిస్మృతి వేదార్థము ననుసరించువిధమున అనుసరించెను.

వ్యా.—తస్యా ఇతి.— పాంసవో దోషా ఆసాం స న్తీతి పాంసులాః స్వైరిణ్యః * 'స్వైరిణీ పాంసు లే' త్యమతః * 'సిధ్మాదిభ్యశ్చే' తి లచ్ప్రత్యయః - తా న భవ న్తీత్యపాంసులాః - తాసాం, ధురి అగ్రే, కీర్తనీయా పరిగణనీయా, మనుష్యే శ్వర ధర్మపత్నీ దిలీప ధర్మపత్నీ సుదక్షిణా, ఖురన్యాసైః - పవిత్రపాంసుం, తస్యాః ధేనోః, మార్గం, స్మృతిః మన్వాదివాక్యం, శ్రుతే ర్వేదవాక్యస్య- అర్థ మభిధేయమివ, అన్వగచ్ఛత్ అనుసృతవతీ; యథా స్మృతిః శ్రుతిక్షుణ్ణ మేవా ర్థ మనుసరతి - తథా సాఽపి గోఖుర క్షుణ్ణ మేవ మార్గ మనుససా రే త్యర్థః; * ధర్మపత్నీ త్యత్ర అశ్వఘా సాదివత్ తాదర్థ్యే షష్ఠీసమాసః - ప్రకృతివికార భావాభావాత్.

పాంసులపదవ్యాం వృత్త్యా అపాంసు లేతి విరోధాలంకారో ధ్వన్యతే.

నివర్త్య రాజా దయితాం దయాళు
స్తాం సౌరభేయీం సురభి ర్యశోభిః

పయోధరీభూత చతుస్సముద్రాం
జుగోప గోరూపధరా మి వోర్వీమ్. 3

టీక.—దయాళుః = కృపాళువును, యశోభిః = కీర్తులచేత, సురభిః = మనోహరుఁడును, (అయిన), రాజా = దిలీపమహారాజు, దయితాం=భార్యను, నివర్త్య= వెనుకకు మరలించి, సౌరభేయీం = కామధేనువునకు కూఁతు రయిన, తామ్=ఆనందినీధేనువును, పయో...ద్రాం - పయోధరీభూత = స్తనములుగాసంపన్నములయిన - చతుః = నాలుగు - సముద్రాం=సాగరములుగలదయి, గోరూపధరాం-గోరూప=ఆవురూపమును - ధరాం = తాల్చినట్టి, ఉర్వీ మివ = భూమినింబోలె, జుగోప = కాపాడెను.

తా.— కరుణాశాలియు కీర్తిమనోహరుండును అయిన యారాజు దయచేత ప్రియను వెనుకకు మరలించి అనంతరము ఆకామధేనుపుత్త్రిని, నాలుగు సముద్రములును నాలుగుచన్నులుగా పరిణమించిన భూదేవియా యీగోవు, అనునట్లుగా అత్యంతభక్తశ్రద్ధలతో కాపాడు చుండెను.

వ్యా.—నివర్త్యేతి.—దయాళుః - కారుణికః * 'స్యా ద్దయాళుః కారుణిక' ఇ త్యమరః * 'స్పృహి గృహీ' త్యాదినా ఆళు చ్ప్రత్యయః, యశోభిః, సురభిః మనోజ్ఞః * 'సురభిః స్యా న్మనోజ్ఞేఽపి' తి శాశ్వతః, రాజా, దయితాం, నివర్త్య, సౌరభేయీం కామధేనుసుతాం - తాం నన్దినీం, ధర న్తీతి ధరాః * పచా ద్యచ్ - పయసాం ధరాః పయోధరాః స్తనాః * 'స్త్రీస్తనాబ్దౌ పయోధరా వి' త్యమరః - అపయోధరాః పయోధరాః సంపద్యమానా భూతాః పయోధరీభూతాః * 'అభూతతద్భావే చ్విః' * 'కుగతిప్రాదయ' ఇతి సమాసః - పయోధరీభూతా శ్చత్వారః సముద్రాః యస్యా స్తామ్ * 'అనేక మన్యపదార్థే' ఇ త్యనేకపదగ్రహణసామర్థ్యాత్ త్రిపదో బహువ్రీహిః, గోరూపస్య ధరామ్, ఉర్వీం వసుధా మివ * 'వసు ధోర్వీ వసుంధరే' త్యమరః, జుగోప రరక్ష - భూరక్షణప్రయత్నే నైవ రర క్షేతి భావః * 'గుపూ రక్షణ' ఇతి ధాతోః కర్తరి లిట్.

వ్రతాయ తే నానుచరేణ ధేనో ర్న్యషేధి శేషోఽప్యనుయాయివర్గః
న చాన్యత స్తస్య శరీరరక్షా; స్వవీర్యగుప్తా హి మనోః ప్రసూతిః. 4

టీక.—వ్రతాయ=గోసేవావ్రతముకొఱకు, ధేనోః = ఆవునకు, అనుచరేణ = కాపరియైన, తేన = ఆ రాజుచేత, శేషోఽపి = మిగిలినటువంటి, అనుయాయి వర్గః= అనుయాయి = అనుచరులయొక్క - వర్గః=సమూహము, న్యషేధి = నివారింపఁబడెను, తస్య = అతనియొక్క, శరీరరక్షా చ - శరీర = దేహముయొక్క - రక్షా చ=కాపుదల,

అన్యతః = మఱియొకనివలన, న = లేదు, హి = ఏకారణమువలన ననఁగా, మనోః = మనువుయొక్క, ప్రసూతిః = సంతతి, స్వ...ప్తా - స్వ = తనదైన - వీర్య = పరాక్రమము చేత - గుప్తా = కాపాడఁబడినది.

తా.—వ్రతార్థమై ఆవుతో కాపరిగా చనుచున్న యారాజు తనకడ నున్న మిగతబంటులగమిని కూడ తనతో రానీక వెనుకకు మరలించెను. మఱి యాతని శరీరమునకు ఒరునిచేత రక్షణ లేదు. ఏల యన, మనువంశ్యులు నిజపరాక్రమముచేతనే తమ్ము కాచుకొనువారు.

వ్యా.—వ్రతాయేతి.—వ్రతాయ ధేనో రనుచరేణ - న తు జీవనాయేతి భావః, తేన దిలీపేన, శేషోఽప్యవశిష్టోఽపి, అనుయాయివర్గః అనుచరసంఘః, న్యషేధి నివర్తితః, శేషత్వం సుదక్షిణాపేక్షయా; కథం తర్హ్యాత్మరక్షణ మి త్యత ఆహ-న చేతి - తస్య దిలీపస్య, శరీరరక్షా చ, అన్యతః పురుషాన్తరాత్, న చ; హి యస్మాత్, మనోః, ప్రసూయత ఇతి ప్రసూతిః సంతతిః, స్వ వీర్య గుప్తా స్వ పరాక్రమేణ రక్షితా - న హి స్వపరాక్రమనిర్వాహకస్య పరాపేక్షేతి భావః.

ఆస్వాదవద్భిః కబలై స్తృణానాం
కణ్డూయనై ర్దంశనివారణైశ్చ
అవ్యాహతైః స్వైరగతైశ్చ తస్యాః
సమ్రాట్ సమారాధనతత్పరోఽభూత్. 5

టీక..—సమ్రాట్ = ఆమండలేశ్వరుఁడు, ఆస్వాదవద్భిః = రసవంతములయిన, తృణానాం = పచ్చగడ్డిపోఁచలయొక్క, కబలైః = గ్రాసములచేతను, కణ్డూయనైః = గోఁకుటలచేతను, దంశ...శ్చ - దంశ = అడవియీఁగలయొక్క - నివారణైశ్చ = తోలుటలచేతను, అవ్యాహతైః = అడ్డగింపఁబడనివైన, స్వైర గతైశ్చ = స్వేచ్ఛాసంచారములచేతను, తస్యాః = ఆధేనువుయొక్క, స...రః - సమారాధన = సేవయందు-తత్పరః = ఆసక్తుఁడు, అభూత్ = ఆయెను.

తా.—మండలాధిపతియైన యారాజు ఆనందినీధేనువునకు రసవంతములయిన పచ్చగడ్డిగ్రాసములు పెట్టుచును, గోఁకుచును, అడవియీఁగలను నివారించుచును, ఇటునటు తోలక పోయినదారినే పోనిచ్చుచును, ఆసక్తితో సేవసేయుచుండెను.

వ్యా.—ఆస్వాదవద్భి రితి.—సమ్రాట్ మణ్డలేశ్వరః -
'యే నేష్టం రాజసూయేన మణ్డలస్యేశ్వరశ్చ యః
శాస్తి యశ్చాజ్ఞయా రాజ్ఞః స సమ్రాట్.' ఇత్యమరః, స రాజా,

ఆస్వాదవద్భిః రసవద్భిః, తృణానాం, కబళైః గ్రాసైః, కణ్డూయనైః, దంశానాం వనమక్షికాణాం,* నివారణైశ్చ 'దంశ స్తు వనమక్షికే' త్యమరః, అవ్యాహతై రప్రతిహతైః, స్వైరగతైః స్వచ్ఛన్దగమనైశ్చ, తస్యాః, ధేన్వాః, సమారాధనతత్పరః శుశ్రూషాసక్తః, అభూత్-త దేవ పరం ప్రధానం యస్య స తత్పరః * 'తత్పరే ప్రసితాసక్తా వి' త్యమరః.

స్థితః స్థితా ముచ్చలితః ప్రయాతాం
నిషేదుషీ మాసనబన్ధధీరః
జలాభిలాషీ జల మాదదానాం
ఛాయేవ తాం భూపతి రన్వగచ్ఛత్. 6

టీక.—భూపతిః = దిలీపమహారాజు, తాం = ఆనందినీధేనువును, స్థితాం = నిలుచున్నదానిని, స్థితః సన్ = నిలుచున్నవాఁడై, ప్రయాతాం = చన్నదానిని, ఉచ్చలితః సన్ = చన్నవాఁడై, నిషేదుషీం = కూర్చున్నదానిని, ఆసన...సన్ - ఆసన = పద్మాసనముయొక్క - బన్ధ = కట్టుటయందు - ధీరః సన్ = స్థిరుఁడై, జలం = నీటిని, ఆదదానాం = పుచ్చుకొనుచున్నదానిని, జలా...సన్ - జల = నీటిని - అభిలాషీ సన్ = కోరువాఁడై, ఛాయేవ = నీడవలె, అన్వగచ్ఛత్ = వెంబడించెను.

తా.—మఱియు, నారాజు ఆయావును అది నిలుచున్నప్పుడు తాను నిలుచుండుచు, నడచునప్పుడు కూడ నడచుచు, కూర్చున్నప్పుడు కూర్చుండి, నీళ్లుత్రాగుచున్నప్పుడు నీళ్లుత్రాగుచు, ఈప్రకారము నీడవలె అనుసరించియుండెను.

వ్యా.—స్థిత ఇతి.—భూపతిః దిలీపః, తాం గాం, స్థితాం సతీం, స్థితః సన్-స్థితి రూర్ధ్వావస్థానం, ప్రయాతాం ప్రస్థితాం సతీం, ఉచ్చలితః ప్రస్థితః సన్, నిషేదుషీం నిషణ్ణాం సతీమ్ - ఉపవిష్టా మిత్యర్థః * 'భాషాయాం సద వస శ్రువ' ఇతి క్వసుప్రత్యయః * 'ఉగిత శ్చే' తి జీప్, ఆసనస్య - బన్ధే ఉపవేశనే - ధీరః స్థిరః - ఉపవిష్టః స న్నిత్యర్థః, జలమ్ ఆదదానాం పిబన్తీం సతీం, జలాభిలాషీ సన్ పిబ న్ని త్యర్థః, ఇత్థం, ఛాయేవ, అన్వగచ్ఛత్, అనుసృతవాన్.

సన్న్యస్తచిహ్నా మపి రాజ్యలక్ష్మీం తేజోవిశేషానుమితాం దధానః
ఆసీ దనావిష్కృతదానరాజి రన్తర్మదావస్థ ఇవ ద్విపేన్ద్రః. 7

టీక.—సన్న్య...పి - సన్న్యస్త = వదలఁబడిన - చిహ్నామ్ అపి = ఛత్త్రచామరాదిరాజచిహ్నములు కలదయ్యును, తేజో...తాం - తేజోవిశేష = కాంతివిశేషము చేత - అనుమితాం = ఊహింపఁబడినట్టి, రాజ్యలక్ష్మీం = రాజ్యలక్ష్మిని, దధానః =

తాల్చియున్నయారాజా, అనా...జిః - అనావిష్కృత = వెలువరింపఁబడని - దాన = మదముయొక్క - రాజిః = రేఖగలదై, అన్త...స్థః - అన్తః = లోపల నున్న - మద = మదముయొక్క - అవస్థః = దశగలిగిన, ద్విపేన్ద్ర ఇవ = గజశ్రేష్ఠము వలె, ఆసీత్ = ఉండెను.

తా.— ఏనుఁగు, బయటికి మదరేఖలు ఏర్పడకున్నను, మదమెక్కియున్న దని దానితేజోవిశేషముచేత తెలియునట్లే, ఆరాజు, గొడుగు వింజామరలు మొదలయిన రాజచిహ్నములను వదలినను, తేజోవిశేషముచేత మహారాజని తోఁచుచుండెను.

వ్యా.— సన్యస్తేతి.— సన్యస్తాని పరిహృతాని - చిహ్నాని ఛత్త్రచామరాదీని - యస్యాస్తాం తథాభూతా మపి, తేజోవిశేషేణ ప్రభాతిశయేన - అనుమితాం సర్వథా రాజైవాయం భవేదిత్యభ్యూహితాం, రాజ్యలక్ష్మీం, దధానః, స రాజా, అనావిష్కృత దాన రాజిః బహిరప్రకటితమదరేఖః, అన్తర్మదావస్థా యస్య స తథాభూతః, ద్విపేన్ద్ర ఇవ, ఆసీత్ అభూత్.

లతాప్రతానోద్గ్రథితైః స కేశై
రధిజ్యధన్వా విచచార దావమ్
రక్షాపదేశా న్మునిహోమధేనో
ర్వన్యా న్వినేష్య న్నివ దుష్టసత్త్వాన్. 8

టీక.— లతా...తైః - లతా = తీఁగలయొక్క - ప్రతాన = వంకరతంతువులచేత - ఉద్గ్రథితైః = ఎత్తికట్టుకొనఁబడిన - కేశైః = తలవెండ్రుకలతో, సః = ఆరాజు, అధిజ్యధన్వా సన్ - అధిజ్య = ఎక్కువెట్టఁబడిన - ధన్వా సన్ = విల్లుగలవాఁడై, ముని...నోః - ముని = వసిష్ఠులవారియొక్క - హోమ = వేలిమి నిమిత్తమయినటువంటి - ధేనోః = ఆవుయొక్క, రక్షాపదేశాత్ - రక్షా = కాపుయొక్క - అపదేశాత్ = మిషవలన, వన్యాన్ = వనమందలి - దుష్టసత్త్వాన్ = చెడ్డ జంతువులను, వినేష్యన్నివ = శిక్షించెడువాఁడువోలె, దావం = అడవిలో, విచచార = తిరిగెను.

తా.— ఆరాజు సన్నపాటి వంకరతీఁగలతో సిగను ఎగఁగట్టుకొని విల్లెక్కువెట్టుకొని, వసిష్ఠులవారి హోమధేనువును కాచెడుమిషచేత అడవిలోని దుష్టజంతువులను శిక్షింపనున్నవాఁడుంబోలె అడవిలో తిరుగుచుండెను.

వ్యా.— లతేతి.— లతానాం వల్లీనాం * 'వల్లీ తు వ్రతతి ర్లతా' ఇత్యమరః - తాసాం - ప్రతానైః కుటిలతన్తుభిః - ఉత్ ఉన్నమయ్య - గ్రథితాః బద్ధాః - యే కేశాః,

తై రుపలక్షితః * 'ఇత్థంభూతలక్షణ' ఇతి తృతీయా, స రాజా, అధిజ్య మారోపితమౌర్వీకం - ధను ర్యస్య సోఽధిజ్యధన్వా సన్ * 'ధనుష శ్చే' త్యనఙాదేశః, మునిహోమధేనోః, రక్షాపదేశాత్ సంరక్షణవ్యాజాత్, వన్యాన్ వనే భవాన్, దుష్టసత్త్వాన్ దుష్టజన్తూన్ * 'ద్రవ్యాసువ్యవసాయేషు సత్త్వ మస్త్రీ తు జన్తుషి' త్యమరః, వినేష్యన్ శిక్షయి ష్యన్నివ, దావం వనం - విచచార * 'వనే చ వనవహ్నౌ చ దవో దావ ఇ హేష్యత' ఇతి యాదవః - వనే సంచచా రే త్యర్థః * 'దేశ కా లాధ్వ గన్తవ్యాః కర్మసంజ్ఞా హ్యకర్మణా మి' తి దావస్య కర్మత్వమ్.

విసృష్టపార్శ్వానుచరస్య తస్య
పార్శ్వద్రుమాః పాశభృతా సమస్య
ఉదీరయామాసు రివోన్మదానా
మాలోకశబ్దం వయసాం విరావైః. 9

టీక.—విసృష్ట...స్య - విసృష్ట = విడువఁబడిన - పార్శ్వ = ప్రక్కలయం దుండెడు, అనుచరస్య = జనులుకలవాఁడును, పాశభృతా = వరుణునితో, సమస్య = తుల్యుఁడును, (అయిన), తస్య = ఆదిలీపమహారాజుయొక్క, పార్శ్వద్రుమాః - పార్శ్వ = ప్రక్కలయందలి - ద్రుమాః = చెట్లు, ఉన్మదానాం = మదమెక్కిన, వయసాం = పక్షులయొక్క, విరావైః = ధ్వనులచేత, ఆలోకశబ్దం = చూపుటను తెలుపునట్టిశబ్దమును, ఉదీరయామాసు రివ = పలికినవో యనునట్లుండెను.

తా.—పార్శ్వానుచరులను వదలి వచ్చిన యాదిలీపమహారాజునకు వరుణతుల్యునికి అడవిలో పార్శ్వవృక్షములు పక్షులరొదచేత ఆయావిశేషములను 'చూడుఁడు- చూడుఁడు' అని యాయనుచరులకు మాఱుగా తామే హెచ్చరిక పలికినవో యనునట్లుండినవి.

వ్యా.—విసృష్టేత్యాదిభిః షడ్భిః శ్లోకై స్తస్య మహామహిమతయా ద్రుమాదయోఽపి రాజోపచారం చక్రు రి త్యాహ - విసృష్టేతి.—విసృష్టాః - పార్శ్వానుచరాః పార్శ్వవర్తినో జనాః - యేన తస్య, పాశభృతా వరుణేన - సమస్య తుల్యస్య - అనేన అనుభావః సూచితః, తస్య రాజ్ఞః, పార్శ్వద్రుమాః, ఉన్మదానా ముత్కటమదానాం, వయసాం ఖగానాం * 'ఖగ బాల్యాదినో ర్వయ' ఇత్యమరః, విరావైః, ఆలోకశబ్దం ఆలోకస్య వాచకం - ఆలోక యేతి శబ్ద మి త్యర్థః, ఉదీరయామాసు రివ అవద న్ని వే త్యుత్ప్రేక్షా.

మరుత్ప్రయుక్తా శ్చ మరుత్సఖాభం
త మర్చ్య మారా దభివర్తమానం

అవాకిరన్ బాలలతాః ప్రసూనై
రాచారలాజై రివ పౌరకన్యాః. 10

టీకా.— (కిం)చ=మఱియు, మరుత్...క్తాః - మరుత్ = గాలిచేత - ప్రయుక్తాః = ప్రేరింపఁబడిన, బాలలతాః = లేఁతతీఁగలు, ఆరాత్ = సమీపమున, అభివర్తమానం=వచ్చుచున్నట్టియు, మరుత్సఖాభం - మరుత్సఖ=అగ్నివలె - అభమ్ = ప్రకాశించుచున్నట్టియు, అర్ఘ్యం = పూజ్యుఁడయినట్టియు, తం = ఆదిలీపమహారాజును, ప్రసూనైః = పువ్వులతో, పౌరకన్యాః - పౌర=పట్టణమందలి - కన్యాః=కన్నెలు, ఆచారలాజై రివ - ఆచార= ఆచారార్థమయిన - లాజైరివ = పేలాలతోనుంబోలె, అవాకిరన్ = చల్లినవి.

తా.—లేఁతతీఁగలు - తమచెంతకు, గాలిచెలికాఁడయిన యగ్నివలె వెలుంగుచు, పూజ్యుఁడయిన యామహారాజు వచ్చినప్పుడు, గాలియొక్క ప్రేరణచేత ఆయనపై, పౌరకన్యలు ఆచారముప్రకారము పేలాలు చల్లినట్లుగా, - తాము పువ్వులను చల్లినవి.

వ్యా.— మరు దితి.—మరుత్ప్రయుక్తాః వాయునా ప్రేరితాః, బాలలతాః, ఆరాత్ సమీపే, అభివర్తమానమ్ * 'ఆరాద్దూర సమీపయోః' రి త్యమరః, మరుతః వాయోః స్సఖా మరుత్సఖః అగ్నిః - స ఇవ ఆభా తీతి మరుత్సఖాభః * 'ఆత శ్చోప సర్గే' ఇతి కప్రత్యయః- తమ్, అర్ఘ్యం పూజ్యం, తం దిలీపం, ప్రసూనైః పుష్పైః, పౌరకన్యాః పౌర్య శ్చ తాః కన్యా శ్చ పౌరకన్యాః, ఆచారార్థైః లాజైః అచారలాజై రివ, అవాకిరన్ త స్యోపరి విక్షిప్తవత్య ఇ త్యర్థః; సఖాహి సఖాయ మాగత ముపచర తీతి భావః.

ధనుర్భృతోఽ ప్యస్య దయార్ద్రభావ
మాఖ్యాత మన్తఃకరణై ర్విశఙ్కైః
విలోకయన్త్యో వపు రాపు రక్ష్ణాం
ప్రకామవిస్తారఫలం హరిణ్యః. 11

టీక.—ధనుర్భృతోఽపి - ధనుః = వింటిని - భృతోఽపి = తాల్చియున్నవాఁడైనను, అస్య=ఈమహారాజుయొక్క, దయార్ద్రభావం- దయా = కరుణారసముచేత - ఆర్ద్ర = తడిసిన - భావం = హృదయము కలిగినదిగా, విశఙ్కైః = భయములేనివయిన, అన్తఃకరణైః = మనస్సులచేత, ఆఖ్యాతం = చెప్పఁబడిన, వపుః = శరీరమును, విలోకయన్త్యః = చూచుచు, హరిణ్యః = పెంటిజింకలు, అక్ష్ణాం = కన్నులయొక్క, ప్ర...లం—ప్రకామ = అత్యంతమయిన - విస్తార = విశాలతయొక్క - ఫలం= ప్రయోజనమును, ఆపుః = పొందినవి.

తా.—ఆరాజాచేతిలో విల్లు ఉన్నను, తమకు భయము కలుగనందున, అతని యం

తఃకరణము దయార్ద్రమని తలంచుకొని యడవిలోని పెంటిజింకలు, ఆతనిమేని తనివితీఱ చూచుచు తమకు అంత లేసి పెద్దకన్ను లున్నందునకు ఫలమును అనుభవించినవి.

వ్యా.—ధనుర్భృత ఇతి.—ధనుర్భృతోఽప్యస్య రాజ్ఞః - ఏతేన భయసంభావనా దర్శితా, తథాఽపి విశఙ్కైః నిర్భీకైః, అన్తఃకరణైః కర్తృభిః, దయయా కృపారసేన - ఆర్ద్రః సిక్తః - భావోఽభిప్రాయో యస్య తత్ దయార్ద్రభావం - తత్, ఆఖ్యాతం దయార్ద్రభావ మేత దిత్యాఖ్యాత మి త్యర్థః * 'భావః సత్తా స్వభా వాభిప్రాయ చేష్టాత్మజన్మ స్వి' త్యమరః - తథావిధం, వపుః, విలోకయన్త్యః హరిణ్యః, అక్ష్ణాం, ప్రకామవిస్తార స్యాత్యన్తవిశాలతాయాః - ఫలం హేతుకృతం * 'సస్యే హేతుకృతే ఫల మి' త్యమరః, ఆపుః *'విమలం కలుషీభవ చ్చ చేతః కథయ త్యేవ హితైషిణం రిపుం వా' ఇతిన్యా యేన స్వాన్తఃకరణవృత్తిప్రామాణ్యా దేవ విస్రబ్ధం దదృశు రి త్యర్థః.

స కీచకై ర్మారుతపూర్ణరన్ధ్రైః కూజద్భి రాపాదితవంశకృత్యం
శుశ్రావ కుఞ్జేషు యశః స్వ ముచ్చై రుద్గీయమానం వనదేవతాభిః 12

టీక.—సః = ఆదిలీపమహారాజు, మా...న్ధ్రైః - మారుత = గాలిచేత-పూర్ణ = నింపఁబడిన, రన్ధ్రైః = పగుల్లుకలవి గనుకనే, కూజద్భిః = ధ్వనించుచున్న, కీచకైః = బొంగువెదుళ్లచేత, ఉచ్చైః = గట్టిగా, ఆ...త్యం యథాతథా—ఆపాదిత = సమకూర్పఁబడిన - వంశ = పిల్లనగ్రోవియొక్క - కృత్యం యథా తథా = కార్యముకలుగునట్లుగా, కుఞ్జేషు = పొదరిండ్లయందు, వనదేవతాభిః = వనదేవతలచేత, ఉద్గీయమానం = పైస్థాయిలో పాడఁబడుచున్న, స్వం = తనదయిన, యశః = కీర్తిని, శుశ్రావ = వినెను.

తా.—ఆమహారాజు బొంగువెదుళ్ల పగుళ్లగుండ గాలి ప్రసరించుటచేత కలిగిన మ్రోఁతయే పిల్లనగ్రోవి యూఁదుటగా నుపయోగపడుచుండఁగా పొదరిండ్లలో వనదేవతలు గాంధారగ్రామంబున తనకీర్తినే పాడుచుండఁగా వినెను.

వ్యా.—స ఇతి.—స దిలీపః, మారుతేన వాయునా - పూర్ణాని పూరితాని - రన్ధ్రాణి యేషాం తై స్తథోక్తైః, అత ఏవ కూజద్భిః స్వనద్భిః - కీచకైః వేణువిశేషైః * 'వేణవః కీచకా స్తే స్యు ర్యే స్వన న్త్యనిలోద్ధతా' ఇత్యమరః, ఉచ్చైః, ఆపాదితం సంపాదితం - వంశః సుషిరవాద్యవిశేషః * 'వంశాదికం తు సుషిర మి' త్యమరః - వంశస్య - కృత్యం కార్యం యస్మిన్ కర్మణి త ద్యథా భవతి తథా, కుఞ్జేషు లతాగృహేషు * 'నికుఞ్జకుఞ్జౌ వా క్లీబే లతాదిపిహితోదర' ఇత్యమరః, వనదేవతాభిః, ఉద్గీయమానమ్ ఉచ్చైర్గీయమానం, స్వం స్వకీయం, యశః కీర్తిం, శుశ్రావ శ్రుతవాన్.

పృక్త స్తుషారై ర్గిరినిర్ఝరాణా మనోకహాకమ్పితపుష్పగన్ధీ
త మాతపక్లాన్త మనాతపత్ర మాచారపూతం పవనః సిషేవే. 13

టీక.—గిరినిర్ఝరాణాం = సెలయేళ్లయొక్క, తుషారైః = తుంపురులచేత, పృక్తః = తడుపఁబడినదియు, అనో...న్ధీ—అనోకహ = చెట్లయొక్క- ఆకమ్పిత= కొంచెము ఊఁపఁబడిన - పుష్ప = పువ్వులయొక్క - గన్ధీ= తావిగలదియు, (అయిన), పవనః = గాలి, అనాతపత్రం = గొడుగులేనివాఁడై, ఆతపక్లాన్తమ్ - ఆతప = ఎండ చేత - క్లాన్తం = బడలినవాఁడును, ఆచారపూతమ్ - ఆచార= మంచినడవడిచేత - పూతం = పవిత్రుఁడును, (అయిన), తం = ఆదిలీపమహారాజును, సిషేవే = సేవించెను.

తా.—సదాచారముచేత పవిత్రుఁ డయిన యాదిలీపమహారాజు వ్రతనియమముచే గొడుగు దాల్పనందున ఎండకు బడలినప్పుడు, గాలి సెలయేళ్ల తుంపురుల చలువతోను చెట్లలో కొంచెము కదల్పఁబడిన పువ్వుల తావితోను ఆయనను సేదదేర్చుచుండెను.

వ్యా.—పృక్త ఇతి.—గిరిషు నిర్ఝరాణాం శైల నదీప్రవాహాణాం * 'ప్రవాహో నిర్ఝరో ఝుర' ఇత్యమరః, తుషారైః శీకరైః * 'తుషారౌ హిమశీకరా వి' తి శాశ్వతః, పృక్తః సంపృక్తః, అనోకహానాం వృక్షాణ మ్ - ఆకమ్పితాని ఈషత్కమ్పితాని - యాని పుష్పాణి తేషాం యో గన్ధః సోఽస్యా స్తీతి తథోక్తః - ఈషత్కమ్పిత పుష్పగన్ధవాన్, ఏవం శీత మన్ద సురభిః - పవనః వాయుః, అనాతపత్రం వ్రతార్థం పరిహృతచ్ఛత్రిమ్, అత ఏవ, ఆతప క్లాన్తమ్ - ఆతపేన సూర్యతేజసా - క్లాన్తం ఖిన్నమ్, ఆచార పూతమ్ ఆచార శుద్ధం, తం దిలీపం, సిషేవే; ఆచారపూతత్వాత్ స రాజా జగత్పవన స్యాపి పవనస్య సేవ్య ఆసీ దితి భావః.

శశామ వృష్ట్యాఽపి వినా దవాగ్ని రాసీ ద్విశేషా ఫలపుష్పవృద్ధిః,
ఊనం న సత్త్వే ష్వధికో బబాధే తస్మి న్వనం గోప్తరి గాహమానే. 14

టీ.—గోప్తరి = రక్షకుఁడయిన, తస్మిన్ = ఆదిలీపమహారాజు, వనం = అడవిని, గాహమానే సతి = చొచ్చుచుండఁగా, వృష్ట్యా వినా అపి = వాన లేకయే, దవాగ్నిః = కార్చిచ్చు, శశామ = చల్లారెను; ఫల...ద్ధిః — ఫల = పండ్లయొక్కయు- పుష్ప= పువ్వులయొక్కయు - వృద్ధిః= పెంపు, విశేషా = హెచ్చుచేయఁబడినది, ఆసీత్ = ఆయెను, సత్త్వేషు = జంతువులలోపల, అధికః = ఎక్కువది, ఊనం=తక్కువదానిని, న బబాధే = బాధింప దాయెను.

తా.—రక్షకుఁడయిన యామహారాజు అడవిలో అడుగుపెట్టఁగానే, వానలేక

యే కార్చిచ్చు చల్లారినది, చెట్లయొక్క పూతయు కాపును అధిక మాయినవి, పులి మొదలయిన ప్రబలజంతువులు లేడి మొదలయిన దుర్బలజంతువులను హింసించుట మానినవి.

వ్యా.—శశామేతి.— గోప్తరి రక్షకే, తస్మిన్ రాజ్ఞి, వనం, గాహమానే ప్రవిశతి సతి, వృష్ట్యా వినాఽపి, దవాగ్నిః, శశామ శాన్తిం ప్రాప, ఫలానాం పుష్పాణాం చ వృద్ధిః, విశిష్యత ఇతి విశేషా అతిశయితా ఆసీత్ * కర్త్రర్థే ఘఞ్ప్రత్యయః, సత్త్వేషు జన్తుషు మధ్యే * 'యతశ్చ నిర్ధారణ మి'తి సప్తమీ, అధికః ప్రబలో వ్యాఘ్రాదిః, ఊనం దుర్బలం హరిణాదికం, న బబాధే న హినస్తి స్మ.

———

సంచారపూతాని దిగన్తరాణి కృత్వా దినాన్తే నిలయాయ గన్తుం
ప్రచక్రమే పల్లవరాగతామ్రా ప్రభా పతఙ్గస్య మునేశ్చ ధేనుః. 15

టీక.—పల్లవ...మ్రా—పల్లవ = చిగురుటాకులయొక్క, రాగ = ఎఱుపువలె, తామ్రా = ఎఱ్ఱనైన, పతఙ్గస్య = సూర్యునియొక్క, ప్రభా = కాంతియు, మునేః = వసిష్ఠులవారియొక్క, ధేనుశ్చ = ఆవును, దిగన్తరాణి - దిక్ = దిక్కులయొక్క - అన్తరాణి = ఎడములను, సం...ని - సంచార = తిరుగుటచేత - పూతాని = పవిత్రములనుగా, కృత్వా = చేసి, దినాన్తే = సాయకాలమందు, నిలయాయ = క్రుంకుటకు - ఇంటికిని, గన్తుం = పోవుటకు, ప్రచక్రమే = ఆరంభించెను.

తా.—ఇంతలో సాయంకాల మాయెను. అంతట, చిగురుటాకులవలె ఎఱుపయినట్టివి, తాము సంచరించుటచే దిక్కులయవకాశములను పవిత్రీకరించినట్టివి, సూర్యునికాంతియు మునీంద్రునియావును, కాంతి క్రుంకుటకును, ఆవు ఇంటికేఁగుటకును తొడంగినవి.

వ్యా.—సంచారేతి.—పల్లవస్య రాగో వర్ణః పల్లవరాగః * 'రాగోఽనురాగే మాత్సర్యే క్లేశాదౌ లోహితాదిష్వి'తి శాశ్వతః-స ఇవ-తామ్రా పల్లవరాగతామ్రా పతఙ్గస్య సూర్యస్య, ప్రభా కాన్తిః * 'పతఙ్గః పక్షిసూర్యయో రి'తి శాశ్వతః, మునేః ధేనుశ్చ, దిగన్తరాణి దిశా మవకాశాన్ * అన్తర మవకాశావధి పరిధానాన్తర్ధిభేదతాదర్థ్యే'ఇ త్యమరః, సంచారేణ - పూతాని శుద్ధాని, కృత్వా, దినాన్తే సాయంకాలే, నిలయాయ అస్తమయాయ - ధేనుపక్షే ఆలయాయ చ, గన్తుం ప్రచక్రమే.

———

తాం దేవతాపిత్రతిథిక్రియార్థా మన్వగ్యయౌ మధ్యమలోకపాలః,
బభౌ చ సా తేన సతాం మతేన శ్రద్ధేవ సాక్షా ద్విధి నోపపన్నా. 16

టీక.—మధ్య...లః—మధ్యమలోక = భూలోకమును - పాలః = ఏలుచున్న దిలీపమహారాజు, దేవతా...ర్థాం—దేవతా = వేల్పులయొక్కయు - పితృ = పితరుల

రెంyక్కయు - అతిథి = అభ్యాగతులయొక్కయు - క్రియా = కార్యములే - అర్థాం= ప్రయోజనముగాఁగలిగిన, తామ్ = ఆయావును, అన్వక్ = అనుసరించి, యయౌ = చనియెను, సతాం = సాధువులచేత, మతేన = గౌరవింపఁబడుచున్నట్టి, తేన = ఆరాజు తోడ, ఉపపన్నా = కూడుకొన్నదై, సా చ = ఆయావును, సతాం = సాధువులకు, మతేన = సమ్మతమయిన, విధినా = అనుష్ఠానముతో, ఉపపన్నా = కూడుకొన్నదై, సాక్షాత్ = ప్రత్యక్షముగానున్న, శ్రద్ధేవ = ఆస్తిక్యబుద్ధివలె, బభౌ=ప్రకాశించెను.

తా.—భూలోకపాలకుఁడయిన యాదిలీపమహారాజు దేవతాపితృతిథులకొఱకు యాగశ్రాద్ధసంతర్పణములను క్షీరాదికములచే నెఱవేర్చునదైన యానందినీధేనువు వెంబడి నేఁగెను. సాధువులచే గారవింపఁబడుచున్న యారాజుతో కూడుకొన్న యాధేనువు పెద్దలకు సమ్మతమైన యనుష్ఠానముతో కూడుకొన్న యాస్తిక్యబుద్ధివలె ప్రకాశించుచుండెను.

వ్యా.—తామితి.—మధ్యమలోకపాలః భూపాలో దిలీపః దేవతాపిత్రతిథీనాం క్రియాః యాగశ్రాద్ధదానాని-తా ఏవ అర్థః ప్రయోజనం యస్యాస్తాం ధేనుమ్,అన్వక్ అనుపదం, యయౌ; సతాం మతేన సద్భిః సమ్మాన్యమానేన * 'గతిబుద్ధి' త్యాదినా వర్తమానే క్తః * 'క్తస్య చ వర్తమాన' ఇతి షష్ఠీ - తేన రాజ్ఞా, ఉపపన్నా యుక్తా, సా ధేనుః, సతాం మతేన, విధినా అనుష్ఠానేన, ఉపపన్నా, శ్రద్ధా ఆస్తిక్యబుద్ధిరివ బభౌ.

స పల్వలోత్తీర్ణవరాహయూథా
న్యావాసవృక్షోన్ముఖబర్హిణాని
యయౌ మృగాధ్యాసితశాద్వలాని
శ్యామాయమానాని వనాని పశ్యన్. 17

టీక.— సః = ఆదిలీపమహారాజు, పల్వ...ని - పల్వల = పడియల నుండి - ఉత్తీర్ణ = వెలువడిన - వరాహ = పందులయొక్క - యూథాని = మందలుగలిగినట్టియు, ఆవాస...ని - ఆవాస = ఉనికిపట్లులయిన - వృక్ష = చెట్లను - ఉన్ముఖ =అభిముఖములయిన - బర్హిణాని = నెమళ్లు కలిగి నట్టియు, మృగా...ని - మృగ = జింకల చేత - అధ్యాసిత = అధివసింపఁబడిన - శాద్వలాని = పచ్చిక బయళ్లు కలిగినట్టియు, శ్యామాయమానాని = నల్ల నగుచున్నట్టియు, వనాని = అడవులను, పశ్యన్ = చూచుచు, యయౌ = వెళ్లెను.

తా.—ఆసమయమందు, అడవులలో పందుల మందలు పడియలనుండి వెలువడినవి, నెమళ్లు తమ నివాసవృక్షములమీఁదికి ఎగసి వచ్చుచుండినవి, పచ్చికమైదానములలో జింకలు కదుపులుగట్టుచుండినవి; ఆ పందులచేతను నెమళ్లచేతను కృష్ణసారముల చేతను అడవులు నల్లఁబడుచుండినవి; ఆ వినోదముల నెల్లం గాంచుచు నారాజు వెళ్లెను.

వ్యా.— స ఇతి.— స రాజా, పల్వలేభ్యః అల్పజలాశయేభ్యః - ఉత్తీర్ణాని నిర్గతాని - వరాహాణాం - యూథాని కులాని - యేషు తాని, బర్హాణ్యేషాం సన్తీతి బర్హిణాః మయూరాః * ' మయూరో బర్హిణో బర్హీ ' త్యమరః * ' ఫల బర్హాభ్యా మినజ్వక్తవ్య ' ఇతి మత్వర్థీయ ఇనచ్ప్రత్యయః, ఆవాసవృక్షోన్ముఖాః బర్హిణాః యేషు తాని, శాదాః బాలతృణాని ఏషు సన్తీతి శాద్వలాః శష్పశ్యామా దేశాః * ' శాద్వలః శాదహరిత ' ఇత్యమరః * ' శాదః కర్దమ శష్పయో రి ' తి విశ్వః * ' నడశాదా డ్డ్వలచ్ ' తి డ్వలచ్ప్రత్యయః - మృగైః - రధ్యాసితా అధిష్ఠితాః - శాద్వలా యేషు తాని, శ్యామాయమానాని వరాహ బర్హిణాధిక్య మహిమ్నా శ్యామాని భవన్తి * భృశాదిత్వాత్ క్యఙ్ప్రత్యయః - తాని, వనాని, పశ్యన్, యయౌ.

ఆపీనభారోద్వహనప్రయత్నా
ద్గృష్టిర్గురుత్వాద్వపుషో నరేన్ద్రః
ఉభావలఞ్చక్రతురఞ్చితాభ్యాం
తపోవనావృత్తిపథం గతాభ్యామ్. 18

టీక.—గృష్టిః = ఒక యీంతయీ యగు నందినియు, నరేన్ద్రశ్చ = దిలీపమహారాజును, ఉభౌ = ఇరువురును, ఆపీన...త్ - ఆపీన = పొదుగుయొక్క - భార - బరువుయొక్క - ఉద్వహన = మోతయందు - ప్రయత్నాత్ = ప్రయాసవలనను, వపుషః = దేహము యొక్క, గురుత్వాత్ చ = గౌరవమువలనను, అఞ్చితాభ్యాం = సొంపయిన, గతాభ్యాం = నడకలచేత, తపో.. థం - తపోవన = ఆశ్రమమునకు - ఆవృత్తి పథం = అడవినుండి మరలి వచ్చెడు త్రోవను, అలంచక్రతుః = భూషించిరి.

తా.—ఒంటి యీంత యైన యగు నందినియు, ఆజానుబాహు వయిన యగు దిలీపుడును, ఇరువురును, (ఆవు) బరువయిన పొదుగును మోచు ప్రయత్నమువలనను, (రాజు) దేహగౌరవమువలనను, అందము లయిన తమ నడకలచేత, అడవినుండి తపోవనమునకు మరలివచ్చునట్టి దారిని శోభింపజేసిరి.

వసిష్ఠధేనోరనుయాయినం త
మావర్తమానం వనితా వనాన్తాత్
పపౌ నిమేషాలసపక్ష్మపఙ్క్తి
రుపోషితాభ్యామివ లోచనాభ్యామ్. 19

టీక.—వసిష్ఠధేనోః - వసిష్ఠ = వసిష్ఠులవారి యొక్క - ధేనోః = ఆవునకు, అనుయాయినం = అనుచరుఁడైే, వనాన్తాత్ = అడవిప్రదేశమునుండి, ఆవర్తమానం = మరలి వచ్చుచున్నట్టి, తం = ఆదిలీప మహారాజును, వనితా = అత్యంతానురక్త యైన సుదక్షిణాదేవి, నిమేషా... క్తిః సతీ - నిమేష = ఱెప్పపాటులచేత - అలస = హీనము యిన - పక్ష్మ = ఱెప్పవెండ్రుకలయొక్క - పఙ్క్తిః సతీ = వరుసగలది యై, లోచనాభ్యాం = కన్నులచేత, ఉపోషితాభ్యామివ = ఉపవాసముచేసిన వానిచేతనుం బోలె, పపౌ = త్రాగెను.

తా.—నందినితో అడవినుండి వచ్చుచున్న దిలీపమహారాజును మిక్కిలి యనురక్తురాలయిన సుదక్షిణాదేవి, తనకన్నులు - ఉపవాసము చేసినవారు వెనుదప్పిచేత ఆదరబాదరగా మిక్కుటముగా నీళ్లుత్రాగెడు విధంబున - అతనిం ద్రాగివైచుచున్నవా యనునట్లు, ఱెప్పవాల్పక తమితో చూచినది.

వ్యా.—వసి ష్ఠేతి.—వసిష్ఠధేనోః నన్దిన్యాః, అనుయాయిన మనుచరం, వనాన్తాత్, ఆవర్తమానం ప్రత్యాగచ్ఛన్తం, తం దిలీపం, వనితా జనితాత్యన్తానురాగా సుదక్షిణా *'వనితా జనితాత్యర్థానురాగాయాం చ యోషితీ' త్యమరః, నిమేషేణ - అలసా మన్దా - పక్ష్మణాం పఙ్క్తిర్యస్యాస్సా - నిమేషరహితా సతీ త్యర్థః, లోచనాభ్యామ్, ఉపోషితాభ్యామివ - ఉపవాసో భోజననివృత్తిః - తం కృతవద్భ్యామివ * వసతేః కర్తరి క్తః, పపౌ; యథా ఉపోషితోఽతితృష్ణయా జలాదిక మధికం పిబతి తద్వ దతితృష్ణయా సా సుదక్షిణా దిలీప మధికం వ్యలోకయా దిత్యర్థః.

పురస్కృతా వర్త్మని పార్థివేన
ప్రత్యుద్గతా పార్థివధర్మపత్న్యా
తదన్తరే సా విరరాజ ధేను
ర్దినక్షపామధ్యగతేవ సన్ధ్యా. 20

టీక.—వర్త్మని = దారిలో, పార్థివేన = రాజుచేత, పురస్కృతా = ముందు ఉంచుకొనఁబడినదియు, పార్థివ...త్న్యా - పార్థివ = రాజుయొక్క, ధర్మపత్న్యా = సహధర్మచారిణి యైన సుదక్షిణాదేవిచేత, ప్రత్యుద్గతా = ఎదుర్కొనఁబడినదియు, అయిన, సా ధేనుః = ఆ యావు, తదన్తరే - తత్ = ఆ సుదక్షిణా దిలీపుల యొక్క - అన్తరే = మధ్యలో, దిన...తా - దిన = పగటికిని - క్షపా = రాత్రికిని - మధ్య = నడిమి కాలమును - గతా = పొందిన, సంధ్యేవ = సంధ్యాకాలమువలె, విరరాజ = ప్రకాశించెను.

తా.—దారిలో వెంట వచ్చుచున్న రాజునకును, ఎదురుగా వచ్చుచున్న సుదక్షి

ణాదేవికిని, నడుమ, ఆనందినీధేనువు, పగటికిని రాత్రికిని నడుమను సంధ్యవలె ప్రకాశించు చుండెను.

వ్యా.—పురస్కృతేతి.—వర్త్మని మార్గే, పార్థివేన పృథివ్యా ఈశ్వరేణ దిలీపేన * 'తస్యేశ్వర' ఇత్యణ్ప్రత్యయః, పురస్కృతా అగ్రతః కృతా, ధర్మస్య పత్నీ ధర్మపత్నీ ధర్మార్థా పత్నీ త్యర్థః * అశ్వఘాసాదివ త్తాదర్థ్యే షష్ఠీసమాసః - తయా - పార్థివస్య ధర్మపత్న్యా, ప్రత్యుద్గతా అభిముఖీకృతా, సా ధేనుః - తదన్తరే - తయో ర్దమ్పత్యో - ర్మధ్యే, దినక్షపయో ర్దినరాత్ర్యోః - మధ్యగతా, సంధ్యేవ, విరరాజ; పూర్వార్ధే నైవ తదన్తరవర్తిత్వే సిద్ధే పునః 'తదన్తర' ఇతి గ్రహణ ముత్రోప మేయోపమానయోః క్రమావస్థానమాత్ర సాదృశ్య వివక్షార్థ మితి మన్తవ్యమ్.

ప్రదక్షిణీకృత్య పయస్వినీం తాం
సుదక్షిణా సాక్షతపాత్రహస్తా
ప్రణమ్య చానర్చ విశాల మస్యాః
శృఙ్గాన్తరం ద్వార మి వార్థసిద్ధేః. 21

టీక.—సాక్షతపాత్రహస్తా = సాక్షతపాత్ర = అక్షతలగిన్నెతోడి - హస్తా = చేయికలదైన, సుదక్షిణా = సుదక్షిణాదేవి, పయస్వినీం = మిక్కుటముగా పాలు కలదైన, తాం = ఆనందినీధేనువును, ప్రదక్షిణీకృత్య = వలగొని, ప్రణమ్య చ = నమస్కరించియు, అస్యాః = ఈయావుయొక్క, విశాలం = వెడల్పయిన, శృఙ్గాన్తరం- శృఙ్గ = కొమ్ములయొక్క - అన్తరం = నడిమియెడమును, అర్థసిద్ధేః = కార్యనిష్పత్తియొక్క - ద్వార మివ = వచ్చెడుదారినింబోలె, ఆనర్చ = పూజించెను.

తా.—అక్షతలగిన్నెను చేతఁబెట్టుకొని సుదక్షిణాదేవి నిండుగా పాలుగల యానందినీధేనువునకు ప్రదక్షిణ నమస్కారములు చేసి, దానికొమ్ములనడిమి విశాలప్రదేశమును తనకార్యసిద్ధి వచ్చెడుమార్గము నో యనునట్లుగా పూజించెను.

వ్యా.—ప్రదక్షిణీకృత్యేతి.— అక్షతానాం పాత్రేణ సహ వర్తత ఇతి సాక్షతపాత్రః - తాదృశో హస్తో యస్యాః సా, సుదక్షిణా, పయస్వినీం ప్రభూతక్షీరాం, తాం ధేనుం, ప్రదక్షిణీకృత్య, ప్రణమ్య చ, అస్యాః ధేనోః, విశాలం శృఙ్గాన్తరం శృఙ్గమధ్యమ్, అర్థసిద్ధేః కార్యసిద్ధేః, ద్వారం ప్రవేశమార్గమివ, ఆనర్చ అర్చయామాస * 'అర్చ పూజాయామ్' * అర్చతేః భౌవాదికా ల్లిట్ * 'లిటిధాతో రి' త్యాదినా ద్విత్వం * 'తస్మా న్నుడి'త్యాదినా నుడాగమః.

వత్సోత్సుకాఽపి స్తిమితా సపర్యాం
ప్రత్యగ్రహీత్ సేతి ననన్దతుస్తౌ;
భక్త్యోపపన్నేషు హి తద్విధానాం
ప్రసాదచిహ్నాని పురఃఫలాని. 22

టీక.—సా = ఆనందినీధేనువు, వత్సోత్సుకా అపి - వత్స = దూడయందు - ఉత్సుకా అపి = ఉత్కంఠకలిగిన దయినను, స్తిమితా సతీ = నిశ్చలయై, సపర్యాం = పూజను, ప్రత్యగ్రహీత్ = స్వీకరించెను, ఇతి = అనుకారణమువలన, తౌ = ఆసుదక్షిణాదిలీపులు, ననన్దతుః = సంతోషించిరి, భక్త్యా = భక్తితో, ఉపపన్నేషు = కూడుకొన్నవారలవిషయముగాను, తద్విధానాం = ఆనందినీధేనువువంటి మహాత్ములయొక్క, ప్రసాద = కరుణయొక్క - చిహ్నాని = గుర్తులు, పురః = ముందున్న - ఫలాని హి = సిద్ధిగలవిగదా.

తా.— దూడకు పాలిచ్చుటకై పోవుటకు తమకపడుచున్న దయ్యును నందిని, తొందరపడకుండ పూజను గ్రహించెను. అందుకై సుదక్షిణాదిలీపులు సంతోషించిరి; ఏల యన, భక్తులవిషయములో నట్టి మహాత్ముల యనుగ్రహచిహ్నములకు త్వరలోనే ఫలము కలుగును గదా.

వ్యా.—వత్సేతి.—ధేనుః, వత్సోత్సుకాఽపి - వత్సే ఉత్కణ్ఠితా అపి, స్తిమితా నిశ్చలా సతీ, సపర్యాం పూజాం * 'పూజా నమ స్యాపచితిః సపర్యార్చాహణాః' సమా ఇత్యమరః, ప్రత్యగ్రహీత్ఽ ఇతి హేతోః, తౌ దమ్పతీ, ననన్దతుః; పూజాస్వీకరణస్యానన్దహేతుత్వమాహ భక్త్యేతి - పూజ్యేష్వనురాగో భక్తిః - తయా ఉపపన్నేషు యుక్తేషు విషయే, తద్విధానాం - తస్యాః ధేనోః - వి ధేవ విధా ప్రకారో యేషాం తేషాం - మహతా మిత్యర్థః, ప్రసాదస్య - చిహ్నాని లిఙ్గాని పూజాస్వీకారాదీని, పురఃఫలాని - పురోగతాని ప్రత్యాసన్నాని - ఫలాని యేషాం - తాని హి; అవిలమ్బితఫలసూచకలిఙ్గదర్శనా దానన్దో యుజ్యత ఇతి భావః.

గురోః సదారస్య నిపీడ్య పాదౌ,
సమాప్య సాంధ్యం చ విధిం దిలీపః,
దోహావసానే పునరేవ దోగ్ధ్రీం
భేజే భుజోచ్ఛిన్నరిపుర్నిషణ్ణామ్. 23

టీక.—భుజో...పుః - భుజ = బాహువులచేత - ఉచ్ఛిన్న = మిక్కిలి ఛేదింపఁబడిన - రిపుః = శత్రువులుకల, దిలీపః = దిలీపమహారాజు, సదారస్య = భార్యతో

కూడుకొనియున్న, గురోః = యాజకుఁడయిన వసిష్ఠమహామునియొక్క, పాదౌ = అడుగులను, నిపీడ్య = ఒత్తి - అనఁగా - నమస్కరించి, సాంధ్యం = సంధ్యాకాలపు, విధించ = అనుష్ఠానమును, సమాప్య = ముగించుకొని, దోహావసానే - దోహ = (పాలు) పిదుకుటయొక్క - అవసానే = అంతమందు, నిషణ్ణాం = కూర్చున్నట్టి (పరున్నట్టి), దోగ్ధ్రీమేవ = ఆపాఁడియావునే, పునః = మరల, భేజే = సేవించెను.

తా.—కేవల బాహుబలముచేతనే సర్వశత్రునాశము కావించినట్టి యాదిలీపమహారాజు అరుంధతీవసిష్ఠుల పాదములను ప్రణమిల్లి, సాయంసంధ్యానుష్ఠానములను ముగించుకొన్నవాఁడై కోరికలను దీర్చునదైన యాయావునే పాలుపిదుకుట యైన తర్వాత పరుండియున్నట్టి దానిని - మరల సేవించెను.

వ్యా.—గురోరితి.—భుజోచ్ఛిన్నరిపుః - భుజాభ్యాం నాన్యేన సహాయేన - ఉచ్ఛిన్నాః ఉత్కర్షేణ ఛిన్నాః నిశ్శేషితాః - రిపవః శత్రవః యేన స తథోక్తః దిలీపః, సదారస్య దారైరరుంధత్యా సహ వర్తమానస్య, గురోః ఉభయోరపీత్యర్థః, పాదౌ, నిపీడ్య అభివాద్య, సాంధ్యం సంధ్యాయాం విహితం, విధిమనుష్ఠానం చ, సమాప్య, దోహావసానే నిషణ్ణామాసీనాం, దోగ్ధ్రీమేవ దోహనశీలాం ధేనుమేవ *'తృన్నితి' తృన్ప్రత్యయః, పునః, భేజే సేవితవాన్ *'భజ సేవాయామి'త్యస్మాల్లిట్; భుజోచ్ఛిన్నరిపురిత్యనేనాస్య నిర్భీకత్వం సూచితం, దోగ్ధ్రీతి నిరుపపదప్రయోగాదస్యాః కామధుక్త్వం గమ్యతే, అవధారణార్థకోఽయమేవకారోఽస్య కార్యాన్తరప్రవృత్త్యభావం బోధయతి.

తామన్తికన్యస్తబలిప్రదీపా
మన్వాస్య గోప్తా గృహిణీసహాయః
క్రమేణ సుప్తామనుసంవివేశ
సుప్తోత్థితాం ప్రాతరనూదతిష్ఠత్. 24

టీక.—గోప్తా = రక్షకుఁడయిన దిలీపమహారాజు, గృహి...యః సన్—గృహిణీ = భార్యయే - సహాయః సన్ = తోడుగాఁగలవాఁడై, అన్తిక...దీపామ్—అన్తిక = దగ్గఱ - న్యస్త = ఉంపఁబడిన - బలి = ఉపహారములును - ప్రదీపామ్ = దీపములును కలదైన, తాం = (పరున్నదైన) యానందినిని, అన్వాస్య = అనుసరించికూర్చుండి, క్రమేణ = వరుసగా, సుప్తాం = నిద్రించినదానిని, అను = అనుసరించి, సంవివేశ = నిద్రించెను, ప్రాతః = ప్రాతఃకాలమందు, సుప్తోత్థితాం - సుప్త = నిద్రించినదై - ఉత్థితామ్ = లేచినదానిని, అను = అనుసరించి, ఉదతిష్ఠత్ = లేచెను.

తా.—కాపరియైన యారాజు నందినీధేనువు పరుండినంతట భార్యతోడుగా సమీపమున ఉపహారములును దీపములును ఉంచి, కూర్చుండి, ధేనువు నిద్రపోఁగానే తానును నిద్రించెను. ప్రాతఃకాలమున ధేనువు నిద్రమేల్కొనఁగానే తానును నిద్రలేచెను.

వ్యా.—తామితి.—గోప్తా రక్షకః, సః, గృహిణీ సహాయః - పత్నీ ద్వితీయః సన్ - ఉభావపీత్యర్థః, అన్తికే న్యస్తాః బలయః ప్రదీపాశ్చ యస్యాస్తాం - తథోక్తాం * 'కరోపహారయోః పుంసి బలిః ప్రాణ్యఙ్గజే స్త్రియా' మిత్యమరః, తాం పూర్వోక్తాం, నిషణ్ణాం, ధేనుమ్, అన్వాస్య అనూపవిశ్య, క్రమేణ, సుప్తామ్, అన్వనన్తరం - సంవివేశ సుష్వాప, ప్రాతః, సుప్తోత్థితాం - సుప్తా చ సా ఉత్థితా చ - తామ్, అను, ఉదతిష్ఠత్ ఉత్థితవాన్; అత్ర - అనుశబ్దేన ధేనురాజవ్యాపారయోః పౌర్వాపర్యముచ్యతే - క్రమశబ్దేన తు ధేనువ్యాపారాణామితి న పౌనరుక్త్యమ్; * కర్మప్రవచనీయయుక్తే ద్వితీయా.

ఇత్థం వ్రతం ధారయతః ప్రజార్థం
సమం మహిష్యా మహనీయకీర్తేః
సప్త వ్యతీయు స్త్రిగుణాని తస్య
దినాని దీనోద్ధరణోచితస్య. 25

టీక.—ఇత్థం = ఈప్రకారముగా, ప్రజార్థం = సంతతికొఱకు, మహిష్యా సమం = పట్టపుదేవితోఁగూడ, వ్రతం = గోసేవానియమమును, ధారయతః = ఆచరించుచున్నట్టియు, మహనీయకీర్తేః మహనీయా = పూజ్యమయిన - కీర్తిః = యశస్సు గలిగినట్టియు, దీనో...స్య - దీన = ఆర్తులయొక్క - ఉద్ధరణ = రక్షణమందు - ఉచితస్య = అలవాటుపడినట్టియు, తస్య = ఆదిలీపమహారాజునకు, త్రిగుణాని = మూఁడుమడుంగులయిన, సప్త = ఏడు, దినాని = దినములు, వ్యతీయుః = కడచినవి.

తా.—పూజ్యకీర్తియు ఆర్తరక్షణపరాయణుఁడును అయిన యారాజు సంతానార్థమై భార్యతోఁగూడ ఈవిధముగా ౨౧ దినములు గోసేవావ్రతమును సాధించెను.

వ్యా.—ఇత్థమితి.— ఇత్థమనేన ప్రకారేణ, ప్రజార్థం సంతానాయ, మహిష్యా సమమ్ అభిషిక్తపత్న్యా సహ * 'కృతాభిషేకా మహిషీ'త్యమరః, వ్రతం, ధారయతః, మహనీయా పూజ్యా - కీర్తిర్యస్య తస్య, దీనానా - ముద్ధరణే దైన్యవిమోచనే - ఉచితస్య పరిచితస్య, తస్య నృపస్య, త్రయో గుణాః ఆవృత్తయో యేషాం తాని త్రిగుణాని త్రిరావృత్తాని త్రిగుణితాని, సప్త దినాని ఏకవింశతిః దినానీత్యర్థః, వ్యతీయుః.

అన్యేద్యు రాత్మానుచరస్య భావం
జిజ్ఞాసమానా మునిహోమధేనుః
గఙ్గాప్రపాతాన్త నిరూఢఘాసం
గౌరీగురో ర్గహ్వర మావివేశ. 26

టీక.— అన్యేద్యుః = అమఱునాఁడు, ముని...నుః - ముని = వసిష్ఠులవారి - హోమ = వేలిమికొఱకైన - ధేనుః = ఆవు, ఆత్మా...స్య - ఆత్మ = తనను - అను చరస్య = వెంటవచ్చుచున్న యారాజుయొక్క, భావం = అభిప్రాయమును, జిజ్ఞాసమానా = తెలిసికొనఁగోరుచు, గఙ్గా...సం— గఙ్గా = మిన్నేటియొక్క - ప్రపాత = పతనప్రదేశముయొక్క - అన్త = సమీపమందు - నిరూఢ = పెరిఁగిన - ఘాసం = లేఁతపచ్చికగలదైన, గౌరీ గురోః = పార్వతికి తండ్రియైన హిమవత్పర్వతముయొక్క, గహ్వరం = గుహను, ఆవివేశ = చొచ్చెను.

తా.—అమఱునాఁడు నందిని దిలీపమహారాజుయొక్క భక్తిని శోధించునదై గంగాపతనప్రాంతమున లేఁబచ్చిక పెరిఁగిన యొక హిమశైలగుహలో చొచ్చెను.

వ్యా.— అన్యేద్యు రితి.— అన్యేద్యు రన్యస్మి న్దినే - ద్వావింశదిన ఇత్యర్థః *'సద్యః పరు త్పరే'త్యాదినా నిపాతనా దవ్యయత్వమ్ -

'అద్యాత్రాహ్న్యథ పూర్వేఽహ్నీత్యాదౌ పూర్వోత్తరాపరాత్,
తథాఽధ రాన్యాన్యత రేతరాత్ పూర్వేద్యు రాదయః.' ఇత్యమరః,

మునిహోమధేనుః, ఆత్మానుచరస్య నృపస్య, భావ మభిప్రాయం దృఢభక్తిత్వమ్ * 'ఆకృతి మఱత మాకూతం భావోఽభిప్రాయ ఆశయ' ఇతి యాదవః, జిజ్ఞాసమానా జ్ఞాతు మిచ్ఛన్తీ * 'జ్ఞాశ్రు స్మృ దృశాం సన' ఇత్యాత్మనేపదం - తస్మా చ్ఛానచ్ప్రత్యయః, ప్రపత త్యస్మి న్నితి ప్రపాతః పతనప్రదేశః గఙ్గాయాః ప్రపాతః - తస్య అన్తే సమీపే - నిరూఢాః జాతాః - ఘాసాః బాలతృణాని - యస్మి౯ తత్ * 'శష్పం బాలతృణం ఘాస' ఇత్యమరః, గౌరీగురోః పార్వతీపితుః హిమవతః, గహ్వరం గుహామ్ ఆవివేశ.

సా దుష్ప్రధర్షా మనసాఽపి హింస్రై రిత్యద్రిశోభా ప్రహితేక్షణేన
అలక్షితాభ్యుత్పతనో నృపేణ ప్రసహ్య సింహః కిల తాం చకర్ష. 27

టీక.—సా = ఆధేనువు, హింస్రైః = (పులి) మొదలయిన ఘాతుకజంతువుల చేత, మనసాఽపి = మనస్సుచేత నయినను, దుష్ప్రధర్షా = చెనక శక్యము కానిది, ఇతి = అనుహేతువువలన, అద్రి...క్షణేన - అద్రి = (మంచు) కొండ యొక్క - శోభా = కాంతియందు - ప్రహిత = నిగుడ్పఁబడిన - ఈక్షణేన = చూపుగలిగిన,

నృపేణ = రాజుచేత, అలక్షి...నః - అలక్షిత = చూడఁబడని - అభ్యుత్పతనః=ఎదురుగా పైకి దుముకుట కలిగిన, సింహః = సింహము, తాం = ఆధేనువును, ప్రసహ్య = బలాత్కారముగా, చకర్ష కిల = ఈడ్చెను గదా.

తా.—ఆనందినిని ఘాతుకమృగములు చెనకఁజాల వనునమ్మకముచేత ఆరాజు హిమత్పర్వతముయొక్క శోభను ఒకక్షణము చూచుచుండెను. ఇంతలో అతనికి తెలియకుండ ఒకసింహము ఆవును లంఘించి బలాత్కారముగ నీడ్వఁదొడంగినట్లు కల్పిత మాయెను.

వ్యా.— నేతి.—సా ధేనుః,హింస్రైః వ్యాఘ్రాదిభి ర్ఘాతుకజన్తుభిః, మనసాఽపి, దుష్ప్రధర్షా దుర్ధర్షా, ఇతి హేతోః, అద్రిశోభాయాం - ప్రహితేక్షణేన దత్తదృష్టినా, నృపేణ, అలక్షితమ్ - అభ్యుత్పతనమ్ అభిముఖ్యే నోత్ప్లుత్య పతనమ్ - యస్య సః, సింహః, తాం, ధేనుం, ప్రసహ్య హఠాత్ * 'ప్రసహ్య తు హఠార్థకమి' త్యమరః, చకర్ష కిల - కి లే త్యలీకే.

తదీయ మాక్రన్దిత మార్తసాధో
ర్గుహానిబద్ధ ప్రతిశబ్దదీర్ఘం
రశ్మిష్వివాదాయ నగేన్ద్రసక్తాం
నివర్తయామాస నృపస్య దృష్టిమ్. 28

టీక.— గుహా...మ్ - గుహా=గుహాలయందు - నిబద్ధ=కట్టఁబడిన - ప్రతిశబ్ద=మాఱుమ్రోఁతచేత - దీర్ఘం = నిడుదయయిన, తదీయం = ఆనందినిదైన, ఆక్రన్దితమ్=ఆర్తనాదము, ఆర్తసాధోః - ఆర్త = ఆపన్నులయందు - సాధోః = హితముచేయువాఁడయిన, నృపస్య = రాజుయొక్క, నగేన్ద్రసక్తాం - నగేన్ద్ర=హిమవత్పర్వతమందు-సక్తాం = తగులుకొనియున్న, దృష్టిం = చూపును, రశ్మిషు= పగ్గములయందు, ఆదాయేన = పట్టుకొనితీయుచున్నట్లు, నివర్తయామాస = మరలించెను.

తా.—అంతట ఆవు అఱచినయార్పు గుహయందలి మాఱుమ్రోఁతచేత మఱియు ఘోరమయి ఆపన్నరక్షణపరాయణుఁడైన యామహారాజుయొక్కదృష్టిని పర్వతముమీఁదఁ దగిలినదానిని పగ్గములంబట్టి యీడ్చినవిధముగా తటాలున వెనుకకు త్రిప్పెను.—గుహయందు చాలసేపు మాఱుసెలంగిన నందినియార్తనాదము వినఁబడఁగానే ఆర్తరక్షణాసక్తుఁడైన యారాజు తటాలున తిరిగి చూచెను.

వ్యా.—తదీయ మితి.—గుహానిబద్ధేన, ప్రతిశబ్దేన ప్రతిధ్వనినా, దీర్ఘం, తస్యాః ఇదం తదీయమ్, ఆక్రన్దిత మార్తఘోషః, ఆర్తే ష్వాపన్నేషు - సాధో హిత

కారిణః, నృపస్య దిలీపస్య, నగేన్ద్రసక్తాం, దృష్టిం, రశ్మిషు ప్రగ్రహేషు * 'కిరణ ప్రగ్రహౌ రశ్మీ' ఇత్యమరః, ఆదాయేవ గృహీత్వేవ, నివర్తయామాస.

స పాటలాయాం గవి తస్థివాంసం
ధనుర్ధరః కేసరిణం దదర్శ
అధిత్యకాయామివ ధాతుమయ్యాం
లోధ్రద్రుమం సానుమతః ప్రఫుల్లమ్. 29

టీక.—ధనుర్ధరః = విల్లుదాల్పయిన, సః = ఆదిలీపమహారాజు, పాటలాయాం = ఎఱ్ఱనిదయిన, గవి = ఆవునందు, తస్థివాంసం = ఉండినట్టి, కేసరిణం = సింహమును, సానుమతః = కొండయొక్క, ధాతుమయ్యాం = గైరికాదిధాతువికారమయిన, అధిత్యకాయాం = నెత్తమునందు, తస్థివాంసం = ఉండినట్టి, ప్రఫుల్లం = పూచిన, లోధ్రద్రుమమివ = లొద్దుగు చెట్టునుంబోలె, దదర్శ = చూచెను.

తా.—తిరిగి చూడఁగానే యావిలుకానికి గైరికాదిధాతుమయమయిన కొండనెత్తమున నున్న పూచిన లొద్దుగుచెట్టువలె, ఎఱ్ఱని నందినీధేనువుమీఁద నున్నట్టి సింహము కనఁబడెను.

వ్యా.—స ఇతి.—ధనుర్ధరః ధన్వీ, సః నృపః, పాటలాయాం రక్తవర్ణాయాం, గవి ధేన్వాం, తస్థివాంసం సంస్థితం * 'క్వసుశ్చే'తి క్వసుప్రత్యయః, కేసరా అస్య సన్తీతి కేసరీ తం సింహం, సానుమతః అద్రేః, ధాతవః గైరికాదయః - తేషాం వికారో ధాతుమయీ - తస్యాం, అధిత్యకాయామ్ ఊర్ధ్వభూమౌ * 'ఉపత్యకాద్రేరాసన్నా భూమిరూర్ధ్వమధిత్యకే'త్యమరః * 'ఉపాధిభ్యాం త్యకన్నాసన్నారూఢయో రి'తి త్యకన్ప్రత్యయః, తస్థివాంసం, ప్రఫుల్లం వికసితం * 'ఫుల్ల వికసన' ఇతి ధాతోః పచాద్యచ్, లోధ్రాఖ్యం ద్రుమమివ, దదర్శ; ప్రఫుల్తమితి తకారాన్తపాఠే * 'ఞిఫలా విశరణ' ఇతి ధాతోః కర్తరి క్తః * 'తిచే'తి అకారస్యోకారాదేశః, ధవళకేసరత్వాత్సింహలోధ్రద్రుమయోః సాదృశ్యమ్.

తతో మృగేన్ద్రస్య మృగేన్ద్రగామీ
వధాయ వధ్యస్య శరం శరణ్యః
జాతాభిషఙ్గో నృపతిర్నిషఙ్గా
దుద్ధర్తుమైచ్ఛత్ ప్రసభోద్ధృతారిః. 30

టీక.—తతః = సింహమును గన్నతరువాత, మృగేన్ద్రగామీ - మృగేన్ద్ర = **సింహమువలె** - గామీ = నడచువాఁడును, శరణ్యః = రక్షణయందు సాధువును, ప్రసభోద్ధృతారిః - ప్రసభ = బలాత్కారముచేత - ఉద్ధృత = వెలాగ్వఁబడిన - అరిః = శత్రువులుకలవాఁడును, (అయిన), నృపతిః = రాజు, జాతాభిషఙ్గః సన్ - జాత = పుట్టిన - అభిషఙ్గః సన్ = పరాభవముకలవాఁడై, వధ్యస్య = వధార్హమయిన - మృగేన్ద్రస్య = సింహముయొక్క, వధాయ = సంహారముకొఱకు, నిషఙ్గాత్ = అమ్ములపొదినుండి, శరమ్ = అమ్మును, ఉద్ధర్తుమ్ = ఎత్తుటకు, ఐచ్ఛత్ = కోరెను.

తా.—రక్షణయందు సాధువును సింహమునడకవంటి నడకగలవాఁడును అయిన దిలీపమహారాజు తాఁ గాచుచున్న యానందినికి క్షణములో నిట్టిచెట్ట పాటుగలుగుటకు కారమయిన తనయేమఱుపాటునకు అవమానపడినవాఁడై చంపఁ దగిన యపరాధిని ఆసింహమును చంపుటకై పొదినుండి అమ్మును తివియఁ జూచెను.

వ్యా.—తత ఇతి.—తతః సింహదర్శనానన్తరం, మృగేన్ద్రగామీ సింహగామీ, శరణం రక్షణం * 'శరణం గృహరక్షిత్రో' రిత్యమరః * 'శరణం రక్షణే గృహే' ఇతి యాదవశ్చ - శరణే సాధుః శరణ్యః * 'తత్ర సాధు' రితి యత్ప్రత్యయః, ప్రసభేన బలాత్కారేణ - ఉద్ధృతాః హతాః - అరయో వైరిణో - యేన సః, నృపతిః దిలీపః, జాతాభిషఙ్గః జాతపరాభవః సన్ * 'అభిషఙ్గః పరాభవ' ఇత్యమరః, వధ్యస్య వధార్హస్య * 'దణ్డాదిభ్యో య' దితి యత్ప్రత్యయః, మృగేన్ద్రస్య సింహస్య, వధాయ హననాయ, నిషఙ్గాత్ తూణీరాత్ * 'తూణోపాసఙ్గతూణీరనిషఙ్గా ఇషుధిర్ద్వయో' రిత్యమరః, శర ముద్ధర్తు, మైచ్ఛత్ ఇయేష.

వామేతరస్తస్య కరః ప్రహర్తుర్నఖప్రభాభూషితకఙ్కపత్రే
సక్తాఙ్గులిః సాయకపుఙ్ఖ ఏవ చిత్రార్పితారమ్భ ఇవావతస్థే. 31

టీక.—ప్రహర్తుః = కొట్టువాఁడైన, తస్య = ఆరాజుయొక్క, వామేతరః = కుడిదయిన, కరః = చేయి, నఖ...త్రే—నఖ = గోళ్లయొక్క - ప్రభా = కాంతులచేత - భూషిత = క్రమ్మఁబడిన - కఙ్క = రాబందుయొక్క - పత్త్ర = ఱెక్కలుగల, సాయక...వ—సాయక = అమ్ముయొక్క - పుఙ్ఖ ఏవ = పిడియందే, సక్తా...సన్ - సక్త = అంటుకొన్న - అఙ్గులిః సన్ = వ్రేళ్లుకలదై, చిత్రా...ఇవ—చిత్ర = చిత్తరువునందు - అర్పిత = వ్రాయఁబడిన - ఆరమ్భ ఇవ = (అమ్మును తివిసెడు) ప్రయత్నము కలదియుం బోలె, అవతస్థే = ఉండెను.

తా.—సింగమును ఏయుటకై దిలీపమహారాజు అమ్మునెత్తుటకు పొదిలో నిడిచేయి

పెట్టఁగానే ఆచేయి చిత్తరువులో అమ్ము నెత్తనున్న స్థితిగా వ్రాసిన ప్రతిమవలె కదలక నిలిచిపోయెను.

వ్యా.—వామేతి.—ప్రహర్తుః ప్రహరణశీలస్య, తస్య, వామేతరః దక్షిణః, కరః, నఖప్రభాభిః - రూషితాని ఛురితాని - కఙ్కస్య పక్షివిశేషస్య పత్త్రాణి యస్య తస్మిన్ -

'కఙ్కస్తు కర్కటస్కన్ధః ప్రకటః కమలచ్ఛదః
కఙ్కః పక్షివిశేషే స్యాద్ద్వాఃస్థాకారే యుధిష్ఠిరే.' ఇతి యాదవనిఘణ్టౌ, సాయకస్య - పుఙ్ఖ ఏవ కర్తర్యాఖ్యే మూలప్రదేశే * 'కర్తరీ పుఙ్ఖ' ఇతి యాదవః, సక్తాఙ్గులిః సన్, చిత్రార్పితారమ్భ ఇవ చిత్రలిఖిత శరోద్ధరణోద్యోగ ఇవ, అవతస్థే స్థితః.

బాహుప్రతిష్టమ్భవివృద్ధమన్యు
రభ్యర్ణమాగస్కృత మస్పృశద్భిః
రాజా స్వతేజోభి రదహ్యతాన్త
ర్భోగీవ మన్త్రౌషధిరుద్ధవీర్యః. 32

టీక:—బాహు...న్యుః—బాహు = భుజముయొక్క - ప్రతిష్టమ్భ = ప్రాను పాటుచేత - వివృద్ధ = పెరిఁగిన - మన్యుః = కోపముగల, రాజా = దిలీపమహారాజు, మన్త్రౌ...ర్యః — మన్త్ర = (గారుడాది) మంత్రముచేతను - ఔషధ = (మూలికా) ద్యౌషధముచేతను - రుద్ధ = కట్టఁబడిన - వీర్యః = శక్తిగల, భోగీ ఇవ = పాము వలె, అభ్యర్ణమ్ = దగ్గఱనున్న: ఆగస్కృతమ్ = అపరాధిని, అస్పృశద్భిః = తాఁకనట్టి, స్వతేజోభిః - స్వ = తనవయిన - తేజోభిః = తేజస్సులచేత, అన్తః = లోపల, అదహ్యత = కాల్పఁబడెను.

తా.—ఆచేయి యట్లు కొయ్యవాఱఁగా కోపము పెరిఁగి ఆరాజు మంత్రౌషధములచే శక్తి యుడిగినదై కట్టుఁబడినపామువలె, చెంగటి యపరాధిని చెనక నేరకున్న తన తేజస్సులచేత లోలోపలనే మండిపడుచుండెను.

వ్యా.—బాహ్వితి బాహ్వోః - ప్రతిష్టమ్భేన ప్రతిబన్ధేన- వివృద్ధమన్యుః ప్రవృద్ధకోపః, రాజా, మన్త్రౌషధాభ్యాం రుద్ధవీర్యః ప్రతిబద్ధశక్తిః, భోగీవ సర్ప ఇవ * 'భోగీ రాజభుజఙ్గయో' రితి శాశ్వతః, అభ్యర్ణ మాసన్నమ్, ఆగస్కృత మపరాధకారిణమ్, అస్పృశద్భిః స్వతేజోభిః, అన్తః, అదహ్యత * 'అధిక్షేపాద్యసహనం తేజః ప్రాణాత్యయే ప్యపీ' తి యాదవః.

త మార్యగృహ్యాం నిగృహీతధేను
ర్మనుష్యవాచా మనువంశకేతుం
విస్మాయయన్ విస్మిత మాత్మవృత్తౌ
సింహోరుసత్త్వం నిజగాద సింహః. 33

టీక.—నిగృహీతధేనుః - నిగృహీత = పీడింపఁబడిన - ధేనుః = గోవుకలదైన, సింహః = సింహము, ఆర్యగృహ్యమ్ - ఆర్య = సత్పురుషులయొక్క - గృహ్యం = పక్ష్యుఁడైన - మనువంశకేతుం - మను = మనుమహారాజుయొక్క - వంశ = వంగడమునకు - కేతుం = గుఱుతైనవానిని, సిం... త్త్వం—సింహ = సింహమువలె - ఉరు = గొప్ప - సత్త్వం = బలముకలవానిని, ఆత్మవృత్తౌ - ఆత్మ = తనయొక్క - వృత్తౌ = (బాహుస్తంభనరూప) వ్యాపారమందు, విస్మితం = ఆశ్చర్యపడినవానిని, తం = ఆదిలీప మహారాజును, మనుష్యవాచా - మనుష్య = మనుష్యునియొక్క - వాచా = వాక్కుచేత, విస్మాయయన్ = ఆశ్చర్యము నొందించుచు, నిజగాద = పలికెను.

తా.— ఆవును పట్టిన యాసింహము—పెద్దలకు సమ్మతుఁడును, మనువంశమునకు ధ్వజమువంటివాఁడును, సింహమునంతటి గొప్పబలము కలవాఁడును, అయిన యాదిలీప మహారాజు తనబాహువు అట్లు స్తంభించినందులకు ఆశ్చర్యపడుచుండఁగా, అతనిని మఱింత యాశ్చర్యపఱుచుచు—మనుష్యవాక్కులతో నిట్లు పలికెను.

వ్యా.—త మితి.—నిగృహీతా పీడితా ధేను ర్యేన సః సింహః, ఆర్యాణాం సతాం - గృహ్యం పక్ష్యం * 'పదా స్వైరి బాహ్య పక్ష్యేషు చే'తి క్యప్, మనువంశస్య - కేతుం చిహ్నం - కేతువ ద్వ్యావర్తకం, సింహ ఇవ - ఉరుసత్త్వః మహాబలః - తమ్, ఆత్మనో - వృత్తౌ బాహుస్తమ్భనరూపవ్యాపారే - అభూతపూర్వత్వా - ద్విస్మితం * కర్తరి క్తః, తం దిలీపం, మనుష్యవాచా కరణేన, పున ర్విస్మాయయన్ - విస్మయ మాశ్చర్యం - ప్రాపయన్, నిజగాద * 'ష్మిఙ్ ఈషద్ధసన' ఇతి ధాతో ర్ణిచి వృద్ధౌ ఆయాదేశే శతృప్రత్యయే సతి విస్మాయయ న్నితిరూపం సిద్ధం - విస్మాపయ న్నితి పాఠే తు పుగాగమమాత్రం వక్తవ్యం - తచ్చ * 'నిత్యం స్మయతే రి'తి హేతుభయవివక్షాయా మేవేతి * 'భీస్మ్యో ర్హేతుభయ'ఇ త్యాత్మనేపదే విస్మాపయమాన ఇతి స్యాత్ - య ద్వా మనుష్యవాక్ ప్రయోజ్యకర్త్రీ విస్మాపయతేః - తయా సింహో విస్మాపయ న్నితి ణ్యన్తా ద్వా రూప మత్రేతి వ్యాఖ్యేయమ్.

అలం మహీపాల తవ శ్రమేణ,
ప్రయుక్త మప్యస్త్ర మితో వృథా స్యాత్,

న పాదపోన్మూలనశక్తి రంహః
శిలోచ్చయే మూర్ఛతి మారుతస్య. 34

టీక.—హే మహీపాల = ఓరాజా, తవ = నీయొక్క, శ్రమేణ = ప్రయాస, అలం = వలదు, ఇతః = ఈనాయందు, ప్రయుక్తమపి = ప్రయోగింపఁబడిన దయ్యును, అస్త్రం = ఆయుధము, వృథా = వ్యర్థము, స్యాత్ = అగును; తథాహి=అది సరియే, పాద...శక్తి - పాదప = వృక్షములయొక్క - ఉన్మూలన = పెకలించుటయందు - శక్తి = బలముగలది, మారుతస్య = గాలియొక్క, రంహః = వడి, శిలోచ్చయే = పర్వతమందు, న మూర్ఛతి = ప్రసరింపదు.

తా.—ఓరాజా, ఏల వృథాగా శ్రమపడియెదవు? నీకైదువు నామీఁద ప్రయుక్తమయినను వ్యర్థ మగును. గాలియొక్కవడి చెట్లను పెల్లగించు సామర్థ్యముకల దైనను కొండను కదలించుటకు పనికి రాదు గదా.

వ్యా.—అల మితి.—హే మహీపాల, తవ శ్రమేణ అలం సాధ్యాభావా చ్ఛ్రమో న కర్తవ్య ఇ త్యర్థః * 'అలం ఖల్వోః ప్రతిషేధే ప్రా చాం క్త్వా' ఇతి * అత్ర గమ్యమాన సాధనక్రియాపేక్షయా శ్రమస్య కరణత్వాత్ తృతీయా, ఇతో౽స్మి న్మయి * సార్వవిభక్తికస్తసిః, ప్రయుక్తమపి, అస్త్రం వృథా స్యాత్, తథాహి - పాదపోన్మూలనే శక్తిర్యస్య తత్తథోక్తం, మారుతస్య, రంహః వేగః, శిలోచ్చయే పర్వతే, న మూర్ఛతి న ప్రసరతి.

కైలాసగౌరం వృష మారురుక్షోః
పాదార్పణానుగ్రహ పూత పృష్ఠమ్
అవేహి మాం కింకర మష్టమూర్తేః
కుమ్భోదరం నామ నికుమ్భమిత్రమ్. 35

టీక.—కైలాసగౌరం - కైలాస = వెండికొండవలె - గౌరం = తెల్లనయిన, వృషమ్ = ఎద్దును, ఆరురుక్షోః = ఎక్కఁగోరిన, అష్టమూర్తేః = శివునియొక్క, పాదా...ష్ఠం—పాద = అడుగులయొక్క - అర్పణ = ఉంచుటయనెడు - అనుగ్రహ = ప్రసాదముచేత - పూత = పవిత్ర మయిన - పృష్ఠం = వీఁపుగలయట్టియు, నికుమ్భతుల్యం - నికుమ్భ = నికుమ్భునితోడ - తుల్యం= సమాన మయినట్టియు, కుమ్భోదరం నామ = కుమ్భోదరుఁ డను పేరుగల, కింకరం = సేవకునిఁగా, మాం = నన్ను, అవేహి = తెలిసికొనుము.

తా.—ఓరాజా నేను శివకింకరుఁడను, నికుంభునికి ఉద్దిని, 'నా పేరు కుంభోద

రుఁడు, పరమేశ్వరుఁడు వెండికొండవలె తెల్లనిదైన వృషభమును ఎక్కునప్పుడు కాలు ఊనుకొనుటచేత నావీఁపును పవిత్రము చేయును.

వ్యా.—కైలా సేతి.— కైలాస ఇవ - గౌరం శుభ్రం, వృషమ్, ఆరురుక్షోః ఆరోఢు మిచ్ఛోః * 'చామీకరం చ శుభ్రం చ గౌర మాహు ర్మనీషిణ' ఇతి శాశ్వతః, అష్టౌ మూర్తయో యస్య తస్య అష్టమూర్తేః శివస్య, పాదార్పణం పాదన్యాసః - త దేవ - అనుగ్రహః ప్రసాదః - తేన - పూతం పృష్ఠం యస్య తం తథోక్తం - శివః స్వ స్యోపరి పాదం నిక్షిప్య వృష మారోహ తీతి భావః, నికుమ్భతుల్యం నికుమ్భ సదృశం, కుమ్భోదరం నామ, కింకరం మామ్, అవేహి విద్ధి.

'పృథివీ సలిలం తేజో వాయు రాకాశ మేవ చ
సూర్యాచన్ద్రమసౌ సోమయాజీ చే త్యష్టమూర్తయః' ఇతి.

అముం పురః పశ్యసి దేవదారుం
పుత్రీకృతో ఽసౌ వృషభధ్వజేన
యో హేమకుమ్భస్తననిస్సృతానాం
స్కన్దస్య మాతుః పయసాం రసజ్ఞః. 36

టీక.—పురః = ముందఉన్న, అముం = ఈ, దేవదారుం = దేవదారువృక్షమును, పశ్యసి = చూచుచున్నావుగదా, అసౌ = ఇది, వృషభధ్వజేన = శివునిచేత, పుత్రీకృతః = కొమారుఁడుగా స్వీకరింపఁబడినది, యః = ఏలయనఁగా ఈవృక్షము, స్కన్దస్య = కుమారస్వామికి, మాతుః = తల్లియైనపార్వతియొక్క, హేమ... నాం— హేమ = బంగారముయొక్క - కుమ్భ=గిండులవెఁటు (గిండులవంటియనియు)- స్తన = పాలిండ్లనుండి - నిస్సృతానాం = ప్రవించినట్టి, పయసాం = నీళ్లయొక్కయు (పాలయొక్కయు అనియు), రసజ్ఞః = రుచిని ఎఱిఁగినట్టిది.

తా.—ఇదిగో ముందఉన్న యీదేవదారు వృక్షమును చూడుు. దీనిని పరమేశ్వరుఁడు కొమారునిఁగా ఎంచుకొన్నాఁడు. ఏలయనఁగా దీనిని కుమారస్వామిమీఁద నున్నంత వాత్సల్యముతో పార్వతీదేవి బంగారుగిండ్లతో నీళ్లుపోసి వానివంటివయిన తన పాలిండ్లనుండి ప్రవించినపాలతోనుంబోలె పెంచినది. ఆమె పోసినజలమును ఆస్వాదించినట్టిది యీచెట్టు.

వ్యా.—అము మితి.—పురః అగ్రతః స్థితమ్, అముం దేవదారుం పశ్య సీతి కాకుః, అసౌ దేవదారుః, వృషభః ధ్వజః యస్య తేన శివేన, పుత్రీకృతః పుత్రత్వేన స్వీకృతః *అభూతతద్భావే చ్విః, యో దేవదారుః, స్కన్దస్య మాతుః గౌర్యాః, హేమ్నః కుమ్భ

ఏవ స్తన స్తస్మా న్నిస్సృతానాం, పయసా మమ్బూనాం, రసజ్ఞః - స్కన్దపక్షే - హేమకుమ్భఇవ స్తన ఇతివిగ్రహః, పయసాం క్షీరాణాం * 'పయః క్షీరం పయోఽమ్బు చే' త్యమరః స్కన్దసమానప్రేమాస్పద మితి భావః.

కణ్డూయమానేన కటం కదాచి
ద్వన్యద్విపే నోన్మథితా త్వగస్య
అథైన మద్రే స్తనయా శుశోచ
సేనాన్య మాలీఢ మి వాసురాస్త్రైః. 37

టీక.—కదాచిత్ = ఒకప్పుడు, కటం = చెక్కిలిని, కణ్డూయమానేన = గోఁకుకొనుచున్న, వన్య ద్విపేన - వన్య = అడవియందలి - ద్విపేన = ఏనుఁగుచేత, అస్య = దీనియొక్క, త్వక్ = పట్ట, ఉన్మథితా = చదుపఁబడెను, అథ = అంతట, అద్రేః = హిమవత్పర్వతముయొక్క, తనయా = కొమార్తయైనపార్వతి, అసురాస్త్రైః - అసుర = దానవులయొక్క - అస్త్రైః = ఆయుధములచేత, ఆలీఢం = పొడువఁబడిన, సేనాన్యమివ = కుమారస్వామినింబోలె, ఏనం = ఈవృక్షమునకై, శుశోచ = దుఃఖించెను.

తా.—ఒకప్పుడు ఒకయడవియేనుఁగు ఈచెట్టునకు చెక్కిలిని వేసి దురదతీఱుటకు ఒరసి కొనెను; అందువలన దీనిపట్ట ఊడిపోయెను. అంతట పార్వతీదేవి యీచెట్టుకై దానవుల యాయుధములచేత పొడుఁబడిన కుమారస్వామికై యెట్లు వగచెనో అట్లు వగచెను.

వ్యా.—కణ్డూయమానే నేతి - కదాచిత్, కటం కపోలం, కణ్డూయమానేన కషతా * 'కణ్డ్వాదిభ్యో యక్' - తత శ్శానచ్, వన్యద్విపేన, అస్య దేవదారోః, త్వక్ ఉన్మథితా, అథ, అద్రేః తనయా గౌరీ, అసురాస్త్రైః ఆలీఢం క్షతం, సేనాం నయ తీతి సేనానీః స్కన్దః * 'పార్వతీ నన్దనః స్కన్దః సే నానీ రగ్నిభూ గుహః' ఇ త్యమరః * 'సత్సూద్విషే' త్యాదినా క్విప్ - త మివ, ఏనం దేవదారుం శుశోచ.

తదాప్రభృ త్యేవ వనద్విపానాం
త్రాసార్థ మస్మి న్నహ మద్రికుక్షౌ
వ్యాపారితః శూలభృతా విధాయ
సింహత్వ మఙ్కాగతస త్త్వవృత్తి. 38

టీక.—తదాప్రభృ తేవ = అదిమొదలుకొనియే, వనద్విపానాం = అడవియేనుఁ

గులయొక్క, త్రాసార్థం = భయముకొఱకు, శూలభృతా = శివునిచేత, అభ్యా ... త్తి.—అభ్యా = సమీపమునకు - ఆగత = వచ్చిన - సత్త్వ = జంతువులే - వృత్తి= ఆహారముగా కలిగిన, సింహత్వం = సింహభావమును, విధాయ = చేసి, అస్మిన్ = ఈ, అద్రికుక్షౌ - అద్రి = కొండయొక్క - కుక్షౌ = కడుపులో (గుహలో), అహం = నేను, వ్యాపారితః = నియోగింపఁబడితిని.

తా.—అప్పటినుండియే అడవియేనుఁగులకు భయము కలుగుటకై పరమేశ్వరుఁడు నన్ను సింహముగా మార్చి, ఈకొండగుహలో నుండఁ బనిపెట్టి, నాచెంతకు వచ్చిన జంతువులను నాకు ఆహారముగా ఏర్పఱచినాఁడు.

వ్యా.—తదేతి-తత్కాలః - ప్రభృతి రాది - ర్యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా-తదా ప్రభృత్యేవ, వనద్విపానాం త్రాసార్థం భయార్థం, శూలభృతా శివేన, అభ్యాం సమీపమ్-ఆగతాః ప్రాప్తాః-సత్త్వాః ప్రాణినః-వృత్తిః ఆహారః-యస్మిన్ తత్ * 'అభ్యాశః సమీప ఉత్సఙ్గే చిహ్నే స్థానాపరాధయో' రితి కేశవః, సింహత్వం, విధాయ, అస్మి, న్నద్రికుక్షౌ గుహాయామ్, అహం, వ్యాపారితో నియుక్తః.

తస్యాలమేషా క్షుధితస్య తృప్త్యై ప్రదిష్టకాలా పరమేశ్వరేణ
ఉపస్థితా శోణితపారణా మే సురద్విషశ్చాన్ద్రమసీ సుధేవ. 39

టీక.—పరమేశ్వరేణ = శివునిచేత, ప్రదిష్టకాలా - ప్రదిష్ట = నియమింపఁబడిన-కాలా = భోజనవేళకలిగినదై, ఉపస్థితా = ప్రాప్తించినట్టి, ఏషా = ఈ, శోణితపారణా - శోణిత = నెత్తురుయొక్క - పారణా = తిండి, సురద్విషః = రాహువుయొక్క, తృప్త్యై = తనివికై, చాన్ద్రమసీ = చంద్రునిదైన, సుధేవ = అమృతమువలె, క్షుధితస్య = ఆఁకలిగొనిన, తస్య మే = ఆనాయొక్క, తృప్త్యై = తనిపికొఱకు, అలం = చాలును.

తా.—శివుఁ డేర్పఱచిన నాభోజనవేళకు వచ్చినట్టిదైన దీనినెత్తురు, ఆఁకలిగొన్న రాహువునకు చంద్రునియమృతమువలె, ఆఁకలిగొన్న నాకు తనివిని తీర్చును.

వ్యా.—తస్యేతి.—పరమేశ్వరేణ, ప్రదిష్టో నిర్దిష్టః - కాలో భోజనవేళా - యస్యా స్సా, ఉపస్థితా ప్రాప్తా, ఏషా గోరూపా, శోణితపారణా, సురద్విషః రాహోః, చన్ద్రమస ఇయం చాన్ద్రమసీ సుధేవ, క్షుధితస్య బుభుక్షితస్య, తస్య మే, తృప్త్యై-అలం పర్యాప్తా * 'నమస్స్వస్తి' త్యాదినా చతుర్థీ.

స త్వం నివర్తస్వ విహాయ లజ్జాం,
గురో ర్భవాన్ దర్శితశిష్యభక్తిః,

శస్త్రేణ రక్ష్యం యదశక్యరక్షం
న తద్యశః శస్త్రభృతాం క్షిణోతి. 40

టీక.—సః త్వం = ఆనీవు, లజ్జాం = సిగ్గును, విహాయ = వదలి, నివర్తస్వ = మరలుము, భవాన్ = నీవు, గురోః = గురువునకు, దర్శి...క్తిః - దర్శిత = చూపఁబడిన - శిష్య = శిష్యునియొక్క, భక్తిః = అనురాగముగలవాఁడవు; రక్ష్యం = రక్షింపయోగ్యమైన, యత్ = ఏవస్తువు, శస్త్రేణ = ఆయుధముచేత, అశక్యరక్షమ్ - అశక్య = సాధ్యముకాని - రక్షం = రక్షణముకలదో, తత్ = ఆవస్తువు, శస్త్రభృతాం = శస్త్రధారులయొక్క, యశః = కీర్తిని, న క్షిణోతి = చెడంపదు.

తా.—కావున, నీవు సిగ్గుపడక మరలి పొమ్ము; నీవు గురుభక్తిని చూపించినవాఁడవే; శస్త్రముచే రక్షింప శక్యముగానిదానిని రక్షింపఁజాలమివలన శస్త్రధారుల కీర్తికి ఎంతమాత్రమును లోపము లేదు.

వ్యా.—స ఇతి.—సః ఏవ ముపాయశూన్యః, త్వం, లజ్జాం విహాయ నివర్తస్వ; భవాన్ గురోః, దర్శితా ప్రకాశితా - శిష్యస్య కర్తవ్యా భక్తి - ర్యేన స తథోక్తః; నను గురుధనం వినాశ్య కథం తత్సమీపం గచ్ఛేయ మిత్యత ఆహ - శస్త్రేణేతి - యత్, ద్రవ్యం ధనం, శస్త్రేణ ఆయుధేన * 'శస్త్ర మాయుధ లోహయో' రితి విశ్వః, అశక్యా రక్షా యస్య త దశక్యరక్షం రక్షితు మశక్య మిత్యర్థః, త ద్రవ్యం, నష్ట మపి, శస్త్రభృతాం యశః, న క్షిణోతి న హినస్తి; అశక్యార్థే ష్వప్రతివిధానం న దోషా యేతి భావః.

ఇతి ప్రగల్భం పురుషాధిరాజో మృగాధిరాజస్య వచో నిశమ్య
ప్రత్యాహతాస్త్రో గిరిశప్రభావా దాత్మ న్యవజ్ఞాం శిథిలీచకార. 41

టీక.—పురుషాధిరాజః - పురుష = నరులకు - అధిరాజః = ఏలికయైన యాదిలీపుఁడు, ఇతి = ఇట్లని, మృగాధిరాజస్య = సింహముయొక్క, ప్రగల్భం = ప్రౌఢమయిన, వచః = మాటను, నిశమ్య = విని, గిరిశ...త్ —గిరిశ = శివునియొక్క - ప్రభావాత్ = మహిమవలన, ప్రత్యా...సన్ - ప్రత్యాహత = అడఁగఁగొట్టబడిన - అస్త్రః సన్ = ఆయుధములుకలవాఁడై, ఆత్మని = తనయందు, అవజ్ఞాం = అవమానమును, శిథిలీచకార = సడలించుకొనెను.

తా.—ఇట్లని సింహము చెప్పిన ప్రౌఢిమాటవలన దిలీపమహారాజు, తనయస్త్రము ప్రతిహతమగుట శివుని ప్రభావముచేత నని యెఱింగి తనమీఁది యవమానభావమును మానుకొనెను.

వ్యా.—ఇతీతి.—పురుషాధిరాజో నృపః, ఇత్థం, ప్రగల్భం ప్రౌఢం, మృగాధిరాజస్య మృగనాయకస్య సింహస్య, వచః, నిశమ్య శ్రుత్వా, గిరిశస్యేశ్వరస్య - ప్రభావాత్, ప్రత్యాహతాస్త్రః కుణ్ఠితాస్త్రః సన్, ఆత్మని విషయే, అవజ్ఞాం అపమానం * 'రీఢావమాననావజ్ఞావహేళనమసూర్క్షణమి' త్యమరః, శిథిలీచకార తత్యాజేత్యర్థః - అవజ్ఞాతో౽హమితి నిర్వేదం న ప్రాపేత్యర్థః - సమానేషు హి క్షత్రియాణామభిమానః - న సర్వేశ్వరం ప్రతీతి భావః.

ప్రత్యబ్రవీచ్చైన మిషుప్రయోగే తత్పూర్వసఙ్గే వితథప్రయత్నః
జడీకృత స్త్ర్యమ్బకవీక్షణేన వజ్రం ముముక్షన్నివ వజ్రపాణిః. 42

టీక.—తత్పూర్వసఙ్గే—తత్ = అదే - పూర్వ = మొదటిదయిన - సఙ్గే= ప్రతిబంధముగాఁగలిగిన, ఇషుప్రయోగే - ఇషు = బాణముయొక్క - ప్రయోగే = ఏయుటయందు, వితథప్రయత్నః - వితథ = వ్యర్థమయిన - ప్రయత్నః = పూనికకలవాఁడు గనుకనే, వజ్రం=వజ్రాయుధమును - ముముక్షన్=వైవఁగోరుచున్నట్టియు, త్ర్య... న - త్ర్యమ్బక = ముక్కంటియొక్క - వీక్షణేన = చూపుచేత, జడీకృతః = స్తంభింపఁబడినట్టియు, వజ్రపాణి రివ = ఇంద్రుఁడుం బోలె, (స్థితః = ఉన్నవాఁడై,) నృపః= దిలీపమహారాజు, ఏనం = ఈసింహమునకు, ప్రత్యబ్రవీచ్చ = బదులు పలికెను.

తా.—ఆదిలీపమహారాజు తనబాణప్రయోగమునకు తత్పూర్వ మెన్నఁడును లేని ప్రతిబంధము అప్పుడు కలుగఁగా ఏమియుం జేయనేరక, పూర్వము ఇంద్రుఁడు వజ్రాయుధము వైవ నుంకించి శివునివీక్షణముచేత వజ్రముతోఁగూడ బాహువు స్తంభితము అగుడు, ఏస్థితిలో నుండెనో, ఆస్థితిలో నున్నవాఁడై, సింహముతో ఇట్లు పలికెను.

వ్యా.—ప్రత్యబ్రవీదితి.—స ఏవ - పూర్వః ప్రథమః - సఙ్గః ప్రతిబన్ధః - యస్య స తత్పూర్వసఙ్గః - తస్మిన్, ఇషుప్రయోగే బాణప్రయోగే * 'పత్త్రీ రోప ఇషుర్ద్వయోరి' త్యమరః, వితథప్రయత్నః వ్యర్థప్రయాసః, అత ఏవ వజ్రం ముముక్షన్ మోక్తుమిచ్ఛన్, త్ర్యమ్బకవీక్షణేన - త్రీణి - అమ్బకాని లోచనాని - యస్య స త్ర్యమ్బకో హరః * 'దృగ్దృష్టి నేత్ర లోచన చక్షుర్నయనామ్బకేక్షణాక్షీణీ' తి హలాయుధః - తస్య - వీక్షణేన, జడీకృతః నిష్పన్దీకృతః - స్తమ్భిత ఇతి యావత్, వజ్రపాణి రివ్ - వజ్రం పాణౌ యస్యేతి విగ్రహః * 'ప్రహరణార్థేభ్యః పరే నిష్ఠాసప్తమ్యౌ భవత' ఇతి పాణిశబ్దస్య ఉత్తరనిపాతః- స ఇవ స్థితః, నృపః,ఏనం సింహం ప్రత్యబ్రవీత్. * 'బాహుం సవజ్రం శక్రస్య క్రుద్ధస్యాస్తమ్భయత్ ప్రభు రి' తి మహాభారతే.

సంరుద్ధచేష్టస్య మృగేన్ద్ర, కామం
హాస్యం వచ స్తద్య దహం వివక్షుః;
అన్తర్గతం ప్రాణభృతాం హి వేద
సర్వం భవాన్ భావ మతో౽భిధాస్యే. 43

టీక.—హే మృగేన్ద్ర = ఓ సింహమా, యత్ వచః = ఏ మాటను, అహం = నేను, వివక్షుః = చెప్పఁగోరియున్నానో, సంరుద్ధచేష్టస్య - సంరుద్ధ = అడ్డగింపఁబడిన - చేష్టస్య = వ్యాపారముకలిగిన, మమ = నాయొక్క, తత్ వచః = ఆ మాట, కామం = మిక్కిలి, హాస్యం = పరిహాసనీయము; (అయినను), హి = ఏకారణమువలన, భవాన్ = నీవు, ప్రాణభృతాం = ప్రాణులయొక్క, అంతర్గతం = మనస్సులో నున్న, సర్వం = సమస్తమయిన, భావం = అభిప్రాయమును, వేద = ఎఱుఁగుదువో, అతః = ఆకారణమువలన, అభిధాస్యే = చెప్పెదను.

తా.— ఓసింహమా, ఈప్రకారము నావ్యాపారము ప్రతిబద్ధమయినందున నేనాడనున్నమాట పరిహాసనీయమే; అయినను నీవు జీవులయొక్క మనోభావమును ఎఱుఁగుదువు గావున నీతో చెప్పెదను.

వ్యా.—సంరుద్ధేతి.— హే మృగేన్ద్ర, సంరుద్ధచేష్టస్య ప్రతిబద్ధవ్యాపారస్య, మమ, తద్వచః, కామం, హాస్యం పరిహసనీయం, యద్వచః 'స త్వం మదీయేన శరీరవృత్తి మి' త్యాదికమ్, అహం, వివక్షుః వక్తు మిచ్ఛుః - అస్మి; తర్హి తూష్ణీం స్థీయతా మి త్యాశఙ్క్య ఈశ్వరకిఙ్కరత్వాత్ సర్వజ్ఞత్వాత్ తవ న హాస్య మి త్యాహ-అన్తరితి—హి యస్మాత్ కారణాత్, భవాన్, ప్రాణభృతాం, అన్తర్గతం హృద్గతం - వాగ్వృత్త్యా బహిరప్రకాశిత మేవ, సర్వం, భావం, వేద వేత్తి * 'విదో లటో వే' తి ణలాదేశః * భవాన్యోగేన మధ్యమపురుషప్రయోగః, అతః, అభిధాస్యే వక్ష్యామి, వచ ఇతి ప్రకృతం కర్మ సంబధ్యతే; అన్యే తు ఈదృగ్వచన మాకర్ణ్య ఆసంభావితార్థమేత దిత్యుపహసన్తి-అత స్తత్ర మౌన మేవ భూషణం - త్వం తు వాఙ్మనసయో రప్యేకవిధ ఏవాయ మితి జానాసి - అతో౽భిధాస్యే యద్వచో౽హం వివక్షు రస్మీ త్యర్థః.

మాన్యః స మే స్థావరజఙ్గమానాం సర్గస్థితిప్రత్యవహారహేతుః [44
గురో రపీదం ధన మాహితాగ్నే ర్నశ్యత్ పురస్తా దనుపేక్షణీయమ్.

టీక.—స్థావరజఙ్గమానాం - స్థావర = అచరములయొక్కయు - జఙ్గమానాం =

చరములయొక్కయు, సర్గ...తుః - సర్గ = సృష్టికిని - స్థితి = పాలనమునకును - ప్రత్యవహార = ప్రళయమునకును - హేతుః = కారణభూతుఁడయిన, సః = ఆపరమేశ్వరుఁడు, మే = నాకు, మాన్యః = పూజ్యుఁడు; పురస్తాత్ = ఎదుట, నశ్యత్ = నశించుచున్నట్టిది, ఆహితాగ్నేః - ఆహిత = ఉంపఁబడిన - అగ్నేః = త్రేతాగ్నులు కలిగిన, గురోః = వసిష్ఠమహామునియొక్క, ఇదం = ఈ (గోరూపమయిన), ధనమపి = ధనముకూడ, అనుపేక్షణీయం = ఉపేక్షింపఁదగినదికాదు.

తా. — సకలచరాచరములకును సృష్టిస్థితిలయకర్తయైన యాపరమేశ్వరుఁడు నాకు పూజ్యుఁడే; నాగురువునకు అగ్నిహోత్రసాధనమైన యీగోధనము నాకన్నుల యెదుట నశించుచుండఁగా ఉపేక్షించుటయు సరిగాదు.

వ్యా. — మాన్య ఇతి. — స్థావరాణాం తరుశైలాదీనాం - జఙ్గమానాం మనుష్యాదీనాం చ, సర్గస్థితిప్రత్యవహారహేతుః - సర్గః సృష్టిః - స్థితిః పాలనం - ప్రత్యవహారః ప్రళయః - తేషాం హేతుః - స ఈశ్వరః, మే, మాన్యః పూజ్యః - అలఙ్ఘ్యశాసన ఇత్యర్థః - శాసనం చ - 'సింహత్వ మఙ్కాగతసత్త్వవృత్తి' త్యాద్యుక్తరూపం; తర్హి విసృజ్య గమ్యతా మిత్యత ఆహ - గురో రితి. — పురస్తా దగ్రే, నశ్య దిదమ్, ఆహితాగ్నేః, గురోః, ధనం గోరూపమ్, అనుపేక్షణీయమ్; ఆహితాగ్ని రితి విశేషణేన అనుపేక్షాకారణం హవిస్సాధనత్వం చ సూచయతి.

స త్వం మదీయేన శరీరవృత్తిం దేహేన నిర్వర్తయితుం ప్రసీద
దినావసానోత్సుకబాలవత్సా విసృజ్యతాం ధేను రియం మహర్షేః. 45

టీక. — సః త్వం = అట్టి నీవు, మదీయేన = నాదైన, దేహేన = ఒడలితో, శరీరవృత్తిం - శరీర = దేహముయొక్క - వృత్తిం = జీవనమును, నిర్వర్తయితుం = నెఱవేర్చుటకు, ప్రసీద = అనుగ్రహింపుము; దినా...త్సా - దినావసానే = సాయంకాలమందు - ఉత్సుక = ఎదురుచూచుచుండు - బాల = లేఁత - వత్సా = దూడగలదైన, మహర్షేః = వసిష్ఠులవారియొక్క, ఇయం ధేనుః = ఈ యావు, విసృజ్యతామ్ = విడువఁబడును గాక.

తా. — కావున, నీవు దయచేసి నాదేహమును భక్షించి నీజీవనమును నెఱవేర్చుకొమ్ము; సాయంకాలమందు అమ్మకోసము అంగలార్చెడు లేఁగదూడకొఱకును మహర్షికార్యముకొఱకును ఈయావును విడిచిపెట్టుము.

వ్యా. — స ఇతి. — సః అఙ్కాగతసత్త్వవృత్తిః, త్వం = మదీయేన దేహేన, శరీరవృత్తిం జీవనం, నిర్వర్తయితుం, ప్రసీద ; దినావసానే సాయంకాలే - ఉత్సుకో

మమ మాతా ఆగమిష్యతీ త్యుత్కణ్ఠితః - బాలవత్సో యస్యాః సా, మహర్షే రియం ధేనుః విసృజ్యతామ్.

అథాన్ధకారం గిరిగహ్వరాణాం
దంష్ట్రామయూఖైః శకలాని కుర్వన్,
భూయః స భూతేశ్వరపార్శ్వవర్తీ
కించి ద్విహస్యార్థపతిం బభాషే. 46

టీక.—అథ = తర్వాత, భూతే...ర్తీ - భూతేశ్వర = శివునియొక్క - పార్శ్వవర్తీ = అనుచరుఁడయిన, సః = ఆసింహము, గిరిగహ్వరాణాం - గిరి = కొండ యొక్క - గహ్వరాణాం - గుహలయొక్క, అన్ధకారం = చీఁకటిని, దంష్ట్రామయూఖైః - దంష్ట్రా = కోఱలయొక్క - మయూఖైః = కాంతులచేత, శకలాని = తునియలుగా, కుర్వన్ = చేయుచు, కిఞ్చిత్ = కొంచెము, విహస్య = నవ్వి, అర్థపతిం = ధనపతితో (మహారాజుతో), భూయః = మరల, బభాషే = పలికెను.

తా.—రాజు పల్కిన యామాటను సింహరూపుఁడైన యాశివానుచరుఁడు కొండ గుహలలోని చీఁకటి పటాపంచ లగునట్లు ఇంచుక నవ్వి రాజుతో మరల నిట్లనియె.

వ్యా.—అథేతి అథ, భూతేశ్వరపార్శ్వవర్తీ సింహః, గిరేః - గహ్వరాణాం గుహానాం * 'దేవఖాతబిలే గుహా గహ్వర మి' త్యమరః, అన్ధకారం ధ్వాన్తం, దంష్ట్రయోః - మయూఖైః కాన్తిభిః, శకలాని కుర్వన్ నిరస్య న్నిత్యర్థః, కిఞ్చిత్, విహస్య అర్థపతిం నృపం, భూయః బభాషే; హాసకారణమ్ 'అల్పస్య హేతో ర్బహు హాతు మిచ్ఛ న్ని' త్యాదికం వక్ష్యమాణం ద్రష్టవ్యమ్.

ఏకాతపత్రం జగతః ప్రభుత్వం,
నవం వయః, కాన్త మిదం వపు శ్చ,
అల్పస్య హేతో ర్బహు హాతు మిచ్ఛన్
విచారమూఢః ప్రతిభాసి మే త్వమ్. 47

టీక.—ఏకాతపత్రమ్ - ఏక = ఒక్కటియే - ఆతపత్రం = గొడుగు కలయట్టి (అనఁగా ఎవరుగొడుగు లేనట్టి), జగతః = లోకముయొక్క - ప్రభుత్వం = దొరతనమును, నవం = క్రొత్తదైన, వయః = యౌవనమును, కాన్తం = అందమయిన, ఇదం వపుశ్చ = ఈదేహమును, బహు = అనేకమును, అల్పస్య = కొంచెపాటి, హేతోః = ఫలముకై, హాతుం =

వదలుటకు, ఇచ్ఛన్ = కోరుచున్న, త్వం = నీవు, మే = నాకు, విచారమూఢః - విచార = కార్యాకార్య పర్యాలోచనమునందు - మూఢః = మందుఁడవుగా, ప్రతిభాసి = తోఁచుచున్నావు.

తా.—భూలోకముయొక్క యేకచ్ఛత్రాధిపత్యంబును ఎలజవ్వనంబును అందమయిన యీదేహమును ఇన్నిటిని ఇంచుకంత ఫలముకై వదలుకొనఁ గోరుచున్న నీవు కార్యాకార్య విచారములో మూఢుఁడ వని నాకు తోఁచుచున్నది.

వ్యా.— ఏకాతపత్ర మితి.—ఏకాతపత్రమ్ ఏకచ్ఛత్త్రం, జగతః - ప్రభుత్వం స్వామిత్వం, నవం వయః యౌవనమ్, ఇదం, కాన్తం రమణీయం, వపు, శ్చే త్యేనం బహు, అల్పస్య హేతోః అల్పకారణేన - అల్పఫలా యే త్యర్థః * 'షష్ఠీ హేతుప్రయోగే' ఇతి షష్ఠీ, హాతుం త్యక్తుమ్, ఇచ్ఛన్, త్వం, మే, విచారే కార్యాకార్యపరామర్శే - మూఢః మన్దః, ప్రతిభాసి.

భూతానుకమ్పా తవ చేదియం గౌ-
రేకా భవేత్ స్వస్తిమతీ త్వదన్తే;
జీవన్ పునః శశ్వదుపప్లవేభ్యః
ప్రజాః ప్రజానాథ, పితేవ పాసి. 48

టీక.—తవ = నీకు, భూతానుమ్పా చేత్ - భూత = ప్రాణులయందు - అనుకమ్పా చేత్ = కనికరముకలదేని, త్వదన్తే - త్వత్ = నీయొక్క - అన్తే = నాశమందు, ఇయమ్ = ఈ, ఏకా = ఒక్క, గౌః = ఆవు, స్వస్తిమతీ = క్షేమముకలది, భవేత్ = అగును; హేప్రజానాథ = ఓరాజా, జీవన్ పునః = బ్రదికియుందు వేని, పితేవ = తండ్రివలె, ప్రజాః = ప్రజలను, ఉపప్లవేభ్యః = ఉపద్రవములనుండి, శశ్వత్ = సదా, పాసి = కాపాడెదవు.

తా.—నీకు ప్రాణులయందు కనికర మున్నయెడల ఈవిషయము నరసికొనుము; దేని ననఁగా, నీవు దేహ మర్పించుటచేత ఈయావు ఒకటిమాత్రము క్షేమపడును, దేహ మర్పింపక బ్రదికియున్నయెడల ప్రజల నందఱను కష్టములనుండి తండ్రివలె కాపాడుదువు.

వ్యా.—భూ తేతి.—తవ, భూతేషు - అనుకమ్పా చేత్ * 'కృపా దయాఽనుకమ్పా స్యా' ది'త్యమరః - కృపైవ వర్తతే చే దిత్యర్థః, తర్హి, త్వదన్తే తవ నాశే సతి, ఇయ మేకా గౌః, స్వస్తి క్షేమ మస్యా అ స్తీతి స్వస్తిమతీ భవేత్ - జీవే దిత్యర్థః * 'స్వ స్త్యాశీః క్షేమ పుణ్యాదా వి'త్యమరః; ప్రజానాథ, జీవన్ పునః, పితేవ, ప్రజాః, ఉపప్లవేభ్యో విపద్భ్యః, శశ్వ త్సదా * 'పునస్సదార్థయోః శశ్వ ది' త్యమరః,

పాసి రక్షసి; స్వప్రాణవ్యయేన ఏకధేనురక్షణా ద్వరం జీవితే నైవ శశ్వదఖిలజగత్త్రాణ మిత్యర్థః.

అథైకధేనో రపరాధచణ్డా
ద్గురోః కృశానుప్రతిమా ద్బిభేషి ?
శక్యోఽస్య మన్యు ర్భవతా వినేతుం
గాః కోటిశః స్పర్శయతా ఘటోధ్నీః. 49

టీక.—అథ = అట్లుగాక, ఏకధేనోః - ఏక = ఒక్కటియే - ధేనోః = లేఁగటి యావుకలిగినవాఁడు గనుకనే, అప...త్ — అపరాధ = ఆవును ఉపేక్షించిన నేరముచేత - చణ్డాత్ = అతికోపనుఁడు గనుకనే, కృశా...త్ — కృశాను = అగ్నియే - ప్రతిమాత్ = ఈడుగాఁగల, గురోః = వసిష్ఠునివలన, బిభేషి = వెఱతువా? అస్య = ఈయనయొక్క, మన్యుః = కోపము, ఘటోధ్నీః - ఘట = కడవలవంటి - ఊధ్నీః = పొదుగులుగల, గాః = ఆవులను, కోటిశః = కోట్లుకోట్లుగా, స్పర్శయతా = ఇచ్చెడి, భవతా = నీచేత, వినేతుం = పోఁగొట్టుటకు, శక్యః = సాధ్యము.

తా.— ఒకవేళ నీవు, నీగురువునకు ఉన్నది ఒక్కటే యావు ఐనందున ఆ యావును పోఁగొట్టినయెడల ఆయన అగ్నితుల్యుఁడు నిన్ను మిగుల కోపగించి శపించి నాశముచేయు నని భయపడెదవు కాఁబోలు? ఆ భయము వలదు. ఆయనకు కోటానకోట్లు కడవపొదుగు గోవులను ఇచ్చి కోపము తీర్పవచ్చును.

వ్యా.—న ధర్మలోపాదేవం ప్రవృత్తిః కింతు గురుభయాదిత్యత్రాహ - అథేతి.—అథ పక్షాన్తరే, ఏకా ధేనుర్యస్య తస్మాత్ - అయం కోపకారణోపన్యాస ఇతి విజ్ఞేయమ్, అత ఏవ, అపరాధే గవోపేక్షాలక్షణే సతి - చణ్డాదతికోపనాత్ * 'చణ్డస్త్వత్యన్తకోపన' ఇత్యమరః, అత ఏవ కృశానుః - ప్రతిమా ఉపమానం - యస్య తస్మా దగ్నికల్పాత్, గురోః, బిభేషీతి కాకుః * 'భీత్రార్థానాం భయహేతు రి' త్యపాదానాత్ పఞ్చమీ - అల్పవిత్తస్య ధనహాని ర్దుస్సహేతి భావః, అస్య గురోః, మన్యుః క్రోధః * 'మన్యు ర్దైన్యే క్రతౌ క్రుధి' త్యమరః, ఘటా ఇవ ఊధాంసి యాసాం తాః ఘటోధ్నీః * 'ఊధసోఽనఙ్' ఇత్యనఙాదేశః * బహువ్రీహే రూధసో ఙీష్ * 'ఊధస్తు క్లీబ మాపీన మి' త్యమరః, కోటిశః, గాః, స్పర్శయతా ప్రతిపాదయతా * 'విశ్రాణనం వితరణం స్పర్శనం ప్రతిపాదన మి' త్యమరః, భవతా వినేతుం పరిహర్తుం, శక్యః.

త ద్రక్ష కల్యాణపరమ్పరాణాం
భోక్తార మూర్జస్వల మాత్మదేహం
మహీతలస్పర్శనమాత్రభిన్న
మృద్ధం హి రాజ్యం పద మైన్ద్ర మాహుః. 50

టీక.—తత్ = ఆకారణముచలన, కల్యాణ...ణాం—కల్యాణ = మంగళముల యొక్క - పరమ్పరాణాం = వరుసలను, భోక్తారం = అనుభవించునదై, ఊర్జస్వలమ్ = బలముకలదైన, ఆత్మదేహమ్ - ఆత్మ = నీయొక్క - దేహం = ఒడలిని, రక్ష = కాపాడుకొనుము; ఋద్ధం = సమృద్ధమయిన, రాజ్యం = దొరతనమును, మహీ...న్నం—మహీతల = భూప్రదేశముయొక్క - స్పర్శనమాత్ర = తాఁకుడుచేతమాత్రమే, భిన్నమ్ = వేఱయిన, ఐన్ద్రం = ఇంద్రుని దైన, పదం = స్థానమునుగా, ఆహుః = చెప్పుదురు.

తా.—కావున, శుభపరంపరలను అనుభవించునదైన నీబలిష్ఠదేహమును కాపాడుకొమ్ము. ఈయావు నుపేక్షించిన దోషము నిన్ను స్వర్గమునకుఁ బాపు నని వెఱతువేని, వినుము; సకల సంపదలతో నిండిన భూమియీరాజ్యము ఇంద్రపదవియే యనియు, ఇది భూలోకమం దుండుటయే దీనికిని దానికిని గల భేద మనియు పెద్దలు చెప్పుదురు.

వ్యా.—త దితి.—తత్ తస్మాత్ కారణాత్, కల్యాణపరమ్పరాణాం భోక్తారం * కర్మణి షష్ఠీ, ఊర్జో బల మస్యాస్తీ త్యూర్జస్వలం * 'జ్యోత్స్నా తమి స్రే' త్యాదినా వలచ్ప్రత్యయాన్తో నిపాతః, ఆత్మదేహం రక్ష; నను గా ముపేక్ష్య ఆత్మదేహరక్షణే స్వర్గహానిః స్యా దిత్య త్రాహ; మహీత లేతి - ఋద్ధం సమృద్ధం రాజ్యం మహీతలస్పర్శనమాత్రేణ భూతలసంబన్ధమాత్రేణ - భిన్నమ్, ఐన్ద్రమ్ ఇన్ద్రసంబన్ధి - పదం స్థానమ్, ఆహుః - స్వర్గా న్న భిద్యత ఇత్యర్థః.

ఏతావ దుక్త్వా విరతే మృగేన్ద్రే
ప్రతిస్వనే నాస్య గుహాగతేన
శిలోచ్చయోఽపి క్షితిపాల ముచ్చైః
ప్రీత్యా త మే వార్థ మభాష తేవ. 51

టీక.—మృగేన్ద్రే = సింహము, ఏతావత్ = ఇంతమాత్రము, ఉక్త్వా = చెప్పి, విరతే సతి = ఊరకయుండఁగా, గుహాగతేన - గుహా = గుహలనుండి - ఆగతేన = వచ్చిన, అస్య = ఈసింహముయొక్క, ప్రతిస్వనేన = మాఱుమ్రోఁతచేత, శిలోచ్చ

శైలోఽపి = పర్వతముసయితము, ప్రీత్యా = ప్రేమచేత, క్షితిపాలం = రాజునకు, తమర్థమేవ = ఆయభిప్రాయమునే, ఉచ్చైః = బిగ్గరగా, అభాషతేవ = చెప్పెనో యన్నట్లుండెను.

తా.—ఇంతమాత్రము పలికి సింహము విరమింపఁగానే, గుహనుండి వచ్చిన ప్రతిధ్వనిచేత హిమవంతుఁడు సయితము ప్రేమతో రాజునుగూర్చి ఆయుపదేశమునే బిగ్గరగా పలికెనో యనునట్లుండెను.

వ్యా.—ఏతావదితి.—మృగేన్ద్రే సింహే, ఏతావదుక్త్వా విరతే, గుహాగతేన, అస్య సింహస్య ప్రతిస్వనేన, శైలోఽపి ప్రీత్యా క్షితిపాలం తమేవార్థముచ్చైః అభాషతేవేత్యుత్ప్రేక్షా * భాషిరిత్యయం బ్రూఞ్ధాతోః సమానార్థకత్వాద్ద్వికర్మకః - బ్రూఞ్ధాతుస్తు ద్వికర్మకేషు పఠితః; తదుక్తం-

'దుహ్యాచ్పచ్దణ్డ్రుధిప్రచ్ఛిచిఞ్ బ్రూఞ్శాసుజిమథ్ముషాం
కర్మయుక్ స్యాదకథితం తథా స్యాన్నీహృకృష్వహామ్.' ఇతి.

నిశమ్య దేవానుచరస్య వాచం
మనుష్యదేవః పునరప్యువాచ
ధేన్వా తదధ్యాసితకాతరాక్ష్యా
నిరీక్ష్యమాణః సుతరాం దయాళుః. 52

టీక.—దేవానుచరస్య - దేవ = పరమేశ్వరునికి - అనుచరస్య = కింకరుఁడైన సింహముయొక్క, వాచం = మాటను, నిశమ్య = విని, మనుష్యదేవః - మనుష్య = నరులకు- దేవః = దొరయయిన దిలీపమహారాజు, తద...క్ష్యా—తత్ = ఆసింహముచేతనయిన - అధ్యాసిత = ఆక్రమణముచేత - కాతర = బెఱుకుగల - అక్ష్యా = కన్నులుగలదైన, ధేన్వా = ఆవుచేత, నిరీక్ష్యమాణః = చూడఁబడుచున్నవాఁడుగనుకనే, సుతరాం = మిక్కిలి, దయాళుః సన్ = కనికరించువాఁడై, పునరపి = మరల, ఉవాచ = పలికెను.

తా.—శివకింకరుఁడైన సింహము ఇట్లు పలుకఁగా విని దిలీపమహారాజు ఆసింహము ఆక్రమించినందున భయాతురములయిన కన్నులతో తన్ను చూచుచున్న యావుపై మిక్కిలి కనికరముగలవాఁడై వెండియు నిట్లు వచించెను.

వ్యా.—నిశమ్యేతి.—దేవానుచరస్య ఈశ్వరకిఙ్కరస్య సింహస్య, వాచం నిశమ్య, మనుష్యదేవో రాజా పునరప్యువాచ; కింభూతః సన్ - తేన సింహేన యదధ్యాసితం ఆక్రమణం *'నపుంసకే భావే క్తః'- తేన, కాతరే అక్షిణీ యస్యాస్తయా *'బహుప్రీహౌ సక్థ్యక్ష్ణోః స్వాఙ్గాత్ షచ్' *'షిద్గౌరాదిభ్యశ్చే'తి జీష్ -'కిం వా వక్ష్య తీతి

భీత యేవ స్థిత యే త్యర్థః, ధేన్వా, నిరీక్ష్యమాణః, అత ఏవ సుతరాం దయాళుః సఞ్జ-సుతరా మి త్యత్ర * 'ద్వివచనవిభజ్యే'త్యాదినా సుశబ్దాత్ తరప్ * 'కిమే త్తిఙవ్యయ ఘా' త్యాదినా ఆమ్ప్రత్యయః * 'తద్ధిత శ్చాసర్వవిభక్తి రి' త్యవ్యయసంజ్ఞా.

క్షతాత్ కిల త్రాయత ఇ త్యుదగ్రః
క్షత్త్రస్య శబ్దో భువనేషు రూఢః;
రాజ్యేన కిం తద్విపరీతవృత్తేః ?
ప్రాణై రుపక్రోశమలీమసై ర్వా ? 53

టీక.—ఉదగ్రః = ఉత్కృష్టమయిన, క్షత్త్రస్య = క్షత్త్రజాతి యొక్క, శబ్దః = వాచకము, క్షతాత్ = నాశమునుండి, త్రాయతే = కాపాడు మన్నది, ఇతి = ఇట్లనువ్యుత్పత్తిచేత, భువనేషు = లోకములయందు, రూఢః కిల = ప్రసిద్ధ కెక్కినది గదా, తద్విపరీతవృత్తేః - తత్ = ఆక్షత్త్రశబ్దమునకు - విపరీత = విరుద్ధమయిన - వృత్తేః = వర్తనముగలవానికి, రాజ్యేన కిం = రాజ్య మేల? ఉప...సైః—ఉపక్రోశ = దూఱుచేత - మలీమసైః = మలినములయిన, ప్రాణై ర్వా కిమ్ = ప్రాణములు గాని ఏల.

తా.—క్షత్త్రజాతికి ఉత్కృష్టమయిన క్షత్త్రనామము 'నాశమునుండి రక్షించు నది' అనువ్యుత్పత్తిచేత లోకములలో ప్రసిద్ధమై యున్నది. ఆనామమునకు విరుద్ధ మయిన వర్తనగలవానికి రాజ్యమేల, నిందచే మలినము లయిన ప్రాణములు నేల?

వ్యా.—కి మువా చే త్యత్రాహ - క్షతా దితి.—'క్షణు హింసాయా మి'తి ధాతోః * సంపదాదిత్వాత్ క్విపి * గమాదీనా మితి వక్తవ్యా దనునాసికలోపే తుగాగమే సతి క్షు దితి రూపం సిద్ధం - క్షతో నాశాత్ త్రాయత ఇతి క్షత్త్రః * సు బితి యోగవిభాగా త్కప్రత్యయే - తా మేతాం వ్యుత్పత్తిం కవి గ్గ్రన్థోఽనుకారోతి క్షతా దిత్యాదినా, ఉదగ్రః ఉన్నతః, క్షత్త్రస్య క్షత్త్రవర్ణస్య, శబ్దో వాచకః క్షత్త్ర శబ్ద ఇత్యర్థః - సోఽయం క్షతాత్ త్రాయత ఇతి వ్యుత్పత్త్యా, భువనేషు, రూఢః కిల ప్రసిద్ధః ఖలు - నాశ్వకర్ణాది వ త్కేవలరూఢః, కింతు పఙ్కజాదివ ద్యోగరూఢ ఇత్యర్థః; అతః కి మిత్యత ఆహ - తస్య క్షత్త్రశబ్దస్య - విపరీత వృత్తేః విరుద్ధ వ్యాపారస్య - క్షతాత్ త్రాణ మకుర్వతః పునః, రాజ్యేన కిం - ఉపక్రోశమలీమసైః నిన్దామలినైః * 'ఉపక్రోశో జుగుప్సా చ కుత్సా నిన్దా చ గర్హణే' ఇత్యమరః * 'జ్యోత్స్నాతమిస్రే' త్యాదినా మలీమసశబ్దో నిపాతితః - నైః - ప్రాణై ర్వా కిం - నిన్దితస్య సర్వం వ్యర్థ మి త్యర్థః. ఏతేన ఏకాతపత్ర మిత్యాది శ్లోకద్వయోక్తం దత్తోత్తర మితి వేదితవ్యమ్.

కథం ను శక్యోఽనునయో మహర్షే
ర్విశ్రాణనా దన్యపయస్వినీనామ్?
ఇమా మనూనాం సురభే రవేహి;
రుద్రౌజసా తు ప్రహృతం త్వయాఽస్యామ్. 54

టీక.—మహర్షేః = వసిష్ఠమహామునియొక్క, అనునయో ను = కోపమును తీర్చుటయైనను, అన్య...నామ్ - అన్య = ఇతరములైన - పయస్వినీనాం = పాఁడియావుల యొక్క - విశ్రాణనాత్ = ఇచ్చుటవలన, కథం = ఎట్లు, శక్యః = సాధ్యము; ఇమాం = ఈధేనువును, సురభేః = కామధేనువుకంటె, అనూనామ్ = తక్కువకానిదానినిగా, అవేహి = ఎఱుఁగుము, అస్యాం = ఈయావునందు, త్వయా = నీచేత, ప్రహృతంతు = దెబ్బయన్ననో, రుద్రౌజసా - రుద్ర = ఈశ్వరునియొక్క - ఓజసా = శక్తిచేత.

తా.—ఇతరము లయిన పాఁడియావులను ఇచ్చి మహామునిని సమాధానపెట్టుటయైనను ఎట్లు సాధ్యపడును? ఈధేనువు కామధేనువుకంటె తక్కువది కా దని యెఱుంగుము; మఱి యీధేనువును నీవు కొట్టుట ఎట్లు గలిగిన దనిన, అది ఈశ్వరునిమహిమచేఁ గలిగినది గాని నీశక్తిచేతఁ గాదు.

వ్యా.—అథైకధేనో రిత్య స్యోత్తర మాహ - కథ మితి.—అనునయః క్రోధాపనయః - నుకారో వాకారార్థః - మహర్షే రనునయో వా, అన్యాసాం - పయస్వినీనాం దోగ్ధ్రీణాం గవాం, విశ్రాణనా ద్దానాత్ * 'విశ్రాణనం వితరణం స్పర్శనం ప్రతిపాదన'మి'త్యమరః, కథం శక్యః న శక్య ఇ త్యర్థః; అత్ర హేతు మాహ - ఇమాం గాం, సురభేః కామధేనోః * 'పఞ్చమీ విభక్తే'ఇతి పఞ్చమీ, అనూనా మన్యూనా, మవేహి. తర్హి కథం పరిభవోఽస్యా ఇ త్యత్రాహ - రుద్రేతి—అస్యాం గవి, త్వయా కర్త్రా ప్రహృతం తు ప్రహార స్తు*'నపుంసకే భావే క్తః', రుద్రౌజసా ఈశ్వరసామర్థ్యేన, న తు త వే త్యర్థః * 'సప్తమ్యధికరణే చే'తి సప్తమీ.

సేయం స్వదేహార్పణనిష్క్రయేణ
న్యాయ్యా మయా మోచయితుం భవత్తః,
న పారణా స్యా ద్విహతా తవైవం,
భవే దలుప్తశ్చ మునేః క్రియార్థః. 55

టీక.— సేయం = అట్టియీయావు, మయా = నాచేత, స్వదేహా...ణ— స్వ = నాదైన - దేహ = ఒడలియొక్క - అర్పణ = ఇచ్చుటయనెడి - నిష్క్రి

యేణ = వెలచేత, భవత్తః = నీవలననుండి, మోచయితుం=విడిపించుటకు, న్యాయ్యా = తగినది; ఏవం = ఇట్లుగానేని, తవ = నీయొక్క, పారణా = భోజనము, విహతా= పోఁగొట్టఁబడినది, న స్యాత్ = కాదు, మునేః = వసిష్ఠులవారియొక్క, క్రియార్థశ్చ - క్రియా = హోమాదికర్మ యనెడి - అర్థశ్చ=ప్రయోజనమును, అలుప్తః= లోపింపనిది, భవేత్ = అగును.

తా.—కావున నాయొడలిని వెలగా నిచ్చి అట్టిమహిమగలదైన యీయావును నీవలననుండి విడిపించుటయే తగును. అట్లు జరిగించుటచేత నీభోజనమునకు హాని యుండదు, మహర్షియొక్క హోమకార్యమును లోపింపదు.

వ్యా.—తర్హి కిం చికీర్షిత మత ఆహ - సేయ మితి.— సేయం గౌః, మయా, నిష్క్రియతే ప్రత్యాహ్రియతే అనేన పరిగృహీత మితి నిష్క్రియః ప్రతిచికీర్షకం * 'ఏరజి'త్యచ్ప్రత్యయః - స్వదేహార్పణ మేవ నిష్క్రియః - తేన, భవత్తః త్వత్తః *పఞ్చమ్యా స్తసిల్, మోచయితుం, న్యాయ్యా న్యాయా దనపేతా - యుక్తే త్యర్థః * 'ధర్మపథ్యర్థే'త్యాదినా యత్ప్రత్యయః; ఏవం సతి, తవ, పారణా భోజనం, విహతా న స్యాత్, మునేః, క్రియా హోమాదిః - సైవార్థః ప్రయోజనం, స చాలుప్తో భవేత్; స్వప్రాణాత్యయే నాపి స్వామిగురుధనం సంరక్ష్య మితి భావః

భవా న పీదం పరవా నవైతి
మహాన్ హి యత్న స్తవ దేవదారౌ,
స్థాతుం నియోక్తు ర్న హి శక్య మగ్రే
వినాశ్య రక్ష్యం స్వయ మక్షతేన. 56

టీక.— పరవాన్ = నాథవంతుఁడవయిన, భవానపి= నీవును, ఇదమ్=ఈనా చెప్పఁబోవునర్థమును, అవైతి = ఎఱుఁగుదువు; హి = ఎందువలననఁగా, తవ = నీకు, దేవదారౌ = దేవదారువృక్షము విషయమున, మహాన్ = గొప్ప, యత్నః = ప్రయత్నము,(కలదు); రక్ష్యం = కావఁదగినవస్తువును, వినాశ్య = నాశమునొందించి, స్వయం= తాను, అక్షతేన = గాయపడనివానికి, నియోక్తుః = స్వామియొక్క, అగ్రే = ఎదుర, స్థాతుం = నిలుచుటకు, శక్యం న హి = సాధ్యము కాదు గదా.

తా.—నీవును ఒకప్రభువును కొలుచుచున్నవాఁడవు గాన, నాచెప్పఁబోవు విషయము నీకును తెలిసినదే. నీకును ఈ దేవదారువృక్షమును రక్షించువిషయమున గొప్ప ప్రయత్నము కలదు గదా; కావ వలసినదానిని పాలియఁజేసి తాను గాయపడనిబంటు స్వామి యెదుట యెట్లు నిలువఁగలఁడు? కావున నాప్రాణ మయినను ఇచ్చి నాస్వామి దైన యీధేనువును కాచుటయే న్యాయ్యము.

వ్యా.—అత్ర భవా నేవ ప్రమాణ మి త్యాహ - భవా నితి.—పరవాన్ = స్వామిపరతన్త్రః, భవా నపి, ఇదం రక్ష్యమాణమ్, అవైతి వేత్తి * 'శేషేప్రథమః' ఇతి ప్రథమపురుషః - భవతా అనుభూయత ఏ వే త్యర్థః; కథ మి త్య త్రాహ - హి = యస్మాత్కారణాత్ * 'హి హేతా వవధారణ' ఇ త్యమరః, తవ, దేవదారౌ విషయే, మహాన్ అధికః - యత్నః - మహతా ప్రయత్నేన రక్ష్యత ఇ త్యర్థః; ఇదంశబ్దోక్త మర్థం దర్శయతి - స్థాతు మితి.—రక్ష్యం వస్తు, వినాశ్య నాశం గమయిత్వా, స్వయం, మత్కతేన అత్రణేన- నియోక్త్రే నేతి శేషః, నియోక్తుః స్వామినః,అగ్రే స్థాతుం న శక్యం; సర్వథా రక్ష్యం వస్తు ధేనురూప మవినాశ్య మే వేతి భావః.

కి మ ప్యహింస్య స్తవ చే న్మతోఽహం
యశశ్శరీరే భవ మే దయాళుః;
ఏకా న్త విధ్వంసిషు మద్విధానాం
పిణ్డే ష్వనాస్థా ఖలు భౌతికేషు. 57

టీక.—కిమపి = అట్లుగాక , అహం = నేను, తవ = నీకు, అహింస్యః = చంపఁదగనివాఁడనుగా, మత శ్చేత్ = తోఁచితినేని, తర్హి = అపక్షుమందు, మే = నాయొక్క, యశశ్శరీరే - యశః = కీర్తియనెడు - శరీరే = దేహమందు, దయాళుః = దయగానువాఁడవు, భవ = కమ్ము, మద్విధానాం = మావంటివారికి (వివేకులకు), ఏకా...షు - ఏకాన్త = తప్పకుండ - విధ్వంసిషు = నశించునవైన, భౌతికేషు = (పృథివ్యాది) భూతవికారము లయిన, పిణ్డేషు = దేహములయందు, అనాస్థా ఖలు = అనపేక్ష గదా.

తా.—నన్ను చంపఁగూడ దని తలంతువేని, ఈశరీరమును ప్రుచ్చుకొని శాశ్వత మయిన నా యశశ్శరీరమును కాపాడుము; మముబోంట్లకు తప్పక నశించునవైన పాంచ భౌతికశరీమందు అపేక్ష యుండదు గదా.

వ్యా.—సర్వథా చైత దపరిహార్య మే వే త్యాహ - కి మితి.—కిమపి కింవా, అహం తవ, అహింస్యః అవధ్యః, మత శ్చేత్, తర్హి, మే, యశ ఏవ శరీరం తస్మిన్, దయాళుః, భవ ; నను ముఖ్య మపేక్ష్య అముఖ్యశరీరే కోఽభినివేశ ఇ త్య త్రాహ - ఏకా న్తేతి - మ ద్విధా నాం మాదృశానామ్ వివేకినాం, ఏకాన్తవిధ్వంసిషు అవశ్యవినాశిషు, భౌతికేషు పృథివ్యాదిభూతవికారేషు,పిణ్డేషు శరీరేషు,అనాస్థా అనపేక్షా - ఖలు * 'ఆస్థా త్వాలమ్బ నాస్థాన య త్నాపేక్షాసు కథ్యత' ఇతి విశ్వః.

సంబన్ధ మాభాషణపూర్వ మాహు,
ర్వృత్తః స నౌ సంగతయో ర్వనాన్తే;
త ద్భూతనాథానుగ, నార్హసి త్వం
సంబన్ధినో మే ప్రణయం విహన్తుమ్. 58

టీక.—సంబన్ధం = స్నేహమును, ఆభా...ర్వమ్- ఆభాషణ= సంభాషణమే - పూర్వం = కారణముగాఁగలదానినిగా, ఆహుః = చెప్పుదురు; సః = ఆసంబంధము, వనాన్తే = అడవిప్రదేశములో, సంగతయోః = కలసినట్టి, నౌ = మనకు ఇద్దఱకును, వృత్తః = జరిగినది; తత్ = కావున, భూ...గ —భూతనాథ = శివునియొక్క - అనుగ = కింకరుఁడా, సంబన్ధినః=స్నేహితుఁడనయిన, మే = నాయొక్క, ప్రణయం= ప్రార్థనను, విహన్తుం = భంగపఱుచుటకు, నార్హసి = తగవు.

తా.—మాటలాడుటయే స్నేహమునకు కారణ మందురు; అట్టిస్నేహము మనకు ఈయడవిలో కలిగినది; కనుక ఓయి ఈశ్వరకింకరుఁడా, నీవు స్నేహితుఁడ నయిన నా ప్రార్థనను భంగపఱుచుట యుక్తముకాదు.

వ్యా.—సౌహార్దా దనుసరణీయోఽస్మీ త్యాహ - సంబన్ధ మితి.—సంబన్ధం సఖ్యమ్, ఆభాషణ మాలాపః - పూర్వం కారణం - యస్య తమ్ - ఆహుః * 'స్యా దాభాషణ మాలాప' ఇ త్యమరః. సః తాదృక్సంబన్ధః, వనాన్తే, సంగతయోః, నౌ ఆవయోః, వృత్తః జాతః; తత్ తతః, హే భూతనాథానుగ శివానుచర - ఏతేన తస్య మహత్త్వం సూచయతి, అత ఏవ, సంబన్ధినః మిత్రస్య, మే, ప్రణయం యాచ్ఞాం * 'ప్రణయః స్యాత్ పరిచయే యాచ్ఞాయాం సౌహృదేఽపి చే' తి యాదవః * 'ప్రణయా స్త్వమీ విస్రమ్భ యాచ్ఞా ప్రేమాణ' ఇ త్యమర శ్చ, విహన్తుం నార్హసి.

త థేతి గాం ముక్తవతే దిలీపః
సద్యః ప్రతిష్టమ్భ విముక్తబాహుః,
సన్న్యస్తశస్త్రో హరయే స్వదేహ
ముపానయత్ పిణ్డ మి వామిషస్య. 59

టీక.—త థేతి = అట్లేకానిమ్మని, గాం = ఆవును, ముక్తవతే = వదలిన, హరయే = సింహమునకొఱకు, సద్యః = తత్క్షణమే, ప్రతి...హుః - ప్రతిష్టమ్భ = నిర్బంధమునుండి - విముక్త = విడువఁబడిన - బాహుః = భుజముగలవాఁడై, దిలీపః= దిలీపమహారాజు, సన్న్యస్తశస్త్రః సన్ - సన్న్యస్త= విడువఁబడిన - శస్త్రః సన్ =

ఆయుధములు గలవాఁడై, స్వ దేహం = తనదైన శరీరమును, ఆమిషస్య = మాంసము యొక్క, పిణ్డ మివ = కబళమునుం బోలె, ఉపానయత్ = సమర్పించెను.

తా.—అందులకు సమ్మతించి సింహము నందినిని విడిచెను. తత్క్షణమే దిలీపమహారాజునకు బాహువు స్తంభనము తీఱి స్వాధీనమాయెను. అంత నాతఁడు ఆయుధములను వదలిపెట్టి మాంసపుముద్దవలె తనదేహమును సింహమునకు అర్పించెను.

వ్యా.—తథేతి.—త థేతి గాం ముక్తవతే త్యక్తవతే, హరయే సింహాయ *'కపౌ సింహే చ సౌవర్ణే వర్ణే విష్ణౌ హరిం విదు రి' తి శాశ్వతః, సద్యః తత్క్షణే - ప్రతిష్టమ్భాత్ నిర్బన్ధాత్ - విముక్త బాహుః ముక్త హస్తః, దిలీపః, సన్న్యస్తశస్త్రః - త్యక్తాయుధః సన్, స్వదేహం, ఆమిషస్య మాంసస్య * 'పలలం క్రవ్య మామిష మి, త్యమరః, పిణ్డం కబళ మివ, ఉపానయత్ సమర్పితవాన్ ; ఏతేన నిర్మమత్వ ముక్తమ్.

తస్మిన్ క్షణే పాలయితుః ప్రజానా
ముత్పశ్యతః సింహనిపాత ముగ్రమ్,
అవాఙ్ముఖ స్యోపరి పుష్పవృష్టిః
పపాత విద్యాధరహస్తముక్తా. 60

టీక.—తస్మిన్ క్షణే=ఆ నిముసమున, ఉగ్రం = ఘోరమైన, సింహనిపాతం- సింహ = సింహముయొక్క - నిపాతం = పాటును, ఉత్పశ్యతః = ఎదురునూచుచు, అవాఙ్ముఖస్య = అధోముఖుఁడయిన, ప్రజానాం = జనులయొక్క, పాలయితుః = ఏలికయైన దిలీపమహారాజుయొక్క, ఉపరి=మీఁదను, విద్యా...క్తా - విద్యాధర=విద్యాధరులయొక్క - హస్త=చేతులచేత - ముక్తా=విడియఁబడిన, పుష్ప వృష్టిః - పుష్ప= పువ్వులయొక్క - వృష్టిః = వాన, పపాత = పడెను.

తా. —ఆక్షణమున అధోముఖుఁడై తనమీఁద ఘోరముగా సింహము పడు నని ఎదురునూచుచున్న దిలీపమహారాజుమీఁద ఆకాశమునుండి విద్యాధరులు పూలవాన గురిసిరి.

వ్యా.—తస్మిన్నితి.—తస్మిన్ క్షణే, ఉగ్రం సింహనిపాతమ్, ఉత్పశ్యతః ఉత్ప్రేక్షమాణస్య తర్కయత ఇ త్యర్థః, అవాఙ్ముఖస్య అధోముఖస్య, ప్రజానాం పాలయితుః రాజ్ఞః, ఉపరి ఉపరిష్టాత్ * 'ఉప ర్యుపరిష్టా ది' తి నిపాతః, విద్యాధరాణాం దేవతావిశేషాణాం - హస్తైః - ముక్తా, పుష్పవృష్టిః, పపాత అపతత్.

ఉత్తిష్ఠ వత్సే త్యమృతాయమానం
వచో నిశమ్యోత్థిత ముత్థితః సన్,

దదర్శ రాజా జననీ మివ స్వాం,
గా మగ్రతః, ప్రస్రవిణీం న సింహమ్. 61

టీక.— రాజా = దిలీపమహారాజు, హే వత్స = ఓయి అబ్బాయీ, ఉత్తిష్ఠ = లే, ఇతి = ఇట్లని, ఉత్థితం=పుట్టినదై, అమృతాయమానం = అమృతమువలెనాచరించుచున్న, వచః = వాక్యమును, నిశమ్య = విని, ఉత్థితః సన్ = లేచినవాఁడై, అగ్రతః= ఎదుట, ప్రస్రవిణీం = పాలుచేఁపియున్న, గాం = ఆవును, స్వాం = తనదయిన, జననీ మివ = తల్లినింబోలె, దదర్శ = చూచెను, సింహం తు= సింగమునో, న దదర్శ= చూడ లేదు.

తా.—ఆసమయమందు దిలీపమహారాజునకు 'అబ్బాయీ లేరా' అని అమృతప్రాయమైనవాక్యము వినఁబడెను. అతఁడు దానిని విని లేచి చూడఁగా తనముందు తల్లివలె పాలుచేఁపుచు నందినీధేనువు అగపడెను, సింహము అగపడలేదు.

వ్యా.—ఉత్తిష్ఠేతి.—రాజా దిలీపః, అమృతవ దాచర తీతి అమృతాయమానం * 'ఉపమానా దాచారే క్యచ్' తత శ్శానచ్, ఉత్థిత ముత్పన్నం, హే వత్స ఉత్తిష్ఠేతి వచో, నిశమ్య శ్రుత్వా, ఉత్థితః సన్, అగ్రతః అగ్రే, ప్రస్రవః క్షీరస్రావో౽స్యా అ స్తీతి ప్రస్రవిణీ - తాం, గాం, స్వాం జననీ మివ దదర్శ, సింహం తు న దదర్శ.

తం విస్మితం ధేను రువాచ "సాధో,
మాయాం మ యోద్భావ్య పరీక్షితో౽సి;
ఋషిప్రభావా న్మయి నాన్తకో౽పి
ప్రభుః ప్రహర్తుం; కిము తాన్యహింస్రాః. 62

టీక.—విస్మితం = ఆశ్చర్యపడిన, తం= ఆదిలీపమహారాజుతో, ధేనుః=నందిని, ఉవాచ = పలికెను, హే సాధో = ఓయి సత్పురుషుఁడా, మయా = నాచేత, మాయాం = మాయను, ఉద్భావ్య = కల్పించి, పరీక్షితః = పరీక్షింపఁబడినవాఁడవు, అసి = అయితివి; ఋషిప్రభావాత్ - ఋషి = వసిష్ఠులవారి - ప్రభావాత్ = మహిమవలన, అన్తకో౽పి = యముఁడును, మయి = నామీఁద, ప్రహర్తుం = దెబ్బవేయుటకు, ప్రభుః = సమర్థుఁడు, న = కాఁడు, అన్యహింస్రాః - అన్య = కడమ - హింస్రాః = ఘాతుకములు, కిముత = బొత్తిగా, న ప్రభవః=సమర్థములు గావు.

తా.—అందులకు ఆశ్చర్యపడుచున్న దిలీపమహారాజుతో నందినీధేనువు ఇట్లు పలికెను; 'ఓయి సాధూ నిన్ను పరీక్షించుటకై నేను ఈమాయను గల్పించితిని; వసిష్ఠుల

వారిప్రభావముచేత నన్ను యముఁడు సయితము చెనకలేఁడు, తక్కిన ఘాతుకముల మాట చెప్పవలయునా ?

వ్యా.—త మితి.—విస్మితమ్ ఆశ్చర్యగతం * కర్తరి క్తః, తం దిలీపం, ధేను రువాచ - కి మి త్యత్రాహ—హే సాధో, మయా, మాయామ్, ఉద్భావ్య కల్పయిత్వా, పరీక్షితోఽసి; ఋషిప్రభావాత్, అన్తకోఽపి మయి ప్రహర్తుం, న ప్రభుః న సమర్థః, అన్యే - హింస్రాః ఘాతుకాః * 'శరారు ర్ఘాతుకో హింస్ర' ఇ త్యమరః * 'నమి కమ్పి' త్యాదినా రప్రత్యయః, కిముత సుష్ఠు న ప్రభవ ఇతి యోజ్యం * 'బలవత్ సుష్ఠు కిముత స్వ త్య తీవ చ నిర్భర' ఇత్యమరః.

"భక్త్యా గురౌ మ య్యనుకమ్పయా చ
ప్రీతాఽస్మి తే పుత్త్ర; వరం వృణీష్వ;
న కేవలానాం పయసాం ప్రసూతి
మవేహి మాం కామదుఘాం ప్రసన్నామ్." 63

టీక.—హేపుత్త్ర = ఓనాకుమారుఁడా, గురౌ = వసిష్ఠులవారియందు, భక్త్యా = భక్తిచేతను, మయి = నాయందు, అనుకమ్పయా చ = కనికరముచేతను, తే = నీయందు, ప్రీతా = సంతుష్టురాలను, అస్మి = అయితిని; వరం = కోరికను, వృణీష్వ = కోరుము. తథా హి = అదే సరి, మాం = నన్ను, పయసాం కేవలానాం = పాలకు మాత్రమే, ప్రసూతిం = కారణమునుగా, న అవేహి = తలంపకుము, కిం తు = మఱియేమునిన, ప్రసన్నాం = అనుగ్రహించితి నేని, కామదుఘాం - కామ = కోరినయర్థములను - దుఘాం = పిదుకుదానినిగా, (అవేహి = తెలిసికొనుము.)

తా.—ఓరి పుత్త్రుఁడా! నీగురుభక్తికిని, నాయందలి నీకనికరమునకును నిన్ను మెచ్చుకొంటిని, వర మడుగుము, ఇచ్చెదను. నన్ను పాలుమాత్రము పిదికెదు గోమాత్రమునుగా తలంపకుము, అనుగ్రహించితి నేని కోరినవరములు పిదుకుదు నని యెఱుంగుము.

వ్యా.—భ క్త్యేతి.—హే పుత్త్ర, గురౌ భక్త్యా, మయి అనుకమ్పయా చ, తే తుభ్యం - ప్రీతాస్మి * 'క్రియాగ్రహణ మపి కర్తవ్య మి' తి చతుర్థీ, వరం దేవేభ్యో వరణీయ మర్థం * 'దేవా ద్వృతే వరః శ్రేష్ఠే త్రిషు క్లీబం మనాక్ప్రియ ఇ' త్యమరః, వృణీష్వ = స్వీకురు, తథాహి - మాం కేవలానాం పయసాం, ప్రసూతిం కారణం, నావేహి న విద్ధి, కిం తు - ప్రసన్నాం మాం, కామాన్ దోగ్ధీతి కామదుఘా - తామ్, అవేహి విద్ధి.

తత స్సమానీయ స మానితార్థీ హస్తౌ స్వహస్తార్జితవీరశబ్దః
వంశస్య కర్తార మనన్తకీర్తిం సుదక్షిణాయాం తనయం యయాచే. 64

టీక.—తతః = అంతట, మానితార్థీ - మానిత = సమ్మానింపఁబడిన - అర్థీ = యాచకులుగలవాఁడును, స్వ...బ్దః—స్వ = తనవైన - హస్త = బాహువులచేత - అర్జిత = సంపాదింపఁబడిన - వీర = వీరుఁడనెడి - శబ్దః = పేరుగలవాఁడును, (అగు), సః = ఆదిలీపమహారాజు, హస్తౌ = చేతులను, సమానీయ = జోడించి, వంశస్య = కులమునకు, కర్తారం = ప్రవర్తకుఁడును, అనన్తకీర్తిం - అనన్త = శాశ్వతమయిన - కీర్తిం = యశస్సుగలవాఁడును, (అగు), తనయం = పుత్త్రుని, సుదక్షిణాయాం = సుదక్షిణాదేవియందు, యయాచే = కోరెను.

తా.— మహోదారతయు బాహుబలముచేత శత్రువులను జయించి వీరుఁడని ఖ్యాతికెక్కినవాఁడును అదీనుఁడును అయిన దిలీపమహారాజు దీనునివలె చేతులు జోడించుకొని తనవంశమునకు కర్తయు శాశ్వతయశుఁడును అగు పుత్త్రుని సుదక్షిణాదేవియందు అనుగ్రహింపు మని వేఁడెను.

వ్యా.—తత ఇతి.—మానితార్థీ, స్వహస్తార్జితో వీర ఇతి శబ్దో యేన సః - ఏతేన దాతృత్వం దైన్యరాహిత్యం చోక్తం, స రాజా, హస్తౌ, సమానీయ సంధాయ - అఞ్జలిం బద్ధ్వే త్యర్థః, వంశస్య కర్తారం ప్రవర్తయితారం - అత ఏవ రఘుకుల మితి ప్రసిద్ధం, అనన్తకీర్తిం స్థిరయశసం, తనయం, సుదక్షిణాయాం, యయాచే.

సంతానకామాయ తథేతి కామం
రాజ్ఞే ప్రతిశ్రుత్య పయస్వినీ సా
'దుగ్ధ్వా పయః పత్త్రపుటే మదీయం
పుత్త్రోపభుఙ్క్ష్వే'తి త మాదిదేశ. 65

టీక.— సా పయస్వినీ = ఆ పాలయావు, సంతానకామాయ - సంతాన = సంతానమును - కామాయ = కోరుచున్న, రాజ్ఞే = రాజుకొఱకు, తథేతి = అట్లే కానిమ్మని, కామం = వరమును, ప్రతిశ్రుత్య = ప్రతిజ్ఞచేసి, హేపుత్త్ర = ఓయికొడుకా, మదీయం = నావయిన, పయః = పాలను, పత్త్రపుటే = ఆకుదొప్పయందు, దుగ్ధ్వా = పిదికి, ఉపభుఙ్క్ష్వ = త్రాగుము, ఇతి = అట్లని, తం = ఆతనిని, ఆదిదేశ = ఆజ్ఞాపించెను.

తా.—అంతట నందిని పుత్త్రుని కోరినయాదిలీపమహారాజునకు వల్లె యని యాతని కోరిన వరము నిచ్చి, 'ఓయి నాపట్టీ, నాపాలను ఆకుదొప్పలో పిదికి త్రాగుము' అని యాజ్ఞాపించెను.

వ్యా—సంతానేతి.—సా పయస్వినీ గౌః, సంతానం కామయత ఇతి సంతాన కామః- తస్మై రాజ్ఞే, త థేతి, కామ్యత ఇతి కామో వరః - తం, ప్రతిశ్రుత్య ప్రతిజ్ఞా య, హేపుత్ర, మదీయం పయః, పత్రపుటే పత్రనిర్మితపాత్రే, దుగ్ధ్వా, ఉపభు జ్క్ష్వ పి బేతి, తం నృపమ్, ఆదిదేశ ఆజ్ఞాపితవతీ.

వత్సస్య హోమార్థవిధే శ్చ శేషం
గురో రనుజ్ఞా మధిగమ్య, మాతః,
ఊధస్య మిచ్ఛామి త వోపభోక్తుం
షష్ఠాంశ ముర్వ్యా ఇవ రక్షితాయాః. 66

టీక.—హే మాతః=అమ్మా, వత్సస్య = దూడ త్రాగినదానియొక్కయు, హోమార్థ విధే శ్చ - హోమ=వేలిమి యనెడు - అర్థ=ప్రయోజనముయొక్క - విధే శ్చ= అనుష్ఠానముయొక్కయు, శేషం = మిగతదైన, తవ = నీయొక్క, ఊధస్యం = పాలను, రక్షితాయాః = పాలింపఁబడిన, ఉర్వ్యాః = భూమియొక్క, షష్ఠాంశ మివ - షష్ఠ = ఆఱవ - అంశమివ = భాగమునుంబలె, గురోః = వసిష్ఠులవారియొక్క, అనుజ్ఞాం = సెలవును, అధిగమ్య = పొంది, ఉపభోక్తుమ్ = త్రాగుటకు, ఇచ్ఛామి= కోరుచున్నాను.

తా.—ఓ తల్లీ, దూడ త్రాగఁగా, హోమమునకు వినియుక్తము కాఁగా మిగులునట్టి నీ పాలను గురువులవారిసెలవును పొంది త్రాగఁ గోరుచున్నాను.

వ్యా.—వత్స స్యేతి.—హే మాతః, వత్సస్య వత్సపీతస్య శేషం - వత్సపీతావశిష్ట మి త్యర్థః, హోమ ఏ వార్థ స్తస్య - విధి రనుష్ఠానం - తస్య చ శేషం - హుతావశిష్ట మిత్యర్థః, తవ, ఊధసి భవమ్, క్షీరం * 'శరీరావయవా చ్చే'తి యత్ప్ర త్యయః, రక్షితాయాః, ఉర్వ్యాః వసుధాయాః * 'వసు ధోర్వీ వసుధ రే' త్యమరః, షష్ఠాంశం షష్ఠభాగ మివ, ఋషే రనుజ్ఞామ్, అధిగ మ్యాపగమ్య, ఉపభోక్తు మిచ్ఛామి.

ఇత్థం క్షితీశేన వసిష్ఠధేను
ర్విజ్ఞాపితా ప్రీతతరా బభూవ;
తదన్వితా హైమవతా చ్చ కుక్షేః
ప్ర త్యాయయా వాశ్రమ మశ్రమేణ. 67

టీక.—ఇత్థం=ఇట్లని, క్షితీశేన = రాజుచేత, విజ్ఞాపితా = విన్నవింపఁబడినదై,

వసిష్ఠధేనుః - వసిష్ఠ =వసిష్ఠులవారియొక్క - ధేనుః = ఆవు, ప్రీతతరా = మఱియు సంతోషించినది, బభూవ = ఆమెను; తదన్వితా - తత్ = ఆతనితోడ - అన్వితా = కూడుకొన్నదై, హైమవతాత్ = హిమవత్పర్వతసంబంధియైన, గుహేః = గుహనుండి, అశ్రమేణ = అనాయాసముగా, ఆశ్రమమ్= ఆశ్రమమునకు, ఆయయౌ చ = రానుగూడ వచ్చెను.

తా.—రాజు ఇట్లు విన్నవించుకొనఁగా నందిని మఱియు సంతోషించి ఆతనితోఁ గూడ అనాయాసముగా తపోవనమునకు వచ్చెను.

వ్యా.—ఇత్థ మితి.—ఇత్థం, క్షితీశేన దిలీపేన, విజ్ఞాపితా, వసిష్ఠధేను ర్నన్దినీ, ప్రీతతరా పూర్వం శుశ్రూషయా ప్రీతా సంప్ర త్యనయా విజ్ఞాపనయా ప్రీతతరా అతి సంతుష్టా, బభూవ; తదన్వితా - తేన దిలీపేన - యుక్తా, హైమవతాత్ హిమవత్సం బన్ధినః, గుహేః గుహాయాః సకాశాత్, అశ్రమేణ అనాయాసేన, ఆశ్రమం ప్రతి, ఆయ యౌ ఆగతా.

తస్యాః ప్రసన్నేన్దుముఖః ప్రసాదం
గురు ర్నృపాణాం గురవే నివేద్య,
ప్రహర్షచిహ్నానుమితం ప్రియాయై
శశంస వాచా పునరుక్త మేవ. 68

టీ.— ప్రసన్నేన్దుముఖః - ప్రసన్న = వికాసమొందిన - ఇన్దు=చంద్రునివంటి- ముఖః = ముఖముగలవాఁడై, నృపాణాం = రాజులకు, గురుః= గురువైన దిలీపుఁడు, ప్రహర్ష...మితం - ప్రహర్ష= సంతోషముయొక్క - చిహ్న = చిహ్నలచేత - అనుమి తం = ఊహింపఁబడిన, తస్యాః = ఆధేనువు యొక్క, ప్రసాదమ్ = అనుగ్రహమును, పునరుక్త మేవ=మరల చెప్పఁబడిన దగునట్లుగా, వాచా = మాటచేత, గురవే = వసి ష్ఠులవారికి, నివేద్య = విన్నవించి, ప్రియాయై = ప్రియకు, శశంస = చెప్పెను.

తా.—రాజాధిరాజయిన దిలీపుఁడు నందినీధేనువుయొక్క అనుగ్రహమును, తాను చెప్పకముందే తనసంతోషచిహ్నములచేత తెలిసినదానినే, వాగ్రూపముగా గురువునకు విన్నవించి, పిమ్మట, ప్రియకుం జెప్పెను.

వ్యా.—తస్యా ఇతి— ప్రసన్నమ్ ఇన్దు రివ ముఖం యస్య సః, నృపాణాం గురుః దిలీపః, ప్రహర్షచిహ్నైః ముఖరాగాదిభిః - అనుమిత మభ్యూహితం, తస్యాః ధేనోః, ప్రసాద మనుగ్రహం, ప్రహర్షచిహ్నై రేవ జ్ఞాతత్వాత్, పునరుక్త మేవ,వాచా గురవే, నివేద్య విజ్ఞాప్య, పశ్చాత్ ప్రియాయై, శశంస కథితవాన్; కథిత స్యైవ కథనం

పునరుక్తిః - న చేహ తదస్తి - కిం తు - చిహ్నైః కథితప్రాయత్వాత్ పునరుక్త మివ స్థిత మి త్యుత్ప్రేక్షా.

స నన్దినీస్తన్య మనిన్దితాత్మా
సద్వత్సలో వత్సహుతావశేషమ్
పపౌ వసిష్ఠేన కృతాభ్యనుజ్ఞః
శుభ్రం యశో మూర్త మి వాతితృష్ణః. 69

టీక.—అనిన్దితాత్మా.—అనిన్దిత = దూషింపఁబడని - ఆత్మా = స్వభావముకలవాఁడును, సద్వత్సలః - సత్ = సాధువులయందు - వత్సలః = స్నేహముగలవాఁడును, (అయిన), సః = ఆదిలీపమహారాజు, వసిష్ఠేన=వసిష్ఠులవారిచేత, కృతాభ్యనుజ్ఞః సన్ - కృత = చేయఁబడిన - అభ్యనుజ్ఞః సన్ = అనుమతి గలవాఁడై, వత్స...షం - వత్స = దూడ (కుడిచినదాని) యొక్కయు - హుత = వేలిమియొక్కయు - అవశేషం = మిగత యైనట్టి, నన్దినీస్తన్యం - నన్దినీ=నందినీధేనువు యొక్క - స్తన్యం = క్షీరమును, శుభ్రం తెల్లనిదై, మూర్తం = రూపుదాల్చిన - యశ ఇవ= కీర్తినిబలె, అతితృష్ణః సన్ = మిక్కిలి కోరిక గలవాఁడై, పపౌ = త్రాగెను.

తా.—అనిందితస్వభావుఁడైన దిలీపమహారాజు వసిష్ఠులవారి సెలవుపొందఁద, దూడ కును వేలిమికిని, ఉపయోగపడఁగా మిగిలినట్టి నందినీక్షీరమును, రూపొందిన తనకీర్తియో యనునట్లుగా, మిక్కిలి ఆసక్తితో త్రాగెను.

వ్యా.—స ఇతి- అనిన్దితాత్మా అగర్హితస్వభావః,సత్సు- వత్సలః ప్రేమవాన్- సద్వత్సలః * 'వత్సాంసాభ్యాం కామ బల' ఇతి లచ్ప్రత్యయః, స దిలీపః, వసిష్ఠేన, కృతాభ్యనుజ్ఞః కృతానుమతిః - సన్, వత్సస్య హుతస్య చ అవశేషం పీతహుతావశిష్టం, నన్దిన్యాః - స్తన్య క్షీరం, శుభ్రం, మూర్తం పరిచ్ఛిన్నం - యశ ఇవ, అతితృష్ణః సన్, పపౌ.

ప్రాతర్యథోక్తవ్రతపారణాన్తే
ప్రాస్థానికం స్వస్త్యయనం ప్రయుజ్య
తౌ దమ్పతీ స్వాం ప్రతి రాజధానీం
ప్రస్థాపయామాస వశీ వసిష్ఠః. 70

టీక.—వశీ = జితేంద్రియుఁడయిన, వసిష్ఠః=వసిష్ఠముని, ప్రాతః=ప్రాతఃకాల

మందు, యథో...న్తే—యథోక్త = మున్ను చెప్పఁబడిన - వ్రత = గోసేవావ్రతము యొక్క - పారణా = పారణయొక్క - అన్తే = సమాప్తియందు, ప్రాస్థానికం = ప్రయాణోచితమయిన, స్వస్త్యయనం = ఆశీర్వచనమును, ప్రయుజ్య = ప్రయోగించి, తౌ దమ్పతీ = ఆ భార్యాభర్తలను, స్వాం = వారిదయిన, రాజధానీం ప్రతి = పట్టణమును గూర్చి, ప్రస్థాపయామాస = పంపించెను.

తా.—జితేంద్రియుఁడు వసిష్ఠమహాముని మఱునాఁడు తెల్లవాఱఁగానే ఆదంపతులను గోసేవావ్రత పారణమైనతర్వాత, ప్రయాణోచితముగా ఆశీర్వదించి, వారి రాజధానికి పంపెను.

వ్యా.—ప్రాత రితి.—వశీ జితేన్ద్రియః వసిష్ఠః, ప్రాతః, యథోక్తస్య పూర్వోక్తస్య - వ్రతస్య గోసేవారూపస్య - అఙ్గభూతా యా పారణా - తస్యా అన్తే, ప్రాస్థానికం ప్రస్థానకాలే భవం తత్కాలోచిత మి త్యర్థః * 'కాలాట్ఠఞ్' ఇతి ఠఞ్ ప్రత్యయః * 'యథాకథంచిత్ గుణవృత్త్యా కాలే వర్తమానాత్ ప్రత్యయ ఇష్యత' ఇతి వృత్తికారోక్తిః, ఈయతే ప్రాప్యతే అనే నేత్యయనం- స్వస్త్యయనం శుభావహ మాశీర్వాదం, ప్రయుజ్య, తౌ దమ్పతీ సుదక్షిణాదిలీపౌ, స్వాం రాజధానీం ప్రతి ప్రస్థాపయామాస.

ప్రదక్షిణీకృత్య హుతం హుతాశ-
మనన్తరం భర్తు రరున్ధతీం చ,
ధేనుం సవత్సాం చ, నృపః ప్రతస్థే
సన్మఙ్గళోదగ్రతర ప్రభావః. 71

టీక.—నృపః = దిలీపమహారాజు, హుతం = హవిస్సుచేత జ్వలితము సేయఁబడిన, హుతాశం = అగ్నిని, భర్తుః = పెనిమిటియైన వసిష్ఠమహామునికంటె, అనన్తరం = తర్వాత, అరున్ధతీం చ = అరుంధతీదేవిని, సవత్సాం = దూడతోఁగూడిన, ధేనుం చ = నందినీధేనువును, ప్రదక్షిణీకృత్య = వలగొని, సన్మఙ్గ...వః సన్ - సత్ = మంచి - మఙ్గళైః = శుభాచరణములచేత - ఉదగ్రతర = మిక్కిలి యుత్కృష్ట మయిన - ప్రభావః సన్ = మహిమగలవాఁడై, ప్రతస్థే = తరలెను.

తా.— దిలీపమహారాజు హవిస్సుచేత వెలుంగుచున్న యగ్నిని, వసిష్ఠులవారిని, అరుంధతీదేవిని, దూడతోఁగూడ నందినీధేనువును, వరుసగా ప్రదక్షిణము చేసి, మంచి మంగళకార్యములచేత తనప్రభావము పెంపొందుచుండఁగా, తరలెను.

వ్యా.—ప్రదక్షిణీకృ త్యేతి.—నృపః, హుతం హవిషా ప్రజ్వలితం, హుత మశ్నాతీతి హుతాశః అగ్నిః - తం * కర్మణ్యణ్, భర్తుః మునేః, అనన్తరం ప్రదక్షిణా

నన్తర మిత్యర్థః, అరున్ధతీం చ, సవత్సాం ధేనుం చ, ప్రదక్షిణీకృత్య ప్రగతో దక్షిణం ప్రదక్షిణం * 'తిష్ఠద్గుప్రభృతీని చే' త్యవ్యయీభావః - తతః చ్విప్రత్యయః - అప్రదక్షిణం ప్రదక్షిణం సంపద్యమానం కృత్వా - ప్రదక్షిణీకృత్య, సద్భిః - మఙ్గళైః ప్రదక్షిణాదిభిః మఙ్గళాచరణైః - ఉదగ్రతరప్రభావ సఙ్, ప్రతస్థే.

శ్రోత్రాభిరామధ్వనినా రథేన స ధర్మపత్నీసహితః సహిష్ణుః
యయావనుద్ఘాతసుఖేన మార్గే స్వేనేవ పూర్ణేన మనోరథేన. 72

టీక....ధర్మ...తః - ధర్మపత్నీ = సహధర్మచారిణి యయిన సుదక్షిణాదేవితో - సహితః = కూడినవాఁడయి, సహిష్ణుః = (వ్రతాదిదుఃఖమును) ఓర్చువాఁడయిన, సః = ఆదిలీపమహారాజు, శ్రోత్రా...నా - శ్రోత్ర=వీనులకు - అభిరామ= సుఖకరమైన - ధ్వనినా = ధ్వనిగలదియు, మార్గే = దారిలో,అనుద్ఘాతసుఖేన - అనుద్ఘాత=ఒడుదొడుకులులేమిచే - సుఖేన=సుఖకరమును,(అయిన), రథేన= తేరిచేత, పూర్ణేన =సఫలమయిన, స్వేన = తనదయిన, మనోరథేన ఇవ = అభిలాషముచేతనుం బోలె, యయౌ= చనియెను.

తా.—వ్రతాదిఖేదమును ఓర్చునట్టి యారాజు ధర్మభార్యతోఁ గూడుకొన్నవాఁడై దారిలో చెవుల కింపుగా ధ్వనిసేయుచున్నదై ఒడుదొడుకులు కుదుపులు లేక సుఖముగా పోవునదైన తేరిచేత, ప్రతిబంధకములు లేకుండ నెఱవేఱినదై వీనులవిందైన వినికిగల తన మనోరథముచేతనుం బోలె, చనియెను.

వ్యా.—శ్రోత్రాభిరా మేతి.—ధర్మపత్నీసహితః, సహిష్ణుః వ్రతాదిదుఃఖసహనశీలః, స నృపః, శ్రోత్రాభిరామధ్వనినా శ్రవణోత్సవస్వనేన, మార్గే, అనుద్ఘాతేన పాషాణాద్యప్రతిహతేన - సుఖః సుఖకరః - తేన, రథేన, స్వేన, పూర్ణేన సఫలేన, మనోరథే నేవ, యయౌ; మనోరథపక్షే ధ్వనిః శ్రుతిః - అనుద్ఘాతః ప్రతిబన్ధనివృత్తిః.

త మాహితౌత్సుక్య మదర్శనేన
ప్రజాః ప్రజార్థవ్రతకర్శితాఙ్గం
నేత్రైః పపు స్తృప్తి మనాప్నువద్భి
ర్నవోదయం నాథ మి వౌషధీనామ్. 73

టీక.—అదర్శనేన= కనఁబడనందున (దేశాంతరగమనముచేత నని రాజపరము - (కళానాశముచేత నని చంద్రపరము), ఆహితౌత్సుక్యం - ఆహిత = కలిగింపఁ

బడిన - ఔత్సుక్యం=ఉత్కంఠగలవానిని, ప్రజా...ఙ్గం - ప్రజార్థ=సంతానార్థమైన - (లోకహితార్థమైన చం) - వ్రత = గోసేవానియమముచేత - (కళాదాననియమముచేత చం.) - కర్శిత=కృశింపఁజేయఁబడిన - అఙ్గం = శరీరముగలవానిని, నవోదయం - నవ= నూతనమయిన - ఉదయం = అభ్యుదయము - (పొడుపు చం.) - గలవానిని, తం= ఆదిలీపమహారాజును, ప్రజాః= ప్రజలు, తృప్తిం = తనివిని, అనాప్నువద్భిః= పొందని, నేత్రైః = కన్నులతో, ఓషధీనాం = లతలయొక్క, నాథ మివ = ప్రభువయిన చంద్రునివలె, పపుః = త్రాగిరి.

తా.—దేశాంతరగతుఁడయినందున అప్పటివఱకును కనఁబడనివాఁడయి,యప్పుడు చూచుటకు ఆసగొలుపుచు, సంతతికొఱకైన గోసేవావ్రతముచేత దేహము కృశించియుండఁగా, క్రొత్తమేలును పొంది వచ్చినవానిని ఆదిలీపమహారాజును, ప్రజలు - కళాక్షయముచేత కంటికగపడకయుండినవాఁడై, విదియనాఁడు, చూడ నాసగొలుపుచు, లోకహితార్థము దేవతలకు కళలను త్రాగనొసంగునియమముచేతఁ కృశించినవాఁడై, క్రొత్తగా నుదయించిన చంద్రునింబోలె, - తనివి తీఱని కన్నులతో పానముచేసిరి.

వ్యా.—తమితి.—అదర్శనేన ప్రవాసనిమిత్తేన, ఆహితౌత్సుక్యం జనితదర్శనోత్కణ్ఠం, ప్రజార్థేన సంతానార్థేన - వ్రతేన నియమేన - కర్శితమ్ అఙ్గం యస్య తం, నవోదయం నవాభ్యుదయం, తం దిలీపం, ప్రజాః, తృప్తిమ్, అనాప్నువద్భి రతితృష్ణుభిః, నేత్రైః, ఓషధీనాం నాథం చన్ద్రమివ, పపుః అత్యాశయా దదృశు రిత్యర్థః; చన్ద్రపక్షే - అదర్శనం కళాక్షయనిమిత్తం, ప్రజార్థం లోకహితార్థం, వ్రతం దేవతాభ్యః కళాదాననియమః * 'తం చ సోమం పపు ర్దేవాః పర్యాయే ణానుపూర్వశః' ఇతి వ్యాసః - ఉదయః ఆవిర్భావః, అన్యత్ సమానమ్.

పురన్దరశ్రీః పుర ముత్పతాకం ప్రవిశ్య పౌరై రభినన్ద్యమానః
భుజే భుజఙ్గేన్ద్రసమానసారే భూయః స భూమే ర్ధుర మాససఞ్జ 74

టీక.—పురన్దరశ్రీః - పురన్దర = దేవేంద్రునియొక్క - శ్రీః = ఐశ్వర్యమువంటిదైనైశ్వర్యముగల, సః = ఆదిలీపమహారాజు, పౌరైః=పురజనులచేత, అభినన్ద్యమానః= సంతోషపెట్టఁబడినవాఁడై, ఉత్పతాకమ్ - ఉత్ = ఎత్తఁబడిన - పతాకం=ధ్వజములుగలదైన, పురం=నగరమును, ప్రవిశ్య=చొచ్చి, భుజ...రే - భుజఙ్గేన్ద్ర=ఆదిశేషునితో - సమాన = తుల్యమయిన - సారే = బలముగల, భుజే = బాహువునందు, భూయః = మరల, భూమేః = భూమియొక్క, ధురం = భారమును, ఆససఞ్జ = మోపెను.

తా..—దేవేంద్రైశ్వర్యముగల దిలీపమహారాజు పురజనులు కొనియాడుచుండఁగా,

ఎత్తఁబడినజెండాలు కలుఁగుచుఁడ, నగరము ప్రవేశించి శేషాహితో తుల్యబలమయిన తన బాహువునందు వెండియు రాజ్యభారమును వహించెను.

వ్యా.—పురన్ద రేతి.— పురం పురీ మసురాణాం దారయ తీతి పురన్దరః శక్రః * 'పురుహూతః పురన్దర' ఇత్యమరః * 'పూ స్సర్వయో ర్దారిసహో' రితి ఖచ్ * 'వాచంయమ పురన్దరౌ చే' తి ముమాగమనిపాతః - తస్య శ్రీ రివ శ్రీ ర్యస్య స నృపః, పౌరై రభినన్ద్యమానః, ఉత్పతాక ముచ్ఛ్రితధ్వజం * 'పతాకా వైజయన్తీ స్యాత్ కేతనం ధ్వజ మస్త్రియా మి' త్యమరః, పురం ప్రవిశ్య, భుజగేన్ద్రేణ - సమానసారే తుల్యబలే * 'సారో బలే స్థిరాంశే చ న్యాయ్యే క్లీబం వరే త్రిషు' త్యమరః, భుజే, భూయః, భూమేః, ధురమ్, ఆసనజ్జ అర్పితవాన్.

అథ నయనసముత్థం జ్యోతి రత్రే రివ ద్యౌః,
సురసరి దివ తేజో వహ్ని నిష్ఠ్యూత మైశం,
నరపతికులభూత్యై గర్భ మాధత్త రాజ్ఞీ
గురుభి రభినివిష్టం లోకపాలానుభావైః. 75

టీక.—అథ = అటుతర్వాత, ద్యౌః = ఆకాశము, అత్రేః = అత్రిమహాముని యొక్క, నయనసముత్థం - నయన = కన్నులవలన - సముత్థం = పుట్టిన, జ్యోతి రివ = చంద్రునివలెను, సురసరిత్ = వేల్పుటేఱు, వహ్నినిష్ఠ్యూతం - వహ్ని = అగ్నిచే - నిష్ఠ్యూతమ్ = ఉంపఁబడిన - ఐశం = పరమేశ్వరసంబంధియైన, తేజ ఇవ = కుమారస్వామినిబోలెను, రాజ్ఞీ = సుదక్షిణాదేవి, నర...త్యై - నరపతి = దిలీపమహారాజు యొక్క - కుల = వంశముయొక్క - భూత్యై = ఐశ్వర్యముకొఱకు, గురుభిః=గొప్పవైన - లోక...వైః - లోకపాల = దిక్పాలకులయొక్క - అనుభావైః = తేజస్సుల చేత, అభినివిష్టం = ప్రవేశింపఁబడిన, గర్భమ్ = గర్భమును, ఆధత్త = ధరించెను.

తా.—అటుతర్వాత, సుదక్షిణాదేవి-అత్రినేత్రజాతజ్యోతి యైనచంద్రుని గర్భముగా దివి ధరించినట్లును, అగ్ని వైచిన శివతేజ మయినస్కందుని గర్భముగా మందాకిని ధరించినట్లును,-దిలీపమహారాజుయొక్క-వంశమునకు ఐశ్వర్యము గలుగునట్లుగా, ఇంద్రాద్యష్టదిక్పాలకులయొక్క యంశలు గలయట్టిగర్భమును ధరించినదాయెను.—చంద్రునివంటి కాంతిమంతుని స్కందునివంటిపరాక్రమశాలిని ఇంద్రాదులవంటి యైశ్వర్యసంపన్నుని కుమారునిం గను నని భా.

వ్యా.—అ థేతి.—అథ, ద్యౌః సురవర్త్మ * 'ద్యౌః స్వర్గ సురవర్త్మనో' రితి విశ్వః, అత్రే ర్మహర్షే ర్నయనాభ్యాం - సముత్థ ముత్పన్నం * 'అత శ్చోపసర్గ'

ఇతి క్తప్రత్యయః - త, జ్యోతి' రివ చన్ద్రమివ * 'ఋక్షేశః స్యా దత్రినేత్రప్రసూత' ఇతి హలాయుధః - చన్ద్రస్యాత్రినేత్రోద్భూతత్వ ముక్తం హరివంశే -

'నేత్రాభ్యాం పరిసుస్రావ దశధా ద్యోతయ న్దిశః,
తం గర్భం దశధా హృష్టా దిశో దేవ్యో దధు స్తతః.'

ఇత్యాదికం తత్ర ద్రష్టవ్యం; సురసరిత్ గఙ్గా వహ్నినా నిష్ఠ్యూతం క్షిప్తం * 'నుత్త నున్నా స్త నిష్ఠ్యూత విద్ధ క్షిప్తేరితా స్సమా' ఇత్యమరః, ఐశం తేజః స్కన్ద మివ - అత్ర రామాయణమ్ -

"తే గత్వా పర్వతం గామ కైలసం ధాతుమణ్డితమ్
అగ్నిం సంయోజయామాసుః పుత్రార్థం సర్వదేవతాః.
'దేవకార్య మిదం దేవ సమాధత్స్వ హుతాశన,
శైలపుత్ర్యా మహాతేజో గఙ్గాయాం తేజ ఉత్సృజ.'
దేవతానాం ప్రతిజ్ఞాయ గఙ్గా మభ్యేత్య పావకః,
'గర్భం ధారయ వై దేవి దేవతానా మిదం ప్రియమ్.'
ఇ త్యేత ద్వచనం శ్రుత్వా దివ్యం రూప మధారయత్.
స తస్యా మహిమాం (?) దృష్ట్వా సమన్తా దవకీర్యత,
సమన్తత స్తదా దేవీ మభ్యషిఞ్చత పావకః,
సర్వస్రోతాంసి పూర్ణాని గఙ్గాయాం రఘునందన." ఇత్యాది.

రాజ్ఞీ సుదక్షిణా, నరపతే ర్దిలీపస్య, కులభూత్యై సంతతిలక్షణాయై, గురుభి ర్మహద్భిః, లోకపాలానా - మనుభావైః తేజోభిః, అభినివిష్ట మనుప్రవిష్టం, గర్భమ్, ఆధత్త దధా వి త్యర్థః; అత్ర మనుః * 'అష్టానాం లోకపాలానాం వపు ర్ధారయతే నృపః' ఇతి; అత్ర ఆధ త్తే త్యనేన స్త్రీకర్తృకం ధారణ ముచ్యతే-తథా మన్త్రే చ దృశ్యతే-

'య థేయం పృథివీ మహీ తిష్ఠన్తీ గర్భమాదధే
ఏవం త్వం గర్భ మాధత్స్వ దశమే మాసి సూతవే.' ఇతి.

మాలినీవృత్త మేతత్ * 'ననమయయయుతేయం మాలినీ భోగిలోకైః.'

రఘువంశే

తృతీయస్సర్గః.

అథేప్సితం భర్తురుపస్థితోదయం
సఖీజనోద్వీక్షణకౌముదీముఖం
నిదానమిక్ష్వాకుకులస్య సంతతేః
సుదక్షిణా దౌహృదలక్షణం దధౌ. 1

టీక.—అథ = గర్భముదాల్చినపిమ్మట, సుదక్షిణా = సుదక్షిణాదేవి, ఉపస్థితోదయం - ఉపస్థిత = ప్రాప్తమయిన - ఉదయం = ఫలముగలదియు, భర్తుః = పతియైనదిలీపమహారాజునకు, ఈప్సితమ్ = ఇష్టమును, సఖీ...ఖం—సఖీ = చెలికత్తెలయిన - జన = జనులయొక్క - ఉద్వీక్షణ = చూపులకు - కౌముదీ = వెన్నెలయొక్క - ముఖం = ప్రారంభమును, ఇక్ష్వాకు కులస్య - ఇక్ష్వాకు = ఇక్ష్వాకుమహారాజుయొక్క - కులస్య = వంశముయొక్క - సంతతేః = తెంపులేమికి, నిదానం = మూలకారణమును, (ఐనటువంటి), దౌహృదలక్షణం - దౌహృద = గర్భముయొక్క - లక్షణం = చిహ్నమును, దధౌ = ధరించెను.

తా.—తర్వాత సుదక్షిణాదేవి భర్తయొక్క వాంఛితము తీఱునట్లుగాను, సఖీజనులకనులకు వెన్నెలవలె ఆహ్లాదకరముగాను, ఇక్ష్వాకువంశము తెంపులేక కొనసాగుటకు మూలకారణ మయిన గర్భచిహ్నమును దాల్చెను.

వ్యా.—రాజ్ఞీ గర్భ మాధత్తే త్యుక్తం - సంప్రతి గర్భలక్షణాని వర్ణయితుం ప్రస్తౌతి - అథేతి.—అథ గర్భధారణానన్తరం, సుదక్షిణా, ఉపస్థితోదయం ప్రాప్తఫలం, భర్తుః, రీప్సితం మనోరథం * 'నపుంసకే భావే క్తః,' సఖీజనస్య - ఉద్వీక్షణానాం దృష్టీనాం - కౌముదీముఖం చన్ద్రికాప్రాదుర్భావం - యద్వా కౌముదీ నామ దీపోత్సవః - తదుక్తం భవిష్యోత్తరపురాణే * 'కౌ మోదన్తే జనా యస్మాత్ తేనాసౌ కౌముదీ మతే' తి - తస్యాః - ముఖం ప్రారమ్భః - అత్ర కేచిత్ 'కౌముదీమహమి' తి - అపరే 'కౌముదీసుఖ మి' తి చ పఠన్తి, ఇక్ష్వాకుకులస్య, సంతతేః అవిచ్ఛేదస్య, నిదానం మూలకారణం * 'నిదానం త్వాదికారణ మి' త్యమరః, ఏవంవిధం దౌహృదలక్షణం గర్భచిహ్నం వక్ష్యమాణం - దధౌ - గర్భస్థిత శిశు హృదయేన స్వహృదయేన చ ద్విహృదయా గర్భిణీ - యథాఽఽహ వాగ్భటః -

'మాతృజస్యాస్య హృదయం మాతుశ్చ హృదయేన యత్
సంబద్ధం తేన గర్భిణ్యా నేష్టం శ్రద్ధావమాననమ్.' ఇతి,

తత్సంబన్ధిత్వా ద్గర్భో దౌహృద మిత్యుచ్యతే - సా చ - తద్యోగా ద్దౌహృదినీతి - తదుక్తం సంగ్రహే - 'ద్విహృదయాం నారీం దౌహృదినీ మాచక్షత'. ఇతి.

అత్ర దౌహృదలక్షణస్య ఈప్సితత్వేన కౌముదీముఖత్వేన చ నిరూపణా ద్రూపకాలంకారః. అస్మిన్ సర్గే వంశస్థవృత్తం - 'జతౌ తు వంశస్థ ముదీరితం జరౌ' ఇతి లక్షణాత్.

శరీరసాదా దసమగ్రభూషణా ముఖేన సాలక్ష్యత లోధ్రపాణ్డునా
తనుప్రకాశేన విచేయతారకా ప్రభాతకల్పా శశినేవ శర్వరీ. 2

టీ.—శరీరసాదాత్ - శరీర = ఒడలియొక్క - సాదాత్ = కార్శ్యమువలన, అసమగ్రభూషణా - అసమగ్ర = పరిమితములయిన - భూషణా = నగలుగలదై, లోధ్రపాణ్డునా - లోధ్ర = లొద్దుగుపువ్వువలె - పాణ్డునా = తెల్లనయిన, ముఖేన = ముఖముతో, (ఉపలక్షితా=కూడుకొన్న), సా = ఆసుదక్షిణాదేవి, విచేయతారకా = విచేయ = వెదకదగినట్టి - తారకా = నక్షత్రములుగలదియు, తను...న—తను = కొంచెపాటి - ప్రకాశేన = వెల్గుగలవాడైన, శశినా = చంద్రునితో, (ఉపలక్షితా = కూడికొన్నదియు), ప్రభాతకల్పా = ఇంచుకతక్కువగా తెల్లవాఱినదియు, (అయిన), శర్వరీవ = రాత్రివలె, అలక్ష్యత = అగపడెను.

తా.—గర్భధారణముచేత ఒడలు కృశించినందున కొంచెముగానే నగలు ధరించి లొద్దుగుపువ్వువర్ణముగా పాలిపోయిన నెమ్మొగముతో ఆసుదక్షిణాదేవి తెల్లవాఱియు తెల్లవాఱని సమయమున ఒక కొన్ని నక్షత్రములతోను ఇంచుకకాంతిగల చంద్రునితోను కూడుకొన్న రాత్రివలె నొప్పారుచుండెను.

వ్యా.—సంప్రతి క్షామతాఖ్యం గర్భలక్షణం వర్ణయతి - శరీ రేతి.— శరీరస్య - సాదాత్ కార్శ్యాత్, అసమగ్రభూషణా పరిమితభూషణా, లోధ్రపుష్పవత్ పాణ్డునా, ముఖేన - ఉపలక్షితా, సా సుదక్షిణా, విచేయాః మృగ్యాః - తారకాః - యస్యాః సా తథోక్తా - విరళనక్షత్రే త్యర్థః, తనుప్రకాశేన అల్పకాన్తినా, శశినోపలక్షితా, ఈష దూనం ప్రభాతం ప్రభాతకల్పా, శర్వరీవ, అలక్ష్యత; శరీరసాదాది గర్భలక్షణే బాహటః -

'క్షామతా గరిమా కుక్షే ర్మూర్ఛా ఛర్ది రరోచకం
జృమ్భా ప్రసేకః సదనం రోమరాజ్యాః ప్రకాశనమ్.' ఇతి.

తదాననం మృత్సురభి క్షితీశ్వరో రహ
స్యుపాఘ్రాయ న తృప్తి మాయయౌ
కరీవ సిక్తం పృషతైః పయోముచాం
శుచివ్యపాయే వనరాజి పల్వలమ్. 3

టీక.—క్షితీశ్వరః = దిలీపమహారాజు, రహసి = ఏకాంతమందు, మృత్సురభి - మృత్ = మట్టిచేత - సురభి = తావిగలదైన, తదాననం - తత్ = ఆసుదక్షిణాదేవి యొక్క - ఆననం = ముఖమును, ఉపాఘ్రాయ = మూర్కొన్నవాఁడై, శుచి వ్యపాయే - శుచి = వేసవియొక్క - వ్యపాయే = పోకయందు, పయోముచాం = మబ్బులయొక్క, పృషతైః = చినుకులచేత, సిక్తం = తడుపఁబడిన, వన...లం—వన = అడవియొక్క, రాజి = చాలుయొక్క - పల్వలం = పడియను, ఉపాఘ్రాయ=మూర్కొని (మూర్కొన్న), కరీవ = ఏనుఁగువలె, తృప్తిం = తనివిని, నాయయౌ = పొందఁడాయెను.

తా.—వేసవి ముగియఁగానే అడవిచాలులో తొలి తొలి వానచినుకులచే తడిసి మట్టివాసన లేచిన పడియను మూర్కొని యేనుఁగు ఎట్లు తనివి చెందదో, అట్లే, వేవిళ్లచే తినునట్టి మట్టిచే పరిమళించుచున్న యాసుదక్షిణాదేవి ముఖమును ఏకాంతములో మూర్కొని దిలీపమహారాజు తనివి చెందఁ డాయెను.

వ్యా.— తదానన మితి. — క్షితీశ్వరో దిలీపః, రహసి, మృత్సురభి మృదా సుగన్ధి, తస్యాః సుదక్షిణాయాః - ఆననం ముఖం, ఉపాఘ్రాయ, తృప్తిం, నాయయౌ; కథ మివ - శుచివ్యపాయే గ్రీష్మావసానే * 'శుచిః శుద్ధేఽనుపహతే శృఙ్గారాషాఢయోః సితే। గ్రీష్మే హుతవహేఽపి స్యా ది' తి విశ్వః, పయోముచాం మేఘానాం, పృషతైః బిన్దుభిః * 'పృషన్తి బిన్దు పృషతా వి' త్యమరః, సిక్తం ఉక్షితం, వనరాజేః - పల్వల మల్పసరః, ఉపాఘ్రాయ కరీవ.—అత్ర కరి వనరాజి పల్వలానాం కాన్త కామినీ వదన సమాధి రనుసంధేయః, గర్భిణీనాం మృద్భక్షణం లోకప్రసిద్ధ మేవ, ఏతేన దోహదాఖ్యం గర్భలక్షణం సూచ్యతే.

దివం మరుత్వా నివ భోక్ష్యతే భువం
దిగన్త విశ్రాన్తరథో హి తత్సుతః;
అతోఽభిలాషే ప్రథమం తథావిధే
మనో బబన్ధాన్యరసాన్ విలఙ్ఘ్య సా. 4

టీక —హి = ఏకారణమువలన, దిగ...థః—దిక్ = దెసలయొక్క - అన్త= కడలయందు - విశ్రాన్త = వ్యాపించిన - రథః = తేరుగలయట్టి, తత్సుతః - తత్ = ఆసుదక్షిణాదేవియొక్క - సుతః=పుత్త్రుఁడు, మరుత్వాన్ = ఇంద్రుఁడు, దివమివ= స్వర్గమునుంబోలె, భువం = భూమిని, భోక్ష్యతే = అనుభవింపఁగలఁడో, అతః = ఆ కారణమువలన, ప్రథమం = మొదట, సా = ఆదేవి, తథావిధే = అట్టిప్రకారముగల - అనఁగా మృద్రూపమయిన, అభిలాషే=భోగ్యవస్తువునందు, అన్యరసాన్- అన్య=కడమ- రసాన్ = భోగ్యవస్తువులను, విలఙ్ఘ్య = అతిక్రమించి, మనః = మనస్సును, బబన్ధ = కట్టెను.

తా. —సుదక్షిణాదేవి తాను కనఁగల కుమారుఁడు ఇంద్రుఁడు స్వర్గమును బోలె భూలోకము నెల్ల నేలు ననుటకు సూచనగా ప్రథమమందే వేఱుభోజ్యములను వదలినదై మట్టిని తినుటకు ఆసక్తిహించెను.

వ్యా.—దౌహృదహేతుకే మృద్భక్షణే హేత్వన్తర ముత్ప్రేక్షతే - దివ మితి.— హి యస్మాత్ కారణాత్, దిగన్తవిశ్రాన్తరథః చక్రవర్తీ, తస్యాః సుతః తత్సుతః, మరుత్వా నిన్ద్రః * 'ఇన్ద్రో మరుత్వాన్ మఘవే' త్యమరః, దివం స్వర్గమివ, భువం భోక్ష్యతే * 'భుజోఽనవన' ఇత్యాత్మనేపదమ్, అతః, ప్రథమం, సా సుదక్షిణా, తథావిధే భూవికారే మృద్రూపే, అభిలష్యత ఇత్యభిలాషో భోగ్యవస్తు తస్మిన్ * 'కర్మణి ఘఞ్', రస్యన్తే స్వాద్యన్తే ఇతి రసాః భోగ్యార్థాః - అన్యే చ తే రసాశ్చ తాన్, విలఙ్ఘ్య విహాయ, మనః, బబన్ధ దధా వి' త్యర్థః; దౌహృదహేతుకస్య మృద్భక్షణస్య పుత్త్రభోగసూచనార్థత్వ ముత్ప్రేక్షితమ్

'న మే హ్రియా శంసతి కిఞ్చి దీప్సితమ్;
స్పృహావతీ వస్తుషు కేషు మాగధీ?'
ఇతి స్మ పృచ్ఛ త్యనువేల మాదృతః
ప్రియాసఖీ రుత్తరకోసలేశ్వరః. 5

టీక.— మాగధీ = సుదక్షిణ, హ్రియా = సిగ్గుచేత, కించిత్ = ఏమియు, ఈప్సితం = కోరికను, మే = నాతో, న శంసతి = చెప్పదు; కేషు వస్తుషు = ఏవస్తువులమీఁద, స్పృహావతీ = కోరికగలది, ఇతి = ఇట్లని, అనువేలం = ప్రతినిముసమందును, ఆదృతః = ఆదరించినవాఁడై, ఉత్తరకోసలేశ్వరః = దిలీపమహారాజు, ప్రియాసఖీః - ప్రియా = కాంతయయిన సుదక్షిణాదేవియొక్క - సఖీః = చెలికత్తెలను, పృచ్ఛతి స్మ =అడిగెను.

తా.—'మీ చెలి తనకేది కావలయునో సిగ్గుచేత నాతో ఏమియు చెప్పకున్నది. దేవికి దేనిమీఁద మనస్సున్నదో మీరు చెప్పుఁడు, తెప్పించెదను.' అని మాటి మాటికి ఆదర పూర్వకముగా దిలీపమహారాజు సుదక్షిణాదేవియొక్క చెలికత్తెలను అడుగుచుండెను.

వ్యా. నేతి.—మగధస్య రాజ్ఞోఽపత్యం స్త్రీ మాగధీ సుదక్షిణా * 'ద్వ్యఞ్మగధకలిఙ్గసూరమసాదణ్' ఇత్యణ్, హ్రియా లజ్జయా, కిఞ్చిత్ కిమపి, ఈప్సిత మభీష్టం, మే మహ్యం, న శంసతి నాచష్టే; కేషు వస్తుషు స్పృహావతీ, ఇతి, అనువేల మనుక్షణం, మాదృతః ఆదృతవాక్ * కర్తరి క్తః * 'ఆదృతౌ సాదరార్చితా' విత్యమరః, ప్రియాయాః - 'ప్రేయస్యాః - సఖీః సహచరీః, ఉత్తరకోసలేశ్వరో దిలీపః - పృచ్ఛతిస్మ పప్రచ్ఛ * 'లట్స్మే' ఇతి భూతే లట్; సఖీనాం విస్రమ్భ భూమిత్వా దితి భావః.

ఉపేత్య సా దోహదదుఃఖశీలతాం
యదేవ వవ్రే తదపశ్య దాహృతమ్;
న హీష్ట మస్య త్రిదివేఽపి భూపతే
రభూ దనాసాద్య మధిజ్యధన్వనః. 6

టీక.— సా = ఆసుదక్షిణాదేవి, దోహ...తాం - దోహద = వేవిళ్లచేత - దుఃఖశీలతాం = వగపుస్వభావము కలిగియుండుటను, ఉపేత్య = పొంది, యత్ = ఏవస్తువును, వవ్రే = కోరెనో, తత్ = ఆవస్తువును, ఆహృతం = తేఁబడినదానివిగా, అపశ్యదేవ = తప్పకుండ చూచెను. హి = ఏకారణమువలన, అధిజ్యధన్వనః - అధిజ్య = ఎక్కుపెట్టఁబడిన ధన్వనః = విల్లుకల్గినట్టి, అస్య = ఈ, భూపతేః = దిలీపమహారాజునకు, ఇష్టం = కోరఁబడినవస్తువు, త్రిదివే అపి = స్వర్గమందుసయితము, అనాసాద్యం = పొంద శక్యము గానిది, నాభూత్ = లేదాయెను.

తా.—సుదక్షిణాదేవి వేవిళ్లవలని వగపు స్వభావముచేత దేనిని కోరినను ఆరాజు తప్పక యిచ్చెను. అది యెట్లన, దేవేంద్రుఁడయినను ఆయనతో పోర వెఱచి ఆయన కోరిన వస్తువును ఆయన కిచ్చి ధన్యుఁడగును; కావున ఆమెకు దొరకని దేదియు లేదాయెను.

వ్యా.— ఉపేత్యేతి.—సా సుదక్షిణా, దోహదం గర్భిణీమనోరథః * 'దోహదం దోహలం శ్రద్ధా లాలసశ్చ సమం మత' మితి హలాయుధః - దోహదేన - దుఃఖశీలతాం దుఃఖస్వభావతాం, ఉపేత్య ప్రాప్య, యద్వస్తు, వవ్రే ఆచకాఙ్క్షే, తద్వస్తు, ఆహృత మానీతం - భర్త్రేతి శేషః, అపశ్యదేవ అలభ తేత్యర్థః; కుతః -

హి యస్మాత్ కారణాత్, అస్య భూపతేః, ఇష్టం వస్తు, త్రిదివే స్వర్గేఽపి, అనాసాద్య మప్రాప్యం, నాభూత్ ; కిం యాచనయా ? నేత్యాహ - అధిజ్యధన్వన ఇతి.—న హి వీరపత్నీనా మలభ్యం కిఞ్చిదస్తీతి భావః:—అత్ర బాహటః * 'పాదశోషో విదాహశ్చ శ్రద్ధా చ వివిధాత్మికే'తి; ఏతచ్చ పత్నీమనోరథపూరణమ్ అకరణే దృష్టదోషసంభవాత్ - న తు రాజ్ఞః స్త్రీలౌల్యాత్ ; తదుక్తం -

'దేయ మప్యహితం తస్యై హితోపహిత మల్పకం,
శ్రద్ధావిఘాతాద్గర్భస్య వికృతి శ్చ్యుతి రేవ వా.'

అన్యచ్చ, 'దోహదస్యాప్రదానేన గర్భో దోష మవాప్నుయాత్' ఇతి.

క్రమేణ నిస్తీర్య చ దోహదవ్యథాం
ప్రచీయమానావయవా రరాజ సా
పురాణపత్త్రాపగమాదనన్తరం
లతేవ సన్నద్ధమనోజ్ఞపల్లవా. 7

టీక.—సా = ఆసుదక్షిణాదేవి, క్రమేణ = కాలక్రమమున, దోహదవ్యథాం చ - దోహద = వేవిళ్లచేతనైన - వ్యథాం చ = వగపును గూడ, నిస్తీర్య = దాఁటి, ప్రచీ...వా సతీ - ప్రచీయమాన = పుష్టిచెందుచున్న - అవయవా సతీ = అంగములు గలదై, పురా...త్ - పురాణ = ప్రాఁతవైన - పత్త్ర = ఆకులయొక్క - అపగమాత్ = పోకకు, అనన్తరం = తర్వాత, సన్నద్ధ...వా - సన్నద్ధ = పుట్టిన - మనోజ్ఞ = సొంపులైన - పల్లవా = చిగురుటాకులు గలిగిన, లతేవ = తీఁగవలె, రరాజ = ప్రకాశించెను.

తా.—సుదక్షిణాదేవి కొన్నాళ్లకు, వేవిళ్లబాధ తీఱి, అవయవములు పుష్టిఁజెందుడు, పండుటాకులు రాలి చిగిర్చిన తీఁగవలె ప్రకాశించినది.

వ్యా.—క్రమేణేతి.—సా సుదక్షిణా, క్రమేణ, దోహదవ్యథాం చ, నిస్తీర్య, ప్రచీయమానావయవా పుష్యమాణావయవా సతీ, పురాణపత్త్రాపగమాదనన్తరం, సన్నద్ధాః సంజాతాః - ప్రత్యగ్రత్వా న్మనోజ్ఞాః పల్లవాః యస్యాః సా, లతేవ రరాజ.

దినేషు గచ్ఛత్సు నితాన్తపీవరం
తదీయ మానీలముఖం స్తనద్వయమ్
తిరశ్చకార భ్రమరాభిలీనయోః
సుజాతయోః పఙ్కజకోశయోః శ్రియమ్. 8

టీక.—దినేషు = దినములు, గచ్ఛత్సు సత్సు = కడవఁగా, నితాన్తపీవరం - నితాన్త=మిక్కిలి - పీవరం = బలిసినట్టియు, ఆనీలముఖం - ఆనీల = అంతటను నల్లనయిన - ముఖం = మొనలుగలయట్టియు, తదీయం = ఆమెదయిన, స్తనద్వయం = స్తన=చన్నులయొక్క - ద్వయం=దోయి, భ్రమ...యోః—భ్రమర = తేంట్లచేత - అభిలీనయోః=పొదువుకొనఁబడిన, సుజాతయోః=అందములయిన, పఙ్క...యోః—పఙ్కజ = తామరలయొక్క - కోశయోః = మొగ్గలయొక్క, శ్రియం=సొంపును, తిరశ్చకార=ధిక్కరించెను.

తా.—పిమ్మట దినములు గడచినకొలఁదియు సుదక్షిణాదేవియొక్క చనుదోయి మిక్కిలి పుష్టి చెందినది; మొనలు అంతటను నల్ల నయినవి; అట్టి యా చనుఁగవ తుమ్మెదలు పై నెలకొన్న యందంపుఁ దామరమొగ్గల జంటవలె శోభిల్లుచుండినది.

వ్యా.—లక్షణాన్తరం వర్ణయతి - దినే ష్వితి.— దినేషు దోహదదినేషు, గచ్ఛత్సు సత్సు, నితాన్తపీవరమతిస్థూలమ్, ఆ సమన్తా - న్నీలే - ముఖే చూచుకే - యస్య తత్, తదీయం సుదక్షిణాసంబన్ధి, స్తనద్వయం, భ్రమరై - రభిలీనయోః అభివ్యాప్తయోః, సుజాతయోః సున్దరయోః, పఙ్కజ కోశయోః కమల కుట్మలయోః, శ్రియం, తిరశ్చకార; అత్ర బాహటః *'అశ్లేష్టతా స్తనా పీనా సున్దరా కృష్ణచూచుకావి'తి.

నిధానగర్భా మివ సాగరామ్బరాం,
శమీ మి వాభ్యన్తరలీనపావకామ్,
నదీ మి వాన్తస్సలిలాం సరస్వతీం
నృపః ససత్త్వాం మహిషీ మమన్యత. 9

టీక.—నృపః = రాజు, ససత్త్వాం = గర్భిణియయిన, మహిషీం = పట్టపుదేవిని, నిధానగర్భాం - నిధాన = నిక్షేపము - గర్భాం = కడుపులోఁగల, సాగరామ్బరా మివ = భూమినిం బోలె, అభ్య...కామ్ - అభ్యన్తర = లోపల - లీన = అణఁగియున్న - పావకాం = అగ్నిగలయట్టి, శమీ మివ = జమ్మిచెట్టునుం బోలెను, అన్తస్సలిలామ్ - అన్తః = (భూమి) లోపల - సలిలాం=నీరుగలయట్టి, సరస్వతీం = సరస్వతి యనెడి, నదీమివ = ఏటినింబోలెను, అమన్యత = తలఁచెను.

తా.—దిలీపమహారాజు గర్భిణి యయిన సుదక్షిణాదేవిని, రత్ననిధి కడుపులోఁగల భూమినింబోలెను, లోపల అగ్నిగల జమ్మిచెట్టునుంబోలెను, అంతర్వాహిని యగు సరస్వతీనదినిం బోలెను, తలంచెను.—ఆమెగర్భములో నున్న శిశువు సర్వశ్రేష్ఠుఁడును, తేజస్వియు, పవిత్రుఁడును, అగు నని తలంచెను, అని భా.

వ్యా.—నిధానేతి.—నృపః దిలీపః, ససత్త్వామ్ ఆపన్నసత్త్వాం - గర్భిణీ మిత్యర్థః, మహిషీం కృతాభిషేకాం * 'కృతాభిషేకా మహిషీ' త్యమరః, నిధానం గర్భో యస్యా స్తాం నిధానగర్భాం, సాగరః - అమ్బరం వస్త్రం - యస్యా స్తాం - సాగరామ్బరాం - సముద్రవసనా మిత్యర్థః * 'అమ్బరం వ్యోమ్ని వాససి' త్యమరః, భువ మివ, అభ్యన్తరే లీనః పావకో యస్యా స్తాం, శమీ మివ - శమీతరో వహ్ని గర్భ స్త్రీ త్యత్ర లిఙ్గం * శ్రు. 'శమీగర్భా దగ్నిం మన్థతీ'తి, అన్తస్సలిలా మన్తర్గతజలాం, సరస్వతీం నదీ మివ, అమన్యత; ఏతేన - గర్భస్థితశిశోః సార్వభౌమత్వం తేజస్విత్వం పవిత్రత్వం చ వివక్షితమ్.

ప్రియానురాగస్య మనస్సమున్న తే
భుజార్జితానాం చ దిగన్తసంపదామ్
యథాక్రమం పుంసవనాదికాః క్రియా
ధృతేశ్చ ధీరః సదృశీ ర్వ్యధత్త సః. 10

టీక.—ధీరః = విద్వాంసుడయిన, సః = ఆదిలీపమహారాజు, ప్రియా...స్య—ప్రియా = కాంతయందలి - అనురాగస్య = ప్రేమకును, మనస్సమున్నతేః = ఔదార్యమునకును, భుజార్జితానాం - భుజ = బాహుబలముచేత - అర్జితానాం = సంపాదింపబడిన, దిగన్తసంపదాం చ - దిక్ = దెసలయొక్క - అన్త = తుదలయందలి - సంపదాం చ = సిరులకు ను, ధృతేశ్చ = (పుత్త్రుడు గల్గు నను) సంతోషమునకు ను, సదృశీః = అనురూపములయినట్టి, పుంసవనాదికాః - పుంసవన = పుంసవనము - ఆదికాః = మొదలయిన, క్రియాః = శుభకర్మలను, యథాక్రమం = వరుసగా, వ్యధత్త = చేసెను.

తా.—విద్వాంసుడయిన యా దిలీపమహారాజు కాంతమీది ప్రేమకును, ఔదార్యమునకును, బాహు పరాక్రమముచె దిగంతమునుండి జయించి తెచ్చిన సిరులకును, పుత్త్రుడు జనించు నను సంతోషమునకును, అనుగుణమయిన విభవాదికముతో క్రమముగా పుంసవనాదికర్మలను జరిపించెను.

వ్యా.—ప్రియేతి.—ధీరః స దిలీపః, ప్రియాయాం ప్రేయస్యాం - అనురాగస్య, మనస్సమున్నతే రౌదార్యస్య, భుజేన భుజబలేన - అర్జితానాం సంపాదితానాం - న తు వాణిజ్యాదినా, దిగన్తేషు సంపదాం, ధృతేశ్చ పుత్త్రో మే భవిష్య తీతి సంతోషస్య చ * 'ధృతి ర్యోగాన్తరే ధైర్యే ధారణాకారతుష్టి ష్వి'తి విశ్వః, సదృశీః అనురూపాః, పుమాన్ సూయతే అనే నేతి పుంసవనం - తదాది ర్యాసాం తాః, క్రియాః, యథాక్రమం క్రమ మనతిక్రమ్య, వ్యధత్త కృతవాన్; ఆది

శబ్దేన అనవలోభన సీమన్తోన్నయనే గృహ్యేతే; అత్ర మాసి ద్వితీయే తృతీయే వా పుంసవనం - యథాహ * 'పుంసా నక్షత్రేణ చన్ద్రమా యుక్తః స్యా దితి పారస్కరః, * 'చతుర్థే మా స్యనవలోభన మి' త్యాశ్వలాయనః, * 'షష్ఠే ఽష్టమే వా సీమన్తోన్నయన మి'తి యాజ్ఞవల్క్యః.

సురేన్ద్రమాత్రాశ్రితగర్భగౌరవాత్
ప్రయత్నముక్తాసనయా గృహాగతః
త యోపచారాఞ్జలిఖిన్నహస్తయా
ననన్ద పారిప్లవనేత్రయా నృపః. 11

టీక.—గృహాగతః - గృహ = ఇంటికి - ఆగతః = వచ్చినట్టి, నృపః = దిలీప మహారాజు, సురేన్ద్ర...త్ - సురేన్ద్ర = దిక్పాలకులయొక్క - మాత్రా = అంశలచేత - ఆశ్రిత = ప్రవేశింపఁబడిన - గౌరవాత్ = బరువువలన, ప్రయ...యా - ప్రయత్న = శ్రమచేత - ముక్త = వదలఁబడిన - ఆసనయా = పీఠముగలదియు, ఉప...యా - ఉపచార = పూజార్థ మయిన - అఞ్జలి = చేమోడ్పుచేయుటయందు - ఖిన్న = అలసిన - హస్తయా = చేతులుగలదియు, పారి...యా - పారిప్లవ = చంచలములయిన - నేత్రయా = కన్నులు గలదియు, (అయిన), తయా = ఆసుదక్షిణాదేవి చేత, ననన్ద = సంతోషించెను.

తా.—దిలీపమహారాజు తాను సుదక్షిణాదేవి యింటికి వచ్చుచో, ఆమె ఇంద్రాది దిక్పాలుర యంశములు గర్భములో చొచ్చి యున్న బరువుచేత ఆసనమునుండి లేచునప్పుడు ఆయాస మొందుటయు, గౌరవార్థము అంజలిచేయునప్పుడు చేతులు అలఁత చెందుటయు, నేత్రములు చంచలించుటయుం, గాంచి, యీ బడలికచిన్నెలచేత, తనూజుఁడు గలుగును గదా యని సంతోషించెను.

వ్యా.—సురేన్ద్రేతి.—గృహాగతః - గృహం ప్రత్యాగతః, నృపో దిలీపః, సురేన్ద్రాణాం లోకపాలానాం - మాత్రాభి రంశైః - ఆశ్రితస్య అనుప్రవిష్టస్య - గర్భస్య గౌరవాత్, ప్రయత్నేన - ముక్తాసనయా ఆసనాదుత్థిత యే త్యర్థః, ఉపచారస్యాఞ్జలౌ అఞ్జలి కరణే - ఖిన్నహస్తయా, పారిప్లవనేత్రయా చఞ్చలాక్ష్యా * 'చఞ్చలం తరళం చైవ పారిప్లవ పరిప్లవే' ఇత్యమరః, సుదక్షిణయా, ననన్ద సంతోషితవాన్; సురేన్ద్రమాత్రాశ్రి తే త్యత్ర మనుః * 'అష్టాభిశ్చ సురేన్ద్రాణాం మాత్రాభిర్నిర్మితో నృప'ఇతి.

కుమారభృత్యాకుశలై రనుష్ఠితే
భిషగ్భి రాప్తై రథ గర్భభర్మణి

పతిః ప్రతీతః ప్రసవోన్ముఖీం ప్రియాం
దదర్శ కాలే దివ మభ్రితా మివ. 12

టీక.—అథ = అటుతర్వాత, కుమార...లైః - కుమారభృత్యా = బాలచికిత్స యందు - కుశలైః = నేర్పరులును - ఆప్తైః = హితులును, (అయిన), భిషగ్భిః = వైద్యులచేత, గర్భభర్మణి - గర్భ = గర్భముయొక్క - భర్మణి = పోషణము, అనుష్ఠితే సతి = చేయఁబడఁగా, కాలే = పదియవనెలలో - వేసవి తుదను అనియు, ప్రసవోన్ముఖీం - ప్రసవ = కానుపునకు - ఉన్ముఖీం = అభిముఖురాలయిన, ప్రియాం = దయితను, అభ్రితాం = మేఘములుగలదైన, దివ మివ = నింగినింబోలె, పతిః = పెనిమిటి, ప్రతీతః సన్ = సంతసించినవాఁడై, దదర్శ = కాంచెను.

తా.—అటుతర్వాత మహారాజు గర్భరక్షణమందు నేర్పరులైన యాప్తవైద్యులచేత గర్భమును కాపాడించుచుండెను; పదియవనెలయు వచ్చెను; అంతట కాన్పునకు సిద్ధముగానున్న భార్యను, ఆమహారాజు, వేసవి ముగియుచు మబ్బునిండి వర్షింప నున్న నింగినింబోలె సంతుష్టితో చూచుచుండెను.

వ్యా.—కుమారేతి — అథ, కుమారభృత్యా - బాలచికిత్సా * 'సంజ్ఞాయాం సమజ నిష దే'త్యాదినా క్యప్ - తస్యాం- కుశలైః, ఆప్తైః హితైః, భిషగ్భిః వైద్యైః, గర్భస్య - భర్మణి భరణే పోషణే * 'క్లీబే హేమ్ని భృతౌ భ ర్మే'తి శాశ్వతః * భృతే ర్మనిన్ప్రత్యయః, అనుష్ఠితే కృతే సతి, కాలే దశమే మాసి - అన్యత్ర గ్రీష్మావసానే, ప్రసవస్య గర్భమోచనస్య - ఉన్ముఖీ మాసన్నప్రసవా మిత్యర్థః * 'స్యా దుత్పాదే ఫలే పుష్పే ప్రసవో గర్భమోచన'ఇ త్యమరః, ప్రియాం సుదక్షిణామ్, అభ్రాణ్యస్యాః సంజాతా నీ త్యభ్రితాం * 'త దస్య సంజాతం - తారకాదిభ్య ఇత జి' తి ఇతచ్, దివ మివ, పతిః భర్తా, ప్రతీత స్తుష్ట స్సన్ * 'ఖ్యాతే తుష్టే ప్రతీతః స్యా' దిత్యమరః, దదర్శ; గర్భకర్మ ణీతి పాఠే గర్భాధానప్రతీతా నౌచిత్యభఙ్గః.

గ్రహై స్తతః పఞ్చభి రుచ్చసంస్థితై
రసూర్యగైః సూచితభాగ్యసంపదమ్
అసూత పుత్త్రం సమయే శచీసమా
త్రిసాధనా శక్తి రివార్థ మక్షయమ్. 13

టీక.—తతః = తర్వాత, శచీసమా - శచీ = ఇంద్రాణితో - సమా = సమానురాలయిన, సా = ఆసుదక్షిణాదేవి, సమయే = పదియవనెలలో, ఉచ్చసంస్థితైః - ఉచ్చ = ఉచ్చస్థానములయందు - సంస్థితైః = ఉన్నవై, అసూర్యగైః = సూర్యుని

తోఁజేరనివైన, పఞ్చభిః = అయిదు, గ్రహైః = గ్రహములచేత, సూచి...దం - సూచిత = తెలుపఁబడిన - భాగ్యసంపదం = భాగ్యాతిశయముగల, పుత్రం = తనయుని, త్రిసాధనా - త్రి = (ప్రభావ మంత్రోత్సాహము లనెడి) మూఁడు - సాధనా = ఉత్పాదకములుగల, శక్తిః = శక్తి, అక్షయం = తఱుఁగని, అర్థ మివ = అర్థమునుం బోలె, అసూత = కనెను.

కా.—తరువాత అయిదుగ్రహములు సూర్యునితోఁ జేరక తమతమ యుచ్చస్థానములందు ఉన్నవై జాతకుఁడు మహాభాగ్య సంపన్నుఁ డగు నని సూచించుచున్నలగ్నమునందు, ఇంద్రాణీ సమానురాలు సుదక్షిణాదేవి - ప్రాభవమంత్రోత్సాహము లనెడు మూఁడు సాధనములు గల దైన శక్తి ఎట్లు తగ్గనియర్థమును కలిగించునో అట్లు-పుత్రునిం గనియెను.

వ్యా.—గ్రహై రితి.— తతః, ఇన్ద్రాణ్యా సమా * 'పులోమజా శచీన్ద్రాణీ' త్యమరః, సా సుదక్షిణా, సమయే ప్రసూతికాలే సతి- దశమే మాసీత్యర్థః * 'దశమే మాసి సూతవ' ఇతి శ్రుతేః, ఉచ్చసంస్థితైః తుఙ్గస్థానగైః, అసూర్యగైః అనస్తమితైః, యైః కైశ్చి ద్యథాసంభవం, పఞ్చభి గ్రహైః, సూచితా భాగ్యసంప ద్యస్య తం, పుత్రం, త్రీణి ప్రభావమన్త్రోత్సాహాత్మకాని - సాధనా న్యుత్పాదకాని - యస్యాః సా త్రిసాధనా, శక్తిః * 'శక్తయ స్తిస్రః ప్రభావోత్సాహ మన్త్రజా ఇ' త్యమరః, అక్షయ మర్థ మివ, అసూత * షూఙ్ ప్రాణిగర్భ విమోచన ఇత్యాది షూపపద్యతే - అస్మా ద్ధాతోః కర్తరి లఙ్ ; అత్రేద మనుసంధేయమ్ -

'అజవృషభమృగాఙ్గనాకుళీరా ఝషవణిజౌ చ దివాకరాది తుఙ్గా
దశ శిఖి మనుయుక్తి థీన్ద్రియాంశై స్త్రినవక వింశతిభి స్తద స్తనీచాః.' ఇతి,

సూర్యాదీనాం సప్తానాం గ్రహాణాం మేషవృషభాదిరాశయః శ్లోకోక్తక్రమవిశిష్టాః ఉచ్చస్థానాని, స్వ స్వోత్తుఙ్గాపేక్షయా సప్తమస్థానాని యాని తాని నీచాని; తత్రోచ్చేష్వపి దశమాదయో రాశిత్రింశాంశాః యథాక్రమ ముచ్చేషు పరమోచ్చాః నీచేష్వపి పరమనీచాః ఇతి జాతకశ్లోకార్థః; అత్రాంశ స్త్రింశో భాగః - యథాహ నారదః. * 'త్రింశద్భాగాత్మకం లగ్న' మితి. సూర్యస్య ప్రత్యాసత్తి హి గ్రహాణా మస్తమయో నామ; తదుక్తం లఘుమానసే * 'రవిణా స్తమయో యోగో వియోగ స్తూదయో భవేది'తి, తే చ స్వోచ్చస్థాః ఫలన్తీతి నాస్తగా నాపి నీచగాః ; తదుక్తం రాజమృగాఙ్కే -

'స్వోచ్చే పూర్ణం స్వర్క్షగే ఽర్ధం సుహృద్భే పాదం ద్విడ్భేఽల్పం శుభం ఖేచరేన్ద్రః.
నీచస్థాయీ చాస్తగో వా న కిఞ్చి త్పాదన్యాసం స్వత్రికోణే దదాతి'. ఇతి.

త దిద మాహ కవిః 'ఉచ్చసంస్థితై - రసూర్యగై రి'తి చ - ఏవం సతి యస్య జన్మకాలే పఞ్చ గ్రహాః స్వోచ్చస్థాః స దేవతుల్యో భవతి - త దుక్తం కృష్ణీయే -

'సుఖినః ప్రకృష్టకార్యా రాజప్రతిరూపకాశ్చ రాజానః
ఏక ద్వి త్రి చతుర్భి ర్జాయన్తే లతః పరం దివ్యాః.' ఇతి.
త దిద మాహ పఞ్చభి రితి.

దిశః ప్రసేదు, ర్మరుతో వవుః సుఖాః,
ప్రదక్షిణార్చి ర్హవి రగ్ని రాదదే,
బభూవ సర్వం శుభశంసి తత్క్షణం,
భవో హి లోకాభ్యుదయాయ తాదృశామ్. 14

టీక.— తత్క్షణం = ఆపుత్త్రజననక్షణమందు, దిశః = దిక్కులు, ప్రసేదుః = నిర్మలము లయినవి; మరుతః = వాయువులు, సుఖాః = హాయిసేయునవిగా, వవుః = వీచినవి; అగ్నిః = హుతభుజుఁడు, ప్రదక్షిణార్చిః సన్ - ప్రదక్షిణ = ప్రదక్షిణముగా తిరుగునట్టి - అర్చిః సన్ = జ్వాలలుగలవాఁడై, హవిః = ఆహుతిని, ఆదదే = గ్రహించెను; ఇత్థం = ఈప్రకారముగా, సర్వం = సమస్తము, శుభశంసి - శుభ = మంగళమును, శంసి = తెలుపునది, బభూవ = ఆయెను; తథా హి = అది సరియే గదా, తాదృశాం = అట్టివారియొక్క, భవః = పుట్టువు, లోకా...య - లోక = జగములయొక్క - అభ్యుదయాయ = మేలుకొఱకు, (భవతి = అగును).

తా.—ఆసుతుఁడు జనించిన తత్క్షణమే దిక్కులు నిర్మలము లయినవి. గాలి హాయియగునట్లుగా వీచినది. అగ్ని ప్రదక్షిణజ్వాలలతో ఆహుతిని స్వీకరించినది. ఈవిధముగా సమస్తమును మంగళసూచకముగా నుండెను; ఏలయన అట్టిమహాపురుషుల జననమువలన లోకములకు మేలు గలుగును గదా.

వ్యా.—దిశ ఇతి.—తత్క్షణం - తస్మిన్ క్షణే * అత్యన్తసంయోగే ద్వితీయా, దిశః, ప్రసేదుః ప్రసన్నా బభూవుః, మరుతో వాతాః, సుఖాః మనోహరాః, వవుః వాన్తి స్మ * 'వా గతి గన్ధనయోః'- లిట్, అగ్నిః, ప్రదక్షిణార్చిః సన్, హవి రాజ్యాదికమ్, ఆదదే స్వీచకార, ఇత్థం, సర్వం, శుభశంసి శుభసూచకం, బభూవ; తథా హి - తాదృశాం రఘుప్రకారాణాం, భవో జన్మ, లోకాభ్యుదయాయ, భవ తీతి శేషః; తతో దేవా అపి సంతుష్టా ఇ త్యర్థః.

అరిష్టశయ్యాం పరితో విసారిణా
సుజన్మన స్తస్య నిజేన తేజసా

నిశీథదీపాః సహసా హతత్విషో
బభూవు రాలేఖ్యసమర్పితా ఇవ. 15

టీక.—అరిష్ట...తః - అరిష్ట = పురుటింటి యందలి, శయ్యాం పరితః= పడక యంతటను, విసారిణా = పర్వమండెడు, సుజన్మనః = మంచిపుట్టుకగల, తస్య = ఆశిశువుయొక్క, నిజేన = తనదైన, తేజసా = కాంతిచేత, సహసా = తటాలున, హతత్విషః - హత = కొట్టఁబడిన - త్విషః=కాంతులుగలవై, నిశీథదీపాః - నిశీథ = నడికిరేయియందలి - దీపాః = దివ్వెలు, ఆలేఖ్య...వ - ఆలేఖ్య = చిత్తరువునందు - సమర్పితా ఇవ = ఉంపఁబడినవి వోలె, బభూవుః = అయినవి.

తా.—జననమయిన వెంటనే పురుటి పానుపు చుట్టును అంతటను పర్విన యా పుణ్యజన్ముని దేహతేజము ముందర నడిరాతిరి దీపములు తటాలున వెల్వెలఁబాటి చిత్తరువులో వ్రాసినవానివలె నయినవి.

వ్యా.—అరిష్టేతి.— అరిష్టం సూతికాగృహం * 'అరిష్టం సూతికాగృహ మి' త్యమరః - తస్మిన్ యా శయ్యా - తాం, పరితః సర్వతః * 'అభితః పరితః సమయా నికషా హా ప్రతి యోగేఽపీ' తి ద్వితీయా, విసారిణా వ్యాపినా, సుజన్మనః తస్య శిశోః, నిజేన నైసర్గికేణ, తేజసా, సహసా, హతత్విషః, నిశీథదీపాః అర్ధరాత్రదీపాః * 'అర్ధరాత్ర నిశీథౌ ద్వా వి' త్యమరః, ఆలేఖ్యే చిత్రే - సమర్పితా ఇవ, బభూవుః- నిశీథశబ్దో దీపానాం ప్రభాధిక్యసంభావ నార్థః.

జనాయ శుద్ధాన్తచరాయ శంసతే
కుమారజన్మామృతసమ్మితాక్షరమ్
అదేయ మాసీత్ త్రయ మేవ భూపతేః
శశిప్రభం ఛత్త్ర ముభే చ చామరే. 16

టీక.—భూపతేః = దిలీపమహారాజునకు, అమృ... రమ్ - అమృత = అమృతముతో - సమ్మిత = సమానములయిన - అక్షరం = వర్ణములుగలదైన, కుమారజన్మ - కుమార = పుత్త్రునియొక్క - జన్మ = పుట్టువును, శంసతే = చెప్పుచున్న, శుద్ధా...య - శుద్ధాన్త = అంతఃపురమందు - చరాయ = తిరుగునట్టి, జనాయ=జనమునకొఱకు, శశిప్రభం - శశి = చంద్రునియొక్క - ప్రభం = కాంతివంటి కాంతిగల, ఛత్త్రం = గొడుగును, ఉభే = రెండైన, చామరే చ = వీచోపులును, త్రయ మేవ=మూఁడే, అదేయం = ఈఁ గూడనిది, ఆసీత్ = ఆయెను.

తా.—కొడుకు పుట్టెనని అమృతసమానవర్ణముల శుభవార్తను తనకు చెప్పుచున్నట్టి యంతఃపురచరులకు దిలీపమహారాజు తనచేతి కందినదాని నెల్ల బహుమతి చేసెను. అట్లిచ్చుటలో తప్పినట్టివి మూఁడే; చంద్రునిప్రభవంటి ప్రభగలదైన వెల్లగొడుగును, రెండు వీచోపులును; ఇవి రాజచిహ్నములయినందున ఈఁదగినవి కావాయెను.—అంత యవ్వారిగా నొసంగె నని భా.

వ్యా.—జనా యేతి.—భూపతే ర్దిలీపస్య, అమృతసమ్మితాక్షరమ్, అమృతసమానాక్షరం * 'సరూప సమ సమ్మితా' ఇత్యాహ దణ్డీ, కుమారజన్మ పుత్త్రోత్పత్తిం, శంసతే కథయతే, శుద్ధాన్తచరాయ అన్తఃపురచారిణే, జనాయ, త్రయ మేవ, అదేయ మాసీత్; కిం తత్ త్రయం - శశిప్రభం ఛత్త్రమ్, ఉభే చామరే చ; ఛత్త్రాదీనాం రాజ్ఞః ప్రధానాఙ్గత్వా దితి భావః.

నివాతపద్మస్తిమితేన చక్షుషా
నృపస్య కాన్తం పిబతః సుతాననమ్
మహోదధేః పూర ఇ వేన్దుదర్శనా
ద్గురుః ప్రహర్షః ప్రబభూవ నాత్మని. 17

టీక:—నివాత...న - నివాత = గాలిలేనిచోటి - పద్మ = తామరవలె - స్తిమితేన = నిశ్చలమయిన, చక్షుషా = కంటితో, కాన్తం=మనోహరమయిన, సుతాననం - సుత = పుత్త్రునియొక్క - ఆననం = ముఖమును, పిబతః = త్రాగుచున్న - అనఁగా - మిక్కుటపుఁ దమితో చూచుచున్న, నృపస్య=దిలీపమహారాజునకు, గురుః=మిక్కుటమయిన, ప్రహర్షః = సంతోషము, ఇన్దుదర్శనాత్ - ఇన్దు = చంద్రునియొక్క - దర్శనాత్ = చూచుటవలన, మహోదధేః = మహాసముద్రమునకు, గురుః = అధికమయిన, పూరఇవ = వెల్లివలె, ఆత్మని = దేహమందు, న ప్రబభూవ = ఇముడదాయెను.

తా.—దిలీపమహారాజునకు మనోహరమయిన పుత్త్రముఖమును ఱెప్పవాల్పక గాలిలేనిచోటి తమ్మివలె నిశ్చలమయిన కంటితో చూచుకొన్నప్పుడు—చంద్రుని చూచుకొన్నప్పుడు మహాసముద్రునికి ఏరీతిగా తనవెల్లి తనయందు ఇముడక పోటువొడుచునో-ఆరీతిగా సంతోషము తనయం దిముడక బయటికి వ్యాపించెను.

వ్యా.—నివా తేతి.— నివాతో వాతరహితప్రదేశః * 'నివాతా వాశ్రయా వాతా వి' త్యమరః - తత్ర - య త్పద్మం - తద్వత్ - స్తిమితేన నిష్పన్దేన నిశ్చలే నేతి యావత్, చక్షుషా, కాన్తం మనోహరం * 'కాన్తం మనోహరం రుచ్య మి'

త్యమరః, సుతాననం, పిబతః తృష్ణయా పశ్యతః, నృపస్య దిలీపస్య, గురు రుత్కటః, ప్రహర్షః కర్తా, ఇన్దుదర్శనాత్, గురుః, మహోదధేః, పూరో జలౌఘ, ఇవ, ఆత్మని శరీరే, న ప్రబభూవ స్థాతుం న శశాక - అన్తర్న మాతి స్మేతి యావత్ - స్వల్పాధారే అధికం నియత ఇతి భావః - యద్వా ఆత్మని స్వస్మిన్విషయే, న ప్రబభూవ ఆత్మానం నియన్తుం న శశాక, కింతు బహిర్నిర్జగామే త్యర్థః.

స జాతకర్మణ్యఖిలే తపస్వినా
తపోవనాదేత్య పురోధసా కృతే
దిలీపసూను ర్మణి రాకరోద్భవః
ప్రయుక్తసంస్కార ఇవాధికం బభౌ. 18

టీక.—సః దిలీపసూనుః = ఆ దిలీపకుమారుఁడు, తపస్వినా = తపస్సుగలవాఁడైన, పురోధసా = పురోహితునిచేత - అనఁగా - వసిష్ఠులవారిచేత, తపోవనాత్ = ఆశ్రమమునుండి, ఏత్య = వచ్చి (* క్త్వార్థకవాక్యాంగముగా ఇట్టి క్త్వార్థకరూపప్రయోగము ఆంధ్రభాషామర్యాద గాదు), అఖిలే = సకలమయిన, జాతకర్మణి = జాతకర్మ యను సంస్కారము, కృతే సతి = చేయఁబడఁగా, ప్రయు...గః.—ప్రయుక్త = కావింపఁబడిన - సంస్కారః = సానఁబట్టుటగలిగిన, ఆకరోద్భవః - ఆకర = గనియందు - ఉద్భవః = పుట్టుకగలయట్టి, మణి రివ = రత్నమువలె, అధికం = మిక్కిలి, బభౌ = ప్రకాశించెను.

తా.—ఆకుమారునికి కులపురోహితులు వసిష్ఠులవారు ఆశ్రమమునుండి వచ్చి జాతకర్మమును సమగ్రముగా కావించిరి. అంతట - గనిలో పుట్టినమణికి సానఁబట్టుటచేత తేజ హెచ్చినరీతిగా పురోహితులవారి తపోమహిమచేత వీర్యవత్తరం బయిన యాసంస్కారమువలన జాతకునికి తేజ మతిశయించెను.

వ్యా.—స ఇతి.—స దిలీపసూనుః, తపస్వినా పురోధసా వసిష్ఠేన - తపస్విత్వాదనుష్ఠితం కర్మ సవీర్యం స్యా దితి భావః, తపోవనాత్, ఏత్య ఆగత్య, అఖిలే, జాతకర్మణి జాతస్య కర్తవ్యే సంస్కారవిశేషే, కృతే సతి, ప్రయుక్తః సంస్కారః శాణోల్లేఖనాది ర్యస్య స తథోక్తః, ఆకరోద్భవః ఖనిప్రభవః * 'ఖనిః స్త్రియా మాకరః స్యా' ది త్య'మరః, మణి రివ, అధికం బభౌ; వసిష్ఠమన్త్రప్రభావాత్ తేజిష్ఠోఽభూ దిత్యర్థః; అత్రమనుః * 'ప్రజాభివర్ధనాత్ పుంసో జాతకర్మ విధీయత' ఇతి.

సుఖశ్రవా మఙ్గళతూర్యనిస్వనాః
ప్రమోదనృత్తైః సహ వారయోషితామ్

న కేవలం సద్మని మాగధీపతేః
పథి వ్యజృమ్భన్త దివౌకసా మపి. 19

టీక.—సుఖశ్రవాః - సుఖ = సుఖకరమయిన - శ్రవాః = వినఁబడుటకలవి, మఙ్గళ...నాః—మఙ్గళ = శుభార్థములయిన, తూర్య = వాద్యములయొక్క - నిస్వనాః = ధ్వనులు, వారఘోషితాం = భోగపుఁజానలయొక్క, ప్రమో...హ—ప్రమోద = సంతోషముతోఁడి - నృత్తైః సహ = ఆటలతోఁగూడ, మాగధీపతేః = దిలీపమహారాజుయొక్క, సద్మని కేవలం న = ఇంటను మాత్రమే గాక, దివౌకసాం = వేల్పులయొక్క, పథి అపి = దారిలో (ఆకాశములో) సయితము, వ్యజృమ్భన్త = పర్విననవి.

తా.—వీనులవిందు లయిన మంగళ వాద్యముల మ్రోఁతలు సంతోషముతోఁడి వేశ్యానృత్తములతోఁగూడ దిలీపమహారాజుయొక్క మందిరములో ఎట్లు విస్తరిల్లినవో అట్లే ఆకాశమందును అప్సరోనృత్తములతోఁడి దేవదుందుభుల మ్రోఁతలును విస్తరిల్లినవి.

వ్యా.—సుఖేతి.— సుఖః - శ్రవః శ్రవణం - యేషాం తే సుఖశ్రవాః శ్రుతిసుఖా ఇత్యర్థః, మఙ్గళతూర్యనిస్వనాః మఙ్గళవాద్యధ్వనయః, వారఘోషితాం వేశ్యానాం * 'వారస్త్రీ గణికా వేశ్యే' త్యమరః, ప్రమోదనృత్తైః సహ, మాగధీపతే ర్దిలీపస్య, సద్మని కేవలం గృహ ఏవ, న వ్యజృమ్భన్త, కింతు, ద్యౌః ఓకః యేషాం తే దివౌకసో దేవాః * పృషోదరాదిత్వాత్ సాధుః - తేషాం, పథి ఆకాశేఽపి, వ్యజృమ్భన్త; తస్య దేవాంశత్వా ద్దేవోపకారిత్వా చ్చ, దేవదున్దుభయో వినేదు రితి భావః.

న సంయత స్తస్య బభూవ రక్షితు
ర్విసర్జయే ద్యం సుతజన్మహర్షితః,
ఋణాభిధానాత్ స్వయ మేవ కేవలం
తదా పితౄణాం ముముచే స బన్ధనాత్. 20

టీక.— సుత...స్సః - సుత = కొమరునియొక్క - జన్మ = పుట్టుకచేత - హర్షితః సః = సంతోషపెట్టఁబడినవాఁడై, యం = ఎవనినేని, విసర్జయేత్ = విడిపింపవలయు నన్న, రక్షితుః = (చక్కఁగా) పరిపాలించువాఁ డయిన, తస్య = ఆ దిలీపమహారాజునకు, సంయతః = బద్ధుఁడే, న బభూవ = లేఁడాయెను; కింతు = మఱియే మనిన, తదా = ఆకాలమందు, సః = ఆరాజు, పితౄణాం = పితరులయొక్క, ఋణాభిధానాత్ - ఋణ = ఋణమనెడి - అభిధానాత్ = పేరుగల, బన్ధనాత్ = ఖయిదునుండి, స్వయమేవ కేవలమ్ = తానొకఁడు మాత్రమే, ముముచే = విడుదల యాయెను.

తా.—అభ్యుదయసమయములయందు ఖైదీలను విడుదల చేయుట ప్రభువుల సదాచారము. ఆమహారాజు దేశములో ఆతనిధర్మపరిపాలనమూలముగా ఖైదీ ఎక్కడను లేనందున ఆపుత్త్రజన్మసంతోషసమయమున విడుదల చేయుటకు ఆయనకు ఎవ్వరును దొరకరయిరి. మఱి తానుమాత్రము పితౄణ మనుపేరి ఋణమునుండి విడుదలం బడసినాఁడు.

వ్యా.—నేతి.—రక్షితుః సమ్యక్పాలనశీలస్య, అత ఏవ చోరాద్యభావాత్, సంయతో బద్ధః, న బభూవ నాస్తి స్మ; కిం తేనే త్యత ఆహ - విసర్జయే దితి— సుతజన్మహర్షితః సన్ సుతజన్మనా సంతోషితః సన్, యం బద్ధం, విసర్జయేత్ విమోచయేత్; కింతు తదా, స రాజా, పితౄణాం, ఋణాభిధానాత్ బన్ధనాత్ కేవలమ్ ఏకం యథా తథా - స్వయ మేక ఏ వే త్యర్థః * 'కేవలం కృత్స్న ఏక శ్చ కేవల శ్చావధారణ' ఇతి శాశ్వతః, ముముచే * ముచేః కర్మకర్తరి లిట్ - స్వయ మేవ ముక్త ఇ త్యర్థః; అస్మిన్నర్థే * 'ఏష వా అనృణో యః పుత్త్రీ'తి శ్రుతిః ప్రమాణమ్.

శ్రుతస్య యాయా దయ మన్త మర్భక,
స్తథా పరేషాం యుధి చే, తి పార్థివః
అవేక్ష్య ధాతో ర్గమనార్థ మర్థవి
చ్చకార నామ్నా రఘు మాత్మసంభవమ్. 21

టీక.—అర్థవిత్ = శబ్దార్థముల నెఱింగినవాఁడయిన, పార్థివః = రాజు, అయమ్ అర్భకః = ఈశిశువు, శ్రుతస్య = శాస్త్రముయొక్క, అన్తం = తుదను, యాయాత్ = పొందఁజాలును, తథా = అట్లే, యుధి = పోరియందు, పరేషాం చ = పగతురయొక్కయు, అన్తం = తుదిని, యాయాత్ = పొందనేర్చును, ఇతి = అను హేతువువలన, ధాతోః = లఘిధాతువుయొక్క, గమనార్థం = గమనరూపార్థమును, అవేక్ష్య = పరికించి, ఆత్మసంభవం = పుత్త్రుని, నామ్నా = పేరిచేత, రఘుం = రఘువునుగా, చకార = చేసెను.

తా.—శబ్దార్థజ్ఞానము కలవాఁ డయిన యా దిలీపమహారాజు ఆ కుమారుఁడు శాస్త్రముల యంతమునకు ఏఁగుటకును - అనఁగా - సకల శాస్త్ర పారగుఁ డగుటకును, అట్లే యుద్ధమందు శత్రువులయంతమున కేఁగుటకును - అనఁగా - శత్రువుల నెల్ల రూపుమాపుటకును, సమర్థుఁ డగును అను హేతువువలన, ఏఁగుట యనునర్థము గలదైన లఘిధాతువునుండి నిష్పన్నమయిన రఘుశబ్దమును ఆకుమారునికి పేరుగా నిడెను.

వ్యా.—శ్రుత స్యేతి.—అర్థవి చ్ఛబ్దార్థజ్ఞః, పార్థివో దిలీపః, అయ మర్భ

కః, శ్రుతస్య శాస్త్రస్య, అన్తం పారం, యాయాత్, తథా - యుధి సంగ్రామే, పరేషాం శత్రూణాం చ, అన్తం పారం, యాయాత్ యాతుం శక్నుయా దిత్యర్థః * 'శకి లిఙ్చే' తి శక్యార్థే లిఙ్, ఇతి హేతోః, ధాతోః * 'అఘి రఘి లఘి గత్యర్థాః' ఇతి లఘిధాతోః, గమనార్థం గమనాఖ్య మర్థమ్, అర్థవిత్ - దవేత్యాలోచ్య, ఆత్మసంభవం పుత్త్రం, నామ్నా, రఘుం, చకార, * 'లఙ్ఘి బంహ్యో ర్నలోపశ్చే' త్యుప్రత్యయే * 'వాల మూల లఘ్వల మఙ్గులీనాం వా లో రత్వ మాపద్యత' ఇతి వైకల్పికే రేఫాదేశే రఘు రితి సిద్ధమ్. అత్ర శఙ్ఖః * 'ఆశౌచే తు వ్యతిక్రాన్తే నామకర్మ విధీయత' ఇతి.

పితుః ప్రయత్నాత్ స సమగ్రసంపదః
శుభైః శరీరావయవై ర్దినే దినే
పుపోష వృద్ధిం హరిదశ్వదీధితే
రనుప్రవేశా దివ బాలచన్ద్రమాః. 22

టీక.—సః = ఆరఘుమహారాజు, సమగ్రసంపదః - సమగ్ర = నిండారిన - సంపదః = సిరిగల, పితుః = తండ్రియొక్క, ప్రయత్నాత్ = జతనము వలన, శుభైః = సొంపుగలవయిన, శరీ...వైః - శరీర = దేహముయొక్క - అవయవైః = అంగములతో, హరి...తేః - హరిదశ్వ = సూర్యునియొక్క - దీధితేః = కిరణములయొక్క, అను ప్రవేశాత్ = చొచ్చుటవలన, బాల చన్ద్రమా ఇవ = లేత చంద్రుని వలె, దినే దినే = నానాటికి, వృద్ధిం = పెంపును, పుపోష = పోషించెను.

తా.— సకల సంపత్సంపూర్ణుం డయిన యా తండ్రియొక్క ప్రయత్నములచేత అందమయిన యవయవములతో ఆశిశువు - సూర్యుని కిరణములు చొచ్చుటవలన ప్రతిదిన ప్రవర్ధమానుం డగునట్టి లేత జాబిల్లివలె - ఎదుగు చుండెను.

వ్యా.—పితు రితి.—స రఘుః, సమగ్రసంపదః పితుః ప్రయత్నాత్, శుభై ర్మనోహరైః, శరీరావయవైః, హరిదశ్వదీధితేః సూర్యరశ్మేః * 'సప్తాశ్వ హరిద శ్వోష్ణ రశ్మయ' ఇతి * 'భానుః కరో మరీచిః స్త్రీపుంసయో ర్దీధితిః స్త్రియా' మితి చ అమరః - జాత్యేకవచనమ్, అనుప్రవేశాత్, బాలచన్ద్రమా ఇవ, దినే దినే ప్రతిదినం * 'నిత్యవీప్సయో' రితి ద్విర్వచనం, వృద్ధిం పుపోష. అత్ర సంహితావచనమ్ -

'సలిలమయే శశిని రవే ర్దీధితయో మూర్ఛితా స్తమో నైశమ్
క్షపయన్తి దర్పణోదర నిహితా ఇవ మన్దిర స్యాన్తః.' ఇతి.

ఉమావృషాఙ్కౌ శరజన్మనా యథా,
యథా జయన్తేన శచీపురన్దరౌ,
తథా నృపః సా చ సుతేన మాగధీ
ననన్దతు స్తత్సదృశేన తత్సమౌ. 23

టీక.—ఉమా వృషాఙ్కౌ - ఉమా = పార్వతియు - వృషాఙ్కౌ = (ఎద్దు చిహ్నముగాఁ గలవాఁడయిన) శివుఁడును, శరజన్మనా = (రెల్లుదుబ్బునఁబుట్టినవాఁడయిన) కుమారస్వామిచేత, యథా=ఎట్లో, శచీ పురన్దరౌ = శచీదేవియు దేవేంద్రుఁడును, జయన్తేన= జయంతునిచేత, యథా = ఎట్లో, తథా = అట్లు, తత్సమౌ - తత్ = ఆ పార్వతీపరమేశ్వరులతోను శచీపురందరులతోను - సమౌ = తుల్యులయిన, సా మాగధీ చ=ఆ సుదక్షిణాదేవియు, నృప శ్చ = దిలీపమహారాజును, తత్సదృశేన - తత్ = ఆకుమారజయంతులతో - సదృశేన = తుల్యుఁడైన, సుతేన = తనయునిచేత, ననన్దతుః = సంతోషించిరి.

తా.—పార్వతీ పరమేశ్వరులు కుమారస్వామిని చూచుకొనియు, శచీదేవేంద్రులు జయంతుని చూచికొనియు, ఎట్లు సంతోషించిరో, అట్లే ఆవేల్పుతల్లిదండ్రులకు సమానులయిన సుదక్షిణాదిలీపులు ఆదేవకుమారులకు సమానుఁడైన తమకుమారుని చూచుకొని సంతోషించిరి.

వ్యా.—ఉమావృషాఙ్కౌ—పార్వతీ వృషభధ్వజౌ, శరజన్మనా కుమారేణ * 'కార్తికేయో మహాసేనః శరజన్మా షడాననః' ఇత్యమరః, యథా ననన్దతుః, శచీపురన్దరౌ, జయన్తేన జయన్తాఖ్యేన సుతేన * 'జయన్తః పాకశాసని రి'త్యమరః, యథా ననన్దతుః, తథా, తత్సమౌ - తాభ్యామ్ ఉమావృషాఙ్కాభ్యాం శచీపురన్దరాభ్యాం చ సమౌ, సా మాగధీ, నృప శ్చ, తత్సదృశేన తాభ్యాం కుమారజయన్తాభ్యాం సదృశేన సుతేన, ననన్దతుః; మాగధీ వ్యాఖ్యాతా.

రథాఙ్గనామ్నో రివ భావబన్ధనం
బభూవ యత్ ప్రేమ పరస్పరాశ్రయమ్
విభక్త మ ప్యేకసుతేన తత్ తయోః
పరస్పర స్యోపరి పర్యచీయత.

టీక.—రథాఙ్గనామ్నో రివ = జక్కవకవకుంబోలె, తయోః = ఆసుదక్షిణాదిలీపులకు, భావబన్ధనం - భావ=హృదయమును - బన్ధనం=ఆకర్షించునదియు, పరస్పరా

శ్రయం - పరస్పర = అన్యోన్యము - ఆశ్రయం = విషయము గాఁ గలదియు, (అయినట్టి), యత్ ప్రేమ = ఏస్నేహము, బభూవ = ఉండెనో, తత్ = ఆప్రేమ, ఏకసుతేన - ఏక = ఒక్కఁడయిన - సుతేన = తనయునిచేత, విభక్త మపి = పంచుకొనఁబడ్డదయినను, పరస్పరస్య = ఒండొరులయొక్క - ఉపరి = మీఁద, పర్యచీయత = పెరిఁగెను.

తా.—సుదక్షిణాదేవికిని దిలీపమహారాజునకును ఒకరిహృదయమును ఒకరిమీఁదికి లాగుచున్నట్టి యన్యోన్యప్రేమ యుండెను. ఆప్రేమను ఇపుడు వారి యేక పుత్త్రుఁడు తాను పంచుకొన్నప్పటికిని వారికి పరస్పరమును తఱుఁగలేదు, మఱి పెరిఁగినది.

వ్యా.—రథాఙ్గేతి.—రథాఙ్గనామ్నీ చ రథాఙ్గనామా చ రథాఙ్గనామానౌ చక్రవాకౌ * 'పుమాన్ స్త్రియా' ఇత్యేకశేషః - తయో రివ, తయో ర్దమ్పత్యోః, భావబన్ధనం హృదయాకర్షకం, పరస్పరాశ్రయమ్ అన్యోన్యవిషయకం, యత్ప్రేమ బభూవ, త దేకేన కేవలేన - తాభ్యా మన్యతమేన వా * 'ఏకే ముఖ్యాన్యకేవలా' ఇత్యమరః -

'ఏకోఽన్యార్థే ప్రధానే చ ప్రథమే కేవలే తథా
సాధారణే సమానేఽల్పే సంఖ్యాయాం చ ప్రయుజ్యతే.' ఇతి విశ్వః -

సుతేన, విభక్త మపి కృతవిభాగ మపి, పరస్పరస్య ఉపరి, పర్యచీయత నవృధే * కర్మకర్తరి లఙ్ ; అకృత్రిమత్వాత్ స్వయ మే వోపాచీయ తే త్యర్థః; యదేకాధారం వస్తు త దాధారద్వయే విభజ్యమానం సత్ హీయతే - అత్ర తయో రేక విషయం ప్రేమ సంప్రతి - ద్వితీయవిషయలాభేఽపి నాహీయత - తత్ ప్రత్యుత ఉపచిత మేవాభూ దితి భావః.

ఉవాచ ధాత్ర్యా ప్రథమోదితాని య
ద్యయౌ తదీయా మవలమ్బ్య చాఙ్గుళిమ్
అభూ చ్చ నమ్రః ప్రణిపాతశిక్షయా
పితు ర్ముదం తేన తతాన సోఽర్భకః. 25

టీక.—సః అర్భకః = ఆశిశువు, ధాత్ర్యా = దాదిచేత, ప్రథమోదితాని = ప్రథమ = తొలుత - ఉదితాని = చెప్పఁబడిన మాటలను, ఉవాచ = పలికెను; తదీయామ్ = ఆదాదిదైన, అఙ్గుళిం = వ్రేలిని, అవలమ్బ్య = పట్టుకొని, యయౌ చ = నడుచను నడిచెను, ప్రణిపాత శిక్షయా - ప్రణిపాత = నమస్కారముయొక్క - శిక్షయా = నేర్పుట చేత, నమ్రః చ = ప్రణమిల్లిన వాఁడును, అభూత్ = ఆయెను, ఇతి యత్ = ఈ చెప్పినది యేదో, తేన = దానిచేత, పితుః = తండ్రికి, ముదం = సంతోషమును, తతాన = విస్తరించెను.

తా.—ఆకుమారుఁడు దాది మొదట నేర్పినమాటలను పలుకుటయును, దాని వ్రేలిని పట్టుకొని తనకడకు నడుచుటయును, నమస్కరింప నేర్పిన ప్రకారము నమస్కరించుటయును, గాంచి తండ్రి పరమానందంబుం జెందెను.

వ్యా.—ఉవా చేతి.— సోఽర్భకః శిశుః * 'పోతః పాకోఽర్భకో డిమ్భః పృథుకః శావకః శిశుః' ఇత్యమరః, ధాత్ర్యా ఉపమాత్రా * 'ధాత్రీ జనన్యామలకీ వసుమత్యుపమాతృషు' ఇత్యమరః, ప్రథమమ్ - ఉదితాని ఉపదిష్టాని, ఉవాచ, తదీయామ్ అఙ్గులి మవలమ్బ్య యయౌ చ, ప్రణిపాతస్య శిక్షయా ఉపదేశేన నమ్రోఽభూదితి చ యత్ - తేన పితుః ముదం తతాన.

త మఙ్క మారోప్య శరీరయోగజైః
సుఖై ర్నిషిఞ్చ న్త మి వామృతం త్వచి
ఉపా న్తసమ్మీలితలోచనో నృప
శ్చిరాత్ సుతస్పర్శరసజ్ఞతాం యయౌ. 26

టీక.—శరీరయోగజైః - శరీర = దేహముయొక్క - యోగ = కూడికచేత - జైః = పుట్టిన, సుఖైః = సుఖములచేత, త్వచి = త్వగింద్రియమందు, అమృతం = అమృతమును, నిషిఞ్చన్త మివ స్థితం = పోయుచున్నట్లు ఉన్నట్టి, తం = ఆకుమారుని, అఙ్కం = తొడను, ఆరోప్య = ఎక్కించుకొని, నృపః = రాజు, ఉపా... సన్ - ఉపాన్త = కొనల దగ్గఱ - సమ్మీలిత = మూయఁబడిన - లోచనః సన్ = కన్నులుగలవాఁడై, చిరాత్ = దీర్ఘకాలమునకు, సు...తాం - సుత = తనయుని యొక్క - స్పర్శ = తాఁకుటయందలి - రసజ్ఞతాం = రసమును ఎఱిఁగిన వాని తనమును, యయౌ = పొందెను.

తా.—ఆకుమారుని తొడపై కూర్చుండఁబెట్టుకొని ఆనెమ్మేని తాఁకుడుచేతఁ గలిగిన సౌఖ్యము తనత్వగింద్రియమందు అమృతము గురిసినట్లు కాఁగా, ఆయానందముచేత అర్ధనిమీలిత నేత్రుఁడైయా మహారాజు బహుకాలమునకు (లేక లేక) సుతస్పర్శ సుఖమన నిట్టిది గదా యని యనుభవపూర్వకముగా నెఱింగినవాఁ డాయెను.

వ్యా.—త మితి.—శరీరయోగజైః సుఖైః, త్వచి త్వగిన్ద్రియే, అమృతం, నిషిఞ్చన్తం వర్షన్త మివ స్థితం తం పుత్త్రమ్, అఙ్క మారోప్య, ఆనన్దావిర్భావాత్, ఉపాన్తయోః ప్రాన్తయోః సమ్మీలితలోచనః సన్, నృపః, చిరాత్, సుతస్పర్శరసజ్ఞతాం, యయౌ.

అమంస్త చానేన పరార్ధ్యజన్మనా
స్థితే రభేత్తా స్థితిమన్త మన్వయమ్
స్వమూర్తిభేదేన గుణాగ్ర్యవర్తినా
పతిః ప్రజానా మివ సర్గ మాత్మనః. 27

టీక.—స్థితేః=మర్యాదకు, అభేత్తా = కాపరియైన, సః = ఆదిలీపమహారాజు, పరార్ధ్యజన్మనా - పరార్ధ్య = శ్రేష్ఠమయిన - జన్మనా = పుట్టుకకలవాఁడును, గుణా...నా—గుణ = విద్యావినయాది గుణములయందు - అగ్రవర్తినా = అగ్రేసరుఁడును, స్వ...న— స్వ = తనయొక్క-మూర్తిభేదేన = మాఱురూపమును, (అయిన), అనేన = ఈకుమారునిచేత, అన్వయం = (తన) వంశమును, ప్రజానాం = జనులకు, పతిః = ప్రభువయినబ్రహ్మ, గుణాగ్రవర్తినా - గుణ = సత్త్వాది గుణములయందు - అగ్రవర్తినా = మొదలవర్తించువాఁడును, స్వమూర్తిభేదేన - స్వ = తనయొక్క - మూర్తిభేదేన = అవతారవిశేషమును, (అయిన) విష్ణుదేవునిచేత, ఆత్మనః = తనయొక్క, సర్గ మివ = సృష్టినింబోలె, స్థితిమన్తం = నిలుకడగల్గినదానినిగా, అమంస్త = తలంచెను.

తా.—బ్రహ్మ - ఉత్కృష్టజన్మము కలవాఁడును, సత్త్వగుణాతిశయముచేత ఉత్తముఁడును, తన యవతారవిశేషమును, అయిన విష్ణుదేవునిచేత తనసృష్టికి నిలుకడ కలిగిన దని యెట్లు తలంచెనో, అట్లే, మర్యాదారక్షకుఁడైన యాదిలీపమహారాజు - ఉత్కృష్టజన్మము కలవాఁడును, విద్యావినయాదిగుణములచేత ఉత్తముఁడును, తనమాఱు రూపమును, అయిన యాకుమారునిచేత తనవంశమునకు నిలుకడ కగిలిన దని తలంచెను.

వ్యా.—అమం స్తేతి.—స్థితే రభేత్తా మర్యాదాపాలకః, స నృపః, పరార్ధ్యజన్మనా ఉత్కృష్ట జన్మనా, అనేన రఘుణా, అన్వయం వంశం, ప్రజానాం పతిః బ్రహ్మా, గుణాః సత్త్వాదయః - తే ష్వగ్రే వర్తతే వ్యాప్రియత ఇతి గుణాగ్రవర్తి - తేన, స్వస్య మూర్తిభేదేన అవతారవిశేషేణ విష్ణునా, ఆత్మనః - సర్గం సృష్టి మివ, స్థితిమన్తం ప్రతిష్ఠావన్తమ్, అమంస్త మన్యతే స్మ * మన్యతే రనుదాత్తత్వా దిట్ప్రతిషేధః; అత్రోపమానోపమేయయో రితరేతరవిశేషణాని ఇతరేతరయోజ్యాని - తత్ర రఘుపక్షే గుణాః విద్యావినయాదయః -

'గుణః ప్రధానే రూపాదౌ మౌర్వ్యాం సూదే వృకోదరే
స్తమ్భే సత్త్వాది సంధ్యాది విద్యాది హరిదాది షు.' ఇతి విశ్వః,

శేషం సుగమమ్.

స వృత్తచౌల శ్చలకాకపక్షకై
రమాత్యపుత్త్రైః సవయోభి రన్వితః
లిపే ర్యథావ ద్గ్రహణేన వాఙ్మయం
నదీముఖే నేవ సముద్ర మావిశత్. 28

టీక.—వృత్తచౌలః - వృత్త = జరిగిన - చౌలః = చూడాకర్మగల, సః = ఆరఘువు, చల...కైః - చల = కదలుచున్న - కాకపక్షకైః = జుల్పాలుగలవారును, సవయోభిః= (సరి యీడు గల) స్నేహితులును, (అయిన), అమాత్య పుత్త్రైః = మంత్రి కుమారులతోడ, అన్వితః సన్ = కూడినవాఁడై, లిపేః = వ్రాఁతయొక్క, యథా...ణేన - యథావత్ = సరిగా - గ్రహణేన = నేర్చుకొనుటచేత, వాఙ్మయం = శబ్దజాలమును, నదీముఖేన - నదీ = ఏటియొక్క - ముఖేన = ద్వారముచేత, సముద్ర మివ = సముద్రమునుంబోలె, ఆవిశత్ = ప్రవేశించెను.

తా.—చూడాకర్మ మైన తర్వాత, ఆకుమారుఁడు, జుల్పా లెగయుచున్న తన యీడు చెలికాండ్రగు మంత్రిపుత్త్రులతోఁ గలసి - ఏదేని మొసలి లోనగునది ఏటి గుండ మహాసముద్రమునందుఁ జొచ్చునట్లు - ఏఁబదివర్ణములుగా నున్న వ్రాఁతను ముందుగా యథావిధిగా నేర్చుకొని దానిమూలముగా శబ్దప్రపంచము నెల్ల సాధించెను.

వ్యా.—స ఇతి.—

'చూడా కార్యా ద్విజాతీనాం సర్వేషా మేవ ధర్మతః
ప్రథమేఽబ్దే తృతీయే వా కర్తవ్యా శ్రుతిచోదనాత్.'

ఇతి మనుస్మరణాత్ తృతీయే వర్షే - వృత్తచౌలో నిష్పన్నచూడాకర్మా సన్ - లడయో రభేదః, స రఘుః, 'ప్రాప్తే తు పఞ్చమే వర్షే విద్యారమ్భం చ కారయే ది'తి వచనాత్ పఞ్చమే వర్షే, చలకాకపక్షకై శ్చలశిఖణ్డకైః * 'బాలానాం తు శిఖా ప్రోక్తా కాకపక్షః శిఖణ్డక' ఇతి హలాయుధః, సవయోభిః స్నిగ్ధైః, * 'స్నిగ్ధో వయస్య స్సవయా' ఇ త్యమరః, అమాత్యపుత్త్రై, రన్విత స్సన్, లిపేః పఞ్చాశద్వర్ణాత్మికాయాః, యథావద్గ్రహణేన సమ్యగ్బోధనే నోపాయభూతేన, వాఙ్మయం శబ్దజాతం, నద్యాః ముఖం ద్వారం * 'ముఖం తు వదనే ముఖ్యే ద్వారే తాఽఽభ్యుపాయ యో ర' తి యాదవః - తేన, కశ్చి న్మకరాదిః, సముద్ర మివ, ఆవిశత్ ప్రవిష్టః జ్ఞాతవా నిత్యర్థః.

———

అ థోపనీతం విధివ ద్విపశ్చితో
వినిన్యు రేనం గురవో గురుప్రియమ్;

అవన్ధ్యయత్నా శ్చ బభూవు రత్ర తే;
క్రియా హి వస్తూపహితా ప్రసీదతి. 29

టీక.—అథ = తరువాత, విధివత్ = శాస్త్రముప్రకారము, ఉపనీతం = ఉపనయనముచే సంస్కరింపఁబడినవాఁడును, గురుప్రియం = గురువులు ప్రియులు గాఁగలవాఁడును, (అయిన), ఏనం = ఈకుమారుని, విపశ్చితః = విద్వాంసులయిన, గురవః = ఒజ్జలు, వినిన్యుః = శిక్షించిరి; తే = వారు, అత్ర = ఈతనివిషయమున, అ...శ్చ—అవన్ధ్య = రిత్తకాని - యత్నా శ్చ = పూనికగలవారు ను, బభూవుః = అయిరి; తథా హి = అటులేగదా, క్రియా = శిక్ష, వస్తూపహితాసతీ - వస్తు = పాత్రమునందు, ఉపహితా సతీ = ప్రయోగింపఁబడినదై, ప్రసీదతి = ఫలించును.

తా.—తర్వాత దిలీపమహారాజు కుమారునికి యథావిధిగా ఉపనయనసంస్కారముఁ గావించెను. అంతట విద్వాంసులయిన గురువులు వటువునకు విద్యలు గఱపిరి. వటువును వారియెడల ప్రీతిగలవాఁడై నేర్చుకొనెను. ఆబాలునియెడల వారిప్రయత్నములు వృథ కాలేదు. ఏలన—పాత్రమందు వినియోగింపఁబడిన క్రియ ఫలించును గదా.

వ్యా.—అ థేతి.—

'గర్భాష్టమే ప్రకుర్వీత బ్రాహ్మణ స్యోపనాయనమ్,
గర్భా దేకాదశే రాజ్ఞో, గర్భా చ్చ ద్వాదశే విశః.' ఇతి

మనుస్మరణాత్, అథ గర్భైకాదశేఽబ్దే విధివ దుపనీతం, గురవః ప్రియాః యస్య తం గురుప్రియం ప్రియగురు మి త్యర్థః * 'వా ప్రియ స్యే'తి ప్రియశబ్దస్య పరనిపాతః - గురుప్రియ, మేనం రఘుం, విపశ్చితః విద్వాంసః గురవః, వినిన్యుః శిక్షితవన్తః; తే గురవః, అ త్రాస్మిన్ రఘౌ, అవన్ధ్యయత్నా శ్చ బభూవుః; తథా హి - క్రియా శిక్షా * 'క్రియా తు నిష్కృతౌ శిక్షా చికిత్సోపాయకర్మ స్వి'తి యాదవః, వస్తుని పాత్రభూతే - ఉపహితా ప్రయుక్తా సతీ, ప్రసీదతి ఫలతి; 'క్రియా హి ద్రవ్యం వినయతి నాద్రవ్య మి' త్యుక్తం కౌటిల్యేన.

ధియః సమగ్రైః సగుణై రుదారధీః
క్రమా చ్చతస్ర శ్చతు రర్ణవోపమాః
తతార విద్యాః పవనాతిపాతిభి
ర్దిశో హరిద్భి ర్హరితా మి వేశ్వరః. 30

టీక.—ఉదారధీః - ఉదార = గొప్పదయిన - ధీః = బుద్ధిగల, సః = ఆరఘువు, సమగ్రైః = సకలములును, పవనాతిపాతిభిః - పవన = గాలిని - అతిపాతిభిః =

దాఁటునదియు, (అయిన), ధియః = బుద్ధియొక్క, గుణైః = శుశ్రూషాదిగుణములచే, చతు...మాః—చతుః = నాలుగైన - అర్ణవ = సముద్రములే - ఉపమాః = సాటిగాఁ గల్గినట్టి, చతస్రః = నాలుగు - విద్యాః= ఆన్వీక్షిక్యాదివిద్యలను, హరితాం = దిక్కులను, ఈశ్వరః = దొరయైనసూర్యుఁడు, పవనాతిపాతిభిః = పవన = గాలిని - అతిపాతిభిః = దాఁటునవైన, హరిద్భిః = గుఱ్ఱములచేత, చతస్రః= నాలుగు - దిశ ఇవ= దిక్కులనుం బోలె, క్రమాత్ = వరుసగా, తతార= దాఁటెను.

తా.—దిక్పతియైన సూర్యుఁడు నాలుగు సముద్రములవంటివైన నాలుగుదిక్కులను గాలికన్న వడిగలవైన తనగుఱ్ఱములచేత నెట్లుదాఁటునో, అప్రకారమే, మిక్కిలిబుద్ధిమంతుఁడయిన యీకుమారుఁడు శుశ్రూషాదులగు బుద్ధిగుణములను వాతాధికవేగములను అన్నిటిని వినియోగించి నాల్గు సముద్రములవంటివైన నాల్గు విద్యలను ఆన్వీక్షిక్యాదులను దాఁటెను.

వ్యా.—ధియ ఇతి.—అత్ర కామన్దకః -

'శుశ్రూషా శ్రవణం చైవ గ్రహణం ధారణం తథా
ఊహోఽపోహోఽర్థవిజ్ఞానం తత్త్వజ్ఞానం చ ధీగుణాః.' ఇతి -
'ఆన్వీక్షికీ త్రయీ వార్తా దణ్డనీతి శ్చ శాశ్వతీ
ఏతా విద్యా శ్చతస్ర స్తు లోకసంస్థితిహేతవః.' ఇతి చ,

ఉదారధీః, స రఘుః, సముగ్రైః, ధియో గుణైః, చత్వారః అర్ణవా ఉపమా యాసాం తాః చతురర్ణవోపమాః * తద్ధితార్థేత్యాదినా ఉత్తరపదసమాసః, చతస్రో విద్యాః, హరితాం దిశామ్ ఈశ్వరః సూర్యః, పవనాతిపాతిభిః, హరిద్భి నిజాశ్వైః * 'హరిత్ కకుభి వర్ణే చ తృణ వాజి విశేషయో రి' త్యుభయ త్రాపి విశ్వః, చతస్రో దిశ ఇవ క్రమాత్ తతార; చతురర్ణవోపమత్వం దిశా మపి ద్రష్టవ్యమ్.

త్వచం చ మేధ్యాం పరిధాయ రౌరవీ
మశిక్ష తాస్త్రం పితు రేవ మన్త్రవత్;
న కేవలం తద్గురు రేకపార్థివః
క్షితా వభూ దేకధనుర్ధరోఽపి సః. 31

టీక.—మేధ్యాం=పవిత్రమును, రౌరవీం=నల్లచారలదుప్పిదియు, (అయిన), త్వచం చ = అజినమును, పరిధాయ = తాల్చి, మన్త్రవత్ = మంత్రముతోఁగూడిన, అస్త్రం = ఆగ్నేయాద్యస్త్రమును, పితు రేవ = తండ్రివలననే, అశిక్షత = నేర్చెను; తద్గురుః - తత్ = ఆరఘువుయొక్క - గురుః = తండ్రి (దిలీపమహారాజు), ఏక...

కేవలం న - ఏక = అద్వితీయుఁడయిన - పార్థివః కేవలం న=పుడమిఱేఁడు మాత్రమే గాక, క్షితౌ = భూమియందు, సః = ఆతఁడు, ఏకధనుర్ధరోఽపి - ఏక = అద్వితీయుఁడైన - ధనుర్ధరోఽపి = విలుకాఁడు సయితము, అభూత్ = ఆయెను.

తా.— మఱియు ఆ కుమారుఁడు పవిత్రమయిన నల్లచాఱల దుప్పి చర్మమును కప్పుకొని యాగ్నేయాద్యస్త్రములను వాని వాని మంత్రములతోఁగూడ తండ్రివలననే నేర్చెను. అది యెట్లన - ఆదిలీపుఁడు రాజత్వమందే గాక ధనుర్విద్యయందును అద్వితీయుఁడై యుండెను.

వ్యా.—త్వచ మితి.—

'కార్ష్ణ రౌరవ బాస్తాని చర్మాణి బ్రహ్మచారిణః
వసీర న్నానుపూర్వ్యేణ శాణ క్షౌ మావికాని చ.'

ఇతి మనుస్మరణాత్ - మేధ్యాం శుద్ధాం, రౌరవీం రురుసంబన్ధినీం * 'రురు ర్మహాకృష్ణసార' ఇతి యాదవః, త్వచం చ, పరిధాయ వసిత్వా, సమన్త్రవత్ సమన్త్రకమ్, అస్త్రమాగ్నేయాదికం, పితు రేవోపాధ్యాయాత్ - అశిక్షత అధ్యగవాన్ * 'ఆఖ్యాతోపయోగ' ఇత్యపాదానత్వమ్; పితు రేవే త్యవధారణ ముపపాదయతి - నేతి.— తద్గురుః, ఏకః అద్వితీయః, పార్థివః కేవలం పృథివీశ్వర ఏవ, నాభూత్, కిం తు, క్షితౌ సః ఏకధనుర్ధరో ఽప్యభూత్ -

---

మహోక్షతాం వత్సతరః స్పృశ న్నివ
ద్విపేన్ద్రభావం కలభః శ్రయ న్నివ
రఘుః క్రమా ద్యౌవనభిన్నశైశవః
పుపోష గామ్భీర్యమనోహరం వపుః. 32

టీక.—రఘుః = రఘువు, క్రమాత్ = కాలక్రమమున, యౌవన...వః సన్ - యౌవన = జవ్వనముచేత - భిన్న = పోఁగొట్టఁబడిన - శైశవః సన్=బాల్యముగలవాఁడై, మహోక్షతాం = పెద్దయెద్దుతనమును, స్పృశన్ = అందుచున్న, వత్సతర ఇవ= కోడెవలెను, ద్విపేన్ద్రభావం = మహాగజత్వమును, శ్రయన్ = పొందుచున్న, కలభ ఇవ = ఏనుఁగుగున్నవలెను, గామ్భీ...రం—గామ్భీర్య = చాపల్యములేమిచేత - మనోహరం = అందమయిన, వపుః = దేహమును, పుపోష = పోషించెను.

తా.—పిమ్మట, కోడె పెద్దయెద్దు అగునప్పటికిని, గున్నయేనుఁగు పెద్దయేనుఁగు అగునప్పటికిని, ఎట్లో అట్లే, రఘువు క్రమముగా బాల్యము తీఱి యౌవనము వచ్చునప్పటికి దేహము చపలత తీఱి మనోహరముగా ఎదుగఁగా, శోభిల్లుచుండెను.

వ్యా.—మహోక్షతా మితి.—రఘుః, క్రమాత్, యౌవనేన - భిన్నశైశవః - నిరస్త శిశుభావః సన్, మహాన్ ఉక్షా మహోక్షః మహావృషభః * అచతురాదిసూత్రేణ నిపాతనా దకారాన్తత్వం - తస్య భావ స్తత్తా- తాం, స్పృశన్ గచ్ఛన్, వత్సతరో దమ్య ఇవ * 'దమ్య వత్సతరౌ సమౌ' ఇత్యమరః, ద్విపేన్ద్ర భావం మహాగజత్వం శ్రయన్ భజన్, కలభః కరిపోత ఇవ, గామ్భీర్యేణ అచాపలేన - మనోహారం వపుః పుపోష.

అథాస్య గోదానవిధే రనన్తరం
వివాహదీక్షాం నిరవర్తయ ద్గురుః;
నరేన్ద్రకన్యా స్త మవాప్య సత్పతిం
తమోనుదం దక్షసుతా ఇ వాభభుః. 33

టీక.—గురుః = తండ్రి, అస్య = ఈకుమారునికి, గోదానవిధేః - గోదాన = కేశాంతముయొక్క - విధేః = నిర్వర్తించుటకు, అనన్తరం=తరువాత, వివాహదీక్షాం- వివాహ = పెండ్లియొక్క - దీక్షాం = నియమమును, నిరవర్తయత్ = జరిపెను; అథ = అంతట, నరేన్ద్రకన్యాః = రాజకుమారికలు, తమోనుదం= చీఁకటిందొలఁగించువాఁడయిన, తం = ఆరఘువును, దక్షసుతాః = దక్షప్రజాపతికొమారితలైన రోహిణ్యాదితారలు, తమోనుద మివ=చంద్రునింబోలె, సత్పతిం=మంచిమగనినిగా, అవాప్య= పొంది, ఆబభుః = ప్రకాశించిరి.

తా.—తరువాత ఇతనికి తండ్రి కేశాంతపూర్వకముగా వివాహము గావించెను. రాజకన్యలు చీఁకటిని తొలంచువాఁ డయినయాకుమారుని, దక్షకన్యలైన రోహిణ్యాది తారలు చంద్రునిం బోలె, మంచిమగనిం గాఁ బడసి ప్రకాశించిరి.

వ్యా.—అథేతి.—

'గౌ ర్నాఽఽదిత్యే బలీవర్దే క్రతుభేద ఋషిభేదయోః,
స్త్రీ తు స్యా ద్దిశి భారత్యాం భూమౌ చ సురభా వపి,
పుంస్త్రియోః స్వర్గ వజ్రామ్బు రశ్మి దృ గ్బాణ లోమసు.' ఇతి కేశవః-

గావో లోమాని దీయన్తే ఖణ్డ్యన్తేఽస్మి న్నితి వ్యుత్పత్త్యా గోదానం నామ బ్రాహ్మణాదీనాం షోడశాదిషు వర్షేషు కర్తవ్యం కేశాన్తాఖ్యం కర్మోచ్యతే - త దుక్తం మనునా -

'కేశాన్తం షోడశే వర్షే బ్రాహ్మణస్య విధీయతే,
రాజన్యబన్ధో ర్ద్వావింశే, వైశ్యస్య ద్వ్యధికే తతః'. ఇతి.

అథ గురుః పితా * 'గురూ గీష్పతిపిత్రాద్యా' విత్యమరః, తస్య రఘోః, గోదానవిధే రనన్తరం, వివాహదీక్షాం, నిరవర్తయత్ కృతవా నిత్యర్థః; అథ నరేన్ద్రకన్యాః, తం రఘుం, దక్షస్య సుతాః రోహిణ్యాదయః, తమోనుదం చన్ద్ర మివ * 'తమోనుదోఽగ్నిచన్ద్రార్కాః' ఇతి విశ్వః, సత్పతిమ్, అవాప్య, అబభుః; రఘు రపి తమోనుత్; అత్ర మనుః -

'వేదా నధీత్య వేదౌ వా వేదం వాఽపి యథాక్రమమ్
అవిప్లుతబ్రహ్మచర్యో, గృహస్థాశ్రమ మాశ్రయేత్.' ఇతి.

యువా యుగవ్యాయతబాహు రంసలః
కవాటవక్షాః పరిణద్ధకన్ధరః
వపుఃప్రకర్షా దజయ ద్గురుం రఘు
స్తథాఽపి నీచై ర్వినయా దదృశ్యత. 34

టీక.—యువా = యౌవనవంతుఁడును, యుగ...హుః—యుగ = కాఁడులవలె - వ్యాయత = నిడుదలైన - బాహుః=భుజములుగలవాఁడును, అంసలః = కండపట్టిన మూఁపులుగలవాఁడును, కవాటవక్షాః - కవాట = తలుపువంటి - వక్షాః = ఱొమ్ము కలవాఁడును, పరి...రః—పరిణద్ధ = విరివియైన - కన్ధరః = మెడగలవాఁడును, (అయిన), రఘుః = రఘువు, వపుః...త్—వపుః = ఒడలియొక్క - ప్రకర్షాత్ = పెంపువలన, గురుం = తండ్రిని, అజయత్=మించెను, తథాఽపి = అట్లయినను, వినయాత్ = అణఁకువవలన, నీచైః = స్వల్పుఁడుగా, అదృశ్యత = అగపడెను.

తా.—రఘువు యౌవనమందు కాఁడులంతలేసి బల్లిదంపు బాహువులును, కండగల మూఁపులును, తలుపునంతదిట్టపు విరివి ఱొమ్మును విశాలమయిన కంఠమును గలిగి దేహము యొక్క పెంపుచేత తండ్రిని మించెను; కాని వినయముచే స్వల్పుఁడుగానే అగపడెను.

వ్యా.—సంప్రతి తస్య యౌవరాజ్య యోగ్యతా మాహ - యు వేతి.—యువా, యుగో నామ ధుర్యస్కన్ధగతః సచ్ఛిద్రప్రాన్తో యానాఙ్గభూతో దారువిశేషః * 'యానాద్యఙ్గే యుగః పుంసీ' త్యమరః - యుగవత్ - వ్యాయతౌ దీర్ఘౌ - బాహూ యస్య సః, అంసౌ వస్య స్త ఇ త్యంసలః * 'బలవా నంసల శ్చే' తి వృత్తికారః * 'బలవా న్మాంసలోఽంసల ఇ' త్యమరః * 'వత్సాంసాభ్యాం కామబల' ఇతి లచ్ప్రత్యయః, కవాటవక్షాః, పరిణద్ధకన్ధరః విశాలగ్రీవః * 'పరిణాహో విశాల తే' త్యమరః, రఘుః, వపుషః - ప్రకర్షాత్ ఆధిక్యా ద్యౌవనకృతాత్, గురుం పితర, మజయత్, తథాఽపి, వినయా న్నమ్రత్వేన, నీచై రల్పకః, అదృశ్యత; ఏతేన అనౌద్ధత్యం చ వివక్షితమ్.

తతః ప్రజానాం చిర మాత్మనా ధృతాం
నితా న్తగుర్వీం లఘయిష్యతా ధురం
నిసర్గ సంస్కార వినీత ఇ త్యసౌ
నృపేణ చక్రే యువరాజశబ్దభాక్. 35

టీక.—తతః = తర్వాత, ఆత్మనా = తనచేత, చిరం = చాలకాలము, ధృతాం = మోయఁబడినదియు, నితా...ర్వీం—నితా న్త = మిక్కిలి - గుర్వీం= ఎక్కువ యును, (అయినదానిని), ప్రజానాం = జనులయొక్క, ధురం = బరువును, లఘయిష్య తా = తేలికచేసికొనువాఁడైన, నృపేణ = రాజుచేత, అసౌ = ఈరఘువు, నిసర్గ... తః - నిసర్గ=స్వభావముచేతను - సంస్కార = విద్యావాసనచేతను, వినీతః = అడఁ కువగలవాఁడు, ఇతి=అనునీహేతువువలన, యువ...భాక్— యువరాజ = యువరా జని యెడు - శబ్ద = శబ్దమును - భాక్ = పొందినవాఁడుగా, చక్రే = చేయఁబడెను.

తా.—తర్వాత దిలీపమహారాజు తాను చిరకాలము మోచుచుండిన ప్రజాపాలన మనెడు బరువును తగ్గించుకొను నిమిత్తము స్వభావముచేతను విద్యచేతను అణఁకువ గల వాఁ డని రఘువునకు యావరాజ్యము నొసంగెను.

వ్యా.—సంప్రతి అస్య యావరాజ్య మాహ - తత ఇతి.—తతః, ఆత్మనా చిరం ధృతాం, నితా న్తగుర్వీం * 'వోతో గుణవచనా ది'తి జీప్, ప్రజానాం ధురం ప్రజాపా లనప్రయాసం లఘయిష్యతా లఘూకరిష్యతా * 'త త్కరోతి త దాచష్ట' ఇతి లఘుశబ్దా ణ్ణిచ్ - తతో ల్యట్ * 'ల్యటః స ద్వే'తి శతృప్రత్యయః, నృపేణ దిలీపేన, అసౌ - రఘుః నిసర్గేణ స్వభావేన - సంస్కారేణ శాస్త్రాభ్యాసజనితవాసనయా చ, వినీతో నమ్రః, ఇతి హేతోః, యువర జ ఇతి శబ్దం భజ తీతి తథోక్తః * 'భజో ణ్వి రి'తి ణ్విప్రత్యయః, చక్రే కృతః; ద్వివిధో వినయః - స్వాభావికః కృత్రిమ శ్చేతి - తదుభ యసంపన్న త్వాత్ పుత్రం యువరాజం చకా రే త్యర్థః - అత్ర కామన్దకః -

'వినయోపగ్రహా న్భూత్యై కుర్వీత నృపతిః సు తాన్;
అవినీతకుమారం హి కుల మాశు విశీర్యతే.
వినీత మౌరసం పుత్రం యావరాజ్యేఽభిషేచయేత్.' ఇతి.

నరేన్ద్రమూలాయతనా దన న్తరం
త దాస్పదం శ్రీ ర్యువరాజసంజ్ఞితమ్
అగచ్ఛ దంశేన గుణాభిలాషిణీ
నవావతారం కమలా దివోత్పలమ్. 36

టీక.—గుణా...షిణీ—గుణ = వినయాదిగుణములను - సౌరభాదిగుణములను - అభిలాషిణీ = కోరునట్టి, శ్రీః = రాజ్యలక్ష్మి - కలుములజవరాలు, నరే...త్ — నరేన్ద్రే = మహారాజనియెడు - మూలాయతనాత్ = ప్రధానస్థానమునుండి, అనన్తరం = చెంతనున్నట్టియు, యువరాజసంజ్ఞితం = యువరాజనెడిసంజ్ఞగలయట్టియు, తదాస్పదం - తత్ = రఘువనియెడి - ఆస్పదం = స్థానమును, కమలాత్ = తామరనుండి, నవావతారం — నవ = క్రొత్తదయిన - అవతారమ్= పుట్టుకగల, ఉత్పలమివ = కలువనుంబోలె, అంశేన = భాగముచేత, అగచ్ఛత్ = పొందెను.

తా.—తావిలోనగుగుణములను కోరునదైన లక్ష్మి ప్రధానాధారమయిన కమలమునుండి చెంతను క్రొత్తగా విరిసినకలువలో ఎట్లు ఒకయంశముచేత నెలకొనునో, అట్లే వినయాదిగుణములను కోరునదైన రాజ్యలక్ష్మియు పెద్దరాజనెడు ప్రధానాధారముచెంత క్రొత్తగా యువరాజపట్టభద్రుఁడైన యీరఘుమహారాజునందు ఒకయంశముచేత ఇరవుకొనినది.

వ్యా.—నరేన్ద్రేతి.—గుణాన్ వినయాదీన్ సౌరభాదీంశ్చ - అభిలష్యతీతి గుణాభిలాషిణీ, శ్రీః రాజ్యలక్ష్మీః పద్మాశ్రయా చ, నరేన్ద్రో దిలీప ఏవ - మూలాయతనం ప్రధానస్థానం - తస్మాత్, అనన్తరం సన్నిహితం, యువరాజ ఇతిసంజ్ఞా అస్య సంజాతా యువరాజసంజ్ఞితం * తారకాదిత్వా దితచ్ప్రత్యయః, ఆత్మనః పదం స్థానం ఆస్పదమ్ * 'ఆస్పదం ప్రతిష్ఠాయా'మితి నిపాతః, స రఘురేవాస్పదం తదాస్పదం, కమలాత్ చిరోత్పన్నాత్, నవావతారమచిరోత్పన్నమ్, ఉత్పలమివ, అంశేనాగచ్ఛత్; స్త్రీరూపా హి యూనిరజ్యన్త ఇతి భావః.

విభావసుః సారథినేవ వాయునా
ఘనవ్యపాయేన గభస్తిమానివ
బభూవ తేనాతితరాం సుదుస్సహః
కటప్రభేదేన కరీవ పార్థివః. 37

టీక.—సారథినా = తోడయిన, వాయునా = గాలిచేత, విభావసురివ = అగ్నియుంబోలెను, ఘనవ్యపాయేన = (మేఘములపోకచేత) శరత్కాలముచేత, గభస్తిమానివ= సూర్యుఁడువోలెను, కటప్రభేదేన - కట = గండస్థలములయొక్క - ప్రభేదేన=మదమూరుటచేత, కరీవ = ఏనుఁగువోలెను, పార్థివః = దిలీపమహారాజు, తేన-ఆయువరాజుచేత, అతితరాం = మిక్కిలి, సుదుస్సహః = ఓర్వఁగూడనివాఁడు, బభూవ = ఆయెను.

తా.—గాలితోడి యగ్నియు, శరత్కాలపు సూర్యుఁడును, మదస్రావము తోడి గజేంద్రమును, ఎట్లో అట్లే, రఘుమహారాజుతోడి దిలీపమహారాజు అసాధ్యుఁడుగా నుండెను.

వ్యా.—విభావసు రితి.—సారథినా సహాయభూతేన - ఏతద్విశేషణ ముత్తర వాక్యే ష్వప్యనుషఙ్జనీయం - తేన, వాయునా, విభావసు ర్వహ్ని రివ * 'చిత్రభాను ర్విభావసు రి' త్యమరః, ఘనవ్యపాయేన శరత్సమయేన - సారథినా, గభ స్తిమాన్ సూర్య ఇవ, కటో గణ్డః * 'గణ్డః కటో మదో దాన మి' త్యమరః- తస్య - ప్రభేదః స్ఫోటనం - మదోదయ ఇ త్యర్థః - తేన, క రీవ, పార్థివః దిలీపః, తేన రఘుణా, అతితరా మత్య న్తం సుదుస్సహః అత్య న్తాసహ్యో బభూవ.

నియుజ్య తం హోమతురఙ్గరక్షణే
ధనుర్ధరం రాజసుతై రనుద్రుతమ్
అపూర్ణ మేకేన శతక్రతూపమః
శతం క్రతూనా మపవిఘ్న మాప సః. 38

టీక.— శత...మః - శతక్రతు = (నూఱుజన్నముల వాఁడే) దేవేంద్రుఁడే - ఉపమః = సాటిగాఁగల, సః = ఆదిలీపమహారాజు, రాజసుతైః = రాకొమరులచేత, అనుద్రుతం = అన్వితుఁడైన, ధనుర్ధరం = విలుకానిని, తం = ఆరఘు మహారాజును, హోమ...ణే - హోమ = వేలిమికైన - తురఙ్గ = గుఱ్ఱములయొక్క = రక్షణే = కాపుదలయందు, నియుజ్య = నియమించి, ఏకేన = ఒకయాగముచేత, అపూర్ణం = కొఱవడిన, క్రతూనాం = (అశ్వమేధ) యాగముల యొక్క, శతం = నూటిని, అప విఘ్నం యథాతథా = విఘ్నములు లేకుండ, ఆప = పొందెను.

తా.— రాజపుత్త్రులను తోడిచ్చి ఆరణవీరుని రఘుమహారాజును జన్నపు గుఱ్ఱ ముల వెంట కాపుదలగా పంపి, దేవేంద్ర సమానుఁడా దిలీపమహారాజు నిర్విఘ్నముగా తొంబదితొమ్మిది యాగములు నెఱవేర్చెను.

వ్యా.—నియు జ్యేతి.— శతక్రతు రిన్ద్రః ఉపమా యస్య సః దిలీపః * 'శతం వై కల్ప్య రాజపుత్రా దేవా ఆశాపాలా' ఇత్యాదిశ్రుత్యా, రాజసుతైః, అనుద్రుత మను గతం, ధనుర్ధరం, తం రఘుం, హోమతురఙ్గాణాం - రక్షణే, నియుజ్య, ఏకేన క్రతునా అపూర్ణమ్ ఏకోనం, క్రతూనా మశ్వమేధానాం, శతమ్ అపవిఘ్నం అపగత విఘ్నం యథా తథా, ఆప.

తతః పరం తేన మఖాయ యజ్వనా
తురఙ్గ ముత్సృష్ట మనర్గళం పునః
ధనుర్భృతా మగ్రత ఏవ రక్షిణాం
జహార శక్రః కిల గూఢ విగ్రహః. 39

టీక.—తతః పరం= ఆటుతర్వాత, యజ్వనా=యథావిధిగా యాగము చేసిన, తేన=ఆదిలీపమహారాజుచేత, పునః = మరల, మఖాయ = యాగముసేయుటకై, ఉత్సృష్టమ్ = విడువఁబడిన, అనర్గళం = అడ్డులేని, తురఙ్గం = గుఱ్ఱమును, ధనుర్భృతాం = విల్లుదాల్చిన, రక్షిణాం = కాపరులయొక్క, అగ్రత ఏవ=ఎదురనే, శక్రః=ఇంద్రుఁడు, గూఢవిగ్రహః సన్ - గూఢ=అగపడని - విగ్రహః సన్ - దేహము గలవాఁడై, జహార కిల = అపహరించెను గదా.

తా.—ఆటుపిమ్మట ఆదిలీపమహారాజు నూఱవజన్నమునకై విడువఁగా అడ్డులేకుండ పోవుచున్న గుఱ్ఱమును కాపరులకంటి యెదుటనే యింద్రుఁడు అదృశ్యరూపమున కొనిపోయెను.

వ్యా.—తత ఇతి.—తతః పరం ఏకోనశతక్రతుప్రాప్త్యనన్తరం, యజ్వనా విధినేష్టవతా, తేన దిలీపేన, పునరపి, మఖాయ మఖం కర్తుం * 'క్రియార్థోపపదే' త్యాదినా చతుర్థీ, ఉత్సృష్టం ముక్తమ్, అనర్గళమ్ అప్రతిబన్ధమ్- అవ్యాహతస్వైరగత మిత్యర్థః * 'అపర్యావర్తయన్తో ఽశ్వ మనుసరన్తీ' త్యాపస్తమ్బస్మరణాత్, తురఙ్గం ధనుర్భృతాం, రక్షతాం రక్షిణామ్, అగ్రత ఏవ, శక్రః, గూఢవిగ్రహః సన్ తిరోహితదేహః సన్, జహార కిల - కిలే త్యైతిహ్యే.

విషాద లుప్త ప్రతిపత్తి విస్మితం
కుమారసైన్యం సపది స్థితం చ తత్,
వసిష్ఠధేను శ్చ యదృచ్ఛయాఽఽగతా
శ్రుతప్రభావా దదృశేఽథ నన్దినీ. 40

టీక.—తత్ =ఆ, కుమారసైన్యం - కుమార=రఘుమహారాజుయొక్క - సైన్యం=దండు, సపది = తత్క్షణము, విషా... త్తి - విషాద=దిగులుచేత - లుప్త = పోయిన - ప్రతిపత్తి = కర్తవ్యజ్ఞానముగలదియై, విస్మితం సత్ = ఆశ్చర్యపడినదై, స్థితం చ = ఉండను నుండెను; అథ = అంతట, శ్రుతప్రభావా - శ్రుత=వినఁబడిన - ప్రభావా = మహిమగలది, యదృచ్ఛయా=స్వేచ్ఛచేత, ఆగతా=వచ్చినట్టిది, వసిష్ఠధేనుః -వసిష్ఠ = వసిష్ఠులవారి - ధేనుః = గోవు, నన్దినీ = నందిని, దదృశే చ= అగపడను నగపడెను.

తా.—అంతట కుమారుని సైనికులు దిగులుపడి యేమి చేయనుం దోఁపక యాశ్చర్య పడుచుండిరి. తత్క్షణమే వసిష్ఠులవారి నందినీధేనువు ఆకస్మికముగా వచ్చి వారిముందు నిలిచినది. తదీయప్రభావమును వారు వినికివలన నెఱింగి యుండిరి.

వ్యా.—విషా దేతి.—తత్, కుమారస్య రఘోః - సైన్యం సేనా, సపది, విషాదః ఇష్టనాశకృతో మనోభఙ్గః - తదుక్తం * 'విషాద శ్చేతసో భఙ్గ ఉపాయాభావ చిన్తనైః' తి - తేన లుప్తా - ప్రతిపత్తిః కర్తవ్యజ్ఞానం - యస్య త త్తథోక్తం, విస్మితమ్ అశ్వనాశ స్యాకస్మికత్వా దాశ్చర్యావిష్టం సత్, స్థితం తస్థౌ చ, అథ, శ్రుతప్రభావా, యదృచ్ఛయా స్వేచ్ఛయా, ఆగతా, నన్దినీ నామ వసిష్ఠధేను శ్చ,దదృశే; రఘోః స్వప్రసాద లబ్ధత్వాత్ తదనుజిఘృక్షు యేతి భావః; ద్వౌ చకారౌ వవిలమ్బసూచకౌ.

తదఙ్గనిష్యన్దజలేన లోచనే
ప్రమృజ్య పుణ్యేన పురస్కృతః సతామ్
అతీన్ద్రియే ష్వ ప్యుపపన్నదర్శనో
బభూవ భావేషు దిలీపనన్దనః. 41

టీక.—సతాం = సత్పురుషులచేత, పురస్కృతః = గౌరవింపఁబడిన, దిలీపనన్దనః = దిలీపపుత్త్రుఁడు (రఘుమహారాజు), పుణ్యేన = పావనమయిన, తద...న—తత్ = ఆనందినియొక్క - అఙ్గ=అవయవముయొక్క - నిష్యన్ద=ద్రవమయినట్టి- జలేన= నీటితో - అనఁగా - మూత్రముతో, లోచనే = కన్నులను, ప్రమృజ్య=తుడుచుకొని, అతీన్ద్రియే ష్వపి = ఇంద్రియముల నతిక్రమించినవానియందు నయితము, భావేషు = వస్తువులయందు, ఉప...నః—ఉపపన్న= లభించిన - దర్శనః = దృష్టిగలవాఁడు, బభూవ=ఆయెను.

తా.—అంతట, సజ్జనపూజితుఁడయిన యారఘుమహారాజు పావనమయిన యానందినీమూత్రముతో కన్నులు కడుగుకొనెను. వెంటనే ఆయనకు ఇంద్రియాగోచరవస్తువులందు నయితము దృష్టి కలిగెను.

వ్యా.—తద ఙ్గేతి.—సతాం, పురస్కృతః పూజితః, దిలీపస్య నన్దనో రఘుః, పుణ్యేన పవిత్రేణ, తస్యాః నన్దిన్యాః - యదఙ్గం తస్య - నిష్యన్దో ద్రవః - స ఏవ జలం మూత్ర మి త్యర్థః - తేన, లోచనే ప్రమృజ్య శోధయిత్వా, అతీన్ద్రియేషు ఇన్ద్రియ మతిక్రాన్తేషు * 'అత్యాదయః క్రాన్తాద్యర్థే ద్వితీయ యే'తి సమాసః * ద్విగుప్రాప్తాపన్నాలంపూర్వగతిసమాసేషు పరవల్లిఙ్గతా ప్రతిషేధా ద్విశేష్యనిఘ్నత్వం, భావేషు వస్తుభూతేషు, ఉపపన్నదర్శనః సంపన్నసాక్షాత్కారశక్తిః, బభూవ.

స పూర్వతః పర్వతపక్షశాతనం
దదర్శ దేవం నరదేవసంభవః
పునః పునః సూతనిషిద్ధచాపలం
హరన్త మశ్వం రథరశ్మిసంయతమ్. 42

టీక.— నరదేవసంభవః - నరదేవ = (దిలీప) మహారాజువలన - సంభవః = పుట్టుకగల్గిన, సః = ఆరఘువు, పునఃపునః = మరలమరల, సూత...లం—సూత = సారథిచేత - నిషిద్ధ = ఆఁపఁబడిన - చాపలం = ఉదుటుతనముగలదై, రథ...న్తం— రథ = తేరియొక్క - రశ్మి = ప్రగ్గములతో - సంయతమ్ = కట్టఁబడ్డ, అశ్వం = గుఱ్ఱమును, హరన్తం = అపహరించుచున్నవానిని, పర్వ...నం—పర్వత= కొండల యొక్క - పక్ష = ఱెక్కలకు - శాతనం = ఛేదకుఁడయిన, దేవం = ఇంద్రుని, పూర్వతః = తూర్పునందు, దదర్శ = చూచెను.

తా.—అంతట గుఱ్ఱము తప్పించుకొని పోవుటకై దుముకుచుండుటయు, దాని దుడుకుతనమును ఇంద్రసారథియైన మాతలి మాటిమాటికి అణఁగఁగొట్టుచు తేరిప్రగ్గములతో దానిని కట్టివేచుటయు, అట్లు ఆగుఱ్ఱమును కొండల ఱెక్కలనఱుకుడుగాఁ డయిన యింద్రుఁడు తూర్పుదిక్కునకు కొనిపోవుచుండుటయు, రఘువునకు ప్రత్యక్ష మాయెను.

వ్యా.—స ఇతి.—నరదేవసంభవః స రఘుః, పునఃపునః - సూతేన మాతలినా- నిషిద్ధ చాపలం నివారి తౌద్ధత్యం, రథస్య - రశ్మిభిః ప్రగ్రహైః * 'కిరణప్రగ్రహౌ రశ్మీ' ఇ త్యమరః - సంయతం బద్ధమ్, అశ్వం, హరన్తం, పర్వతపక్షాణాం - శాతనం ఛేదకం, దేవ మిన్ద్రం, పూర్వతః పూర్వస్యాం దిశి, దదర్శ.

శతై స్త మక్ష్ణా మనిమేషవృత్తిభి
ర్హరిం విదిత్వా హరిభి శ్చ వాజిభిః
అవోచ దేనం గగనస్పృశా రఘుః
స్వరేణ ధీరేణ నివర్తయ న్నివ. 43

టీక.—రఘుః = రఘువు, తం = ఆగుఱ్ఱపుముచ్చును, అనిమేషవృత్తిభిః = ఱెప్పపాల్పుపనిలేని, అక్ష్ణాం = కన్నులయొక్క, శతైః = నూఱులచేతను, హరిభిః = పచ్చనివన్నెగల, వాజిభి శ్చ = గుఱ్ఱములచేతను, హరిం = దేవేంద్రునిఁగా, విదిత్వా = తెలిసికొని, గగన స్పృశా - గగన = మింటిని - స్పృశా = తాఁకునట్టి, ధీరేణ = గంభీరపు, స్వరేణ = ధ్వనిచేత, నివర్తయ న్నివ = వెనుకకు మరలించువాఁడువోలె, ఏనమ్ = ఈదేవేంద్రునితో, అవోచత్ = పలికెను.

తా.— రెప్పపాటులేని నూర్లకొలఁది కన్నులచేతను పచ్చని గుఱ్ఱములచేతను గుఱ్ఱపు ద్రుచ్చు దేవేంద్రుఁడని తెలిసికొని రఘువు ఆతని వెనుకకు మరలించువాఁడు వోలె మిన్నుముట్టెడు ధీరంపు టెలుంగుతో నిట్లు హెచ్చరించెను.

వ్యా.—శతై రితి.—రఘుః, తమ్ అశ్వహర్తారమ్, అనిమేషవృత్తిభిః నిమేషవ్యాపారశూన్యైః, అక్ష్ణాం శతైః, హరిద్వర్ణైః, వాజిభి రశ్వైశ్చ * 'హరి ర్వర్ణే విఖ్యాతో హరిత్కపిలవర్ణయో రి' తి కేశవః, ఏనం హరి, మిన్ద్రం విదిత్వా * 'హరి ర్వాతార్కచన్ద్రేన్ద్ర యమోపేన్ద్ర మరీచి ష్వి' తి విశ్వః, గగనస్పృశా వ్యోమవ్యాపినా, ధీరేణ గమ్భీరేణ, స్వరేణ ధ్వనినా, నివర్తయ న్నివ అవోచత్.

మఖాంశభాజాం ప్రథమో మనీషిభి
స్త్వమేవ దేవేన్ద్ర సదా నిగద్యసే;
అజస్రదీక్షాప్రయతస్య మద్గురోః
క్రియావిఘాతాయ కథం ప్రవర్తసే? 44

టీక.—హే దేవేన్ద్ర = ఓ దేవేంద్రుఁడా, మనీషిభిః = విద్వాంసులచేత, త్వమేవ=నీవే, మఖాంశభాజాం - మఖ=యజ్ఞములయందు - అంశ = హవిర్భాగములను - భాజాం = పొందెడి వారిలోపల, ప్రథమః = మొదటి వాఁడవుగా, సదా = ఎల్లప్పుడు, నిగద్యసే= చెప్పఁబడుచున్నావు; తథాఽపి=అట్లయినను, అజస్ర=సర్వదా - దీక్షా = యాగదీక్షయందు - ప్రయతస్య = నియతుఁడయిన, మద్గురోః - మత్ = నాయొక్క - గురోః = తండ్రియొక్క, క్రి...య—క్రియా = క్రియయొక్క - విఘాతాయ= చెఱుపుటకొఱకు, కథం = ఎట్లు, ప్రవర్తసే= కడంగెదవు?

తా.—ఓ దేవేంద్రుఁడా! యజ్ఞభాగభోజనులలో నిన్నే మొదటివానినిగా సర్వదా చెప్పుదురు. అట్టి నీవే నిరంతరము యజ్ఞదీక్షయందే యుండునట్టి నాతండ్రియొక్క యజ్ఞక్రియనే చెఱుపం గడంగితి వేమి?

వ్యా.—మఖేతి.— హే దేవేన్ద్ర, మనీషిభి స్త్వమేవ, మఖాంశభాజాం యజ్ఞభాగభుజాం దేవానాం మధ్యే, ప్రథమః సదా, నిగద్యసే కథ్యసే; తథాఽపి అజస్రదీక్షాయాం నిత్యదీక్షాయాం - ప్రయతస్య నియతస్య, మద్గురోః మమ పితుః, క్రియావిఘాతాయ క్రియాం విహన్తు మిత్యర్థః * 'తుమర్థాచ్చ భావవచనా' దితి చతుర్థీ, కథం ప్రవర్తసే.

త్రిలోకనాథేన సదా మఖద్విష
స్త్వయా నియమ్యా నను దివ్యచక్షుషా,
స చేత్ స్వయం కర్మసు ధర్మచారిణాం
త్వ మన్తరాయో భవసి, చ్యుతో విధిః. 45

టీక.—త్రిలోకనాథేన - త్రిలోక= మూఁడులోకములకును - నాథేన = దొరవును, దివ్య చక్షుషా = దివ్యదృష్టిగలవాఁడవును, (అయిన), త్వయా = నీచేత, మఖద్విషః = యజ్ఞద్రోహులు, సదా= ఎల్లప్పుడును, నియమ్యా నను = దండింపఁబడఁదగినవారుగదా, సః = అట్టి, త్వం = నీవు, ధర్మచారిణాం - ధర్మ = వేదచోదితకర్మములను - చారిణాం = చేయువారియొక్క, కర్మసు = యాగములయందు, స్వయం= స్వయముగానే, అన్తరాయః=విఘ్నభూతుఁడవు, భవసి చేత్ = అగుదువేని, విధిః= అనుష్ఠానము, చ్యుతః (భవేత్)= అంతరించినది (అగును).

తా.—మఱియు మూఁడులోకములకును దొరవు నీవు యాగద్రోహులను నీదివ్యదృష్టిచేత సర్వదా కనిపట్టి దండింపఁదలసినవాఁడవు గదా. అటువంటి నీవే ధర్మమాచరించువారి యాగకర్మములను భంగపఱిచెదవేని ఇఁక అనుష్ఠానములు అంతరించినవే గదా.

వా.—త్రిలోకనాథే నేతి.—త్రయోవయవా లోక స్త్రిలోకః - తస్య నాథః - త్రిలోకనాథః * శాకపార్థివాదిత్వా న్మధ్యమపదలోపి సమాసః - తేన త్రిలోకనియామకేన, దివ్యచక్షుషా అతీన్ద్రియార్థదర్శినా, త్వయా, మఖద్విషః క్రతువిఘ్నకర్తారః, సదా, నియమ్యా నను శిక్షణీయాః ఖలు, సః త్వం, ధర్మచారిణాం, కర్మసు క్రతుషు, స్వయ, మన్తరాయః విఘ్నో భవసి చేత్, విధి రనుష్ఠానం, చ్యుతః క్షతః, స్యాత్, లోకే సత్కర్మకథై వాస్త మియా దితి భావః.

త దఙ్గ మగ్ర్యం మఘవ న్మహాక్రతో
రముం తురఙ్గం ప్రతిమోక్తు మర్హసి;
పథః శుచే ర్దర్శయితార ఈశ్వరా
మలీమసా మాదదతే న పద్ధతిమ్. 46

టీక.—హే మఘవన్ = ఓ ఇంద్రుఁడా, తత్ = కావున, మహాక్రతోః = అశ్వమేధయాగమునకు, అఙ్గమ్ = సాధనమును, అగ్ర్యమ్ = శ్రేష్ఠమును, (అయిన), అముం తురఙ్గం = ఈ గుఱ్ఱమును, ప్రతిమోక్తుం = ఒడయనికే విడుచుటకు, అర్హసి= తగుదువు. తథా హి = అట్లేగదా;—శుచేః = పవిత్రమయిన, పథః = దారిని, దర్శ

యితారః = చూపువారయిన, ఈశ్వరాః = ప్రభువులు, మలీమసాం = కలుషమయిన, పద్ధతిం = దారిని, నాదదతే = స్వీకరింపరు.

తా.—కనుక నీవు అశ్వమేధయాగమునకు సాధనమయిన యీ మా తేజిని మాను కదలిపెట్టుట న్యాయ్యము. మంచినడువడిని నడిచి చూపించెడి పెద్దలు స్వయముగా చెడునడువడిని అవలంబింపరు.

వ్యా.—త దితి.—హే మఘవన్, తత్ తస్మాత్ కారణాత్, మహాక్రతోః రశ్వమేధస్య, అఙ్గం సాధనమ్, అగ్ర్యం శ్రేష్ఠమ్, అముం తురఙ్గం, పతిమోక్తుం ప్రతిదాతుం, అర్హసి, తథా హి, శుచేః పవిత్రస్య - పథః దర్శయితారః - సన్మార్గప్రదర్శకాః, ఈశ్వరాః మహాన్తః, మలీమసాం మలినాం, పద్ధతిం - నాదదతే న స్వీకుర్వతే - అసన్మార్గం నావలమ్బన్తే ఇ త్యర్థః * 'మలీమసం తు మలినం కచ్చరం మలదూషిత మి' త్యమరః.

ఇతి ప్రగల్భం రఘుణా సమీరితం
వచో నిశమ్యాధిపతి ర్దివౌకసామ్
నివర్తయామాస రథం సవిస్మయః,
ప్రచక్రమే చ ప్రతివక్తు ముత్తరమ్. 47

టీక.— ఇతి = ఇట్లు, రఘుణా = రఘువుచేత, సమీరితం = చెప్పఁబడిన, ప్రగల్భం = ప్రౌఢమయిన, వచః = మాటను, నిశమ్య = విని, దివౌకసాం = వేల్పుల యొక్క, అధిపతిః = ప్రభువు, సవిస్మయః సన్ = ఆశ్చర్యముతోఁ గూడినవాఁడై, రథం = (తన) తేరిని, నివర్తయామాస = మరల్చెను; ఉత్తరం = బదులు, ప్రతివక్తుం = పల్కుటకు, ప్రచక్రమే చ = ఆరంభించినవాఁడును అయ్యెను.

తా.—ఈప్రకారము రఘువు ధీరముగా పలికినమాటను విని ఆతనిప్రభావమున కాశ్చర్యపడి దేవేంద్రుఁడు రథమును వెనుకకు మరలించి ఆతని కిట్లు బదులు పల్కెను.

వ్యా.—ఇ తీతి—ఇతి రఘుణా సమీరితం ప్రగల్భం వచః, నిశమ్యాకర్ణ్య, దివౌకసః స్వర్గౌకసః * 'దివం స్వర్గేఽన్తరిక్షే చే' తి విశ్వః - తేషా మధిపతి ర్దేవేన్ద్రః, రఘుప్రభావాత్, సవిస్మయః సన్, రథం నివర్తయామాస, ఉత్తరం ప్రతివక్తుం ప్రచక్రమే చ.

యు దాత్థ రాజన్యకుమార తత్ తథా,
యశ స్తు రక్ష్యం పరతో యశోధనైః;

జగత్ప్రకాశం తదశేష మిజ్యయా
భవద్గురు ర్లఙ్ఘయితుం మమోద్యతః. 48

టీక.—హే రాజన్యకుమార = ఓక్షత్త్రియపుత్త్రుఁడా, యత్ = దేనిని, ఆత్థ = పలుకుచున్నావో, తత్ = అది, తథా = అట్లే; కింతు = మఱేమనిన, యశోధనైః = యశః = కీర్తియే - ధనైః = ధనముగాఁగలవారిచేత, పరతః = శత్రువులవలననుండి, యశః = కీర్తి, రక్ష్యం = కాపాడుకొనఁబడఁదగినది. భవద్గురుః - భవత్ = నీయొక్క - గురుః = తండ్రి, జగత్ప్రకాశం - జగత్ = లోకములలో - ప్రకాశమ్ = ప్రసిద్ధమయిన, అశేషం = సమస్తమయిన, మమ = నాయొక్క, తత్ = ఆకీర్తిని, ఇజ్యయా = జన్నముచేత, లఙ్ఘయితుం = అతిక్రమించుటకు, ఉద్యతః = పూనుకొన్నాఁడు.

తా.—ఓక్షత్త్రియకుమారుఁడా నీవన్నమాట వాస్తవమే. అయినను మాబోఁటి కీర్తిమంతులు పరులవలననుండి తమ కీర్తిని కాపాడుకొనవలయును. నీతండ్రి జగత్ప్రసిద్ధమయిన నాకీర్తి నెల్ల యాగముచే హరించుటకు పూనుకొనియున్నాఁడు; కావున నే నాతని యాగమును భంగపఱుపఁగడంగితిని.

వ్యా.—య ఇతి.—హే రాజన్యకుమార - క్షత్త్రియకుమార * 'మూర్ధాభిషిక్తో రాజన్యో బాహుజః క్షత్త్రియో విరాట్' ఇత్యమరః, య ద్వాక్యమ్, ఆత్థ బ్రవీషి * 'బ్రువః పఞ్చానా మి'త్యాదినా ఆహాదేశః, తత్ తథా సత్యం, కిం తు, యశోధనై రస్మాదృశైః, పరతః శత్రుతః, యశో రక్ష్యమ్; తతః కి మి త్యత ఆహ - భవద్గురుః త్వత్పితా, జగత్ప్రకాశం లోకప్రసిద్ధమ్, అశేషం సర్వం, మమ త ద్యశః, ఇజ్యయా యాగేన, లఙ్ఘయితుం తిరస్కర్తుమ్, ఉద్యతః ఉద్యుక్తః.

హరి ర్యథైకః పురుషోత్తమః స్మృతో,
మహేశ్వర స్త్ర్యమ్బక ఏవ నాపరః,
తథా విదు ర్మాం మునయః శతక్రతుం,
ద్వితీయగామీ న హి శబ్ద ఏష నః. 49

టీక.—యథా = ఏప్రకారముగా, హరిః = విష్ణువు, ఏక ఏవ = ఒకఁడే, పురుషోత్తమః = పురుషోత్తముఁడుగా, స్మృతః = తలంపఁబడుచున్నాఁడో, యథా, త్ర్యమ్బక ఏవ = ముక్కంటియే, మహేశ్వరః = మహేశ్వరుఁడుగా, స్మృతః, అపరః = మఱియొకఁడు, (తథా = అట్లు), న స్మృతః = తలంపఁబడఁడో, తథా = ఆప్రకారమే, మునయః = ఋషులు, మాం = నన్ను, శతక్రతుం = నూఱుజన్నములవానినిగా, విదుః = ఎఱుంగుదురు; నః = మాయొక్క, ఏషః = ఈ, శబ్దః = పేరు,

ద్వితీయగామీ - ద్వితీయ = రెండవవానిని - గామీ = పొందునట్టిది - న హి = కానే కాదు.

తా.—పెద్దలు ఏప్రకారము విష్ణుమూర్తి నొక్కనినే పురుషోత్తముఁ డనియు, ముక్కంటి నొక్కనినే మహేశ్వరుఁ డనియు, వ్యవహరింతురో, ఆప్రకారమే మునులు నన్నొకనినే నూఱుగుఱ్ఱపుజన్నములవానినిగా పేర్కొనుచున్నారు. మా ముగ్వురయొక్క యీపురుషోత్తమాది శబ్దములు మఱియొకరికి చెందవు. కావున నాశతక్రతు నామము నీతండ్రికి చెందకుండుటకై యతని యీనూఱవయాగమును భంగపెట్టుచున్నాను.

వ్యా.—కిం తద్యశ ఇత్యత్రాహ - హరిరితి — * పురుషేషూత్తమ ఇతి సప్తమీసమాసః * 'న నిర్ధారణే' ఇతి షష్ఠీసమాసనిషేధాత్ - కర్మధారయే తు * 'సన్మహత్పరమోత్తమోత్కృష్టాః పూజ్యమానైః' ఇత్యుత్తమపురుష ఇతిస్యాత్ - యథా, హరిః విష్ణుః, ఏక ఏవ, పురుషోత్తమః స్మృతః, యథా త్ర్యమ్బక ఏవ మహేశ్వరః స్మృతః, నాపరః పుమాన్ తథా స్మృతః, తథా మునయః మాం శతక్రతుం, విదుః విదన్తి * 'విదో లటో వే'తి ఝేర్జుసాదేశః; నూఽస్మాకం - హరిహరయోర్మమ చేత్యర్థః, ఏష త్రితయోఽపి శబ్దః, ద్వితీయం గచ్ఛతీతి ద్వితీయగామీ న హి * ద్వితీయాప్రకరణే గమ్యాదీనా ముపసంఖ్యానాత్ సమాసః.

అతోఽయ మశ్వః కపిలానుసారిణా
పితు స్త్వదీయస్య మయాఽపహారితః ;
అలం ప్రయత్నేన తవాత్ర మానిధాః
పదం పదవ్యాం సగరస్య సంతతేః. 50

టీక.—అతః = కావున, త్వదీయస్య = నీవాఁడైన, పితుః = తండ్రియొక్క, అయమ్ అశ్వః = ఈగుఱ్ఱము, కపి...ణా - కపిల = కపిలమహామునిని - అనుసారిణా = పోలిన, మయా = నాచేత, అపహారితః = అపహరింపఁబడినది; అత్ర = ఈగుఱ్ఱముకై, తవ ప్రయత్నేన = నీ పూనికను, అలం = మానుము; సగరస్య = సగరచక్రవర్తియొక్క, సంతతేః = సంతానముయొక్క, పదవ్యాం = సరణియందు, పదం = అడుగును, మానిధాః = పెట్టకుము.

తా.—కావున నీతండ్రియొక్క యీనూఱవ గుఱ్ఱమును నేను కైకొంటిని. దీనిని సాధించుకొనుటకై నీవు యత్నింపకుము. ఏల యన - యత్నింతువేని పూర్వము యజ్ఞాశ్వము నిమిత్తమున సగరచక్రవర్తికొడుకులకు కపిలమహామునిచేత అయినగతి నీకు నాచేత నగును.—నిన్ను భస్మముగా వించెద ననుట.

వ్యా.—అత ఇతి.—యతః అహమేవ శతక్రతుః - అత, స్త్వదీయస్య పితుః - అయం శతతమోఽశ్వః, కపిలానుసారిణా కపిలమునితుల్యేన, మయా, అపహారితః అపహృతః * స్వార్థే ణిచ్, తవ, అత్ర అశ్వే, ప్రయత్నేన అలం ప్రయత్నం మాకార్షీ రిత్యర్థః * నిషేధ్యస్య నిషేధం ప్రతి కరణత్వా త్తృతీయా, సగరస్య రాజ్ఞః సంతతే స్సంతానస్య, పదవ్యాం పదం, మా నిధాః మా నిధేహి * నిపూర్వా ద్దధాతే ర్లుఙ్ * 'నమాఙ్యోగ' ఇత్యడాగమప్రతిషేధః; మదాస్కన్దం తే వినాశమూలం భవిష్యతీతి భావః.

తతః ప్రహస్యాపభయః పురన్దరం
పున ర్బభాషే తురగస్య రక్షితా,
'గృహాణ శస్త్రం యది సర్గ ఏష తే,
న ఖల్వనిర్జిత్య రఘుం కృతీ భవాన్.' 51

టీక.—తతః = అంతట, తురగస్య = గుఱ్ఱముయొక్క, రక్షితా = కాపరి (అయిన రఘువు), ప్రహస్య = బిట్టునవ్వి, అపభయః సన్ = భయములేనివాఁడై, పునః = మరల, పురన్దరం = ఇంద్రునికి, బభాషే = పలికెను, హేదేవేంద్ర = ఓయి దేవేంద్రుఁడా, ఏషః = ఇది (గుఱ్ఱమును విడువమి), తే = నీయొక్క, సర్గః యది = నిశ్చయ మేని; శస్త్రం = ఆయుధమును, గృహాణ = కైకొనుము, భవాన్ = నీవు, రఘుమ్ = రఘువును, అనిర్జిత్య = ఓడింపక, కృతీ = ధన్యుఁడవు, న ఖలు = కావుసుమా.

తా.— ఆమాటకు గుఱ్ఱపుఁగాపరి నవ్వి వెఱపు లేనివాఁడై మరల నింద్రునితో ని ట్లనియె:—ఓయి దేవేంద్రుఁడా, గుఱ్ఱమును విడువమియే నీ నిశ్చయ మేని కైదువును పూనుము, రఘువును ఓడింపక నీవు కృతార్థుఁడవు కావు సుమా.

వ్యా.—తత ఇతి.—తత స్తురగస్య రక్షితా రఘుః, ప్రహస్య ప్రహాసం కృత్వా, అపభయః నిర్భీకః సన్, పునః, పురన్దరం, బభాషే; కిమితి - హే దేవేన్ద్ర, ఏషో ఽశ్వామోచనరూపః, తే తవ, సర్గః నిశ్చయో యది * 'సర్గః స్వభావ నిర్మోక్ష నిశ్చయాధ్యాయ సృష్టిష్వి' త్యమరః, తర్హి, శస్త్రం గృహాణ; భవాన్ రఘుం మామ్ అనిర్జిత్య, కృత మనే నేతి కృతీ కృతకృత్యో న ఖలు * 'ఇష్టాదిభ్యశ్చే'తి ఇనిప్రత్యయః; రఘుగ్రహణా దాత్మనో దుర్జయత్వం సూచితమ్.

స ఏవ ముక్త్వా మఘవన్త మున్ముఖః
కరిష్యమాణః సశరం శరాసనమ్

అతిష్ఠ దాలీఢవిశేషశోభినా
వపుఃప్రకర్షేణ విడమ్బితేశ్వరః. 52

టీక.— సః ఆరఘువు, ఉన్ముఖస్సన్ = (ఎదురుగా) మొగమెత్తినవాఁడై, మఘవన్తం = ఇంద్రునితో, ఏవం=ఇట్లు, ఉక్త్వా=చెప్పి, శరాసనం=వింటిని, సశరం=కోలతోఁగూడినదానినిగా, కరిష్యమాణః = చేయువాఁడై, ఆలీ...నా - ఆలీఢ=ఎడమపాదమును వంచించి కుడిపాదమును ముందిడుటచేత - విశేష= మిక్కిలి - శోభినా= రాణించుచున్న, వపుఃప్రకర్షేణ - వపుః = దేహముయొక్క - ప్రకర్షేణ = పొడవుచేత, విడ...రః - విడమ్బిత = సరిపోలఁబడిన - ఈశ్వరః = పినాకి కలవాఁడై, అతిష్ఠత్ = ఉండెను.

తా.— ఆరఘువు మొగమెత్తి ఇంద్రునికి ఇట్లు పలికి వింట నమ్ము తొడుగుటకై కుడిపాదము ముందిడి యెడమపాదమును వంచించి తనదేహౌన్నత్యముచేత ఆమేరుధన్విని పరమేశ్వరుని పురణించుచు నిలిచెను.

వ్యా.— స ఇతి.— స రఘుః, ఉన్ముఖః సన్, మఘవన్త మిన్ద్రమ్, ఏవ ముక్త్వా, శరాసనం చాపం, సశరం, కరిష్యమాణః కరిష్యన్, ఆలీఢేన ఆలీఢాఖ్యేన స్థానభేదేన, విశేషశోభినా, అతిశయశోభినా, వపుఃప్రకర్షేణ దేహౌన్నత్యేన, విడమ్బితేశ్వరః అనుకృతపినాకీ సన్, అతిష్ఠత్; ఆలీఢలక్షణే యాదవః -

'స్థానాని ధన్వినాం పఞ్చ, తత్ర వైశాఖ మస్త్రియాం,
తద్వితస్త్యన్తరౌ పాదౌ, మణ్డలం తోరణాకృతి,
అన్వర్థం స్యాత్ సమపద, మాలీఢం తు తతోఽగ్రతః
దక్షిణే వామ మాకుఞ్చ్య, ప్రత్యాలీఢం విపర్యయే.' ఇతి.

వితస్త్యన్తరేణ స్థితే పాదద్వయే వైశాఖం, తోరణాకృతిత్వేన స్థితే పాదద్వయే మణ్డలం, తుల్యపాదయుగం సమపదం, దక్షిణజఙ్ఘాప్రసారే వామపదసంకోచే చ ఆలీఢం, వామపదప్రసారే దక్షిణసంకోచే ప్రత్యాలీఢమ్.

రఘో రవష్టమ్భమయేన పత్త్రిణా
హృది క్షతో గోత్రభి దప్యమర్షణః
నవామ్బుదానీక ముహూర్తలాఞ్ఛనే
ధనుష్యమోఘం సమధత్త సాయకమ్. 53

టీక.—రఘోః = రఘువుయొక్క, అవష్టమ్భమయేన = (ప్రాఁనుపాటొదవించునట్టి) తిరస్కారవాక్యమనెడు, పత్త్రిణా=కోలచేత, హృది=గుండెలో, క్షతః=కొట్టఁ

బడినవాఁడై, అమర్షణః = రోషవంతుఁడయిన, గోత్రభి దపి = దేవేంద్రుఁడును, నవా...నే—నవ = క్రొత్త - అమ్బుద = మొయిళులయొక్క - అనీక = తండము నకు - ముహూర్తః = ఇంచుకసేపు, లాఞ్ఛనే = గుఱుతైన, ధనుషి = వింటను, అమోఘం = వమ్ముకాని, సాయకం = కోలను, సమధత్త = తొడిగెను.

తా.— 'నన్ను ఓడింపక నీవు కృతార్థుఁడవు కావు' అని రఘువు పలికిన యాతిరస్కారవచనము బాణమువలె గుండెలో నాటుకొనఁగా దేవేంద్రుఁడు రోషించి క్రొత్త మేఘములకు ఇంచుకసేపు చిహ్నముగా నుండునట్టి తనవింటను (ఇంద్రధనుస్సునందు) వమ్ముగానట్టి బాణమును సంధించెను.

వ్యా.— రఘో రితి.— రఘో రవష్టమ్భమయేన స్తమ్భనరూపేణ 'న ఖల్వనిర్జిత్య రఘుం కృతీ భవా'నిత్యాద్యభిభవరూపేణేత్యర్థః * 'అవష్టమ్భః సువర్ణే చ స్తమ్భప్రాకారయో రపీ'తి విశ్వః, పత్త్రిణా బాణేన, హృది హృదయే, క్షతో విద్ధః, అత ఏవ, అమర్షణః అసహనః - క్రుద్ధ ఇత్యర్థః, గోత్రభి దిన్ద్రోఽపి * 'గోత్రః క్షోణీధరే మత' ఇతి విశ్వః, నవామ్బుదానా - మనీకస్య బృన్దస్య - ముహూర్తం క్షణమాత్రం - లాఞ్ఛనే చిహ్నభూతే, ధనుషి దివ్యే ధనుషీత్యర్థః, అమోఘ మవన్ధ్యం, సాయకం బాణం, సమధత్త సంహితవాన్.

దిలీపసూనోః స బృహ ద్భుజాన్తరం
ప్రవిశ్య భీమాసురశోణితోచితః
పపా వనాస్వాదితపూర్వ మాశుగః
కుతూహలే నేవ మనుష్యశోణితమ్. 54

టీక.— భీమా...తః - భీమ = భయంకరులయిన - అసుర = దైత్యులయొక్క - శోణిత = నెత్తుటియందు - ఉచితః = పరిచిత మయిన, సః ఆశుగః = ఆయైంద్ర బాణము, దిలీపసూనోః = దిలీపునికొడుకుయొక్క, బృహత్ = విశాలమయిన, భుజాన్తరం - భుజ = బాహువులయొక్క = అన్తరం = నడిమితావును - అనఁగా - ఱొమ్మును, ప్రవిశ్య = చొచ్చి, అనాస్వాదితపూర్వం = ఇంతకుముందు రుచిచూడనట్టి, మనుష్యశోణితం = నరరక్తమును, కుతూహలేనేవ = ఎట్లుండునో యెఱుంగఁగోరికచేతనుంబోలె, పపౌ = త్రాగెను.

తా.— బెట్టిదులయిన యసురులనెత్తురు త్రాగ నలవాటుపడినట్టిది ఇంద్రుఁడేసిన యాబాణము రఘువుయొక్క వెడంద ఱొమ్ముం జొచ్చి మున్నెప్పుడు రుచి చూడనిది ఎట్లుండునో అను కుతూహలముచేతనుంబోలె అతని నరరక్తమును త్రాగెను. ఆబాణము-

ఆయనహృదయములో వాటి యంచులోనుండి రక్తము కారెను - అనుట.

వ్యా.—దిలీపేతి.— భీమానాం భయఙ్కరాణామ్ - అసురాణాం - శోణితే రుధిరే - ఉచితః పరిచితః, స ఇన్ద్రముక్తః, ఆశుగః సాయకః, దిలీపసూనోః రఘోః, బృహత్, భుజాన్తరం వక్షః, ప్రవిశ్య, అనాస్వాదితపూర్వం పూర్వ మనాస్వాదితం * 'సుప్సుపే'తి సమాసః, మనుష్యశోణితం, కౌతూహలే నేవ పపౌ.

హరేః కుమారోఽపి కుమారవిక్రమః
సురద్విపాస్ఫాలనకర్కశాఙ్గుళౌ
భుజే శచీపత్త్రవిశేషకాఙ్కితే
స్వనామచిహ్నం నిచఖాన సాయకమ్. 55

టీక.—కుమారవిక్రమః - కుమార = షణ్ముఖునియొక్క = విక్రమః - పరాక్రమమువంటి పరాక్రమముగల, కుమారోఽపి = రఘువును సుర...ళౌ - సురద్విప = ఐరావతముయొక్క - ఆస్ఫాలన= తాటించుటచేత - కర్కశ= కఠినములయిన - అఙ్గుళౌ = వ్రేళ్లుగలదియు, శచీ...తే - శచి = ఇంద్రాణియొక్క - పత్త్రవిశేషక= మకరికాపత్త్రవిశేషములచేత - అఙ్కితే=గురుతులుకలదిగాఁ జేయఁబడినదైన, హరేః= ఇంద్రునియొక్క - భుజే = బాహువునందు, స్వ...హ్నం - స్వ=తనదైన - నామ= పేరే - చిహ్నం = గుర్తుగాఁగలదైన, సాయకం = బాణమును, నిచఖాన= నాటెను.

తా.— షణ్ముఖునిబీరముగల రఘువుకూడ ఐరావతమును తాటించుటచేత కఠినమయిన యింద్రుని భుజమందు తనపేరు చెక్కిన బాణమును నాటెను.

వ్యా.—హరేరితి.—కుమారస్య స్కన్దస్య విక్రమ ఇవ విక్రమో యస్య స తథోక్తః * 'సప్తమ్యుపమా నే'త్యాదినా ఉత్తరపదలోపిసమాసః, కుమారో రఘు, రపి, సురద్విప స్యైరావతస్య - ఆస్ఫాలనేన కర్కశాః అఙ్గుళయో యస్య తస్మిన్, శచ్యాః పత్త్రవిశేషకైః అఙ్కితే శచీపత్త్రవిశేషకాఙ్కితే- 'శచీపత్త్రలతాక్రియోచిత' ఇతిపాఠే - శచ్యాః - పత్త్రలతాక్రియాయాం పత్త్రవిశేషరచనాయా మ్ - ఉచితే అభ్యస్త ఇ త్యర్థః, హరే రిన్ద్రస్య భుజే,

'యమానిలేన్ద్ర చన్ద్రార్క విష్ణు సింహాంశు వాజిషు,
శు కాహి కపి భేకేషు హరి ర్నా కపిలే త్రిషు.' ఇ త్యమరః,

స్వనామచిహ్నం స్వనామాఙ్కితం, సాయకం, నిచఖాన నిఖాతవాన్; నిష్కణ్టకస్వారాజ్య స్యాయం మహా నభిభవ ఇతి భావః.

జహార చాన్యేన మయూరపత్త్రిణా
శరేణ శక్రస్య మహాశనిధ్వజమ్ ;
చుకోప తస్మై స భృశం సురశ్రియః
ప్రసహ్య కేశవ్యపరోపణాదివ. 56

టీక.—మయూరపత్త్రిణా = నెమలి ఱెక్కలుగల, అన్యేన శరేణ = మఱియొక బాణముతో, శక్రస్య = ఇంద్రునియొక్క, మహాశనిధ్వజం - మహత్ = గొప్ప- అశని = పిడుగే అయిన, ధ్వజం = టెక్కెమును, జహార చ = కొట్టివేవనుంగూడ కొట్టివైచెను; సః = ఆయింద్రుఁడు, సురశ్రియః = దేవలక్ష్మికి, ప్రసహ్య = బలిమిమెయి, కేశ...వ — కేశ = తలవెండ్రుకలయొక్క - వ్యపరోపణాదివ = ఛేదించుట వలననుంబోలె, తస్మై = ఆరఘుమహారాజుమీఁద, భృశం = మిక్కిలి, చుకోప = కోపగించెను.

తా.—ఇంతియగాక ఆరఘువు దేవేంద్రుని పిడుగుఁడెక్కెమును నెమలిఱెక్కలుగట్టిన మఱియొకబాణముతోఁ బడఁగొట్టెను. అందులకు సురలక్ష్మియొక్క కేశపాశమును బలాత్కారముగ గత్తిరించినట్టుగా దేవేంద్రుఁడు రఘువుపై క్రోధము పూనెను.

వ్యా.—జహారేతి —అన్యేన మయూరపత్త్రిణా మయూరపత్త్రవతా, శరేణ శక్రస్యేన్ద్రస్య, మహాశనిధ్వజం మహాన్తమశనిరూపం ధ్వజం, జహార చిచ్ఛేద చ ; స శక్రః, సురశ్రియః, ప్రసహ్య బలాత్కృత్య, కేశానాం - వ్యపరోపణాత్ అవతారణా దివ ఛేదనాదివేత్యర్థః, తస్మై రఘవే - భృశమత్యర్థం - చుకోప - తం హన్తుమియేషేత్యర్థః * 'క్రుధద్రుహే' త్యాదినా సంప్రదానత్వాచ్చతుర్థీ.

తయో రుపాన్తస్థిత సిద్ధసైనికం
గరుత్మదాశీవిషభీమదర్శనైః
బభూవ యుద్ధం తుములం జయైషిణో
రధోముఖై రూర్ధ్వముఖై శ్చ పత్త్రిభిః. 57

టీక.—జయైషిణోః - జయ = గెలుపును - ఏషిణోః = కోరుచున్న, తయోః = ఆయింద్రరఘువులకు, గరు...నైః - గరుత్మత్ = గద్దలవలెను - ఆశీవిష = పాములవలెను - భీమ = భయంకరములైన - దర్శనైః = అగపడుటలుగలిగినవియు, అధోముఖైః = అధోముఖములును, ఊర్ధ్వముఖైశ్చ = ఊర్ధ్వముఖములును, (అయిన), పత్త్రిభిః = బాణములచేత, ఉపా...కం - ఉపాన్త = సమీపమందు - స్థిత = ఉన్నట్టి,

సిద్ధ = దేవతలును - సైనికం= సేనాజనులును కలిగినట్టిది, తుములం = సంకుల మయిన, పోరు, బభూవ = జరిగెను.

తా.—అంతట ఒండొరుల గెలువం దమకపడి యాయిరువురును దొమ్మిగా పోరిరి. ఇంద్రబాణములు క్రిందికిని రఘుబాణములు మీఁదికిని (ఱెక్కలతోడిపాములవలె - లేక) గరుత్మంతులవలెను పాములవలెను చూపఱకు భయ మగునట్లుగా పర్వుచుండినవి. ఆయా శ్చర్యమును మింట సిద్ధులును నేలను రఘుసైనికులును తటస్థు లై చూచుచుండిరి.

వ్యా.—తయో రితి —జయైషిణో రన్యోన్యజయకాఙ్క్షిణో స్తయో రిన్ద్రరఘ్వోః గరుత్మన్తః పక్షవన్తః * 'గరు త్పక్షః ఛదః పత్త్ర మి' త్యమరః - ఆశీవిషాః ఆశిషి దంష్ట్రాయాం విషం యేషాం తే ఆశీవిషాః సర్పాః * పృషోదరాదిత్వాత్ సాధుః * 'ఆశీ ర్హితాశంసాऽహిదంష్ట్రయో రి' త్యమరః, త ఇవ భీమదర్శనాః సపక్షాః సర్పా ఇవ ద్రష్టౄణాం భయావహా ఇ త్యర్థః - అథవా - గరుత్మన్తః గరుడాః - ఆశీవిషాః సర్పాః - త ఇవ భీమదర్శనాః - పరస్పరవిరుద్ధప్రయోగా రితి భావః - శైః, అధోముఖై రూర్ధ్వముఖై శ్చ - ఇన్ద్రముక్తా అధోముఖాః రఘుముక్తా ఊర్ధ్వముఖా శ్చ - తయో ర్ధన్వినో రుపర్యధోదేశావస్థితత్వా దితి భావః, పత్త్రిభి ర్బాణైః, ఉపాన్తే స్థితాః తటస్థాః - సిద్ధా దేవాః ఇన్ద్రస్య - రఘో శ్చ సైనికా - యస్మిన్ త త్తథోక్తం, తుములం సంకులం, యుద్ధం బభూవ.

అతిప్రబన్ధప్రహితాస్త్రవృష్టిభి
స్తమాశ్రయం దుష్ప్రసహస్య తేజసః
శశాక నిర్వాపయితుం న వాసవః
స్వత శ్చ్యుతం వహ్ని మివాద్భి రమ్బుదః. 58

టీక.— వాసవః=ఇంద్రుఁడు, అతి...భిః - అతి ప్రబన్ధ=బొత్తిగా ఎడతెంపు లేకుండ - ప్రహిత = ప్రయోగింపఁబడిన - అస్త్ర = పోటుముట్లయొక్క - వృష్టిభిః= జడులచేత, దుష్ప్రసహస్య = ఓర్వరాని, తేజసః = శౌర్యమునకు, ఆశ్రయం= తావల మయిన, తం = ఆరఘువును, అమ్బుదః = మేఘుఁడు, అద్భిః=నీళ్లతో, స్వతః=తనవలన నుండి, చ్యుతం = వెలువడిన, వహ్ని మివ = నిప్పునుం బోలె, నిర్వాపయితుం = తెగ టార్చుటకు, న శశాక = సమర్థుఁడు కాఁడాయెను.

తా.—ఎనమండ్రు లోకపాలుర యంశములచే జనించిన వాఁడగుటచే ఇంద్రాంశముకూడ కలవానిని ఆరఘువును ఇంద్రుఁడు ఎడతెంపులేకుండ అస్త్రములను జడిగాఁ గురియించియు - మేఘము తనలోనుండి వెలువడిన పిడుగును తననీళ్లచేత ఎట్లు ఆర్ప నేరదో అట్లే అణఁపనేరఁ డాయెను.

వ్యా.—అ తీతి.—వాసవః ఇన్ద్రః, అతిప్రబన్ధేన అతిసాన్తత్యేన - ప్రహితాభిః ప్రయుక్తాభిః, అస్త్రవృష్టిభిః, దుష్ప్రసహ్యాత ఇతి దుష్ప్రసహం తస్య, తేజసః ప్రతాపస్య, ఆశ్రయం తం రఘుమ్, అమ్బుదో మేఘః, అద్భి రుదకైః, స్వత, శ్చ్యోతితం నిగళితం, వహ్ని మివ, నిర్వాపయితుం శమయితుం, న శశాక; రఘో రపి లోకపాలాత్మక స్యేన్ద్ర స్యాంశసంభవత్వా దితి భావః.

తతః ప్రకోష్ఠే హరిచన్దనాఙ్కితే
ప్రమథ్యమానార్ణవ ధీర నాదినీమ్
రఘుః శశాఙ్కార్ధముఖేన పత్త్రిణా
శరాసనజ్యా మలునా ద్బిడౌజసః. 59

టీక.—తతః = అంతట, రఘుః = రఘువు, హరి... తే - హరిచన్దన = శ్రీచందనముచేత - అఙ్కితే = గుఱుతుగలదైన, ప్రకోష్ఠే = ముంజేతియందు, ప్రమ...నీమ్-ప్రమథ్యమాన = చిలుకఁబడుచున్న - అర్ణవ = సముద్రమువలె - ధీర = గంభీరముగా - నాదినీం = మ్రోఁగుచుండెడి, బిడౌజసః = ఇంద్రునియొక్క, శరాసనజ్యాం - శరాసన = వింటియొక్క - జ్యాం = అల్లెను, శశా...ఖేన - శశాఙ్క = చంద్రునియొక్క - అర్ధ = ఖండమువంటి - ముఖేన = అగ్రభాగముకలిగిన, పత్త్రిణా = బాణముచేత, అలునాత్ = త్రెంపెను.

తా.—అంతట రఘువు, (పూర్వము దేవాసురులు) చిలుకుచున్న సమయములో సముద్రము మ్రోఁగినవిధముగా, హరిచందన చర్చితమయిన యింద్రునిముంజేత మ్రోఁగుచున్నట్టి యల్లెత్రాటిని, అర్ధచంద్ర బాణముతో తెగనేసెను.

వ్యా.—తత ఇతి.—తతో రఘుః, హరిచన్దనాఙ్కితే, ప్రకోష్ఠే మణిబన్ధకూర్పరయో ర్మధ్యే, ప్రమథ్యమానార్ణవ ఇవ - ధీరం గమ్భీరం - నద తీతి ధీరనాదినీ - తాం తథోక్తాం, వేవేష్టి వ్యాప్నో తీతి విడం - విడం వ్యాపకమ్ - ఓజ స్తేజో - యస్య తస్య బిడౌజసః ఇన్ద్రస్య * పృషోదరాదిత్వాత్ సాధుః - అత్ర వబయో రభేదః, శరాసనజ్యాం ధనుర్మౌర్వీం, శశాఙ్క స్యార్ధః చన్ద్రఖణ్డ ఇవ - ముఖం ఫలం - యస్య తేన, పత్త్రిణా, అలునాత్ అచ్ఛినత్.

స చాప ముత్సృజ్య వివృద్ధమత్సరః
ప్రణాశనాయ ప్రబలస్య విద్విషః
మహీధ్రపక్షవ్యపరోపణోచితం
స్ఫురత్ప్రభామణ్డల మస్త్ర మాదదే. 60

టీక.—విశృద్ధమత్సరః - విశృద్ధ = పెరిఁగిన - మత్సరః = పగకలిగిన, సః = ఆయింద్రుఁడు, చాపం= వింటిని, ఉత్సృజ్య = విడిచి, ప్రబలస్య = బల్లిదుఁడయిన, విద్విషః = పగతునియొక్క (రఘువుయొక్క), ప్రణాశనాయ=వధకొఱకు, మహీ... తం - మహీధ్ర = కొండలయొక్క = పక్ష - అెక్కలయొక్క - వ్యపరోపణ = నఱకుటయందు - ఉచితం = అలవాటుపడినదియు, స్ఫుర...లం - స్ఫురత్ = వెలుఁగుచున్న - ప్రభా = కాంతియొక్క - మణ్డలమ్ = మొత్తముగలదియు, (అయిన), అస్త్రమ్ = ఆయుధమును (వజ్రాయుధమును), ఆదదే = కైకొనెను.

తా.—అంతట దేవేంద్రుఁడు, పగ పెచ్చు పెరిఁగి, ఆప్రబలశత్రువును రఘువును తెగటార్చువాఁడై, వింటిని మాని, కొండలఱెక్కలను తెగఁగొట్ట నలవాటుపడినదైన వజ్రాయుధమును కేలం గీలించెను.

వ్యా.—స ఇతి.— విశృద్ధమత్సరః ప్రవృద్ధవైరః, స ఇన్ద్రః, చాప ముత్సృజ్య, ప్రబలస్య, విద్విషః శత్రోః, ప్రణాశనాయ వధాయ, మహీం ధరన్తీతి మహీధ్రాః పర్వతాః * మూలవిభుజాదిత్వాత్ కప్రత్యయః - తేషాం పక్షవ్యపరోపణే పక్షచ్ఛేదే - ఉచితం, స్ఫురత్ప్రభామణ్డలమ్, అస్త్రం వజ్రాయుధమ్, ఆదదే జగ్రాహ.

రఘు ర్భృశం వక్షసి తేన తాడితః
పపాత భూమౌ సహ సైనికాశ్రుభిః;
నిమేషమాత్రా దవధూయ చ వ్యథాం
స హోత్థితః సైనికహర్షనిస్వనైః. 61

టీక.—రఘుః = రఘువు, తేన = ఆవజ్రాయుధముచేత, భృశం = బిట్టుగా, వక్షసి = ఱొమ్మునందు, తాడితః సన్ = కొట్టఁబడినవాఁడై, సైనికాశ్రుభిః సహ - సైనిక = సేనాజనులయొక్క - అశ్రుభిః సహ = బాష్పములతోఁగూడ, భూమౌ = నేలయందు, పపాత = పడెను; నిమేషమాత్రాత్ = నిమిషమాత్రములో, వ్యథామ్= నొప్పిని, అవధూయ=దులిపివైచి, సైనిక...నైః సహ - సైనిక = సేనాజనులయొక్క - హర్ష = సంతోషముచేతనయిన - నిస్వనైః సహ = (సింహ)నాదములతోఁ గూడ, ఉత్థితశ్చ = లేచినవాఁడును (అయ్యెను).

తా.—ఇంద్రుఁడు రఘువును ఱొమ్మున గుఱిపెట్టి ఆవజ్రాయుధముతో వ్రేసెను. ఆవ్రేటునకు రఘువు నేలఁగూలెను. సైనికులు ఏడువఁ దొడంగిరి. క్షణములో రఘువు ఆనొప్పిని దులిపివైచి లేచెను. సైనికులు ఆహ్లాదంబున సింహనాదములు కావించిరి.

వ్యా.—రఘు రితి.—రఘుః, తేన వజ్రేణ, భృశ మత్యర్థం, వక్షసి, తాడితో ఘాతితః సన్, సైనికానా మశ్రుభిః సహ భూమౌ పపాత, తస్మిన్ పతితే సతి సైని

కా రయదురి త్యర్థః; నిమేషమాత్రాత్, వ్యధాం దుఃఖం, అపధూయ తిరస్కృత్య, సైనికానాం హర్షేణ యే నిస్వనాః క్ష్వేడాః తైః సహ, ఉత్థిత శ్చ; తస్మిన్నుత్థితే సతి సైనికా హర్షాత్ సింహనాదాం శ్చక్రు రి త్యర్థః.

తథాఽపి శస్త్రవ్యవహారనిష్ఠురే
విపక్షభావే స్థిర మస్య తస్థుషః
తుతోష వీర్యాతిశయేన వృత్రహా;
పదం హి సర్వత్ర గుణై ర్నిధీయతే 62

టీక.—తథా ఽపి = అట్లు వజ్రాయుధపువ్రేటుఁ బడియు, శస్త్ర...రే-శస్త్ర= పోటుముట్లయొక్క - వ్యవహార = ప్రయోగముచేత - నిష్ఠురే = క్రూరమయిన, విపక్షభావే = శత్రుత్వమునందు, స్థిరం = వెనుఁదివియక, తస్థుషః = నిలిచియున్నట్టి, అస్య = ఈరఘువుయొక్క, వీర్యాతిశయేన - వీర్య = మగఁటిమియొక్క - అతిశయేన = పెంపుచేత, వృత్రహా = ఇంద్రుఁడు, తుతోష = సంతోషించెను; తథా హి = అది సరి గదా; గుణైః = గుణములచేత, సర్వత్ర = ఎల్లవారియందును, పదం = పాదము, నిధీయతే= పెట్టఁబడును.

తా.— ఈప్రకారము వజ్రాయుధపు వ్రేటుంబడియు ఆయుధప్రహారముల క్రూరతను సరకుసేయక వైరమునే వహించి పోరుటకు వెనుదివియక నిలిచియున్న యాకుమారుని మగఁటిమి పెంపును ఇంద్రుఁడు మెచ్చుకొనెను. శత్రువులుఁ సయితము గుణములను మెత్తురు గదా.

వ్యా.— తథా పీతి —తథాఽపి వజ్రఘాతేఽపి శస్త్రవ్యవహారే ణాయుధవ్యాపారేణ - నిష్ఠురే క్రూరే, విపక్షభావే శత్రుభావే, స్థిరం, తస్థుషః స్థితవతః, అస్య రఘోః వీర్యాతిశయేన, వృత్రం హతవాన్ వృత్రహా * 'వాసవో వృత్రహా వృషా' ఇత్యమరః * 'బ్రహ్మభ్రూణవృత్రేషు క్విప్'- తుతోష - స్వయం వీర ఏవ వీరం జానాతీతి భావః, కథం శత్రౌ సంతోష ఇత్యత ఆహ.—గుణైః సర్వత్ర శత్రుమిత్రోదాసీనేషు - పద మఙ్ఘ్రిః - నిధీయతే - గుణై స్సర్వత్ర సంక్రమ్యత ఇత్యర్థః - గుణాః శత్రూ నప్యావర్జయ న్తీతి భావః

అసఙ్గ మద్రి ష్వపి నారవత్తయా
న మే త్వదన్యేన విసోఢ మాయుధమ్;
అవేహి మాం ప్రీత; మృతే తురఙ్గమాత్
కి మిచ్ఛ సీతి స్ఫుట మాహ వాసవః. 63

టీక.—సారవత్తయా=బలము కలిగిన దగుటచేత, అద్రి ష్వపి=కొండలయందు సయితము, అసఙ్గం = అడ్డులేనిది, మే = నాయొక్క, ఆయుధం = కైదువు (వజ్రాయుధము), త్వదన్యేన - త్వత్=నీకంటె, అన్యేన=ఒరునిచేత, న విసోఢం = ఓర్వఁబడినది కాదు, అతః=కావున, మాం=నన్ను, ప్రీతం= సంతుష్టునిఁగా, అవేహి=ఎఱుఁగుము, తురఙ్గమాత్ ఋతే = గుఱ్ఱమును దప్ప, కిం=దేనిని, ఇచ్ఛసి=కోరెదవు, ఇతి= ఇట్లని, వాసవః = ఇంద్రుఁడు, స్ఫుటం = స్పష్టముగా, ఆహ=అడిగెను.

తా.— 'కొండలను నఱకుటలో సయితము అడ్డుపడని నా వజ్రాయుధమును ఓర్చినవాఁడు నీవు దప్ప మఱి యెవ్వఁడును లేఁడు. ఈమగఁటిమికి నిన్ను మెచ్చితిని. గుఱ్ఱమును దప్ప మఱియేమి యడిగినను అడుగుము ఇచ్చెదను.' అని యింద్రుఁడు రఘువుతో స్పష్టముగాఁ జెప్పెను.

వ్యా.—అసఙ్గ మితి.—సారవత్తయా బలవత్తయా, అద్రి ష్వ, ప్యసఙ్గ మప్రతిబన్ధం మే, ఆయుధం వజ్రం, త్వదన్యేన, న విసోఢం సోఢం నాభవ దిత్యర్థః, అతో మాం, ప్రీతం సంతుష్టమ్, అవేహి; తురఙ్గమా దృతే తురఙ్గమం వర్జయిత్వా * 'అన్యారాదిరతే' ఇత్యాదినా పఞ్చమీ, కి మి చ్ఛ సీతి, స్ఫుటం వాసవ ఆహ; తురఙ్గమా దన్య దదేయం నా స్తీతి భావః.

తతో నిషఙ్గా దసమగ్ర ముద్ధృతం
సువర్ణపుఙ్ఖద్యుతి రఞ్జితాఙ్గుళిమ్
నరేన్ద్రసూనుః ప్రతిసంహర న్నిషుం
ప్రియంవదం ప్రత్యవదత్ సురేశ్వరమ్. 64

టీక.—తతః = అంతట, నిషఙ్గాత్ = అమ్ములపొదినుండి, అసమగ్రం యథా తథా = కొంత, ఉద్ధృతం = పైకెత్తఁబడిన, సువ...ళిం - సువర్ణ = బంగారము యొక్క - పుఙ్ఖ = పిడియొక్క - ద్యుతి = కాంతిచేత - రఞ్జిత = వన్నెవెట్టఁబడిన - అఙ్గుళిమ్ = వ్రేళ్లుకలదైన, ఇషుం = బాణమును, ప్రతిసంహరన్ = వెనక్కుమరలించుచు, నరేన్ద్రసూనుః = రాజకుమారుఁడు, ప్రియంవదం = ప్రియముపల్కుచున్న, సురేశ్వరం= దేవేంద్రునికి, ప్రత్యవదత్ = బదులుపల్కెను.

తా.—ఇంద్రుఁడు అట్లు మంచిమాట పలుకునప్పటికి రఘువు పొదినుండి అమ్మును కొంచె మెత్తియుండెను. దాని పైఁడి పిడి కాంతి అతని వ్రేళ్లను వన్నెవెట్టుచుండెను. వెంటనే అతఁడు దానిని మరల పొదిలోనే పెట్టి ఇంద్రునికి ఇట్లు బదులు పలికెను.

వ్యా.—తత ఇతి.—తతః, నరేన్ద్రసూనుః రఘుః, నిషఙ్గాత్ తూణీరాత్, అస

మగ్రం యథా తథా ఉద్ధృతం ఈషదుద్ధృత మి త్యర్థః, సువర్ణపుఙ్ఖద్యుతిభిః - రఞ్జితా అఙ్గుళయో యేన తమ్, ఇషుం, ప్రతిసంహరన్ నివర్తయన్ * 'నాప్రహరన్తం ప్రహరే' దితి నిషేధా దితి భావః, ప్రియం వద తీతి ప్రియంవదః * 'ప్రియవశే వదః ఖచ్' ఇతి ఖచ్ప్రత్యయః * 'అరుర్ద్విషద' త్యాదినా ముమాగమః - తం, సురేశ్వర మిన్ద్రం, ప్రత్యవదత్ న తు ప్రహరన్త మితి భావః.

అమోచ్య మశ్వం యది మన్యసే ప్రభో,
తతః సమాప్తే విధి నైవ కర్మణి
అజస్రదీక్షాప్రయతః స మద్గురుః
క్రతో రశేషేణ ఫలేన యుజ్యతామ్. 65

టీక.— హే ప్రభో = ఓ స్వామీ, అశ్వమ్ = గుఱ్ఱమును, అమోచ్యం=విడువరాని దానినిగా, మన్యసే యది=తలంతువేని, తతః= అటులైనచో, అజస్ర...తః - అజస్ర = ఎడతెంపులేకుండ - దీక్షా = యాగదీక్షయందు - ప్రయతః = నియతుఁడయిన, సః = ఆ, మద్గురుః - మత్ = నాయొక్క - గురుః= తండ్రి, విధి నైవ = శాస్త్రము ప్రకారము, కర్మణి=యాగకర్మ, సమాప్తే సతి = ముగిసినయెడల, క్రతోః = అశ్వమేధయాగమునకుఁగలుగునట్టి, అశేషేణ = సమస్తమయిన, ఫలేన = ఫలముతోను, యుజ్యతామ్ = కూడుకొనునుగాక.

తా.— ఓ స్వామీ, యీగుఱ్ఱమును ఈనొల్లవేని, నిరంతరము యాగమునకై దీక్షితుఁడై యున్న మానాయనకు ఈయాగము యథావిధిగా పూర్తి చెందినచో ఏఫలము కలునో ఆఫల మెల్ల ఇమ్ము.

వ్యా.— అమోచ్య మితి.— హే ప్రభో ఇన్ద్ర, అశ్వ మమోచ్యం మన్యసే యది, తత స్తర్హి, అజస్ర దీక్షాయాం ప్రయతః, సః, మద్గురుః మమ పితా, విధినైవ కర్మణి సమాప్తే సతి, క్రతో ర్యజ్ఞస్య, య త్ఫలం తేన ఫలేన, అశేషేణ కృత్స్నేన, యుజ్యతాం యుక్తోఽస్తు; అశ్వమేధఫలలాభే కి మశ్వే నేతి భావః.

యథా స వృత్తాన్త మిమం సదోగతః
స్త్రిలోచనైకాంశతయా దురాసదః
తవైవ సందేశహరా ద్విశాంపతిః
శృణోతి లోకేశ తథా విధీయతామ్. 66

టీక.—కించ = మఱియు, సదో గతః = ఇంటనున్నవాఁడై, త్రిలో...యా-త్రిలోచన= పరమేశ్వరునియొక్క - ఏకాంశతయా=ఒకయంశముగుటచేత, దురాసదః= దఱియరానివాఁడయిన, విశాంపతిః=రాజు, యథా=ఏప్రకారముగా, ఇమం వృత్తాన్తం= ఈవృత్తాంతమును, తవ=నీయొక్క - సందేశహారా దేవ=వార్తాహరునివలననే, శృణోతి- వినునో, హే లోకేశ=ఓ దేవేంద్రుఁడా, తథా=ఆప్రకారముగా, విధీయతామ్=చేయఁబడునుగాక.

తా.—ఇంతియగాక, ఈవృత్తాంతమును ఇంటనున్న మాతండ్రికి నీదూతచేతనే తెలియఁ జేయవలయును. ఏల యనఁగా యజమానుఁ డగుటంజేసి ముక్కంటియొక్క మూర్తి విశేషమయిన యాయనకడకు గుఱ్ఱమును కోలుపోయి ఏఁగుట యశక్యముగా నుండును.

వ్యా.—యథేతి.—సదో గతః గృహం గతః, త్రిలోచన స్యేశ్వరస్య - ఏకాంశతయా - యజమాన స్యాపి అష్టానాం మూర్తీనా మన్యతమమూర్తిత్వాత్, దురాసదః దుష్ప్రాపః, విశాం పతి ర్నృపతిః, యథా ఇమం వృత్తాన్తం, తవ, సందేశహారా ద్వార్తాహరా, దేవ శృణోతి, హే లోకేశ తథా విధీయతామ్.

తథేతి కామం ప్రతిశుశ్రువాన్ రఘో
ర్యథాగతం మాతలిసారథి ర్యయౌ;
నృపస్య నాతిప్రమనాః సదోగృహం
సుదక్షిణాసూను రపి న్యవర్తత. 67

టీక.—మాతలిసారథిః - మాతలి=మాతలియనువాఁడు - సారథిః=సూతుఁడుగాఁ గల దేవేంద్రుఁడు, రఘోః = రఘువుయొక్క, కామం = కోరికను, తథేతి=అటులే కానిమ్మని, ప్రతిశుశ్రువాన్ = ప్రతిజ్ఞచేసినవాఁడై, యథాగతం = వచ్చినట్లుగానే, యయౌ = పోయెను, సుదక్షిణాసూను రపి = రఘువును, నాతిప్రమనాః సన్ = అతి సంతుష్టుఁడుగాక, నృపస్య = రాజుయొక్క, సదోగృహం = సభామంటపమునకు, న్యవర్తత = మరలెను.

తా.—ఇంద్రుఁడు అందులకు అంగీకరించి అట్లే చేసెద నని పలికి తాను వచ్చినట్లే పోయెను. రఘువు జయము గలిగినను గుఱ్ఱము పోయినందున ఎక్కువ సంతుష్టుఁడు గాక తండ్రికడకు మరలెను.

వ్యా.—తథేతి.—మాతలిసారథి రిన్ద్రః - రఘోః సంబన్ధినం, కామం మనోరథం, తథేతి తథాఽస్త్వితి, ప్రతిశుశ్రువాన్ * 'భాషాయాం సద వస శ్రువః' ఇతి క్వసుప్రత్యయః, యథాగతం, యయౌ, సుదక్షిణాసూనుః రఘు, రపి, నాతిప్రమనాః

విజయలాభే ఉపశ్లోకనాశా స్మాతిహృష్టః సన్ * సఖిఫలస్య సశబ్దస్య సుప్సుపేతి సమాసః, నృపస్య సద్మ గృహం ప్రతి న్యవర్తత.

త మభ్యనన్దత్ప్రథమం ప్రబోధితః
ప్రజేశ్వరః శాసనహారిణా హరేః
పరామృశన్ హర్షజడేన పాణినా
తదీయ మఙ్గం కులిశవ్రణాఙ్కితమ్. 68

టీక.—హరేః = ఇంద్రునియొక్క, శాసనహారిణా - శాసన = ఆజ్ఞను - హారిణా = కొనిపోవువానిచేత - దూతచేత ననుట, ప్రథమం = ముందుగా, ప్రబోధితః = తెలుపఁబడిన, ప్రజేశ్వరః = (దిలీప) మహారాజు, హర్షజడేన - హర్ష=సంతోషము చేత - జడేన = చల్లనయిన, పాణినా = చేతితో, కులి...తం - కులిశ = వజ్రాయుధ ముయొక్క - వ్రణ = గాయములచేత - అఙ్కితం = గుర్తుగలదైన, తదీయమ్ = ఆరఘువుదైన, అఙ్గం = శరీరమును, పరామృశన్ = తడవుచు, తం = ఆరఘువును, అభ్యనన్దత్ = బుజ్జగించెను.

తా.—ముందుగా ఇంద్రమాతవలన వృత్తాంత మెఱిఁగియున్న దిలీపమహారాజు, కుమారునిని, సంతోషముచే చల్లగానున్న తనచేతితో వజ్రాయుధపు గాయములు గలదై యున్న యాతనిదేహమును తడవుచు, బుజ్జవించెను.

వ్యా.—త మితి.—హరే రిన్ద్రస్య, శాసనహారిణా పురుషేణ, ప్రథమం, ప్రబోధితో జ్ఞాపితః - వృత్తాన్త మితి శేషః, ప్రజేశ్వరో దిలీపః, హర్షజడేన హర్షశిశిరేణ, పాణినా, కులిశవ్రణాఙ్కితం, తస్య రఘో రిదం తదీయమ్, అఙ్గం శరీరం, పరామృశన్ స్పృశన్, తం రఘుమ్ అభ్యనన్దత్.

ఇతి క్షితీశో నవతిం నవాధికాం
మహాక్రతూనాం మహనీయశాసనః
సమారురుక్షు ర్దివ మాయుషః క్షయే
తతాన సోపానపరమ్పరా మివ. 69

టీక.—ఇతి=ఈవిధముగా, మహనీయశాసనః - మహనీయ = పూజ్యమైన-శాసనః = ఆజ్ఞగలిగిన, క్షితీశః = (దిలీప) మహారాజు, మహాక్రతూనాం - మహత్ = ఉత్కృష్ట

మయిన - క్రతూనాం = (అశ్వమేధ) యాగములయొక్క, నవాధికాం - నవ= తొమ్మిదింటిచేత - అధికాం = ఎక్కువయైన, నవతిం = తొంబదిని, ఆయుషః = జీవితకాలముయొక్క, క్షయే = నాశమునందు, దివం=స్వర్గమును, సమారురుక్షుః సన్=ఎక్కఁగోరినవాఁడై, సోపా...న - సోపాన = మెట్లయొక్క = పరమ్పరా మివ - వరుస నుంబోలె, తతాన = విస్తరింపఁజేసెను.

తా.—ఈవిధముగా తనయాజ్ఞకు ఎదురులేని యా దిలీపమహారాజు—పిమ్మట తనజీవితకాలము తీఱినప్పుడు స్వర్గమున కెక్కుటకై మెట్లవరుసనో యనునట్లుగా తొంబది తొమ్మిది గుఱ్ఱపుజన్నములను కావించెను.

వ్యా.—ఇతీతి.—ఇత్యనేన ప్రకారేణ, మహనీయ శాసనః పూజనీయాజ్ఞః, క్షితీశో దిలీపః, మహాక్రతూనా మశ్వమేధానాం, నవభి రధికాం నవతిమ్ ఏకోనశతమ్, ఆయుషః క్షయే సతి, దివం స్వర్గం, సమారురుక్షుః ఆరోఢు మిచ్ఛుః సన్, సోపానానాం - పరమ్పరాం పఙ్క్తి - మివ తతాన.

అథ స విషయవ్యావృత్తాత్మా యథావిధి సూనవే
నృపతికకుదం దత్త్వా యూనే సితాతపవారణమ్
మునివనతరుచ్ఛాయాం దేవ్యా తయా సహ శిశ్రియే
గళితవయసా మిక్ష్వాకూణా మిదం హి కులవ్రతమ్. 70

టీక—అథ = తర్వాత, విష...త్మా - విషయ = శబ్దాదివిషయములనుండి = వ్యావృత్త = మరలిన—ఆత్మా = మనస్సుగలిగిన, సః = ఆదిలీపమహారాజు, యథావిధి, శాస్త్రముప్రకారముగా, యూనే= యౌవనవంతుఁడయిన, సూనవే = కుమారునికి (రఘువునకు), నృపతికకుదం - నృపతి = రాజుయొక్క - కకుదం = గుఱుతైన, సితా...ణం - సిత = తెల్లని - ఆతపవారణం = గొడుగును, దత్త్వా = ఇచ్చి, తయా దేవ్యా సహ=ఆ సుదక్షిణాదేవితోఁ గూడ, ముని...యాం - మునివన= ఋష్యాశ్రమమందలి - తరు = చెట్టుయొక్క - ఛాయాం=నీడను, శిశ్రియే=చేరెను. గళితవయసాం - గళిత = జాఱిపోయిన - వయసామ్= వయసుగలిగిన, ఇక్ష్వాకూణాం = ఇక్ష్వాకువంశజులకు, ఇదం=ఈవనాశ్రయణము, కులవ్రతం హి - కుల=కులక్రమాగతమయిన - వ్రతం హి = నియమముగదా.

తా.—అటుతర్వాత దిలీపమహారాజు విషయభోగవిరక్తుఁడై రాజచిహ్నమయిన వెల్లగొడుగును యౌవనవంతునికి రఘువునకు శాస్త్రముప్రకారముగా ఇచ్చి, అనఁగా యువ

రాజును యథావిధిగా మహారాజునుగాఁ జేసి, తాను సుదక్షిణాదేవితో వానప్రస్థుఁడై తపోవనతరుచ్ఛాయయందు నివసించెను. ఈప్రకారము పుత్త్రులకు లక్ష్మిని అప్పగించి వానప్రస్థులగుట వార్ధకమందు ఇక్ష్వాకువంశ్యులకు కులవ్రతముగదా.

వ్యా.—అ థేతి.—అథ విషయేభ్యో వ్యావృత్తాత్మా నివృత్తచిత్తః, స దిలీపః, యథావిధి యథాశాస్త్రం, యూనే, సూనవే పుత్త్రాయ, నృపతి కకుదం రాజ చిహ్నం *'కకుద్వత్కకుదం శ్రేష్ఠే వృషాఙ్గే రాజలక్ష్మణీ' తి విశ్వః, సితాతపవారణం శ్వేతచ్ఛత్త్రం, దత్త్వా, తయా, దేవ్యా సుదక్షిణయా, సహ, మునివనతరోః ఛాయాం, శిశ్రియే శ్రితవాన్ - వానప్రస్థాశ్రమం స్వీకృతవా నిత్యర్థః; తథాహి - గళితవయసాం వృద్ధానాం, ఇక్ష్వాకూణాం ఇక్ష్వాకుగోత్రాపత్యానాం * తద్రాజసంజ్ఞకత్వా దణో లుక్, ఇదం వనగమనం, కులవ్రతం హి; దేవ్యా స హే త్యనేన సపత్నీకవానప్రస్థాశ్రమ ఉక్తః - తథాచ యాజ్ఞవల్క్యః -

'సుతవిన్యస్త పత్నీక స్తయా వానుగతో వనం
వానప్రస్థో బ్రహ్మచారీ సాగ్నిః సోపాసనో వ్రజేత్.' ఇతి.

హరిణీవృత్త మేతత్ -

'నసమరసలాగ్ షడ్వేదై ర్హయై ర్హరిణీ మతా.' ఇతి.

రఘువంశే

చతుర్థస్సర్గః.

స రాజ్యం గురుణా దత్తం ప్రతిపద్యాధికం బభౌ
దినాన్తే నిహితం తేజః సవిత్రేవ హుతాశనః. 1

టీక.—సః = ఆరఘుమహారాజు, గురుణా = తండ్రి అయిన దిలీపమహారాజుచేత, దత్తం = ఈఁబడిన, రాజ్యం = రాజ్యమును, ప్రతిపద్య = పొంది, దినాన్తే = సాయంకాలమున, సవిత్రా = సూర్యునిచేత, నిహితం = ఉంపఁబడిన, తేజః = తేజస్సును, ప్రతిపద్య = పొంది, హుతాశనః ఇవ = అగ్నివలె, అధికం = మిక్కిలి, బభౌ = ప్రకాశించెను.

తా.—సూర్యుఁడు సాయంకాలమున ఉంచిన తేజమును పొంది అగ్ని యెట్లు అధికముగా వెలుంగునో, అట్లు, తండ్రి యిచ్చినరాజ్యమును గ్రహించి యారఘుమహారాజు అధికముగా వెలింగెను.

వ్యా.—స ఇతి.—స రఘుః, గురుణా పిత్రా, దత్తం, రాజ్యం రాజ్ఞః కర్మ ప్రజాపాలనాత్మకం * పురోహితాదిత్వాద్యక్ప్రత్యయః, ప్రతిపద్య ప్రాప్య,దినాన్తే సాయంకాలే, సవిత్రా సూర్యేణ, నిహితం తేజః ప్రతిపద్య, హుతాశనోఽగ్ని రివ, అధికం, బభౌ ; సౌరతేజసః సాయ మగ్నిసంక్రామే * 'ఆదిత్యో వాఽస్తం యన్నగ్నిమనుప్రవిశతి - అగ్నిం వా ఆదిత్యః సాయం ప్రవిశతీ' త్యాదిశ్రుతిః ప్రమాణమ్.

దిలీపానన్తరం రాజ్యే తం నిశమ్య ప్రతిష్ఠితం
పూర్వం ప్రధూమితో రాజ్ఞాం హృదయేఽగ్ని రి వోత్థితః. 2

టీక.—దిలీపానన్తరం - దిలీప = దిలీపమహారాజుకంటె - అనన్తరం=తర్వాత, రాజ్యే = దొరతనమందు, ప్రతిష్ఠితం = నెలకొల్పఁబడిన, తం = ఆరఘుమహారాజును, నిశమ్య = విని, పూర్వం = దిలీపకాలమునందు, రాజ్ఞాం = (శత్రు) రాజులయొక్క, హృదయే = మనస్సులో, ప్రధూమితః = మిక్కిలి పొగకలిగిన, అగ్నిః = సంతాపాగ్ని, ఉత్థిత ఇవ = ప్రజ్వలించెనో యన్నట్లు ఆయెను.

తా.—దిలీపమహారాజు తర్వాత రఘుమహారాజు రాజ్యమునకు వచ్చినమాట తెలియఁగానే అప్పటివఱకు వైరిరాజులగుండెలలో కుములుచున్న సంతాపము అమితముగా

పొగయుచున్నయగ్ని మంట లెగసినట్లుగా, ఇప్పుడు అత్యంతాధిక మాయను.—దిలీప పరాక్రమమునకే అధికముగా దుఃఖించుచుండిరి, ఇతనిపరాక్రమమునకు అంతకన్నను దుఃఖింపసాగిరి.—అని భా.

వ్యా.—దిలీ పేతి.—దిలీపానన్తరం, రాజ్యే, ప్రతిష్ఠితం వ్యవస్థితం, తం రఘుం, నిశమ్యాకర్ణ్య, పూర్వం దిలీపకాలే, రాజ్ఞాం, హృదయే, ప్రకర్షేణ ధూమోఽస్య సంజాతః ప్రధూమితః, అగ్నిః సంతాపాగ్నిః, ఉత్థిత ఇవ; పూర్వాద ప్యధికః సంతాపోఽభూ దిత్యర్థః * రాజకర్తృక స్యాపి నిశమనస్య అగ్నా వుపచారా న్నాస మానకర్తృకత్వవిరోధః.

పురుహూతధ్వజ స్యేవ త స్యోన్నయనపఙ్క్తయః
నవాభ్యుత్థానదర్శిన్యో ననన్దుః సప్రజాః ప్రజాః. 3

టీక.—పురు...వ - పురుహూత = ఇంద్రునియొక్క - ధ్వజస్యేవ = టెక్కముయొక్కయుంబోలె, తస్య = ఆరఘుమహారాజుయొక్క, నవా...న్యః - నవ = క్రొత్తదయిన - అభ్యుత్థాన = ఔన్నత్యమును - అభ్యుదయమును, దర్శిన్యః = చూచుచుండెడి, సప్రజాః = సంతానములతోఁగూడిన, ప్రజాః = జనులు, ఉన్నయనపఙ్క్తయః సత్యః - ఉత్ = ఎత్తఁబడిన - ఉల్లసింపఁబడిన - నయన = కన్నులయొక్క - పఙ్క్తయః సత్యః = శ్రేణులుకలవారై, ననన్దుః = సంతోషించిరి.

తా.—జనులు తమసంతానములతోఁగూడ ప్రతిసంవత్సరము క్రొత్తగా రాజులచే సువృష్టికై చేయింపఁబడు నింద్రధ్వజముయొక్క జాతరలో దాని క్రొత్తయౌన్నత్య విజృంభణమును ఏప్రకారముగా కన్నులెత్తి చూచి యానందింతురో ఆప్రకారముగానే నూతనముగా రాజ్యమునకు వచ్చిన యారఘుమహారాజుయొక్క యాయభ్యుదయమును కన్నులారం గాంచి యానందించిరి.

వ్యా.—పురుహూ తేతి.—పురుహూతధ్వజః ఇన్ద్రధ్వజః - స కిల వృష్ట్యర్థం రాజభిః పూజ్యత ఇ త్యుక్తం భవిష్యోత్తరపురాణే -

'ఏవం యః కురుతే యాత్రా మిన్ద్రకేతో ర్యుధిష్ఠిర,
పర్జన్యః కాలవర్షీ స్యాత్ తస్య రాజ్యే న సంశయః.' ఇతి -
'చతురస్రం ధ్వజాకారం రాజద్వారే ప్రతిష్ఠితమ్,
ఆహుః శక్రధ్వజం నామ పౌరలోక సుఖావహమ్.' ఇతి చ -

పురుహూతధ్వజ స్యేవ, తస్య రఘోః, నవ - మభ్యుత్థాన మభ్యున్నతి మభ్యుదయం చ - పశ్య న్తీతి నవాభ్యుత్థానదర్శిన్యః, ఊర్ధ్వం ప్రసృతాః ఉల్లసితా శ్చ నయన

పత్యుః—యో యాసాం తాః ఉన్నయనపత్యుయః, సప్రజాః ససంతానాః, ప్రజాః జనాః * 'ప్రజా స్యాత్ సంతతౌ జన' ఇత్యుభయత్రాప్యమరః, ననన్దుః, తుతుషుః.

సమ మేవ సమాక్రాన్తం ద్వయం ద్విరదగామినా
తేన సింహాసనం పిత్ర్య మఖిలం చారిమణ్డలమ్. 4

టీక.—ద్విరదగామినా - ద్విరద = ఏనుఁగువలె - (ఏనుఁగులచేతను అనియు) - గామినా = పోవునట్టి, తేన = ఆరఘుమహారాజుచేత, పిత్ర్యం = తండ్రివలననుండి వచ్చిన, సింహాసనం = గద్దెయును, అఖిలం = సమస్తమైన, అరిమణ్డలం చ - అరి = పగతురయొక్క, మణ్డలం = రాష్ట్రమును, ద్వయం = రెండును, సమ మేవ = ఏకకాలమందే, సమాక్రాన్తమ్ = అధిష్ఠింపఁబడెను.

తా.—ఏనుఁగువలె నడచువాఁడైన యారఘుమహారాజు తండ్రిగద్దియ నెక్కఁగానే శత్రురాజు లందఱును అతనియేనుఁగులదాడికి భయపడి లోఁబడి విధేయు లైరి.

వ్యా.—సమ మితి.—ద్విరద ఇవ ద్విప ఇవ ద్విరదైశ్చ గచ్ఛతీతి ద్విరదగామీ * 'కర్తర్యుపమానే' ఇతి 'సుప్యజాతౌ ణి' తిచ ణినిః, తేన రఘుణా, సమం యుగపదేవ, ద్వయం, సమాక్రాన్త మధిష్ఠితమ్; కిం తద్ద్వయమిత్యత ఆహ.—పితురాగతం పిత్ర్యం * 'పితుర్యచ్చే'తి యత్ప్రత్యయః, సింహాసనమ్, అఖిల, మరీణాం మణ్డలం రాష్ట్రం చ.

ఛాయామణ్డలలక్ష్యేణ త మదృశ్యా కిల స్వయం
పద్మా పద్మాతపత్రేణ భేజే సామ్రాజ్యదీక్షితమ్. 5

టీక.—పద్మా = లక్ష్మి, స్వయం = తాను, అదృశ్యా కిల = కనఁబడనిదైగదా, ఛాయా...ణ - ఛాయామణ్డల - కాంతిమొత్తముచేత (గొడుగుయొక్క ప్రతిబింబముచేత అని ధ్వని) - లక్ష్యేణ = ఊహింపఁదగినదైన, పద్మా...ణ - పద్మ = తామరయనెడు - ఆతపత్రేణ = గొడుగుచేత, సా...తం - సామ్రాజ్య = మండలాధిపత్యమందు - దీక్షితం = దీక్షవహించిన, తం = ఆరఘుమహారాజును, భేజే = సేవించెను.

తా.—రఘువు రాజు కాఁగానే ఆతనిని రాజ్యలక్ష్మి తాను కంటికి కగపడనిది గదా అట్లే అగపడకయే తామరగొడుగు పట్టి సేవించుచున్నట్లుండెను. 'అట్లను కెట్లు? తామరగొడుగేని అగపడినదా?' యనిన, లేదు గాని, పట్టాభిషేక మయినవెంటనే ఆతనికి కలిగిన యద్భుతకాంతిచేత తామరగొడుగు ఊహింపఁదగినదిగా నుండెను.

వ్యా.— సింహాసనారోహణానన్తరం తస్య రాజ్యలక్ష్మీసాన్నిధ్య మాహ -

ఛా యేతి.—అత్ర రఘోః తేజోవిశేషేణ స్వయ మేవ సన్నిహితయా లక్ష్మ్యా అస్య ఛత్త్రధారణం కృత మిత్యుత్ప్రేక్ష్యతే—పద్మా లక్ష్మీః * 'లక్ష్మీః పద్మాలయా పద్మా' ఇత్యమరః, స్వయమ్, అదృశ్యా కిల - కి లేతి సంభావనాయామ్ - అలక్ష్యా సతీ, ఛాయామణ్డలలక్ష్యేణ కాన్తిపుఞ్జానుమేయేన న తు స్వరూపతో దృశ్యేన - ఛాయామణ్డల మిత్యనేన ఆతపత్రప్రతిబిమ్బం చ ధ్వన్యతే * 'ఛాయా సూర్యప్రియా కాన్తిః ప్రతిబిమ్బ మనాతప' ఇత్యమరః - తేన, పద్మాతపత్రేణ పద్మ మే వాతపత్రం తేన కరణభూతేన, సామ్రాజ్యదీక్షితం - సామ్రాజ్యే సమ్రాజః కర్మణి మణ్డలాధిపత్యే-దీక్షితం, తం రఘుం, భేజే; అన్యథా కథ మేతాదృశకాన్తిసంపత్తి రితి భావః.

పరికల్పితసాన్నిధ్యా కాలే కాలే చ వన్దిషు
స్తుత్యం స్తుతిభి రర్థ్యాభి రుపతస్థే సరస్వతీ. 6

టీక.—సరస్వతీ చ = సరస్వతీదేవియు, కాలే కాలే = తగినసమయములయందు, వన్దిషు = స్తుతిపాఠకులయందు, పరి...ధ్యా సతీ - పరికల్పిత = చేయఁబడిన - సాన్నిధ్యా సతీ = సన్నిధానముకలదై, స్తుత్యం = స్తోత్రార్హుఁడైన యారఘుమహారాజును, అర్థ్యాభిః = అర్థయుక్తములైన, స్తుతిభిః = స్తోత్రములచేత, ఉపతస్థే = పూజించెను.

తా.—సరస్వతియు ఉచితసమయములలో స్తోత్రపాఠకులయందు నెలకొన్నదై స్తోత్రార్హుని ఆరఘుమహారాజును, విష్ణుమూర్త్యంశమునను లోకపాలురయంశములను జనించినవాఁ డగుటచేత దేవతాభావన గలదై, యర్థపుష్టిగల స్తుతులతో పూజించినది.

వ్యా.—సంప్రతి తస్య సరస్వతీసాన్నిధ్య మాహ - పరికల్పి తేతి.—సరస్వతీ చ, కాలేకాలే సర్వే ష్వపి యోగ్యకాలే ష్వి త్యర్థః * 'నిత్యవీప్సయో రి'తి వీప్సాయాం ద్విరుక్తిః, వన్దిషు, పరికల్పితసాన్నిధ్యా కృతసాన్నిధ్యా సతీ, స్తుత్యం స్తోత్రార్హం తం రఘుమ్ అర్థ్యాభిః అర్థా దనపేతాభిః * 'ధర్మపథ్యర్థ' త్యాదినా యత్ప్రత్యయః, స్తుతిభిః స్తోత్రైః, ఉపతస్థే దేవతాబుద్ధ్యా పూజితవ తీ త్యర్థః- దేవతాత్వం చ 'నావిష్ణుః పృథివీపతి' రితి వా లోకపాలాత్మకత్వా ద్వే త్యనుసంధేయమ్, ఏవం సతి * 'ఉపా ద్దేవపూజా సంగతికరణ మిత్త్రకరణ పథి ష్వి' తి వక్తవ్యా దాత్మనేపద మిత్యనుసంధేయమ్.

మనుప్రభృతిభి ర్మాన్యై ర్భుక్తా యద్యపి రాజభిః
తథాఽప్యనన్యపూర్వేవ తస్మి న్నాసీ ద్వసున్ధరా. 7

టీక.—వసున్ధరా = భూమి, మనుప్రభృతిభిః - మను = మనువు - ప్రభృతిభిః = మొదలైన, మాన్యైః = పూజ్యులయిన, రాజభిః = రాజులచేత, భుక్తా యద్యపి =

పొందఁబడినదే, తథాఽపి = అట్లయినను, తస్మిన్ = ఆరఘుమహారాజునెడల, అనన్యపూర్వేవ = పూర్వమందు అన్యుఁడు (తన్ను అనుభవించినవాఁడు) లేనిదియుంబోలె, ఆసీత్ = వర్తించెను.

తా.—పూజ్యులయిన మన్వాదులు తన్ను మున్ను, పొంది యున్నను, భూమి, ఆరఘుమహారాజునెడల, మాఱుమనువుదానివలెఁ గాక కౌమారభార్యవలె అనురక్తురాలయి యుండెను.—మన్వాదులయం దుండినదానికంటె ఎక్కువభక్తి రఘువునందు ప్రజలకు ఉండె నని భా.

వ్యా.—మ న్వితి.—వసున్ధరా భూమిః, మనుప్రభృతిభిః, మాన్యైః పూజ్యైః, రాజభిః, భుక్తా యద్యపి భుక్తైవే త్యర్థః - య ద్యపీ త్యవధారణే * 'అ ప్యర్థే యది వార్థే స్యా ది' తి కేశవః, తథాఽపి, తస్మిన్ రాజ్ఞి విషయే, అన్యః పూర్వో యస్యా స్సా అన్యపూర్వా - సా న భవ తీ త్యనన్యపూర్వా - అనన్యోపభుక్తే వాసీత్ - ప్రథమపతి కేవ అనురక్తవ తీ త్యర్థః.

స హి సర్వస్య లోకస్య యుక్తదణ్డతయా మనః
ఆదదే నాతిశీతోష్ణో నభస్వా నివ దాక్షిణః. 8

టీక.—హి = ఏలయనఁగా, సః = ఆరఘుమహారాజు, యుక్తదణ్డతయా - యుక్త = తగిన - దణ్డతయా = దండనకలవాఁడగుటచే, సర్వస్య = సమస్తమయిన, లోకస్య = జనముయొక్క, మనః = మనస్సును, నాతిశీతోష్ణః = ఎక్కువచలియు ఎక్కువవేఁడియుకానటువంటి, దాక్షిణః = దక్షిణదిక్కున పుట్టిన, నభస్వా నివ = గాలివలె, ఆదదే = గ్రహించెను.

తా.—జనులకు ఆరాజునందు ఇంతయధికభక్తి యుండుటకుఁ గారణ మే మనఁగా ఆతఁడు ఎక్కువమృదువును ఎక్కువయుగ్రమును గాని తగిన దండనచేత ఎక్కువచలియు ఎక్కువవేఁడియుంగాని మలయమారుతమువలె సర్వజనమనోహరుఁడై యొప్పెను.

వ్యా.—తత్ర కారణ మాహ - స హీతి.—హి యస్మా త్కారణాత్, స రఘుః, యుక్తదణ్డతయా ప్రాప్తదణ్డకారిత్వేన, సర్వస్య లోకస్య సర్వ జనస్య, మనః ఆదదే జహార; కథ మివ—అతిశీతోఽత్యుష్ణో వా న భవ తీతి నాతిశీతోష్ణః * నఞర్థస్య నశబ్దస్య సుప్సు పేతి సమాసః, దాక్షిణః దక్షిణదిగ్భవః, నభస్వా న్వాయు రివ మలయానిల ఇ వే త్యర్థః; యుక్తదణ్డత యే త్యత్ర కామన్దకః -

'ఉద్వేజయతి తీక్ష్ణేన, మృదునా పరిభూయతే,
దణ్డేన నృపతి స్తస్మా; ద్యుక్తదణ్డః ప్రశస్యతే.' ఇతి.

మన్దోత్కణ్ఠాః కృతా స్తేన గుణాధికతయా గురౌ
ఫలేన సహకారస్య పుష్పోద్గమ ఇవ ప్రజాః. 9

టీక.— తేన = అరఘుమహారాజుచేత, గుణాధికతయా - గుణ = గుణములచే- అధికతయా = ఉత్కృష్టుఁడగుటచేత, ప్రజాః = జనులు, గురౌ = తండ్రియయిన దిలీపమహారాజునెడల, సహకారస్య = తీయమామిడియొక్క, ఫలేన = కాయచేత, పుష్పోద్గమే ఇవ - పుష్ప = పూవులయొక్క - ఉద్గమే ఇవ = పొడముటయందుంబోలె, మ...ణ్ఠాః - మన్ద = స్వల్పమయిన - ఉత్కణ్ఠాః = ఔత్సుక్యముగలవారుగా, కృతాః = చేయఁబడిరి.

తా.— జనులకు నెత్తావివెల్లు గల తీయమామిడి కాపుగాచిన తర్వాత పూతమీఁది యౌత్సుక్యము తగ్గువిధముగా గుణాధికుఁడయిన యారఘువు ఏలం దొడంగినంతట అతని తండ్రిమీఁది యౌత్సుక్యము తగ్గిన దాయెను.

వ్యా.— మన్దోత్కణ్ఠా ఇతి:— తేన రఘుణా, ప్రజాః జనాః, గురౌ దిలీపే విషయే, సహకారోఽతిసౌరభ శ్చూతః * 'ఆమ్ర శ్చూతో రసాలోఽసౌ సహకారోఽతిసౌరభ' ఇ త్యమరః - తస్య, ఫలేన, పుష్పోద్గమ ఇవ - తతోఽపి గుణాధికతయా గుణాధికభావేన హేతునా, మన్దోత్కణ్ఠాః అల్పౌత్సుక్యాః, కృతాః; గుణోత్తర శ్చ ఉత్తరో విషయః పూర్వం విస్మారయతీతి భావః.

నయవిద్భి ర్నవే రాజ్ఞి సద సచ్చోపదర్శితమ్,
పూర్వ ఏ వాభవ త్పక్ష స్తస్మి న్నాభవ దుత్తరః. 10

టీక.— నయవిద్భిః = నీతికోవిదులచే, నవే = క్రొత్తవాఁడైన, రాజ్ఞి = రఘుమహారాజునకు, సత్ = ధర్మయుద్ధాదికమును, అసచ్చ=కూటయుద్ధాదికమును, ఉపదర్శితం = తెలుపఁబడెను; తస్మిన్ = అరఘుమహారాజునందు, పూర్వః = మొదటిదయిన, పక్ష ఏవ = పక్షమే, అభవత్ = కుదిరెను, ఉత్తరః = రెండవది, నాభవత్ = కుదురలేదు.

తా.— రాజ్యనిర్వాహమున అనుభవములేని వాఁడగుటచేత అరఘుమహారాజునకు కార్యసాధనమునకై సత్పక్షమయిన ధర్మయుద్ధాదులను అసత్పక్షమయిన కపటయుద్ధాదులను రెంటిని నీతికోవిదు లయినమంత్రి ప్రభృతులు ఎఱుకసేసిరి. అయినను, ఆయన అందులో సత్పక్షమునే అవలంబించెనుగాని యసత్పక్షమును అవలంబింపలేదు.

వ్యా.— న యేతి.— నయవిద్భి ర్నీతిశాస్త్రజ్ఞైః, నవే నూతనే, తస్మిన్ రాజ్ఞి విషయే - త మధికృత్యే త్యర్థః, సత్ ధర్మయుద్ధాదికం, అసత్ కూటయుద్ధాదికం

చ, ఉపదర్శితం; తస్మిన్ రాజ్ఞి, పూర్వాః పక్షా ఏ వాభవత్ సంక్రాన్త ఇత్యర్థః, ఉత్తరో నాభవత్ న సంక్రాన్త ఇత్యర్థః, తత్ర సదసతో ర్మధ్యే స దే వాభిమతం నాసత్ - తదుద్భావనం తు జ్ఞానార్థ మే వేతి భావః * 'పక్షః పార్శ్వ గరుత్ సాధ్య సహాయ బల భిత్తి ష్వి'తి కేశవః.

పఞ్చానా మపి భూతానా ముత్కర్షం పుపుషు ర్గుణాః,
నవే తస్మిన్ మహీపాలే సర్వం నవ మి వాభవత్. 11

టీక.—పఞ్చానా మపి = అయిదింటియొక్కయు, భూతానాం = భూమ్యాది భూతములయొక్క, గుణాః=గంధాదిగుణములు, ఉత్కర్షం = పెంపును, పుపుషుః = పొందినవి; తస్మిన్ = ఆరఘుమహారాజు, నవే = క్రొత్త, మహీపాలే సతి = ఏలిక కాఁగా, సర్వం = సమస్తమును, నవ మివ = క్రొత్తది వోలె, అభవత్ =ఆయెను.

తా. —ఆరఘుమహారాజుయొక్క పరిపాలనలో భూమ్యాది భూతములకు అయిదింటికిని అనఁగా తదుద్భూతములయిన వస్తుజాతమున కెల్ల తావి రుచి లో నగుగుణములు పెంపొందినవి. గుణాతిశయవంతుఁడయిన యారఘువు క్రొత్తగా ఏలిక కాఁగానే మును పటిదే అయినను సమస్తవస్తుజాతమును గుణాతిశయము పొంది 'ఇ దేదో మునుపటిగాదు, క్రొత్తది;' అనునట్లు ఒప్పుచుండెను.

వ్యా.—పఞ్చానా మితి.--పఞ్చానా మపి పృథివ్యాదీనాం భూతానాం, గుణాః గన్ధాదయః, ఉత్కర్ష మ్ అతిశయం, పుపుషుః; అ త్రోత్ప్రేక్ష్యతే - తస్మిన్ రఘౌ, నవే మహీపాలే సతి, సర్వం వస్తుజాతం నవ మివ అభవత్; త దేవ భూతజాతం తదానీ మపూర్వగుణయోగా దపూర్వ మి వాభవ దితి భావః.

యథా ప్రహ్లాదనా చ్చన్ద్రః, ప్రతాపాత్ తపనో యథా,
త థైవ సోఽభూ దన్వర్థో రాజా ప్రకృతిరఞ్జనాత్. 12

టీక.—యథా = ఏలాగున, చన్ద్రః = చంద్రుఁడు, ప్రహ్లాదనాత్ = సంతోష పెట్టుటవలన, అన్వర్థః = సార్థకనాముఁడో, యథా, తపనః = సూర్యుఁడు, ప్రతాపాత్ = వేఁడిసేయుటవలన, అన్వర్థః, తథైవ = ఆలాగే, సః రాజా = ఆ రఘుమహారాజు, ప్రకృతిరఞ్జనాత్ - ప్రకృతి=ప్రజలయొక్క - రఞ్జనాత్ =సంతోష పెట్టుటవలన, అన్వర్థః = సార్థకనాముఁడు, అభూత్ = ఆయెను.

తా.—సంతోషపెట్టువాఁడు అనునర్థమున చంద్రనామము చంద్రునికిని, వేఁచు వాఁడు అనునర్థమున తపననామము సూర్యునికిని, ఎట్లు అన్వయించినవో, అట్లే జనులను రంజించువాఁడు అనునర్థమున రాజనామము ఆరఘుమహారాజునకు అన్వయించినది.

వ్యా.—యథేతి.—యథా చన్దయ త్యాహ్లాదయ తీతి చన్ద్రః ఇన్దుః * చది ధాతో రాణాదికో రక్ప్రత్యయః, ప్రహ్లాదనాత్ ఆహ్లాదకరణాత్, అన్వర్థః అనుగతార్థనామకః, అభూత్; యథా, తప తీతి తపనః సూర్యః * నన్ద్యాదిత్వా ల్ల్యుప్రత్యయః, ప్రతాపాత్ సంతాపజననాత్, అన్వర్థః, త థైవ స రాజా రఘుః, ప్రకృతిరఞ్జనాత్ ప్రజానురఞ్జనాత్, అన్వర్థః సార్థక రాజశబ్దో ఽభూత్; య ద్యపి రాజశబ్దః రాజతే ర్దీప్త్యర్థాత్ కని న్ప్రత్యయాన్తః - న తు రఞ్జేః - తథాఽపి ధాతూనా మనేకార్థత్వా ద్రఞ్జనా ద్రా జే త్యుక్తం కవినా - అనేకార్థత్వం తు ధాతూనాం ‘మృష స్త్రితి షాయా మి’తి సూత్రప్రామాణ్యా ద్వేదనీయమ్.

కామం కర్ణాన్తవిశ్రాన్తే విశాలే తస్య లోచనే
చక్షుష్మత్తా తు శాస్త్రేణ సూక్ష్మ కార్యార్థ దర్శినా. 13

టీక.—విశాలే = పెద్దవయిన, తస్య = ఆరఘుమహారాజుయొక్క, లోచనే = కన్నులు, కామం = మిక్కిలి, కర్ణా...న్తే—కర్ణ = చెవులయొక్క - అన్త = తుదలయందు - విశ్రాన్తే = వ్యాపించినవి; చక్షుష్మత్తా తు = కన్నులుకలవానితనమన్ననో, సూక్ష్మ...నా—సూక్ష్మ = దురూహములయిన - కార్య = చేయవలసిన - అర్థ = ప్రయోజనములను - దర్శినా = తెలిపెడు, శాస్త్రేణ = శాస్త్రముచేతనే.

తా.—ఆరాజునకు విశాలలోచనములు కర్ణములవఱకు వ్యాపించియుండినవి. అయినను వానిచేత వస్తువుల నెఱుంగుట యొకవిశేషము గాదు. అతఁడు చర్మచక్షువులకు గోచరింపని దురూహ కార్యమార్గములను శాస్త్రముచే నెఱుంగుచుండెను. కాన ఆతనియందు చర్మచక్షువుకన్న శాస్త్రమే ప్రధానచక్షువుగా నుండెను.

వ్యా.—కామ మితి.—తస్య రఘోః, విశాలే, లోచనే, కామం, కర్ణాన్తయోః విశ్రాన్తే కర్ణప్రాన్తగతే, చక్షుష్మత్తా తు - చక్షుషీ అస్య స్త ఇతి చక్షుష్మాన్ - తస్య భావ స్తత్తా తు - చక్షుఃఫల మిత్యర్థః, సూక్ష్మాన్ కార్యార్థాన్ దర్శయతి ప్రకాశయ తీతి సూక్ష్మకార్యార్థదర్శీ - తేన, శాస్త్రే ణైవ; శాస్త్రదృష్టి రేవ దృష్టి ర్వివేకినా మితి భావః.

లబ్ధప్రశమనస్వస్థ మథైనం సముపస్థితా
పార్థివశ్రీ ర్ద్వితీయేవ శరత్ పఙ్కజలక్షణా. 14

టీక.—అథ = తర్వాత, లబ్ధ...స్థం—లబ్ధ = పొందఁబడినదానియొక్క (రాజ్యముయొక్క) - ప్రశమన = స్థిరీకరణముచేత - స్వస్థం = సమాహితచిత్తుఁడయిన,

ఏనం = ఆరఘుమహారాజును, పఙ్కజలక్షణా - పఙ్కజ = కమలములే - లక్షణా = చిహ్నముగాఁగల, శరత్ = శరదృతువు, ద్వితీయా = రెండవదయిన - పార్థివ శ్రీరివ = రాజ్యలక్ష్మివలె, సముపస్థితా = కలసికొనెను.

తా.—ఆరఘుమహారాజు తనకు లోఁబడినశత్రువులను రంజించియు ఎదిరించిన శత్రువులను అణఁచియు చక్కఁగా రాజ్యమున కుదురుకొనునప్పటికి శరదృతువు సంప్రాప్తమాయెను. కమలవికాసమునకు ఆఋతువు ముఖ్యమగుటచేత దానికి కమలమే చిహ్నమగుటయు, లక్ష్మికి సయితము కమలాలయ యగుటచేతను కమలహస్త యగుటచేతను కమలమే చిహ్నమగుటయుం బట్టి, ఆఋతుశ్రీ ఆతనిం బొందుట ఇంకొక రాజ్యలక్ష్మి వచ్చి ఆతనిం బొందుటకొరా యన నొప్పుచుండెను.

వ్యా.—ల బ్ధేతి.—అథ లబ్ధస్య రాజ్యస్య ప్రశమనం పరిపన్థినా మనురక్షనప్రతీకారాభ్యాం స్థిరీకరణం - తథా చోక్తం-

'రాజ్య స్యాచిరలబ్ధస్య శమనం పరిపన్థినాం
రక్షనప్రతికారాభ్యాం లబ్ధప్రశమనం విదుః.' ఇతి -

తేన - స్వస్థః స్వస్మిన్ తిష్ఠ తీతి స్వస్థః - సమాహితచిత్తః - తమ్, ఏనం రఘుం, పఙ్కజలక్షణా పద్మచిహ్నా, శ్రియోఽపి విశేషణ మేతత్, శరత్, ద్వితీయా, పార్థివశ్రీః రాజ్యలక్ష్మీ రివ, సముపస్థితా ప్రాప్తా.

'రక్షా పౌరజనస్య, దేశనగరగ్రామేషు గుప్తి స్తథా,
యోధానా మపి సంగ్రహోఽపి, తులయా మానవ్యవస్థాపనం,
సామ్యం లిఙ్గిషు దానవృత్తికరణం, త్యాగః, సమానేఽర్చనం,
కార్య స్యైవ మహీభుజాం ప్రశమనా న్యేతాని రాజ్యే నవే.' ఇతి.

నిర్వృష్టలఘుభి ర్మేఘై ర్ముక్తవర్త్మా సుదుస్సహః
ప్రతాప స్తస్య భానో శ్చ యుగప ద్వ్యానశే దిశః. 15

టీక.—నిర్...భిః - నిర్వృష్ట = నిశ్శేషముగా కురసినవై - అందుచేతనే - లఘుభిః = తేలికలైన, మేఘైః = మొగిళ్లచేత, ముక్తవర్త్మా - ముక్త = విడువఁబడిన - వర్త్మా = దారిగలదై, అందుచేతనే, సుదుస్సహః = మిక్కిలి ఓర్వరానిదైన, తస్య = ఆరఘుమహారాజుయొక్కయు, భానోశ్చ = సూర్యునియొక్కయు, ప్రతాపః = పౌరుషము - ఎండయు, యుగపత్ = సమకాలమందు, దిశః = దిక్కులను, వ్యానశే = ఆక్రమించినది.

తా.—ఆకాశములో మిగులులేకుండ వర్షించిన మొగిళ్లయడ్డములు తీఱఁగానే ఓర్వరానిదై సూర్యునియెండ దిక్కులనెల్ల వ్యాపింపందొడంగెను. భూమిలో దారులు

ఎండ చక్కఁబడినందున నిర్ఘాటముగా విజయార్థము దాడివెడలిన రఘుమహారాజు యొక్క ప్రతాపముకూడ ఆయెండవలెనే ఓర్వరానిదై ఆసమయమందే ఎల్లదిక్కులను ఆక్రమించెను.

వ్యా.— నిర్వృష్టేతి.— నిశ్శేషం వృష్టాః నిర్వృష్టాః * కర్తరి క్తః-అత ఏవ లఘవః - తైః, మేఘైః, ముక్తవర్త్మా త్యక్తమార్గః, అత ఏవ సుదుస్సహః, తస్య రఘోః' భానోః సూర్యస్య చ, ప్రతాపః పౌరుషమ్ ఆతపశ్చ * 'ప్రతాపౌ పౌరుషాతపా వి' త్యుభయత్రాపి యాదవః, యుగప దేకదా, దిశః, వ్యానశే వ్యాప.

వార్షికం సంజహా రేన్ద్రో రఘు ర్జైత్రం ధను ర్దధౌ;
ప్రజార్థసాధనే తౌ హి పర్యాయోద్యతకార్ముకౌ. 16

టీక.—ఇన్ద్రః = ఇంద్రుఁడు, వార్షికం = వర్షాకాలపు (వర్షనిమిత్తమైన), ధనుః = వింటిని, సంజహార = తగ్గించెను, రఘుః = రఘువు, జైత్రం = జయశీలమైన, ధనుః = వింటిని, దధౌ = ధరించెను, హి = ఏలయనఁగా, తౌ = ఆయింద్రరఘువులు ప్రజా...నే - ప్రజ = జనులయొక్క - అర్థ = ప్రయోజనముయొక్క - సాధనే = నెఱవేర్పువిషయములో, పర్యా...కౌ - పర్యాయ = వరుసగా - ఉద్యత = ఎత్తఁబడిన - కార్ముకౌ = ధనుస్సులుకలవారు.

తా.— దేవేంద్రుఁడు వాన కురిపించుటకైన ధనుస్సును దించెను. వెంటనే రఘువు గెలుపునకు సాధనమయినవింటిని ఎత్తెను. ప్రజలకై ఇంద్రుఁడు పాఁడిపంటలను రఘువు శత్రునాశమును సాధించుటకు వరుసగా విల్లెత్తువారు గదా.

వ్యా.— వార్షిక మితి.— వర్షాసు భవం వార్షికం వర్షనిమిత్త మిత్యర్థః * 'వర్షాభ్య ష్ఠ గి'తి ఠక్ప్రత్యయః, ధనుః, సంజహార ఉపసంహృతవాన్; రఘుః, జైత్రం జయశీలం * జేతృశబ్దా త్తృన్నన్తాత్ 'ప్రజ్ఞాదిభ్య శ్చే'తి స్వార్థేఽణ్ప్రత్యయః, ధనుః, దధౌ హి; యస్మాత్, తౌ ఇన్ద్రరఘూ, ప్రజానా - మర్థస్య- ప్రయోజనస్య వృష్టి విజయలక్షణస్య - సాధనే విషయే, పర్యాయేణ - ఉద్యతే కార్ముకే- యాభ్యాం తౌ- పాఠాన్తరే తు - పర్యాయేణ ఉద్యమో విక్రమ శ్చ- యయో స్తౌ పర్యాయోద్యమవిక్రమౌ - ద్వయోః పర్యాయభరణా దితి భావః.

పుణ్డరీకాతపత్ర స్తం వికసత్కాశచామరః
ఋతు ర్విడమ్బయామాస న పునః ప్రాప తచ్ఛ్రియమ్. 17

టీక.—పుణ్డ...త్రః - పుణ్డరీక = తెల్లదమ్మియనెడు - ఆతపత్రః = గొడుగుగలదియు, వికస...రః - వికసత్ = విరియుచున్న - కాశ = రెల్లుఁబువ్వులనెడు -

చామరః = వీచోపులుగలదియును, (అయి), ఋతుః = శరదృతువు, తం = ఆరఘుమహారాజును, విడమ్బయామాస = అనుకరించెను, తచ్ఛ్రియం పునః - తత్ - ఆరఘుమహారాజుయొక్క - శ్రియం పునః = కాంతినన్నో, న ప్రాప = పొందదాయెను.

తా.—శరదృతువులో తామరయు రెల్లును పూచును. దానిని కవి యిట్లువర్ణించుచున్నాఁడు.—తెల్లగొడుగుగా తెల్లదామరను, వింజామిరలుగా రెల్లుఁబూవులను, ధరించియును శరదృతువు రఘుమహారాజుయొక్క వాలకము ఆడెనేగాని యాతని సిరిని పొందదాయెను.

వ్యా.—పుణ్డరీకేతి.—పుణ్డరీకం సితామ్భోజ మేవ ఆతపత్రం యస్య సతథోక్తః, వికసన్తి కాశాని కాశాఖ్యతృణకుసుమా న్యేవ చామరాణి యస్య స తథోక్తః, ఋతుః శరదృతుః పుణ్డరీక నిభాతపత్రం కాశనిభచామరం, తం రఘుం, విడమ్బయా మాస అనుచకార ; తస్య రఘోః - శ్రియం పునః శోభాం తు, న ప్రాప * 'శోభా సంపత్తి పద్మాసు లక్ష్మీః శ్రీ రపి కథ్యతే' ఇతి శాశ్వతః.

ప్రసాదసుముఖే తస్మిం శ్చన్ద్రే చ విశదప్రభే
తదా చక్షుష్మతాం ప్రీతి రాసీత్ సమరసా ద్వయోః. 18

టీ.—ప్ర...ఖే - ప్రసాద = కరుణచేత - సుముఖే=మంచిమోముగలవాఁడైన, తస్మిన్ = ఆరఘుమహారాజునందును, విశదప్రభే - విశద = నిర్మలమైన - ప్రభే = కాంతిగలవాఁడైన, చన్ద్రే చ = రేరాజునందును, తదా = ఆశరత్తులో, చక్షుష్మతాం= కన్నులుగలవారికి, ప్రీతిః = అనురాగము, సమరసా - సమ = తుల్యమయిన - రసా= ఆస్వాదము గలది, ఆసీత్ = ఆయెను.

తా.—దయతోడి మంచిమోము గల యా రఘుమహారాజును, నిర్మలకాంతిగల చంద్రుని, కన్నులుగలవారు, ఆకాలమందు, సమానానురక్తితోఁ గాంచి సమానానందము ననుభవించిరి.

వ్యా.—ప్రసాదేతి.—ప్రసాదేన సుముఖే, తస్మిన్ రఘౌ, విశదప్రభే నిర్మలకాన్తౌ, చన్ద్రే చేతి, ద్వయో ర్విషయే, తదా, చక్షుష్మతాం, ప్రీతి రనురాగః, సమరసా సమాస్వాదా తుల్యభో గ్యేతి యావత్, ఆసీత్ * 'రసో గన్ధే రసః స్వాదే ' ఇతి విశ్వః.

హంసశ్రేణీషు తారాసు కుముద్వత్సు చ వారిషు
విభూతయ స్తదీయానాం పర్యస్తా యశసా మివ. 19

టీక.—హంసశ్రేణీషు - హంస = అంచలయొక్క - శ్రేణీషు = బారుల యందును, తారాసు = నక్షత్రములయందును, కుముద్వత్సు = తెల్లగలువలుకలవైన, వారిషు చ = నీళ్లయందును, తదీయానాం = ఆరఘుమహారాజు వయిన, యశసాం = కీర్తులయొక్క, విభూతయః = సంపదలు, పర్యస్తా ఇవ = వెదచల్లఁబడినవో యన్న ట్లుండినవి.

తా.—ఆశరత్సమయమందు అంచలబారులును నక్షత్రములును తెల్లగలువలుగల నీళ్లును - వీనిమీఁద రఘుమహారాజుకీర్తి వ్యాపించినదా యేమి అనునట్లుగా - అత్యంత ధావళ్యముతో ప్రకాశించుచుండినవి.— ఆశరత్కాలమందు దిగ్విజయముచేత రఘుకీర్తి యెల్లయెడలను వ్యాపించిన దని భా.

వ్యా.—హంసేతి.—హంసానాం - శ్రేణీషు పఙ్క్తిషు, తారాసు నక్షత్రేషు, కుముదాన్యేషు సన్తీతి కుముద్వన్తి * 'కుముద్వాన్ కుముదప్రాయ' ఇ త్యమరః * 'కుముద నడ వేతసేభ్యో డ్మతుప్' - తేషు, వారిషు చ, తదీయానాం రఘుసంబన్ధినాం, యశసాం, విభూతయః సంపదః, పర్యస్తా ఇవ ప్రసారితాః కిమి త్యుత్ప్రేక్షా : అన్యథా కథ మేతేషా మేతాదృగ్ధవళి మేతి భావః.

ఇక్షుచ్ఛాయనిషాదిన్య స్తస్య గోప్తు ర్గుణోదయమ్
ఆకుమారకథోద్ఘాతం శాలిగోప్యో జగు ర్యశః. 20

టీక.—ఇక్షు...న్యః—ఇక్షు = చెఱకుగడలయొక్క - ఛాయ = నీడలో - నిషాదిన్యః = కూర్చున్నవారై, శాలిగోప్యః - శాలి = వరిపయిరులను - గోప్యః = కాచునట్టిస్త్రీలు, గోప్తుః = రక్షకుఁడయిన, తస్య = ఆరఘుమహారాజుయొక్క, గుణోదయం - గుణ = గుణములవలన - ఉదయం = పుట్టుకగలిగినదియు, ఆ...తం—ఆకుమారకథ = బాల్యకథలు మొదలుకొని - ఉద్ఘాతం = ప్రారంభము కలుగునట్లుగా, యశః = కీర్తిని, జగుః = పాడిరి.

తా.—మంచిగుణములవలనం బుట్టినదైన యారక్షకునికీర్తిని ఇంద్రవిజయాదిబాల్యకథలు మొదలుగా పైరుకాపరి కోమరాండ్రు చెఱకుగడల నీడలో కూర్చుండి పాడిరి.

వ్యా.—ఇక్షుచ్ఛాయేతి.—ఇక్షూణాం ఛాయా ఇక్షుచ్ఛాయం * 'ఛాయా బాహుళ్య' ఇతి నపుంసకత్వం - తత్ర - నిషణ్ణాః - 'ఇక్షుచ్ఛాయానిషాదిన్య' ఇతి స్త్రీలిఙ్గపాఠే ఆనిషాదిన్య ఇ త్యాఙ్ప్రశ్లేషో బోధ్యః, శాలీన్ గోపాయ న్తి రక్ష న్తీతి శాలిగోప్యః శాలిపాలికాః స్త్రియః * కర్మ ణ్యణ్ * టిడ్ఢాణఞిత్యాదినా ఙీప్, గోప్తుః రక్షకస్య, తస్య రఘోః, గుణేభ్యః ఉదయో యస్యేత ద్గుణోదయం గుణోత్పన్నమ్, ఆకుమారం కుమారా దారభ్య - కథోద్ఘాతః కథానా మారమ్భో - యస్య తత్ - కుమా

రై రపి స్తూయమాన మిత్యర్థః, యశో, జగుః గాయన్తి స్మ; అథవా కుమారస్య సతః - రఘో ర్యాః కథాః ఇన్ద్రవిజయాదయః తా ఆరభ్య ఆకుమారకథం * అ త్రాప్యభివిధా వవ్యయీభావః - ఆకుమారకథ ముద్ఘాతో యస్మి న్కర్మ ణీతి గానక్రియా విశేషణ మేతత్ * 'స్యా దభ్యాదాన ముద్ఘాత ఆరమ్భః' ఇ త్యమరః - 'ఆకుమారకథోద్ఘాత మితి పాఠే - కుమారస్య సత స్తస్య కథాభి శ్చరితైః ఉద్ఘాతం య ద్యశః తత ఆరభ్య యశో జగు రితి వ్యాఖ్యేయమ్.

ప్రససా దోదయా దమ్భః కుమ్భయోనే ర్మహౌజసః,
రఘోః పరిభవాశఙ్కి చుక్షుభే ద్విషతాం మనః. 21

టీక.— మహౌజసః - మహత్ = గొప్పదైన - ఓజసః = తేజస్సుగలిగిన, కుమ్భయోనేః = అగస్త్యనక్షత్రముయొక్క, ఉదయాత్ = ఉదయించుటవలన, అమ్భః = నీరు, ప్రససాద = తేరెను, మహౌజసః - మహత్ = గొప్పదైన - ఓజసః = పరాక్రమముగల, రఘోః = రఘుమహారాజుయొక్క, ఉదయాత్ = అభ్యుదయమువలన, పరిభవాశఙ్కి - పరిభవ = తిరస్కారమును - ఆశఙ్కి = ఊహించుచుండెడు, ద్విషతాం = పగతురయొక్క, మనః = మనస్సు, చుక్షుభే = కలంగెను.

తా.— మహాతేజశ్శాలి యయిన యగస్త్యులవారు (నక్షత్రరూపమున) ఉదయింపఁగానే నీరు తేటపడెను. మహాపరాక్రమశాలి యయిన రఘుమహారాజు అభ్యుదయముం బొందఁగానే తమకు ఓటమి కలుగు నని వెఱచి పగతుర మనస్సు కలంగెను.

వ్యా.— ప్రససా దేతి.— మహౌజసః, కుమ్భయోనే రగస్త్యస్య * 'అగస్త్యః కుమ్భసంభవ' ఇ త్యమరః, ఉదయాత్, అమ్భః, ప్రససాద ప్రసన్నం బభూవ, మహౌజసః, రఘోః, ఉదయాదభ్యుదయాత్ నిమిత్తాత్, పరిభవాశఙ్కి ఆత్మపరాభవ మాశఙ్కమానం, ద్విషతాం రిపూణాం, మనః, చుక్షుభే కాలుష్యం ప్రాప - దణ్డయాత్రాసమయత్వా దితి భావః. అగస్త్యోదయే జలాని ప్రసీద న్తీ త్యాగమః.

మదోదగ్రాః కకుద్మన్తః సరితాం కూలముద్రుజాః
లీలాఖేల మనుప్రాపు ర్మహోక్షా స్తస్య విక్రమమ్. 22

టీక.— మదోదగ్రాః - మద = పొగరుచేత - ఉదగ్రాః = ఉత్కటములును, కకుద్మన్తః = గొప్పమూఁపురములుగలవియు, సరితాం = ఏళ్లయొక్క, కూలముద్రుజాః = గట్టులను గోరాడునవియు, అయి, మహోక్షాః = ఆఁబోతులు, లీలా ఖేలం = విలాసముచే రమ్యమైన, తస్య = ఆరఘుమహారాజుయొక్క, విక్రమం = పరాక్రమమును, అనుప్రాపుః = పోలినవి.

తా.—పొగరెక్కి పెద్దమూఁపురములు గలిగి ఏళ్లదరులను కోరాడుచున్న యాఁబోతులు మహోత్సాహుఁడును ఆజానుబాహువును శత్రుభంజకుఁడును అయిన యారఘుమహారాజుయొక్క విలాసరమణీయమైన మగంటిమిని అనుకరించినవి.

వ్యా.— మ దేతి.— మదోదగ్రాః మదోద్ధతాః, కకు దేషా మ స్తీతి కకుద్మన్తః మహాకకుద ఇత్యర్థః * యవాదిత్వాన్మకారస్య వత్వాభావః, కూలముద్రుజా ఇత్యేకం పదం - సరితాం కూలాని ఉద్రుజన్తి భఞ్జన్తీతి - కూలముద్రుజాః * 'ఉది కూలే రుజి వహో రి'తి ఖచ్ * 'అరు ద్విష ది'త్యాదినా ముమాగమః, మహాన్తః ఉక్షాణో మహోక్షాః * 'అచతు రే'త్యాదినా నిపాతనా దకారాన్తత్వం, లీలాఖేలం విలాససుభగం, తస్య రఘోః, ఉత్సాహవతో వపుష్మతః పరభఞ్జకస్య, విక్రమం శౌర్యం, మనుప్రాపుః అనుచక్రుః.

ప్రసవైః సప్తపర్ణానాం మదగన్ధిభి రాహతాః
అసూయయేవ తన్నాగాః సప్తధైవ ప్రసుస్రువుః. 23

టీక.—మదగన్ధిభిః- మద=మదోదకముయొక్క - గన్ధిభిః= తావివంటి తావిగల, సప్తపర్ణానాం ఏడాకులయరఁటిచెట్లయొక్క, ప్రసవైః=పువ్వులచేత, ఆహతాః=కొట్టఁబడినవై, తన్నాగాః - తత్=ఆరఘుమహారాజుయొక్క - నాగాః=ఏనుఁగులు, అసూయయేవ = పరోత్కర్షాసహనముచేతనంబోలె, సప్తధా ఏవ = ఏడుప్రకారములుగానే, ప్రసుస్రువుః = (మదమును) స్రవించినవి.

తా.— ఏనుఁగుమదముయొక్క వాసనవంటి వాసనగలవైన యేడాకుల యరఁటిపూవులచేత కొట్టఁబడినవై ఆరఘుమహారాజుయొక్క యేనుఁగులు ఆకొట్టువలనియసూయచేతనో యనునట్లు వైరిగజగంధమను తలంపున తాము తమదేహమునందు ఏడుచోట్లనుండి మదమును కార్చినవి. [ఏడాకులయరఁటిపూవులగంధము గజమదగంధమువలె నుండును ; శరత్తులో అవి పూయును, ఏనుఁగులును మదించును; బల్లిదములయిన యేనుఁగులు పరగజమదగంధము సోఁకినంతట తాము అలిగి మదము స్రవించును. ఏనుఁగులకు మదము దేహమున ఏడుతావులనుండి కాఱును. -ఈవిషయముల నిట ననుసంధించుకొనవలయును.]

వ్యా.—ప్రసవై రితి.— మద స్యేవ గన్ధో యేషాం తైః మదగన్ధిభిః * 'ఉపమానా చ్చే'తి సమాసాన్త ఇకారః, సప్తపర్ణానాం వృక్షవిశేషాణాం * 'సప్తపర్ణో విశాలత్వ క్ఛారదో విషమచ్ఛద 'ఇత్యమరః, ప్రసవైః పుష్పైః, ఆహతాః, తస్య రఘోః, నాగాః గజాః * 'గజేఽపి నాగమాతఙ్గా వి'త్యమరః, అసూయయేవ ఆహతినిమిత్తయా స్పర్ధయేవ * 'పరోత్కర్షాసహిష్ణుత్వ మసూయా పరికీర్తితే'తి యాదవః, సప్తధైవ, ప్రసుస్రువుః మదం వవర్షుః - ప్రతిగజగన్ధాభిమానా దితి భావః * 'కర్ణా

త్కటాభ్యాం శుభ్రాభ్యాం వేతాభ్యాం చ మదస్రుతిభిః ఇతి బాలకాకృ-శరాత్ వాపార్ద్రాభ్యా మి త్యర్థః.

సరితః కుర్వతీ గాధాః పథ శ్చాశ్యానకర్దమాః
యాత్రాయై చోదయామాస తం శక్తేః ప్రథమం శరత్. 24

టీక.—సరితః = ఏళ్లను, గాధాః = లోఁతులేనివానినిగాను, పథః=మార్గములను, ఆ...మార్గాః-ఆశ్యాన=ఎండిపోయిన-కర్దమాః=బురదగలిగినవానినిగాను, కుర్వతీ = చేయుచు, శరత్ = శరదృతువు, తం = ఆరఘుమహారాజును, శక్తేః = ఉత్సాహశక్తికంటె, ప్రథమం = మొదటను, యాత్రాయై = దిగ్విజయయాత్రకొఱకు, చోదయామాస = ప్రేరించెను.

తా.—శరదృతువు రాఁగానే ఏళ్లలో నీళ్లు ఇగిరి లోఁతు తగ్గి నడవ యిచ్చినవి; దారులలో బురద ఎండినది; శక్తిమంతుఁడైనరఘుమహారాజు ఈప్రయాణానుకూల్యమువలన దిగ్విజయముకై తరలుటకు త్వరపడెను.

వ్యా.—సరిత ఇతి.—సరితః, గాధాః సుప్రతరాః, కుర్వతీ, పథో మార్గా శ్చ, ఆశ్యానకర్దమాః శుష్కపఙ్కాః, కుర్వతీ *'సంయోగాదే రాతో ధాతో ర్యణ్వతః, ఇతి శ్యాయతే ర్నిష్ఠానత్వం, శరత్ శరదృతుః, తం రఘుం, శక్తే రుత్సాహశక్తేః' ప్రథమం ప్రాక్, యాత్రాయై దణ్డయాత్రాయై, చోదయామాస ప్రేరయామాస; ప్రభుమన్త్రసంపన్నస్య శరత్ స్వయ ముత్సాహ ముత్పాదయామా సే త్యర్థః.

తస్మై సమ్యగ్ఘుతో వహ్ని ర్వాజినీరాజనావిధౌ
ప్రదక్షిణార్చిర్వ్యాజేన హస్తే నేవ జయం దదౌ. 25

టీక.—వాజి...ధౌ - వాజి - గుఱ్ఱములయొక్క - నీరాజనా=హారతియొక్క - విధౌ=చేఁతయందు, సమ్యక్ = యథావిధిగా- హుతః=హోమముచేయఁబడిన, వహ్నిః= అగ్ని, ప్రద...జేన - ప్రదక్షిణ = ప్రదక్షిణముగా తిరిగెడు - అర్చిః = జ్వాలయొక్క - వ్యాజేన=మిషచేత, హస్తేన ఇవ = చేతితోనంబోలె, తస్మై = ఆరఘుమహారాజునకు, జయం=గెలుపును, దదౌ=ఇచ్చెను.

తా.—శరత్కాలములో రాజులు గుఱ్ఱములకు నీరాజనము చేయింతురు. తదంగముగా హోమము చేయుదురు. అగ్నియొక్క ప్రదక్షిణజ్వాల శుభకరము.—రఘుమహారాజు అశ్వనీరాజనక్రియయందు యథావిధిగా హోమము చేయింపఁగా అగ్ని ప్రదక్షిణజ్వాలతో వెలుంగుట చేతితోనే ఇచ్చుటయో యనునట్లుగా అవిలంబితదిగ్విజయమును సూచించెను.

వ్యా.—తస్మా ఇతి.—వాజినా మశ్వానాం - నీరాజనావిధౌ నీరాజనాఖ్యే శాన్తికర్మణి - అత్ర వరాహమిహిరః -

'భగవతి జలధరపక్ష్మ క్షపాకరార్కేక్షణే కమలనాభే
ఉన్మీలయతి తురఙ్గమ కరి రథ నీరాజనాం కుర్యాత్.' ఇతి,

సమ్యక్ విధివత్ - హుతః హోమసమిద్ధః, వహ్నిః, ప్రగతం దక్షిణం ప్రదక్షిణం * తిష్ఠద్గుప్రభృతిత్వా దవ్యయీభావః - ప్రదక్షిణమ్ - అర్చిః జ్వాలా - తస్యాః - వ్యాజేన, హస్తేనేవ, తస్మై రఘవే, జయం, దదౌ దత్తవాన్; ఉక్తం చ మహాయాత్రాయామ్ -

'ఇత్థం ప్రదక్షిణగతో హుతభుఙ్నృపస్య
ధాత్రీం సముద్రరశనాం వశగాం కరోతీ'తి;

వాజిగ్రహణం గజాదీనా ముపలక్షణం - తేషా మపి నీరాజనవిధానాత్.

స గుప్తమూలప్రత్యన్తః శుద్ధపార్ష్ణి రయాన్వితః
షడ్విధం బల మాదాయ ప్రతస్థే దిగ్జిగీషయా. 26

టీక.—గుప్త...న్తః - గుప్త=సంరక్షింపఁబడిన- మూల=స్వనివాసస్థానమును- ప్రత్యన్తః =ప్రాంతదుర్గమును కలవాఁడును, శుద్ధపార్ష్ణిః- శుద్ధ= సేనచేత సంరక్షింపఁబడిన-పార్ష్ణిః = వెనుకటి ప్రదేశముకలవాఁడును, అయాన్వితః - అయ = శుభావహవిధితో - అన్వితః = కూడినవాఁడును, (అయి), సః = ఆరఘుమహారాజు, షడ్విధం = ఆఱువిధములయిన, బలం = దండును, ఆదాయ = తోడ్కొని, దిగ్జిగీషయా - దిక్ = దిక్కులయొక్క - జిగీషయా = జయేచ్ఛచేత, ప్రతస్థే = తరలెను.

తా.—రఘుమహారాజు తనరాజధానికిని ప్రాంతదుర్గమునకును కాపు పెట్టి, దేవపూజాది శుభకర్మలు ఆచరించినవాఁడై వెనుకటివైపున తన్ను సేన రక్షించుచుండఁగా, మౌలాదిభేదములచేత ఆఱువిధములయిన దండును దోడ్కొని, దిగ్విజయార్థము తరలెను.

వ్యా.—స ఇతి.—గుప్తౌ - మూలం నివాసస్థానం - ప్రత్యన్తః ప్రాన్తదుర్గం చ - యేన సః - గుప్తమూలప్రత్యన్తః, శుద్ధపార్ష్ణిః ఉద్ధృతపృష్ఠశత్రుః - సేనయా పరిరక్షితపృష్ఠదేశో వా, అయాన్వితః శుభావహవిధ్యన్వితః * 'అయః శుభావహోవిధిరి' త్యమరః, స రఘుః, షడ్విధం మౌలభృత్యాదిరూపం-బలం సైన్యం * 'మౌల భృత్య సుహృచ్ఛ్రేణీ ద్విష దాటవికం బల మి' తి, ఆదాయ దిశాం జిగీషయా ప్రతస్థే; అత్ర కామన్దకః -

పురః ప్రయాతస్యపి శుద్ధపృష్ఠః ప్రాప్నోతి తీవ్రం ఖలు పార్ష్ణిదేశే
యాస్య న్నృపః పక్ష మనేకదుర్గ మతేన ముఖ్యం చ బల న్నిదధ్యాత్;

దేవా నభ్యర్చ్య శత్రూంశ్చ ప్రశస్య గ్రహతారకాః
షడ్విధం తు బలం వ్యూహ్య ద్విషతోఽభిముఖం వ్రజేత్.' ఇతి.

అవాకిరన్ వయోవృద్ధా స్తం లాజైః పౌరయోషితః
పృషతై ర్మన్దరోద్ధూతైః క్షీరోర్మయ ఇవాచ్యుతమ్. 27

టీక.—వయోవృద్ధాః - వయః = వయసుచేత - వృద్ధాః = పెద్దలైన, పౌరయోషితః - పౌర = పురమునందలి - యోషితః = స్త్రీలు, తం = ఆరఘుమహారాజును, లాజైః = పేలాలతో, క్షీర = పాలయొక్క - ఊర్మయః = అలలు, మన్దరోద్ధూతైః - మన్దర = మందరపర్వతముచేత - ఉద్ధూతైః = ఎగురఁగొట్టఁబడిన, పృషతైః = బిందువులచేత, అచ్యుత మివ = నారాయణునిం బోలె, అవాకిరన్ = చల్లిరి.

తా.—రఘుమహారాజు తరలినంతట పురములోని పెద్దముత్తైదువులు ఆయన పయి మంగళాచారార్థము వరిపేలాలను చల్లిరి. అది-సముద్రమును చిలుకినపుడు మందర పర్వతముచే రేఁగిన పాలతుంపురులను పాలయలలు శ్రీమహావిష్ణుపై చల్లినట్లుండెను.

వ్యా.—అవాకిర న్నితి.—వయసా వృద్ధాః, పౌరయోషితః, తం రఘుం ప్రయాన్తం, లాజైః ఆచారలాజైః, మన్దరోద్ధూతైః, పృషతైః బిన్దుభిః, క్షీరోర్మయః క్షీర సముద్రోర్మయః, అచ్యుతం విష్ణు, మివ, అవాకిర న్నాక్షిపన్.

స యయౌ ప్రథమం ప్రాచీం తుల్యః ప్రాచీనబర్హిషా
అహితా ననిలోద్ధూతై స్తర్జయ న్నివ కేతుభిః. 28

టీక.—ప్రాచీనబర్హిషా = దేవేంద్రునితోడ, తుల్యః = సమానుఁడైన, సః = ఆరఘుమహారాజు, అనిలోద్ధూతైః - అనిల = గాలిచేత - ఉద్ధూతైః = ముందఱికి చాఁపఁబడిన, కేతుభిః = టెక్కెములచేత, అహితాన్ = శత్రువులను, తర్జయన్నివ = బెదరించుచున్నవాఁడువోలె, ప్రథమం = మొదట, ప్రాచీం = తూర్పునకు, యయౌ = పోయెను.

తా.—ఇంద్ర తుల్యుఁడయిన యారాజు మొదట తూర్పుదిక్కున కేఁగెను. అనుకూలవాయువుచే ఆతనిధ్వజపటములు ముందఱికి నిగుడుట శత్రువులను బెదరించుటవలె నుండెను.

వ్యా.—స ఇతి.—ప్రాచీనబర్హిషా - ఇన్ద్రేణ * 'పర్జన్యో మఘవా వృషా హరిహయః ప్రాచీనబర్హి స్తథా' ఇతీన్ద్రపర్యాయేషు హలాయుధః * 'ప్రాచీన బర్హి శ్శేషాఙ్కా' ఇ త్యుత్పలమాలా చ - అథవా - ప్రాచీనబర్హిర్నామ కశ్చి న్మహా

రాజః, తేన తుల్యః, స్స రఘుః, అనిలేన అనుకూలవాయునా - ఉద్ధూతైః పురః ప్రసారిభిః, కేతుభిర్ధ్వజైః, అహితాన్ రిపూన్, తర్జయన్నివ భర్త్సయన్నివ * తర్జయతేః పరస్మైపదం కవిప్రయోగాత్సిద్ధం * 'తర్జిభర్త్స్యోరనుదాత్తేత్త్వేఽపి చక్షిఙో ఙిత్కరణేన అనుదాత్తేత్త్వ నిమిత్తస్య ఆత్మనేపదస్య అనిత్యత్వజ్ఞాపనాత్ పరస్మైపదమి'తి వామనః, ప్రథమం, ప్రాచీం దిశం, ప్రతి యయౌ

రజోభిః స్యన్దనోద్ధూతైర్గజైశ్చ ఘనసన్నిభైః
భువస్తలమివ వ్యోమ కుర్వన్ వ్యోమేవ భూతలమ్. 29

టీక.—స్య...తైః - స్యన్దన = తేరులచేత - ఉద్ధూతైః = రేపఁబడిన, రజోభిః = దుమ్ములచేతను, ఘనసన్నిభైః - ఘన = మేఘములతో - సన్నిభైః = సమానములైన, గజైశ్చ = ఏనుఁగులచేతను, వ్యోమ = ఆకాశమును, భువః = భూమియొక్క, తలమివ = ప్రదేశమువలెను, భూతలం = భూప్రదేశమును, వ్యోమేవ = ఆకాశమువలెను, కుర్వన్ = చేయుచున్నవాఁడై, సః = ఆతఁడు, యయౌ = తరలెను.

తా.—ఆవిజయయాత్రయందు తేరులచే రేఁగిన దుమారము ఎగసి నిండుటచే ఆకాశము భూతలమువలె నగపడెను; వన్నెయందును వ్యాపారమునందును పరిమాణమందును మేఘముపఁటివైన యేనుఁగులు అంతటను వ్యాపించుచుండుటచే భూతలము ఆకాశమువలె నగపడెను.

వ్యా.—రజోభిరితి.—కిం కుర్వన్? స్యన్దనోద్ధూతైః, రజోభిః, ఘనసన్నిభైః వర్ణతః క్రియాతః పరిమాణతశ్చ మేఘతుల్యైః, గజైశ్చ, యథాక్రమం, వ్యోమ ఆకాశం, భువస్తలమివ, భూతలం చ వ్యోమేవ, కుర్వన్, యయావితి పూర్వేణాన్వయః.

ప్రతాపోఽగ్రే, తతః శబ్దః, పరాగస్తదనన్తరం,
యయౌ పశ్చాద్రథాదీతి చతుఃస్కన్ధేవ సా చమూః. 30

టీక.—అగ్రే = ముందు, ప్రతాపః = తేజోవిశేషము, తతః = తర్వాత, శబ్దః = (దండుయొక్క) గొల్లు, తదనన్తరం = దానితర్వాత, పరాగః = దుమ్ము, పశ్చాత్ = అటుతర్వాత, రథాది - రథ = తేరులు - ఆది = మొదలైన చతురంగబలము, ఇతి = ఈవిధముగా, సా చమూః = ఆ సేన, చతుఃస్కన్ధేవ - చతుః = నాలుగైన - స్కన్ధేవ = వ్యూహములు కలదియుంబోలె, యయౌ = నడచెను.

తా.—ముందుగా ప్రతాపమును, తర్వాత దండుయొక్క గొల్లును, అటువెంబడి దండు నడచుటచే రేఁగినదుమ్మును, దానివెంట దండును, ఈరీతిగా రఘుమహారాజు సేన నాలుగువ్యూహములుగా నడచెను.

వ్యా.—ప్రతాప ఇతి.—అగ్రే, ప్రతాపః తేజోవిశేషః * 'స ప్రతాపః ప్రభావశ్చ య త్తేజః కోశదణ్డజ మి' త్యమరః, తతః, శబ్దః సేనాకలకలః, తదనన్తరం, పరాగో ధూళిః * 'పరాగః పుష్పరజసి ధూళిస్నానీయయో రపీ' తి విశ్వః, పశ్చాత్, రథాది రథాశ్వాదికం చతురఙ్గబలం, ఇ తీత్థం, చతుఃస్కన్ధేవ చతుర్వ్యూహేవ * 'స్కన్ధోఽంసే చ ప్రకాణ్డే చ సేనాసముదయేఽపి చే' తి విశ్వః, సా చమూః యయౌ; రథానీక మితి పాఠే ఇతిశబ్దాధ్యాహారేణ యోజ్యమ్.

మరుపృష్ఠా న్యుదమ్భాంసి, నావ్యాః సుప్రతరా నదీః,
విపినాని ప్రకాశాని, శక్తిమత్త్వా చ్చకార సః. 31

టీక.—సః = ఆరఘుమహారాజు, శక్తిమత్త్వాత్ = సామర్థ్యముకలవాఁడగుటవలన, మరుపృష్ఠాని = ఎడారిప్రదేశములను, ఉ...సి—ఉత్ = ఊరిన - అమ్భాంసి = నీళ్లుకలవానినిగాను, నావ్యాః = బల్లకట్టులచేత దాఁటవలసినవైన, నదీః = ఏళ్లను, సుప్రతరాః = సులువుగా దాఁటఁదగినవానినిగాను, విపినాని = అడవులను, ప్రకాశాని = బయళ్లనుగాను, చకార = చేసెను.

తా.—రఘుమహారాజు ప్రయాణసౌకర్యార్థము తన సామర్థ్యమువలన ఎడారులందు నీరు పుట్టించెను, పడవలచే దాఁటవలసినయేళ్లను సులువుగా దాఁటుటకు ఉపాయములు చేయించెను, అడవులను కొట్టించి బయళ్లను చేయించెను.

వ్యా.—మరుపృష్ఠా నీతి.—స రఘుః, శక్తిమత్త్వాత్ సమర్థత్వాత్, మరుపృష్ఠాని నిర్జలస్థలాని * 'సమానౌ మరుధన్వానా వి' త్యమరః, ఉదమ్భాంసి ఉద్భూతజలాని, చకార, నావ్యాః నౌభి స్తార్యాః నదీః * 'నావ్యం త్రిలిఙ్గం నౌతార్య' ఇ త్యమరః * 'నౌ వయో ధర్మే' త్యాదినా యత్ప్రత్యయః, సుప్రతరాః సుఖేన ప్రతరితుం శక్యాః, చకార, విపినాని అరణ్యాని * 'అట వ్యరణ్యం విపిన మి' త్యమరః, ప్రకాశాని నిర్వృక్షాణి, చకార; త స్యాగమ్యం నా స్తీతి భావః.

స సేనాం మహతీం కర్షన్ పూర్వసాగరగామినీమ్
బభౌ హరజటాభ్రష్టాం గఙ్గామివ భగీరథః. 32

టీక.—పూర్వ...నీం - పూర్వసాగర = తూర్పుసముద్రమునకు - గామినీం = పోవుచున్న, మహతీం = గొప్ప, సేనాం = దండును, కర్షన్ = వెంటఁగొని, సః =

ఆరఘుమహారాజు, హర...ష్టాం - హర = ఈశ్వరునియొక్క - జటా = జడలనుండి - భ్రిష్టాం = జాఱఁబడిన, పూర్వ...నీం - పూర్వసాగర = తూర్పుసముద్రమునకు - గామినీం = పోవుచున్న, గఙ్గాం = గంగానదిని, కర్షన్ = వెంటఁగొనివచ్చుచున్న, భగీరథ ఇవ = భగీరథునివలె, బభౌ = ప్రకాశించెను.

తా.—రఘుమహారాజు విస్తీర్ణమయిన దండును తనవెంట తూర్పుసముద్రము వైపు నడపుకొనిపోవుట - పూర్వము భగీరథుఁడు శివునిజడలనుండి జాఱిపడిన గంగను తన వెంట తూర్పుసముద్రమువైపు నడపుకొనిపోవుటవలె - నుండెను.—దండు అతివిస్తీర్ణముగాను అడ్డులనన్నింటిని త్రోసికొని వర్ధిల్లుచును బోయెను అని భా.

వ్యా.—స ఇతి.—మహతీం సేనాం పూర్వసాగరగామినీం, కర్షన్ ఆకర్షన్, స రఘుః, హరస్య జటాభ్యో భ్రిష్టాం గఙ్గాం కర్షన్ - సాఽపి పూర్వసాగరగామినీ, భగీరథ ఇవ, బభౌ; భగీరథో నామ కశ్చిత్కపిలదగ్ధానాం సాగరాణాం నప్తా - తత్పావనాయ హరకిరీటా ద్గఙ్గాయాః ప్రవర్తయితా రాజా - యత్సంబన్ధా ద్గఙ్గా భాగీరథీతి గీయతే.

త్యాజితైః ఫల ముత్ఖాతై ర్భగ్నైశ్చ బహుధా నృపైః
తస్యాసీ దుల్బణో మార్గః పాదపై రివ దన్తినః. 33

టీక.—ఫలం = లాభమును, త్యాజితైః = విడిపింపఁబడినవారును, ఉత్ఖాతైః = అధికారమునుండి పెకలించివైవఁబడినవారును, బహుధా = పెక్కురీతుల, భగ్నైశ్చ = ఓడఁగొట్టఁబడినవారును, (అయిన), నృపైః = రాజులచేత,—ఫలం = కాపును, త్యాజితైః = వదలింపఁబడినవియు, ఉత్ఖాతైః = పెల్లగింపఁబడినవియు, బహుధా = పెక్కువిధముల, భగ్నైశ్చ = విఱువఁబడినవియును, (అయిన), పాదపైః = చెట్లచేత, దన్తినః ఇవ = ఏనుఁగుదియుంబోలె,—తస్య = ఆరఘుమహారాజుయొక్క, మార్గః = దారి, ఉల్బణః = తెల్లము, ఆసీత్ = అయెను.

తా.—ఏవిధముగా ఏనుఁగు తనదారిలో కొన్నిచెట్లను కాయలు రాల్చియు కొన్నిటిని పెల్లగించియు, కొన్నిటిని పలువగల విఱిచియుం, బోవుచూ, ఆవిధముగానే రఘుమహారాజు తనదారిలో కొందఱు రాజులవలన వారు కూడఁబెట్టుకొన్న లాభములను గొనియు, కొందఱను రాజ్యమునుండి తొలఁగించియు, కొందఱను నానావిధముల ఓడఁగొట్టి కూల్చియుం, బోయెను. ఆచెట్లయవస్థచేత ఏనుఁగు పోయినదారి ఎట్లు తెల్లమగునో అట్లే ఆరాజుల యవస్థచేత రఘుమహారాజు పోయినదారియు తెల్లమాయెను.

వ్యా.—త్యాజితైరితి.—ఫలం లాభం - వృక్షపక్షే ప్రసవం చ, త్యాజితైః

* త్యజే ర్ణిజన్తా ద్ద్వికర్మకా దప్రధానే కర్మణి క్తః, ఉత్ఖాతైః స్వపదా చ్చాలితైః -

అన్యత్రోత్పాటితైః, బహుధా, భగ్నైః రణే జితైః - అన్యత్ర భిన్నైః, నృపైః, పాదపైః, దన్తినో గజ స్యేవ, తస్య రఘోః, మార్గః, ఉల్బణః ప్రకాశః - ఆసీత్ * 'ప్రకాశం ప్రకటం స్పష్టం విశదం స్ఫుట ముల్బణ మి' తి యాదవః.

పౌరస్త్యా నేవ మాక్రామం స్తాం స్తాన్ జనపదాన్ జయీ
ప్రాప తాలీవనశ్యామ ముపకణ్ఠం మహోదధేః. 34

టీక.—జయీ = జయశీలుఁడు (రఘుమహారాజు), ఏవం = ఈప్రకారముగా, పౌరస్త్యాన్ = తూర్పుననున్న, తాం స్తాన్ జనపదాన్ = ఆ యా దేశములను, ఆక్రామన్ = ఆక్రమించుచు, తాలీ...మం - తాలీ = తాటిచెట్లులయొక్క - వన = అడవులచేత - శ్యామం=నల్లనయిన, మహోదధేః = మహాసముద్రముయొక్క, ఉపకణ్ఠం= సమీపమును, ప్రాప = పొందెను.

తా.—ఈప్రకారము తూరుపునాఁడుల నెల్ల జయించి జయశీలుఁడైన యారాజు తాటియడవులచేత కార్కొనియున్న మహాసముద్రతీరమునకు పోయెను.

వ్యా.—పౌరస్త్యా నితి.—జయీ జయశీలః * 'జి దృ క్షి' త్యాదినా ఇని ప్రత్యయః, స రఘుః, ఏవం, పురో భవాన్ పౌరస్త్యాన్ ప్రాచ్యాన్ * 'దక్షిణా పశ్చా త్పురస స్త్యక్' ఇతి త్యక్ప్రత్యయః, తాం స్తాన్ సర్వా నిత్యర్థః * వీప్సాయాం ద్విరుక్తిః, జనపదాన్ దేశాన్, ఆక్రామన్, తాలీవనైః శ్యామం, మహోదధేః, ఉపకణ్ఠం అన్తికం, ప్రాప.

అనమ్రాణాం సముద్ధర్తు స్తస్మాత్ సిన్ధురయా దివ
ఆత్మా సంరక్షితః సుహ్మై ర్వృత్తి మాశ్రిత్య వైతసీమ్. 35

టీక.—అనమ్రాణాం = వంగనివారిని, సముద్ధర్తుః = పెకలించువాఁడయిన, తస్మాత్ = ఆరఘుమహారాజువలననుండి, సి...వ - సిన్ధు = ఏటియొక్క - రయాదివ = వేగమువలననుండియుంబోలె, సుహ్మైః = సుహ్మదేశపురాజులచేత, వైతసీం= నీటిప్రబ్బలిదైన, వృత్తిమ్ = వ్యాపారమును, ఆశ్రిత్య = అవలంబించుటచేత, ఆత్మా = శరీరము, సంరక్షితః = కాపాడుకొనఁబడెను.

తా.—ఆరాజు వంగనివారిని పెకలించి వైచుచు వచ్చుచుండఁగా సుహ్మదేశస్థులు అతనిని ప్రణమిల్లి తమ్ముం గాపాడుకొనిరి. ఇది, వంగనిచెట్లు ఏటివడిచేత పెల్లగిల్లి పోవుచుండఁగా నీటిప్రబ్బలిచెట్టు వంగినదై నిరపాయముగా ఉండుటవలె ఉండెను.

వ్యా.—అనమ్రాణా మితి.—అనమ్రాణా మితి * కర్మణి షష్ఠీ, సముద్ధర్తుః ఉన్మూలయితుః, తస్మా ద్రఘోః సకాశాత్ * 'భీత్రార్థానాం భయహేతు' రిత్యపా

దాసా త్వవిచ్ఛిన్నా, స్వధురయా స్వదీవేగా దివ, సుహ్మా స్సుహ్మదేశీయై రాజభిః * సుహ్మ దయ శ్శబ్దాః జనపదవాచకాః క్షత్రియా నాచక్షతే, వైతసీం వేతససంబన్ధినీం వృత్తిం ప్రణతత్వ మిత్యర్థః, ఆశ్రిత్య, ఆత్మా సంరక్షితః; అత్ర కౌటిల్యః * 'బలీయసాఽభి యుక్తో దుర్బల స్సర్వ త్రానుప్రణతో వైతసం ధర్మ మాతిష్ఠే ది'తి.

వఙ్గా నుత్ఖాయ తరసా నేతా నౌసాధనోద్యతాన్
నిచఖాన జయ స్తమ్భాన్ గఙ్గా స్రోతోఽన్తరేషు సః. 36

టీక.— నేతా = (ఆ) రాజు, నౌ...తాన్ - నౌ = ఓడలనెడు - సాధన = సహాయములచేత - ఉద్యతాన్ = సమకట్టిన, వఙ్గాన్ = వంగదేశ రాజులను, తరసా = బలము చేత, ఉత్ఖాయ = వెలార్చి, గఙ్గా..షు — గఙ్గా = మిన్నేటియొక్క - స్రోతః = ప్రవాహములయొక్క - అన్తరేషు = నడిమితావులయందు, జయస్తమ్భాన్ - జయ = గెలుపుం దెలుపున వయిన - స్తమ్భాన్ = కంబములను, నిచఖాన = నాటెను.

తా.— అట రఘుమహారాజు వంగదేశపురాజులు ఓడ లెక్కి వచ్చి ఎదిరింపఁగా వారిని బలిమిమెయి నోడఁగొట్టి, గంగలోని లంకలలో తన జయస్తంభములను నాటెను.

వ్యా.— వఙ్గా నితి.— నేతా నాయకః, సః రఘుః, నౌభిః సాధనైః - ఉద్యతాన్ సన్నద్ధాన్, వఙ్గాన్ రాజ్ఞః, తరసా బలేన * 'తరసీ బలరంహసీ' ఇతి యాదవః, ఉత్ఖాయ ఉన్మూల్య, గఙ్గాయాః - స్రోతసాం ప్రవాహాణామ్ - అన్తరేషు, జయ స్తమ్భాన్, నిచఖాన స్థాపితవా నిత్యర్థః.

ఆపాదపద్మప్రణతాః కలమా ఇవ తే రఘుం
ఫలైః సంవర్ధయామాసు రుత్ఖాతప్రతిరోపితాః. 37

టీక.— ఆ...తాః — ఆ పాద పద్మ = పాద కమల పర్యంతమును - ప్రణతాః = మ్రొక్కినారు గనుక నే, ఉత్ఖా...తాః - ఉత్ఖాత = పూర్వము రాజ్యాధికారమునుండి తొలఁగింపఁబడియు - ప్రతిరోపితాః = పిమ్మట మరల ప్రతిష్ఠింపఁబడినవారయిన, తే = ఆవంగరాజులు, ఆ...తాః — ఆపాదపద్మ = పాదపద్మపర్యంతమును, ప్రణతాః = వంగినవై, ఉత్ఖా...తాః — ఉత్ఖాత = పూర్వము పెల్లగింపఁబడి - ప్రతిరోపితాః = తర్వాత నాటఁబడిన, కలమా ఇవ = వరిపైరులవలె, రఘుం = రఘుమహారాజును, ఫలైః = ధనములచేతను - ధాన్యములచేతను, సంవర్ధయామాసుః = పెంపొందించిరి.

తా.— అంతట వంగరాజులు రఘుమహారాజునకు అతనిపాదపద్మములు తమశిరమునకు సోఁకునట్లుగా మ్రొక్కిరి. అతఁడు తొలుత వారిని రాజ్యమునుండి తొలఁగించినవాఁ డ

యయ్యెను. అనఁ బ్రణతులై మన్నించి మరల రాజ్యమున నెలకొల్పెను. వారును ఆతనికు ధనము లర్పించి పెంపు గావించిరి. ఇది యెట్లుండె ననఁగా - వరిపైరును పెకలించి యూడ్చిన యెడల(అనఁగా మరల నాటినయెడల), అది (ఎదిగి) ఒడయని పాదపద్మముల మూలము వఱకువంగి వరి యొసంగి యెట్లు పెంపొందించునో - అట్లు ఉండెను.

వ్యా.—ఆపాదేతి - ఆపాదపద్మమ్ అఙ్ఘ్రిపద్మపర్యన్తం - ప్రణతాః, అత ఏవ, ఉత్ఖాతాః పూర్వముద్ధృతా అపి-ప్రతిరోపితాః పశ్చాత్ స్థాపితాః, తే వఙ్గాః, కలమాః శాలివిశేషా ఇవ * 'శాలయః కలమాద్యాశ్చ షష్టికాద్యాశ్చ పుంస్యమీ' ఇత్యమరః, తే చ ఆపాదపద్మం మూలపద్మపర్యన్తం ప్రణతాః * 'పాదో బుధ్నే తురీయాంశే' ఇతి విశ్వః - ఉత్ఖాతప్రతిరోపితాశ్చ, రఘుం, ఫలైః ధనైః - అన్యత్ర సస్యైః, సంవర్ధయామాసుః * 'ఫలం ఫలే ధనే బీజే నిష్పత్తౌ భోగలాభయోః । సస్యే' ఇతి కేశవః.

స తీర్త్వా కపిశాం సైన్యైర్బద్ధద్విరదసేతుభిః
ఉత్కలైర్దర్శితపథః కళిఙ్గాభిముఖో యయౌ. 38

టీక.—సః = ఆరఘుమహారాజు, బద్ధ...భిః—బద్ధ = కట్టఁబడిన - ద్విరద = ఏనుఁగులనెడు - సేతుభిః = అనకట్టగల, సైన్యైః = సైనికులతో, కపిశాం = కపిశానదిని, తీర్త్వా = దాఁటి, ఉత్కలైః = ఓఢ్రరాజులచేత, దర్శి...సన్—దర్శిత = చూపఁబడిన - పథః సన్ = దారికలవాఁడై, కళి...ఖః—కళిఙ్గ = కళిఙ్గదేశమునకు, అభిముఖః = ఎదురై, యయౌ = తరలెను.

తా.—ఆరఘుమహారాజు ఏనుఁగులను వంతెనగా నిలిపి దానిమీఁదుగా దండుతో కపిశానదిని దాఁటినవాఁడై, ఉత్కలరాజులు చూపించిన దారినిబట్టి కళింగదేశమునకు పోయెను.

వ్యా.—స ఇతి.—స రఘుః, బద్ధాః ద్విరదా ఏవ సేతవో యైస్తైస్సైన్యైః, కపిశాం నామ నదీం - కపిలామితి కేచిత్పఠన్తి - తాం, తీర్త్వా, ఉత్కలైః రాజభిః, దర్శితపథః సందర్శితమార్గః సన్, కళిఙ్గాభిముఖః కళిఙ్గదేశాభిముఖః, యయౌ.

స ప్రతాపం మహేన్ద్రస్య మూర్ధ్ని తీక్ష్ణం న్యవేశయత్
అఙ్కుశం ద్విరదస్యేవ యన్తా గమ్భీరవేదినః. 39

టీక.—సః = ఆరఘుమహారాజు, మహేన్ద్రస్య = మహేంద్రపర్వతముయొక్క, మూర్ధ్ని = శిఖరమునందు, తీక్ష్ణం = ఓర్వఁగూడని, ప్రతాపం = పరాక్రమమును, యన్తా = మావటీఁడు, గమ్భీరవేదినః = గంభీరవేదిఅనెడి, ద్విరదస్య = ఏనుఁగు

యొక్క, మూర్ధ్ని = శిరమునందు, తీక్ష్ణం = వాఁడియయిన, అంకుశ మివ = అంకుశమునుంబోలె, న్యవేశయత్ = ఉంచెను.

తా.—గంభీరవేది యనఁగా తోలు చీలినను రక్తము కాఱినను మాంసము ఊడినను మదాతిశేకముచేత ఎఱుంగక యుండునట్టియేనుఁగు. అట్టియేనుఁగుశిరమున మావటీఁడు అంకుశమును వైచుప్రకారము రఘుమహారాజు మహేంద్రపర్వతముయొక్క శిఖరమందు తనప్రతాపమును నిలిపెను.

వ్యా.—స ఇతి.—స రఘుః, మహేన్ద్రస్య కులపర్వతవిశేషస్య - సప్త కులపర్వతాః -

'మహేన్ద్రో మలయః సహ్యః శుక్తిమా నృక్షపర్వతః
విన్ధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః.'

ఇతి విష్ణుపురాణవచనాత్, మూర్ధ్ని, తీక్ష్ణం దుస్సహం, ప్రతాపం, యన్తా సారథిః *'నియన్తా ప్రాజితా యన్తా సూతః క్షత్తా చ సారథి రి' త్యమరః, గమ్భీరవేదినః గజవిశేషస్య, మూర్ధ్ని, తీక్ష్ణం నిశితమ్, అఙ్కుశ మివ, న్యవేశయత్ నిక్షిప్తవాన్ -

'త్వగ్భేదా చ్ఛోణితస్రావా న్మాంసస్య చ్యవనా దపి
ఆత్మానం యో న జానాతి స స్యా ద్గమ్భీరవేదికః.' ఇతి రాజపుత్రీయే -
'చిరకాలేన యో వేత్తి శిక్షాం పరిచితా మపి
గమ్భీరవేదీ విజ్ఞేయః స గజో గజవేదిభిః.' ఇతి మృగచర్యే.

ప్రతిజగ్రాహ కాలిఙ్గ స్తమస్త్రై ర్గజసాధనః
పక్షచ్ఛేదోద్యతం శక్రం శిలావర్షీవ పర్వతః. 40

టీక.—గజసాధనః - గజ = ఏనుఁగులే - సాధనః = సేనాంగముగాఁగలిగిన, కాలిఙ్గః = కళింగరాజు, అస్త్రైః = ఆయుధములతో, తం = ఆరఘుమహారాజును, పక్ష...తం - పక్ష = ఱెక్కలయొక్క - ఛేద = నఱుకుటయందు - ఉద్యతం = ఉద్యుక్తుఁడయిన, శక్రం = ఇంద్రుని, శిలావర్షీ - శిలా = రాలను - వర్షీ = కురిసెడు, పర్వత ఇవ = కొండవలె, ప్రతిజగ్రాహ = ఎదిరించెను.

తా.—కళింగరాజునకు ఏనుఁగులదండు అధికము. అట్టి యుపకరణములుగల యాతఁడు ఱెక్కలు నఱుకవచ్చిన యింద్రుని రాలవానతో కొండ యెదిరించినట్లు ఆరఘుమహారాజును ఆయుధప్రయోగముతో ఎదిరించెను.

వ్యా.—ప్రతిజగ్రాహేతి.—గజసాధనః, కాలిఙ్గః కలిఙ్గానాం రాజా *'ద్వ్యఞ్ మగధకలిఙ్గసూరమసా దణ్' ఇత్యణ్ప్రత్యయః, అస్త్రై రాయుధైః, తం రఘుం, పక్షాణాం-

ఘటే ఘటనే - ఉద్యతమ్ ఉద్యుక్తం, శక్రం, శిలాపక్షే పర్వతా ఇవ, ప్రతిజగ్రాహ అభియుక్తవాన్.

ద్విషాం విషహ్య కాకుత్స్థ స్తత్ర నారాచదుర్దినం
సన్మఙ్గళస్నాత ఇవ ప్రతిపేదే జయశ్రియమ్. 41

టీక.—కాకుత్స్థః = రఘుమహారాజు, తత్ర = ఆమహేంద్రపర్వతమునందు, ద్విషాం = శత్రువులయొక్క, నారాచదుర్దినం - నారాచ = బాణవిశేషములయొక్క - దుర్దినం = వర్షమును, విషహ్య = ఓర్చి, స...వ - సత్ = యథాశాస్త్రముగా - మఙ్గళ = శుభముకొఱకు - స్నాతఇవ = అభిషేకింపఁబడినవాఁడువోలె, జయశ్రియం = జయలక్ష్మిని, ప్రతిపేదే = పొందెను.

తా.—అప్పుడు రఘుమహారాజు శత్రువుల నారసములవర్షమును ఓర్చినవాఁడై మంగళార్థము అభిషేకింపఁబడినవాఁడువోలె గెలుపుసిరిని గైకొనెను.—ఆబాణవర్షమును ఓర్చుట అతనికి మంగళాభిషేకమువలె లీలగాను ఉత్సవముగాను ఉండె ననియు, పెండ్లికొమారుఁడు మంగళాభిషేకము పొంది కన్నియను పడయునట్లు ఆయన యాబాణవర్షము నోర్చి జయలక్ష్మిం బడసె ననియు, భా.

వ్యా. ద్విషా మితి.—కాకుత్స్థో - రఘుః, తత్ర మహేన్ద్రాద్రౌ, ద్విషాం, నారాచదుర్దినం - నారాచానాం బాణవిశేషాణాం - దుర్దినం లక్షణయా వర్షముచ్యతే * 'మేఘచ్ఛన్నేఽహ్ని దుర్దిన మి' త్యమరః, విషహ్య సహిత్వా, సద్యథాశాస్త్రం - మఙ్గళస్నాత ఇవ విజయమఙ్గళార్థం మభిషిక్త ఇవ, జయశ్రియం, ప్రతిపేదే, * 'యత్తు సర్వౌషధిస్నానం తన్మఙ్గళ ముదీరిత మి'తి యాదవః.

తామ్బూలీనాం దళై స్తత్ర రచితాపానభూమయః
నారికేళాసవం యోధాః శాత్రవం చ పపు ర్యశః. 42

టీక.—తత్ర = ఆమహేంద్రపర్వతమందు, యోధాః = జోదులు, రచి...యః సన్తః - రచిత=నిర్మింపఁబడిన - ఆపానభూమయః సన్తః = పానయోగ్యప్రదేశములు గలవారై, నారికేళాసవం = టెంకాయకల్లును, తామ్బూలీనాం = తములపుఁదీఁగలయొక్క - దళైః = ఆకులతో, శాత్రవం = శత్రువులదైన, యశోచ = కీర్తినింబోలె, పపుః = త్రాగిరి.

తా.—అప్పుడు రఘుమహారాజుయొక్క జోదులు పానగోష్ఠికి తగినట్లు తావులు చక్కఁజేసికొని తములపాకుదొన్నెలతో శత్రువులయశస్సునో యనునట్లు టెంకాయ

కల్లును త్రాగిరి.—కల్లు యశస్సువలె తెలుపనియు, ఈ యుపజయముచే ఆశత్రువుల కీర్తి పోయె ననియు భా.

వ్యా.—తాంబూలీనా మితి.—తత్ర మహేన్ద్రాద్రౌ * యుధ్యన్త ఇతి యోధాః పచాద్యచ్, రచితాః కల్పితాః - ఆపానభూమయః పానయోగ్యప్రదేశాః - యైస్తే తథోక్తాః సన్తః *'ఆపానం పానగోష్ఠికే' త్యమరః, నారికేళాసవం నారికేళమద్యం, తాంబూలీనాం నాగవల్లీనాం, దళైః పత్త్రైః, పపుః; కిమివ - శాత్రవం శత్రుసంబన్ధి, యశో వ యశ ఇవ - వకార ఇవార్థే * 'ఇవార్థే వశబ్దో వాశబ్దో వా బోధ్య' ఇతి వచనాత్; తత్ర యథేష్టం విజహ్రురి త్యర్థః.

గృహీతప్రతిముక్తస్య స ధర్మవిజయీ నృపః
శ్రియం మహేన్ద్రనాథస్య జహార న తు మేదినీమ్. 43

టీక.—ధర్మవిజయీ - ధర్మ = ధర్మార్థముగ - విజయీ = జయశీలుఁడయిన, స నృపః = ఆరఘుమహారాజు, గృహీ...స్య - గృహీత = పట్టఁబడి - ప్రతిముక్తస్య = విడువఁబడిన, మహేన్ద్రనాథస్య = కళింగరాజుయొక్క, శ్రియం = సిరిని, జహార = కైకొనెను, మేదినీం తు = పుడమినో, న జహార = కొనఁడాయెను.

తా.—ధర్మముకొఱకే జయించువాఁడు గావున రఘుమహారాజు కళింగరాజును పట్టియు మరల విడిచిపెట్టి ధర్మములు సేయుటకై యతనిసిరిని మాత్రము కైకొని అతని భూమిని అతనికే ఇచ్చివైచెను.

వ్యా.—గృహీ తేతి.—ధర్మవిజయీ ధర్మార్థం జయశీలః, స నృపో రఘుః, గృహీతశ్చాసౌ ప్రతిముక్తశ్చ తస్య, మహేన్ద్రనాథస్య కాళిఙ్గస్య, శ్రియం జహార - ధర్మార్థ మితి భావః, మేదినీం తు న జహార - శరణాగతవాత్సల్యా దితి భావః.

తతో వేలాతటేనైవ ఫలవత్పూగమాలినా
అగస్త్యచరితా మాశా మనాశాస్యజయో యయౌ. 44

టీక.—తతః = తూర్పును గెలిచినతర్వాత, సః = ఆరఘుమహారాజు, ఫల...నా - ఫలవత్ = కాయలుగల - పూగ = పోఁకమ్రాఁకులయొక్క - మాలినా = వరుస గలిగిన, వేలా...వ - వేలా = కడలియొరయొక్క - తటేనైవ = గట్టుననే, అగ...తాం- అగస్త్య = అగస్త్యులవారిచేత - చరితామ్ = ఆశ్రయింపఁబడిన, ఆశాం = (దక్షిణ) దిక్కునకు, అనా...జయః - అనాశాస్య = కోరనక్కఱలేని - జయః సః = గెలుపుగలవాఁడై, యయౌ = పోయెను.

తా.—ఆరఘుమహారాజు తూరుపుదిక్కును జయించినతర్వాత రఘుమహారాజా కాచిన పోకతోఁటలచే శోభిల్లుచున్న సముద్రతీరము వెంబడినే అప్రయత్నముగా జయము లందుచు అగస్త్యునివారికి తావల మయిన దక్షిణదిక్కునకు ఏఁగెను.

వ్యా.—తత ఇతి.—తతః ప్రాచీవిజయానన్తరం, స రఘుః, ఫలవత్పూగమాలినా ఫలితక్రముకశ్రేణీయుతా * 'వ్రీహ్యాదిభ్యశ్చ' ఇతి నిప్రత్యయః, వేలాయాః సముద్రకూలస్య - తటే నైవ ఉపాన్తే నైవ, అగస్త్యచరితామ్ అగాం దక్షిణాం దిశమ్, అనాశాస్య జయః అయత్నసిద్ధత్వా దప్రార్థనీయజయః సన్, యయౌ.

'అగస్త్యో దక్షిణా మాశా మాశ్రిత్య నభసి స్థితః
వరుణ స్యాత్మజో యోగీ విన్ధ్య వాతాపిమర్దనః.' ఇతి బ్రహ్మాణ్డపురాణే.

స సైన్యపరిభోగేన గజదానసుగన్ధినా
కావేరీం సరితాం పత్యుః శఙ్కనీయా మి వాకరోత్. 45

టీక.—సః = ఆరఘుమహారాజు, గజ...నా—గజ = ఏనుఁగులయొక్క - దాన = మదజలముచేత - సుగన్ధినా = తావికలదైన, సైన్యపరిభోగేన - సైన్య = సైనికులయొక్క - పరిభోగేన = అనుభవించుటచేత, కావేరీం = కావేరీనదిని, సరితాం పత్యుః = నదులభర్తకు (సముద్రునికి), శఙ్కనీయా మివ = నమ్మఁదగనిదానినిబోలె, అకరోత్ = చేసెను.

తా.—రఘుమహారాజుయొక్క సైనికులును ఏనుఁగులును కావేరియందు జలవిహారము సల్పినందున వారియంగరాగములును వాని మదజలములును కావేరియందు అంటియుండుటంబట్టి, ఆ సంభోగచిహ్నములవలన నదీభర్తయయిన సముద్రునికి తనభార్యయయిన కావేరిమీఁద సందేహము కలుగునో యనునట్లాయెను.

వ్యా.—స ఇతి.—స రఘుః, గజానాం - దానేన మదేన - సుగన్ధినా సురభిగన్ధినా * 'గన్ధస్యే' త్యాదినా ఇకారాదేశః సమాసాన్తః - య ద్యపి గన్ధస్యే త్యేత దేకాన్తగ్రహణం కర్తవ్య మితి నైసర్గికగన్ధవివక్షాయా మేవ ఇకారాదేశః - తథాఽపి నిరఙ్కుశాః కవయః - తథాచ మాఘకావ్యే -

'వపు రయఃకృదగుచ్ఛ సుగన్ధయ స్సతతగా స్తతగానగిరోఽళిభి రి'తి - నైషధే చ -
'అపాం హి తృప్తాయ నవారిధారా స్వాదుః సుగన్ధిః స్వదతే తుషా రే'తి -
'నకర్మధారయా న్మత్వర్థీయ' ఇతి నిషేధా దినిప్రత్యయా న్తపక్షేఽపి జఘన్య ఏవ, సేనాయాం సమవేతాః జనాః సైన్యాః * సేనాయాం సమవేతా యే సైన్యా స్తే సైనికాశ్చ తే' ఇత్యమరః * 'సేనాయా వా' ఇతి ణ్యః - తేషాం - పరిభోగేన ఉపభోగేన, కావే

రీం జాతు సరితం, సరితాం పత్యుః సముద్రస్య, శబ్దనీయా తుదిశ్వసనీయా పిత, అతరోత్ ; సంభోగలిఙ్గదర్శనా ద్భర్తు రవిశ్వాసో భవ తీతి భావః.

బలై రధ్యుషితా స్తస్య విజిగీషో ర్గతాధ్వనః
మరీచోద్భ్రాన్తహారీతా మలయాద్రే రుపత్యకాః. 46

టీక.—విజిగీషోః = గెలువఁగోరినవాఁడైన, గతాధ్వనః - గత = కడచిన - అధ్వనః = దారికలిగిన, తస్య = అరఘుమహారాజుయొక్క, బలైః = సైన్యములచేత, మరీచోద్భ్రాన్తహారీతాః - మరీచ = మిరియాలచెట్లయందు - ఉద్భ్రాన్త = ఎగురుచుండు - హారీతాః = పచ్చపిట్టలుకలవైన, మలయాద్రేః = మలయపర్వతముయొక్క, ఉపత్యకాః = సమీపప్రదేశములు, అధ్యుషితాః = అధిష్ఠింపఁబడినవి.

తా.—అనంతరము రఘుమహారాజుయొక్క దండులు మఱియుం గొంతదూర మరిగి అచట మార్గాయాసము తీఱునట్లు మలయపర్వతముచెంత పచ్చపిట్ట లెగయుచున్న మిరియాలచెట్లుగల ప్రదేశములయందు విడిసినవి.

వ్యా.—బలై రితి.—విజిగీషోః విజేతు మిచ్ఛోః, గతాధ్వన, స్తస్య రఘో, ర్బలైః సైన్యైః * 'బలం శక్తౌ బలే సైన్య' ఇతియాదవః, మరీచేషు మరీచవనేషు-ఉద్భ్రాన్తాః సంభ్రాన్తాః-హారీతాః పక్షివిశేషాః- యాసు తాః * 'తేషాం విశేషా హారీతో మద్గుః కారణ్డవః ప్లవ' ఇ త్యమరః, మలయాద్రే, రుపత్యకాః ఆసన్నభూమయః * 'ఉపత్యకాఽద్రే రాసన్నా భూమి రూర్ధ్వ మధిత్యకే' త్యమరః * 'ఉపాధిభ్యాం త్యక న్నాసన్నారూఢయో రి' తి త్యకప్రత్యయః - అధ్యుషితాః - ఉపత్యకాసు ఉషిత మి త్యర్థః * 'ఉపాన్వధ్యాఙ్వస' ఇతి కర్మత్వమ్.

ససఞ్జు రశ్వక్షుణ్ణానా మేలానా ముత్పతిష్ణవః
తుల్యగన్ధిషు మత్తేభకటేషు ఫలరేణవః. 47

టీక.—అశ్వక్షుణ్ణానాం - అశ్వ = గుఱ్ఱములచేత - క్షుణ్ణానాం = త్రొక్కఁబడిన, ఏలానాం = ఏలకితీఁగలయొక్క, ఉత్పతిష్ణవః = ఎగిరెడుస్వభావముకలవయిన, ఫలరేణవః - ఫల = కాయలయొక్క - రేణవః=పరాగములు, తుల్యగన్ధిషు - తుల్య= సమానమయిన - గన్ధిషు = వాసికలవైన, మత్తే...షు—మత్తేభ = మదపుటేనుఁగుల యొక్క - కటేషు = గండస్థలములయందు, ససఞ్జుః = తగులుకొన్నవి.

తా.—గుఱ్ఱముల త్రొక్కుడుచేత నలిగిన యేలకికాయలపొడుములు ఎగసి అట్టి పరిమళమే కలవైన మదపుటేనుఁగులగండస్థలములకు అంటుకొన్నవి.

వ్యా.—సపఙ్క్తి ఇతి.—అశ్వైః తుఙ్గానామ్ అశ్వఖురచూర్ణీకృతానా మిత్యర్థః, ఏలానామ్ ఏలాలతానామ్, ఉత్పతిష్ణవః ఉత్పతనశీలాః * 'అలంకృ ఞ్' ఇత్యాదినా ఇష్ణుచ్ప్రత్యయః, ఫలరేణవః ఫలరజాంసి, తుల్యగన్ధిషు సమానగన్ధిషు * తుల్యార్థనీతివత్ ఇన్నన్త బహువ్రీహిః, మత్తేభానాం - కటేషు గణ్డేషు, ససఞ్జుః సంసక్తాః * 'గజగణ్డకటౌ కటా వి' త్యమరః

భోగివేష్టనమార్గేషు చన్దనానాం సమర్పితం
న్యాస్రసత్ కరిణాం గ్రైవం త్రిపదీచ్ఛేదినా మపి. 48

టీక:—చన్దనానాం=గందపుమ్రాఁకులయొక్క, భోగి...షు—భోగి=పాములయొక్క - వేష్టన = చుట్టుకొనుటవలననైన - మార్గేషు = నడుదలయందు, సమర్పితం = తగిలింపఁబడినద్ది, త్రిపదీ...మపి—త్రిపదీ = కాలిగొలుసులను - ఛేదినా మపి = త్రెంపునవియైనను, కరిణాం=ఏనుఁగులయొక్క, గ్రైవం = మెడకట్టు, న్యాస్రసత్ = జాఱదాయెను.

తా.—గందపుమ్రాఁకులకు పాములు చుట్టుకొనుట చేతనయిన నడుదలలో మదపుటేనుఁగులను మెడసరి పెణలతో కట్టి వైవఁగా, ఆకట్టు, కాలిగొలుసులను సైతము త్రెంపుకొనున వైన యా యేనుఁగుల యీడ్పులకు సయితము, సడల దాయెను.

వ్యా.—భోగీతి.—చన్దనానాం చన్దనద్రుమాణాం భోగివేష్టనమార్గేషు సర్పవేష్టననిమ్నేషు, సమర్పితం సజ్జితం, త్రిపదీచ్ఛేదినా మపి పాదశృఙ్ఖలచ్ఛేదకానా మపి *'త్రిపదీ పాదబన్ధన మితి' యాదవః, కరిణాం గజానాం, గ్రీవాసు భవం గ్రైవం కణ్ఠబన్ధనం * 'గ్రీవాభ్యోఽణ్చే'త్యణ్ప్రత్యయః, న్యాస్రసత్ న స్రస్త మభూత్ * 'ద్యుద్భ్యో లుఙీ' తి పరస్మైపదం * పుషాదిత్వా దఙాదేశః * 'అనిదితా మి'తి నకారలోపః.

దిశి మన్దాయతే తేజో దక్షిణస్యాం రవే రపి,
తస్యా మేవ రఘోః పాణ్డ్యాః ప్రతాపం న విషేహిరే. 49

టీక.— దక్షిణస్యాం దిశి = దక్షిణదిక్కునందు, రవే రపి = సూర్యునియొక్కయు, తేజః = తేజస్సు, మన్దాయతే = తగ్గుచున్నది. తస్యా మేవ (దిశి) = ఆ (దక్షిణ) దిక్కునందే, పాణ్డ్యాః = పాండుదేశరాజులు, రఘోః=రఘుమహారాజుయొక్క, ప్రతాపం = పరాక్రమమును, న విషేహిరే = ఓర్వలేరైరి.

తా.—సూర్యుఁడు దక్షిణాయనమున మందతేజుఁడగును. దానిని బట్టి కవి యిట్లు వర్ణించుచున్నాఁడు.— దక్షిణ దిక్కునందు సూర్యుఁడు కూడ పాండ్యరాజులకు వెఱచి

నిండుతేజము చూపలేక మందతేజము దాల్చును. అట్టి శూరులైన యాపాండ్యులు సయితము రఘుమహారాజుయొక్క తేజమును ఓర్వలేరయిరి.

వ్యా.—దిశీతి.—దక్షిణస్యాం దిశి, రవే రపి తేజః మన్దాయతే మన్దం భవతి * లోహితాదిత్వాత్ క్యష్ప్రత్యయః*'వా క్యష' ఇత్యాత్మనేపదం-దక్షిణాయనే అర్కతేజో మాన్ద్యా దితి భావః, తస్యా మేవ దిశి పాణ్డ్యాః పాణ్డూనాం జనపదానాం రాజానః*'పాణ్డో ర్డ్యణ్ వక్తవ్య' ఇతి కృతే తస్య బహుత్వే లుకి పాణ్డవ ఇతి స్యాత్-అతః ప్రకృతే పాణ్డుషు సాధవః పాణ్డ్యాః*'తత్రసాధు రి'తి యత్ప్రత్యయః, రఘోః ప్రతాపం, న విషేహిరే న సోఢవన్తః; సూర్యవిజయినోఽపి విజితవా నితి నాయకస్య మహానుత్కర్షో గమ్యతే.

తామ్రపర్ణీసమేతస్య ముక్తాసారం మహోదధేః
తే నిపత్య దదుస్తస్మై యశః స్వమివ సంచితమ్. 50

టీ.—తే = ఆపాండ్యరాజులు, తా...స్య-తామ్రపర్ణీ = తామ్రపర్ణీనదితో-సమేతస్య=కూడియున్న, మహోదధేః = మహాసముద్రముయొక్క, సంచితం = కూడఁబెట్టఁబడిన, ముక్తాసారం=ముత్తికశ్రేష్ఠమును, స్వం=తమదైన, సంచితం=కూడఁబెట్టఁబడిన, యశ ఇవ=కీర్తినింబోలె, తస్మై = ఆరఘుమహారాజునకు, నిపత్య=మ్రొక్కి, దదుః = ఇచ్చిరి.

తా.— పాండ్యరాజులు రఘుమహారాజునకు శరణాగతులై, తాము చిరకాలము నుండి తామ్రపర్ణీసాగరసంగమమున సంపాదించి కూడఁబెట్టుకొనియున్న మేలిముత్తెముల రాశిని తమ చిరసంచితయశమునుంబోలె ఆయనకు సమర్పించిరి.

వ్యా.—తామ్రపర్ణీతి.—పాణ్డ్యాః, తామ్రపర్ణ్యా నద్యా-సమేతస్య సంగతస్య, మహోదధే ర్దక్షిణసముద్రస్య సంబన్ధి, సంచితం, ముక్తాసారం మౌక్తికవరం *'సారో బలే స్థిరాంశే చ న్యాయ్యే క్లీబం వరే త్రిషు' ఇత్యమరః, స్వం స్వకీయం సంచితం యశ ఇవ, తస్మై రఘవే, నిపత్య ప్రణిపత్య, దదుః, యశసః శుభ్రవర్ణత్వా దౌపమ్యం - తామ్రపర్ణీసంగమే మౌక్తికోత్పత్తి రితిప్రసిద్ధమ్.

స నిర్విశ్య యథాకామం తటే ష్వాలీఢచన్దనౌ
స్తనా వివ దిశ స్తస్యాః శైలౌ మలయదర్దురౌ. 51
అసహ్యవిక్రమః సహ్యం దూరా న్ముక్త ముదన్వతా
నితమ్బ మివ మేదిన్యాః స్రస్తాంశుక మలఙ్ఘయత్. 52

తా.—దరులలో గంధపుష్పమాఁకులు దట్టముగా ఎదిగి పొదిగియున్న మలయ దర్దురము లనెడు రెండుపర్వతములను దక్షిణదిక్కనెడురమణియొక్క చందనచర్చిత మయిన చనుఁగవకుంబోలె యథేచ్ఛముగా ననుభవించినవాఁడై, సహింపరానిపరాక్రమ ముగల యారాజు కడలి దూరముగా తొలఁగినట్టి సహ్యపర్వతమును భూదేవియొక్క వలువతొలఁగిన పిఱుందువంటిదానిఁబోలె దాఁటెను.

వ్యా.—స ఇతి అస హ్యేతి చ.—శ్లోకద్వయం యుగళ మేతత్—అసహ్యవి క్రమః, స రఘుః, తయోః సానుషు, ఆలిప్తచన్దనా వ్యాప్తచన్దనద్రుమా - స్తనపక్షే ప్రాప్తేషు వ్యాప్తచన్దనానులేపౌ, తస్యాః దక్షిణస్యాః, దిశః, స్తనావివ స్థితౌ, మల యదర్దురౌ నామ, శైలౌ, యథాకామం యథేచ్ఛం, నిర్విశ్య ఉపభుజ్య, * 'నిర్వేశో భృతి భోగయో' రిత్యమరః, ఉదకాన్యస్మిన్, స న్తీత్యుదన్వాన్ ఉదధిః* 'ఉదన్వా నుదధిః సిన్ధు' రిత్యమరః * 'ఉదన్వా నుదధౌ చే'తి నిపాతః - తేన సముద్రేణ, దూరా న్ముక్తం దూరత స్త్యక్తం * 'స్తోకాన్తికదూరార్థకృచ్ఛ్రాణి క్తే నే'తి సమాసః * 'పఞ్చ మ్యాః స్తోకాదిభ్య శ్చే'తి పఞ్చమ్యా అలుక్, స్రస్తాంశుకం, మేదిన్యాః, నితమ్బ మివ స్థితం, సహ్యాద్రిం, మలఙ్ఘయత్ ప్రాప్తః - అతిక్రాన్తో వా.

తస్యానీకై ర్విసర్పద్భి రపరాన్తజయోద్యతైః
రామాస్త్రోత్సారితోఽ ప్యాసీత్ సహ్యలగ్న ఇవార్ణవః. 53

టీక.—అప...తైః - అపరాన్త = పశ్చిమదేశములయొక్క, జయ = గెలుపు నందు - ఉద్యతైః = పూనుకొన్నవై, విసర్పద్భిః = పోవుచున్నవైన, తస్య = ఆరఘుమ హారాజుయొక్క, అనీకైః = దండులచేత, అర్ణవః = సముద్రము, రా...పి - రామ= పరశురామునియొక్క - అస్త్ర = ఆయుధములచేత, ఉత్సారితోఽపి = తొలఁగింపఁబడి నదయినను, సహ్యలగ్న ఇవ - సహ్య = సహ్యపర్వతమునందు - లగ్న ఇవ = తగిలియు న్నదియుంబోలె, ఆసీత్ = ఆయెను.

తా.—పూర్వము పరశురాముఁడు సహ్యమునకు అంటియున్న సముద్రమును తన యస్త్రముచేత సహ్యమునకు దూరముగా తఱిమెను. ఇపుడు రఘుసైన్యములు పడమటిదే శములను జయించుటకై అటునడచి సముద్ర మెడలినయాదేశమందు నిండఁగా సముద్రమే మరల వచ్చి సహ్యమునకు తగులుకొన్నదా యను నట్లుండెను.—అతని సేన సముద్రమువలె నుండె నని భా.

వ్యా.—సమ్ప్రతి ప్రతీచీం దిశ మభియయా వి త్యాహ - తస్యేతి.—అపరా న్తానాం పాశ్చాత్యానాం జనపదానాం - జయే - ఉద్యతైః ఉద్యుక్తైః - * 'అప రాన్తాస్తు పాశ్చాత్యా' ఇతి యాదవః, విసర్పద్భిః గచ్ఛద్భిః, తస్య - రఘోః,

ఉపేతైః సైన్యైః * 'అనీకం తు రణే సైన్యే' ఇతి విశ్వః, అర్ణవః సముద్రః * 'సరస్వాన్ సాగరోఽర్ణవః' ఇత్యమరః, రామస్య జామదగ్న్యస్య - అస్త్రైః - ఉత్సారితః అపసారితోఽపి, సహ్యాలగ్న ఇవ సహ్యపర్వతసక్త ఇవ, ఆసీత్; అస్య సైన్యం ద్వితీయోఽర్ణవ ఇవాదృశ్యతేతి భావః; పరశురామేణ సహ్యపర్వతవర్తీ సముద్రః ప్రోత్సారిత ఇతి కథాఽత్రానుసంధేయా.

భయోత్సృష్టవిభూషాణాం తేన కేరళయోషితామ్
అలకేషు చమూరేణుశ్చూర్ణప్రతినిధీకృతః. 54

టీక.— తేన = ఆరఘుమహారాజుచేత, భయో...ణాం - భయ = భయముచేత— ఉత్సృష్ట = తీసివేయఁబడిన - విభూషాణాం = నగలుగలవారయిన, కేరళయోషితాం = కేరళదేశస్త్రీలయొక్క, అలకేషు = ముంగురులయందు, చమూరేణుః - చమూ = దండుయొక్క - రేణుః = ధూళి, చూర్ణ...తః - చూర్ణ = కుంకుమాది చూర్ణములకు - ప్రతినిధీకృతః = బదులయినదిగా చేయఁబడెను.

తా.— రఘుమహారాజుయొక్క దాడికి అడలి కేరళదేశాంగనలు తొడవులు వదలి యడవులకు దాఁటుచుండఁగా (ఎత్తిని) రఘుసేనాధూళి వారిముంగురులం దదిలి వానికి కుంకుమాలంకారశోభను గలిగించినది.

వా.— భయేతి.— తేన రఘుణా, భయోత్సృష్టవిభూషాణాం భయేన పరిత్యక్తభూషణానాం, కేరళయోషితాం కేరళదేశీయాఙ్గనానామ్, అలకేషు, చమూరేణుః సేనారజః, చూర్ణప్రతినిధీకృతః - చూర్ణస్య కుఙ్కుమాదిరజసః - ప్రతినిధీకృతః; ఏతేన యోషితాం పలాయనం చమూనాం తదనుధావనం చ ధ్వన్యతే.

మురళామారుతోద్ధూతమగమత్ కైతకం రజః
తద్యోధవారవాణానామయత్నపటవాసతామ్. 55

టీక.— మురళా...తం— మురళా = మురళానదియొక్క, - మారుత = గాలిచేత - ఉద్ధూతం = రేఁపఁబడినట్టిది, కైతకం = మొగలిపూవులదయిన, రజః = ధూళి, తద్యో...నాం - తత్ = ఆరఘుమహారాజుయొక్క - యోధ = వీరభటులయొక్క - వారవాణానాం = కవచములకు, అయ...తామ్ - అయత్న = యత్నములేక సిద్ధమయిన- పటవాసతాం = బుక్కాతనమును, అగమత్ = పొందెను.

తా.— అట మురళానదీ వాయువులు రేఁపిన మొగలిపూధూళి ఆతని జోదుల మైమఱువులపయిం బడి వానికి ప్రయత్నము లేకయే సిద్ధించిన బుక్కాగా శోభిల్లెను.

వ్యా.—మురలేతి.—మురలా నామ కేరళదేశేషు కాచిన్నదీ - మురలేతి కేచిత్పఠన్తి - తస్యాః - మారుతేన - ఉద్ధూతమ్ ఉత్థాపితం, కైతకం కేతకీసంబన్ధి, రజః, తద్యోధవారబాణానాం రఘుభటకఞ్చుకానాం * 'కఞ్చుకో వారబాణోఽస్త్రీ' త్యమరః, అయత్న పటవాసతామ్ అయత్నసిద్ధవస్త్రవాసనాద్రవ్యత్వమ్, అగమత్ * 'పిష్టాతః పటవాసకః' ఇత్యమరః.

అభ్యభూయత వాహానాం చరతాం గాత్రశిఞ్జితైః
వర్మభిః పవనోద్ధూత రాజతాలీవన ధ్వనిః. 56

టీక.—చరతాం = చనుచున్న, వాహానాం = గుఱ్ఱములయొక్క, గా...తైః - గాత్ర = మేనులయందు - శిఞ్జితైః = ధ్వనులుచేయుచున్న - వర్మభిః = కవచములచేత, పవ...నిః—పవన = గాలిచేత - ఉద్ధూత = కదలింపఁబడిన - రాజతాలీ = శ్రీతాళవృక్షములయొక్క - వన = అడవులయొక్క - ధ్వనిః = శబ్దము, అభ్యభూయత = తిరస్కరింపఁబడెను.

తా.—గుఱ్ఱములపైఁజూ నడచుచుండఁగా వాని కవచములధ్వని గాలికి కదలుచున్న శ్రీతాళవనముల ధ్వనిని మించి యుండెను..—ఈ కవచముల ధ్వనిలో అట్టిదే అయిన తాటియడవిధ్వని వినఁబడ దాయె నని భా.

వ్యా.—అభ్యభూయ తేతి.—చరతాం గచ్ఛతాం, వాహానాం వాజినాం, *'వాజి వా హార్వ గన్ధర్వ హయ సైన్ధవ సప్తయః' ఇత్యమరః, గాత్రశిఞ్జితైః గాత్రేషు శబ్దాయమానైః * కర్తరి క్తః - 'గాత్రసఞ్జితైః' ఇతి వా పాఠః * సఞ్జతే ర్ణ్యన్తాత్ కర్మణి క్తః, వర్మభిః కవచైః, పవనోద్ధూతానాం వాతేన కమ్పితానాం - రాజతాలీవనానాం శ్రీతాళవృక్షవనానాం - ధ్వనిః, అభ్యభూయత తిరస్కృతః; 'మర్మర' ఇతిపాఠే- వాహానాం గాత్రశిఞ్జితైః గాత్రధ్వనిభిః - గాత్రస్థవర్మ ధ్వనిభి రి త్యర్థః * భావే క్తః- మర్మరః మర్మరాయమాణ ఇతి ధ్వనే ర్విశేషణమ్ * 'అథ మర్మరః స్వనితే వస్త్రపర్ణానామి' త్యమరః.

ఖర్జూరీస్కన్ధనద్ధానాం మదోద్గారసుగన్ధిషు
కటేషు కరిణాం పేతుః పున్నాగేభ్యః శిలీముఖాః. 57

టీక.—ఖర్జూ...నాం = ఖర్జూరీ = చిట్టీఁదుచెట్లులయొక్క - స్కన్ధ = బోదెలయందు - నద్ధానాం = కట్టఁబడిన, కరిణాం = ఏనుఁగులయొక్క, మదో...షు—మద = మదముయొక్క - ఉద్గార = ఉప్పొంగుటలచేత - సుగన్ధిషు = తావి కలిగిన, కటేషు = గండస్థలములయందు, శిలీముఖాః = తుమ్మెదలు, పున్నాగేభ్యః = పొన్నపూవులనుండి, పేతుః = వ్రాలినవి.

తా.—దండు నిలిచినప్పుడు ఏనుఁగులను చిట్టీఁదుచెట్లుల బోదెలకుం గట్టిరి. అంతట యీమ్మెదలు పొన్నపూవులను విడిచి మదజలస్రావముచేత పరిమళించుచున్న తదీయగండ స్థలములందు వ్రాలినవి.

వ్యా.—ఖర్జూ రీతి.—ఖర్జూరీణాం తృణద్రుమవిశేషాణాం * 'ఖర్జూరః కేతకీ తాళీ ఖర్జూరీ చ తృణద్రుమాః' ఇత్యమరః- స్కన్ధేషు ప్రకాణ్డేషు * 'అస్త్రీ ప్రకాణ్డః స్కన్ధః స్యా న్మూలా చ్ఛాఖావధే స్తరో' రిత్యమరః - నద్ధానాం బద్ధానాం,కరిణాం గజానాం, మదోద్గారేణ మదస్రావేణ - సుగన్ధిషు * గన్ధస్యేత్యాదినా ఇకారః, కటేషు గణ్డస్థలేషు 'గజగణ్డకటేకటా' వి త్యమరః, పున్నాగధ్యః * పున్నాగపుష్పాణి విహాయేతి ల్యబ్లోపే పఞ్చమీ, శిలీముఖాః అళయః, పేతుః * 'అళిబాణౌ శిలీముఖా వి'త్యమరః, తతోఽపి సౌగన్ధ్యాతిశయా దితి భావః.

అవకాశం కి లోదన్వా న్రామా యాభ్యర్థితో దదౌ,
అపరాన్తమహీపాలవ్యాజేన రఘవే కరమ్. 58

టీక.—ఉదన్వాన్ = సముద్రుఁడు, రామాయ = పరశురామునికి, అభ్యర్థితః సన్ = యాచింపఁబడినవాఁడై, అవకాశం = చోటును, దదౌ కిల=ఇచ్చెను గద, రఘవే తు = రఘుమహారాజునకన్ననో, అప...న-అపరాన్తమహీపాల=పడమటిదేశపురాజులయొక్క - వ్యాజేన = నెపముచేత, కరం = కప్పమును, దదౌ = ఇచ్చెను.

తా.—సముద్రుఁడు పరశురామునికి యాచితుఁడై చోటిచ్చెను. రఘుమహారాజునకన్ననో పడమటిరాజు లనెడు మిషచేత కప్ప మొసంగెను.—పరశురామునికన్న రఘుమహారాజు గొప్పవాఁడని భా.

వ్యా.—అవకాశ మితి.—ఉదన్వానుదధిః, రామాయ జామదగ్న్యాయ, అభ్యర్థితః యాచితః సన్, అవకాశం స్థానం, దదౌ కిల, రఘవే తు, అపరాన్తమహీపాలవ్యాజేన, కరం బలిం, దదౌ * 'బలిహస్తాంశవః కరా' ఇత్యమరః; అపరాన్తానాం సముద్రమధ్యదేశత్వాత్ తైర్దత్తే కరే సముద్రదత్తత్వోపచారః, కరదానం తు భీత్యా న యాచ్ఞయేతి రామాద్రఘో రుత్కర్షః.

మత్తేభరదనోత్కీర్ణవ్యక్తవిక్రమలక్షణం
త్రికూటమేవ తత్రోచ్చై ర్జయస్తమ్భం చకార సః. 59

టీక.—తత్ర = ఆపడమటిదిక్కున, సః = ఆరఘుమహారాజు, మత్తే...ణం - మత్త = మదించిన - ఇభ = ఏనుఁగులయొక్క - రదన = దంతములయొక్క-ఉత్కీ-

గ్న = గీఱలుపడి - వ్యక్త = స్పష్టములయిన - విక్రమ = మగంటిమియొక్క - లక్షణాం = గుర్తులు కలిగిన, త్రికూట మేవ = త్రికూటపర్వతము నే, ఉచ్చైః = ఎత్తయిన, జయస్తమ్భం = గెలుపుకంబమునుగా, చకార = చేసెను.

తా.—ఆపడమటిసీమయందు త్రికూటాద్రియందు రఘుమహారాజుయొక్క మదపుటేనుఁగుల కోరాటముచేత నయినకోఁతలచేత అతనిమగంటిమి వెల్లడి యగుచుండుటంబట్టి ఆకొండయే యతనికి విజయప్రశస్తివర్ణములు చెక్కినయెత్తు స్తంభముగా నుపయోగపడెను.

వ్యా.—మత్తేభేతి.—తత్ర దేశే, స రఘుః, మత్తానామ్ - ఇభానాం - రదనోత్కీర్ణాని దన్తక్షతా న్యేవ * భావే క్తః - వ్యక్తాని స్ఫుటాని - విక్రమలక్షణాని పరాక్రమచిహ్నాని - విజయవర్ణావళీస్థానీయాని - యస్మిం స్తం తథోక్తం, త్రికూటమేవ, ఉచ్చైరున్నతం, జయస్తమ్భం చకార; గాఢప్రహారః త్రికూటాద్రి రేవ ఉత్కీర్ణజయస్తమ్భ ఇవ రఘో ర్జయఖ్యాపకోఽభూ దిత్యర్థః.

పారసీకాం స్తతో జేతుం ప్రతస్థే స్థలవర్త్మనా
ఇన్ద్రియాఖ్యా నివ రిపూం స్తత్త్వజ్ఞానేన సంయమీ. 60

టీక.—తతః = అటుతర్వాత, సః = ఆరఘుమహారాజు, సంయమీ = యోగి, తత్త్వజ్ఞానేన - తత్త్వ = ఆత్మయొక్క - జ్ఞానేన = ఎఱుకచేత, ఇన్ద్రియాఖ్యాన్ - ఇన్ద్రియ = ఇంద్రియములనెడి - ఆఖ్యాన్ = పేరుగల, రిపూ నివ=శత్రువులను బోలె, స్థలవర్త్మనా—స్థల = నేలయొక్క - వర్త్మనా = దారిచేత, పారసీకాన్ = పారసీక (దేశపు) రాజులను, జేతుం = గెలుచుటకు, ప్రతస్థే = తరలెను.

తా.—తర్వాత రఘుమహారాజు - యోగి యింద్రియములను ఆత్మజ్ఞానముచేత ఎట్లు జయించునో అట్లు - పారసీకరాజులను నేలదారిచే జయించువాఁడై తరలెను.—సముద్రయానము నిషిద్ధము గాన నేలదారిని పోయె నని కవిహృదయము.

వ్యా.—పారసీకా నితి.—తతః, స రఘుః, సంయమీ యోగీ, తత్త్వజ్ఞానేన, ఇన్ద్రియాఖ్యాన్ ఇన్ద్రియనామకాన్, రిపూ నివ, పారసీకాన్ రాజ్ఞః, జేతుం, స్థలవర్త్మనా ప్రతస్థే - న తు నేదిష్ఠే నాపి జలపథేన - సముద్రయానస్య నిషిద్ధత్వాదితి భావః.

యవనీముఖపద్మానాం సేహే మధుమదం న సః
బాలాతప మి వాబ్జానా మకాలజలదోదయః. 61

టీ.—సః = ఆరాజు, యవ...నాం - యవనీ = యవనస్త్రీలయొక్క - ముఖపద్మానాం = మోముఁదామరలయొక్క, మధుమదం - మధు = సారాయిచేతనయిన -

మదం = కైపురక్తిమను, అకా...యః - అకాల = వర్షావ్యతిరిక్తకాలమునందు - జలద = మేఘములయొక్క - ఉదయః = పుట్టుక, అబ్జానాం = తామరలయొక్క, బాలాతప మివ = లేఁతయెండనుం బోలె, న సేహే = సహింపఁ డాయెను.

తా.—అప్పుడు రఘుమహారాజు, వర్షాకాల వ్యతిరిక్త మేఘోదయము ఏవిధముగా తామరలనుండి లేఁతయెండను తొలఁగించునో, ఆవిధముగానే యవనాంగనల మోముఁదమ్ములనుండు కైపుకాంతిని ఎడలించెను.—వారి భర్తలను పోరికిం జీరుటచేత వారికి మధుపానము లేకుండఁ జేసె నని భా.

వ్యా.—యవనీతి.—స రఘుః, యవనీనాం యవనస్త్రీణాం * 'జాతే రస్త్రీవిషయా దయోపధా ది' తి జీష్, ముఖాని పద్మా నీ వేత్యుపమితసమాసః - తేషాం, మధునా మద్యేన - యో మదః మదరాగః - కార్యకారణయో రభేదేన నిర్దేశః - తం, న సేహే; కథ మివ.—అకాలే ప్రావృడ్వ్యతిరిక్తకాలే - జలదోదయః - ప్రావృషి పద్మవికాసస్య అప్రస్తుతత్వాత్, అబ్జానాం సంబన్ధినం బాలాతప మివ - అబ్జహితత్వా దబ్జసంబన్ధిత్వం సౌరాతపస్య.

సంగ్రామ స్తుముల స్తస్య పాశ్చాత్యై రశ్వసాధనైః
శార్ఙ్గకూజితవిజ్ఞేయప్రతియోధే రజ స్యభూత్. 62

టీక.—తస్య = ఆరఘుమహారాజునకు, అశ్వసాధనైః - అశ్వ = గుఱ్ఱములే - సాధనైః = సహాయములుగాఁ గలవారయిన, పాశ్చాత్యైః = పడమటిదేశపు మ్లేచ్ఛులతో, శార్ఙ్గ...ధే - శార్ఙ్గ = సింగిణివిండ్లయొక్క - కూజిత = టంకారములచేత- విజ్ఞేయ - తెలియఁదగిన - ప్రతియోధే = ఎదిరిజోదులుగల, రజసి = ధూళియందు, తుములః = దొమ్మియయిన, సంగ్రామః = యుద్ధము, అభూత్ = ఆయెను.

తా.—యవనులకు గుఱ్ఱపుదండు మెండును ప్రధానసేనాంగమును గాన దానితో వారు రఘుమహారాజు నెదుర్కొనఁగా దొమ్మియుద్ధము జరిగినది. ఆగుఱ్ఱపుఁ బౌఁజు లేఁపిన ధూళిలో ఆదొమ్మిలో ఎవరికిని ఎదిరిజోదు కనఁబడకుండెను. మఱి పోరెట్లు జరిగె ననఁగా ధనుష్టంకారములచేతను (కొమ్ము లూఁదెడు నాదముచేత నేని) ఎదిరిజోదులు తెలియవగుచుండిరి.

వ్యా.—సంగ్రామ ఇతి.—తస్య రఘోః, అశ్వసాధనైః; పశ్చాద్భవైః పాశ్చాత్యైః యవనైః సహ * 'దక్షిణా పశ్చా త్పురస స్త్యక్' ఇతి త్యక్ - సహార్థే తృతీయా, శృఙ్గాణాం వికారాః శార్ఙ్గాణి ధనూంషి - తేషాం - కూజితైః జ్యాశబ్దైః - అథవా - శార్ఙ్గైః - శృఙ్గసంబన్ధిభిః - కూజితైః - విజ్ఞేయాః అనుమేయాః - ప్రతియోధాః ప్రతి

భటాః - యస్మిన్ తస్మిన్, రజని, తుములః సంగ్రామః సంకులం యుద్ధ, మభూత్ * 'తుములం రణసంకుల మి'త్యమరః.

భల్లాపవర్జితై స్తేషాం శిరోభిః శ్మశ్రులై ర్మహీం
తస్తార సరఘావ్యాప్తైః స క్షౌద్రపటలై రివ. 63

టీక.—సః = ఆ రఘుమహారాజు, భల్లా...తైః - భల్ల = బల్లెములతో - అపవర్జితైః = తీసివేయఁబడినవియు, శ్మశ్రులైః = పెరిఁగిన మొగము వెండ్రుకలు గలవియు, (నయిన), తేషాం = ఆ యవనులయొక్క, శిరోభిః = తలలతో, సర...ప్తైః - సరఘా = తేనెటీఁగలచేత - వ్యాప్తైః = వ్యాపింపఁబడిన, క్షౌద్ర పటలై రివ = తేనె పట్టులచేతనుం బోలె, మహీం = నేలను, తస్తార = కప్పెను.

తా.—రఘుమహారాజు ఆరాతుల తలకాయలను బల్లెములతో తెగనేసెను. వారికి గడ్డములును మీసములును దట్టముగా మిక్కుటముగా ఎదిగియుండుటవలన వారితలకాయలు తేనెటీఁగలు కమ్మిన తేనెపట్టువలె నుండినవి. అట్టి యాతలకాయలు ఈ వెండ్రుకల చేతను స్వయము పెక్కులగుటచేతను అవి రాలినచోట వానిక్రింది నేల కానరాకుండెను.

వ్యా.—భల్లేతి.—స రఘుః, భల్లాపవర్జితైః బాణవిశేషకృత్తైః, శ్మశ్రులైః ప్రవృద్ధముఖరోమవద్భిః * సిధ్మాదిత్వా ల్లచ్ప్రత్యయః, తేషాం పాశ్చాత్యానాం, శిరోభిః, సరఘాభిః మధుమక్షికాభిః వ్యాప్తైః * 'సరఘా మధుమక్షికే'త్యమరః, క్షుద్రాః సరఘాః * 'క్షుద్రా వ్యఙ్గా నటీ వేశ్యా సరఘా కణ్టకారికే'త్యమరః- క్షుద్రాభిః కృతాని క్షౌద్రాణి మధూని * 'క్షౌద్రం మధుని పానీయ' ఇతి విశ్వః * 'క్షుద్రాభ్రమరవటరపాదపా దఞ్' ఇతి అఞ్ప్రత్యయః సంజ్ఞాయాం విషయే - తేషాం - పటలైః పుఞ్జైః, రివ, మహీం, తస్తార ఛాదయామాస.

అపనీతశిరస్త్రాణాః శేషా స్తం శరణం యయుః;
|| ప్రణిపాతప్రతీకారః సంరమ్భో హి మహాత్మనామ్. 64

టీక.—శేషాః = (చావక) మిగిలినవారు, అప...స్త్రాః - అపనీత = తీసివేయఁబడిన - శిరస్త్రాణాః సన్తః = బొమిడికములుగలవారై, తం = ఆరఘుమహారాజును, శరణం = రక్షకునిగా, యయుః = చేరిరి, తథా హి = అదే సరి, మహాత్మనాం = పూజ్యులయొక్క, సంరమ్భః = క్రోధ, ప్రణి...రః - ప్రణిపాత = మ్రొక్కు - ప్రతీకారః = ప్రతిక్రియగాఁ గలది.

తా.—హతశేషు లయినయవనులు శిరములనుండి బొమిడికములను విడిచి వైచి

కొని ఆమహారాజును శరణుఁజొచ్చిరి. అతఁడును వారిని మన్నించెను. మహాత్ముల కోపము అపరాధి సేయు ప్రణామముచేత శాంతించును గదా.

వ్యా.—అపనీ తేతి.—శేషాః హతావశిష్టాః, అపనీతశిరస్త్రాణాః అపసారితశిరస్త్రాణాస్సన్తః - శరణాగతలక్షణ మేతత్, తం రఘుం, శరణం యయుః, తథాహి - మహాత్మనాం, సంరమ్భః క్రోధః, ప్రణిపాతః ప్రణతి రేవ - ప్రతీకారో యస్య సః - పరకీయ మౌద్ధత్య మేవ మహాత్మనా మసహ్యం న తు జీవిత మితి భావః.

వినయన్తే స్మ తద్యోధా మధుభిర్విజయశ్రమమ్

ఆస్తీర్ణాజినరత్నాసు ద్రాక్షావలయభూమిషు. 65

టీక.—తద్యోధాః - తత్ = ఆరఘుమహారాజుయొక్క - యోధాః = జోదులు, ఆస్తీ...సు - ఆస్తీర్ణ = పఱుపఁబడిన - అజిన రత్నాసు = మేలి తోళ్లుగల, ద్రా...షు - ద్రాక్షావలయ = ద్రాక్షపాదరిండ్లయొక్క - భూమిషు = తావులయందు, మధుభిః = మద్యములతో, విజయశ్రమం - విజయ = గెలుపుచేతనైన - శ్రమం = అలయికను, వినయన్తే స్మ = పోఁగొట్టుకొనిరి.

తా.—అంతట అతని భటులు గెలుపుకై తాముపొందిన యలయికను ద్రాక్షపాదరిండ్లలో మేలి తోలుతివాసులు పఱచుకొని వానిపై కూర్చుండి ద్రాక్షసారాయి త్రాగి తీర్చుకొనిరి.

వ్యా—వినయన్త ఇతి.—తస్య రఘోః, యోధాః భటాః, ఆస్తీర్ణాని - అజిన రత్నాని చర్మశ్రేష్ఠాని - యాసు తాసు, ద్రాక్షావలయానాం ద్రాక్షావల్లీనాం - భూమిషు * 'మృద్వీకా గోస్తనీ ద్రాక్షా స్వాద్వీ మధురసేతి చే' త్యమరః, మధుభిః ద్రాక్షాఫలప్రకృతికై ర్మద్యైః, విజయశ్రమం యుద్ధఖేదం, వినయన్తే స్మ అపనీతవన్తః * 'కర్తృస్థే చాశరీరే కర్మణి' త్యాత్మనేపదం * 'లట్ స్మే' ఇతి భూతార్థే లట్.

తతః ప్రతస్థే కౌబేరీం భాస్వానివ రఘుర్దిశమ్

శరైరుస్రైరివోదీచ్యానుద్ధరిష్యన్రసానివ. 66

టీక.—తతః = తర్వాత, రఘుః = రఘుమహారాజు, భాస్వానివ = సూర్యుఁడువలె, శరైః = బాణములచేతను, ఉస్రైరివ = కిరణములచేతనుంబోలె, ఉదీచ్యాన్ = ఉత్తరదేశాధీశులను, రసానివ = నీళ్లనుంబోలె, ఉద్ధరిష్యన్ = నిర్మూలముచేయఁ బోవువాఁడై (పైకి పీల్చువాఁడై అని సూర్యపరము), కౌబేరీం = కుబేరునిదైన, దిశం = దిక్కునను, ప్రతస్థే = తరలెను.

తా.—తర్వాత రఘుమహారాజు ఏవిధముగా సూర్యుఁడు కిరణములతో నీళ్లను ఎగఁబీల్చునో, ఆవిధముగా బాణములతో ఉత్తరదిక్కురాజులను పెలార్చువాఁడై, ఉత్తరదిక్కునకు తరలెను.

వ్యా.—తత ఇతి.—తతః, రఘుః, భాస్వాన్ సూర్య ఇవ, శరైః బాణైః, ఉసైః కిరణై రివ * 'కిరణోऽస్ర మయూఖాంశు గభస్తి ఘృణి ఘృష్టయ' ఇత్యమరః, ఉదీచ్యాన్ ఉదగ్భవాన్, రసాన్ ఉదకా నీవ, ఉద్ధరిష్యన్ ఉన్మూలయిష్యన్, కౌబేరీం కుబేరసంబన్ధినీం, దిశ ముదీచీం, ప్రతస్థే; అనేకశబ్దేయ ముపమా - యథాऽऽహ దణ్డీ * 'ఏకానేకశబ్దత్వాత్ సావాక్యార్థోపమా ద్విధే'తి.

వినీతాధ్వశ్రమా స్తస్య సిన్ధుతీరవివేష్టనైః
దుధువు ర్వాజినః స్కన్ధాన్ లగ్నకుఙ్కుమకేసరాన్. 67

టీక.—సిన్ధు...నైః—సిన్ధు = సింధునదముయొక్క - తీర = దరియందు - వివేష్టనైః = పొరలుటచేత, వినీ...మాః—వినీత = తీర్చఁబడిన - అధ్వశ్రమాః = మార్గాయాసముగలవైన, తస్య = ఆరఘుమహారాజుయొక్క, వాజినః = గుఱ్ఱములు, లగ్న...రాన్—లగ్న = అంటుకొన్న - కుఙ్కుమ = కుంకుమపువ్వులయొక్క - కేసరాన్ = కింజల్కములుగల, స్కన్ధాన్ = కందములను, దుధువుః = దులుపుకొన్నవి.

తా.—రఘుమహారాజుయొక్క గుఱ్ఱములు సింధునదీతీరమందు పొరలియాడుట చేత మార్గాయాసమును తీర్చుకొన్నవి. ఆపొరలాడి నప్పుడు కందముల కంటుకొన్న కుంకుమపూరేకులను ఒడలు దులుపుకొనుటచే రాల్చివైచికొన్నవి.

వ్యా.—వినీతేతి.— సిన్ధు ర్నామ కాశ్మీరదేశే కశ్చి న్నదవిశేషః * 'దేశే నదవిశేషేऽబ్ధౌ సిన్ధు ర్నా సరితి స్త్రియా మి' త్యమరః - తస్య - తీరే - వివేష్టనై రఙ్గప రివ ర్తనైః, వినీ తాధ్వశ్రమాః గతమార్గఖేదా ఇత్యర్థః, తస్య రఘోః, వాజినః అశ్వాః, లగ్నాః కుఙ్కుమకేసరాః కుఙ్కుమకిఞ్జల్కాః యేషు తాన్-అథవా లగ్నకుఙ్కుమాః-కేసరాః సటాః - యేషాం తాన్, స్కన్ధాన్, దుధువుః కమ్పయన్తి స్మ.

తత్ర హూణావరోధానాం భర్తృషు వ్యక్తవిక్రమం
కపోలపాటలాదేశి బభూవ రఘుచేష్టితమ్. 68

టీక.—తత్ర = ఆయుత్తరదేశమందు, భర్తృషు = పెనిమిటులందు, వ్యక్తవిక్రమం - వ్యక్త = స్పష్టమయిన - విక్రమం = పరాక్రమముగలదైన, రఘుచేష్టితం - రఘు = రఘుమహారాజుయొక్క - చేష్టితం = చేఁత, హూ...నాం - హూణ = హూణదేశ

రాజులయొక్క - అవరోధానాం = అంతఃపురస్త్రీలకు, కపో...దేః - కపోల = చెక్కిళ్లయందు - పాటల = ఎఱుపుయొక్క - ఆదేశ = నేర్పునట్టిది, బభూవ = ఆయెను.

తా.—అచ్చట రఘుమహారాజు హూణరాజులపై స్పష్టముగా చూపిన పరాక్రమము వారి రాణివాసముల చెక్కిళ్లకు ఎఱ్ఱఁదనమును నేర్పెను.— అనఁగా తమ భర్తలను రఘువు తెగటార్చినందులకు ఆరాణివాసములు మొగమున మొత్తుకొన్నందున వారిచెక్కిళ్లు కందిన వని భా.

వ్యా.—తత్రేతి.—తత్ర ఉదీచ్యాం దిశి, భర్తృషు వ్యక్తవిక్రమం - భర్తృవధేన స్ఫుటపరాక్రమ మిత్యర్థః, రఘుచేష్టితం రఘువ్యాపారః, హూణా జనపదాః క్షత్రియాః - తేషా - మవరోధా అన్తఃపురస్త్రియః - తాసాం, కపోలేషు - పాటలస్య పాటలిమ్నః తాడనాదికృతారుణ్యస్య - ఆదేశ ఉపదేశి, బభూవ; అథవా-పాటలః - ఆదేశ ఉపదేష్టా - యస్య తద్బభూవ - స్వయం తే నాఖ్యాత మిత్యర్థః.

కామ్బోజాః సమరే సోఢుం తస్య వీర్య మనీశ్వరాః
గజాలానపరిక్లిష్టై రక్షోటైః సార్ధ మానతాః. 69

టీక.—కామ్బోజాః = కంబోజదేశరాజులు, సమరే = యుద్ధములో, తస్య = ఆరఘుమహారాజుయొక్క, వీర్యం = పరాక్రమమును, సోఢుం = ఓర్చుటకు, అనీశ్వరాః సన్తః = అసమర్థు లయి, గజా...ష్టైః—గజ = ఏనుఁగులయొక్క - ఆలాన = కాలికట్టులచేత - పరిక్లిష్టైః = ఒరయఁబడిన, అక్షోటైః సార్ధం = ఊసుగుచెట్లతోఁగూడ, ఆనతాః = నమ్రు లయిరి.

తా.—కాంబోజరాజులు యుద్ధములో ఆతనిపరాక్రమమునకు ఆఁగలేక, ఆతని యేనుఁగులం గట్టిన యూసుగుచెట్లు వానికాళ్ల సంకెలల యొరపునకు వంగినట్లు గానే, తాముచు ఆతనికి నమ్రులయిరి.

వ్యా.—కామ్బోజా ఇతి.—కామ్బోజాః, రాజానః, సమరే, తస్య రఘోః, వీర్యం పరాక్రమం, సోఢుమ్, అనీశ్వరాః అశక్తాః సన్తః, గజానా - మాలానం బన్ధనం * భావే ల్యుట్ * 'విభాషా లీయతేః' ఇత్యాత్వం - తేన - పరిక్లిష్టైః పరిక్షతైః, అక్షోటైః సార్ధం వృక్షవిశేషైః సహ, ఆనతాః నమ్రాః.

తేషాం సదశ్వభూయిష్ఠా స్తుఙ్గా ద్రవిణరాశయః
ఉపదా వివిశుః శశ్వ న్నోత్సేకాః కోసలేశ్వరమ్. 70

టీక.—తేషాం = ఆకామ్భోజరాజులయొక్క - సద...స్తాః - సత్ = మేలయిన - అశ్వ = గుఱ్ఱములచేత - భూయిష్ఠాః = అధికములయిన, తుఙ్గ...యః—తుఙ్గ = ఉన్నతము లయిన - ద్రవిణ = బంగారముయొక్క - రాశయః = ప్రోవులగుడి, ఉపదాః = కానుకలు, శశ్వత్ = మాటిమాటికి, కోసలేశ్వరం = రఘువును, వివిశుః = ప్రవేశించినవి, ఉత్సేకాః = గర్వములన్ననో, న వివిశుః = ప్రవేశింపవాయెను.

తా.—కాంబోజరాజులు రఘుమహారాజునకు మిక్కుటముగా ఉత్తమాశ్వములను ఎత్తయిన బంగారురాసులను మాటిమాటికి కానుకలొసంగిరి. కాని దానికిని ఆయన గర్వపడలేదు.

వ్యా.—తేషా మితి - తేషాం కామ్భోజానాం, సద్భి రశ్వై ర్భూయిష్ఠాః, తుఙ్గాః - ద్రవిణానాం సువర్ణానాం * 'హిరణ్యం ద్రవిణం ద్యుమ్న మి'త్యమరః - రాశయ ఏవ, ఉపదాః ఉపాయనాని * 'ఉపాయన ముపగ్రాహ్య ఉపహార స్తథోపదే'త్యమరః, కోసలేశ్వరం రఘుం, శశ్వత్ అసకృత్, వివిశుః * 'ముహుః పునఃపునః శశ్వదభీక్ష్ణ మసకృ త్సమా'ఇత్యమరః, తథాఽపి - ఉత్సేకాః గర్వా స్తు, న వివిశుః - స త్యపి గర్వకారణే న గర్విత ఇ త్యర్థః.

తతో గౌరీగురుం శైల మారురోహాశ్వసాధనః
వర్ధయ న్నివ తత్కూటా నుద్ధూతై ర్ధాతురేణుభిః. 71

టీక.—తతః = తర్వాత, అశ్వసాధనః - అశ్వ = గుఱ్ఱములే - సాధనః - సహాయములుగాఁ గలవాఁడై, (రఘుమహారాజు), గౌరీగురుం - గౌరీ = పార్వతికి - గురుం = తండ్రి అయిన, శైలమ్ = కొండను, ఉద్ధూతైః = (గుఱ్ఱములగొరిజలచేత) లేపఁబడిన, ధాతురేణుభిః - ధాతు = గైరికాదిధాతువులయొక్క - రేణుభిః = ధూళులచేత, తత్కూటాన్ - తత్ = ఆకొండయొక్క - కూటాన్ = శిఖరములను, వర్ధయన్నివ = పెంచుచున్నవాఁడువోలె, ఆరురోహ = ఎక్కెను.

తా.—తర్వాత రఘువు గుఱ్ఱములమీఁద హిమవంతము నెక్కెను. అవి లేపిన గైరికాది ధాతువుల ధూళీమండలములచేత ఆకొండశిఖరములు ఎదుగుచున్నవో యనునట్లు ఒప్పారినవి.

వ్యా.—తత ఇతి.—తతోఽనన్తరమ్, అశ్వసాధనః స, గౌర్యాః గురుం పితరం-శైలం హిమవన్త మి త్యర్థః * 'గురూ గీష్పతి పిత్రాద్యా వి' త్యమరః, ఉద్ధూతైః అశ్వఖురోద్ధూతైః, ధాతూనాం గైరికాదీనాం - రేణుభిః * 'రేణు ర్ద్వయోః స్త్రియాం ధూళి రి' త్యమరః, తత్కూటాన్ తస్య శృఙ్గాణి * 'కూటోఽస్త్రీ శిఖ

రం శృఙ్గ మి' త్యమరః, తద్గణయ న్నివ, ఆరురోహ; ఉత్పతద్ధూళిదర్శనా ద్గిరిశిఖరవృద్ధిభ్రమో జాయత ఇతి భావః.

శశంస తుల్యసత్త్వానాం సైన్యఘోషేఽప్యసంభ్రమం
గుహాశయానాం సింహానాం పరివృత్త్యావలోకనమ్. 72

టీక.—తుల్యసత్త్వానాం- తుల్య=(సైనికులతో) సమానమయిన - సత్త్వానాం= బలముగలవై, గుహాశయానాం - గుహా = గుహలయందు- శయానాం= పరుండియున్న, సింహానాం = సింహములయొక్క (సింహములు), పరివృత్య = వెన్కకుతిరిగి, అవలోకనం = చూచుట, సైన్య...పి - సైన్య = సేనయొక్క - ఘోషే అపి = గొల్లునందు సయితము, అసంభ్రమం = కలఁకలేమిని, శశంస = చెప్పెను.

తా.—రఘుమహారాజుయొక్క సైనికులు మహాకోలాహలముతో నడచుచుండఁగా సమీపమున గుహలలో పరుండియున్న సింహములు ఆసైనికులతో బలములో సమానమైనట్టివి వారి కోలాహలమును లెక్కసేయక వారిని పరున్నవి పరుండియే మొగము మాత్రము వెనుకకు మరల్చి కాంచుచుండినవి. అందువలన నవి సైనికులకు సమబలములగుటచే వెఱవలేదని తెలియుచుండెను.

వ్యా.—శశంసేతి.— తుల్యసత్త్వానాం సైన్యైః సమానబలానాం, గుహాసు శేరత ఇతి గుహాశయాః - తేషాం * 'అధికరణే శేతే'రి'త్యచ్ప్రత్యయః * 'దరీ తు కన్దరో వా స్త్రీ దేవఖాతబిలే గుహా' ఇత్యమరః, సింహానాం హరీణాం * 'సింహో మృగేన్ద్రః పఞ్చాస్యో హర్యక్షః కేసరీ హరిః' ఇత్యమరః - సంబన్ధి, పరివృత్య పరావృత్య - అవలోకనం శయిత్వైవ (గ్రీవాభఙ్గేన అవలోకనం - కర్తృ), సైన్యఘోషే సేనాకలకలే సంభ్రమకారణే సత్యపి, అసంభ్రమమ్ అన్తఃక్షోభవిరహం * నఞః ప్రసజ్యప్రతిషేధేఽపి సమాస ఇష్యతే, శశంస కథయామాస - సైన్యేభ్య ఇత్యర్థా ల్లభ్యతే; బాహ్యచేష్టిత మేవ మనోవృత్తే రనుమాపక మితి భావః; అసంభ్రాన్తత్వే హేతుః తుల్యసత్త్వానా మితి - న హి సమబలః సమబలా ద్బిభేతీతి భావః.

భూర్జేషు మర్మరీభూతాః కీచకధ్వనిహేతవః
గఙ్గాశీకరిణో మార్గే మరుత స్తం సిషేవిరే. 73

టీక.—భూర్జేషు = బుజపత్రిరిచెట్లయందు, మర్మరీభూతాః = మర్మరధ్వని కలవై, కీచక...వః - కీచక = బొంగువెదుళ్లయొక్క - ధ్వని = శబ్దములకు - హేతవః= కారణములై, గఙ్గాశీకరిణః - గఙ్గా= మిన్నేటియొక్క - శీకరిణః = తుంపురులుకలవైన, మరుతః = వాయువులు, మార్గే = దారిలో, తం = ఆరాజును, సిషేవిరే= సేవించినవి.

తా.—దారిలో ఆమహారాజును,—భుజపత్త్రివృక్షములందు మర్మరధ్వనిం బుట్టించుచు, అట్లనుటచేత అందుల కెంతపాటి వేగము వలయునో అంతపాటియే వేగము గలవై - అనఁగా మందములై, బొంగుతెరుల్లలోఁ దూఱి వెలువడుటచే వానిని మధురముగా ధ్వనింపఁజేయుచు, మిన్నేటి తుంపురులం దెచ్చుచు, వీతెంచుచున్న మందశ్రావ్య శీతల వాయువులు—సేవించినవి.

వ్యా.—భూర్జేష్వితి.—భూర్జేషు భుజపత్త్రివృక్షేషు * 'భుజపత్త్రో భుజో భూర్జో మృదుత్వక్ చర్మకావపి'ఇతి యాదవః, మర్మరః శుష్కపర్ణధ్వనిః * 'మర్మరః శుష్కపర్ణానామి'తి యాదవః - అయం చ శుక్లాదిశబ్దవత్ గుణి న్యపి వర్తతే ప్రయుజ్యతే చ * 'మర్మరైరగురుధూపగన్ధిభి రి'తి - తతో మర్మరీభూతాః మర్మరశబ్దవన్తో భూతా ఇత్యర్థః, కీచకానాం వేణువిశేషాణాం - ధ్వనిహేతవః-శ్రోత్రసుఖావహా శ్చేతి భావః, గఙ్గాయాః శీకరాః ఏషాం స న్తీతి గఙ్గాశీకరిణః శీతలా ఇత్యర్థః, మరుతః వాతాః, మార్గే, తం రఘుం, సిషేవిరే అసేవ న్తే త్యర్థః.

విశశ్రము ర్నమేరూణాం ఛాయా స్వధ్యాస్య సైనికాః
దృషదో వాసితోత్సఙ్గా నిషణ్ణమృగనాభిభిః. 74

టీక.—సైనికాః = జోదులు, నమేరూణాం = సురపొన్నలయొక్క - ఛాయాసు = నీడలయందు, నిష...భిః - నిషణ్ణ = పరున్న - మృగ = కస్తూరిమృగములయొక్క - నాభిభిః=కస్తూరులచేత, వాసితోత్సఙ్గాః - వాసిత = తావి గొలుపఁబడిన - ఉత్సఙ్గాః = తలములుగల, దృషదః = బండలను, అధ్యాస్య = అధిష్ఠించి, విశశ్రముః = సేదదేరిరి.

తా.—రఘుసైనికులు సురపొన్నలనీడలలో పరుండిన కస్తూరిమృగముల కస్తూరిచేత ఉపరితలములు పరిమళించుచున్న బండలపైని చేరి విశ్రమించిరి.

వ్యా.—విశశ్రము రితి.—సైనికాః సేనాయాం సమవేతాః * 'ప్రాగ్వహతే ష్ఠగి'తి ఠక్ప్రత్యయః, నమేరూణాం సురపున్నాగానాం, ఛాయాసు, నిషణ్ణానాం - దృషత్సూపవిష్టానాం మృగాణాం నాభిభిః, వాసితోత్సఙ్గాః సురభితతలాః, దృషదః శిలాః, అధ్యాస్యాధిష్ఠాయ, విశశ్రము ర్విశ్రాన్తాః.

సరళాసక్తమాతఙ్గగ్రైవేయస్ఫురితత్విషః
ఆస న్నోషధయో నేతు ర్నక్త మస్నేహదీపకాః. 75

టీక.—సరళా...షః - సరళ = దేవదారువిశేషములయందు - ఆసక్త= తగుల్కొనియున్న - మాతఙ్గ = ఏనుఁగులయొక్క - గ్రైవేయ = మెడసరిపెణలయందు -

స్ఫురిత = ప్రతిబింబించిన - త్విషః = కాంతులుగలవైన, ఓషధయః = వెలుతురుఁదీఁగలు, నేతుః = రాజునకు, నక్తం = రాత్రియందు, అస్నేహదీపికాః - అస్నేహ = నూనె లేని - దీపికాః = దివ్వెలు, ఆసన్ = అయినవి.

తా.—ఆ హిమవత్పర్వతములో రాత్రియందు రఘుమహారాజు దండు విడిసిన చోట, సరళవృక్షములకు కట్టినయేనుఁగుల మెడగొలుసులందు ప్రతిబింబించుచున్న వెలుంగులతోడి జ్యోతిష్మతీలతలు ఆ ప్రభువునకు నూనె యక్కఱ లేని దివ్వెలుగా నుపయోగపడినవి.

వ్యా.—సరళేతి.—సరళేషు దేవదారువిశేషేషు - ఆసక్తాని సజ్జితాని - మాతఙ్గానాం గజానాం - గ్రీవాసు భవాని గ్రైవేయాణి కణ్ఠశృఙ్ఖలాని * 'గ్రీవాభ్యోఽణ్చే'తి చకారాత్ ఢకృఞిత్యయః - తేషు - స్ఫురిత త్విషః ప్రతిఫలిత భాసః, ఓషధయః నక్తం జ్వలన్త్యో లతావిశేషాః, నేతుః నాయకస్య రఘోః, అస్నేహదీపికాః తైలనిరపేక్షదీపికాః, ఆసన్.

తస్యోత్సృష్టనివాసేషు కణ్ఠరజ్జుక్షతత్వచః
గజవర్ష్మ కిరాతేభ్యః శశంసు ర్దేవదారవః. 76

టీక.—తస్య = ఆతనియొక్క, ఉత్సృ...షు - ఉత్సృష్ట = విడువఁబడిన - నివాసేషు = విడిదలలయందు, కణ్ఠ...చః - కణ్ఠరజ్జు = మెడసరిపణులచేత - క్షత = చిదుపఁబడిన - త్వచః = పట్టలుగలవైన, దేవదారవః = దేవదారువృక్షములు, కిరాతేభ్యః = బోయలకు, గజవర్ష్మ - గజ = ఏనుఁగులయొక్క - వర్ష్మ = ప్రమాణమును శశంసుః = చెప్పినవి.

తా.—రఘుమహారాజు విడిచిన విడిదలలయందు ఏనుఁగుల మెడగొలుసుల రాపిడిచేత దేవదారువృక్షములపట్టలు చిదిగియున్న యెత్తును చూచి బోయలు 'ఆహా! ఇంతింత గొప్పయేనుఁగులు ఈరాజునకుఁ గలవు గదా!' అని యూహించుకొని యాశ్చర్యపడిరి.

వ్యా.—తస్యేతి.—తస్య రఘోః, ఉత్సృష్టేషు ఉజ్ఝితేషు - నివాసేషు సేనానివేశేషు, కణ్ఠరజ్జుభిః గజగ్రైవేయైః - క్షతాః నిష్పిష్టాః - త్వచః యేషాం తే, దేవదారవః, కిరాతేభ్యః, గజానాం - వర్ష్మ ప్రమాణం * 'వర్ష్మ దేహ ప్రమాణయో రి' త్యమరః, శశంసుః కథితవన్తః; దేవదారుస్కన్ధే త్వక్ క్షతైః గజానా మౌన్నత్య మనుమీయత ఇ త్యర్థః.

తత్ర జన్యం రఘో ర్ఘోరం పార్వతీయై ర్గణై రభూత్
నారాచ క్షేపణీ యాశ్మ నిష్పే షోత్పతి తానలమ్. 77

టీక.—తత్ర = ఆహిమాలయమందు, రఘోః = రఘుమహారాజునకు, పార్వతీయైః = పర్వతమందలి - గణైః = ఉత్సవసంకేతు లనుగణములతో, నారా... లమ్ - నారాచ = నారసములయొక్కయు - క్షేపణీయ = విసరివైచుగుదియలయొక్కయు = అశ్మ = రాలయొక్కయు - నిష్పేష = ఒరయికలచేత - ఉత్పతిత=ఎగసిన - అనలం = నిప్పుగలదై, ఘోరం = భయంకరమయిన, జన్యం = యుద్ధము, అభూత్ = జరిగెను.

తా.—హిమాలయమందు రఘుమహారాజునకును ఉత్సవసంకేతు లను పేరి గణములకును-నారసములు, విసరివైచుగుదియలు, రాలు—వీని రాపిడిచేత నిప్పులు పైకి దుముకుచున్న భయంకరయుద్ధము జరిగెను.

వ్యా.—తత్రేతి.—తత్ర - హిమాద్రౌ, రఘోః, పర్వతే భవైః పార్వతీయైః * 'పర్వతా చ్ఛ'ఇతి ఛప్రత్యయః, గణై రుత్సవసంకేతాఖ్యై ర్గణై స్సప్తభిః సహ *'గణా నుత్సవసంకేతా నజయ త్సప్త పాణ్డవ' ఇతి మహాభారతే, నారాచానాం బాణవిశేషాణాం - క్షేపణీయానాం భిణ్డిపాలానామ్ - అశ్మనాం పాషాణానాం చ - నిష్పేషేణ సంఘర్షేణ - ఉత్పతితః అనలః యస్మి౯ త త్తథోక్తం * 'క్షేపణీయో భిణ్డిపాలః సృగో దీర్ఘమహాఫల ఇ'తి యాదవః, ఘోరం భీమం, జన్యం యుద్ధమ్, అభూత్ * 'యుద్ధ మాయోధనం జన్య మి' త్యమరః.

శరై రుత్సవసంకేతా౯ స కృత్వా విరతోత్సవా౯

జయోదాహరణం బాహ్వో ర్గాపయామాస కిన్నరా౯. 78

టీక.—సః = ఆరఘుమహారాజు, శరైః = బాణములచేత, ఉత్సవసంకేతా౯- ఉత్సవసంకేతు (లనెడి యేడుగణము) లను, విరతోత్సవా౯ - విరత = పోయిన - ఉత్సవా౯ = పండుగులుకలవారినిగా, కృత్వా = చేసి, కిన్నరా౯ = కిన్నరులను, బాహ్వోః = (తన) భుజములయొక్క, జయోదాహరణం —జయ = గెలుపుం దెలుపు-ఉదాహరణం = ప్రబంధవిశేషమును, గాపయామాస = పాడించెను.

తా.—రఘుమహారాజు ఆయుత్సవసంకేతులను జయించుటచేత ఉత్సవహీనులంగావించి, అంతపు మున్ను ఓటెఱుంగనివారిజయము గావున, తన బాహువుల యా జయమును తెలుపు ప్రబంధమును కిన్నరులచేత పాడించెను.

వ్యా.—శరై రితి.— స రఘుః, శరై ర్బాణైః, ఉత్సవసంకేతా౯ నామ గణా౯, విరతోత్సవా౯ కృత్వా - జి త్వే త్యర్థః, కిన్నరా౯ గన్ధర్వవిశేషా౯, బాహ్వోః స్వభుజయోః, జయోదాహరణం జయఖ్యాపకం ప్రబన్ధవిశేషం, గాపయామాస

* గతిబుద్ధీత్యాదినా కిన్నరాణాం కర్మత్వమ్; గణానాం చ అభూతపూర్వః పరాజయ ఇతి ధ్వన్యతే.

పరస్పరేణ విజ్ఞాత స్తేషూపాయనపాణిషు
రాజ్ఞా హిమవతః సారో, రాజ్ఞః సారో హిమాద్రిణా. 79

టీక.— తేషు = ఆయుత్సవసంకేతనామకగణములు, ఉపా...షు సత్సు - ఉపాయన=కానుకలు - పాణిషు సత్సు = చేతులయందుఁగలవారు కాఁగా, రాజ్ఞా= రఘుమహారాజుచేత, హిమవతః = మంచుకొండయొక్క, సారః = (ధనమనెడు) స్థిరాంశము, హిమాద్రిణా = హిమవత్పర్వతముచేత, రాజ్ఞః = రఘుమహారాజుయొక్క, సారః = (బలమనెడు) స్థిరాంశమును, పరస్పరేణ = ఒండొరులచే, విజ్ఞాతః = (ఒకటొకటియు) ఎఱుఁగబడినది.

తా.— అంతట ఆయుత్సవసంకేతులు రఘుమహారాజునకు వెలలేని కానుకలను చేతులం గొని వచ్చిరి. అందువలన అంతటివారిని ఓడించిన రాజుయొక్క బలము హిమవంతునికిని అట్టి కానుకలకు మూలమయిన హిమవంతుని ధనము రాజునకును బోధపడినవి.

వ్యా.—పరస్పరే ణేతి.— తేషు గణేషు, ఉపాయనయుక్తాః పాణయో యేషాం తేషు సత్సు, పరస్పరేణ అన్యోన్యం, రాజ్ఞా, హిమవతః, సారః ధనరూపః, విజ్ఞాతః, హిమాద్రిణా రాజ్ఞః సారః బలరూపః, విజ్ఞాతః; ఏతేన తత్రత్యవస్తూనా మనఘత్వం గణానాం చ అభూతపూర్వః పరాజయ ఇతి ధ్వన్యతే.

తత్రాక్షోభ్యం యశోరాశిం నివేశ్యావరురోహ సః
పౌలస్త్యతులితస్యాద్రే రాదధాన ఇవ హ్రియమ్. 80

టీక.—సః = ఆరఘుమహారాజు, తత్ర=ఆహిమవత్పర్వతమందు, అక్షోభ్యం = తిరస్కరింపనలవిగాని దానిని, యశోరాశిం - యశః = కీర్తులయొక్క - రాశిం = ప్రోవును, నివేశ్య = పేర్చి, పౌల...స్య - పౌలస్త్యః = రావణునిచేత - తులితస్య = ఎత్తఁబడిన, అద్రేః = పర్వతమునకు (కైలాసమునకు), హ్రియం = సిగ్గును, ఆదధాన ఇవ = కలిగించుచున్నవాఁడు వోలె, అవరురోహ = దిగెను.

తా.—ఆహిమవంతమందు తిరస్కరింపనలవిగాని కీర్తులప్రోవును పేర్చి, ఆరాజు పూర్వము రావణునిచేత ఎత్తివైవఁబడిన కైలాసమునకు, ఒకరు గెలిచినదానిని గెలుచుటయందు అతిశయము ఏమియు లేదని లజ్జపెట్టువాఁడుంబోలె, దానిమీఁదికిఁ బోక దిగి వచ్చెను.

వ్యా.—తత్రేతి.—స రఘుః, తత్ర హిమాద్రౌ, అక్షోభ్య మప్రధృష్యం, యశో రాశిం, నివేశ్య నిధాయ, పౌలస్త్యేన రావణేన - తులితస్య చాలితస్య, అద్రేః కైలాసస్య, హ్రియమ్, ఆదధానః జనయ న్నివ, అవరురోహ; కైలాస మగత్వైవ ప్రతి నివృత్త ఇత్యర్థః; న హి శూరాః పరేణ పరాజిత మభియుఞ్జీర న్నితి భావః.

చకమ్పే తీర్ణలౌహిత్యే తస్మి న్ప్రాగ్జ్యోతిషేశ్వరః
తద్గజాలానతాం ప్రాప్తైః సహ కాలాగరుద్రుమైః. 81

టీక.—తస్మిన్=ఆరఘుమహారాజు, తీర్ణ...త్యే - తీర్ణ = దాటఁబడిన - లౌహిత్యే సతి=లౌహిత్యయను పేరి నది కలవాఁడు కాఁగా, ప్రాగ్జ్యోతిషేశ్వరః=ప్రాగ్జ్యోతిష దేశపురాజు, తద్గజాలానతాం - తత్ = ఆరఘుమహారాజుయొక్క - గజ = ఏనుఁగుల యొక్క - ఆలానతాం = కట్టుకంబపుఁదనమును, ప్రాప్తైః = పొందినట్టి, కాలాగరుద్రుమైః సహ = నల్లయగరుచెట్లతోఁ గూడ, చకమ్పే = వడఁకెను.

తా.—తర్వాత రఘుమహారాజు లౌహిత్యానదిని దాఁటుడు, అతనియేనుఁగులను గట్టిన నల్లయగురుచెట్లతోఁ గూడ ప్రాగ్జ్యోతిపరాజు వడంకం దొడంగను.

వ్యా.—చకమ్ప ఇతి.—తస్మి న్రఘౌ, తీర్ణా లౌహిత్యా నామ నదీ యేన తస్మిన్ తీర్ణలౌహిత్యే సతి, ప్రాగ్జ్యోతిషాణాం జనపదానా మీశ్వరః, తస్య రఘోః-గజానా మాలానతాం, ప్రాప్తైః, కాలాగరుద్రుమైః కృష్ణాగరువృక్షైః సహ, చకమ్పే కమ్పితవాన్.

స ప్రసేహే స రుద్ధార్క మధారావర్షదుర్దినం
రథవర్త్మరజోఽ ప్యస్య కుత ఏవ పతాకినీమ్ ! 82

టీక.—సః = ఆప్రాగ్జ్యోతిషరాజు, రుద్ధార్కం - రుద్ధ=కప్పఁబడిన-అర్కం= సూర్యుఁడుకలదై, అధా...నం - అధారావర్ష = ధారావర్షములేని - దుర్దినం = ముసాబుదినమైన, అస్య = ఈరఘుమహారాజుయొక్క, రథ...పి - రథవర్త్మ = తేరిదారియందలి - రజోఽపి = ధూళినిసైతము, న ప్రసేహే = ఓర్వఁ డాయెను, పతాకినీం తు=దండు నన్ననో, కుత ఏవ ప్రసేహే = ఓర్పుట యే యెక్కడిది !

తా.—ప్రాగ్జ్యోతిపరాజు రఘుమహారాజుయొక్క తేరిదారిదుమ్ము వానలేని మబ్బుదినమో యనునట్లుగా సూర్యునిఁ గానరానీక ఆకాశముం గ్రమ్ముకొనఁగాఁ జూచి ఆ మాత్రమునకే భీతుఁ డాయెను. పోరికిం గడంగక నమ్రుఁ డాయె నని వేఱ చెప్పవలయునా!

వ్యా.—నేతి.—సః ప్రాగ్జ్యోతిషేశ్వరః, యుద్ధార్హ మావృతసూర్యమ్, అథా రావవర్షణం చ తత్ దుర్దినం చ ధారావృష్టిం వినైవ దుర్దినీభూతమ్, అస్య రఘోః, రథవర్త్మరజోఽపి, న ప్రసేహే, పతాకినీం తు, కుత ఏవ ప్రసేహే న కుతోఽపీత్యర్థః.

తమీశః కామరూపాణా మత్యాఖణ్డలవిక్రమం
భేజే భిన్నకటై ర్నాగై రన్యా నుపరురోధ యైః. 83

టీక.—కామరూపాణాం = కామరూపదేశముయొక్క, ఈశః = రాజు, అత్యాఖణ్డలవిక్రమం = ఇంద్రుని పరాక్రమును మించిన, తం = ఆరఘుమహారాజును, యైః = ఏ యేనుఁగులచేత, అన్యాన్ = ఇతర రాజులను, ఉపరురోధ = అరికట్టెనో, అట్టి, భిన్నకటైః - భిన్న = మదముగాఱుచున్న - కటైః = గండస్థలములుగల, నాగైః = ఏనుఁగులచేత, భేజే = సేవించెను.

తా.—కామరూపదేశరాజు తనమీఁదికి ఇంద్రుని గెలిచిన రఘుమహారాజు రాఁగా నే అంతవఱకు తాను తన కడమపగతురను మదముతోడిగండములుగల యేయేనుఁగులచేత జయించెనో ఆయేనుఁగులను ఆయనకు కానుకగా అర్పించి శరణుఁజొచ్చెను.—రఘువు శూరులకును శూరుఁడు అని భా.

వ్యా.—తమితి.—కామరూపాణాం నామ దేశానాం ఈశః, అత్యాఖణ్డలవిక్రమ మతీన్ద్రపరాక్రమం, తం రఘుం, భిన్నాః ప్రవృత్తమదాః - కటాః గణ్డాః - యేషాం తైః, నాగై ర్గజైః సాధనైః- భేజే - నాగాన్ దత్త్వా శరణం గత ఇత్యర్థః; కీదృశైః - యై ర్నాగైః, అన్యాన్ రఘువ్యతిరిక్తాన్ నృపాన్, ఉపరురోధ; శూరాణా మపి శూరో రఘు రితి భావః.

కామరూపేశ్వర స్తస్య హేమపీఠాధిదేవతాం
రత్నపుష్పోపహారేణ చ్ఛాయా మానర్చ పాదయోః. 84

టీక.—కామరూపేశ్వరః = కామరూపదేశపురాజు, హేమ...తాం - హేమపీఠ = బంగారపుఁబీఁటకు - అధిదేవతాం = అధిష్ఠానదేవత యైనదానిని, తస్య = ఆరఘుమహారాజుయొక్క, పాదయోః = అడుగులయొక్క, ఛాయాం = కాంతిని, రత్న...ణ - రత్న = మణులనెడి - పుష్ప = పూవులయొక్క - ఉపహారేణ = సమర్పణముచేత, ఆనర్చ = పూజచేసెను.

తా.—కామరూపదేశపురాజు బంగారపుఁబీఁటమీఁద పర్విన రఘుమహారాజ పాదకాంతిని దేవతనుంబోలె, పుష్పములకు బదులుగా రత్నములతో పూజించెను,

వ్యా.—కామరూపేతి.—కామరూపేశ్వరః, హేమపీఠస్యాధిదేవతాం, తస్య రఘోః, పాదయోః, ఛాయాం కనకమయపాదపీఠవ్యాపినీం కాన్తిం, రత్నాన్యేవ పుష్పాణి - తేషా ముపహారేణ సమర్పణేన, ఆనర్చ పూజయామాస.

ఇతి జిత్వా దిశో జిష్ణు ర్న్యవర్తత రథోద్ధతం
రజో విశ్రామయ న్రాజ్ఞాం ఛత్రశూన్యేషు మౌళిషు. 85

టీక.—జిష్ణుః = జయశీలుఁడైన, సః = ఆరఘుమహారాజు, ఇతి = ఈవిధముగా, దిశః = దిక్కులను, జిత్వా = గెలిచి, రథోద్ధతం - రథ = తేరులచే - ఉద్ధతం = రేపఁబడిన, రజః = ధూళిని, రాజ్ఞాం = రాజులయొక్క, ఛత్రశూన్యేషు - ఛత్ర = గొడుగుచేత - శూన్యేషు = కొఱవడిన, మౌళిషు = సిగలయందు, విశ్రామయన్ = నిలుపుచు, న్యవర్తత = వెనుకకు మరలెను.

తా.—జయశీలుఁడు రఘుమహారాజు ఈప్రకారమున ఎల్లదిక్కులను జయించి, తాను ఏకచ్ఛత్రాధిపతి యగుటంజేసి తనమ్రోల నితరరాజులు ఛత్రముం దాల్పరు గావున వారిసిగలయందు తనతేరిధూళి వ్రాలి నిలుచుచుండఁగా తనరాజధానికి మరలెను.

వ్యా.—ఇతీతి.—జిష్ణుః జయశీలః * 'గ్లాజిస్థశ్చ గ్స్నుః' ఇతి గ్స్నుప్రత్యయః, స రఘుః, ఇ త్థం, దిశః, జిత్వా, రథైః ఉద్ధతం, రజః, ఛత్రశూన్యేషు రఘోరేకచ్ఛత్రత్వా దితి భావః, రాజ్ఞాం, మౌళిషు సంయతకేశేషు * 'చూడా కిరీటం కేశాశ్చ సంయతా మౌళయః కచా' ఇ త్యమరః - శిఖా స్వి త్యర్థః, విశ్రామయన్ సంక్రామయ న్ని త్యర్థః, న్యవర్తత నివృత్తః.

స విశ్వజిత మాజహ్రే యజ్ఞం సర్వస్వదక్షిణమ్;
ఆదానం హి విసర్గాయ సతాం వారిముచా మివ. 86

టీక.—సః = ఆరఘుమహారాజు, సర్వ...ణం - సర్వస్వ = సర్వధనమును - దక్షిణం = దక్షిణగాఁగలిగిన, విశ్వజితం = విశ్వజిత్తను పేరిటి, యజ్ఞం = జన్నమును, ఆజహ్రే = చేసెను; తథా హి = అది సరియే కదా, సతాం = సాధువులకు, వారిముచామ్ ఇవ = మేఘములకుంబోలె, ఆదానం = పుచ్చుకొనుట, విసర్గాయ హి = ఇచ్చుటకొఱకేకదా.

తా.—అనంతరము ఆరాజు, సర్వధనము దక్షిణగాఁగలదైన విశ్వజిత్తనెడి యాగమును చేసెను. సాధువులు ధన మార్జించుట సత్పాత్రమునకు ఇచ్చుటకే కదా.

వ్యా.—స ఇతి.—స రఘుః, సర్వస్వం దక్షిణా యస్య తం సర్వస్వదక్షిణం * 'విశ్వజి త్సర్వదక్షిణ' ఇతి శ్రుతేః, విశ్వజితం నామ, యజ్ఞమ్, ఆజహ్రే కృతవా ని

త్యర్థః; యుక్తం చైతదిత్యాహ - సతాం సాధూనాం, వారిముచాం మేఘానామివ, ఆదానమ్ ఆర్జనం, విసర్గాయ త్యాగాయ హి - సత్పాత్రవినియోగాయే త్యర్థః.

సత్రాన్తే సచివసఖః పురస్క్రియాభి
ర్గుర్వీభిః శమిత పరాజయ వ్యలీకాన్
కాకుత్స్థ శ్చిరవిరహోత్సుకావరోధా
న్రాజన్యాం త్స్వపురనివృత్తయేఽనుమేనే. 87

టీక.—కాకుత్స్థః = రఘుమహారాజు, సత్రాన్తే - సత్ర = విశ్వజిద్యాగము యొక్క - అన్తే = కడపటను, సచివసఖః సన్ - సచివ = మంత్రులకు - సఖః సన్ = మిత్రుఁడై, గుర్వీభిః = అధికములయిన, పురస్క్రియాభిః = సత్కారములచేత, శమి...కాన్ - శమిత = ఆర్పఁబడిన - పరాజయ = ఓటమిచేతనయిన - వ్యలీకాన్ = దుఃఖముకలవారును, చిర...ధాన్ - చిర = బహుకాలమందలి - విరహ = ఎడఁబాపుచేత - ఉత్సుక = ఉవ్విళ్లూరుచున్న - అవరోధాన్ = అంతఃపురస్త్రీలుకలవారును, (అయిన), రాజన్యాన్ = రాజులను, స్వ...యే, స్వ = తమవైన - పుర = పట్టణములకు - నివృత్తయే = పోవుటకు, అనుమేనే = అంగీకరించెను.

తా.—యాగము ముగియఁగానే రఘుమహారాజు దిగ్విజయములో తనకు ఓడినవారై తన పరివారములోఁ జేరి వచ్చియున్న రాజులను ఆయోటమిదుఃఖము ఆఱిపోవునట్లుగా మంత్రిసమేతుఁడై మిక్కిలి గొప్పగా సత్కరించినవాఁడై, చిరకాలమునుండి వారిని బాసిన దుఃఖము వారిభార్యలకుఁ దీఱునట్లుగా వారిని తమతమ నగరములకు పోవుటకు సెలవిచ్చెను.

వ్యా.—సత్రాన్త ఇతి.—కాకుత్స్థః రఘుః, సత్రాన్తే యజ్ఞాన్తే * 'సత్రమాచ్ఛాదనే యజ్ఞే సదాదానే వనేఽపి చే' త్యమరః, సచివానాం సఖా సచివసఖః సన్ - తేషా మత్యన్తానుసరణార్థ్యతనార్థం రాజ్ఞః సఖిత్వవ్యపదేశః * 'రాజాహస్సఖిభ్య ష్టజి' తి టచ్, గుర్వీభిః, పురస్క్రియాభిః పూజాభిః, శమితం పరాజయేన య - ద్వ్యలీకం దుఃఖం - వైలక్షణ్యం వా - త ద్యేషాం తాన్ శమితపరాజయవ్యలీకాన్ * 'దుఃఖే వైలక్షణ్యే వ్యలీక మి' తి యాదవః, చిరవిరహేణ - ఉత్సుకాః ఉత్కణ్ఠితాః - అవరోధాః అన్తఃపురాఙ్గనాః - యేషాం తాన్, రాజ్ఞోఽపత్యాని రాజన్యాః క్షత్రియాః - తాన్ * 'రాజ శ్వశురా ద్య ది' తి యత్ప్రత్యయః * 'మూర్ధాభిషిక్తో రాజన్యో బాహుజః క్షత్రియో విరా డి' త్యమరః, స్వపురం ప్రతి - నివృత్తయే గమనాయ, అనుమేనే అనుజ్ఞాతవాన్.

తే రేఖాధ్వజకలశాతపత్రచిహ్నం
సమ్రాజ శ్చరణయుగం ప్రసాదలభ్యం
ప్రస్థానప్రణతిభి రఙ్గుళీషు చక్రు
ర్మౌళిస్రక్చ్యుతమకరన్దరేణుగౌరమ్. 88

టీక.— తే = ఆరాజులు, రేఖా...హ్నం— రేఖా = గీఱలుగానున్న - ధ్వజ = టెక్కెములును - కలశ = గిండ్లును - ఆతపత్ర = గొడుగులును - చిహ్నం = గుర్తులు గాఁగలదియు, ప్రసాదలభ్యం - ప్రసాద = అనుగ్రహముచేతనే - లభ్యం = పొందఁదగినదియు, (నయిన), సమ్రాజః = సార్వభౌముఁడగు రఘుమహారాజుయొక్క, చరణయుగం - చరణ = అడుగులయొక్క - యుగం = జతను, ప్రస్థా...భిః— ప్రస్థాన = ప్రయాణకాలమందలి - ప్రణతిభిః = నమస్కారములచేత, అఙ్గుళీషు - వ్రేళ్లయందు, మౌళి...రం— మౌళి = సిగలయందలి - స్రక్ = పూదండలనుండి - చ్యుత = జాఱిన - మకరన్ద = పూఁదేనెలచేతను - రేణు = పుప్పొడులచేతను, గౌరం = పసుపువన్నెగలదానినిగా, చక్రుః = చేసిరి.

తా.— సార్వభౌముఁడయిన యారఘుమహారాజునకు పాదములయందు టెక్కెపు రేఖ, గిండిరేఖ, గొడుగురేఖయు, నుండినవి. అవి అట్టి మహాపురుషులకే గాని మఱెవ్వరికిని యుండవు. కావున అవియే యాతనిపాదములకు గుర్తుగా నుండెను. మఱియు అతని యనుగ్రహము పొందనివారికి ఆపాదములను స్పృశింప శక్యము గాదు. అట్టియాపాదములకు ఆరాజులు ప్రణమిల్లి నిజనగరములకుం దరలిరి. వారు పలువు రయినందునను అత్యంత భక్తివినయములతో ఆపాదములకు తమశిరములు సోఁక మ్రొక్కినందునను వారి సిగదండలయందలి పూఁదేనెయుం బుప్పొడియుం గప్పఁగా వానివ్రేళ్లంతయు ఒక్కటియే పసుపువన్నె యాయినవి.

వ్యా.— త ఇతి.— తే రాజన్యాః, రేఖా ఏవ ధ్వజా శ్చ కలశా శ్చ ఆతపత్రాణి చ ధ్వజాద్యాకారరేఖా ఇత్యర్థః - తాని చిహ్నాని యస్య త త్తథోక్తం, ప్రసాదే నైవ లభ్యం ప్రసాదలభ్యం, సమ్రాజః సార్వభౌమస్య రఘోః, శ్చరణయుగం, ప్రస్థానే ప్రయాణసమయే - యాః - ప్రణతయః నమస్కారాః - తాభిః కరణైః, అఙ్గుళీషు, మౌళిషు కేశబన్ధేషు - యాః - స్రజః మాల్యాని - తాభ్యః - చ్యుతైః - మకరన్దైః పుష్పరసైః - రేణుభిః పరాగై శ్చ - గౌరం గౌరవర్ణం, చక్రుః. ప్రహర్షిణీవృత్తమ్.

ర ఘు వం శే

పం చ మ స్స ర్గః.

త మధ్వరే విశ్వజితి క్షితీశం నిశ్శేష విశ్రాణిత కోశజాతమ్
ఉపాత్తవిద్యో గురుదక్షిణార్థీ కౌత్సః ప్రపేదే వరతన్తుశిష్యః.

టీక.—విశ్వజితి=విశ్వజిత్తను పేరి, అధ్వరే = జన్నమునందు, నిశ్శే...తం— నిశ్శేష = మిగతలేకుండ - విశ్రాణిత = ఈఁబడిన - కోశ = ధనరాసులయొక్క - జాతం = సమూహముగలిగిన, తం క్షితీశం = ఆ రఘుమహారాజును, ఉపాత్తవిద్యః - ఉపాత్త = నేర్వఁబడిన - విద్యః = విద్యలుకలవాఁడు, వర...ష్యః—వరతన్తు=వరతంతుమహామునియొక్క - శిష్యః = చట్టు, కౌత్సః = కౌత్సుఁడనువాఁడు, గురు...సన్— గురుదక్షిణా = గురుదక్షిణను - అర్థీ సన్ = వేఁడువాఁడై, ప్రపేదే = చేరెను.

తా.—కలధనము లన్నియు ఆవిశ్వజిద్యాగమున దానము చేసి రిక్తుఁడై యున్న యా రఘుమహారాజు కడకు వరతంతుమునివలన సమస్తవిద్యాగ్రహణమును పూర్తి గావించుకొన్నవాఁడు తచ్ఛిష్యుఁడు కౌత్సుఁ డనువాఁడు గురుదక్షిణ యాచించుటకై వచ్చెను.

వ్యా.—తమితి.—విశ్వజితి విశ్వజిన్నామకే, అధ్వరే యజ్ఞే * 'యజ్ఞః సవోఽధ్వరో యాగ' ఇత్యమరః, నిశ్శేషం యథా తథా - విశ్రాణితం దత్తం * శ్రణ దానే చురాదిః - కోశానామ్ అర్థరాశీనాం - జాతం సమూహో - యేన తం తథోక్తం * 'కోశోఽస్త్రీ కుట్మలే ఖడ్గపిధానేఽర్థౌఘదివ్యయోః' ఇత్యమరః * 'జాతం జనిసమూహయోః' ఇతి శాశ్వతః - ఏతేన కౌత్సస్యానవసరప్రాప్తత్వం సూచయతి, తం క్షితీశం రఘుం, ఉపాత్తవిద్యః లబ్ధవిద్యః, వరతన్తోః శిష్యః, కౌత్సః ఋషిః * 'ఋష్యన్ధకే' త్యణ్ - ఇఞోఽపవాదః, గురుదక్షిణార్థీ సన్ * 'పుష్కరాదిభ్యో దేశే' ఇత్యత్ర 'అర్థాచ్చాసన్నిహితే తదన్తాచ్చే' తి ఇనిః - అప్రత్యాఖ్యేయ ఇతి భావః, ప్రపేదే ప్రాప. అస్మిన్సర్గే వృత్తముపజాతిః - లక్షణం తు -

'స్యాదిన్ద్రవజ్రా యది తౌ జగౌ గః । ఉపేన్ద్రవజ్రా జతజాస్తతో గౌ.
అనన్తరోదీరితలక్ష్మభాజః । పాదౌ యదీయావుపజాతయస్తాః.' ఇతి లక్షణాత్.

స మృణ్మయే వీతహిరణ్మయత్వాత్
పాత్రే నిధా యార్ఘ్యమనర్ఘశీలః
శ్రుతప్రకాశం యశసా ప్రకాశః
ప్రత్యుజ్జగా మాతిథి మాతిథేయః. 2

టీక.—అనర్ఘ శీలః - అనఘః = వెలలేని - శీలః = స్వభావముగలవాఁడును, యశసా = కీర్తిచేత, ప్రకాశః = వెలుఁగుచున్న వాఁడును, అతిథేయః = అతిథులయందు సాధువును, (అయిన), సః = ఆరఘుమహారాజు, వీత...త్ - వీత = (దత్తమై) పోయినట్టి - హిరణ్మయత్వాత్ = బంగారుపాత్రములుకలవాఁడగుటవలన, మృణ్మయే = మట్టిదయిన - పాత్రే = పాత్రమునందు, అర్ఘ్యం = పూజాద్రవ్యమును, నిధాయ = ఉంచుకొని, శ్రుతప్రకాశం - శ్రుత = శాస్త్రములచేత - ప్రకాశమ్ = ప్రసిద్ధుఁడయిన, అతిథిం = అభ్యాగతునికి (కౌత్సునికి), ప్రత్యుజ్జగామ = ఎదురేఁగెను.

తా.—అంతట మిక్కిలి దొడ్డ స్వభావముగలవాఁడును కీర్తిచే వెలుంగుచున్న వాఁడును అతిథిపూజాపరాయణుఁడును అయిన యారఘుమహారాజు బంగారుపాత్రములన్నియు దత్తములయి పోయినందున మట్టి పాత్రములో పూజాద్రవ్యము లుంచుకొన్న వాఁడై అభ్యాగతునికి ఆకౌత్సునికి ఎదురుగా నేఁగెను.

వ్యా.—స ఇతి.—అనఘశీలః అమూల్యస్వభావః - అసాధారణస్వభావ ఇత్యర్థః * 'మూల్యే పూజావిధా వర్ఘః' - 'శీలం స్వభావే సద్వృత్తా వి'తి చామరః, యశసా కీర్త్యా, ప్రకాశత ఇతి ప్రకాశః * పచాద్యచ్, అతిథిషు సాధుః ఆతిథేయః * 'ప థ్యతిథి వసతీ'తి ఢఞ్ప్రత్యయః, స రఘుః, హిరణ్యస్య వికారో హిరణ్మయం *'దాణ్డినాయ నే'త్యాదినా నిపాతః, వీతహిరణ్మయత్వాత్ అపగతసువర్ణపాత్రత్వాత్ - యజ్ఞస్య సర్వస్వదక్షిణాకత్వా దితిభావః, మృణ్మయే మృద్వికారే, పాత్రే, అఘార్థ మిదమ్ అఘ్యర్ఘం * 'పాదార్ఘాభ్యాం చే'తి యత్ప్రత్యయః - పూజార్థం ద్రవ్యం, నిధాయ, శ్రుతేన శాస్త్రేణ- ప్రకాశం ప్రసిద్ధం * '(శ్రుతం శాస్త్రావధృతయో రి'త్యమరః 'ప్రకాశోఽతి ప్రసిద్ధేఽపీ' త్యమరః, అతిథిమ్ అభ్యాగతం కౌత్సం * 'అతిథి ర్నా గృహాగత'ఇ త్యమ రః, ప్రత్యుజ్జగామ.

త మర్చ్యయిత్వా విధివ ద్విధిజ్ఞ
స్తపోధనం మానధనాగ్రయాయీ
విశాంపతి ర్విష్టరభాజ మారాత్
కృతాఞ్జలిః కృత్యవి ది త్యువాచ. 3

టీక.—విధిజ్ఞః = శాస్త్రజ్ఞుండును, మాన...యీ - మాన = పరువే - ధన = ధనముగాఁగలవారిలో - అగ్రయాయీ = ముందుఁబోవువాఁడును, కృత్యవిత్ = కార్యజ్ఞుఁడును, (అయిన), విశాంపతిః = నరేశ్వరుఁడు (రఘుమహారాజు), విష్టరభాజం - విష్టర = ఆసనమును - భాజం = పొందిన, తం తపోనిధిం = ఆ కౌత్సఋషిని, విధివత్ = యథాశాస్త్రముగ, అభ్యర్చ్య = పూజించి, ఆరాత్ = చెంతను, కృ...సన్ - కృత = చేయఁబడిన - అఞ్జలిః సన్ = కేలుమోడ్పుకలవాఁడై, ఇతి = చెప్పఁబోవు తీరున, ఉవాచ = పలికెను.

తా.—శాస్త్రజ్ఞుఁడును పరువుగలవారిలో మొదటివాఁడును చేయవలసిన సత్కారమును ఎఱిఁగినవాఁడును అయిన యారఘుమహారాజు ఆకౌత్సమునిని పీఁటపై కూర్చుండఁజేసి శాస్త్రోక్తవిధానమున పూజించి చెంతను చేతులు జోడించుకొని ఈరీతిని పలికెను.

వ్యా.—త మితి.—విధిజ్ఞః శాస్త్రజ్ఞః - అకరణే ప్రత్యవాయభీరు రి త్యర్థః, మానధనాగ్రయాయీ - మాన ఏవ ధనం యేషాం తేషాం మానినామ్ - అగ్రయాయీ అగ్రేసరః రఘుః * 'ద్వౌ విశౌ వైశ్యమనుజా వి'త్యమరః, విష్టరభాజమ్ ఆసనగతం-ఉపవిష్ట మి త్యర్థః * 'విష్టరో విటపీ దర్భముష్టిః పీఠాద్య మాసన మి'త్యమరః *'వృక్షాసనయో ర్విష్టర' ఇతి నిపాతః, తం తపోధనం కౌత్సం, విధివత్ యథార్హం-యథాశాస్త్ర మి త్యర్థః-* 'తదర్హ మి'తి వతిప్రత్యయః, అభ్యర్చ్య, ఆరాత్ సమీపే * 'ఆరాద్దూరసమీపయో రి'త్యమరః, కృతాఞ్జలిః సన్, ఇతి వక్ష్యమాణప్రకారేణ ఉవాచ.

అప్యగ్రణీ ర్మన్త్రకృతా మృషీణాం కుశాగ్రబుద్ధే కుశలీ గురుస్తే
యత స్త్వయా జ్ఞాన మశేష మాప్తం లోకేన చైతన్యమి వోష్ణరశ్మేః ?

టీక.—హే కుశాగ్రబుద్ధే = ఓయి దర్భమొనవంటి (సూక్ష్మ) బుద్ధిగలవాఁడా, యతః = ఏయొజ్జవలన, త్వయా = నీచేత, అశేషం = సమస్తమయిన, జ్ఞానం = తెలివి, లోకేన = జనముచేత, ఉష్ణరశ్మేః = వేఁడివెలుఁగువలన, చైతన్యమివ = మెలఁకువవలె, ఆప్తం = పొందఁబడెనో, (ఆతఁడు), మన్త్రకృతాం = మన్త్రద్రష్టలయిన, ఋషీణాం = ఋషులలోపల, అగ్రణీః = శ్రేష్ఠుఁడయిన, తే = నీయొక్క, గురుః = ఒజ్జ, కుశలీ అపి - క్షేమముగలవాఁడా.

తా.—దర్భమొనవంటి సూక్ష్మబుద్ధికల యోకౌత్సమునీ, సూర్యునివలన జనుఁడు మెలఁకువను పొందినట్లుగా ఏగురువువలన నీవు సమస్తమయిన తెలివిని పొందితివో ఆయన మన్త్రద్రష్టలలో మొదటివాఁడు కుశలముగా నున్నాఁడా?

వ్యా.—అప్యగ్రణీ రితి.—హే కుశాగ్రబుద్ధే * 'కుశాగ్రీయమతిః ప్రోక్తస్సూక్ష్మదర్శీ చ యః పుమా ని' తి హలాయుధః, మన్త్రకృతాం మన్త్రద్రష్టౄణాం * 'సు కర్మ పాప మన్త్రే' త్యాదినా క్విప్, ఋషీణా మగ్రణీః శ్రేష్ఠః, తే తవ, గురుః, కుశల్యపి క్షేమవాన్ కిమ్ - అపిః ప్రశ్నే * 'గర్హా సముచ్చయ ప్రశ్న శఙ్కా సంభావనా స్వపీ' త్యమరః, యతః యస్మాత్, గురోః, త్వయా, అశేషం జ్ఞానం లోకేన, ఉష్ణరశ్మేః సూర్యాత్, చైతన్యం ప్రబోధ, ఇవ, ఆత్తం స్వీకృతమ్.

కాయేన వాచా మనసాఽపి శశ్వ
ద్యత్సంభృతం వాసవధైర్యలోపి
ఆపాద్యతే న వ్యయ మన్తరాయైః
కచ్చిన్మహర్షే స్త్రివిధం తప స్తత్ ? 5

టీక.— కాయేన = దేహమును శుష్కింపఁజేయునవైన యుపవాసాదుల చేతను, వాచా = వేదపాఠముచేతను, మనసా అపి = గాయత్రీ జపాదికముచేతను, వాస...పి—వాసవ = ఇంద్రునియొక్క - ధైర్య = ధైర్యమును - లోపి = పోఁగొట్టునదైన, యత్ = ఏతపస్సు, శశ్వత్ = సదా, సంభృతం = కూర్పఁబడెనో, మహర్షేః = వరతంతుఋషియొక్క, త్రివిధం=వాఙ్మనఃకాయసాధ్యమయిన, తత్ తపః=ఆతపస్సు, అన్తరాయైః = (ఇంద్రుఁడుపంపిన యచ్చరలను శపించుట మొదలయిన) విఘ్నముల చేత, వ్యయం = నాశమును, నాపాద్యతే కచ్చిత్ =పొందింపఁబడకయున్నది గదా?

తా.—ఎవరేని అత్యంతోగ్రముగా తపస్సుచేయునపుడెల్ల ఇంద్రుఁడు ఆతపోమహిమచేత వారికి తనపదము కలుగుననియు తనకు తొలఁగుననియు భయపడి వారికి తపోభంగము కావించుటకై అచ్చరలను పంపును. ఆతపస్వులు ధీరులేని ఆయచ్చరలను శపింతురు. దానంజేసి వారికి తపస్సు కొంత వ్యయమై పోవును. అంతట ఇంద్రునిభయమునుం గొంత తీఱును.—దీని ననుసంధించిన ప్రశ్నయిది.—మీగురువు మనోవాక్కాయములచే ఇంద్రునికి భయ మగునట్లుగా సర్వదా చేయుచున్న తపస్సునకు అచ్చరలను శపించుట లోనగు కారణములచేత వ్యయము కలుగకయున్నదిగదా?

వ్యా.—కాయే నేతి.—కాయేన ఉపవాసాదికృచ్ఛ్రచాన్ద్రాయణాదినా, వాచా వేదపాఠేన, మనసా గాయత్రీజపాదినాఽపి, కరణేన, వాసవస్య ఇన్ద్రస్య - ధైర్యం - లుమ్పతి ఛిన త్తీతి వాసవధైర్యలోపి - స్వపదాపహార శఙ్కాజనక మి త్యర్థః, యత్తపః, శశ్వ దసకృత్ * 'ముహుః పునఃపునః శశ్వ దభీక్ష్ణ మసకృ త్సమా' ఇ త్యమ

రః, సంభృతం సంచితం, మహర్షీణాం ర్వరతస్తైః, త్రివిధం వా బ్రహ్మణః కాయజం, తత్ తపః, అన్తరాయైః విఘ్నైః - ఇన్ద్రప్రేషితాప్సరశ్శాపాదిభిః, శ్శయం, నాపాద్యతే కచ్చిత్ న నీయతే కిం * 'కచ్చి త్కామప్రవేదనే' - 'విఘ్నోఽన్తరాయః ప్రత్యూహః' ఇతి చామరః.

ఆధారబన్ధప్రముఖైః ప్రయత్నైః
సంవర్ధితానాం సుతనిర్విశేషమ్
కచ్చిన్న వాయ్వాది రుపప్లవో వః
శ్రమచ్ఛిదా మాశ్రమపాదపానామ్ ? 6

టీక.—ఆధా...ఖైః—ఆధార = పాదులయొక్క - బన్ధ = కట్టుటయే - ప్రముఖైః = మొదలుగాఁగల, ప్రయత్నైః = ఉపాయములచేత, సుత...థా—సుత = పుత్త్రులకంటె - నిర్విశేషం యథాతథా = విశేషములేనియట్లుగా, సంవర్ధితానాం = పెంపఁబడినవైన, శ్రమచ్ఛిదాం - శ్రమ = ఆయాసమును - ఛిదాం = పోఁగొట్టునవైన, వః = మీయొక్క, ఆశ్ర...నాం - ఆశ్రమ = మునిపల్లెయందలి - పాదపానాం = చెట్లకు, వాయ్వాదిః - వాయు = గాలి - ఆదిః = మొదలుగాఁగలయట్టి, ఉపప్లవః = కీడు, న కచ్చిత్ = లేదు గదా.

తా.—పాదులు చేయుట, నీరు పోయుట, లోనగు నుపాయములచే మీబిడ్డల నుంబోలె మీరు పెంచినవై బడలికను పోఁగొట్టునట్టి వయిన మీ యాశ్రమవృక్షములకు విసరుగాలి లోనగు నుపద్రవములు ఏమియు లేవు గదా?

వ్యా.—ఆధా రేతి.—ఆధారబన్ధప్రముఖైః ఆలవాల నిర్మాణాదిభిః, ప్రయత్నై రుపాయైః * 'ఆధార ఆలవాలేఽమ్బుబన్ధేఽధికరణేఽపి చే' తి విశ్వః, సుతేభ్యో నిర్గతో విశేషోఽతిశయో యస్మిన్ కర్మణి త త్తథా సుతనిర్విశేషమ్-అవైషమ్యం యథా తథే త్యర్థః, సంవర్ధితానాం, శ్రమచ్ఛిదాం శ్రమాపనోదకానాం, వః యుష్మాకమ్, ఆశ్రమపాదపానాం ఆశ్రమస్థవృక్షాణాం, వాయ్వాదిః ఆదిగ్రహణా ద్దవానల మత్తగజాదిః, ఉపప్లవః బాధా, న కచ్చిత్ నాస్తి కిమ్.

నిర్వర్త్యతే యైర్నియమాభిషేకో
యేభ్యో నివాపాఞ్జలయః పితౄణాం
తాన్యుఞ్ఛషష్ఠాఙ్కితసైకతాని
శివాని వ స్తీర్థజలాని కచ్చిత్ ?

టీక.—ర్యైః = ఏతీర్థజలములచేత, నియ...కః—నియమ = నియమపూర్వకమయిన - అభిషేకః = స్నానము, నిర్వర్త్యతే = నెఱవేర్పఁబడుచున్నదో, యేభ్యః = ఏతీర్థజలములనుండి, (ఉద్ధృత్య = ఎత్తి), పితౄణాం = పితృదేవతలకు, నివా...యః = తర్పణాంజలులు, (నిర్వర్త్యన్తే = నెఱవేర్పఁబడుచున్నవో,) ఉఞ్ఛ...ని—ఉఞ్ఛ = పఱిగధాన్యములయందు - షష్ఠ = ఆఱవపాలిచేత - అఙ్కిత = గుఱుతులుకలవిగాచేయఁబడిన, సైకతాని = ఇసుకదిబ్బలుగలవి, వః = మీయొక్క, తాని తీర్థజలాని = ఆతీర్థజలములు, శివాని కచ్చిత్ = భద్రములు గదా.

తా.—మీకు నిత్యస్నానములకును పితృతర్పణములకును ఉపయోగపడునవియు ఇసుకతిన్నెలయందు మీపఱిగధాన్యములలో (రేని కో రయిన) రాజాఱవపాలియొక్క రాసులు గలవియు నగు మీతీర్థోదకములు భద్రములు గదా?

వ్యా.—నిర్వర్త్యత ఇతి.—యైః తీర్థజలైః, నియమాభిషేకః నిత్యస్నానం, నిర్వర్త్యతే నిష్పాద్యతే, యేభ్యః జలేభ్యః - ఉద్ధృత్యేతి శేషః, పితౄణా మగ్నిష్వాత్తాదీనాం, నివాపాఞ్జలయః తర్పణాఞ్జలయః * 'పితృదానం నివాపః స్యా' దిత్యమరః, నిర్వర్త్యన్తే, ఉఞ్ఛేషు ప్రకీర్ణోద్ధృతధాన్యేషు - ఉఞ్ఛో నామ ప్రకీర్ణానాం 'ధాన్యానా మేకైకశ ఉద్ధరణం - షష్ఠైః షష్ఠభాగైః - పాలకత్వా ద్రాజగ్రాహ్యైః - అఙ్కితాని - సైకతాని పులినాని - యేషాం తాని తథోక్తాని, వో యుష్మాకం, తాని తీర్థజలాని, శివాని భద్రాణి కచ్చిత్ - అనుపప్లవాని కిమి త్యర్థః * 'ఉఞ్ఛో ధాన్యాంశ కాదానం కణిశాద్యర్జనం శిల మి' తి యాదవః * 'షష్ఠాష్టమాభ్యాం ఞ చే' తి షష్ఠశబ్దా ద్భాగార్థే ఽన్ప్రత్యయః - అత ఏవ పూరణార్థత్వాత్ * 'పూరణగుణే' త్యాదినా షష్ఠీసమాసప్రతిషేధః, సికతా ఏషు స న్తీతి సైకతాని * 'సికతా శర్కరాభ్యాం చే' త్యణ్.

క్రియానిమిత్తే ష్వపి వత్సలత్వా దభగ్నకామా మునిభిః కుశేషు [8
తదఙ్కశయ్యాచ్యుతనాభినాళా కచ్చి న్మృగీణా మనఘా ప్రసూతిః?

టీక.—క్రియా...పి—క్రియా = అనుష్ఠానములకు, నిమిత్తే ష్వపి = సాధనములయినను, కుశేషు = దర్భలయందు, మునిభిః = ఋషులచేత, వత్సలత్వాత్ = అనురక్తివలన, అభగ్నకామా - అభగ్న = కొట్టఁబడనటువంటి - కామా = ఇచ్ఛగలదియు, తద...లా—తత్ = ఆఋషులయొక్క - అఙ్క = తొడలనెడి - శయ్యా = పడకలయందు - చ్యుత = ఊడిపడినట్టి - నాభినాళా = బొడ్డుచేరులు గలదియు, (నయిన), మృగీణాం = ఆఁడుజింకలయొక్క, ప్రసూతిః = సంతతి, అనఘా కచ్చిత్ = అపాయము లేనిదై యున్నది గదా.

తా.—అనుష్ఠాన సాధనములయిన దర్భలను మేయుచున్నను ఏలేడిపిల్లలను ప్రేమాతిశయముచేత నివారింపక, మునీశ్వరులు, వానిబొడ్డుచేరులను పాములు తినకుండుటకై ఆచేరులు తమంతట వారితొడలపై ఊడిపడునట్లుగా, ఒడులలో పరుండఁబెట్టుకొని పెంతురో, ఆ లేడిపిల్లలకు సేమము గదా?

వ్యా.—క్రియేతి.—క్రియానిమిత్తేష్వ అనుష్ఠానసాధనే ష్వపి, కుశేషు, మునిభిః, వత్సలత్వాత్ మృగస్నేహాత్, అభగ్నకామా అప్రతిహతేచ్ఛా, తేషాం మునీనాం-అఙ్కా ఏవ శయ్యాః - తాసు చ్యుతాని నాభినాళాని యస్యాః సా తథోక్తా * 'నాళో నాళ మథాస్త్రియా మి' త్యమరః, మృగీణాం, ప్రసూతిః సంతతిః, అనఘా అవ్యసనా కచ్చిత్ అనపాయినీ కి మిత్యర్థః * 'దుఃఖైనూవ్యసనే ష్వఘ మి'తి యాదవః, తే హి వ్యాళభయా ద్దశరాత్ర మఙ్క ఏవ ధారయన్తి.

నివారపాకాదికడఙ్గరీయై రామృశ్యతే జానపదై ర్న కచ్చిత్,
కాలోపపన్నాతిథికల్ప్యభాగం వన్యం శరీరస్థితిసాధనం వః? 9

టీక.—కాలో...గం - కాల = తగినకాలములయందు - ఉపపన్న = వచ్చినట్టి - అతిథి = అభ్యాగతులకు - కల్ప్య = చేయఁదగిన - భాగం = పాళ్లుగలదియు, వన్యం = అడవిలోఁబుట్టినదియు, వః = మీకు, శరీ...నం - శరీర = దేహముయొక్క - స్థితి = నిలుకడకు - సాధనం = సాధకమును, (అయిన), నీ...ది - నీవారపాక = నివ్వరిధాన్యమే - ఆది = మొదలుగాఁగలది, జానపదైః = దేశములనుండి వచ్చిన, కడఙ్గరీయైః = పొల్లుకసవు మేయున వైనవృషభాదులచేత, నామృశ్యతే కచ్చిత్ = తాఁకఁబడకయున్నది గదా.

తా.—అడవిలో తనంతట పండి మీజీవనమునకును మీయిండ్లకు కాలమున వచ్చునట్టి యతిథులకు పెట్టుటకును సాధన మయిన నివ్వరిధాన్యము లోనగుదానిని ఊళ్లనుండి వృషభాదులు వచ్చి తాఁకుట లేదు గదా?

వ్యా.—నీవా రేతి.—కాలేషు యోగ్యకాలేషు - ఉపపన్నానా మాగతానా-మతిథీనాం - కల్ప్యాః భాగా యస్య త త్తథోక్తం, వనే భవం వన్యం, శరీరస్థితేః జీవనస్య సాధనం, వః యుష్మాకం, పచ్యత ఇతి పాకః ఫలం ధాన్య మితి యావత్. నీవారస్య పాకః తృణధాన్యం - తదాది నీవారపాకాది - ఆదిశబ్దా చ్ఛ్యామాకాదిధాన్యసంగ్రహః, జనపదేభ్య ఆగతైః జానపదైః * 'తత ఆగత' ఇ త్యణ్ప్రత్యయః, కడఙ్గరం బుసమ్ అర్హ న్తీతి కడఙ్గరీయాః * 'కడఙ్గర దక్షిణా చ్ఛ చే'తి ఛప్రత్యయః * క

కడంగరో బుసం క్లీబే ధాన్యత్వచి తుషః పుమా నిత్యమరః - తై ర్గోవృపాదిభిః, నాస్పృశ్యతే కచ్చిన్న స్పృశ్యతే కి మి త్యర్థః.

అపి ప్రసన్నేన మహర్షిణా త్వం
సమ్య గ్వినీ యానుమతో గృహాయ?
కాలో హ్యయం సంక్రమితుం ద్వితీయం
సర్వోపకారక్షమ మాశ్రమం తే. 10

టీక.—త్వం = నీవు, ప్రసన్నేన = అనుగ్రహవంతుఁడయిన, మహర్షిణా = వరతంతుమహర్షిచేత, సమ్యక్ = చక్కఁగా, వినీయ = నేర్పఁబడి, గృహాయ = గృహస్థాశ్రమస్వీకారమునకు, అనుమతో౽పి = అంగీకరింపఁబడితివా ఏమి, హి = ఏలయన, తే = నీకు, సర్వో...మం - సర్వ = సమస్తాశ్రమములకును - ఉపకార = ఉపకరించుటయందు - క్షమం = సమర్థమయిన, ద్వితీయమ్ = రెండవదయిన - ఆశ్రమం = ఆశ్రమమును - అనఁగా గార్హస్థ్యమును, సంక్రమితుమ్ = చేరుటకు, అయం = ఇది, కాలః = సమయము.

తా.—నీకు అనుగ్రహపూర్వకముగా వరతంతుమహాముని సకలవిద్యలను చక్కఁగా నేర్పి గృహస్థాశ్రమస్వీకారమునకు అనుజ్ఞ యిచ్చెనా? ఏల యడిగెద ననఁగా— నీకు బ్రహ్మచర్య వానప్రస్థ సన్న్యాసాశ్రమములకు ఉపకారక మయిన గృహస్థాశ్రమమును ప్రవేశించుటకు ఇపుడు కాలము గదా?

వ్యా.—అ పీతి.—కిం చ - త్వం, ప్రసన్నేన మహర్షిణా వరతన్తునా, సమ్యగ్, వినీయ శిక్షయిత్వా - విద్యా ముపదిశ్యే త్యర్థః, గృహాయ గృహస్థాశ్రమం ప్రవేష్టుం * 'క్రియార్థోపపదే'త్యాదినా చతుర్థీ, అనుమతో౽పి అనుజ్ఞాతః కిం, హి యస్మాత్కారణాత్, తే తవ, సర్వేషా మాశ్రమాణాం - బ్రహ్మచారి వానప్రస్థ యతీనామ్ - ఉపకారే - క్షమం శక్తం * 'క్షమం శక్తే హితే త్రిషు'ఇత్యమరః, ద్వితీయమ్ ఆశ్రమం గార్హస్థ్యం, సంక్రమితుం ప్రాప్తుం, అయం, కాలో హి - విద్యాగ్రహణానన్తర్యా త్తస్యేతి భావః * 'కాల సమయ వేలాసు తుమున్'ఇతి తుమున్ప్రత్యయః; సర్వోపకారక్షమ మిత్యత్ర మనుః -

'యథా మాతర మాశ్రిత్య సర్వే జీవన్తి జన్తవః.
వర్తన్తే గృహిణం తద్వ దాశ్రిత్యేతర ఆశ్రమాః.' ఇతి.

త వార్హతో నాభిగమేన తృప్తం
మనో నియోగక్రియ యోత్సుకం మే.

అప్యాజ్ఞయా శాసితు రాత్మనా వా
ప్రాప్తోఽసి సంభావయితుం వనా న్మామ్ ? 11

టీక.—అర్హతః = పూజ్యుఁడవయిన, తవ = నీయొక్క, అభిగమేన = రాక చేత, మే = నాయొక్క, మనః = మనస్సు, తృప్తం = సంతుష్టము, న = కాలేదు, కింతు = మఱి యేమనిన, నియోగక్రియయా - నియోగ = ఆజ్ఞయొక్క - క్రియ యా = చేఁతయందు, ఉత్సుకం = తమకపడుచున్నది; శాసితుః = గురువుయొక్క, ఆజ్ఞయా అపి = ఆజ్ఞచేతనా, ఆత్మనా వా = నీ స్వమతముచేతనా, మాం = నన్ను, సంభావయితుం = గౌరవించుటకు, వనాత్ = అడవినుండి, ప్రాప్తః = వచ్చినవాఁడవు, అసి = అగుచున్నావు (అయితివి.)

తా.—పూజ్యుఁడవు నీవు వచ్చినమాత్రాన నాకు సంతుష్టి కాలేదు. నీవు గురునాజ్ఞచే వచ్చితివా ? లేక, స్వార్థముగానే వచ్చితివా ? నీవు వచ్చినకార్యమును నెఱవేర్చి కృతార్థుఁడను కాఁగోరుచున్నాను.

వ్యా.—కుశలప్రశ్నం విధాయ ఆగమనప్రశ్నం చికీర్షు రాహ - తవేతి.— అర్హతః పూజ్యస్య ప్రశస్తస్య * 'అర్హః ప్రశంసాయా' మితి శతృప్రత్యయః, తవ, అభిగమేన ఆగమనమాత్రేణ, మే మమ, మనః, న తృప్తం న తుష్టం, కింతు, నియోగక్రియయా ఆజ్ఞాకరణే, ఉత్సుకమ్ ఉత్కణ్ఠం * 'ఇష్టార్థోద్యుక్త ఉత్సుక' ఇత్యమరః * 'ప్రసితోత్సుకాభ్యాం తృతీయా చే'తి సప్తమ్యర్థే తృతీయా, శాసితు ర్గురోః, రాజ్ఞయాఽపి ఆజ్ఞయా వా, ఆత్మనా వా స్వతో వా * 'ప్రకృత్యాదిభ్య ఉపసంఖ్యాన మి'తి తృతీయా, మాం, సంభావయితుం బహూకర్తుం, వనాత్ప్రాప్తోఽసి ; గుర్వర్థం వా స్వార్థం వా త్వదాగమన మిత్యర్థః.

ఇ త్యర్ఘ్యపాత్రానుమితవ్యయస్య
రఘో రుదారా మపి గాం నిశమ్య
స్వార్థోపపత్తిం ప్రతి దుర్బలాశ
స్త మి త్యవోచ ద్వరతన్తుశిష్యః. 12

టీక.—అర్ఘ...స్య - అర్ఘ్యపాత్ర = అర్ఘ్య (ము ఇచ్చినమట్టి) పాత్రము చేత - అనుమిత = ఊహింపఁబడిన - వ్యయస్య = సర్వధనత్యాగముగలిగిన, రఘోః = రఘుమహారాజుయొక్క, ఇతి = పూర్వోక్త మయిన, గాం = వాక్కును, ఉదారామపి = ఔదార్యముతో కూడుకొన్నదానినే అయినను, నిశమ్య = విని, వరతన్తుశిష్యః = వరతంతుమునియొక్క శిష్యుఁడు (కౌత్సముని), స్వార్థోపపత్తిం ప్రతి - స్వార్థ = తనప్ర

యాజనముయొక్క - ఉపపత్తిం ప్రతి = సిద్ధిని గూర్చి, దుర్బలాశః సన్ - దుర్బల = మందమయిన - ఆశః సన్ = కోరికకలవాఁడై, తం = ఆరఘుమహారాజునుగూర్చి, ఇతి = ఈచెప్పఁబోవు ప్రకారముగా, అవోచత్ = పలికెను.

తా.—కౌత్సముని 'నీ వచ్చినకార్యమును తెలుపేర్పం గుతూహలపడుచున్నాను,' అని ఔదార్యపూర్వకముగానే రఘుమహారాజు పలికినమాటను వినియుఁ, తనకు అర్ఘ్య మిచ్చిన మట్టిపాత్రవలన రాజు సర్వస్వత్యాగముచే రిక్తుఁడై యున్నాఁ డని యూహించుకొని, తనకార్యము తెలుపుటకు నను నాస యుడిగి, రాజున కిట్లు ఉత్తరము చెప్పెను.

వ్యా.—ఇ తీతి.—అర్ఘ్యపాత్రేణ మృణ్మయపాత్రేణ - అనుమితః - న్యయః సర్వస్వత్యాగో - యస్య తస్య రఘోః, ఇతి ఉక్తప్రకారామ్, ఉదారామ్ ఔదార్యయుక్తా మపి, గాం వాచం 'మనో నియోగక్రియ యోత్సుకం మే' ఇత్యేవంరూపాం * 'స్వర్గేషు పశు వా గ్వజ్ర దిఙ్నేత్ర ఘృణి భూ జలే, లక్ష్యదృష్ట్యా స్త్రియాం పుంసి గౌ' రిత్యమరః, నిశమ్య శ్రుత్వా, వరతన్తుశిష్యః కౌత్సః, స్వార్థోపపత్తిం స్వకార్య సిద్ధిం ప్రతి, దుర్బలాశః సన్ మృణ్మయపాత్రదర్శనాత్ శిథిలమనోరథః సన్, తం రఘుం, ఇతి వక్ష్యమాణప్రకారేణ, అవోచత్ ఉక్తవాన్.

సర్వత్ర నో వార్త మవేహి రాజన్,
నాథే కుత స్త్వ య్యశుభం ప్రజానామ్?
సూర్యే తప త్యావరణాయ దృష్టేః
కల్పేత లోకస్య కథం తమిస్రా? 13

టీక.—హే రాజన్ = ఓరాజా, సర్వత్ర = అన్నిటను, నః = మాకు, వార్తం = స్వాస్థ్యమును, అవేహి = ఎఱుఁగుము. త్వయి = నీవు, నాథే సతి = పాలకుఁడవై యుండఁగా, ప్రజానాం = జనులకు, అశుభం = కీడు, కుతః = ఎక్కడిది, (తథాహి = అది సరియే), సూర్యే = సూర్యుఁడు, తపతి సతి = వెలుఁగుచుండఁగా, తమిస్రా = చీఁకటిమొత్తము, లోకస్య = జనముయొక్క, దృష్టేః = చూపుయొక్క, ఆవరణాయ = అడ్డుగప్పుటకు, కథం = ఎట్లు, కల్పేత = సమర్థ మగును.

తా.—ఓరాజా, సూర్యుఁడు వెలుఁగుచుండఁగా జనముయొక్క చూపును చీఁకటిమొత్తము ఎట్లు ఆవరింపఁజాలదో, అట్లే నీవు ఏలుచుండఁగా మాకు ఎట్టికీఁడును లేదు, అన్నివిషయములను సేమమే కలదు.

వ్యా.—సర్వ త్రేతి.—హే రాజన్, సర్వత్ర, నః అస్మాకం, వార్తం స్వాస్థ్య, మవేహి * 'వార్తం ఫల్గు న్యరోగే చే' త్యమరః * 'వార్తం పాటవ మారోగ్యం భవ్యం

స్వాస్థ్య మనామయ మి' తి యాదవః, న చైత దాశ్చర్య మి త్యత ఆహ.—నాథ ఇతి.— త్వయి, నాథే ఈశ్వరే సతి, ప్రజానాం, అశుభం దుఃఖం, కుతః, తథా హి అర్థాన్తరం న్యస్యతి సూర్య ఇ త్యాదినా - సూర్యే, తపతి ప్రకాశమానే సతి, తమిస్రా తమస్తతిః * 'తమిస్రం తిమిరం రోగే తమిస్రా తు తమస్తతౌ, కృష్ణపక్షనిశాయాం చేతి విశ్వః, లోకస్య జనస్య * 'లోక స్తు భువనే జన ఇ' త్యమరః, దృష్టే, రావరణాయ ఆవరణం కర్తుం, కథం కల్పేత సంపద్యేత - న కల్పే తే త్యర్థః - దృష్టి మావరీతుం నాల మి త్యర్థః * కృపే రలమర్థత్వా త్తద్యోగే * 'నమస్స్వస్తీ' త్యాదినా చతుర్థీ * 'అల మితి పర్యాప్త్యర్థ గ్రహణ మి'తి భగవాన్ భాష్యకారః * 'క్లృపి సంపద్యమానే చతుర్థీ'తి వక్తవ్యాత్.

భక్తిః ప్రతీక్ష్యేషు కులోచితా తే,
పూర్వాన్ మహాభాగ తయాఽతిశేషే,
వ్యతీతకాల స్త్వహ మభ్యుపేత స్త్వా
మర్థిభావా దితి మే విషాదః. 14

టీక.—ప్రతీక్ష్యేషు = పూజ్యులయందు, భక్తిః = గౌరవము, తే=నీయొక్క - కులోచితా - కుల = వంశముచేత - ఉచితా = అభ్యసింపఁబడినది, హే మహాభాగ= ఓయి సార్వభౌముఁడా, తయా = ఆభక్తిచేత, పూర్వాన్ = ముందుండినవారిని, అతిశేషే = మించుచున్నావు; కిం తు = మఱియు నిన, అహం = నేను, వ్యతీతకాలః సన్ - వ్యతీత = కడచిన - కాలః సన్=సమయముకలవాఁడనై, అర్థిభావాత్ = యాచకత్వమువలన, త్వామ్=నిన్ను, అభ్యుపేతః = చేరితిని, ఇతి = ఇట్లని, మే=నాకు, విషాదః = క్లేశము.

తా.—ఓసార్వభౌముఁడా, పూజ్యులయెడ భక్తి మీకులమందు అభ్యస్తమై యున్నది. ఆవిషయములో నీవు మీపూర్వులను మించినవాఁడవు. కాని, నేను సమయము మించినపిమ్మట నిన్ను యాచింప వచ్చితి నని చింతించుచున్నాను.

వ్యా.—'త వార్హత' ఇత్యాదినా య దుక్తం త న్న చిత్ర మి త్యాహ-భక్తి రితి.—ప్రతీక్ష్యేషు పూజ్యేషు * 'పూజ్యః ప్రతీక్ష్య' ఇ త్యమరః, భక్తి రనురాగవిశేషః, తే తవ, కులోచితా కులాభ్యస్తా * 'అభ్యస్తేఽప్యుచితం న్యాయ్య మి'తి యాదవః, హే మహాభాగ సార్వభౌమ, తయా భక్త్యా, పూర్వాన్, అతిశేషే అతివర్తసే; కిం తు సర్వత్ర వార్తం చేత్ తర్హి ఖిన్న ఇవ దృశ్యసే అత ఆహ-వ్యతీతేతి.—అహం వ్యతీతకాలః అతిక్రాన్తకాలః సన్, అర్థిభావాత్ యాచకత్వాత్, త్వామ్, అభ్యుపేతః ప్రాప్తవా నస్మి, ఇతి, మే, విషాదః క్లేశః.

శరీరమాత్రేణ నరేన్ద్ర తిష్ఠ న్నాభాసి తీర్థప్రతిపాదితర్ద్ధిః
ఆరణ్యకోపాత్తఫలప్రసూతిః స్తమ్బేన నీవార ఇ వావశిష్టః. 15

టీక.—హేనరేన్ద్ర = ఓరాజా, తీర్థ...ర్ద్ధిః - తీర్థ = సత్పాత్రమందు - ప్రతిపాదిత = ఈఁబడిన - ఋద్ధిః సన్ = సంపద గల్గిన, త్వం = నీవు, శరీరమాత్రేణ = దేహముతోమాత్రము, తిష్ఠన్ = నిలిచినవాఁడవై, ఆరణ్య...తిః - ఆరణ్యక = అడవిలోనిమున్యాదులచేత - ఉపాత్త = కైకోనఁబడిన - ఫల = ఫలముపండు - ప్రసూతిః = సంతతిగలిగినట్టి, స్తమ్బేన = కాఁడచేత, అవశిష్టః = మిగిలిన, నీవార ఇవ = నివ్వరిసస్యమువలె, ఆభాసి = ప్రకాశించుచున్నావు.

తా.—ఓమహారాజా, సత్పాత్రములకు నీధనమెల్ల నొసంగి దేహము మాత్రము మిగిలినవాఁడవై అడవిలో మునిప్రభృతులు ఫలమును గ్రహింపఁగా వట్టి దంటుమాత్రము మిగిలియున్న నివ్వరిసస్యమువలె ప్రకాశించుచున్నావు.

వ్యా.—శరీ రేతి.—హే నరేన్ద్ర, తీర్థే సత్పాత్రే, ప్రతిపాదితా దత్తా - ఋద్ధిః సమృద్ధి - ర్యేన స తథోక్తః సన్-

'యోనౌ జలావతారే చ మన్త్ర్యాద్యష్టాదశ స్వపి
పుణ్యక్షేత్రే తథా పాత్రే తీర్థం స్యా ద్దర్శనే ష్వపి.'

ఇతి హలాయుధః, శరీరమాత్రేణ, తిష్ఠన్, ఆరణ్యకాః అరణ్యే భవాః మనుష్యాః ముని ప్రముఖాః * 'అరణ్యా న్మనుష్యే' ఇతి వుఞ్ ప్రత్యయః - తై రుపాత్తా - ఫల మేవ ప్రసూతి ర్యస్య సః, స్తమ్బేన కాణ్డేన, అవశిష్టః * ప్రకృత్యాదిత్వాత్ తృతీయా, నీవార ఇవ, ఆభాసి శోభసే ప్రకాశస ఇ త్యర్థః.

స్థానే భవా నేకనరాధిపః స
న్నకిఞ్చనత్వం మఖజం వ్యనక్తి,
పర్యాయపీతస్య సురై ర్హిమాంశోః
కళాక్షయః శ్లాఘ్యతరో హి వృద్ధేః. 16

టీక.—భవాన్ = నీవు, ఏకనరాధిపః సన్ = సార్వభౌముఁడవై, మఖజం = యజ్ఞమువలనఁగలిగిన, అకిఞ్చనత్వం = రిక్తత్వమును, వ్యనక్తి = వెల్లడించుచున్నావు, స్థానే = యుక్తము, తథా హి = అది సరి యే, సురైః = వేల్పులచేత, పర్యాయ పీతస్య - పర్యాయ = వరుసగా - పీతస్య = త్రాఁగఁబడిన, హిమాంశోః = చంద్రునియొక్క, కళాక్షయః - కళ = కళలయొక్క - క్షయః = తఱుగుట, వృద్ధేః = పెరుఁగుటకంటె, శ్లాఘ్యతరః = ఎక్కువ పొగడఁదగినది.

తా.—నీవు సర్వభూమికిని ఈశ్వరుఁడ వయ్యును యజ్ఞమువలన పేదతనము నొంది యుండుట యుక్తమే. వేల్పులు వరుసగా త్రాగుటచేత చంద్రునికి కళలు తఱుఁగుట పెరుఁగుటకన్న శోభించును గదా.

వ్యా.—స్థాన ఇతి.—భవాన్, ఏకనరాధిపః సన్ సార్వభౌమః సన్, మఖజం యజ్ఞజన్యం, న విద్యతే కించన యస్య సోఽకించనః దరిద్రః - తస్య భావ స్తత్త్వమ్ అకించనత్వం నిర్ధనత్వం, వ్యనక్తి ప్రకటయతి, తత్ప్రకటనం స్థానే యుక్తం* 'యుక్తే ద్వే సాంప్రతం స్థానే' ఇత్యమరః; తథాహి - సురైః దేవైః, పర్యాయేణ * 'ప్రథమాం పిబతే వహ్ని ర్ద్వితీయాం పిబతే రవి' రితి సోమాత్పత్తివిహితక్రమే ణే త్యర్థః - పీతస్య, హిమాంశో శ్చన్ద్రమసః * 'హిమాంశు శ్చన్ద్రమా శ్చన్ద్ర' ఇత్యమరః, కలా క్షయః, వృద్ధేః ఉపచయాత్, శ్లాఘ్యతరో హి వరః ఖలు * 'తనిమ్నా శోభన్తే గలిత విభవా శ్చార్థిషు నృపాః' ఇతి న్యాయా దితి భావః, అత్ర కామన్దకః -
'ధర్మార్థం క్షీణకోశస్య క్షీణత్వ మపి శోభతే
సురైః పీతావశేషస్య కృష్ణపక్షే విధో రివ.' ఇతి.

త దన్యత స్తావ దనన్యకార్యో
గుర్వర్థ మాహర్తు మహం యతిష్యే;
స్వ స్త్యస్తు తే; నిర్గళితామ్బుగర్భం
శరద్ఘనం నార్దతి చాతకోఽపి. 17

టీక.—తత్ = కావున, అనన్యకార్యః = వేఱుప్రయోజనములేనివాఁడ నయిన, అహం = నేను, అన్యత స్తావత్ = మఱియొకరివలననే, గుర్వర్థం = గురుధనమును, ఆహర్తుం = సంపాదించుటకు, యతిష్యే = యత్నించెదను, తే = నీకు, స్వస్తి = మేలు, అస్తు = అగుగాక, తథాహి = అట్లగుటఁ, చాతకోఽపి = వానకోయిలయు, నిర్గ... ర్భం - నిర్గళిత = నిశ్శేషముగా కురిసిన - అమ్బు = ఉదకమే - గర్భం = కడుపులో కలిగిన, శరద్ఘనం = శరత్కాలమేఘమును, నార్దతి = యాచింపదు.

తా.—కావున గురుధనము నార్జించుటకన్న వేఱు ప్రయోజనము లేని నేను మఱి యొక దాతవలననే గురుధనమును సంపాదించుకొనియెదను; నీకు మేలు కలుగును గాక. జలము నెల్ల కురిసి వట్టికడుపుగా నున్న శరత్కాలమేఘమును మేఘైకశరణ మగువాన కోయిల సయితము యాచింపదు గదా.

వ్యా.—త దితి.—త త్తస్మా త్కారణాత్, అనన్యకార్యః ప్రయోజనాన్తర రహితః, అహ, మన్యత స్తావత్ వదాన్యా న్తరా దేవ * 'యావ త్తావ చ్చ సాకల్యేఽ

కథా మాసే పంచధారణ' ఇ త్యమరః, గుర్వర్థం గురుధనమ్, ఆహర్తుమ్ ఆర్జయితుం, యతిష్యే ఉద్యోక్ష్యే, తే తుభ్యం-స్వస్తి శుభమ్ - అస్తు * 'నమః స్వస్తీ' త్యాదినా చతుర్థీ; తథా హి - చాతకోఽపి * 'ధరణీపతితం తోయం చాతకానాం రుజాకరమ్' ఇతి శాస్త్రోక్తేః అనన్యగతికోఽపి త్యర్థః, నిర్గలితాంబు అమ్బుగర్భ యస్య తం, శరద్ఘనం శరన్మేఘం, నార్దతి న యాచతే * 'అర్ద గతౌ యాచనే చే'తి ధాతుః * 'యాచనార్థే రణేఽర్దన మి' తి యాదవః.

ఏతావ దుక్త్వా ప్రతియాతుకామం
శిష్యం మహర్షే ర్నృపతి ర్నిషిధ్య
'కిం వస్తు విద్వన్ గురవే ప్రదేయం
త్వయా? కియ ద్వే'తి త మన్వయుఙ్క్త. 18

టీక.—ఏతావత్ = ఇంతమాత్రము, ఉక్త్వా = పలికి, ప్రతియాతుకామం = మరలిపోవుటకు ఇచ్ఛగలవానిని, మహర్షేః = వరతంతుఋషికి, శిష్యం = శిష్యుఁడయినకౌత్సఋషిని, నృపతిః = రాజు, నిషిధ్య = ఆఁపి, హే విద్వన్ = ఓవిద్వాంసుఁడా, త్వయా = నీచేత, గురవే = ఒజ్జకు, ప్రదేయం = ఈఁబడవలసిన, వస్తు = ద్రవ్యము, కిం = ఏమి. కియ ద్వా = ఎంతపాటిది, ఇతి = ఇట్లని, తం = ఆకౌత్సఋషిని, అన్వయుఙ్క్త = ప్రశ్నించెను.

తా.—ఇంతమాత్రము చెప్పి వెడలిపోవుచున్న యా కౌత్సమునిని రఘుమహారాజు ఆఁపి, 'ఓ విద్వాంసుఁడా, నీవు గురువునకు ఈవలసిన ద్రవ్యము ఏమి? అదియు ఏపాటి?' అని యడిగెను.

వ్యా.—ఏతావ దితి.—ఏతావత్ ఏతావన్మాత్రం వాక్యమ్, ఉక్త్వా. ప్రతియాతుం కామో యస్య తం ప్రతియాతుకామం * 'తుం కామ మనసో ర పీ' తి మకారలోపః, మహర్షేః వరతన్తోః, శిష్యం కౌత్సం, నృపతిః రఘుః, నిషిధ్య నివార్య, హే విద్వన్, త్వయా గురవే ప్రదేయం వస్తు, కిం కిమాత్మకం, కియత్ కింపరిమాణకం వా, ఇతి ఏవం, తం కౌత్సమ్, అన్వయుఙ్క్త అపృచ్ఛత్ * 'ప్రశ్నోఽనుయోగః పృచ్ఛా చే' త్యమరః

తతో యథావ ద్విహితాధ్వరాయ
తస్మై స్మయావేశ వివర్జితాయ

వర్ణాశ్రమాణాం గురవే స వర్ణీ
విచక్షణః ప్రస్తుత మాచచక్షే. 19

టీక.—తతః = తర్వాత, యథా...య—యథావత్ = యథార్థముగా - విహిత = చేయఁబడిన - అధ్వరాయ = యజ్ఞముకలవాఁడును, స్మయా...య—స్మయ = గర్వముయొక్క - ఆవేశ = పట్టుటచేత - వివర్జితాయ = రహితుఁడును, వర్ణాశ్రమాణాం - వర్ణ = బ్రాహ్మణాదివర్ణములకును - ఆశ్రమాణాం = బ్రహ్మచర్యాద్యాశ్రమములకును - గురవే = నియామకుఁడును, (అయిన), తస్మై = ఆరఘుమహారాజునకు, విచక్షణః = విద్వాంసుఁడును, వర్ణీ = బ్రహ్మచారియు, (అయిన), సః = ఆకౌత్సఋషి, ప్రస్తుతమ్ = ప్రకృతమును, ఆచచక్షే = చెప్పెను.

తా.—అంతట—యథార్థముగా యాగముచేసినవాఁడును గర్వరహితుఁడును వర్ణాశ్రమ ధర్మపరిపాలకుఁను అయిన యారఘుమహారాజుతో విద్వాంసుఁడును బ్రహ్మచారియు నయిన యాకౌత్సముని యిట్లు ప్రకృతమును వక్కాణించెను.

వ్యా.—తత ఇతి.—తతః అనన్తరం, యథావత్ యథార్హం * అర్హేర్థే వతి ప్రత్యయః - విహితాధ్వరాయ విధివదనుష్ఠిత యజ్ఞాయ - సదాచారా యేత్యర్థః, స్మయావేశవివర్జితాయ గర్వాభినివేశశూన్యాయ - అనుద్ధతా యేత్యర్థః, వర్ణానాం బ్రాహ్మణాదీనామ్ - ఆశ్రమాణాం బ్రహ్మచర్యాదీనాం చ, గురవే నియామకాయ * 'వర్ణాః స్యు ర్బ్రాహ్మణాదయ' ఇ' త్యమరః * 'బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో భిక్షుశ్చతుష్టయే ఆశ్రమో ఽస్త్రీ' త్యమరః - వర్ణాశ్రమాణాం సర్వకార్యనిర్వాహకా యేత్యర్థః, తస్మై రఘవే, విచక్షణః విద్వాన్, వర్ణీ బ్రహ్మచారీ * 'వర్ణినో బ్రహ్మచారిణ' ఇ త్యమరః * 'వర్ణా ద్బ్రహ్మచారిణీ' తి ఇనిప్రత్యయః, స కౌత్సః, ప్రస్తుతం ప్రకృతమ్, ఆచచక్షే కథయామాస.

సమాప్తవిద్యేన మయా మహర్షి
ర్విజ్ఞాపితో ఽభూ ద్గురుదక్షిణాయై,
స మే చిరా యాస్ఖలితోపచారాం
తాం భక్తి మే వాగణయత్ పురస్తాత్. 20

టీక.—సమాప్తవిద్యేన - సమాప్త = ముగింపఁబడిన - విద్యేన = విద్యలుగల, మయా = నాచేత, మహర్షిః = వరతంతుఋషి, గురుదక్షిణాయై = గురుదక్షిణను స్వీకరించుటకు, విజ్ఞాపితః = విన్నవింపఁబడినవాఁడు, అభూత్ = అయెను, సః = ఆయన, చిరాయ = బహుకాలమునుండి, అస్ఖ...రాం—అస్ఖలిత = పొరఁబాటులేని -

ఉపచారాం = సేవగల, మే = నాయొక్క, తాం = ఆ, భక్తిమేవ = భక్తినే, పురస్తాత్ = మొదట, అగణయత్ = గణించెను.

తా.—మహర్షి నాకు పదునాలుగు విద్యలును నేర్పి ముగించినంతట నేను ఆయనను నావలన గురుదక్షిణ యేమని స్వీకరింపు మని వేఁడుకొంటిని. ఆయనయు నాయొక్క యఖండితభక్తిచేతనే తనకు గురుదక్షిణ యైన దనియు, వేఱు గురుదక్షిణ ఈ నక్కఱ లే దనియు వక్కాణించెను.

వ్యా.—సమాప్తేతి.—సమాప్తవిద్యేన మయా, మహర్షేః గురుదక్షిణాయై గురుదక్షిణాస్వీకారార్థం, విజ్ఞాపితో౽భూత్, స చ గురు, శ్చిరాయ చిరాత్, అస్ఖలితోపచారాం తాం దుష్కరాం మే భక్తి మేవ, పురస్తా త్ప్రథమమ్, అగణయత్ సంఖ్యాతవాన్, భక్త్యైవ సంతుష్టః కిం దక్షిణ యే త్యుక్తవా నిత్యర్థః - అథవా భక్తి మేవ తాం దక్షిణామ్ అగణయ దితి యోజ్యమ్.

నిర్బన్ధసంజాతరుషా౽ర్థకార్శ్య
మచిన్తయిత్వా గురుణా౽హ ముక్తః
'విత్తస్య విద్యాపరిసంఖ్యయా మే
కోటీ శ్చతస్రో దశ చాహరే' తి. 21

టీక.—నిర్బ...షా—నిర్బన్ధ = బలవంతపెట్టుటచేత - సంజాత = పుట్టిన - రుషా = కోపముగలిగిన, గురుణా = ఒజ్జచేత, అర్థకార్శ్యమ్ - అర్థ = ధనముయొక్క - కార్శ్యమ్ = పేదఱికమును, అచిన్తయిత్వా = తలంపకయే, అహం = నేను, విత్తస్య = ధనముయొక్క, చతస్రః = నాలుగును, దశ చ = పదియును, కోటీః = కోట్లను, మే = నాకొఱకు, ఆహర = తెమ్ము, ఇతి = ఇట్లని, విద్యా...యా—విద్యా = (పదునాలుగు) విద్యలయొక్క - పరిసంఖ్యయా = లెక్కప్రకారము, ఉక్తః = చెప్పఁబడితిని.

తా.—నేను తనమాటను వినక బలవంతపెట్టఁగా గురువు కోపగించి నాకు ధనము లేమిని ఆలోచింపక తాను నేర్పినవిద్యల లెక్కకు సరిగా పదునాలుగు కోట్ల ధనమును తనకు తెచ్చి యీవలసిన దని యాజ్ఞాపించెను.

వ్యా.—నిర్బన్ధేతి.—నిర్బన్ధేన ప్రార్థనాతిశయేన - సంజాతరుషా సంజాతక్రోధేన, గురుణా వరతన్తునా, అర్థకార్శ్య మర్థదారిద్ర్యమ్, అచిన్తయిత్వా అవిచార్య, అహం, విత్తస్య ధనస్య, చతస్రః దశ కోటీః చతుర్దశ కోటీః, మే మహ్య, మాహర ఆనయ, ఇతి, విద్యాపరిసంఖ్యయా విద్యాసంఖ్యానుసారే ణైవ, ఉక్తః -

'అఙ్గాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః
పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతా శ్చతుర్దశ' ఇతి.

సోఽహం సపర్యావిధిభాజనేన మత్వా భవన్తం ప్రభుశబ్దశేషమ్‌ 22
అభ్యుత్సహే సంప్రతి నోపరోద్ధు మల్పేతరత్వా చ్ఛ్రుతనిష్క్రయస్య.

టీక.—సోఽహం = ఆనేను, సప...న - సపర్యా = పూజయొక్క - విధి= చేఁతయొక్క - భాజనేన = పాత్రముచేత, భవన్తం = నిన్ను, ప్రభుశబ్దశేషం - ప్రభుశబ్ద = దొరయను పేరుమాత్రమే - శేషం = మిగులుగాఁగలవానినిగా, మత్వా = తెలిసికొని, శ్రుత నిష్క్రయస్య- శ్రుత = విద్యయొక్క - నిష్క్రయస్య = మూల్యముయొక్క, అల్పేతరత్వాత్ = మిక్కిలి గొప్ప దగుటవలన, సంప్రతి = ఇప్పుడు, ఉపరోద్ధుం = ఇబ్బంది పెట్టుటకు, నాభ్యుత్సహే = కోరను.

తా.—అట్లు వచ్చిన నేను నీవు అర్ఘ్య మిచ్చిన మట్టిపాత్రముచేతనే నీ విపుడు ధనమెల్ల వ్యయించి దొర యను పేరుమాత్రము శేషముగా నున్నా వని తెలిసికొంటిని కాన నిపుడు నిన్ను ఇబ్బంది పెట్టుట నామతము గాదు, ఏలన నాకు కావలసిన గురు దక్షిణ మిక్కిలి గొప్ప మొత్తముగా నున్నది.

వ్యా.—సోఽహ మితి.—సోఽహం, సపర్యావిధిభాజనేన అర్ఘ్యపాత్రేణ, భవన్తం, ప్రభుశబ్దమాత్ర మేవ శేషో యస్య తం మత్వా - నిస్వం నిశ్చిత్యే త్యర్థః, శ్రుతనిష్క్రయస్య విద్యామూల్యస్య, అల్పేతరత్వా దతిమహత్త్వాత్, సంప్రతి, ఉపరోద్ధుం నిర్బన్ధుం, నాభ్యుత్సహే న సోఢవా నస్మి.

ఇత్థం ద్విజేన ద్విజరాజకాన్తి రావేదితో వేదవిదాం వరేణ
ఏనోనివృత్తేన్ద్రియవృత్తి రేనం జగాద భూయో జగదేకనాథః. 23

టీక.—ద్విజ...న్తిః - ద్విజరాజ = చంద్రునియొక్క - కాన్తిః = కాంతివంటి కాంతిగలవాఁడును, ఏనో...త్తిః - ఏనః = పాపమునుండి - నివృత్త = మరలిన - ఇన్ద్రియ = ఇంద్రియములయొక్క - వృత్తిః వ్యాపారముగలవాఁడును, జగదేకనాథః - జగత్ = లోకమునకు - ఏకనాథః = ఒకఁడే ప్రభువును, (అయిన రఘుమహారాజు), వేదవిదాం = వేదవేత్తలలోపల, వరేణ = శ్రేష్ఠుఁడయిన, ద్విజేన = ఆబ్రాహ్మణునిచేత, ఇత్థం = ఇట్లు, ఆవేదితః సన్ = ఎఱిఁగింపఁబడినవాఁడై, ఏనం = ఈకౌత్సఋషితో, భూయః = మరల, జగాద = పలికెను.

తా.—ఈప్రకారము వేదవేత్తలలో శ్రేష్ఠుఁడయిన యాకౌత్సముని ఎఱింగింపఁగా, బ్రాహ్మణులకు రాజగు చంద్రుని కాంతివంటి కాంతి గలవాఁడును, పాపమునం దొరని

యింద్రియవ్యాపారము కలవాఁడును, లోకమునకెల్ల ఏకచ్ఛత్రాధిపతియును, అగు రఘుమహారాజు వెండియు నిట్లు వాక్రుచ్చెను.

వ్యా.—ఇత్థ మితి.—ద్విజరాజకాన్తి శ్చన్ద్రికాన్తిః * 'ద్విజరాజః శశధరో నక్షత్రేశ' ఇత్యమరః, * 'తస్మా త్సోమరాజానో బ్రాహ్మణాః సోమోఽస్మాకం బ్రాహ్మణానాగ్ం రాజే'తి శ్రుతేః, ఏనసః పాపాత్ - నివృత్తా ఇన్ద్రియవృత్తి ర్యస్య సః, జగదేకనాథః రఘుః, వేదవిదాం-వరేణ శ్రేష్ఠేన, ద్విజేన కౌత్సేన, ఇత్థ, మావేదితః నివేదితః సన్, ఏవం కౌత్సం, భూయః పునః, జగాద.

గుర్వర్థ మర్థీ శ్రుతపారదృశ్వా
రఘోః సకాశా దనవాప్య కామం
గతో వదాన్యాన్తర మిత్యయం మే
మాభూ త్పరీవాదనవావతారః. 24

టీక.—శ్రు...శ్వా - శ్రుత = శాస్త్రముయొక్క - పార = తుదను-దృశ్వా= చూచినవాఁడు, గుర్వర్థం = గురువుకొఱకు, అర్థీ = యాచించువాఁడు, రఘోః = రఘువుయొక్క, సకాశాత్ = సమీపముననుండి, కామం = కోరినయర్థమును, అనవాప్య = పొందక, వదాన్యాన్తరం = మఱియొక దాతకడకు, గతః = పోయెను, ఇతి = ఇట్లని, అయం = ఈ, పరీ...రః - పరీవాద = నిందయొక్క-నవ= క్రొత్తయిన - అవతారః = పుట్టుక- మే = నాకు, మాభూత్ = లేకుండుత.

తా.—గురుదక్షిణ యాచింపవచ్చినవాఁడు సకల శాస్త్రపారగుఁడు రఘువువలన తన కోరినయర్థమును పొందక, వేఱొక దాతకడకు పోయె ననెడి యపవాద మింతకుముం దెన్నఁడును లేనిది నాకు కలుగకుండుఁ గావుత.

వ్యా.—గుర్వర్థ మితి.—శ్రుతస్య శాస్త్రస్య - పారమ్ అన్తం - దృష్టవాన్ శ్రుతపారదృశ్వా * దృశేః క్వనిప్ ప్రత్యయః, గురవే గుర్వర్థం - గురుదక్షిణార్థమ్, అర్థీ యాచకః, విశేషణద్వయేనాపి అస్య అప్రత్యాఖ్యేయత్వ మాహ, రఘోః సకాశాత్, కామం, మనోరథ, మనవాప్య అప్రాప్య, వదాన్యాన్తరం దాత్రన్తరం, గతః, * 'స్యు ర్వదాన్య స్థూలలక్ష దానశౌణ్డా బహుప్రదే' ఇత్యమరః, ఇత్యేవంరూపస్య, పరీవాదస్య అపవాదస్య, నవో నూతనః - అవతారః ఆవిర్భావః, మే, మాభూత్ మాస్తు; రఘోరితి స్వ నామగ్రహణం సంభావితత్వద్యోతనార్థం - తథా చ * 'సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యత' ఇతి భావః.

స త్వం ప్రశస్తే మహితే మదీయే
వసం శ్చతుర్థోఽగ్ని రివాగ్న్యగారే
ద్విత్రా ణ్యహా న్యర్హసి సోఢు మర్హన్
యావ ద్యతే సాధయితుం త్వదర్థమ్. 25

టీక.—సః = అట్టి, త్వం = నీవు, మహితే = పూజితమును, ప్రశస్తే = ప్రసిద్ధమును, (అయిన), మదీయే=నాదైన, అగ్న్యగారే - అగ్ని = త్రేతాగ్నులయొక్క - అగారే = శాలయందు, చతుర్థః = నాలుగవ, అగ్ని రివ = యగ్నివలెనే, వసన్ = ఉండి, ద్విత్రాణి = రెండుమూఁడు, అహాని = దినములు, సోఢుం = ఓర్చుటకు, అర్హసి = తగుదువు, హే అర్హన్ = ఓయిపూజ్యుఁడా, త్వదర్థం=త్వత్ = నీయొక్క - అర్థం = ప్రయోజనమును, సాధయితుం = నెఱవేర్చుటకు, యావత్ యతే = యత్నము చేసెదను.

తా.—మహనీయుఁడవు నీవు పూజితమును ప్రఖ్యాతమును అయిన నా యగ్నిశాలలో త్రేతాగ్నులతో నాలుగవయగ్నివిగా వసించుచు, రెండుమూఁడు దినములు ఓర్వుము. అంతలో నీకార్యమును నేను సాధించెను.

వ్యా.—స ఇతి.—సః, త్వం, మహితే పూజితే, ప్రశస్తే ప్రసిద్ధే, మదీయే మత్సంబన్ధిని; అగ్న్యగారే త్రేతాగ్నిశాలాయాం, చతుర్థోఽగ్నిరివ, వసన్, ద్విత్రాణి ద్వే త్రీణి వా, అహాని దినాని * 'సంఖ్యావ్యయే'త్యాదినా బహువ్రీహిః * 'బహువ్రీహౌ సంఖ్యేయే డ జబహుగణా ది'తి డచ్ప్రత్యయః, సోఢు మర్హసి, హే అర్హన్ మాన్య, త్వదర్థం తవ ప్రయోజనం, సాధయితుం, యావ ద్యతే యతిష్యే * 'యావత్పురా నిపాతయో ర్లట్' తి భవిష్యదర్థే లట్.

త థేతి త స్యావితథం ప్రతీతః
ప్రత్యగ్రహీత్ సంగర మగ్రజన్మా.
గా మాత్తసారాం రఘు ర ప్యవేక్ష్య
నిష్క్రష్టు మర్థం చకమే కుబేరాత్. 26

టీక.—అగ్రజన్మా = (ఆ)బ్రాహ్మణుఁడు (కౌత్సుఁడు), ప్రతీతః సన్=ప్రీతుఁడై, తస్య = ఆరఘుమహారాజుయొక్క, అవితథం = కల్లగాని, సంగరం = ప్రతిజ్ఞను, తథేతి = వల్లెయని, ప్రత్యగ్రహీత్ = అంగీకరించెను, రఘు రపి = రఘుమహారాజును, గాం=భూమిని, ఆత్తసారామ్ - ఆత్త=గ్రహింపఁబడిన, సారాం=ధనము కలదానిని,

అవేక్ష్య = చూచి, కుబేరాత్ = కుబేరునివలన, అర్థం = ధనమును, నిష్క్రష్టుం = తెచ్చుటకు, చకమే = కోరెను.

తా. —రఘుమహారాజుయొక్క వస్తువుగాని యాప్రతిజ్ఞను ఆబ్రాహ్మణుఁడు సరియే యని యొప్పుకొనెను. రఘుమహారాజును భూమిలోనున్న ధనమునెల్ల తాను అప్పటికే గ్రహించియున్నందున మఱి యప్పుడు భూమిలో ధనము లేమిని పరికించి, కౌత్సునికి కావలసిన యాధనమును కుబేరునివలననుండి తెచ్చుటకు తరలెను.

వ్యా.—త థేతి —అగ్రజన్మా బ్రాహ్మణః, ప్రతీతః ప్రీతః సన్ * 'ఖ్యాతే హృష్టే ప్రతీత' ఇ త్యమరః, తస్య రఘోః, అవితథ మమోఘం; సంగరం ప్రతిజ్ఞామ్ * 'అథ ప్రతి జ్ఞాజి సంవి దాపత్సు సంగర' ఇ త్యమరః, త థేతి, ప్రత్యగ్రహీత్ అఙ్గీచకార, రఘు రపి, గాం భూమిమ్, ఆ త్తసారాం గృహీతధనా, మవేక్ష్య, కుబేరాత్, అర్థం ధనం, నిష్క్రష్టుమ్ ఆహర్తుం, చకమే ఇయేష.

వసిష్ఠమన్త్రోక్షణజప్రభావా దుదన్వదాకాశమహీధరేషు
మరుత్సఖ స్యేవ బలాహకస్య గతి ర్విజఘ్నే న హి తద్రథస్య. 27

టీక.—వసిష్ఠమన్త్రోక్షణజప్రభావాత్ - వసిష్ఠ = వసిష్ఠులవారియొక్క - మన్త్ర = మంత్రములచేత - ఉక్షణ = చల్లుటవలన - జ = పుట్టిన - ప్రభావాత్ = సామర్థ్యముకలన, ఉదన్వ దాకాశ మహీధరేషు = సముద్రాంతరిక్ష పర్వతములయందు, మరుత్సఖస్య - మరుత్ = గాలికి - సఖస్య = చెలికాఁడయిన, బలాహకస్యేవ = మేఘముయొక్క (గతి) వలె, తద్రథస్య - తత్ = ఆరఘుమహారాజుయొక్క - రథస్య = తేరియొక్క, గతిః = గమనము, న విజఘ్నే హి = కొట్టఁబడదాయెను గదా.

తా.—సముద్రాంతరిక్ష పర్వతములయందు, అప్రతిహత మయినగతి గాలిచెలికానికి మేఘునికి ఏప్రకారముగా కలదో, ఆప్రకారముగానే వసిష్ఠులవారు చల్లిన మంత్రోదకముల ప్రభావముచేత రఘుమహారాజుయొక్క రథమునకును కలదు గదా.

వ్యా.—వసి ష్ఠేతి.—వసిష్ఠస్య యన్మన్త్రం - తేన - ఉక్షణం అభిమన్త్ర్య ప్రోక్షణం - తజ్జాత్ ప్రభావాత్ సామర్థ్యా ద్ధేతోః, ఉదన్వదాకాశమహీధరేషు సముద్రాకాశపర్వతేషు, మరుత్సఖస్య * మరుత స్స ఖేతి షష్ఠీతత్పురుషః - బహువ్రీహౌ సమాసాన్తాసంభవాత్ - తతో వాయుసహాయ స్యేతి లభ్యతే, వారీణాం వాహకో బలాహకః * 'పృషోదరాదిత్వా త్సాధుః * వబయో రభేదా ద్బలాహకః - త స్యేవ మేఘ స్యేవ, తద్రథస్య రఘురథస్య, గతిః సంచారః, న విజఘ్నే న విహతా, హి.

అథాధిశిశ్యే ప్రయతః ప్రదోషే రథం రఘుః కల్పిత మస్త్రగర్భం
సామన్తసంభావన యైవ ధీరః కైలాసనాథం తరసా జిగీషుః. 28

టీక.—అథ = తర్వాత, ప్రదోషే = మునిమాపున, ప్రయతః = పరిశుద్ధుఁడును, ధీరః = ధైర్యశాలియును, (అయిన), రఘుః = రఘుమహారాజు, కైలాసనాథం = కుబేరుని, సా...వ - సామన్త = రాజమాత్రుఁడనెడి - సంభావనయైవ = తలంపుచేతనే, తరసా = బలముచేత, జిగీషుః సన్ = జయింపఁగోరినవాఁడై, కల్పితం = సన్నద్ధమును, అస్త్రగర్భం - అస్త్ర = ఆయుధములు - గర్భం = లోపల కలదియు, (అయిన), రథం = తేరియందు, అధిశిశ్యే = పరుండెను.

తా.—తర్వాత ఆధీరుఁడు రఘుమహారాజు కుబేరుని ఒక రాజమాత్రునిఁగా నెంచి బలిమిమెయి జయింపఁగోరినవాఁడై, రథమును సిద్ధము చేయించి అందులోపల అస్త్రము లుంచిపించి, మునిమాపున (శుభకర మయిన గోధూళిలగ్నంబున) ఆరథములో తాను శయనించెను.

వ్యా.—అథేతి.—అథ ప్రదోషే రజనీముఖే - తత్కాలే యాత్రారోహణవిధానాత్ * 'ప్రదోషో రజనీముఖ మి' త్యమరః, ప్రయతః, ధీరః, రఘుః, సమన్తాద్భవః సామన్తః రాజమాత్ర మితి - సంభావన యైవ మనీష యైవ, కైలాసనాథం కుబేరం, తరసా బలేన, జిగీషు ర్జేతు మిచ్ఛుః సన్, కల్పితం సజ్జితం, అస్త్రాణి గర్భే యస్య తం, రథ మధిశిశ్యే రథే శయితవా నిత్యర్థః * 'అధిశీఙ్స్థాసాం క ర్మే'తి కర్మత్వమ్.

ప్రాతః ప్రయాణాభిముఖాయ తస్మై
సవిస్మయాః కోశగృహే నియుక్తాః
హిరణ్మయీం కోశగృహస్య మధ్యే
వృష్టిం శశంసుః పతితాం నభస్తః. 29

టీక.—ప్రాతః = వేకువను, ప్ర...య - ప్రయాణ = పయనమునకు - అభిముఖాయ = సిద్ధపడుచున్న, తస్మై = ఆరఘుమహారాజునకు, కోశగృహే = ధనగృహమందు, నియుక్తాః = అధికృతులగు పురుషులు, సవిస్మయాః సన్తః = ఆశ్చర్యముతోఁగూడినవారై, కోశగృహస్య = ధనగృహముయొక్క, మధ్యే = నడుమను, నభస్తః = ఆకాశముననుండి, పతితాం = పడిన, హిరణ్మయీం = స్వర్ణవికారమయిన, వృష్టిం = వానను, శశంసుః = చెప్పిరి.

తా.—వేకువను రఘుమహారాజు తరలనుండఁగా ధనగృహమందు ఆకాశమునుండి బంగారు వాన కురిసెను. ఆవృత్తాంతమును ధనగృహాధికృతులు వచ్చి ఆయనతో చెప్పిరి.

వ్యా.—ప్రాత రితి.—ప్రాతః ప్రయాణాభిముఖాయ, తస్మై రఘవే, కోశగృహే నియుక్తాః అధికృతాః భాణ్డాగారికాః, సవిస్మయాః సన్తః, కోశగృహస్య భాణ్డాగారస్య, మధ్యే, నభస్తః ఆకాశాత్ * పఞ్చమ్యా స్తసిల్ప్రత్యయః, పతితాం, హిరణ్మయీం సువర్ణమయీం * 'దాణ్డినాయ నే' త్యాదినా నిపాతనాత్ సాధుః, వృష్టిం శశంసుః కథయామాసుః.

తం భూపతి ర్భాసుర హేమరాశిం
లబ్ధం కుబేరా దభియాస్యమానాత్
దిదేశ కౌత్సాయ సమస్త మేవ
శృఙ్గం సుమేరో రివ వజ్రభిన్నమ్. 30

టీక.—భూపతిః = రఘుమహారాజు, అభియాస్యమానాత్ = ఎవనిమీఁదికి తాను పోనుండెనో, కుబేరాత్ = ఆకుబేరునివలన, లబ్ధం = పొందఁబడినదానిని, వజ్రభిన్నం - వజ్ర = వజ్రాయుధముచేత - భిన్నం = ఖండింపఁబడిన, సుమేరోః = మేరుపర్వతముయొక్క, శృఙ్గ మివ స్థితం = శిఖరమోయన్నట్లుండెడి, తం భాసుర హేమరాశిం = ప్రకాశించుచున్న యా బంగారు ప్రోగును, సమస్త మేవ = అంతను, కౌత్సాయ = కౌత్సఋషికి, దిదేశ = ఇచ్చెను.

తా.—ఈప్రకారము రఘుమహారాజు కుబేరునిమీఁదికి తరల నుండఁగా వచ్చి పడిన యాబంగారము కుబేరుఁడు పంపినట్టిది. అదియు వజ్రాయుధపు ప్రేటునకు చీలి కూలిన మహామేరు శృంగమో యనుటకు తగినంతటి గొప్ప రాశిగా పడెను. రఘుమహారాజు కౌత్సమునికి అతఁడు యాచించిన పదునాలుగుకోట్ల ధనమే గాక ఆబంగారు రాశి నంతయు ఇచ్చివైచెను.

వ్యా.—త మితి.—భూపతిః రఘుః, అభియాస్యమానాత్ అభిగమిష్యమాణాత్, కుబేరాత్, లబ్ధం, వజ్రేణ కులిశేన - భిన్నం లూనం, సుమేరోః, శృఙ్గ మివ శిఖర మివ స్థితం * 'పాదం సుమేరో రితి క్వచిత్పాఠః - పాదం ప్రత్యన్తపర్వత మివ స్థితం * 'పాదాః ప్రత్యన్తపర్వతా' ఇ త్యమరః, తం, భాసురం భాస్వరం * 'భఞ్జ భాస మిదో ఘురచ్' ఇతి ఘురచ్ప్రత్యయః, హేమరాశిం, సమస్త మేవ కృత్స్న మేవ, కౌత్సాయ, దిదేశ దదౌ - న తు చతుర్దశకోటిమాత్ర మి త్యేవకారార్థః.

జనస్య సాకేతనివాసిన స్తౌ
ద్వావ ప్యభూతా మభినన్ద్యసత్త్వౌ

గురుప్రదేయాధికనిఃస్పృహోఽర్థీ
నృపోఽర్థికామాదధికప్రదశ్చ. 31

టీక.—గురు...హః—గురు = గురువునకు - ప్రదేయ = ఈవలసినదానికంటె - అధిక = ఎక్కువయందు - నిస్స్పృహః = ఆశలేని, అర్థీ = యాచకుఁడయినకౌత్సర్షియు, అర్థికామాత్ - అర్థి = యాచకునియొక్క - కామాత్ = కోరినదానికంటె, అధికప్రదః = అధిక = ఎక్కువను - ప్రదః = ఇచ్చువాఁడయిన, నృప శ్చ = రఘుమహారాజును, ద్వావపి = ఇరువురును, సాకేతనివాసినః - సాకేత = అయోధ్యయందు - నివాసినః = కాఁపురమున్న, జనస్య = జనమునకు, అభి...త్త్వ—అభినన్ద్య = మెచ్చుకొనఁదగిన - సత్త్వ = వ్యవసాయములుగలవారు, అభూతామ్ = అయిరి.

తా.—అయోధ్యాపురవాసు లయిన జనులు ఆయిరువురయొక్కయు వ్యవసాయమునకు ఆశ్చర్యసంతోషములు చెందిరి. ఏయిరువుర వ్యవసాయమునకు అనఁగా—గురువునకు ఈవలసినదానికంటె ఎక్కువ కైకొననొల్లని యాచకుఁడైన కౌత్సమునియొక్కయు, యాచకుఁడు అడిగినదానికన్న ఎక్కువ యిచ్చునట్టి యా రఘుమహారాజుయొక్కయు, వ్యవసాయమునకు.

వ్యా.—జన స్యేతి.—తౌ వర్థిదాతారౌ, ద్వావపి, సాకేతనివాసినః * 'సాకేతం స్యా దయోధ్యాయాం కోసలానన్దినీ తథే' తి యాదవః, జనస్య, అభినన్ద్యసత్త్వౌ స్తుత్యవ్యవసాయౌ, అభూతాం * 'ద్రవ్యాసువ్యవసాయేషు సత్త్వ మస్త్రీ తు జన్తుష్వి' త్యమరః, కౌ ద్వౌ - గురవే-ప్రదేయా - దధికే అతిరిక్తద్రవ్యే- నిస్స్పృహః నిరపేక్షః, అర్థీ కౌత్సః, అర్థికామాత్ అర్థినో మనోరథాత్, అధికం ప్రదదాతీతి తథోక్తః, * 'ప్రే దాజ్ఞ' ఇతి కప్రత్యయః, నృపః రఘు శ్చ.

అథోష్ట్రవామీశతవాహితార్థం
ప్రజేశ్వరం ప్రీతమనా మహర్షిః
స్పృశన్ కరేణానతపూర్వకాయం
సంప్రస్థితో వాచమువాచ కౌత్సః. 32

టీక.—అథ = ధన మిచ్చినతర్వాత, ప్రీతమనాః - ప్రీత = సంతసించిన - మనాః = మనస్సుగల, మహర్షిః = మహర్షియైన, కౌత్సః = కౌత్సుఁడు, సంప్రస్థితః సన్ = తరలినవాఁడయి, ఉష్ట్ర...ర్థం—ఉష్ట్ర = లొట్టియలయొక్కయు - వామీ = ఆఁడుగుఱ్ఱములయొక్కయు - శత = నూఱులచేత - వాహిత = మోయింపఁబడిన - అర్థం = ధనముగలవానిని, ఆనత...కాయం—ఆనత = వంగిన - పూర్వకా

యం = మొనయుండుతిభాగముగలవానిని, ప్రజేశ్వరం = జననాథుని, కరేణ = చేతితో, స్పృశన్ = తడవుచు, వాచం = మాటను, ఉవాచ = పలికెను.

తా.—ఈప్రకారము ఇచ్చిన యాధనమును లొట్టిపిట్టలమీఁదను అందుగుఱ్ఱముల మీఁదను నూర్లమీఁద ఎక్కించి భక్తిచేత మున్నాయి త్రుంగ నిలిచి యున్న రఘుమహారాజును సంప్రీతుఁ డయిన యా కౌత్సమహాముని చేతితో తడవుచు నిట్లనియె.

వ్యా.—అథేతి.—అథ ధనప్రదానానన్తరం, ప్రీతమనాః హృష్టమానసః, మహర్షిః కౌత్సః, సంప్రస్థితః సన్ ప్రస్థాస్యమానః సన్ * 'ఆశంసాయాం భూతవచ్చే'తి భవిష్యదర్థే క్తః, ఉష్ట్రిణాం క్రమేళకానాం - వామీనాం బడబానాం చ - శతైః - ర్వాహితార్థం ప్రాపితధనమ్, ఆనతపూర్వకాయం వినయేన నమ్రమి త్యర్థః, ప్రజేశ్వరం రఘుం, కరేణ స్పృశన్ వాచ మువాచ.

కిమత్ర చిత్రం యది కామసూర్భూ
ర్వృత్తే స్థితస్యాధిపతేః ప్రజానామ్?
అచిన్తనీయ స్తవ తు ప్రభావో
మనీషితం ద్యౌ రపి యేన దుగ్ధా. 33

టీక.—వృత్తే = (రాజుయొక్క) నడవడియందు, స్థితస్య = ఉన్నట్టి, ప్రజానా మధిపతేః = నరేంద్రునికి (నీకు), భూమిః = భూమి, కామసూర్యది - కామ = కోరిన యర్థములను - సూః యది = కను నేని, అత్ర = ఈవిషయమందు, చిత్రం = వింత, కిం = ఏమి? కిం తు = మ ఱేమనిన, యేన = ఏనిచేత, ద్యౌ రపి = ఆకాశముసయితము, మనీషితం = ఇష్టార్థమును, దుగ్ధా = పిదుకఁబడినదో, (అ), తవ = నీయొక్క, ప్రభావ స్తు = మహిమయన్ననో, అచిన్తనీయః = తలంచుటకు అశక్య మయినది.

తా.—ప్రజల యీశ్వరుఁడవు నీవు—ధనమును న్యాయముచే ఆర్జించుట పెంచుట పాలించుట సత్పాత్రమున కిచ్చుట - యను నాల్గువిధము లయిన రాచనడవడిని తప్పక యుండఁగా - నీకోరినయర్థములను భూమి యీను నేని అది యేమి వింత! నీప్రభావ మన్ననో వింతగా నున్నది.—ఎట్లనఁగా నీయిష్టార్థమును నీకు దివి సయితము పిదికినది.

వ్యా.—కి మితి.—వృత్తే రాజవృత్తే,

'న్యాయే నార్జన మర్థస్య వర్ధనం పాలనం తథా,
సత్పాత్రే ప్రతిపత్తి శ్చ రాజవృత్తం చతుర్విధమ్.' ఇతి కామన్దకః-

తస్మిన్ వృత్తే, స్థితస్య, ప్రజానా మధిపతేః నృపస్య, భూః భూమిః, కామాన్ సూయత ఇతి కామసూః - యది * 'స త్సూద్విష' త్యాదినా క్విప్, అత్ర కామప్ర

సతే, కిం చిత్రం న చిత్ర మిత్యర్థః; కిం తు, తవ ప్రభావః మహిమా తు, అచిన్త నీయః చిన్తితు మశక్యః, యేన త్వయా, ద్యౌ రపి, మనీషిత మభిలషితం దుగ్ధా
* 'దుహే ర్ద్వికర్మకా దప్రధానే కర్మణి క్తః -
'ప్రధానకర్మ ణ్యాఖ్యేయే లాదీ నాహు ర్ద్వికర్మణామ్,
అప్రధానే దుహాదీనాం, ణ్యన్తే కర్తు శ్చ కర్మణః.' ఇతి విధానాత్.

ఆశాస్య మన్యత్ పునరుక్తభూతం
శ్రేయాంసి సర్వా ణ్యధిజగ్ముష స్తే;
పుత్త్రం లభ స్వాత్మగుణానురూపం
భవన్త మీడ్యం భవతః పి తేవ. 34

టీక.—సర్వాణి = సకలమయిన - శ్రేయాంసి = మంగళములను, అధిజగ్ముషః = పొందిన, తే = నీకు, అన్యత్ = (పుత్త్రుఁడు తప్ప) వేఱు, ఆశాస్యం = ఆశీర్వాదసాధ్యము, పునరుక్తభూతం = చెప్పినదానినే మరల చెప్పుటవంటిదిగా నున్నది. కిం తు = మఱియునిన, ఈడ్యం = స్తుతింపఁదగిన, భవన్తం = నిన్ను, భవతః = నీయొక్క, పి తేవ = తండ్రివలె, ఆత్మ...పం - ఆత్మ = నీయొక్క - గుణ = గుణములకు - అనురూపం = తగినట్టి, పుత్త్రం = కుమారుని, లభస్వ = పొందుము.

తా.—కరితురగరాజ్యాది మంగళములన్నియు నీకు ఉండనే యున్నవి. కావున అవియే నీకు కలుగునట్లు ఆశీర్వదించుట చెప్పినమాటనే చెప్పుటవలె నిష్ప్రయోజనము. మఱి ఒక్కటిమాత్రము కోరఁదగినది యున్నది. అది యేమనఁగా సుపుత్త్రుఁడు. కావున నీతండ్రి సుగుణములందు తనకు తుల్యుని పొగడ్తకుఁ దగినవానిని నిన్ను పడసినట్లు, నీవును నీవంటిగుణములు కలవానిని నీకు తుల్యుని పుత్త్రునిం బడయుదువుగాక.

వ్యా.—ఆశాస్య మితి.—సర్వాణి కరితురగరాజ్యాదీని, శ్రేయాంసి కల్యాణాని * 'శ్వశ్శ్రేయసం శివం భద్రం కల్యాణం మఙ్గళం శుభ మి'త్యమరః, అధిజగ్ముషః ప్రాప్తవతః, తే తవ, అన్యత్ పుత్త్రాతిరిక్తమ్, ఆశాస్యమ్ ఆశీస్సాధ్యం, పునరుక్తభూతం - సర్వం సిద్ధ మిత్యర్థః, కిం తు, ఈడ్యం స్తుత్యం, భవన్తం, భవతః పి తేవ దిలీప ఇవ, ఆత్మగుణానురూపం త్వత్తుల్యగుణ మి త్యర్థః, పుత్త్రం, లభస్వ ప్రాప్నుహి.

ఇత్థం ప్రయు జ్యాశిష మగ్రజన్మా
రాజ్ఞే ప్రతీయాయ గురోః సకాశమ్;

రాజాఽపి లేభే సుత మాశు తస్మా
దాలోక మర్కా దివ జీవలోకః. 35

టీక.—అగ్రజన్మా = (ఆ) బ్రాహ్మణుఁడు (కౌత్సముని), ఇత్థం = ఇట్లు, రాజ్ఞే = (రఘుమహా)రాజునకు, ఆశిషం = దీవనను, ప్రయుజ్య = ప్రయోగించి, గురోః = ఒజ్జయొక్క, సకాశం = సమీపమునకు, ప్రతీయాయ = పోయెను; రాజా అపి = (రఘుమహా)రాజును, జీవలోకః = ప్రాణిసమూహము, అర్కాత్ = సూర్యునివలన, ఆలోక మివ = వెలుతురునుంబోలె, తస్మాత్ = ఆదీవనవలన, ఆశు = శీఘ్రముగ, సుతం = పుత్త్రుని, లేభే = పొందెను.

తా.—ఈప్రకారము ఆశీర్వాదముం బ్రయోగించి కౌత్సముని తనగురువుకడకుం బోయెను. రఘుమహీపతియు సూర్యునివలన ప్రాణికోటి వెలుతురుం బొందినట్లు ఆ యాశీర్వాదమువలన శీఘ్రముగా పుత్త్రునిం బడసెను.

వ్యా.—ఇత్థ మితి.—అగ్రజన్మా బ్రాహ్మణః * 'అగ్రజన్మా ద్విజశ్రేష్ఠే భ్రాతరి బ్రహ్మణి స్మృత' ఇతి విశ్వః, ఇత్థ మనేన ప్రకారేణ, రాజ్ఞే రఘవే, ఆశిషమ్ ఆశీర్వాదం, ప్రయుజ్య, గురో ర్వరతన్తోః, స్వకాశం సమీపం, ప్రతీయాయ ప్రాప; రాజాఽపి, జీవలోకః ప్రాణిసమూహః * 'జీవః ప్రాణిని గీష్పతా' వితి విశ్వః, అర్కాత్ సూర్యాత్, ఆలోకం ప్రకాశ మివ - 'చైతన్య మి'తి పాఠే జ్ఞానమ్ * 'ఆలోకా దర్శనద్యోతా' విత్యమరః, తస్మా దాశీఃప్రయోగా, దాశు శీఘ్రం, సుతం పుత్త్రం, లేభే ప్రాప.

బ్రాహ్మే ముహూర్తే కిల తస్య దేవీ
కుమారకల్పం సుషువే కుమారం;
అతః పితా బ్రహ్మణ ఏవ నామ్నా
త మాత్మజన్మాన మజం చకార. 36

టీక.—తస్య = ఆరఘుమహారాజుయొక్క, దేవీ = పట్టపురాణి, బ్రాహ్మే = బ్రహ్మదేవతాక మయిన, ముహూర్తే = (అజనామక) ముహూర్తమందు, కుమారకల్పం = కుమారస్వామితో ఇంచుమించుగా సమానుఁడయిన, కుమారం = కొడుకును సుషువే కిల = కనెను గద, అతః = ఇందువలన, పితా = తండ్రి (రఘుమహారాజు), బ్రహ్మణ ఏవ = బ్రహ్మయొక్కయే, నామ్నా = పేరిచేత, తం = ఆ, ఆత్మజన్మానమ్ = కొడుకును, అజం = అజునిఁగా, చకార = చేసెను.

తా.—అతని పట్టపుదేవి అజనామక మయిన బ్రహ్మదేవతాక ముహూర్తమందు అనఁగా అరుణోదయకాలమందు, కుమారస్వామికి ఇంచుమించుగా సమానుఁడయిన

కుమారుని గనియెను. ఇందువలన ఆరఘుమహారాజు బ్రహ్మకే పేరయిన యాజశబ్దమును ఆ కుమారునికి నామముగా చేసెను.

వ్యా.—బ్రాహ్మ ఇతి.—తస్య రఘోః, దేవీ మహిషీ * 'దేవీ కృతాభిషేకాయా' మిత్యమరః, బ్రాహ్మే * 'తస్యేద' మిత్యణ్ - బ్రహ్మదేవతాకే అజనామకే, ముహూర్తే, ఈషదసమాప్తం కుమారం కుమారకల్పం స్కన్దసదృశం * 'ఈషదసమాప్తౌ వి'త్యాదినా కల్పప్ప్రత్యయః, కుమారం పుత్త్రం, సుషువే, కిలేతి సంభావనాయాం * 'వార్తాసంభావ్యయోః కి లే'త్యమరః * 'కుమారో బాలకే స్కన్దే' ఇతి విశ్వః, అతః బ్రహ్మముహూర్తోత్పన్నత్వాత్, పితా రఘుః, బ్రహ్మణ ఏవ నామ్నా తమ్, ఆత్మజన్మానం పుత్త్రమ్, అజమ్ అజనామకం - చకార * 'అజో హరౌ హరే కామే విధౌ ఛాగే రఘోః సుత' ఇతి విశ్వః.

రూపం త దోజస్వి, త దేవ వీర్యం,
త దేవ నైసర్గిక మున్నతత్వం;
న కారణాత్ స్వా ద్బిభిదే కుమారః
ప్రవర్తితో దీప ఇవ ప్రదీపాత్. 37

టీక.—ఓజస్వి = తేజముకలదయిన, రూపం = శరీరము, తదేవ = అదే (తండ్రిదే), వీర్యం = శౌర్యము, తదేవ = అదే, నైసర్గికమ్ = స్వాభావికమైన, ఉన్నతత్వం = ఔన్నత్యము, తదేవ = అదే, కుమారః = బాలుడు, ప్రవర్తితః = వెలిగింపఁబడిన, దీపః = దీపము, ప్రదీపాత్ ఇవ = (మొదటి) దీపముకంటె ఎట్లో అట్లే, స్వాత్ = తనదైన, కారణాత్ = కారణమైనతండ్రికంటె, న బిభిదే = వేఱు కాఁడాయెను.

తా.—ఆకుమారుఁడు తేజముగలరూపమందును, శౌర్యమందును, స్వాభావికౌన్నత్యమందును, ఎల్లవిషయములందును, దీపము తనకారణమయిన దీపమును ఎట్లో అట్లే పూర్తిగా సరిపోలియుండెను.

వ్యా.—రూప మితి.—ఓజస్వి తేజస్వి - బలిష్ఠం వా * 'ఓజ స్తేజసి ధాతూనా మవష్టమ్భప్రకాశయోః, ఓజో బలే చ దీప్తౌ చే'తి విశ్వః, రూపం వపుః * 'అథ రూపం నపుంసకం, స్వభా వాకృతి సౌన్దర్య వపుషి శ్లోకశబ్దయో రితి విశ్వః, తదేవ పైతృక మేవ, వీర్యం శౌర్యం, తదేవ, నైసర్గికం స్వాభావికమ్, ఉన్నతత్వం తదేవ తాదృ గే వే త్యర్థః, కుమారో బాలకః, ప్రవర్తితః ఉత్పాదితో, దీపః, ప్రదీపాత్ స్వోత్పాదకాత్ దీపా దివ, స్వాత్ స్వకీయాత్ * 'పూర్వాదిభ్యో నవ

భోక్ష్యతీతి స్థాద్యాభావాభావో వైకల్పికత్వాత్, కారణాత్ జనకాత్, వరిభిదే భిన్నా వా భూత్ - సర్వాత్మనా తాదృశ ఏ వే త్యర్థః.

ఉపాత్తవిద్యం విధివద్గురుభ్య
స్తం యౌవనోద్భేదవిశేషకాన్తం
శ్రీః సాభిలాషాఽపి గురో రనుజ్ఞాం
ధీ రేవ కన్యా పితు రాచకాఙ్క్షే. 38

టీక.—గురుభ్యః = ఒజ్జలవలన, విధివత్ = యథాశాస్త్రముగ, ఉపాత్త విద్యం - ఉపాత్త = గ్రహింపఁబడిన - విద్యం = విద్యలుఁగలవానిని, యౌవ... న్తం - యౌవన = జవ్వనముయొక్క - ఉద్భేద = ఆవిర్భావమువలననయిన - విశేష = అతిశయముచేత - కాన్తం = మనోహరుఁడయిన, తం = ఆతనిని (అజుని) గూర్చి, సాభిలాషా అపి = కోరికతోఁగూడినదైనను, శ్రీః = రాజ్యలక్ష్మి, ధీరా = స్థిరోన్నతచిత్తముగల, కన్యా = కన్యక, పితు రివ - తండ్రియొక్క (యనుమతిని) వోలె, గురోః = గురువయిన రఘుమహారాజుయొక్క, అనుజ్ఞామ్ = అనుమతిని, ఆచకాఙ్క్షే = ఎదురుచూచుచుండెను.

తా.—గురువువలన యథాశాస్త్రముగా సకలవిద్యలును నేర్చి జవ్వనము ఉదయించుటచే మిక్కిలి మనోహరుఁడయిన యాకుమారుని కోరినదయ్యు రాజ్యలక్ష్మి ఆతనిం గవయుటకు-స్థిరోన్నత చిత్తయైన కన్య వివాహార్థము తండ్రియొక్క యనుమతిని ఎదురుచూచునట్లుగా రఘుమహారాజుయొక్క యనుజ్ఞను ఎదురుచూచుచుండెను.—యౌవరాజ్యార్హుఁడాయె నని భా.

వ్యా.—ఉపాత్తేతి.—గురుభ్యః, విధివత్ యథాశాస్త్రమ్, ఉపాత్తవిద్యం లబ్ధవిద్యం, యౌవనస్య ఉద్భేదా దావిర్భావా ద్ధేతోః - విశేషేణ అతిశయేన-కాన్తం సౌమ్యం, తమ్ అజం ప్రతి, సాభిలాషా అపి శ్రీః, ధీరా స్థిరోన్నతచిత్తా * 'స్థిరచిత్తోన్నతి ర్యా తు తద్ధైర్య మితి సంజ్ఞిత మి'తి భూపాలః, కన్యా, పితు రివ, గురోః రఘోః, రనుజ్ఞా మాజ్ఞామ్, ఆచకాఙ్క్షే ఇయేష; యౌవరాజ్యార్హోఽభూ దిత్యర్థః; అనుజ్ఞాశబ్దా త్పితృపారతన్త్ర్యమ్ ఉపమాసామర్థ్యా త్పాణిగ్రహణయోగ్యతా చ ధ్వన్యతే.

అథేశ్వరేణ క్రథకైశికానాం
స్వయంవరార్థం స్వసు రిన్దుమత్యాః

ఆప్తః కుమారానయనోత్సుకేన
భోజేన దూతో రఘవే విసృష్టః. 39

టీక.—అథ = తర్వాత, స్వసుః = చెల్లెలయిన, ఇన్దుమత్యాః = ఇందుమతియొక్క, స్వయంవరార్థం = స్వయంవరనిమిత్తముగ, కుమా...న - కుమార = అజమహారాజుయొక్క - ఆనయన = రప్పించుటయందు - ఉత్సుకేన = ఆసక్తుఁడయిన, క్రథకైశికానాం = విదర్భదేశముయొక్క - ఈశ్వరేణ = ఱేఁడయిన, భోజేన = భోజమహారాజుచేత, ఆప్తః = హితుఁడయిన, దూతః = దూత, రఘవే = రఘుమహారాజుకొఱకు, విసృష్టః = పంపఁబడెను.

తా.—ఇట్లుండఁగా విదర్భరాజు భోజుఁడు తన చెల్లెలికి ఇందుమతికి స్వయంవరము గావించువాఁడై అందులకు అజమహారాజును రప్పింపఁగోరి రఘుమహారాజుకడకు ఆప్తుఁడగుదూతను పంపెను.—ఆప్తుని పంపుటచే అజునికే చెల్లెలిని ఈఁగోరిక సూచితము.

వ్యా.—అథేతి.— అథ, స్వసు ర్భగిన్యాః ఇన్దుమత్యాః, స్వయంవరార్థం, కుమారస్య అజస్య - ఆనయనే ఉత్సుకేన, క్రథకైశికానాం విదర్భదేశానాం, ఈశ్వరేణ స్వామినా, భోజేన రాజ్ఞా, ఆప్తః హితః, దూతః, రఘవే, విసృష్టః ప్రేషితః * 'క్రియామాత్రయోగేఽపి చతుర్థీ'; ఆప్తగ్రహణ మత్రైవ తాత్పర్య మితి ద్యోతనార్థమ్.

తం శ్లాఘ్యసంబన్ధ మసౌ విచిన్త్య
దారక్రియాయోగ్యదశం చ పుత్త్రం
ప్రస్థాపయామాస ససైన్య మేన
మృద్ధాం విదర్భాధిపరాజధానీమ్. 40

టీక.—అసౌ = ఈరఘుమహారాజు, తం = ఆభోజరాజును, శ్లాఘ్య సంబన్ధం- శ్లాఘ్య = కోరఁదగిన - సంబన్ధం = వియ్యముకలవానినిగా, విచిన్త్య = ఆలోచించి, పుత్త్రం చ = కుమారునిని, దార...శం - దారక్రియా = వివాహమునకు- యోగ్య= తగిన - దశం = వయసుకలవానినిగా, విచిన్త్య = ఆలోచించి, ససైన్యం = దండుతోఁ గూడినవానిని, ఏనమ్ = ఈపుత్త్రుని (అజమహారాజును), ఋద్ధాం = సమృద్ధ మయిన, విద...నీం - విదర్భాధిప = విదర్భరాజుయొక్క - రాజధానీం = ప్రధానపట్టణమునకు, ప్రస్థాపయామాస = పంపెను.

తా.—రఘుమహారాజు భోజరాజుతోడి వియ్యము కోరఁదగిన దనియు, కుమా

రుఁడు వివాహయోగ్యవయస్సులో నున్నాఁడనియు, ఆలోచించుకొని, అజమహారాజును సంపత్సమృద్ధమయిన విదర్భరాజధానికి దండుతో బంపెను.

వ్యా.—త మితి.—అసౌ రఘుః, తం భోజం, శ్లాఘ్యసంబన్ధం అనూచానత్వాది గుణయోగాత్ స్పృహణీయసంబన్ధం, విచిన్త్య విచార్య, పుత్రం చ దారక్రియాయోగ్య దశం వివాహ యోగ్య వయసం విచిన్త్య, ససైన్య మేనం పుత్రమ్ అజం, ఋద్ధాం సమృద్ధాం, విదర్భాధిపస్య భోజస్య - రాజధానీం పురీం ప్రతి, ప్రస్థాపయామాస - ధీయన్తే ఽస్యా మితి ధానీ * 'కరణాధికరణయోశ్చే' త్యధికరణే ల్యుట్ప్రత్యయః - రాజ్ఞాం ధానీతి విగ్రహః * 'ప్రధాననగరీ రాజ్ఞాం రాజధానీతి కథ్యత' ఇతి శబ్దార్ణవే.

తస్యోపకార్యారచితోపచారా వన్యేతరా జానపదోపదాభిః
మార్గే నివాసా మనుజేన్ద్రసూనో ర్బభూవు రుద్యానవిహారకల్పాః 41

టీక.—ఉప...రాః - ఉపకార్యా = రాజునకుఁదగినడేరాలు లోనగువానియందు - రచిత = చేయఁబడిన - ఉపచారాః = పాన్పు లోనగు నుపచారములుగలవియు, జాన...భిః - జానపద = దేశములనుండి వచ్చినవారియొక్క - ఉపదాభిః = కానుకలచేత, వన్యేతరాః = అడవిలోనివి గానివియు, (అయిన), తస్య మనుజేన్ద్రసూనోః = ఆ రాజకుమారునియొక్క, మార్గే నివాసాః = దారిలోని విడిదలలు, ఉద్యా...ల్పాః - ఉద్యాన = విహారవనము లనెడి - విహారకల్పాః = క్రీడాస్థానములతో సమానములు, బభూవుః = అయినవి.

తా.— ఆయజమహారాజునకు దారిలో రాజార్హమయిన డేరాలు లోనగు వానియందు సిద్ధము సేయఁబడిన శయ్యాద్యుపచారములు గలవియు, వన్యము లయ్యును దేశములనుండి వచ్చినవారు సమర్పించిన కానుకలచేత అవన్యములుగా తోఁచుచున్నట్టివియు, నయిన విడిదలలు క్రీడారామ తుల్యములుగా నుండినవి.

వ్యా.—తస్యేతి.—ఉపకార్యాసు రాజయోగ్యేషు పటభవనాదిషు * 'సౌధో ఽస్త్రీ రాజసదన ముపకార్యోపకారికే' త్యమర వచనవ్యాఖ్యానే 'ఉపక్రియతే ఉపకరోతి చ పటమణ్డపాదిరాజసదన మి'తి క్షీరస్వామీ - రచితాః - ఉపచారాః శయ్యాదయో - యేషు తే తథోక్తాః, జానపదానాం జనపదేభ్య ఆగతానామ్ - ఉపదాభిః ఉపాయనైః * 'ఉపాయన ముపగ్రాహ్య ముపహార స్తథోపదే' త్యమరః, వన్యాః వనేభవాః - ఇతరే యేషాం తే వన్యేతరాః అవన్యా ఇత్యర్థః * 'న బహువ్రీహా వి'తి సర్వనామసంజ్ఞానిషేధః - తత్పురుషే సర్వనామసంజ్ఞా దుర్వారైవ; తస్య, మనుజేన్ద్రసూనో రజస్య, మార్గే - నివాసాః వసతయః * 'తత్పురుషే కృతి బహుళ మి'తి సప్తమ్యా అలుక్, ఉద్యానాని ఆక్రీడాః * 'పుమా నాక్రీడ ఉద్యాన మి' త్యమ

రః - తా స్త్యేవ - విహారాః విహారస్థానాని - తత్కల్పాః తత్సదృశా ఇ త్యర్థః
* 'ఈష దసమాప్తా వి'తి కల్పప్ ప్రత్యయః, బభూవుః.

స నర్మదారోధసి శీకరార్ద్రై
ర్మరుద్భి రానర్తితనక్తమాలే
క్లాన్తం రజోధూసరకేతు సైన్యం
నివేశయామాస విలఙ్ఘితాధ్వా. 42

టీక.—విలఙ్ఘితాధ్వా - విలఙ్ఘిత = దాటఁబడిన - అధ్వా = దారిగలిగిన, సః = ఆయజమహారాజా, శీకరార్ద్రైః - శీకర = తుంపురులచేత - ఆర్ద్రైః = తడిసైన, మరుద్భిః = తేమ్మెరలచేత, ఆన...లే - ఆనర్తిత = కంపింపఁబడిన - నక్తమాలే = కానుగుచెట్లుగల, నర్మ... సి - నర్మదా = రేవానదియొక్క = రోధసి = దరియందు, క్లాన్తం = బడలినదియు, రజో...తు - రజః = దుమారము చేత - ధూసర = బూడిదవన్నెగల - కేతు = జెండాలుగలదియు, (అయిన), సైన్యం = దండును, నివేశయామాస = విడియించెను.

తా..—దారి కడచి అజమహారాజు తుంపురులచే చల్లగాను కానుగుచెట్లు కంపించుపాటిగా మందముగాను గాలి వీచుచుండుటచే నివాసార్హమయిన నర్మదదరిని జెండాలు దుమారముచేత బూడిదవన్నె పొందుడు బడలియున్న దండును విడియించెను.

వ్యా.—స ఇతి.—విలఙ్ఘితాధ్వా అతిక్రాన్తమార్గః, సః అజః, శీకరార్ద్రైః శీతలై రి త్యర్థః, మరుద్భిః వాతైః, ఆనర్తితాః కమ్పితాః - నక్తమాలాః చిరిబిల్వాఖ్య వృక్షభేదాః - యస్మిన్ - నివేశార్హే ఇ త్యర్థః * 'చిరిబిల్వో నక్తమాలః కరజశ్చ కరఞ్జక' ఇ త్యమరః, నర్మదారోధసి రేవాతీరే, క్లాన్తం శ్రాన్తం, రజోభిః ధూసరాః కేతవో యస్య తత్, సైన్యం, నివేశయామాస.

అథోపరిష్టా ద్భ్రమరై ర్భ్రమద్భిః
ప్రాక్సూచితాన్తస్సలిలప్రవేశః
నిర్ధౌతదానామలగణ్డభిత్తి
ర్వన్య స్సరిత్తో గజ ఉన్మమజ్జ. 43

టీక.—అథ = దండు దిగినతర్వాత, ఉపరిష్టాత్ = పైని - భ్రమద్భిః = తిరుగుచున్న, భ్రమరైః = తుమ్మెదలచేత, ప్రాక్సూ...శః - ప్రాక్ = (లేచుటకు) ముందు

శః - సూచిత = తెలుపఁబడిన - అన్తః = లోపలి - సలిల = నీళ్లయందు - ప్రవేశః = చొచ్చుట కలదియు, నిర్ధౌ...త్తిః - నిర్ధౌత = పూర్తిగా కడుగఁబడిన - దాన = మదోదకము కలవై - అమల = నిర్మలములయిన - గణ్డభిత్తిః = చెక్కిటిగోడలుగలదియు, వన్యః = అడవిదియు, (అయిన), గజః = ఏనుఁగు, సరిత్తః = (నర్మదా) నదినుండి - ఉన్మమజ్జ - లేచెను.

తా.—అంతట, నర్మదానదిలో ఒకచోట నీళ్లమీఁద తుమ్మెదలు మూఁగియుండినవి. అందువలన నీళ్లలోపల మదపుటేనుఁగు మునిఁగి యున్నదని తెలియనాయెను. అంతట మదము నంతయు నీళ్లు పూర్తిగా కడిగివైచినందున శుభ్రము లయిన చెక్కిటి గోడలతో అడవియేనుఁగు ఏటిలోనుండి పైకి లేచినది.

వ్యా.—అథేతి.—అథ సేనానివేశానన్తరమ్, ఉపరిష్టాదూర్ధ్వం * 'ఉపర్యుపరిష్టా' దితి నిపాతః, భ్రమద్భిః - మదలోభా దితి భావః, భ్రమరైః, ప్రాక్ ఉన్మజ్జనాత్పూర్వం - సూచితః జ్ఞాపితః - అన్తస్సలిలేప్రవేశో యస్య స తథోక్తః, నిర్ధౌతదానే క్షాళితమదే - అత ఏవ అమలే గణ్డభిత్తీ యస్య స తథోక్తః * 'దానం గజమదే త్యాగ' ఇతి విశ్వః, వన్యో గజ, స్సరిత్తః నర్మదాయాః సకాశాత్ * పఞ్చమ్యాస్తసిల్ప్రత్యయః, ఉన్మమజ్జ ఉత్థితః.

నిశ్శేషవిక్షాళితధాతునాఽపి వప్రక్రియామృక్షవత స్తటేషు,
నీలోర్ధ్వరేఖాశబలేన శంసన్ దన్తద్వయే నాశ్మవికుణ్ఠితేన. 44

టీక.—నిశ్శేష...పి - నిశ్శేష = పూర్తిగా - విక్షాళిత = కడుగఁబడిన - ధాతునా అపి = గైరికాదిధాతువులుకలదానిచే నైనను, నీలో...న - నీల = నల్లని - ఊర్ధ్వరేఖా = నిలువుగీఁతలచేత - శబలేన = చిత్రవర్ణమయి, అశ్మవికుణ్ఠితేన - అశ్మ = రాలచేత - వికుణ్ఠితేన = మొక్కఁగొట్టఁబడిన, దన్తద్వయేన - దన్త = కోఱలయొక్క - ద్వయేన = జతచేత, ఋక్షవతః = ఋక్షవత్పర్వతముయొక్క, తటేషు = దరులయందు, వప్రక్రియాం = కోరాడుకేళిని, శంసన్ = చెప్పుచు, (గజః = ఏనుఁగు, ఉన్మమజ్జ = లేచెను.)

తా.—ఆఋక్షవత్పర్వతమందు ఆయేనుఁగు క్రీడార్థము దరులను కోరాడుచుండిన విధము - దానికోఱలయందలి గైరికాది ధాతువులను నీరు కడిగివైచినందున వానిచే తెలియకపోయినను - రాలచే మొక్కపోయిన యాకోఱలచేతను అందలినల్లని నిలువుగీఁతల చేతను - తెలియ నగుచుండెను.

వ్యా.—నిశ్శేషేతి.—కథంభూతో గజః - నిశ్శేషం యథా తథా విక్షాళిత ధాతునాఽపి క్షాళితగైరికాది ధాతునాఽపి, నీలాభిః ఊర్ధ్వరేఖాభిః తటాఘాతజనితాభిః

శబలేన కర్బురేణ * 'చిత్రం కిర్మీర కల్మాష శబలైతాశ్చ కర్బురే' ఇత్యమరః, అశ్మభిః పాషాణైః వికుణ్ఠితేన కుణ్ఠీకృతేన, దన్తద్వయేన, ఋక్షవా న్నామ కశ్చి త్తత్ర త్యః పర్వతః - తస్య తటేషు, వప్రక్రియాం వప్రక్రీడా ముత్ఖాతకేళి మి త్యర్థః * 'ఉత్ఖాతకేళిః శృఙ్గాద్యై ర్వప్రక్రీడా నిగద్యతే' ఇతి శబ్దార్ణవే, శంసన్ కథయన్- సూచయ న్ని త్యర్థః.

సంహారవిక్షేపలఘుక్రియేణ హస్తేన తీరాభిముఖః సశబ్దం
బభౌ సభిన్దన్ బృహత స్తరఙ్గాన్ వార్యర్గళాభఙ్గ ఇవ ప్రవృత్తః. 45

టీక.—సంహా...ణ - సంహార = ముడుచుటయందును - విక్షేప = చాఁచుట యందును - లఘు = వడిగల- క్రియేణ = వ్యాపారముగల, హస్తేన = తొండముతో, సశబ్దం యథా తథా = ధ్వనితోఁగూడినట్లుగా, బృహతః = గొప్పలైన, తరఙ్గాన్ = అలలను, భిన్దన్ = పగుల్చుచు, తీరాభిముఖః - తీర = గట్టునకు - అభిముఖః = ఎదురై, సః = ఆగజము, వా...ఙ్గే - వారీ = గజబంధనస్థానములయొక్క - అర్గళా= గడియమ్రాఁకులయొక్క - భఙ్గే = విఱుచుటయందు, ప్రవృత్త ఇవ = ప్రవర్తిల్లినదియుం బోలె, బభౌ = ప్రకాశించెను.

తా.—ఆయేనుఁగు ముణుఁచుటయందును చాఁచుటయందును లాఘవము కలిగిన తొండముతో పెద్దశబ్ద మగునట్లుగా పెద్దయలలను పగులఁగొట్టుచు, ఆకొట్టుటచేత ఏనుఁగుల కట్టుతావుల గడియమ్రాఁకులను ఇట్లే విఱిచెద నని తెలుపుచున్నదియుంబోలె నొప్పుచు, గట్టువైపు వచ్చుచుండెను.

వ్యా.—సంహా రేతి.—సంహార విక్షేపయోః సంకోచ ప్రసారణయోః - లఘుక్రియేణ శీఘ్రవ్యాపారేణ * 'లఘు క్షిప్ర మరం ద్రుత మి'త్యమరః, హస్తేన శుణ్డాదణ్డేన * 'హస్తో నక్షత్రభేదే స్యాత్ కరేభ కరయో రపీ'తి విశ్వః, సశబ్దం సఘోషం యథా తథా, బృహతః తరఙ్గాన్, భిన్దన్ విదారయన్, తీరాభిముఖః స గజః, వారీ గజబన్ధనస్థానం * 'వారీ తు గజబన్ధనీ'ఇతి యాదవః * వార్యా - అర్గళాయాః విష్కమ్భస్య - భఙ్గే భఞ్జనే- ప్రవృత్త ఇవ బభౌ.

శైలోపమః శైవలమఞ్జరీణాం జాలాని కర్షన్నురసా స పశ్చాత్
పూర్వం తదుత్పీడితవారిరాశిః సరిత్ప్రవాహ స్తట ముత్ససర్ప. 46

టీక.—శైలోపమః - శైల = పర్వతమే - ఉపమః = సామ్యముగాఁగల, సః = ఆగజము, శైవలమఞ్జరీణాం - శైవల = నాచుతీఁగలయొక్క - మఞ్జరీణాం = గుబురుల

యొక్క - జాలాని = మొత్తములను, ఉరసా = ఱొమ్ముచేత, కర్షన్ = ఈడ్చుకొని, పశ్చాత్ = పిమ్మట, తటం = గట్టును, ఉత్ససర్ప = ఎక్కెను, తదు...తః - తత్ = ఆయేనుఁగుచేత - ఉత్పీడిత = ఎగఁద్రోయఁబడిన- వారిరాశిః = నీళ్లమొత్తముగలదైన, సరిత్ప్రవాహః - సరిత్ = (నర్మదా) నదియొక్క - ప్రవాహః = పొలుదల, తటం= గట్టును, పూర్వం = మొదట, ఉత్ససర్ప = ఎక్కెను.

తా.—ఆయేనుఁగుగట్టునకు వచ్చుటలో, కొండయంతటి తదీయశరీరముచేత ముందటికి ద్రోయఁబడిన నీటిమొత్తము మొదట గట్టెక్కెను. తర్వాత ఏనుఁగు నాఁచుఁదీఁగ గుబురులమొత్తములను ఈడ్చుకొని వచ్చి గట్టెక్కెను.

వ్యా.—శైలేతి—శైలోపమః స గజః, శైవలమఞ్జరీణాం, జాలాని బృన్దాని * 'జలనీలీ తు శైవాలం శైవల' ఇత్యమరః, ఉరసా కర్షన్ పశ్చాత్ తటం ఉత్ససర్ప, పూర్వం, తేన గజేన - ఉత్పీడితః నున్నః - వారిరాశి ర్యస్య సః, సరిత్ప్రవాహః, తటమ్, ఉత్ససర్ప ఉజ్జగామ.

తస్యైకనాగస్య కపోలభిత్త్యో ర్జలావగాహక్షణమాత్రశాన్తా
వన్యేతరానేకపదర్శనేన పునర్దిదీపే మదదుర్దినశ్రీః. 47

టీక.—తస్య = ఆ, ఏకనాగస్య - ఏక=ఒక్క - నాగస్య=ఏనుఁగుయొక్క, కపోల భిత్త్యోః = గోడలవంటి గండస్థలములయందు, జలా...శాన్తా—జల = నీటియందు - అవగాహ = మునుకచేత - క్షణమాత్ర = నిమేషమాత్రము - శాన్తా = అణఁగిన, మద...శ్రీః—మద = మదజలముయొక్క - దుర్దిన = వర్షముయొక్క, శ్రీః = సంపద, వన్యే...న—వన్యేతర = అడవివిగానట్టి - అనేకప = ఏనుఁగులయొక్క - దర్శనేన = చూచుటచేత, పునః = మరల, దిదీపే = పెంపొందెను.

తా.—ఆ గజమునకు ఒక్కదానికిని నీట మునిఁగినందున క్షణముసేపు శాంతించియుండిన మదజలవర్షము అజమహారాజుయొక్క గ్రామ్యగజములను చూడఁగానే మరల ఊటి కురియసాగెను.

వ్యా.—తస్యేతి.—తస్య ఏకనాగస్య ఏకాకినో గజస్య, కపోలభిత్త్యోః గణ్డస్థలయోః, జలావగాహేన క్షణమాత్రం - శాన్తా నివృత్తా, మదదుర్దినశ్రీః మదవర్షలక్ష్మీః, వన్యేతరాణాం గ్రామ్యాణామ్, అనేకపానాం ద్విపానాం, దర్శనేన * 'ద్విరదోఽనేకపో ద్విప' ఇత్యమరః, పునర్దిదీపే వవృధే.

సప్తచ్ఛదక్షీరకటుప్రవాహ
మసహ్యమాఘ్రాయ మదం తదీయం

విలఙ్ఘితాధోరణతీవ్రయత్నాః
సేనాగజేన్ద్రా విముఖా బభూవుః. 48

టీక.—సప్త...హాం - సప్తచ్ఛద = ఏడాకులయరఁటిచెట్టుయొక్క - క్షీర = పాలవలె - కటు = పరిమళవంతమయిన - ప్రవాహం = ఓడికగలదియు, అసహ్యం = ఓర్వఁగూడనిదియు, (అయిన), తదీయం = ఆయేనుఁగుదియైన, మదం = మదోదకమును, ఆఘ్రాయ = మూర్కొని, విల...త్నాః - విలఙ్ఘిత = మెడ్డివేవఁబడిన- ఆధోరణ = మావటీండ్రయొక్క - తీవ్ర = కడుసయిన - యత్నాః = ప్రయత్నముగలవై, సేనాగజేన్ద్రాః - సేనా = దండులోని - గజేన్ద్రాః = గజరాజములు, విముఖాః = వెడమొగముగలవి, బభూవుః = అయినవి.

తా.— ఆయేనుఁగుమదము ఏడాకులయరఁటిపాలవలె పరిమళించుచుండెను. అట్టియా దౌర్వారాని మదగంధమును ఆఘ్రాణించినవై దండులోని యేనుఁగులు మావటీండ్ర తీవ్రయత్నములకు లోఁగక వెడమొగ మయినవి.

వ్యా.— సప్తచ్ఛదేతి.— సప్తచ్ఛదస్య వృక్షవిశేషస్య - క్షీరవత్ - కటుః సురభిః - ప్రవాహః ప్రసారో యస్య తం * 'కటు తిక్త కషాయాస్తు సౌగన్ధ్యేఽపి ప్రకీర్తితాః' ఇతి యాదవః, అసహ్యం, తదీయం గజసంబన్ధినం, మద, మాఘ్రాయ, సేనాగజేన్ద్రాః, విలఙ్ఘితాః తిరస్కృతాః - ఆధోరణానాం హస్తిపకానాం - తీవ్రా మహాన్ - ప్రయత్నో యైస్తే తథోక్తాః సన్తః * 'ఆధోరణా హస్తిపకా హస్త్యారోహా నిషాదినః' ఇత్యమరః, విముఖాః పరాఙ్ముఖాః, బభూవుః.

స చ్ఛిన్నబన్ధద్రుతయుగ్యశూన్యం
భగ్నాక్షపర్యస్తరథం క్షణేన
రామాపరిత్రాణవిహస్తయోధం
సేనానివేశం తుములం చకార. 49

టీక.—సః = ఆయేనుఁగు, ఛిన్న...న్యం - ఛిన్న = త్రెంపఁబడిన - బన్ధ = కట్లు గలిగిన - ద్రుత = పలాయితములయిన - యుగ్య = గుఱ్ఱములుగలిగినదియు - శూన్యం = పాడయినదియు, భగ్నా...థం - భగ్న = విఱిగిన - అక్ష = ఇరుసులుకలవిగనుకనే - పర్యస్త = ఉరలఁబడిన - రథం = తేరులుగలదియు, రామా...ధం - రామా = స్త్రీల యొక్క - పరిత్రాణ = సంరక్షణమందు - విహస్త = వ్యాకులులయిన - యోధం = జోదులుకలదియు, (అయినట్టి), సేనానివేశం = దండు విడిదలను, క్షణేన = నిముసములో, తుములం = అల్లకల్లోలము, చకార = చేసెను.

తా.—ఆయేనుఁగుయొక్క ధాకసు తునకములో—గుఱ్ఱములు కట్లు త్రెంచుకొని పాఱిపోయి సేనను పాడుపెట్టినవి, ఇరుసులు విఱిగి తేరులు ఉరలఁబడినవి, జోదులు స్త్రీలను కాపాడుకొనుటకు తత్తరపడసాగిరి.—పాళెము ఇట్లు హల్లకల్లోల మైనది.

వ్యా.—స ఇతి.—సః గజః, ఛిన్నాః బన్ధాః యై స్తే ఛిన్నబన్ధాః - దుద్రితాః పలాయితాః - యుగం వహ న్తీతి యుగ్యాః అశ్వాః * 'తద్వహతి రథ యుగ ప్రాసఙ్గ మి'తి యత్ప్రత్యయః - యస్మిన్ సః - స చాసౌ శూన్యశ్చ - తమ్, అక్షాః రథావయవాః దారువిశేషాః * 'అక్షో రథ స్యావయవే పాశకేఽప్యక్ష మిన్ద్రియ'ఇతి శాశ్వతః - భగ్నాః అక్షాః యేషామ్ తే భగ్నాక్షాః - అత ఏవ పర్యస్తాః పతితాః - రథాః యస్మిన్ తం, రామాణాం స్త్రీణాం - పరిత్రాణే సంరక్షణే - విహస్తాః వ్యాకులాః - యోధా యస్మిన్ తం - రామాపరిత్రాణవిహస్తయోధం * 'విహస్త వ్యాకులౌ సమా వి'త్యమరః, సేనానివేశం శిబిరం, క్షణేన, తుములం సంకులం, చకార.

తమాపత న్తం నృపతే రవధ్యో
వన్యః కరీతి శ్రుతవాన్ కుమారః
నివర్తయిష్యన్ విశిఖేన కుమ్భే
జఘాన నాత్యాయత కృష్టశార్ఙ్గః. 50

టీక.—నృపతేః = రాజునకు, వన్యః = అడవిదైన, కరీ = ఏనుఁగు, అవధ్యః = చంపఁదగినది కాదు, ఇతి = ఇట్లని, శ్రుతవాన్ = శాస్త్రమువలన విన్నవాఁడు, కుమారః = అజమహారాజు, ఆపతన్తం = మీఁదికివచ్చుచున్న, తం = ఆయేనుఁగును, నివర్తయిష్యన్ = మరలించువాఁడై, నాత్యా...సన్—నాత్యాయత = అనతిదీర్ఘముగా-కృష్ట = లాగఁబడిన - శార్ఙ్గః సన్ = సింగిణివిల్లుకలవాఁడై, విశిఖేన = కోలతో, కుమ్భే = కుంభస్థలమునందు, జఘాన = కొట్టెను.

తా.—యుద్ధమునఁ దప్ప ఏనుఁగును చంపఁగూడ దని శాస్త్రమువలన నెఱింగినవాఁడు గాన అజమహారాజు మీఁదికి వచ్చుచున్నయాయేనుఁగును వెనుకకు మరల్చువాఁడై, సింగిణివింటి యల్లెత్రాటిని విశేషముగా తివియక ఒకపాటిగా తివిచి కోలతో దానికుంభస్థలము నేసెను.

వ్యా.—త మితి.—నృపతేః రాజ్ఞః, వనే భవః వన్యః, కరీ, అవధ్యః హన్తు మయోగ్యః, ఇతి, శ్రుతవాన్ శాస్త్రా దభిజ్ఞాతవాన్, కుమారః అజః, ఆపతన్తమ్ అభిధావన్తం, తం గజం, నివర్తయిష్యన్ న తు ప్రహరిష్యన్, అత ఏవ, నాత్యాయతమ్ అనతిదీర్ఘం * నఞర్థస్య నశబ్దస్య సుప్సు పేతి సమాసః - కృష్టశార్ఙ్గః ఈషదాకృష్ట

చాపః సః, విశిఖేన బాణేన, కుమ్భే, జఘాన; అత్ర చాణక్యః * 'లక్ష్మీకామో యుద్ధా దన్యత్ర కరివధం న కుర్యాత్, ఇభం హి శ్రీ ర్యై కరిణ' ఇతి - అత ఏవ 'యుద్ధా దన్యత్ర' ఇతి ద్యోతనార్థ మేవ తస్యగ్రహణం కృతమ్.

స విద్ధమాత్రః కిల నాగరూప ముత్సృజ్య తద్విస్మితసైన్యదృష్టః [51
స్ఫురత్ప్రభామణ్డలమధ్యవర్తి కాన్తం వపు ర్వ్యోమచరం ప్రపేదే.

టీక.—సః = ఆయేనుఁగు, విద్ధమాత్రః కిల - కొట్టఁబడినమాత్రానికే, నాగరూపం = ఏనుఁగుదేహమును, ఉత్సృజ్య = వదలి, తద్వి...సః - తత్ = అందులకు - విస్మిత = ఆశ్చర్యపడిన - సైన్య = సైనికులచేత - దృష్టః సః = చూడఁబడినదై, స్ఫుర...ర్తి - స్ఫురత్ = వెలుఁగుచున్న - ప్రభా = కాంతులయొక్క - మణ్డల = మొత్తముయొక్క - మధ్య = నడుమను - వర్తి = ఉన్నదై, కాన్తం = మనోహరమై, వ్యోమచరం - వ్యోమ = ఆకాశమునందు - చరం = సంచరించెడి, వపుః = శరీరమును, ప్రపేదే = పొందెను.

తా.—కోల తగిలినమాత్రాన ఏనుఁగు ఆదేహమును వదలినదై సైనికులు అందుల కాశ్చర్యపడి చూచుచుండఁగా ధగధగని కాంతిపుంజము ఆకాశగమనమును గల మనోహరదేహమును పొందినది.

వ్యా.—స ఇతి.—స గజః, విద్ధమాత్రః తాడితమాత్రః కిల న తు ప్రహృతః, తథాఽపి, నాగరూపం గజశరీరమ్, ఉత్సృజ్య, తేన వృత్తాన్తేన విస్మితైః సైన్యైః దృష్టః సన్, స్ఫురతః ప్రభామణ్డలస్య మధ్యవర్తి, కాన్తం మనోహరం, వ్యోమచరం వపుః దివ్యం శరీరం, ప్రపేదే ప్రాప.

అథ ప్రభావోపనతైః కుమారం కల్పద్రుమోత్థై రవకీర్య పుష్పైః
ఉవాచ వాగ్మీ దశనప్రభాభిః సంవర్ధితోరఃస్థలతారహారః. 52

టీక.—అథ = అంతట, ప్రభావోపనతైః - ప్రభావ = మహిమచేత - ఉపనతైః = ప్రాప్తములైన, కల్పద్రుమోత్థైః - కల్పద్రుమ = కల్పవృక్షమునందు - ఉత్థైః = పుట్టిన, పుష్పైః = పువ్వులతో, కుమారం = అజమహారాజును, అవకీర్య = వెదచల్లి, దశన ప్రభాభిః = దంత కాంతులచేత, సంవ...రః - సంవర్ధిత = పెంపొందింపఁబడిన - ఉరస్స్థల = ఱొమ్ముప్రదేశమందలి - తార = గొప్పదైన - హారః = ముత్తెపుఁ బేరులు గలవాఁడై, వాగ్మీ = మాటనేర్పరి యైన, సః = ఆపురుషుఁడు, ఉవాచ = పలికెను.

తా.—అంతట ఆదివ్యపురుషుఁడు తన ప్రభావముచే వచ్చిన కల్పవృక్షకుసుమములను అజమహారాజుపైఁ గురిసి, మాటనేర్పు మెఱయ, దంతకాంతులచే ఱొమ్ములోని ముత్తెపుఁబేరుల కాంతులు వర్ధిల్లుచుండఁగా, ఇట్లు వక్కాణించెను.

వ్యా.—అథేతి.—అథ, ప్రభావేన - ఉపనతైః ప్రాప్తైః, కల్పద్రుమోత్థైః కల్పవృక్షోత్పన్నైః, పుష్పైః, కుమారమ్ అజం, అవకీర్య అభివృష్య - పుష్పవృష్టిం ప్రకీర్యేత్యర్థః, దశనప్రభాభిః దన్తకాన్తిభిః, సంవర్ధితాః ఉరస్స్థలే యే - తారహారాః స్థూలముక్తాహారాః - తే యేన స తథోక్తః, వాచోఽస్య సన్తీతి వాగ్మీ వక్తా * 'వాచో గ్మిని రి'తి గ్మినిప్రత్యయః, స పురుషః ఉవాచ.

మతఙ్గశాపా దవలేపమూలా దవాప్తవా నస్మి మతఙ్గజత్వం [53
అవేహి గన్ధర్వపతే స్తనూజం ప్రియంవదం మాం ప్రియదర్శనస్య.

టీక.—అవ...త్—అవలేప = (నా) గర్వమే - మూలాత్ = కారణముగాఁ గలదైన, మతఙ్గశాపాత్ - మతఙ్గ = మతంగమునియొక్క - శాపాత్ = తిట్టువలన, మతఙ్గజత్వం = ఏనుఁగుఁదనమును, అవాప్తవాన్ = పొందినవాఁడను, అస్మి = అయితిని, మాం = నన్ను, ప్రియదర్శనస్య = ప్రియదర్శనుఁడను పేరి, గన్ధర్వపతేః = గంధర్వరాజునకు, తనూజం = కుమారునిఁగాను, ప్రియంవదం = ప్రియంవదుఁడను పేరివానినిగాను, అవేహి = ఎఱుంగుము.

తా.—నాగర్వమునకు కినిసి మతంగముని పెట్టిన శాపముచేత నేను ఏనుఁగ నైతిని. నాతండ్రి గంధర్వరాజు, ప్రియదర్శనుఁ డను వాఁడు, నాపేరు ప్రియంవదుఁడు.

వ్యా.—మతఙ్గేతి.—అవలేప మూలాత్ గర్వహేతుకాత్ * 'అవలేపస్తు గర్వే స్యాల్లేపనే ద్వేషణేఽపి చే'తి విశ్వః, మతఙ్గస్య మునేః - శాపాత్, మతఙ్గజత్వం * 'మతఙ్గజో గజో నాగ ఇ'త్యమరః, అవాప్తవాన్ ప్రాప్తవాన్, అస్మి, మాం, ప్రియదర్శనస్య ప్రియదర్శనాఖ్యస్య, గన్ధర్వపతేః గన్ధర్వరాజస్య, తనూజం పుత్త్రం - 'స్త్రియాం మూర్తి స్తను స్తనూ రి'త్యమరః, ప్రియంవదం ప్రియంవదాఖ్యం, అవేహి జానీహి * ప్రియం వదతీతి ప్రియంవదః * 'ప్రియవశే వదః ఖచ్' ఇతి ఖచ్ప్రత్యయః.

స చానునీతః ప్రణతేన పశ్చా
న్మయా మహర్షి ర్మృదుతా మగచ్ఛత్;
ఉష్ణత్వ మగ్న్యాతపసంప్రయోగా
చ్ఛైత్యం హి యత్ సా ప్రకృతి ర్జలస్య. 54

టీక.—సః = ఆ, మహర్షిః శ్చ = మతంగముని యు, ప్రణతేన = మ్రొక్కినట్టి, మయా = నాచేత, అనునీతః సన్ = వేడుకొనఁబడినవాఁడై, పశ్చాత్ = తర్వాత, మృదుతాం = కనికరమును, అగచ్ఛత్ = పొందెను, (తథా హి = అదేసరి), జలస్య = నీటికి, ఉష్ణత్వం = వేఁడిమి, అగ్న్య ...త్ —అగ్ని = నిప్పుయొక్కగాని - ఆతప = ఎండయొక్కగాని - సంప్రయోగాత్ = సంబంధమువలన, (కలుగును), శైత్యం = చలువ, యత్ = ఏదికలదో, సా = అది, ప్రకృతిః = స్వభావము.

తా.—పిమ్మట నేను నమస్కరించి వేఁడుకోఁగా మతంగముని కనికరించెను. నీటికి నిప్పుయొక్కగాని ఎండయొక్కగాని కూడికవలన వేఁడి కలుగునేగాని, చలువయే గదా స్వాభావికము. అట్లే మహాముని కిని నాగర్వముచేత కోపము కలిగినేగాని దయయే స్వాభావికము.

వ్యా.—స ఇతి.—మహర్షిః గృతజ్ఞ శ్చ, ప్రణతేన నమ్రేణ, మయా, అనునీతః సన్, పశ్చా, న్మృదుతాం శాన్తి - మగచ్ఛత్ - దయార్ద్రోఽభూ దిత్యర్థః; తథా హి - జలస్య, ఉష్ణత్వం అగ్నే రాతపస్య వా - సంప్రయోగా త్సంపర్కాత్, న తు ప్రకృత్యా ఉష్ణత్వం, యత్, శైత్యం శీతలత్వం, సా శీతలతా, ప్రకృతిః స్వభావః * విధేయప్రాధాన్యా త్స్త్రీలిఙ్గనిర్దేశః ; మహర్షేరపి శాన్తి రేవస్వభావః న క్రోధ ఇతి భావః.

ఇక్ష్వాకువంశప్రభవో యదా తే
భేత్స్య త్యజః కుమ్భ మయోముఖేన
సంయోక్ష్యసే స్వేన వపుర్మహిమ్నా
త దే త్యవోచ త్స తపోనిధి ర్మామ్. 55

టీక.—ఇక్ష్వా...వః—ఇక్ష్వాకు = ఇక్ష్వాకురాజుయొక్క - వంశ = కులము నందు = ప్రభవః - పుట్టుకగలిగిన, అజః = అజమహారాజు, యదా = ఎప్పుడు, తే = నీయొక్క, కుమ్భం = కుంభస్థలమును, అయోముఖేన = బాణముచేత, భేత్స్యతి = పగుల్చునో, తదా = అప్పుడు, స్వేన = స్వకీయమయిన, వపుర్మహిమ్నా - వపుః = దేహముయొక్క - మహిమ్నా = ప్రభావముతో, సంయోక్ష్యసే = కూడుకొందువు, ఇతి = ఈప్రకారముగ, సః = ఆ, తపోనిధిః = మతంగముని, మాం = నాతో, అవోచత్ = పలికెను.

తా.—'ఇక్ష్వాకువంశజుఁడు అజుఁడు బాణముతో నీకుంభస్థలమును ఎప్పుడు చీల్చునో అప్పుడు మెండియు నీకు ప్రభావసంపన్నమయిన నీదేహము వచ్చును;' అని మహాముని శాపాంతము ననుగ్రహించెను.

వ్యా.—ఇక్ష్వాక్వితి.—ఇక్ష్వాకుకులే ప్రభవో యస్య సః అజః, యదా, తే తవ, కుమ్భమ్, అగ్రేణ లోహాగ్రేణ శరేణ, భేత్స్యతి విదారయిష్యతి, తదా, స్వేన, వపుషా మహిమ్నా, ప్రనః, సంయోక్ష్యసే సంగచ్ఛసే, ఇతి అనేన ప్రకారేణ, సః, తపోనిధిః తపసాం స్థానభూతః మతఙ్గః, మా మవోచత్.

సమ్మోచితః సత్త్వవతా త్వయాఽహం
శాపాచ్చిర ప్రార్థితదర్శనేన
ప్రతిప్రియం చే ద్భవతో న కుర్యాం
వృథా హి మే స్యాత్ స్వపదోపలబ్ధిః. 56

టీక.—చిర...న - చిర = బహుకాలమునుండి - ప్రార్థిత = కోరఁబడిన - దర్శనేన - దర్శనముగలవాఁడవును, సత్త్వవతా = బలవంతుఁడవును, (అయిన), త్వయా = నీచేత, అహం = నేను, శాపాత్ = శాపమునుండి, సమ్మోచితః = విడిపింపఁబడితిని, భవతః = నీకు, ప్రతిప్రియం = ప్రత్యుపకారమును, న కుర్యాం చేత్ = చేయనయేని, మే = నాకు, స్వపదోపలబ్ధిః - స్వ = స్వకీయమయిన - పద = స్థానముయొక్క - ఉపలబ్ధిః = ప్రాప్తి, వృథా హి = వ్యర్థమే, స్యాత్ = అగును.

తా.—అప్పటినుండియు చిరకాలము నేను నీదర్శనమును కోరుచుంటిని. బలవంతుఁడవు నీవు ఇప్పుడు నన్ను శాపమునుండి విడిపించితివి. ఈయుపకారమునకు ప్రత్యుపకారము చేయనేని, నాకు నా తొంటి పదవి ప్రాప్తించుట వ్యర్థమే కదా.

వ్యా.—సమ్మోచిత ఇతి.—చిరం ప్రార్థితం చిరకాలం కాఙ్క్షితం - దర్శనం యస్య తేన, సత్త్వవతా బలవతా, త్వయా, అహం, శాపాత్, సమ్మోచితః మోక్షం ప్రాపితః; భవతః, ప్రతిప్రియం ప్రత్యుపకారం, న కుర్యాం చేత్, మే, స్వపదోపలబ్ధిః స్వస్థానప్రాప్తిః * 'పదం వ్యవసిత త్రాణ స్థాన లక్ష్మాఙ్ఘ్రి వస్తు ష్వి'త్యమరః, వృథా స్యాత్ * 'వ్యర్థకే తు వృథా ము ధే' త్యమరః; తదుక్తం * 'ప్రతికర్తు మశక్తస్య జీవితా న్మరణం వర మి'తి

సమ్మోహనం నామ సఖే మ మాస్త్రం
ప్రయోగ సంహార విభక్త మన్త్రం
గాన్ధర్వ మాదత్స్వ, యతః ప్రయోక్తు
ర్న చారిహింసా విజయ శ్చ హస్తే. 57

టీక.—హే సఖే = ఓసఖుఁడా, యతః = ఏయస్త్రమువలన, ప్రయోక్తుః = ప్రయోగించువానికి, అరిహింసా - అరి = శత్రువులవలని-హింసా = బాధ, న చ = లేదో, విజయశ్చ=గెలుపును, హస్తే = చేతిలో నున్నదో, ప్రయో...స్త్రమ్ - ప్రయోగ = ఏయుటయందును - సంహార = ఆఁపుటయందును - విభక్త = వినియుక్తమయిన - మన్త్రం = మంత్రముకలదియు, గాన్ధర్వం = గంధర్వదేవతాకమైనట్టిదియు, సమ్మోహనం నామ = సమ్మోహనము అని ప్రసిద్ధమయిన, మమ = నాయొక్క, అస్త్రం = (ఆ)యస్త్రమును, ఆదత్స్వ = కైకొనుము.

తా.—సఖుఁడా, నాకు సంమోహన మని ప్రసిద్ధమయినట్టిది ప్రయోగోపసంహారములయందు వినియుక్త మయినమంత్రము గలయట్టిది గంధర్వదేవతాకము అస్త్రము కలదు. దానిం బ్రయోగించువానికి శత్రువులవలన బాధ లేదు, గెలుపు హస్తగతము; దానిని నీ కిచ్చెద, కైకొమ్ము.

వ్యా.—సమ్మోహన మితి.—హే సఖే-సఖిశబ్దేన సమప్రాణత్వోక్తా-యథోక్తం -

'అత్యాగసహనో బన్ధుః, సదైవానుమతః సుహృత్,
ఏకక్రియం భవేన్మిత్రం, సమప్రాణః సఖా మతః.' ఇతి,

ప్రయోగసంహారయోః విభక్తః మన్త్రః యస్య త త్తథోక్తం వినియుక్తమన్త్ర మిత్యర్థః, గాన్ధర్వం గన్ధర్వదేవతాకం, సంమోహ్యతే అనే నేతి సంమోహనం నామ, మమ అస్త్రం, ఆదత్స్వ గృహాణ, యతః యస్మాత్, ప్రయోక్తుః అస్త్రప్రయోగిణః, అరిహింసా అరిభ్యః సకాశాత్ హింసా చ, న, విజయశ్చ - హస్తే హస్తగతః - విజయో భవ తీ త్యర్థః.

అలం హ్రియా మాం ప్రతి యన్ముహూర్తం
దయాపరో ఽభూః ప్రహరన్నపి త్వం;
తస్మా దుపచ్ఛన్దయతి ప్రయోజ్యం
మయి త్వయా న ప్రతిషేధరౌక్ష్యమ్. 58

టీక.—మాం ప్రతి = నన్నుఁగూర్చి, హ్రియా=(కొట్టినందులకైన) లజ్జ, అలం= వలదు, యత్ = ఎందువలన, త్వం = నీవు, మాం = నన్ను, ప్రహరన్నపి = కొట్టుచున్నను, ముహూర్తం = ఇంచుకసేపు, దయాపరః = దయపూనినవాఁడవు, అభూః= అయితివో, తస్మాత్ =అందువలన, ఉపచ్ఛన్దయతి=వేఁడుకొనుచున్న, మయి=నాయందు, త్వయా = నీచేత, ప్రతిషేధరౌక్ష్యం - ప్రతిషేధ = పరిహారమనెడి - రౌక్ష్యం = పరుషత్వము, ప్రయోజ్యం న = ప్రయోగింపఁదగినది కాదు.

తా.—నన్ను వధించినందులకై నీవు లజ్జింపవలదు; క్షణమాత్రము కొట్టినవాఁడ వైనను నాకు మహోపకారి వైతివి. కావున నీవు నాప్రార్థనను నిషేధించు పారుష్యమును వహించుట న్యాయ్యము గాదు.

వ్యా.—కథలజ్జితః కథ మస్త్రగ్రహణపరః స్యామితి చేత్ తత్రాహ - అల మితి.—కించ, మాం ప్రతి, హ్రియా ప్రహారనిమిత్తయా లజ్జయా, అలమ్ * 'అలం భూషణ పర్యాప్తి శక్తి వారణ వాచక మి' త్యమరః, కుతః, య ద్యతో హేతోః, త్వం మాం ప్రహర న్నపి ముహూర్తం, దయాపరః కృపాలుః, రభూః, త త్తస్మాత్కారణాత్, ఉపచ్ఛన్దయతి ప్రార్థయమానే తు, మయి, త్వయా, ప్రతిషేధః పరిహారః-స ఏవ రౌక్ష్యం పారుష్యం, న ప్రయోజ్యం న కర్తవ్యమ్.

త థే త్యుపస్పృశ్య పయః పవిత్రం
సోమోద్భవాయాః సరితో నృసోమః
ఉదఙ్ముఖః సోఽస్త్రవి దస్త్రమన్త్రం
జగ్రాహ తస్మా న్నిగృహీతశాపాత్. 59

టీక.—నృసోమః=పురుషశ్రేష్ఠుఁడును, అస్త్రవిత్=అస్త్రజ్ఞుఁడును, (అయిన); సః = ఆయజమహారాజు, త థేతి = వల్లెయని, సోమోద్భవాయాః - సోమ = చంద్రునివలన - ఉద్భవాయాః=పుట్టుకగలిగిన - సరితః=ఏటియొక్క - అనఁగా నర్మదయొక్క, పవిత్రం=పరిశుద్ధమయిన, పయః=నీటిని, ఉపస్పృశ్య=ఆచమనముచేసి, ఉదఙ్ముఖః సన్=ఉత్తరాభిముఖుఁడయి, నిగృహీతశాపాత్- నిగృహీత = నివారింపఁబడిన-శాపాత్ = శాపముకలిగిన, తస్మాత్ = ఆప్రియంవదునివలన, అస్త్రమన్త్రం-అస్త్ర= సమ్మోహనాస్త్రముయొక్క - మన్త్రం = మంత్రమును, జగ్రాహ = గ్రహించెను.

తా.—అస్త్రజ్ఞుఁడయిన యాపురుషశ్రేష్ఠుఁడు అజమహారాజు అందుల కంగీకరించి పవిత్రమయిననర్మదాజలముతో ఆచమనముచేసి ఉత్తరాభిముఖుఁడై సమ్మోహనాస్త్రమంత్రమును శాపవిమోచితుఁడైన ప్రియంవదునివలన ఉపదేశము పొందెను.

వ్యా.—త థేతి.—నా-సోమ శ్చన్ద్ర-ఇవ నృసోమః*'సోమ ఓషధివచన్ద్రయో రి' తి శాశ్వతః - పురుషశ్రేష్ఠ ఇ త్యర్థః * ఉపమితసమాసః, అస్త్రవిత్ అస్త్రజ్ఞః, సః అజః, త థేతి, సోమాత్ ఉద్భవో యస్యా స్తస్యాః సోమోద్భవాయాః సరితః నర్మదాయాః * 'రేవా తు నర్మదా సోమోద్భవా మేకలకన్యకే' త్యమరః, పవిత్రం పయః, ఉపస్పృశ్య పీత్వా - ఆచ మ్యే త్యర్థః, ఉదఙ్ముఖః సన్, నిగృహీతశాపాత్ నివర్తితశాపాత్ -ఉపకృతా ది త్యర్థః, తస్మాత్ ప్రియంవదాత్, అస్త్రమన్త్రం జగ్రాహ.

ఏవం తయో రధ్వని దైవయోగా
దాసేదుషోః సఖ్య మచిన్త్యహేతు
ఏకో యయౌ చైత్రరథప్రదేశాం
త్సౌరాజ్యరమ్యా నపరో విదర్భాన్. 60

టీక.—ఏవం = ఈప్రకారము, అధ్వని = దారిలో, దైవయోగాత్ = దైవ ఘటనవలన, అచిన్త్యహేతు - అచిన్త్య = ఊహింపశక్యముగాని - హేతు = కారణముకలిగిన, సఖ్యం = స్నేహమును, ఆసేదుషోః = పొందిన, తయోః = యిరువురలో, ఏకః = ఒకఁడు (ప్రియంవదుఁడు), చైత్ర...శాన్ - చైత్రరథ = కుబేరోద్యానముయొక్క - ప్రదేశాన్ = ప్రదేశములకు, యయౌ = పోయెను, అపరః = ఇతరుఁడు (అజమహారాజు), సౌ...మ్యాన్ - సౌరాజ్య = మంచిరాజు ఉండుటచేత - రమ్యాన్ = మనోహరములయిన, విదర్భాన్ = విదర్భదేశమునకు, యయౌ = పోయెను.

తా.—కారణము కానరాని చెలిమిని ఈవిధముగా దారిలో దైవయోగంబునం బొందిన యా యిద్దఱిలో ప్రియంవదుఁడు కుబేరోద్యానమునకును, అజమహారాజు మంచిరాజుయొక్క యేలుబడిచే మనోహరమయిన విదర్భదేశమునకును బోయిరి.

వ్యా.— ఏవ మితి.—ఏవమ్, అధ్వని మార్గే, దైవయోగాత్ దైవవశాత్, అచిన్త్యహేతు అనిర్ధార్యహేతుకం, సఖ్యం సఖిత్వం * 'సఖ్యు ర్య' ఇతి యప్రత్యయః, ఆసేదుషోః ప్రాప్తవతోః, తయో ర్మధ్యే, ఏకో గన్ధర్వః, చైత్రరథస్య కుబేరోద్యానస్య - ప్రదేశాన్ * 'అ స్యోద్యానం చైత్రరథ' మిత్యమరః, అపరః అజః, సౌరాజ్యేన రాజన్వత్తయా - రమ్యాన్, విదర్భాన్ విదర్భదేశాన్ యయౌ.

తం తస్థివాంసం నగరోపకణ్ఠే తదాగమారూఢగురుప్రహర్షః [61
ప్రత్యుజ్జగామ క్రథకైశికేన్ద్ర శ్చన్ద్రం ప్రవృద్ధోర్మి రివోర్మిమాలీ.

టీక.—నగరోపకణ్ఠే - నగర = పట్టణముయొక్క - ఉపకణ్ఠే = సమీపమందు, తస్థివాంసం = ఉన్నట్టి, తం = ఆయజమహారాజును, తదా...షః - తత్ = ఆయజమహారాజుయొక్క - ఆగమ = రాకచేత - ఆరూఢ = పుట్టిన - గురు = ఎక్కుడయిన - ప్రహర్షః = సంతోషముగలవాఁడై, క్రథకైశికేన్ద్రః = విదర్భరాజు, ప్రవృద్ధోర్మిః - ప్రవృద్ధ = పెరిఁగిన - ఊర్మిః = అలలుగలిగిన, ఊర్మిమాలీ = సముద్రుఁడు, చన్ద్రమివ = చంద్రునింబోలె, ప్రత్యుజ్జగామ = ఎదురుకొనెను.

తా.—అజమహారాజు వచ్చి పట్టణముచెంత నిలువఁగానే, అతనిరాకకు అత్యం

తము సంతోషించినవాఁడై విదర్భరాజు అతనికి, అలలు పెరిఁగి సముద్రుఁడు చంద్రునికిం బోలె, ఎదురేఁగెను.

వ్యా.—త మితి.—నగరస్య - ఉపకణ్ఠే, తస్థివాంసం స్థితం, త మజం, తస్య అజస్య - ఆగమేన - ఆరూఢః ఉత్పన్నః - గురుః ప్రహర్షః యస్య సః, క్రథకైశికేన్ద్రః విదర్భరాజః, ప్రవృద్ధోర్మిః, ఊర్మిమాలీ సముద్రః, చన్ద్రమివ ప్రత్యుజ్జగామ.

ప్రవేశ్య చైనం పుర మగ్రయాయీ
నీచై స్తథోపాచర దర్పితశ్రీః,
మేనే యథా తత్ర జనః సమేతో
వైదర్భ మాగన్తు మజం గృహేశమ్. 62

టీక.—అగ్రయాయీ = ముందుపోవుచు, నీచైః = నమ్రుఁడై, సః = ఆభోజరాజు, ఏనం = ఈయజమహారాజును, పురం = పట్టణములో, ప్రవేశ్య = ప్రవేశపెట్టి, అర్పితశ్రీః సన్ - అర్పిత = ఒసఁగఁబడిన - శ్రీః సన్ = సిరిగలవాఁడై, యథా = ఏ ప్రకారము, తత్ర = ఆపురమందు, సమేతః = కూడిన, జనః = జనము, వైదర్భం = భోజరాజును, ఆగన్తుం = అతిథినిగాను, అజం = అజమహారాజును, గృహేశం = ఇంటిదొరనుగాను, మేనే = తలంచెనో, తథా = ఆప్రకారము, ఉపాచరత్ = ఉపచరించెను.

తా.—భోజరాజు తాను ముందు పోవుచు అజమహారాజును పురప్రవేశము సేయించి వినయముతో అతనికి సిరు లర్పించినవాఁడై, ఘనముగా నుపచారములు గావించెను. ఆనగరమున కూడియున్న జనులు, ఆయుపచరించిన విధముం గాంచి, అజుఁడే యింటి దొర, భోజుఁడే అతిథి, యని తలంచిరి.

వ్యా.—ప్రవే శ్యేతి.—సః భోజః, ఏనమ్ అజమ్, అగ్రయాయీ సేవాధర్మేణ పురో గచ్ఛన్ని త్యర్థః, నీచైః నమ్రః, పురం ప్రవేశ్య ప్రవేశం కారయిత్వా, శ్రీత్యా, అర్పితా శ్రీ ర్యేన స తథోక్తః సన్, తథా, తేన ప్రకారేణ, ఉపాచరత్ ఉపచరితవాన్, యథా యేన ప్రకారేణ, తత్ర పురే, సమేతః మిళితః, జనః, వైదర్భం భోజమ్, ఆగన్తుం ప్రాఘుణికం - అతిథి మి త్యర్థః * 'స్యా దావేశిక ఆగన్తు రతిథి ర్నా గృహాగతే' ఇత్యమరః, మేనే, అజం, గృహేశం గృహపతిం, మేనే.

త స్యాధికారపురుషైః ప్రణతైః ప్రదిష్టాం
ప్రాగ్ద్వారవేదివినివేశిత పూర్ణకుమ్భాం

రమ్యాం రఘుప్రతినిధిః స నవోపకార్యాం
బాల్యాత్ పరా మివ దశాం మదనోఽధ్యువాస. 63

టీక.—రఘుప్రతినిధిః- రఘు = రఘువే - ప్రతినిధిః = సాటిగాఁగలిగిన, సః = ఆయజాఁడు, ప్రణతైః = నమస్కరించినవారైన, తస్య = ఆభోజునియొక్క, అధికార పురుషైః = నియోగిజనులచేత, ప్రదిష్టాం = చూపఁబడినదియు, ప్రాగ్ద్వా...మ్భాం - ప్రాగ్ద్వార = పూర్వద్వారముయొక్క - వేది = అరఁగునందు - వినివేశిత = ఉంపఁబడిన - పూర్ణ = నిండు - కుమ్భాం = కలశముకలదియు, రమ్యాం = మనోహరమున, (అయిన), నవోపకార్యాం - నవ = క్రొత్తదయిన - ఉపకార్యాం = రాజభవనమును, మదనః = మన్మథుఁడు, బాల్యాత్ = పసితనముకంటెను, పరాం = తర్వాతిదైన, దశా మివ = అవస్థనుబోలె - అనఁగా - యౌవనమునుంబోలె, అధ్యువాస = అధిష్ఠించెను.

తా.—భోజరాజుయొక్క నియోగిజనులు రఘుమహారాజతుల్యుఁడైన యీ యజమహారాజునకు నమస్కరించి విడిదియిల్లు చూపిరి. దాని తూర్పువాకిటి యరఁగుమీఁద మంగళార్థము నిండుకలశము ఉంపఁబడియుండెను. ఆమనోహర నూతన రాజభవనమున అజమహారాజు యౌవనదశయందు మన్మథుండువోలె విడిసెను.

వ్యా. తస్యేతి.—రఘుప్రతినిధిః రఘుకల్పః - రఘుతుల్య ఇత్యర్థః - ఉక్తం చ దణ్డినా సాదృశ్యవాచకప్రస్తావే * 'కల్ప దేశీయ దే శ్యాది ప్రఖ్య ప్రతినిధీ అపీ'తి, సః అజః, ప్రణతైః నమస్కృతవద్భిః * కర్తరి క్తః, తస్య భోజస్య - అధికారః నియోగః - తస్య పురుషైః అధికృతై రి త్యర్థః, ప్రదిష్టాం నిర్దిష్టాం, ప్రాగ్ద్వారస్య వేద్యాం - వినివేశితః ప్రతిష్ఠాపితః - పూర్ణకుమ్భో యస్యా స్తాం - స్థాపితమఙ్గళకలశా మి త్యర్థం, రమ్యాం రమణీయాం, నవోపకార్యాం నూతనరాజభవనం * 'ఉపకార్యా రాజసద్మ న్యుపచారోచితేఽన్యవ ది'తి విశ్వః, మదనః మన్మథః, బాల్యా త్పరాం శైశవానన్తరాం - దశాం యౌవన మి వే త్యర్థః, అధ్యువాస అధిష్ఠితవాన్ * 'ఉపాన్వధ్యాఙ్వస' ఇతి కర్మత్వమ్.

తత్ర స్వయంవరసమాహృతరాజలోకం
కన్యాలలామ కమనీయ మజస్య లిప్సోః
భావావబోధకలుషా దయి తేవ రాత్రౌ
నిద్రా చిరేణ నయనాభిముఖీ బభూవ. 64

టీక.—తత్ర = ఆరాజభవనమందు, స్వయం...కం - స్వయంవర= స్వయంవర నిమిత్తము - సమాహూత = రప్పింపఁబడిన - రాజ లోకం= రాజ జనముగలిగిన, కమనీయం = అభిలషింపఁదగిన, కన్యాలలామ = కన్యాశ్రేష్ఠమును, లిప్సోః = పొందఁ గోరిన, అజస్య = అజమహారాజునకు, భావా...షా - భావ = (పురుషుని) యభిప్రాయముయొక్క - అవబోధ = ఎఱుంగుటయందు - కలుషా = అశక్తురాలయిన, దయితేవ = ప్రియవలె, రాత్రౌ = రాత్రియందు, నిద్రా = నిద్ర, చిరేణ = చాలసేపటికి, నయనాభిముఖీ = నయన - కన్నులకు - అభిముఖీ = ఎదురుగా వచ్చినట్టిది, బభూవ = ఆయెను.

తా.—నానాదిగ్దేశములనుండి ఎవతెస్వయంవరముకై రాజులు రావింపఁబడిరో కోరఁదగినదైన యాకన్యాలలామమును పొందఁగోరి తలపోయుచున్న యాయజమహారాజునకు, ఆరాజభవనమునందు, పురుషుని తమకము నెఱుంగనేరని కాంతవలె నిద్ర చాల సేపటికి వచ్చెను.

వ్యా.—తత్రేతి.—తత్ర ఉపకార్యాయాం, స్వయంవర నిమిత్తం సమాహూతః రాజలోకో యేన తత్, కమనీయం స్పృహణీయం, కన్యాలలామ కన్యాశ్రేష్ఠం-

'లలామోఽస్త్రీ లలామాఽపి ప్రభావే పురుషే ధ్వజే

శ్రేష్ఠ భూషా పుణ్డ్ర శృఙ్గ పుచ్ఛ చిహ్నాశ్వ లిఙ్గిషు.' ఇతి యాదవః,

లిప్సోః లబ్ధుమిచ్ఛోః, లభేః సన్నన్తాదుప్రత్యయః, అజస్య, భావావబోధే పురుషస్య అభిప్రాయపరిజ్ఞానే - కలుషా అసమర్థా, దయితేవ ప్రియతమేవ, రాత్రౌ, నిద్రా, చిరేణ బహుకాలేన, నయనాభిముఖీ, బభూవ; * 'రాజానం కామినం చౌరం ప్రవిశన్తి ప్రజాగరాః' ఇతి భావః * అభిముఖీశబ్దః జీబన్తః చ్వ్యన్తో వా.

తం కర్ణభూషణనిపీడితపీవరాంసం
శయ్యోత్తరచ్ఛదవిమర్దకృశాఙ్గరాగం
సూతాత్మజాః సవయసః ప్రథితప్రబోధం
ప్రాబోధయ న్నుషసి వాగ్భి రుదారవాచః. 65

టీక.—కర్ణ...సం- కర్ణభూషణ= కర్ణకుండలములచేత- నిపీడిత= ఒత్తుకొనఁబడిన - పీవర = బలిసిన - అంసం= భుజశిరస్సుగలవాఁడును, శయ్యో...గం- శయ్యా= పాన్పుయొక్క - ఉత్తరచ్ఛద = మైవలువయొక్క - విమర్ద = ఒరయికచేత - కృశ= కొంచెమయిన - అఙ్గరాగం = మైపూఁతగలవాఁడును, ప్రథిత = ప్రకృష్టమయిన - ప్రబోధం = జ్ఞానముగలవాఁడును, (అయిన), తం = ఆయజమహారాజును, సవయసః=

సమానవయస్కులును, ఉదారవాచః - ఉదార = ప్రౌఢములయిన - వాచః = వాక్కులుగలవారును, (అయిన), సూతాత్మజాః = వందిపుత్త్రులు, వాగ్భిః = స్తుతిపాఠములచేత, ఉషసి, = ప్రాతఃకాలమునందు, ప్రాబోధయన్ = మేలుకొలిపిరి.

తా.—తెల్లవాఱునప్పటికి అజమహారాజునకు కర్ణకుండలములు బలుపుగల భుజశిరములందు ఒత్తుకొన్నగుర్తు లేర్పడియుండెను; పానుపుయొక్క పైవలువ ఒరసికొనుట వలన మైపూఁత కడు సన్నగిల్లెను; ఇట్లున్న యీయజమహారాజును అధికజ్ఞానము కల వానిని తనయీడువాండ్రగు వందిపుత్త్రులు ప్రౌఢవచస్కులు ఉషఃకాలమందు స్తుతులచే మేలుకొలిపిరి.

వ్యా.—త మితి.— కర్ణభూషణాభ్యాం నిపీడితౌ - పీవరౌ పీనౌ - అంసౌ భుజశిరసీ - యస్య తం, శయ్యాయాః - ఉత్తరచ్ఛదస్య ఉపర్యాస్తరణస్య వస్త్రస్య - విమర్దేన ఘర్షణేన - కృశః విరళః - అఙ్గరాగః యస్య తం - న త్వఙ్గనాసఙ్గాదితి భావః, ప్రథితప్రబోధం ప్రకృష్టజ్ఞానం, త మేన నృపం, సవయసః సమానవయస్కాః, ఉదారవాచః ప్రగల్భగిరః, సూతాత్మజాః వన్దిపుత్త్రాః - 'వైతాళికా' ఇతి వా పాఠః * 'వైతాళికా బోధకరా' ఇ త్యమరః, వాగ్భిః స్తుతిపాఠైః, ఉషసి ప్రాతఃకాలే, ప్రాబోధయన్ ప్రబోధయామాసుః.

రాత్రి ర్గతా మతిమతాం వర ముఞ్చ శయ్యాం,
ధాత్రా ద్విధైవ ననుధూ ర్జగతో విభక్తా;
తామేకత స్తవ బిభర్తి గురు ర్వినిద్ర,
స్తస్యా భవా నపరధుర్యపదావలమ్బీ. 66

టీ.—హే మతిమతాం వర = బుద్ధిమంతులలోపల శ్రేష్ఠుఁడా, రాత్రిః = రాత్రి, గతా = గడచినది, శయ్యాం = పానుపును, ముఞ్చ = వదలుము, ధాత్రా = బ్రహ్మచేత, జగతః = లోకముయొక్క, ధూః = భారము, ద్విధైవ = రెండుభాగములుగానే, విభక్తా నను = పంపఁబడినది కద, తామ్ = ఆభారమును, ఏకతః = ఒకవైపున, తవ = నీయొక్క, గురుః = తండ్రి, వినిద్రః సన్ = మేలుకొన్నవాఁడై, బిభర్తి = మోయుచున్నాఁడు, తస్యాః = ఆభారమునకు, భవాన్ = నీవు, అపర...మ్బీ— అపర = కడమ - ధుర్య = మోపరియొక్క - పద = స్థానమును - అవలమ్బీ = పొందినవాఁడవు.

తా.—బుద్ధిమంతులలో అగ్రేసరుఁడా, తెల్లవాఱినది, పాన్పునుండి లెమ్ము. బ్రహ్మదేవుఁడు మీయిరువురయందే కదా భూభారమును రెండుభాగములుగా పంచివాఁడు

అందు నీతండ్రి మేల్కొని తనప్రక్క నున్న భారమును మోయుచున్నాఁడు, నీవు మేల్కొని రెండవప్రక్క మోవవలయుఁ గదా.

వ్యా.—రాత్రిరితి. హే మతిమతాం వర బుద్ధిమతాం శ్రేష్ఠ, రాత్రిః, గతా, శయ్యాం, ముఞ్చ వినిద్రో భవేత్యర్థః ;—వినిద్రత్వస్య ఫల మాహ.—ధాత్రేతి - ధాత్రా బ్రహ్మణా, జగతో ధూః భారః * 'ధూః స్యా ద్యానముఖే భార' ఇతి యాదవః, ద్విధైవ ద్వయోరేవేత్యర్థః - ఏవకార స్తృతీయనిషేధార్థః, విభక్తా ననువిభజ్య స్థాపితా ఖలు ; తత్ర మత ఆహ - తాం ధురమ్, ఏకతః ఏకత్ర కోటౌ, తవ, గురుః పితా, వినిద్రః సన్, బిభర్తి, తస్యాః ధురః, భవాన్, ధురం వహతీతి ధుర్యః భారవాహీ - తస్య పదం వాహనస్థానమ్ - అపరం యద్ధుర్యపదం తదవలమ్బత ఇతి అపరధుర్యపదావలమ్బీ - అతో వినిద్రో భవేత్యర్థః - న హ్యుభయవాహ్య మేకో వహతీతి భావః.

నిద్రావశేన భవతాఽప్యనవేక్షమాణా
పర్యుత్సుకత్వమబలా నిశి ఖణ్డితేవ
లక్ష్మీర్వినోదయతి యేన దిగన్తలమ్బీ
సోఽపి త్వదాననరుచిం విజహాతి చన్ద్రః. 67

టీక.—నిద్రావశేన = నిద్రాధీనుఁడవయిన, భవతా = నీయందు, పర్యుత్సుకత్వమపి = అనురక్తతనుసయితము, నిశి = రాత్రియందు, ఖండితా = వేఱొకతెను భర్త కూడె నని తెలిసి యలిగియున్న, అబలేవ = నాయికవలె, అనపేక్షమాణా = ఒప్పరికించి, లక్ష్మీః = లక్ష్మి, యేన = ఎవనితోఁగూడ, వినోదయతి = వినోదము సల్పుచున్నదో, సః = ఆ, చన్ద్రోఽపి = చంద్రుఁడుకూడ, దిగ...సన్—దిక్ = (పడమటి) దిక్కుయొక్క - అన్త = కొనను - లమ్బీసన్ = వ్రేలువాఁడై, త్వదా...చిం—త్వత్ = నీయొక్క - ఆనన = ముఖముయొక్క - రుచిం = కాంతిని, విజహాతి = వదలుచున్నాఁడు.

తా.—నీవు రాత్రియందు అన్యకాంతతోనుంబోలె నిద్రతోఁ గూడి యుండుటచేత, నీపై ఈసు వహించిన ఖండితనాయికయుంబోలె లక్ష్మి నీయందలి యనురక్తిని ఒప్పరికించి నీమోముతోడి సాదృశ్యము కలవాఁడైన చంద్రునితో వినోదమొందుచుండినది. ఇప్పుడు ఆచంద్రుఁడు పడమటిదిక్కుం జేరినవాఁడై నీమోముకాంతిని కోల్పోయియున్నాఁడు. కావున నీవు నిద్రమేల్కొని అనన్యశరణను లక్ష్మిని పరిగ్రహింపుము.

వ్యా.—నిద్రేతి.—చన్ద్రారవిన్దరాజవదనాదయో లక్ష్మీనివాసస్థాన మితి ప్రసిద్ధిమాశ్రిత్యోచ్యతే - నిద్రావశేన నిద్రాధీనేన.- ప్రత్యుతరాసక్తోఽత్ర ధ్వన్యతే,

భవతా త్వయా - పర్యుత్సుకత్వ మపి త్వ య్యనురక్తత్వ మపీ త్యర్థః * 'ప్రసితోత్సుకాభ్యాం తృతీయా చే'తి సప్తమ్యర్థే తృతీయా - అపి శబ్దః తద్విషయానురాగస్య అనుపేక్ష్యత్వ ద్యోతనార్థః, నిశి, ఖణ్డితా భర్తు రన్యాసఙ్గజ్ఞానకలుషితా - అబలేవ నాయికేవ * 'జ్ఞాతేఽన్యాసఙ్గవికృతే ఖణ్డి తేర్ష్యాకషాయి తే' తి దశరూపకే, అనపేక్షమాణా అవిచారయన్తీ సతీ - ఉపేక్షమాణే త్యర్థః, లక్ష్మీః, యేన చన్ద్రేణ సహ - త్వదాననసదృశత్వా దితి భావః, వినోదయతి వినోదం కరోతి - వినోదశబ్దాత్ * 'తత్కరోతీ'తి తదాచష్ట' ఇతి ణిచ్ - సాదృశ్యదర్శనాదరోహి విరహిణాం వినోదస్థానా నీతి భావః, సః చన్ద్రోఽపి, దిగన్తలమ్బి పశ్చిమాశాన్తగతః సన్ - అస్తం గచ్ఛ న్ని త్యర్థః - అత ఏవ త్వదాననరుచిం తవ ముఖకాన్తిం విజహాతి - త్వన్ముఖసాదృశ్యం త్యజ తీ త్యర్థః - అతః నిద్రాం విహాయ తాం లక్ష్మీమ్ అనన్యశరణాం పరిగృహాణే త్యర్థః; అథవా నిద్రాపరశేన భవతా అనపేక్ష్యమాణా అనిరీక్ష్యమాణా * కర్మణి శానచ్ లక్ష్మీః ప్రయోజకకర్త్రీ యేన చన్ద్రేణ ప్రయోజ్యేన పర్యుత్సుకత్వం త్వద్విరహవేదనాం భర్తృజన్య విరహవేదనాం చ * 'కాలాక్షమత్వ మౌత్సుక్యం మనస్తాప జ్వరాదికృ ది'త్యలంకారే, వినోదయతి నిరాసయ తీతి యోజనా.—శేషం పూర్వవత్; నాథస్తు నిజశోభాపత్తి మపశ్యన్ ఇమం పక్షముపైక్షిష్ట.

తద్వల్గునా యుగపదున్మిషితేన తావత్
సద్యః పరస్పరతులా మధిరోహతాం ద్వే
ప్రస్పన్దమానపరుషేతరతార మన్త
శ్చక్షు స్తవ ప్రచలితభ్రమరం చ పద్మమ్. 68

టీక.—తత్ = కావున, వల్గునా = మనోహరమైన, యుగపత్ తావత్ = సమకాలమందలి - ఉన్మిషితేన = వికాసముచేత, అన్తః = లోపల, ప్రస్ప...రం - ప్రస్పన్దమాన = కదలుచున్న - పరుషేతర = మృదువైన - తారం = కనుగ్రుడ్డుకలదైన, తవ = నీయొక్క, చక్షుః = కన్నును, అన్తః = లోపల, ప్రచ...రం - ప్రచలిత = చలించుచున్న - భ్రమరం = తుమ్మెదకలదైన, పద్మం చ = తామరయు, ద్వే = రెండును, సద్యః = తత్క్షణము, పరస్పర తులాం = ఒండొకటితో పోలికను, అధిరోహతామ్ = పొందును గాక.

తా.—కావున, లోన చలించుచున్న నల్లగ్రుడ్డుకల నీకన్ను, లోన చలించుచున్న తుమ్మెదగల తమ్మియు, ఈరెండును ఒండొకటితో ఇప్పటికే కలిగియున్న సాదృశ్యమును

సమకాలమందే మనోహరముగా వికసించుటచేత పూర్తి చేసికొనునుగాక.—తమ్ములు వికసించుచున్నవి, నీకన్నులును వానితోనే వికసించును గాక మేలుకొమ్మని ఫలితార్థము.

వ్యా.—త దితి.—తత్ తస్మాత్ లక్ష్మీపరిగ్రహాత్ కారణాత్, వల్గునా మనోజ్ఞేన * 'వల్గు స్థానే మనోజ్ఞే చ వల్గు భాషితి మన్య వ ది'తి విశ్వః, యుగప త్తావత్ ఉన్మిషితేన యుగప దున్మీలితేన, సద్యః, ద్వే అపి, పరస్పరతులా మన్యోన్యసాదృశ్యమ్, అధిరోహతాం ప్రాప్నుతాం * ప్రార్థనాయాం లోట్; కే ద్వే - అన్తః, ప్రస్పన్దమానా చలన్తీ - పరుషేతరా స్నిగ్ధా - తారా కనీనికా - యస్య త త్తథోక్తం * 'తారకాఽక్ష్ణః కనీని కే' త్యమరః, తవ, చక్షుః, అన్తః, ప్రచలితభ్రమరం చలద్భృఙ్గం, పద్మం చ; యుగపదున్మేషే సతి సంపూర్ణసాదృశ్యలాభ ఇతి భావః.

వృన్తా చ్ఛ్లథం హరతి పుష్ప మనోకహానాం,
సంసృజ్యతే సరసిజై రరుణాంశుభిన్నైః,
స్వాభావికం పరగుణేన విభాతవాయుః
సౌరభ్య మీప్సు రివ తే ముఖమారుతస్య. 69

టీక.—విభాతవాయుః = ప్రాతఃకాలవాయువు, స్వాభావికం = సహజమయిన, తే = నీయొక్క, ముఖమారుతస్య = నిట్టూర్పుగాలియొక్క, సౌరభ్యం = తావిని, పరగుణేన - పర = అన్యదీయమైన - గుణేన = తావిచేత, ఈప్సు రివ = పొందఁగోరినదివోలె, అనోకహానాం = వృక్షములయొక్క, శ్లథం = సడలిన, పుష్పం = పువ్వును, వృన్తాత్ = తొడిమనుండి, హరతి = అపహరించుచున్నది; అరు...న్నైః—అరుణ = సూర్యునియొక్క - అంశు = కిరణములచేత - భిన్నైః = విరియింపఁబడిన, సరసిజైః = పద్మములతోడ, సంసృజ్యతే = కలియుచున్నది.

తా.—నీ నిట్టూర్పులకు స్వతఃసిద్ధమైయున్న సౌగంధ్యమును తాను పరసౌగంధ్యముచే కృత్రిమముగా నలవరించుకొనం గోరినదివోలె తెల్లవాఱుసమయపుఁ బిల్లతెమ్మెర చెట్లనుండి తొడిమ సడలిన పూవులను కొనిపోవుచున్నది, సూర్యకిరణములకు వికసిల్లుచున్న కమలములతో కలియుచున్నది.—నిండార విరిసిన పూవులయు వికసించుచున్న తామరలయు సౌగంధ్యము నీ యూర్పులకు స్వాభావిక మనియు, తెమ్మెరకు తెచ్చికోలనియు, చెట్లనుండి పూవులు రాలుచున్నవి, సూర్యోదయ మగుచున్నది, కమలములు వికసిల్లుచున్నవి, వానిపరిమళములను వెదచల్లుచు చల్లగాలి వీతెంచుచున్నది, త్వరగా మేలుకొమ్ము అనియు, భా.

వ్యా.—వృన్తా దితి.—విభాతవాయుః ప్రభాతవాయుః, స్వాభావికం నైసర్గికం తే తవ, ముఖమారుతస్య నిశ్వాసపవనస్య, సౌరభ్యం తాదృక్సౌరభ్య మి త్యర్థః, పర

గుణేన అన్యదీయగుణేన సాంక్రామికగన్ధేనే త్యర్థః, ఈఘ్రసా రాప్తుమిచ్ఛు - రిత * 'ఆప్జ్ఞప్యృధా మీ ది' తి ఈకారాదేశః, అనోకహానాం వృక్షాణాం, శ్లథం శిథిలం, పుష్పం వృన్తాత్ ప్రసవబన్ధనాత్ * 'వృన్తం ప్రసవబన్ధన మి' త్యమరః, హరతి ఆదత్తే, అరుణాంశుభిన్నైః తరణికిరణోద్భిన్నైః, సరసిజైః కమలైః సహ * 'తత్పురుషే కృతి బహుళ మి' తి సప్తమ్యా అలుక్, సంసృజ్యతే సంగచ్ఛతే * సృజే ర్దైవాదికాత్కర్మణి లట్.

తామ్రోదరేషు పతితం ద్రుమపల్లవేషు
నిర్ధౌత హారగుళికా విశదం హిమామ్భః
ఆభాతి లబ్ధపరభాగతయాఽధరోష్ఠే
లీలాస్మితం సదశనార్చి రివ త్వదీయమ్. 70

టీక.—తామ్రోదరేషు - తామ్ర = ఎఱ్ఱని - ఉదరేషు = లోపలివైపుగలవైన, ద్రుమపల్లవేషు - ద్రుమ = చెట్లయొక్క - పల్లవేషు = చిగుళ్లయందు, పతితం = పడినట్టిది, నిర్ధౌత...దం—నిర్ధౌత = పులుగడిగిన - హార = ముత్తెపుఁబేరుయొక్క - గుళికా = ముత్తెపుఁబూసలవలె - విశదం = స్వచ్ఛమైనట్టిది, హిమామ్భః - హిమ = మంచుయొక్క - అమ్భః = నీరు, లబ్ధ...యా—లబ్ధ = పొందఁబడిన - పరభాగతయా = గుణోత్కర్షకలదగుటచేత, అధరోష్ఠే = క్రిందిపెదవియందు, త్వదీయం = నీదైన - సదశనార్చిః = దంతకాంతితోడి, లీలాస్మిత మివ = లీలా = విలాసార్థమయిన - స్మితమిత = చిఱునవ్వువలె, ఆభాతి = రాజిల్లుచున్నది.

తా.—చెట్లలో మంచునీరు చిగురుటాకులయొక్క యెఱ్ఱని లోవైపునం బడి పులుగడిగిన ముత్తెపుఁబేరుయొక్క ముత్తెపుఁ బూసలయట్లు స్వచ్ఛమై ఆయెఱుపుచేత గుణోత్కర్షముం బొందినదై, క్రిమ్మోవియందు నెలకొనుటచే గుణోత్కర్షముం బొందినదై దంతకాంతులతోఁ గూడుకొన్న నీ చిఱునగవువలె విరాజిల్లుచున్నది

వ్యా.—తామ్రేతి.—తామ్రోదరేషు అరుణాభ్యన్తరేషు, ద్రుమపల్లవేషు తరుపల్లవేషు * 'పల్లవోఽస్త్రీ కిసలయ మి' త్యమరః, పతితం నిర్ధౌతాః యాః - హారగుళికాః ముక్తామణయః - తద్వత్ - విశదం స్వచ్ఛం, హిమామ్భః, లబ్ధపరభాగతయా లబ్ధోత్కర్షతయా * 'పరభాగో గుణోత్కర్షః' ఇతి యాదవః, అధరోష్ఠే త్వదీయం త్వత్సంబన్ధి సదశనార్చిః దన్తకాన్తిసహితం, లీలాస్మిత మివ, ఆభాతి.

యావత్ప్రతాపనిధి రాక్రమతే న భాను
రహ్నాయ తావ దరుణేన తమో నిరస్తమ్;

ఆయోధనాగ్రసరతాం త్వయి వీర యాతే
కిం వా రిపూం స్తవ గురుః స్వయ ముచ్ఛినత్తి? 71

టీక.—ప్రతాపనిధిః - ప్రతాప = తేజస్సునకు - నిధిః = స్థానమయిన, భానుః = సూర్యుఁడు, యావత్ = ఎంతవఱకు, నాక్రమతే = ఉదయింపఁడో, తావత్ = అంత లోపల, అహ్నాయ = శీఘ్రముగ, అరుణేన = అనూరునిచేత, తమః = చీఁకటి, నిరస్తం = పోఁగొట్టఁబడినది, తథా హి = అదే సరి, హేవీర = ఓశూరుఁడా, త్వయి = నీవు, ఆయో...తాం—ఆయోధన = పోరులయందు - అగ్ర సరతాం = ముందు పోవు వానితనమును, యాతే సతి = పొందినవాఁడవుకాఁగా, తవ = నీయొక్క, గురుః = తండ్రి, రిపూన్ = శత్రువులను, స్వయం = తానే, ఉచ్ఛినత్తి కిం వా = తెగటార్చుచున్నాఁడా యేమి.

తా.—తేజోనిధి యగు సూర్యుఁడు ఉదయింపకముందే అనూరుఁడు శీఘ్రముగా చీఁకటిని విరియించినాఁడు. ఇది సరియే గదా. ఎట్లనఁగా నీవు యుద్ధములలో ముందుఁ బోవువాఁడవై యుండఁగా శత్రువులను మీతండ్రి స్వయముగా మడియించుచున్నాఁడా?

వ్యా.—యావ దితి.—ప్రతాపనిధి స్తేజోనిధిః, భానుః సూర్యః, యావత్, నాక్రమతే నోద్గచ్ఛతి * 'ఆఙ ఉద్గమనే' ఇ త్యాత్మనేపదం, తావ త్ భా నావను దిత ఏ వే త్యర్థః, అహ్నాయ ఝడితి * 'ద్రాగ్ఝడి త్యఞ్జసాఽహ్నాయే' త్యమరః, అరుణేన అనూరుణా * 'సూరసూతోఽరుణోఽనూరు రి' త్యమరః, తమః నిరస్తం; తథాహి - హే వీర, త్వయి, ఆయోధనేషు యుద్ధేషు - అగ్రసరతాం పురస్సరతాం, యాతే సతి, తవ, గురుః పితా, రిపూన్, స్వయ, ముచ్ఛినత్తి కిం వా నోచ్ఛినత్త్యే వే త్యర్థః; న ఖలు యోగ్యే న్యస్తభారాణాం స్వామినాం స్వయం వ్యాపారఖేద ఇతి భావః.

శయ్యాం జహ త్యుభయపక్షవినీతనిద్రాః
స్తమ్బేరమా ముఖరశృఙ్ఖలకర్షిణ స్తే
యేషాం విభాన్తి తరుణారుణరాగయోగా
ద్భిన్నాద్రిగైరికతటా ఇవ దన్తకోశాః. 72

టీక.—యేషాం = ఏయేనుఁగులయొక్క, దన్తకోశాః = కోఱమొగ్గలు, తరు...త్ - తరుణారుణ = లేఁతసూర్యునియొక్క - రాగ = ఎఱుపుయొక్క - యోగాత్ = కూడికవలన, భిన్నా...ఇవ - భిన్న = కోరాఁడఁబడిన - అద్రి = కొండయొక్క - గైరిక = మనశ్శిలాదిధాతువులయొక్క - తటా ఇవ = గట్టులుకలవి

వోలె, విభాన్తి = ప్రకాశించుచున్నవో, ఉభయ...ద్రాః—ఉభయపక్ష = రెండు పార్శ్వములచేత, వినీత = తీర్చుకోఁబడిన - నిద్రాః = నిద్రగలవై, ముఖర...ణః—ముఖర = శబ్దించుచున్న - శృఙ్ఖల = గొలుసులను - కర్షిణః = ఈడ్చుచున్నట్టివి, తే = నీయొక్క, స్తమ్బేరమాః = ఆ యేనుఁగులు, శయ్యాం = పడకను, జహతి = వదలుచున్నవి.

తా.—నీయేనుఁగులు కుడిబరిపై కొంతసేపును ఎడమబరిపై కొంతసేపును పరుండి, నిద్ర తీర్చుకొన్నవై, ఖలఖలమని మొరయు గొలుసుల నీడ్చుకొనుచు పడకవిడుచుచున్నవి. లేఁతసూర్యుని యెఱ్ఱకాంతి కమ్మినట్టివాని కోఱమొగ్గలు కొండయొక్క మనఃశిలాది తటములను గోరాడిన యెఱుపుకోడనుంబోలె ప్రకాశించుచున్నవి.

వ్యా.—శయ్యామితి.—ఉభాభ్యాం పక్షాభ్యాం—వినీతా వ్యపనీతా నిద్రా యైస్తే ఉభయపక్షవినీతనిద్రాః * తత్ర సమాసవిషయే ఉభశబ్దస్థానే ఉభయశబ్దప్రయోగ ఏవ సాధురిత్యనుసంధేయం - యథాహ కైయటః * 'తస్మాదుభాదుదాత్తో నిత్య'మితి నిత్యగ్రహణస్యేదం ప్రయోజనమ్ - వృత్తివిషయే ఉభశబ్ద ప్రయోగో మాభూత్ - ఉభయశబ్దస్యైవ యథా స్యాత్ - ఉభయపుత్ర ఇత్యాది భవతీతి, ముఖరాణి ఉత్థానచలనాచ్ఛబ్దాయమానాని - శృఙ్ఖలాని నిగళాని-కర్షన్తీతి తథోక్తాః, తే తవ, స్తమ్బే రమన్త ఇతి స్తమ్బేరమాః హస్తినః * 'స్తమ్బేరమః పద్మీ' త్యమరః * 'తత్పురుషే కృతి బహుళ'మితి సప్తమ్యా అలుక్, శయ్యాం, జహతి త్యజన్తి, యేషాం స్తమ్బేరమాణాం దన్తాః కోశా ఇవ దన్తకోశాః దన్తకుట్మలాః, తరుణారుణరాగయోగాత్ బాలార్కకిరణసంపర్కాద్ధేతోః భిన్నాద్రిగైరికతటా ఇవ విభాన్తి - ధాతురక్తా ఇవ భాన్తీత్యర్థః.

దీర్ఘేషు స్వమీ నియమితాః పటమణ్డపేషు
నిద్రాం విహాయ వనజాక్ష వనాయుదేశ్యాః
వక్త్రోష్మణా మలినయన్తి పురోగతాని
లేహ్యాని సైన్ధవశిలాశకలాని వాహాః. 73

టీక.—వనజాక్ష - వనజ = కమలములవంటి - అక్ష = కన్నులుగలవాఁడా, దీర్ఘేషు=నిడుపులయిన, పటమణ్డపేషు = గుడ్డలతో చేయఁబడిన సాలలయందు (గుడారపుసాలలయందు), నియమితాః = కట్టఁబడిన, వనాయుదేశ్యాః = వనాయుదేశమునఁ బుట్టినవైన, అమీ = ఈ, వాహాః = గుఱ్ఱములు, నిద్రాం = నిద్రను, విహాయ=వదలి, పురోగతాని = ముందు ఉన్న, లేహ్యాని=ఆస్వాదింపఁదగినవైన, సైన్ధ...ని - సైన్ధవ=

సైంధవలవణముయొక్క - శిలా = ఱాలయొక్క - శకలాని = ముక్కలను, వక్త్రోష్మణా - వక్త్ర = నోటియొక్క - ఉష్మణా = వేఁడిచేత, మలినయన్తి = మలినములను జేయుచున్నవి.

తా.—ఓయి కమలాక్షుఁడా నిడుపులయిన గుడారపుసాలలయందు కట్టఁబడినట్టివి వనాయుదేశోద్భవము లయిన నీ గుఱ్ఱములు నిద్ర మాని తమకు ఆస్వాదించుటకై ముందుంపఁబడిన సైంధవలవణంపుముక్కలను నోటివేఁడిచేత మలినీకరించుచున్నవి.

వ్యా.—దీర్ఘే ష్వితి.—హే వనజాక్ష నీరజాక్ష * 'వనే సలిల కాననే' ఇత్యమరః, దీర్ఘేషు పటమణ్డపేషు, నియమితాః బద్ధాః, వనాయుదేశ్యాః వనాయుదేశోద్భవాః * 'పారసీకా వనాయుజా' ఇతి హలాయుధః, అమీ వాహాః అశ్వాః, నిద్రాం విహాయ, పురోగతాని, లేహ్యాని, ఆస్వాద్యాని, సైన్ధవశిలాశకలాని - సైన్ధవో లవణవిశేషః * 'సైన్ధవోఽస్త్రీ సితశివం మణిమన్థం చ సిన్ధుజ మి'త్యమరః - తస్య శకలాని ఖణ్డాని, వక్త్రోష్మణా, మలినయన్తి మలినాని కుర్వన్తి; ఉక్తం చ సిద్ధయోగసంగ్రహే-

'పూర్వాహ్ణకాలే చాశ్వానాం ప్రాయశో లవణం హితం,
అరుచి గ్లాని శూలఘ్నం లవణం సైన్ధవం వరమ్.' ఇతి.

భవతి విరళభక్తి ర్మ్లానపుష్పోపహారః
స్వకిరణపరివేషోద్భేదశూన్యాః ప్రదీపాః
అయ మపి చ గిరం న స్త్వత్ప్రబోధప్రయుక్తా
మనువదతి శుక స్తే మఞ్జువాక్ పఞ్జరస్థః. 74

టీక.—మ్లాన...రః - మ్లాన = వాడిన — పుష్ప = పువ్వులనెడి - ఉపహారః = కానుక, విరళభక్తిః = విరళ = పలుచనయిన - భక్తిః = రచనకలది, భవతి = అగుచున్నది, ప్రదీపా శ్చ = దీపములును, స్వకిరణ...న్యాః - స్వ = తమవయిన - కిరణ = వెలుఁగులయొక్క - పరివేష = గుడియొక్క - ఉద్భేద = స్ఫురణచేత - శూన్యాః = కొఱవడినవి, భవన్తి = అగుచున్నవి, అపి చ = మఱియు, మఞ్జువాక్ - మఞ్జు = మనోహరములయిన - వాక్ = మాటలుగలది, పఞ్జరస్థః = పఞ్జర = పంజరమందు - స్థః = ఉండెడి, తే = నీయొక్క, అయం శుకః = ఈ చిలుక, త్వత్ప్ర...క్తాం - త్వత్ = నీయొక్క - ప్రబోధ = మేలుకొలుపుకొఱకు, ప్రయుక్తాం = ఉచ్చరింపఁబడిన, నః = మాయొక్క, గిరం = వాక్కును, అను వదతి = వెంబడి పలుకుచున్నది.

తా.—పూవులు వాడినందున పూజామాల్యాదికములకూర్పు సడలిపోయినది. దీపములు వానివెలుఁగులు కట్టినగుడి యొడలినందున వెలవెలఁబోవుచున్నవి. నిన్ను మేలుకొల్పుటకై మేము పాడెడుపాటలను ఈనీపంజరపుఁజిలుక మావెంబడి తానును పాడుచున్నది.

వ్యా.—భవ తీతి.—మ్లానః - పుష్పోపహారః పుష్పపూజా, మ్లానత్వా ద్దేవ-విరళ భక్తిః విరళరచనా, భవతి, ప్రదీపా శ్చ, స్వకిరణానాం - పరివేషస్య మణ్డలస్య - ఉచ్ఛేదేన స్ఫురణేన - శూన్యా భవన్తి-నిస్తేజస్కా భవన్తీ త్యర్థః, అపి చ, అయం మఞ్జువాక్ మధురవచనః, పఞ్జరస్థః, తే తవ, శుకః, త్వత్ప్రబోధనిమిత్తే - ప్రయుక్తా మ్ ఉచ్చరితాం, నః అస్మాకం, గిరం వాణీమ్, అనువదతి అనుకృత్య వద తీ త్యర్థః; ఇత్థం ప్రభాతలిఙ్గాని వర్తన్తే - అతః ప్రబోద్ధవ్య మితి భావః.

ఇతి విరచితవాగ్భి ర్వన్దిపుత్త్రైః కుమారః
సపది విగతనిద్ర స్తల్ప ముజ్ఝాఞ్చకార
మదపటునినదద్భి ర్బోధితో రాజహంసైః
సురగజ ఇవ గాఙ్గం సైకతం సుప్రతీకః. 75

టీక.—ఇతి = ఈ ప్రకారము, విరచితవాగ్భిః - విరచిత = చేయఁబడిన, వాగ్భిః = స్తోత్రములుగలిగిన, వన్దిపుత్త్రైః - వన్ది = స్తుతిపాఠకులయొక్క - పుత్త్రైః = కుమారులచేత, సపది = తత్క్షణము, విగతనిద్రః - విగత = పోయిన - నిద్రః = నిదుర గల, కుమారః = యువరాజు, తల్పం = పానుపును, మద...ద్భిః - మద = పొగరు చేత - పటు = తీయగా - నినదద్భిః = కూయుచున్న, రాజహంసైః = రాయంచలచేత, బోధితః = మేల్కొలుపఁబడిన, సుప్రతీకః = సుప్రతీకమను పేరి, సురగజః = దిగ్గజము, గాఙ్గం = గంగదయిన, సైకత మివ = ఇసుకతిన్నెనుబోలె, ఉజ్ఝాంచకార = వదలెను.

తా.—ఈప్రకారము వందికుమారులు చేసిన స్తోత్రములను రాజకుమారుఁడు నిద్ర మేల్కొన్నవాఁడై, రాయంచల మదమధురకూజితములకు మేల్కొన్న యీశాన దిగ్గజము గంగాసైకతమునుండి లేచినట్లు, పానుపునుండి లేచెను.

వ్యా.—ఇ తీతి.—ఇ త్థం, విరచితవాగ్భిః, వన్దిపుత్త్రైః వైతాళికైః - పుత్త్ర గ్రహణం సమానవయస్కత్వద్యోతనార్థం, సపది, విగతనిద్రః, కుమారః అజః, తల్పం శయ్యాం * 'తల్పం శయ్యాట్టదారే ష్వి'త్యమరః, ఉజ్ఝాఞ్చకార విససర్జ * 'ఇజాదే శ్చ గురుమతోఽనృచ్ఛ' ఇ త్యామ్ప్రత్యయః, కథ మివ? మదేన - పటు మధురం - నినదద్భిః, రాజహంసైః బోధితః, సుప్రతీకః సుప్రతీకాఖ్యః, సురగజః ఈశానదిగ్గజః, గఙ్గాయాః ఇదం గాఙ్గం, సైకతం పులిన మివ * 'తోయోత్థితం త త్పులినం సైకతం సికతామయ మి'త్యమరః * 'సికతా శర్కరాభ్యాం చే' త్యణ్ప్రత్యయః; సుప్రతీక గ్రహణం ప్రాయశః తస్య కైలాసవాసిత్వాత్ నిత్యగఙ్గాతటవిహారసంభ వార్థ మిత్యను సంధేయమ్.

అథ విధి మవసాయ్య శాస్త్రదృష్టం
దివసముఖోచిత మఞ్చితాక్షిపక్ష్మా
కుశలవిరచితానుకూలవేషః
క్షితిపసమాజ మగాత్ స్వయంవరస్థమ్. 76

టీక.—అథ = లేచినతర్వాత, అఞ్చి...క్ష్మా - అఞ్చిత = అందములయిన - అక్షి = కన్నులయొక్క - పక్ష్మా = ఱెప్పలుగల యాయజమహారాజు, శాస్త్రదృష్టం - శాస్త్ర = శాస్త్రమునందు - దృష్టం = చూడఁబడిన, దివసముఖోచితం - దివసముఖ = ప్రాతఃకాలమునందు - ఉచితం = తగిన, విధిం = అనుష్ఠానమును, అవసాయ్య = ముగించి, కుశల...షః సన్ - కుశల = నేర్పరులచేత - విరచిత = చేయఁబడిన - అనుకూల= స్వయంవరమునకు తగిన - వేషః సన్ = అలంకారముగలవాఁడై, స్వయంవరస్థం= స్వయంవరశాలయందున్న, క్షితిపసమాజం = రాజసమూహమునకు, అగాత్ =పోయెను.

తా.—అటు తర్వాత అందంపుఁగను ఱెప్పలవాఁడు ఆయజమహారాజు శాస్త్రోక్తమయిన ప్రాతరనుష్ఠేయమును ముగించుకొన్నవాఁడై, నేర్పరులు రచించిన స్వయంవరోచిత వేషముతో స్వయంవరమందలి రాజసమూహమునకుం బోయెను.

వ్యా.—అ థేతి.—అథ ఉత్థానానన్తరం, అఞ్చితాని రుచిరాణి- అక్షిపక్ష్మాణి యస్య సః అజః, శాస్త్రే - దృష్ట మవగతం, దివసముఖోచితం దివసముఖే ప్రాతః కాలే - ఉచితం కరణీయం, విధి మనుష్ఠాన, మవసాయ్య సమాప్య * స్యతేర్ణ్యన్తాల్ల్యప్, కుశలైః ప్రసాధనదక్షైః - విరచితః - అనుకూలః స్వయంవరోచితః, వేషః నైపథ్యం - యస్య స తథోక్తః సన్, స్వయంవరస్థం, క్షితిపసమాజం రాజసమూహం, మగాత్ * 'ఇణో గాలుఙ్' తి గాదేశః.

పుష్పితాగ్రావృత్త మేతత్ - తదుక్తమ్ -
'అయుజి నయుగ రేఫతో యకారో
యుజి చ నజౌ జరగాశ్చ పుష్పితాగ్రా.' ఇతి లక్షణాత్.

రఘువంశే

షష్ఠస్సర్గః.

స తత్ర మఞ్చేషు మనోజ్ఞవేషాన్ సింహాసనస్థా నుపచారవత్సు
వైమానికానాం మరుతా మపశ్య దాకృష్టలీలాన్ నరలోకపాలాన్ 1

టీక.—సః = ఆయజమహారాజు, తత్ర = ఆస్వయంవరమంటపమునందు, ఉపచారవత్సు = రాజోపచారములు గలిగిన, మఞ్చేషు = మంచెలయందు, సిం... స్థాన్- సింహాసన = గద్దియలయందు - స్థాన్ = ఉన్నవారును, మనోజ్ఞవేషాన్- మనోజ్ఞ = మనోహరములైన - వేషాన్ = అలంకారములుగలవారును, వైమానికానాం = విమానములచేత సంచరించుచుండెడి, మరుతాం = దేవతలయొక్క, ఆకృష్టలీలాన్ - ఆకృష్ట = గ్రహింపఁబడిన - లీలాన్ = విలాసములుగలవారును, (అయిన), నరలోకపాలాన్ = రాజులను, అపశ్యత్ = చూచెను.

తా.—అజమహారాజు స్వయంవర మంటపమునకు పోవునప్పటికి అందు రాజోపచారములు గల మంచెలమీఁద గద్దియలలో మనోహరములయిన యలంకారములు దాల్చినవారై భూలోకరాజకుమారులు - ఆకాశమున విమానగతులయిన వేల్పులవిలాసమువంటి విలాసముతో - కూర్చుండి యుండిరి.

వ్యా.—స ఇతి.—సః అజః తత్ర స్వయంవరస్థానే, ఉపచారవత్సు రాజోపచారయుక్తేషు, మఞ్చేషు సుఖాసనదర్శనార్థం కృతోన్నతస్థానవిశేషేషు, సింహాసనస్థాన్ భద్రాసనస్థితాన్, మనోజ్ఞవేషాన్ మనోహరనైపథ్యాన్, వైమానికానాం విమానైః సంచరతాం *, 'చరతీ'తి ఠక్ప్రత్యయః, మరుతా మమరాణాం * 'మరుతౌ పవనామరా వి'త్యమరః - ఆకృష్టలీలాన్- ఆత్తసౌభాగ్యా దాకృష్టమరుల్లీలా నిత్యర్థః * సాపేక్షత్వేఽపి గమకత్వా త్సమాసః, నరలోకం భూలోకం - పాలయన్తీతి - నరలోకపాలాః * కర్మణ్యణ్ప్రత్యయః - తాన్ భూపాలాన్, అపశ్యత్. అస్మిన్సర్గే వృత్త ముపజాతిః - తల్లక్షణం తూక్తమ్.

రతే గృహీతానునయేన కామం
ప్రత్యర్పితస్వాఙ్గమి వేశ్వరేణ

కాకుత్స్థ మాలోకయతాం నృపాణాం
మనో బభూ వేన్దుమతీనిరాశమ్. 2

టీక.—రతేః = రతీదేవియొక్క, గృహీ...న - గృహీత = అంగీకరింపఁబడిన - అనునయేన = వేఁడుకోలుగలవాఁడయిన, ఈశ్వరేణ = హరునిచేత, ప్రత్య...ఙ్గం - ప్రత్యర్పిత = మరలనీఁబడిన - స్వాఙ్గం = తనశరీరముగల, కామ మివ స్థితం = మన్మథుఁడో యనున ట్లున్నట్టి, కాకుత్స్థమ్=అజమహారాజును, ఆలోకయతాం = చూచుచున్న, నృపాణాం = రాజులయొక్క, మనః = హృదయము, ఇన్దు...శమ్ - ఇన్దుమతీ= ఇందుమతీదేవియందు - నిరాశం = ఆశతొలఁగినది, బభూవ = అయెను.

తా.—శివుఁడు రతీదేవియొక్క మొఱ్ఱను ఆలకించి మరల దేహ మిచ్చిన కాముఁడో యనున ట్లున్న యజమహారాజును జూచి యా రాజు లెల్ల 'ఇందుమతి యితనినే వరించును గాని మనలను వరింపదు' అని ఆమెయందు ఆశ వదలుకొనిరి.

వ్యా.—రతే రితి.—రతేః కామ ప్రియాయాః * రతిః స్మరప్రియాయాం చ రాగేఽపి సురతేఽపి చేతి విశ్వః, గృహీతానునయేన స్వీకృతప్రార్థనేన గృహీతరత్యనునయే నే త్యర్థః * సాపేక్షత్వేఽపి గమకత్వా త్సమాసః, ఈశ్వరేణ హరేణ, ప్రత్యర్పితస్వాఙ్గం, కామ మివ స్థితం, కాకుత్స్థ మజమ్, ఆలోకయతాం, నృపాణాం మనః, ఇన్దుమతీనిరాశం ఇన్దుమత్యాం నిస్పృహం, బభూవ; ఇన్దుమతీ సత్పతి మేన మజం విహాయ నాస్మాన్ వరిష్య తీతి నిశ్చిక్యు రి త్యర్థః - సర్వాతిశాయి సౌన్దర్య మస్యేతి భావః.

వైదర్భనిర్దిష్ట మసౌ కుమారః క్లృప్తేన సోపానపథేన మఞ్చమ్
శిలావిభఙ్గై ర్మృగరాజశాబ స్తుఙ్గం నగోత్సఙ్గ మి వారురోహ. 3

టీక.—అసౌ = ఈ, కుమారః = అజమహారాజు, వైదర్భనిర్దిష్టం-వైదర్భ = భోజరాజుచేత - నిర్దిష్టం = చూపఁబడిన, మఞ్చం = మంచెను, క్లృప్తేన = చేయఁబడిన, సోపానపథేన - సోపాన = మెట్లయొక్క - పథేన = దారిచేత, మృగ...బః - మృగరాజ = సింగముయొక్క - శాబః = పిల్ల, శిలావిభఙ్గైః - శిలా = రాలయొక్క - విభఙ్గైః = విధములచేత, తుఙ్గం = ఎత్తయిన, నగో...వ - నగ = కొండయొక్క - ఉత్సఙ్గ మివ = అగ్రప్రదేశమునుంబోలె, ఆరురోహ = ఎక్కెను.

తా.—అజమహారాజు భోజరాజుచేఁ జూపఁబడిన మంచెను దానికి రచింపఁబడిన మెట్లవరుస మీఁదుగా ఎక్కెను. ఆ యెక్కిన తీరు రాలవరుసమీఁదుగా సింగపుంగొదమ కొండశిఖరమున కెక్కుటవలె రాజిల్లెను.

వ్యా.—వైదర్భేతి.—అసౌ, కుమారః అజః, వైదర్భేణ భోజేన - నిర్దిష్టం ప్రదర్శితం, మఞ్చం పర్యఙ్కం, క్లృప్తేన సువిహితేన, సోపానపథేన సోపానమార్గేణ, మృగరాజశాబః సింహపోతః * 'పోతః పాకోఽర్భకో డిమ్భః పృథుకః శాబకః శిశుః' ఇత్యమరః, శిలానాం - విభఙ్గైః భఙ్గీభిః, తుఙ్గమున్నతం, నగోత్సఙ్గం శైలాగ్రమివ ఆరురోహ.

పరార్ధ్యవర్ణాస్తరణోపపన్న
మాసేదివాన్ రత్నవదాసనం సః
భూయిష్ఠమాసీదుపమేయకాన్తి
ర్మయూరపృష్ఠాశ్రయిణా గుహేన. 4

టీక.—పరా...న్నం = పరార్ధ్య = శ్రేష్ఠములైన - వర్ణ = రంగులుగల - ఆస్తరణ = కంబళాదులతో - ఉపపన్నం = కూడుకొన్న, రత్నవత్ = రత్నములుగల, ఆసనం = గద్దియను, ఆసేదివాన్ = ఎక్కిన, సః = ఆయజమహారాజు, మయూ...ణా - మయూర = నెమలియొక్క - పృష్ఠ = వీఁపును, ఆశ్రయిణా = ఎక్కియున్న, గుహేన = కుమారస్వామితో, భూయిష్ఠం = మిగుల, ఉప...న్తిః - ఉపమేయ = పోల్పఁదగిన - కాన్తిః = కాంతిగలవాఁడు, ఆసీత్ = ఆయెను.

తా.—శ్రేష్ఠములయిన రంగులుగల కంబళములు పఱచిన రత్నాలగద్దియ నెక్కిన అజమహారాజు నెమలివీఁపుమీఁద గూర్చున్న కుమారస్వామిని మిక్కిలి సరిపోలి వెలుఁగుచుండెను.

వ్యా.—పరార్ధ్యేతి.—పరార్ధ్యాః శ్రేష్ఠాః - వర్ణాః నీలపీతాదయో - యస్య తేన - ఆస్తరణేన కమ్బలాదినా - ఉపపన్నం సంగతం, రత్నవత్ రత్నఖచితమ్, ఆసనం సింహాసనమ్, ఆసేదివా నధిష్ఠితవాన్, సః అజః, మయూరపృష్ఠాశ్రయిణా, గుహేన సేనాన్యా సహ * 'సేనానీ రగ్నిభూర్గుహః' ఇత్యమరః, భూయిష్ఠం అత్యన్తమ్ ఉపమేయకాన్తిః సదృశప్రభః, ఆసీత్; మయూరస్య విచిత్రరూపత్వాత్ తత్సామ్యం రత్నాసనస్య - తద్ద్వారా తదారూఢయో రపీతి భావః.

తాసు శ్రియా రాజపరమ్పరాసు
ప్రభావిశేషోదయదుర్నిరీక్ష్యః
సహస్రధాఽఽత్మా వ్యరుచ ద్విభక్తః
పయోముచాం పఙ్క్తిషు విద్యుతేవ. 5

టీక.—తాసు = ఆ, రాజ...సు - రాజ = రాజులయొక్క - పరమ్పరాసు= వరుసలయందు, శ్రియా = కాంతిచేత, పయోముచాం = మేఘములయొక్క, పఙ్క్తిషు = వరుసలయందు, విద్యుతేవ = మెఱుపుచేతనుంబోలె, సహస్రధా = వేయిప్రకారములుగ, విభక్తః = తగిలింపఁబడినట్టిది, ప్రభా...క్ష్యః - ప్రభావిశేష = కాంతివిశేషముల యొక్క - ఉదయ = పుట్టుకచేత - దుర్నిరీక్ష్యః = చూడనశక్యమైన, ఆత్మా = స్వరూపము, వ్యరుచత్ = ప్రకాశించెను.

తా.—లెక్కకు మిక్కుటముగా వరుసలు తీరియున్న యారాజులయందు, శోభ, మేఘముల పంక్తులయందు మెఱుపుదీఁగవోలె, వేవేల సంక్రమించినదై ప్రకాశించుచుండెను.

వ్యా.—తా స్వితి.—తాసు రాజపరమ్పరాసు, శ్రియా కాన్త్యా కర్త్ర్యా - తేజోవిశేషే ణేత్యర్థః, పయోముచాం మేఘానాం, పఙ్క్తిషు, విద్యుతేవ, సహస్రధా విభక్తః తరఙ్గేషు తరణి రివ స్వయ మేక ఏవ ప్రత్యేకం సంక్రాన్త ఇ త్యర్థః, ప్రభావిశేషస్య - ఉదయేన ఆవిర్భావేన - దుర్నిరీక్ష్యః దుర్దర్శనః, ఆత్మా శ్రియః స్వరూపం, వ్యరుచత్ వ్యద్యోతిష్ట * 'ద్యుద్భ్యో లు ఙీ'తి పరస్మైపదం * ద్యుతాదిత్వాత్ చ్లే రఙాదేశః; తస్మిన్ సమయే ప్రత్యేకం సంక్రాన్తలక్ష్మీకతయా తేషాం కిమపి దుస్సహం తేజః ప్రాదురాసీ ది త్యర్థః.

తేషాం మహార్హాసనసంస్థితానా
ముదారనైపథ్యభృతాం స మధ్యే
రరాజ ధామ్నా రఘుసూను రేవ
కల్పద్రుమాణా మివ పారిజాతః. 6

టీక.—మహా...నాం - మహార్హ = శ్రేష్ఠములైన - ఆసన = గద్దెలయందు - సంస్థితానాం = ఉన్నట్టియు, ఉదా...తామ్ - ఉదార = ఉజ్జ్వలమయిన-నైపథ్య= అలంకారములను - భృతాం = తాల్చియున్న, తేషాం మధ్యే = ఆరాజుల నడుమ, కల్పద్రుమాణాం = కల్పవృక్షములయొక్క, మధ్యే = నడుమను, పారిజాత ఇవ=పారిజాతవృక్షమువలె, సః రఘుసూను రేవ = ఆ యజమహారాజే, ధామ్నా = తేజస్సుచేత, రరాజ = ప్రకాశించెను.

తా.—ఉజ్జ్వలాలంకారభూషితులై శ్రేష్ఠములయిన గద్దెలయందు కూర్చున్న యారాజులనడుమ, కల్పవృక్షములనడుమ పారిజాతమువోలె, ఆయజమహారాజే తేజస్సుచేత ప్రకాశించుచుండెను.

వ్యా.—తేషా మితి.— మహార్హాసనసంస్థితానాం శ్రేష్ఠసింహాసనస్థానామ్, ఉదారనైపథ్యభృతామ్ ఉజ్జ్వలవేషధారిణాం, తేషాం రాజ్ఞాం, మధ్యే, కల్పద్రుమాణాం సురద్రుమాణాం మధ్యే, పారిజాత ఇవ సురద్రుమవిశేష ఇవ * 'పఞ్చైతే దేవతరవో మన్దారః పారిజాతక' ఇత్యమరః, స రఘుసూను రేవ, ధామ్నా తేజసా, రరాజ - 'భూమ్నే' తి పాఠే అతిశయే నే త్యర్థః; అత్ర కల్పద్రుమశబ్దః పఞ్చాన్యతమవిశేషవచనోఽపి కల్పయన్తి మనోరథా నితి వ్యుత్పత్త్యా సురద్రుమమాత్రోపలక్షణతయా ప్రయుక్త ఇత్యనుసంధేయం - కల్పా ఇతి ద్రుమాః కల్పద్రుమా ఇతి విగ్రహః.

నేత్రవ్రజాః పౌరజనస్య తస్మిన్ విహాయ సర్వాన్ నృపతీన్ నిపేతుః
మదోత్కటే రేచితపుష్పవృక్షా గన్ధద్విపే వన్య ఇవ ద్విరేఫాః. 7

టీక.— పౌరజనస్య - పౌర=పురమందలి - జనస్య=ప్రజయొక్క, నేత్రవ్రజాః- నేత్ర = కన్నులయొక్క - వ్రజాః = సమూహములు, సర్వాన్ నృపతీన్ = ఎల్లరాజులను, విహాయ = విడిచి, తస్మిన్ = ఆయజానందు, మదోత్కటే - మద = మదముచేత - ఉత్కటే = ఊరుచున్నగండస్థలము గల, వన్యే = వనమందలి, గన్ధద్విపే = గంధప్రధానగజమునందు, రేచి...క్షాః— రేచిత = రిక్తముచేయఁబడిన - పుష్ప = పువ్వులయొక్క - వృక్షాః = చెట్లుగలిగిన, ద్విరేఫా ఇవ = తుమ్మెదలవలె, నిపేతుః= పడినవి.

తా.—ఏవిధముగా చెట్లయందు పూఁదేనియం గ్రోలుచున్న తుమ్మెదలు గంధప్రధానమై మదజలమును వర్షించుగండస్థలములతోడియడవియేనుఁగు రాఁగానే ఆచెట్లను పాడువెట్టి ఆయేనుఁగుమీఁద వ్రాలునో ఆవిధముగానే రాజు లందఱిమీఁద నున్న పౌరనేత్రసమూహములు అజమహారాజు రాఁగానే వారిని విడిచి అతనిమీఁద నే వ్రాలినవి.

వ్యా.—నేత్రేతి.— పౌరజనస్య, నేత్రవ్రజాః నయనసమూహాః, సర్వాన్ నృపతీన్, విహాయ, తస్మిన్ అజే, నిపేతుః స ఏవ సర్వోత్తమో దదృశ ఇత్యర్థః; కథ మివ - మదోత్కటే మదోద్భిన్నగణ్డే - నిర్ఝరే వా, వన్యే, గన్ధద్విపే గన్ధప్రధానే గజే, రేచితాః రిక్తీకృతాః - పుష్పాణాం వృక్షాః యై స్తే - త్యక్తపుష్పవృక్షా ఇత్యర్థః, ద్విరేఫాః భృఙ్గా ఇవ - వన్యవిశేషణం ద్విరేఫాణాం పుష్పవృక్షత్యాగ సంభవార్థం కృతమ్.

అథ స్తుతే వన్దిభి రన్వయజ్ఞైః సోమార్కవంశ్యే నరదేవలోకే
సంచారితే చాగరుసారయోనౌ ధూపే సముత్సర్పతి వైజయన్తీః.8

టీక.—అథ = తర్వాత, అన్వయజ్ఞైః - అన్వయ = (రాజుల) వంశములను-జ్ఞైః = ఎఱిఁగినవారైన, వన్దిభిః = స్తుతిపాఠకులచేత, సోమార్క-వంశ్యే = చంద్రసూర్యవంశములయం దుఁబుట్టిన, నరదేవలోకే = రాజ జనము, స్తుతే సతి = పొగడఁబడినది అగుచుండఁగ, సంచారితే = అంతట ప్రసరించునట్లు చేయఁబడిన, అగ...నౌ—అగరుసార = శ్రేష్ఠమైన కృష్ణాగరువే-యోనౌ = కారణము గాఁగలిగిన, ధూపే చ = ధూపమును, వైజయన్తీః = పతాకలపై, సముత్సర్పతి సతి = వ్యాపించుచుండఁగ.

తా.—తర్వాత రాజవంశములను ఎఱిఁగిన వందులు సూర్యచంద్రవంశ్యులయిన రాజులను స్తుతింపందొడఁగిరి; మేలయిన కృష్ణాగురువుయొక్క ధూపము అంతటను ప్రసరించునట్లు చేయఁబడి పతాకలమీఁదికి వ్యాపించుచుండినది.

వ్యా.—అ థేతి.—అ థేతి పురేతి మనుష్యేతి చ త్రిభిః కులక మాహ -అథ, అన్వయజ్ఞైః రాజవంశాభిజ్ఞైః, వన్దిభిః స్తుతిపాఠకైః * వన్దినః స్తుతిపాఠకా ఇ త్యమరః, సోమార్క-వంశ్యే సోమసూర్యవంశభవే, నరదేవలోకే రాజలోకే స్తుతే సతి - విశేషే త్యుత్తరేణ సంబన్ధః - ఏవ ముత్తర త్రాపి యోజ్యం, సంచారితే సమస్తాత్ ప్రసారితే అగరుసారః యోనిః కారణం యస్య తస్మిన్, ధూపే చ, వైజయన్తీః పతాకాః, సముత్సర్పతి సతి.

పురోపకణ్ఠోపవనాశ్రయాణాం కలాపినా ముద్ధతనృత్తహేతౌ
ప్రాధ్మాతశఙ్ఖే పరితః దిగన్తాం స్తూర్యస్వనే మూర్ఛతి మఙ్గళార్థే. 9

టీక. పురో...ణాం - పుర = పట్టణముయొక్క - ఉపకణ్ఠ = సమీపమునందలి-ఉపవన = ఉద్యానవనములే - ఆశ్రయాణాం = ఉనికిపట్లు గాఁగల, కలాపినాం = నెమళ్లకు, ఉద్ధ...తౌ - ఉద్ధత = మిక్కుటమైన - నృత్త = నాట్యమునకు - హేతౌ = కారణమైనదియు, ప్రా...ఙ్ఖే-ప్రాధ్మాత = ఊఁదఁబడిన - శంఖే = శంఖములుగలదియు, మఙ్గళార్థే - మఙ్గళ = శుభమే - అర్థే = ప్రయోజనము గాఁగలదియు, (అయిన), తూర్యస్వనే - తూర్య = వాద్యములయొక్క - స్వనే = ధ్వని, పరితః = అంతటను, దిగన్తాన్ - దిక్ = దిక్కులయొక్క - అన్తాన్ = తుదలను, మూర్ఛతి సతి = వ్యాపించుచుండఁగా.

తా.—శంఖములను ఊఁదిరి, మంగళవాద్యములను మ్రోఁగించిరి. ఆమ్రోఁతకు నగరము చెంగటి యుద్యానవనములందు వసించు నెమళ్లు ఉఱుములని భ్రమచే మిక్కుటముగా నాట్యమాడసాగినవి.

వ్యా.—పు రేతి.—కిం చ - పుర - స్యోపకణ్ఠే సమీపే - ఉపవనాని ఆశ్రయా యేషాం తేషాం, కలాపినాం బర్హిణామ్ ఉద్ధతనృత్తహేతౌ మేఘధ్వనిసాదృశ్యా

దుష్కృష్టతాణ్డవకారణే, ప్రాధ్మాతాః శఙ్ఖాః యస్మిన్, మఙ్గళార్థే మఙ్గళప్రయోజనే, తూర్యస్వనే వాద్యఘోషే, పరితో దిగన్తాన్, మూర్ఛతి వ్యాప్నువతి సతి.

మనుష్యవాహ్యం చతురస్రయాన మధ్యాస్య కన్యా పరివారశోభి
వివేశ మఞ్చాన్తరరాజమార్గం పతింవరా క్లృప్తవివాహవేషా. 10

టీక. పతింవరా = పతినివరించుచున్నట్టిదై, క్లృప్తవివాహవేషా - క్లృప్త = రచింపఁబడిన - వివాహ = పెండ్లికిఁదగిన - వేషా = అలంకారముగలిగినదైన, కన్యా = కుమారి(ఇందుమతి), మనుష్యవాహ్యం - మనుష్య = మనుష్యులచేత - వాహ్యం - మోయఁబడినదియు, పరివారశోభి - పరివార = పరిజనముచేత - శోభి = ప్రకాశించుచున్నదియు, (అయిన), చతురస్రయానం = పల్లకిని, అధ్యాస్య = ఎక్కి, మఞ్చా...ర్గం - మఞ్చ = మంచెలయొక్క - అన్తర = మధ్యయందలి - రాజమార్గం - రాజవీథిని, వివేశ = ప్రవేశించెను.

తా.—కన్యయైన యాయిందుమతి మగని వరించు నిమిత్తము పెండ్లికూఁతువేషమును దాల్చినదై, ఉజ్జ్వలవేషముగల పరివారజనులతో ప్రకాశించుచున్న పల్లకి యెక్కినదై, బోయీలు మోచుకొని రాఁగా, ఆమంచెలనడుమ నేర్పఱుపఁబడియున్న రాజమార్గముం జొచ్చెను.

వ్యా.—మనుష్యేతి —పతిం వృణోతీతి పతింవరా స్వయంవరా * 'పతింవరా చ వర్యా చే' త్యమరః * 'సంజ్ఞాయాం భృతౄవృజి' ఇత్యాదినా ఖచ్ప్రత్యయః, క్లృప్తవివాహవేషా, కన్యా ఇన్దుమతీ, మనుష్యైః వాహ్యం, పరివారేణ పరిజనేన శోభి, చతురస్రయానం చతురశ్రవాహనం శిబికామ్, అధ్యాస్య అధిరుహ్య, మఞ్చాన్తరే మఞ్చమధ్యే - యో రాజమార్గః తం, వివేశ.

తస్మిన్ విధానాతిశయే విధాతుః కన్యామయే నేత్రశతైకలక్ష్యే
నిపేతు రన్తఃకరణై ర్నరేన్ద్రా దేహైః స్థితాః కేవలమాసనేషు. 11

టీక.—నేత్ర—క్ష్యే - నేత్ర = కన్నులయొక్క - శత = నూర్లకు - ఏక = ముఖ్యముగ, లక్ష్యే = చూడఁదగినదై, కన్యామయే = పెండ్లిగానిపిల్లగానున్నదైన, విధాతుః = బ్రహ్మయొక్క, తస్మిన్ విధానాతిశయే = ఆసృష్టివిశేషమునందు, నరేన్ద్రాః = రాజులు, అన్తఃకరణైః = మనస్సులచేత, నిపేతుః = పడిరి, ఆసనేషు = గద్దియలయందు, దేహైః కేవలం = దేహములచేత మాత్రము, స్థితాః = ఉండిరి.

తా.—పెక్కుకన్నులతో చూడఁదగిన యొక్కవస్తువై అవివాహితారూపమున బ్రహ్మనిర్మాణవిశేషమయిన యాయిందుమతీదేవియందు రాజులందఱయొక్కయు మనస్సులు పడినవి, వారి దేహములుమాత్రము గద్దియలయందు ఉండినవి.

వ్యా.—తస్మిన్నితి.—నేత్రశతానా - మేకలక్ష్యే ఏకదృశ్యే, కన్యామయే కన్యారూపే, తస్మిన్, విధాతుః, విధానాతిశయే సృష్టివిశేషే, నరేన్ద్రైః, అన్తఃకరణైః, నిపేతుః, ఆసనేషు - దేహైః కేవలం దేహైరేవ - స్థితాః - దేహాన్ విస్మృత్య తత్రైవ దత్తచిత్తా బభూవురిత్యర్థః; అన్తఃకరణకర్తృకే నిపతనే నరేన్ద్రాణాం కర్తృత్వవ్యపదేశః ఆదరాతిశయార్థః.

తాం ప్రత్యభివ్యక్తమనోరథానాం మహీపతీనాం ప్రణయాగ్రదూత్యః
ప్రవాళశోభా ఇవ పాదపానాం శృఙ్గారచేష్టా వివిధా బభూవుః. 12

టీక.—తాంప్రతి = ఆయిందుమతీదేవినిగూర్చి, అభి...నాం - అభివ్యక్త = స్ఫుటములైన, మనోరథానాం = కోరికలుగల, మహీపతీనాం = రాజులకు, ప్రణ...త్యః - ప్రణయ = ప్రార్థనలయందు - అగ్రదూత్యః = మొదటిపంపెనగత్తెలైన, వివిధాః = నానావిధములైన, శృఙ్గారచేష్టాః - శృఙ్గార = సింగారముయొక్క - చేష్టాః = చేతలు, పాదపానాం = చెట్లకు, ప్రవా...వ - ప్రవాళ = చిగుళ్లయొక్క - శోభా ఇవ = సంపదలవలె, బభూవుః = అయినవి.

తా.—ఆ యిందుమతియందు స్ఫుటమైన కోరికలుగల యా రాజులకు వారి ప్రార్థనను దెలుపు తొలిదూతిక లయినట్టివి శృంగారచేష్టలు వసంతలక్ష్మిం గాంచిన చెట్లకు చిగుళ్ల సంపదలు వోలె ఉప్పతిల్లినవి.

వ్యా.—తామితి.—తామ్ ఇన్దుమతీం ప్రతి, అభివ్యక్త మనోరథానాం ప్రరూఢాభిలాషాణాం, మహీపతీనాం రాజ్ఞాం, ప్రణయాగ్రదూత్యః - ప్రణయః ప్రార్థనా ప్రేమ వా * 'ప్రణయాస్త్వమీ విస్రమ్భ యాచ్ఞా ప్రేమాణ' ఇత్యమరః - ప్రణయేషు - అగ్రదూత్యః ప్రథమదూతికాః - ప్రణయప్రకాశకత్వ సామ్యాద్దూతీత్వవ్యపదేశః, వివిధాః నానావిధాః శృఙ్గారచేష్టాః శృఙ్గారవికారాః, పాదపానాం, ప్రవాళశోభాః పల్లవసంపద ఇవ, బభూవుః ఉత్పన్నాః. అత్ర శృఙ్గారలక్షణం రసార్ణవసుధాకరే -

'విభావై రనుభావైశ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః
నీతా సదస్య రస్యత్వం రతిః శృఙ్గార ఉచ్యతే.'

రతి రిచ్ఛావిశేషః - తదుక్తం తత్రైవ -

'యూనో రన్యోన్యవిషయస్థాయి నీచ్ఛా రతిః స్మృతా' ఇతి.

చేష్టాశబ్దేన తదనుభావవిశేషా ఉచ్యన్తే, తేఽపి తత్రైవోక్తాః -

'భావం మనోగతం సాక్షాత్ స్వహేతుం వ్యఞ్జయన్తి యే
తేఽనుభావా ఇతి ఖ్యాతాః భ్రూవిక్షేప స్మితాదయః
తే చతుర్ధా చిత్త గాత్ర వాగ్బుద్ధ్యారమ్భ సంభవాః.' ఇతి,

తత్ర గాత్రారమ్భసంభవాన్ చేష్టాశబ్దోక్తాన్ అనుభావాన్ కశ్చిదిత్యాదిభిః సప్తభిః శ్లోకై ర్వక్ష్యతి ; శృఙ్గారాభాస శ్చాయ - మేక త్రైవ ప్రతిపాదనాత్ ; తదుక్తమ్-

'ఏక త్రైవానురాగ శ్చే త్తిర్యఙ్మ్లేచ్ఛగతోఽపి వా
యోషితో బహుసక్తి శ్చే ద్రసాభాస స్త్రిధా మతః.' ఇతి.

కశ్చి త్కరాభ్యా ముపగూఢనాళ మాలోలపత్త్రాభిహతద్విరేఫం
రజోభి రన్తఃపరివేషబన్ధి లీలారవిన్దం భ్రమయాఞ్చకార. 13

టీక.—కశ్చిత్ = ఒకానొక రాజు, కరాభ్యాం = చేతులతో, ఉపగూఢనాళమ్ - ఉపగూఢ = పట్టుకోఁబడిన - నాళమ్ = తూఁడుకలదియు, ఆలో...ఫమ్ - ఆలోల = చంచలములైన - పత్త్ర = రేకులచేత - అభిహత = కొట్టఁబడిన - ద్విరేఫం= తేంట్లుగలదియు, రజోభిః = పుప్పొడులచేత, అన్తః...న్ధి - అన్తః = లోపల - పరివేష = గుడిని - బన్ధి = కట్టుచున్నదియు, (ఐన), లీలారవిన్దం - లీలా = విలాసార్థ-మైన - అరవిన్దం, తామరను, భ్రమయాఞ్చకార = త్రిప్పెను.

తా.—ఒకరాజు తామరపూవును రెండు చేతులతోను తూఁడుపట్టుకొని గిఱ్ఱునఁ ద్రిప్పెను. ఆత్రిప్పటలో చలించుచున్న రేకులు తేంట్లను కొట్టుచుండినవి, లోపల పుప్పొడి చక్రము గట్టుచుండినది —నన్ను పెండ్లియాడి చేతిలోని యీవిలాసకమలము నుంబోలె నన్ను నీవు త్రిప్పవలయు నని యతని యభిప్రాయము. —ఈతఁడు హస్తఘూర్ణకుఁడు అవలక్షణకుఁ డని యిందుమతి భావము.

వ్యా.—శృఙ్గారచేష్టా వివిధా బభూవు రిత్యుక్తం - తా ఏవ దర్శయతి కశ్చిదిత్యాదినా.—కశ్చి ద్రాజా, కరాభ్యాం పాణిభ్యామ్, ఉపగూఢనాళం గృహీతనాళమ్, ఆలోలై శ్చఞ్చలైః పత్త్రైః - అభిహతా స్తాడితాః - ద్విరేఫాః భ్రమరాః - యేన త త్తథోక్తం, రజోభిః పరాగైః, అన్తః - పరివేషం మణ్డలం - బధ్నా తీ త్యన్తః పరివేషబన్ధి, లీలారవిన్దం వినోదార్థకం శృఙ్గారార్థం గృహీత మరవిన్దం, భ్రమయాఞ్చకార; కరస్థలీలారవిన్దవత్ త్వయాఽహం భ్రమయితవ్య ఇతి నృపాభిప్రాయః, హస్తఘూర్ణకోఽయ మపలక్షణక ఇ తీన్దుమత్యభిప్రాయః,

---

విస్రస్త మంసా దపరో విలాసీ రత్నానువిద్ధాఙ్గదకోటిలగ్నమ్ [14
ప్రాలమ్బ ముత్కృష్య యథాప్రదేశం నినాయ సాచీకృతచారువక్త్రః.

టీక.—విలాసీ = విలసనశీలుఁడైన, అపరః = మఱియొక రాజు, అంసాత్ = బుజమునుండి, విస్రస్తం = జాఱినదై, రత్నా...గ్నం - రత్న = మణులతో - అను

విద్ధ = చెక్కఁబడిన - అఙ్గద = భుజకీర్తియొక్క - కోటి = కొనయందు - లగ్నం = తగిలినట్టి, ప్రాలమ్బం = తిన్నగ వ్రేలెడిహారమును, ఉత్కృష్య = ఎత్తి, సాచీ... క్త్రః సన్ - సాచీకృత = అడ్డముగాఁ జేయఁబడిన - చారు = అందమైన, వక్త్రః సన్ = ముఖము గలవాఁడై, యథాప్రదేశం = దానిస్థానమును, నినాయ = పొందించెను.

తా.—హారాయలుకాఁడు మఱియొక రాజు బుజమునుండి జాఱి రత్నాలభుజకీర్తికొనకు తగులుకొన్న ఋజాలంబిహారమును ఎత్తి నెమ్మొగము అడ్డుగా త్రిప్పి మగల దాని యెప్పటిచోటం జేర్చెను.— నిన్ను నేను ఈవిధముగా కౌఁగిలించికొనెదను అని రాజు నభిప్రాయము.—ఇతని దేహమున - ఒరులనుండి డాఁగురించుకోవలసిన దేమో కలదని యిందుమతి భావము.

వ్యా.—విస్రస్త మితి.—విలసనశీలో విలాసీ * 'వౌ కష లస కత్థ స్రమ్భ' ఇతి ఘినుణ్ప్రత్యయః, అపరో రాజా, అంసా ద్భుజశిరసః * 'స్కన్ధో భుజశిరోఽంసోఽస్త్రీ' త్యమరః, విస్రస్తం రత్నానువిద్ధం రత్నఖచితం - య దఙ్గదం కేయూరం - తస్య కోటిలగ్నమ్ అగ్రలగ్నమ్ * 'అత్యుత్కర్షాశ్రయః కోట్య ఇ' త్యమరః, ప్రాలమ్బమ్ ఋజులమ్బినీం స్రజం * 'ప్రాలమ్బ మృజులమ్బి స్యా త్కణ్ఠా ద్వైకక్షికం వత ది'త్యమరః, ప్రావార మితి పాఠే తూత్తరీయం వస్త్రమ్, ఉత్కృష్య ఉద్ధృత్య, సాచీకృతం తిర్యక్కృతం - చారువక్త్రం యస్య స తథోక్తః సన్, యథాప్రదేశం స్వస్థానం నినాయ; ప్రావారోత్క్షేపణ చ్ఛలేన అహం త్వా మేవం పరిరప్స్య ఇతి నృపాభిప్రాయః, గోపనీయం కిఞ్చిదఙ్గేఽస్తి తతోఽయం ప్రావృణుత ఇతీన్దుమ త్యభిప్రాయః.

ఆకుఞ్చితాగ్రాఙ్గులినా తతోఽన్యః కిఞ్చిత్సమావర్జితనేత్రశోభః
తిర్యగ్విసంసర్పినఖప్రభేణ పాదేన హైమం విలిలేఖ పీఠమ్. 15

టీక.—తతః అన్యః = అతనికంటె మఱియొక రాజు, కించి...భః సన్ - కించిత్ = ఇంచుక - సమావర్జిత = వంపఁబడిన - నేత్రశోభః సన్ = నేత్రకాంతి గలవాఁడై, ఆకుఞ్చి...నా - ఆకుఞ్చిత = వంగిన - అగ్రాఙ్గులినా = కొనవ్రేళ్లుకలదియు, తిర్యగ్...భేణ - తిర్యక్ = అడ్డముగ - విసంసర్పి = వ్యాపించుచున్న - నఖ = గోళ్లయొక్క - ప్రభేణ = కాంతిగలదియు, (అయిన), పాదేన = పాదముచేత, హైమం - = బంగారపు, పీఠం = పాదపీఠమును, విలిలేఖ = గీఱెను.

తా.—మఱియొక రాజు నేత్రకాంతిని ఇంచుక దిగువకు వంచి కాలికొనవ్రేళ్లను వంచినవాఁడై వానిగోళ్లకాంతి అడ్డముగా ప్రసరించుచుండఁగా కాలితో బంగారుపాదపీఠమును గీఱెను.—నాకడకు రమ్మని రాజు నభిప్రాయము.—నేల గీఱువాఁడు అవలక్షణుఁ డని యిందుమతి మతి. నేలగీఱుట లక్ష్మీవినాశహేతువు.

వ్యా.—ఆకుఞ్చితేతి.—తతః పూర్వోక్తా, దన్యః కశ్చి ద్రాజా, కించిత్సమావర్జిత నేత్రశోభః ఈషదవాక్పాతిత నేత్రకాన్తిః, ఆకుఞ్చితాః ఆభుగ్నాః - అగ్రాఙ్గుళయో యస్య తేన, తిర్యగ్విసంసర్పిణీ నఖప్రభా యస్య తేన, పాదేన, హైమం హిరణ్మయం, పీఠం పాదపీఠం, విలిలేఖ లిఖితవాన్; పాదాఙ్గుళీనా మాకుఞ్చనేన త్వం మత్సమీపమాగచ్ఛేతి నృపాభిప్రాయః.—భూమివిలేఖకోఽయ మపలక్షణ ఇతీన్దుమత్యభిప్రాయః, భూమివిలేఖనం తు లక్ష్మీవినాశహేతుః.

నివేశ్య వామం భుజ మాసనార్ధే తత్సన్నివేశా దధికోన్నతాంసః
కశ్చి ద్వివృత్తత్రికభిన్నహారః సుహృత్సమాభాషణతత్పరోఽభూత్.

టీక.—కశ్చిత్ = ఒకానొకరాజు, వామం = ఎడమ, భుజం = బాహువును, ఆసనార్ధే - ఆసన = గద్దెయొక్క - అర్ధే = ఒకభాగమందు, నివేశ్య = ఉంచి, తత్సన్నివేశాత్ - తత్ = ఆయెడమభుజముయొక్క - సన్నివేశాత్ = ఉంచుటవలన, అధి...సః సన్ = అధిక = మిక్కిలి - ఉన్నత = ఎగుడయిన - అంసః సన్ = ఎడమభుజముగలవాఁడై, వివృ...రః - వివృత్త = తిరిగిన - త్రిక = వెన్నెముకయొక్క క్రిందిప్రదేశమునందు - భిన్న = జీరాడుచున్న - హారః = ముత్తెముల పేరుగలవాఁడై, సుహృ...రః - సుహృత్ = మిత్త్రునితోడ - సమాభాషణ = మాటలాడుటయందు - తత్పరః = ఆసక్తుఁడు, అభూత్ = ఆయెను.

తా.—ఒకరాజు గద్దియయందు ఒకప్రక్కను ఎడమ భుజమును ఊనుకొని అందువలన ఆబుజము ఎగుడై యుండఁగా, తిరిగియున్న వెన్నెముకయొక్క క్రిందిప్రదేశమున హారము జీరాడుచుండ, ఎడమప్రక్కనున్న మిత్త్రునితో ముచ్చటలాడుచుండెను — నిన్ను ఎడమభాగమం దుంచుకొని నీతో ఇట్లు ముచ్చటించెదను, అని రాజునభిప్రాయము.— నన్నుఁ గని పెడమొగ మయినాఁ డీతఁడు, కార్యకారి కాఁడు, అని యిందుమతిభావము.

వ్యా.—నివేశ్యేతి.—కశ్చి ద్రాజా వామం భుజమ్ ఆసనార్ధే సింహాసనైకదేశే, నివేశ్య సంస్థాప్య, తత్సన్నివేశాత్ - తస్య వామభుజస్య సన్నివేశాత్ నిక్షేపణాత్, అధికోన్నతో వామాంస ఏవ యస్య స తథోక్తః సన్, వివృత్తే పరావృత్తే - త్రికే త్రికప్రదేశే - భిన్నహారః లుణ్ఠితహారః సన్ * 'పృష్ఠవంశాధరే త్రిక' మిత్యమరః, సుహృత్సమాభాషణతత్పరః అభూత్ వామపార్శ్వవర్తినా నైవ మిత్త్రేణ సంభాషితుం ప్రవృత్త ఇత్యర్థః - అత ఏవ వివృత్తత్రికత్వం ఘటతే;—త్వయా వామాఙ్కే నివేశితయా సహ ఏవం వార్తాం కరిష్య ఇతి నృపాభిప్రాయః; మాం దృష్ట్వా పరాఙ్ముఖోఽయం న కార్యకర్తా ఇతీన్దుమత్యాశయః.

విలాసినీవిభ్రమదన్తపత్త్ర మాపాణ్డురం కేతకబర్హ మన్యః [17
ప్రియానితమ్బోచితసన్నివేశై ర్విపాటయామాస యువా నఖాగ్రైః.

టీక.—అన్యః=మఱియొక, యువా = యౌవనవంతుఁడు, విలా... త్త్రం - విలాసినీ = విలసనశీలురాలికి - విభ్రమ = విలాసపు - దన్తపత్త్రమ్=చెవికమ్మయైన, ఆపాణ్డురం = అంతటను తెల్లని, కేతకబర్హం = మొగలిరేకును, ప్రియా...శైః - ప్రియా= కాంతయొక్క - నితమ్బ = పిఱుందునందు - ఉచిత = అలవాటుపడిన - సన్నివేశైః= ఉంచుటలుగలిగిన, నఖాగ్రైః - నఖ = గోళ్లయొక్క - అగ్రైః=కొనలతో, విపాటయామాస = చీల్చెను.

తా.—మఱియొక రాజు విలసనశీలురాలు వీనులందు కమ్మగా ధరించునట్టిదైన మొగలిరేకును అంతటను తెల్లగా నున్నట్టిదానిని, కాంతయొక్క పిఱుందుపై అలవాటుపడిన కొనగోళ్లతో చీలెను.—ఈవిధముగా నీపిఱుందున నేను నఖక్షతము లొనర్చెదను అని యాతని యభిప్రాయము.—ఈతఁడు తృణచ్ఛేదకుఁడు అపలక్షణుఁ డని ఇందుమతి భావము.

వ్యా.—విలాసి నీతి.—అన్యః అపరః, యువా, విలాసిన్యాః ప్రియాయాః విభ్రమార్థం దన్తపత్త్రభూతమ్ ఆపాణ్డురం కేతకబర్హం కేతకదలం * 'దళేఽపిబర్హమి'త్యమరః, ప్రియానితమ్బే - ఉచితసన్నివేశైః అభ్యస్తనిక్షేపణైః, నఖాగ్రైః, విపాటయామాస విదారయామాస; అహం తవ నితమ్బే ఏవం నఖవ్రణాదీన్ దాస్యామీతి నృపాభిప్రాయః తృణచ్ఛేదకవత్ పత్త్రపాటకోఽయ మపలక్షణ ఇ తీన్దుమత్యా వాగ్గీకృతమ్.

కుశేశయాతామ్రతలేన కశ్చిత్ కరేణ రేఖాధ్వజలాఞ్ఛనేన
రత్నాఙ్గుళీయప్రభయాఽనువిద్ధా నుదీరయామాస సలీల మక్షాన్ .18

టీక.—కశ్చిత్ = ఒకానొకరాజు, కుశే...న - కుశేశయ = నూఱురేకులతామరవలె - ఆ తామ్ర=నిండుగ నెఱ్ఱనైన - తలేన = అఱచేయికలదియు, రేఖా...న - రేఖా = గీఱలుగానున్న - ధ్వజ = టెక్కెములే - లాఞ్ఛనేన = చిహ్నములుగాఁ గలదియు, (అయిన), కరేణ = చేతితో, రత్నా...యా-రత్న =మణులయొక్క - అఙ్గుళీయ = ఉంగరములయొక్క - ప్రభయా = కాంతిచేత - అనువిద్ధాన్ =వ్యాప్తములైన, అక్షాన్ = పాచికలను, సలీలం యథా తథా=విలాసయుక్తముగా, ఉదీరయామాస = ఎత్తివైచెను.

తా.— మఱియొక రాజు నూఱురేకుల తామరవంటిదై ధ్వజరేఖగలదైన యఱచేతితో సవిలాసముగా రతనాలయుంగరాలకాంతి పొలసిన పాచికలను ఎత్తివైచెను.—

నీతో నే నిట్లు క్రీడించెద నని యాతనిభావము.— ఈతఁడు జూదగాఁడు కాన కాపురుషుఁ డని యామెతలంపు.

వ్యా.—కుశేశ యేతి.— కశ్చి ద్రాజా కుశేశయం శతపత్త్రమివ - ఆతామ్రం తలం యస్య తేన * 'శతపత్త్రం కుశేశయ మి' త్యమరః, రేఖారూపాః - ధ్వజాః - లాఞ్ఛనాని యస్య తేన, కరేణ, అఙ్గుళీషు భవాని అఙ్గుళీయాని ఊర్మికాః * 'అఙ్గుళీయక మూర్మికే' త్యమరః * 'జిహ్వామూలాఙ్గుళే శ్ఛః' ఇతి ఛప్రత్యయః, రత్నానామ్ అఙ్గుళీయాని తేషాం ప్రభయా, అనువిద్ధాన్ వ్యాప్తాన్, అక్షాన్ పాశకాన్ * 'అక్షాస్తు దేవనాః పాశకాశ్చ తే' ఇత్యమరః, సలీలం యథా తథా, ఉదీరయామాస ఉచ్చిక్షేప, 'అహం త్వయా సహ ఏవం రంస్య' ఇతి నృపాభిప్రాయః ; అక్షచాతుర్యేణ కాపురుష ఇతీన్దుమత్యభిప్రాయః * 'అక్షై ర్మా దీవ్య 'ఇతి శ్రుతినిషేధాత్.

కశ్చి ద్యథాభాగ మవస్థితేఽపి స్వసన్నివేశా ద్వ్యతిలఙ్ఘినీవ
రత్నాంశుగర్భాఙ్గుళిరన్ధ్ర మేకం వ్యాపారయామాస కరం కిరీటే. 19

టీక.— కశ్చిత్ = ఒకానొకరాజు, యథాభాగం = సరియైనచోట, అవస్థితే అపి = ఉన్నదయినను, స్వసన్నివేశాత్ = తనతావునుండి, వ్యతిలఙ్ఘిని ఇవ = తొలఁగిన దానింబోలె, కిరీటే = కిరీటమునందు, రత్నా...న్ధ్రమ్ - రత్న = (కిరీట) రత్నముల యొక్క-అంశు=కాంతులే - గర్భ = లోపలఁగలిగిన-అఙ్గుళి = వ్రేళ్లయొక్క-రన్ధ్రం = సందులుగల, ఏకం కరం = ఒకచేతిని, వ్యాపారయామాస = ప్రవర్తింపఁజేసెను.

తా.—మఱియొకరాజు తనకిరీటము దానిచోటనే సరిగానే యున్నను అటనుండి జాఱినట్లుగా దానిని ఒకచేత సవరుకొనెను. దాని రతనాలకాంతిచే ఆచేతివ్రేళ్లసందులు నిండిపోయినవి.—కిరీటమువలె నీవు నాశిరమున కూర్చున్నను నేను బరువుగా తలంపను - అని రాజభావము —నెత్తిని చేయి పెట్టుకొన్నవాఁ డితఁడు అవలక్షణుఁడు—అని యిందుమతిభావము.

వ్యా.— కశ్చిదితి. —కశ్చిద్రాజా యథాభాగం యథాస్థానమ్, అవస్థితేఽపి, స్వసన్నివేశాత్ వ్యతిలఙ్ఘిని ఇవ స్వస్థానాచ్చలిత ఇవ, కిరీటే, రత్నానాం కిరీటగతానామ్ అంశవః గర్భే యేషాం తాని అఙ్గుళీరన్ధ్రాణి యస్య తమ్, ఏకం కరం వ్యాపారయామాస; కిరీటవత్త్వమ శిరసి స్థితామపి త్వాం భారం న మన్య ఇతి నృపాభిప్రాయః. శిరసి న్యస్తహస్తః అయ మపలక్షణ ఇతీన్దుమత్యభిప్రాయః.

తతో నృపాణాం శ్రుతవృత్తవంశా పుంవత్ ప్రగల్భా ప్రతిహారరక్షీ
ప్రాక్సన్నికర్షం మగధేశ్వరస్య నీత్వా కుమారీ మవదత్ సునన్దా. 20

టీక.—తతః = తర్వాత, నృపాణాం = రాజులయొక్క, శ్రుతవృత్తవంశా - శ్రుత = వినఁబడిన - వృత్త = చరిత్రములును - వంశ = కులములునుగలదియు, ప్రగల్భా = వాగ్మినియు, (అయిన), సునన్దా = సునందయనెడి, ప్రతిహారరక్షీ = ద్వారపాలకురాలు, ప్రాక్ = మొదట, కుమారీం = ఇందుమతిని, మగధేశ్వరస్య = మగధరాజుయొక్క, సన్నికర్షం = సమీపమునకు, నీత్వా = కొనిపోయి, పుంవత్ = పురుషునివలె - అనఁగా - దిట్టతనముగా, అవదత్ = వాక్రుచ్చెను.

తా.—అంతట రాజుల చరిత్రములను వంశావళులను ఎఱింగినట్టిది వాగ్మిని సునందయను ద్వారపాలకురాలు మొదట ఇందుమతిని మగధరాజుకడకుం దెచ్చి మగవానివలె దిట్టతనము మెఱయ నిట్లు వక్కాణించెను.

వ్యా.—తత ఇతి.—తతః అనన్తరం, నృపాణాం శ్రుతవృత్తవంశా శ్రుత నృపచరిత్రవంశేత్యర్థః * సాపేక్షత్వేఽపి గమకత్వాత్సమాసః, ప్రగల్భా వాగ్మినీ, సునన్దాఖ్యా, ప్రతిహారం ద్వారం - రక్షతీతి ప్రతిహారరక్షీ ద్వారపాలికా * కర్మణ్యణ్ప్రత్యయః * టిడ్ఢాణఞిత్యాదినా ఙీప్, ప్రాక్ ప్రథమం, కుమారీమ్ ఇన్దుమతీం, మగధేశ్వరస్య, సన్నికర్షం సమీపం, నీత్వా, పుంవత్పుంసా తుల్యం, * 'తేన తుల్యం క్రియా చేద్వతి రి'తి వతిప్రత్యయః, అవదత్ అవాదీత్.

అసౌ శరణ్యః శరణోన్ముఖానా మగాధసత్త్వో మగధప్రతిష్ఠః
రాజా ప్రజారఞ్జనలబ్ధవర్ణః పరన్తపో నామ యథార్థనామా. 21

టీక.—శరణోన్ముఖానాం = శరణార్థులకు, శరణ్యః = రక్షణసమర్థుఁడును, అగాధసత్త్వః - అగాధ = గంభీరమైన - సత్త్వః = స్వభావముకలవాఁడును, మగధప్రతిష్ఠః - మగధ = మగధదేశమునందు - ప్రతిష్ఠః = స్థితికలవాఁడును, ప్రజా...ర్ణః— ప్రజా = జనులయొక్క - రఞ్జన = సంతోషపెట్టుటయందు - లబ్ధవర్ణః = విచక్షణుఁడును, (అయిన), అసౌ రాజా = ఈ రాజు, పరన్తపో నామ = పరంతపుఁడు అని యథార్థనామా - యథార్థ = అన్వర్థమైన - నామా = పేరుకలవాఁడు.

తా.— ఈరాజు శరణార్థులను రక్షింపసమర్థుఁడు, మగధదేశము నేలువాఁడు జనులను రంజించుటచేత కీర్తిఁ జెందినవాఁడు, శత్రువులను తపింప జేయుటచేత పరంతపుఁడనుసార్థకనామము కలవాఁడు.

వ్యా.— అసావితి.— అసౌ రాజా - అసావితి పురోవర్తినో నిర్దేశః - ఏవముత్తరత్రాపి ద్రష్టవ్యం, శరణోన్ముఖానాం శరణార్థినాం శరణ్యః * శరణే రక్షణే సాధుః సమర్థః * 'తత్ర సాధు రి'తి యత్ప్రత్యయః - 'శరణం భవితుమర్హః శరణ్య' ఇతి నాథనిరుక్తిర్నిర్మూలైవ, అగాధసత్త్వః గమ్భీరస్వభావః

* 'స్తత్వం గుణే పిశాచాదౌ బలే ద్రవ్యస్వభావయో' రితి విశ్వః, మగధాః జనపదాః- తేషు- ప్రతిష్ఠా ఆస్పదం- యస్య సః మగధప్రతిష్ఠః * 'ప్రతిష్ఠా కృత్య మాస్పద' మి త్యమరః, ప్రజారఞ్జనే- లబ్ధవర్ణః విచక్షణః- యద్వా- ప్రజారఞ్జనేన- లబ్ధవర్ణః లబ్ధోత్కర్షః, పరాన్ శత్రూన్ - తాపయ తీతి పరన్తపః పరన్తపాఖ్యః * 'ద్విషత్పరయో స్తాపే' రితి ఖచ్ప్రత్యయః * 'ఖచి హ్రస్వ' ఇతి హ్రస్వః * 'అరుర్ద్విష ది' త్యాదినా ముమాగమః, నామేతి ప్రసిద్ధౌ - యథార్థం నామ యస్య సః యథార్థనామా - శత్రుసంతాపనా దితి భావః.

కామం నృపాః సన్తు సహస్రశోఽన్యే
రాజన్వతీ మాహు రనేన భూమిం,
నక్షత్రతారాగ్రహసంకులాఽపి
జ్యోతిష్మతీ చన్ద్రమసైవ రాత్రిః. 22

టీక.—అన్యే = కడను, నృపాః = రాజులు, కామం = మిక్కిలి, సహస్రశః = వేలకొలఁది, సన్తు = ఉందురు గాక, భూమిం = భువిని, అనేన = ఈపరంతపునిచేత, రాజన్వతీం = మంచిరాజుకలదానినిగా, ఆహుః = చెప్పుదురు, తథాహి = అదేసరి, నక్ష...పి - నక్షత్ర = అశ్విన్యాదినక్షత్రములచేతను - తారా = సాధారణనక్షత్రములచేతను - గ్రహ = అంగారకాదిగ్రహములచేతను - సంకులా అపి = క్రిక్కిఱిసినదైనను, రాత్రిః = రేయి, చన్ద్రమసైవ = చందమామచేతనే, జ్యోతిష్మతీ = వెలుతురు కలది.

తా.—నక్షత్రతారాగ్రహములు వేనవేలుగా ఎన్ని క్రిక్కిఱిసియున్నను చంద్రుఁడు మాత్రమే రాత్రికి వెలుతురు ఇచ్చువాఁ డయినట్లు, కడమరాజులు వేనవేలుగా ఉన్నను పరంతపుఁ డొకఁడే భూమికి మంచిరాజు.

వ్యా.—కామ మితి.—అన్యే నృపాః, కామం, సహస్రశః సన్తు, భూమిమ్, అనేన, రాజన్వతీం శోభనరాజవతీ - మాహుః - నైతాదృశః కశ్చి దస్తీ త్యర్థః *'సురాజ్ఞి దేశే రాజన్వాన్ స్యా త్తతోఽన్యత్ర రాజవా' నిత్యమరః, * 'రాజన్వాన్ సౌరాజ్య' ఇతి నిపాతనా త్సాధుః, తథాహి- నక్షత్రై రశ్విన్యాదిభిః - తారాభిః సాధారణై ర్జ్యోతిర్భిః - గ్రహై ర్భౌమాదిభిశ్చ - సంకులాఽపి, రాత్రిః చన్ద్రమసైవ, జ్యోతి రస్యా అ స్తీతి జ్యోతిష్మతీ - నాన్యేన జ్యోతిష్మ తీ త్యర్థః.

క్రియాప్రబన్ధా దయ మధ్వరాణా మజస్ర మాహూతసహస్రనేత్రః
శచ్యాశ్చిరం పాణ్డుకపోలలమ్బాన్ మన్దారశూన్యా నలకాం శ్చకార. 23

టీక.—అయమ్ = ఈతఁడు, అధ్వరాణాం = జన్నములయొక్క, క్రియాప్రబన్ధాత్ = అనుష్ఠాన నిత్యత్వమువలన, అజస్రం = సంతతముగా, ఆహూ...సః - ఆహూత = పిలువఁబడిన - సహస్రనేత్రః సః = ఇంద్రుఁడుకలవాఁడై, చిరం = బహుకాలము, శచ్యాః = శచీదేవియొక్క, అలకాన్ = ముంగురులను, పాణ్డు...మ్బాన్ - పాణ్డు = తెల్లనైన-కపోల = చెక్కిళ్లయందు - లమ్బాన్ = వ్రేలుచుండువానినిగాను, మన్దారశూన్యాన్ - మన్దార = కల్పవృక్షకుసుమములచేత - శూన్యాన్ = కొఱవడినవానినిగాను, చకార = చేసెను.

తా.—ఈమహారాజు ఎడతెంపు లేకుండ యజ్ఞములు గావించుచు అందులకై యింద్రుని నిరంతరమును పిలుచుచుండుటచేత శచీదేవికి ప్రోషితభర్తృక యగు పతివ్రత యొక్క ధర్మముచేత కేశసంస్కారము లేనందున చిరకాలము మందారపుష్పరహితము లయిన ముంగురులు పాలిన చెక్కిళ్లమీఁదఁ వ్రేలాడుచుండినవి.

వ్యా.—క్రియేతి.—అయం పరన్తపః, అధ్వరాణాం క్రతూనాం, క్రియాప్రబన్ధాత్ అనుష్ఠానసాంతత్యాత్ - అవిచ్ఛిన్నానుష్ఠానాదిత్యర్థః, అజస్రం నిత్యమ్, ఆహూతసహస్రనేత్రః సన్, చిరం, శచ్యాః, అలకాన్, పాణ్డుకపోలయోః - లమ్బాన్ స్రస్తాన్ * పచాద్యచ్, మన్దారైః కల్పద్రుమకుసుమైః - శూన్యాన్, చకార; ప్రోషితభర్తృకా హి కేశసంస్కారం న కుర్వన్తీతి భావః * 'ప్రోషితే మలినా కృశే' తి స్మరణాత్.

అనేన చేదిచ్ఛసి గృహ్యమాణం పాణిం వరేణ్యేన కురు ప్రవేశే
ప్రాసాదవాతాయనసంస్థితానాం నేత్రోత్సవం పుష్పపురాఙ్గనానామ్.

టీక.—వరేణ్యేన = వరింపఁదగినవాఁడయిన, అనేన = ఈపరంతపమహారాజుచేత, గృహ్యమాణం = పట్టఁబడుదానినిగా, పాణిం = చేతిని, ఇచ్ఛసి చేత్ = కోరుదువేని, ప్రవేశే = పురప్రవేశమునందు, ప్రాసా...నాం - ప్రాసాద = రాచనగరుల యొక్క - వాతాయన = కిటికీలయందు - సంస్థితానాం = ఉండెడు, పుష్ప...నాం - పుష్పపుర = పాటలీపుత్రనగరమునందలి - అఙ్గనానాం = చెలువలకు, నేత్రోత్సవం = కన్నులపండువును, కురు = చేయుము.

తా.—ఈరాజు వరింపఁదగినవాఁడు. ఇతనిం బెండ్లి యాడుదువేని నిన్ను పురప్రవేశమహోత్సవమందు పాటలీపురముయొక్క రాచమేడల కిటికీలనుండి సుందరీమణులు కన్నులపండువుగా దర్శింతురు.

వ్యా.—అనేనేతి.—వరేణ్యేన వరణీయేన - వృణోతే రౌణాదికః * 'వృఞ ఏణ్య' ఇతి ఏణ్యప్రత్యయః, అనేన రాజ్ఞా, గృహ్యమాణం పాణిమ్ ఇచ్ఛసి చేత్ పాణిగ్రహణమిచ్ఛసి చేదిత్యర్థః, ప్రవేశే పురప్రవేశకాలే, ప్రాసాదవాతాయనసంస్థితానాం

రాజభవనగవాక్షస్థితానాం, పుష్పపురాఙ్గనానాం పాటలీపురాఙ్గనానాం, నేత్రోత్సవం కురు - సర్వోత్తమానాం తాసామపి దర్శనీయా భవిష్యసీతి భావః.

ఏవం తయోక్తే తమవేక్ష్య కించి
ద్విస్రంసి దూర్వాఙ్కమధూకమాలా
ఋజుప్రణామక్రియయైవ తన్వీ
ప్రత్యాదిదేశైన మభాషమాణా.

టీక.—ఏవం = ఈప్రకారము, తయా = ఆసునందచేత, ఉక్తే సతి = చెప్పఁబడఁగా, తం = ఆపరంతపుని, అవేక్ష్య = చూచి, కించి...లా - కించిత్ విస్రంసి = కొంచెము జాఱుచున్న - దూర్వా = గఱికలే - అఙ్క = గుర్తులుగాఁగల - మధూక = ఇప్పపువ్వులయొక్క - మాలా = సరముగలదయిన, తన్వీ = ఇందుమతీదేవి, ఏనమ్ = ఈపరంతపుని, అభాషమాణా = పలుకక, ఋజు...వ - ఋజు = మాటలులేని - ప్రణామ = నమస్కారముయొక్క - క్రియయైవ = చేఁతచేత నే, ప్రత్యాదిదేశ = పరిహరించెను.

తా.—సునంద చెప్పఁగా ఇందుమతి ఆపరంతపమహారాజును చూచి తనచేతినుండి గఱిక గుర్తుగల యిప్పపూదండ కొంచెము జాఱుచుండఁగా ఏమియు పలుకక మాటలేని కట్టి నమస్కారము చేసి ఆయనను పరిహరించెను.

వ్యా.— ఏవ మితి.— ఏవం, తయా సునన్దయా, ఉక్తే సతి, తం పరన్తపమ్, అవేక్ష్య, కించిద్విస్రంసినీ - దూర్వాచిహ్నా - మధూకమాలా గుడపుష్పమాలా - యస్యాః సా * 'మధూకే తు గుడపుష్ప మధుద్రుమా' విత్యమరః - వరణే శిథిలప్రయత్నేతి భావః, తన్వీ ఇన్దుమతీ, ఏనం నృపమ్, అభాషమాణా, ఋజ్వ్యా భాషణశూన్యయా, ప్రణామక్రియయైవ, ప్రత్యాదిదేశ పరిజహార.

తాం సైవ వేత్రగ్రహణే నియుక్తా
రాజాన్తరం రాజసుతాం నినాయ
సమీరణో త్థేవ తరఙ్గరేఖా
పద్మాన్తరం మానసరాజహంసీమ్ 26

టీక.— వేత్రగ్రహణే - వేత్ర = బెత్తముయొక్క - గ్రహణే - పట్టుకొనుటయందు, నియుక్తా = నియమింపఁబడిన - అనఁగా - ద్వారమును గాచునదయిన, సైవ = ఆసునందయే, తాం = ఆ, రాజసుతాం = ఇందుమతీదేవిని, రాజాన్తరం = మఱియొక

రాజాను, సమీరణోత్థా - సమీరణ=గాలికి - ఉత్థా=లేచిన, తరఙ్గ రేఖా - తరఙ్గ = అలలయొక్క - రేఖా = వరుస, మాన...సీం - మానస = మానససరస్సునందలి - రాజ హంసీం = రాయంచ కోమలిని, పద్మాన్తర మివ = మఱియొక కమలమునుంబోలె, నినాయ = చేర్చెను.

తా.—అంత నా దౌవారికి సునంద ఇందుమతీదేవియొక్క చిత్త మెఱిఁగి ఆమెను గాలికి తెరలిన యలలవరుస మానససరోవరమునందలి రాజహంసిని మఱియొక తామరం జేరునట్లు, మఱియొక రాజు కడకుం జేర్చెను.

వ్యా.— తా మితి.— సైవ నాన్యా - చిత్తజ్ఞత్వా దితి భావః, వేత్రగ్రహణే నియుక్తా, దౌవారికీ సునన్దా, తాం రాజసుతాం, రాజాన్తరమ్ అన్యరాజానం, నినాయ * నయతి ర్ద్వికర్మకః; కథ మివ - సమీరణోత్థా వాతోత్పన్నా, తరఙ్గరేఖా ఊర్మి పఙ్క్తిః, మానసే సరసి - యా రాజహంసీ తాం, పద్మాన్తర మిత.

———

జగాద చైనా మయ మఙ్గనాథః
సురాఙ్గనాప్రార్థితయౌవనశ్రీః
వినీతనాగః కిల సూత్రకారై
రైన్ద్రం పదం భూమిగతోఽపి భుఙ్క్తే. 27

టీక.— ఏనాం=ఈయిందుమతితో, జగాద చ = పలికెనుగూడ.—అయమ్= ఇతఁడు, అఙ్గరాజః = అంగదేశరాజు, సురా...శ్రీః - సురాఙ్గనా = అచ్చరలచేత - ప్రార్థిత = కోరఁబడిన - యౌవనశ్రీః = జవ్వనంపుసొంపుగలవాఁడు, సూత్రకారైః= గజశాస్త్రకారు లైనపాలకాదులచేత, వినీ...ల - వినీత=నేర్పఁబడిన - నాగః కిల= ఏనుఁగులుకలవాఁడు గనుకనే, భూమిగతోఽపి - భూమి = భూమిని - గతోఽపి = పొందినవాఁడైనను, ఐన్ద్రం = ఇంద్రునిదైన, పదం = ఐశ్వర్యమును, భుఙ్క్తే=అనుభ వించుచున్నాఁడు.

తా.— సునంద యిందుమతితో నిట్లు పలికెను.— ఈయన అంగదేశరాజు, పూర్వము ఈయన ఇంద్రునికిం దోడ్పడుటకై యింద్రలోకమున కేఁగినప్పుడు అచ్చరలు ఈతనిజవ్వనంపుసొంపుకై మరులు వహించిరి. గజశాస్త్రకారులయిన సురమహర్షులే ఇతని యేనుఁగులను పనుపఱిచినవారు. ఇట్లీయన భూలోకమందే యుండియు ఇంద్రైశ్వర్యము ననుభవించుచున్నాఁడు.

వ్యా.—జగా దేతి.—ఏనా మిన్దుమతీం, జగాద చ, కి మితి? అయమ్ అఙ్గనాథః అఙ్గదేశాధీశ్వరః, సురాఙ్గనాభిః, ప్రార్థితా కామితా - యౌవనశ్రీ ర్యస్య స తథోక్తః-

పురా కిల ఏవ మిన్ద్రసాహాయ్యార్థ మిన్ద్రపురగామిన మకామయ న్తాప్సరస ఇతి ప్రసిద్ధిః, కించ, సూత్రకారైః గజశాస్త్రకృద్భిః పాలకాదిభిః మహర్షిభిః, వినీతనాగః శిక్షితగజః, కిలే త్యైతిహ్యే, అత ఏవ భూమిగతోఽపి, ఐన్ద్రిం పద మిన్ద్రైశ్వర్యం, భుఙ్క్తే, భూలోకగత ఏవ స్వర్గసుఖ మనుభవ తీ త్యర్థః దిగ్గజాప్సరో దేవర్షి సేవ్యత్వ మైన్ద్ర పదశబ్దార్థః; పురా కిల కుతశ్చి చ్ఛాపకారణాత్ భువ మవతీర్ణం దిగ్గజవర్గ మాలోక్య స్వయ మశక్తః ఇన్ద్రాభ్యనుజ్ఞయా ఆనీతైః దేవర్షిభిః ప్రణీతేన శాస్త్రేణ గజాన్ వశీ కృత్య భువి సంప్రదాయం ప్రావర్తయ దితి కథా గీయతే.

అనేన పర్యాసయతాఽస్రబిన్దూన్
ముక్తాఫలస్థూలతమాన్ స్తనేషు
ప్రత్యర్పితాః శత్రువిలాసినీనా
మున్ముచ్య సూత్రేణ వినైవ హారాః. 28

టీక.— శత్రువిలాసినీనాం = శత్రుస్త్రీలయొక్క, స్తనేషు = పాలిండ్లయందు, ముక్తా...మాన్ - ముక్తాఫల = ముత్తెపుఁబూసలవలె - స్థూలతమాన్ = మిక్కిలి పెద్దవయిన, అస్రబిన్దూన్ = కన్నీటిబొట్టులను, పర్యాసయతా = ప్రవర్తింపఁజేయుచుండెడి, అనేన = ఈయంగరాజుచేత, ఉన్ముచ్య = ఎత్తి, సూత్రేణ వినా - సూత్రము దప్ప, హారా ఏవ = ముత్తెపుఁబేరులే, ప్రత్యర్పితాః. = ఉంపఁబడినవి.

తా.— ఈతఁడు శత్రురాజులను పరిమార్పఁగా వారిస్త్రీలు దుఃఖాతిశయముచే ఏడ్చినప్పుడు సురిసిన పెద్దపెద్దకన్నీటిబొట్టులు వారిపాలిండ్లపయిం బడుచు దారములు లేని హారములో యన నొప్పుచుండినవి.

వ్యా.— అనే నేతి.— శత్రువిలాసినీనాం రిపుస్త్రీణాం, స్తనేషు కుచేషు, ముక్తాఫలస్థూలతమాన్, అస్రబిన్దూ నశ్రుబిన్దూన్* 'అస్ర మశ్రుణి శోణిత' ఇతి విశ్వః- భర్తృవధా దితి భావః, అనేన అఙ్గనాథేన ఉన్ముచ్య ఉత్క్షిప్య, సూత్రేణ వినా హారా ఏవ ప్రత్యర్పితాః; అవిచ్ఛిన్నాశ్రుబిన్దుప్రవర్తనాత్ ఉత్సూత్రహారార్పణ మేవ కృత మిత్యుత్ప్రేక్షా గమ్యతే.

విసర్గభిన్నాస్పద మేకసంస్థ
మస్మిన్ ద్వయం శ్రీశ్చ సరస్వతీ చ ;
కాన్త్యా గిరా సూనృతయా చ యోగ్యా
త్వ మేవ కల్యాణి తయో స్తృతీయా.

టీక.—నిసర్గ— నిసర్గ = స్వభావమువలన - భిన్న = వేఱ్వేఱైన - ఆస్పదం = స్థానముగల, శ్రీశ్చ = లక్ష్మియు, సరస్వతీ చ = సరస్వతియు, ద్వయం = ఈయిరువురును, అస్మిన్ = ఈయంగరాజునందు, ఏకసంస్థం - ఏక = ఒకనియందే-సంస్థం = ఉనికికలవారు, హే కల్యాణి = ఓ మంగళాంగీ, కాన్త్యా = లావణ్యముచేతను, సూనృతయా = సత్యప్రియమయిన, గిరా చ = వాక్కుచేతను, యోగ్యా = తగినదానవైన, త్వమేవ = నీవే, తయోః = ఆయిరువురకు, తృతీయా = మూఁడవదానవు.

తా.—స్వాభావికముగా నొకరున్నచోట నొకరుండనివారయిన లక్ష్మీసరస్వతులు ఇరువురును ఈయనయందు ఉన్నారు. ఓమంగళాంగీ, లావణ్యముచేత లక్ష్మికిని సత్యప్రియవాక్కుచేత సరస్వతికిని తగిన సావాసకత్తెవు మూఁడవదానవు నీవే.—శ్రీమంతుఁడును విద్యావంతుఁడును అయిన యీయంగరాజు నీకు మిక్కిలి వరణీయుఁడు, ఇతనిని వరింపుము, అనుట.

వ్యా.—నిసర్గేతి.—నిసర్గతః స్వభావతః - భిన్నాస్పదం భిన్నాశ్రయం - సహావస్థానవిరోధీత్యర్థః, శ్రీశ్చ, సరస్వతీ చేతి, ద్వయమ్, అస్మిన్ అఙ్గనాథే, ఏకత్ర - సంస్థా స్థితి - ర్యస్య తదేకసంస్థమ్ ఉభయమిహ సంగతమిత్యర్థః, హే కల్యాణి * 'బహ్వాదిభ్యశ్చే' తి జీష్, కాన్త్యా, సూనృతయా సత్యప్రియయా, గిరా చ, యోగ్యా సంసర్గార్హా, త్వమేవ, తయోః శ్రీసరస్వత్యో స్తృతీయా, సమానగుణయో ర్యువయో ర్దాంపత్యం యుజ్యతేతి భావః; దక్షిణనాయకత్వం చాస్య ధ్వన్యతే - తదుక్తం * 'తుల్యోఽనేకత్ర దక్షిణ' ఇతి.

అథాఙ్గరాజా దవతార్య చక్షు
ర్యాహీతి జన్యా మవద త్కుమారీ
నాసౌ న కామ్యో న చ వేద సమ్య
గ్ద్రష్టుం న సా భిన్నరుచి ర్హి లోకః. 30

టీక.—అథ = తర్వాత, కుమారీ = ఇందుమతీదేవి, అఙ్గరాజాత్ = అంగరాజునుండి, చక్షుః = చూపును, అవతార్య = దింపి, జన్యాం = మాతృసఖియైనసుసందను, యాహి = పొమ్ము, ఇతి = అని, అవదత్ = పలికెను, అసౌ = ఈయంగరాజు, కామ్యః = కోరఁదగినవాఁడు, నేతి న = కాఁడు అనుట కాదు, సా = ఆయిందుమతి, సమ్యక్ = చక్కఁగ, ద్రష్టుం = విమర్శించుటకు, న వేద ఇతి న = ఎఱుఁగదు అనుట కాదు, కిం తు = మ రేమనిన, లోకః = జనము, భిన్నరుచిః హి - భిన్న = వేఱైన రుచిః హి = కోరికగలది గద.

తా.—అంతట ఇందుమతి అంగరాజుమీఁది చూపును తివిచి సునందను అవలికి తరలుమని హెచ్చరించెను. ఇతఁడు కామింపఁదగినవాఁడు కాకపోలేదు, ఆమెయు గుణ విశేషమును చక్కఁగా నెఱింగినది కాకపోలేదు. మఱి యట్లయిన ఏల యాతని వదలిన దనఁగా, లోకుల కోరికలు భిన్నములుగదా.

వ్యా.—అథేతి.—అథ కుమారీ, అఙ్గరాజాత్, చక్షుః, అవతార్య అపనీయే త్యర్థః, జన్యాం మాతృసఖీం సునన్దాం, యాహి గచ్ఛ, ఇత్యవదత్, 'యామేతి జన్యా నవ దది' తి పాఠే జనీం వధూం వహన్తీతి జన్యా వధూబన్ధవః - తాన్ యామ గచ్ఛతేత్య వదత్ * 'జన్యా మాతృసఖీముదోః'-'జన్యో వరవధూజ్ఞాతి ప్రియ తుల్య హితేషు చే'తి పక్షద్వయేఽపి విశ్వః - అథవా జన్యా వధూభృత్యా * 'భృత్యాశ్చాపి నవోఢాయా' ఇతి కేశవః * 'సంజ్ఞాయాం జన్యా' ఇతి యత్ప్రత్యయాన్తో నిపాతః- యదత్రాహ వృత్తి కారః 'జనీం వధూం వహన్తీతి జన్యాః జామాతు ర్వయస్యా' ఇతి - యచ్చా మరః * 'జన్యాః స్నిగ్ధా వరస్య యే' ఇతి తత్సర్వ ముపలక్షణార్థ మిత్యవిరోధః; న చాయ మఙ్గరాజే నిషేధః దృశ్యదోషాన్నాపి ద్రష్టృదోషా దిత్యాహ - నేత్యాది నా - అసౌ అఙ్గరాజః, కామ్యః కమనీయః, నేతి న కిం తు కామ్య ఏవే త్యర్థః, సా కుమారీ చ, సమ్యక్, ద్రష్టుం వివేక్తుం, న వేదేతి న కిం తు వేత్త్యేవే త్యర్థః, కింతు, లోకః జనః, భిన్నరుచి హి - రుచిర మపి కించిత్ కస్మైచిన్న రోచతే - కిం కుర్మః - న హీచ్ఛా నియన్తుం శక్యత ఇతి భావః.

తతః పరం దుష్ప్రసహం ద్విషద్భి ర్నృపం నియుక్తా ప్రతిహారభూమౌ
నిదర్శయామాస విశేషదృశ్య మిన్దుం నవోత్థాన మివేన్దుమత్యై. 31

టీక.—తతః = తర్వాత, ప్రతిహారభూమౌ = ద్వారప్రదేశమునందు, నియుక్తా = నియోగింపఁబడినసునంద, ద్విషద్భిః = శత్రువులచేత, దుష్ప్రసహం = సహింపశక్యము గానివాఁడును, విశేషదృశ్యం - విశేష = అతిశయముగా - దృశ్యం = చూడఁదగిన వాఁడును, (అయిన), పరం నృపం = మఱియొక రాజును, నవోత్థానం - నవ = క్రొత్త దైన - ఉత్థానమ్ = ఉదయముకలిగిన, ఇన్దుమివ = చంద్రునింబోలె, ఇన్దుమత్యై = ఇందు మతికి, నిదర్శయామాస = చూపెను.

తా.—తర్వాత ఆ ద్వారపాలకురాలు సునంద శత్రువులకు ఓర్వ శక్యముగాని వాఁడును మిక్కిలి దర్శనీయుఁడును అయిన మఱియొక రాజును అపుడుదయించిన చంద్రునింబోలె ఇందుమతికి చూపెను.

వ్యా.—తత ఇతి.—తతః అనన్తరం, ప్రతిహారభూమౌ ద్వారదేశే - నియుక్తా దౌవారికీ * 'స్త్రీ ద్వా ర్ద్వారం ప్రతీహార' ఇత్యమరః, ద్విషద్భిః, శత్రుభిః దుష్ప్ర సహం దుస్సహం శూర మిత్యర్థః, విశేషేణ దృశ్యం దర్శనీయం రూపవన్త మిత్య

ర్థః, పరమ్ అన్యం, నృపం రాజానం, నవోత్థానం నవోదయ మిన్దుమివ, ఇన్దుమత్యై, నిదర్శయామాస ప్రదర్శయామాస.

అవన్తినాథోఽయ ముదగ్రబాహు ర్విశాలవక్షా స్తనువృత్తమధ్యః
ఆరోప్య చక్రభ్రమ ముష్ణతేజా స్త్వష్ట్రేవ యత్నోల్లిఖితో విభాతి.

టీక.—ఉదగ్రబాహుః - ఉదగ్ర = పొడవులైన - బాహుః = భుజములుకల వాఁడును, విశాలవక్షాః - విశాల = వెడల్పైన - వక్షాః = ఱొమ్ముకలవాఁడును, తను...ధ్యః - తను=సన్నపాటి - వృత్త = గుండ్రని, మధ్యః = నడుముగలవాఁడును,(అయినట్టి), అయం = ఇతఁడు, అవన్తినాథః = అవంతిదేశరాజు, త్వష్ట్రా = విశ్వకర్మచేత, చక్రభ్రమం - చక్ర = చక్రాకారమైన - భ్రమం = సానయందు, ఆరోప్య = ఎక్కింపఁబడి, యత్నోల్లిఖితః - యత్న=ప్రయత్నముచేత - ఉల్లిఖితః = ఉత్తేజితుఁడయిన, ఉష్ణతేజాఇవ = సూర్యునివలె, విభాతి = వెలుఁగుచున్నాఁడు.

తా.—పొడవులగు బాహువులును వెడందఱొమ్మును సన్నపాటిగుండ్రనినడుమును గలయీతఁడు అవంతిరాజు; విశ్వకర్మచే సానఁబెట్టఁబడిన సూర్యునివలె వెలుంగుచున్నాఁడు.

వ్యా.—అవన్తినాథ ఇతి.—ఉదగ్రబాహుః దీర్ఘబాహుః, విశాలం వక్షో యస్య సః విశాలవక్షాః, తనువృత్తమధ్యః కృశవర్తులమధ్యః, అయం రాజా అవన్తినాథః అవన్తిదేశానామ్ ఈశ్వరః, త్వష్ట్రా విశ్వకర్మణా, భర్తుః తేజోవేగ మసహమానయా దుహిత్రా సంజ్ఞాదేవ్యా ప్రార్థితే నేతి శేషః, చక్రభ్రమం చక్రాకారం శస్త్రోత్తేజనయన్త్రం * 'భ్రమోఽమ్బునిర్గమే భ్రాన్తౌ కున్దాఖ్యే శిల్పియన్త్రక' ఇతి విశ్వః, ఆరోప్య, యత్నేన - ఉల్లిఖితః నిశాతిత ఇత్యర్థః, ఉష్ణతేజాః సూర్యఇవ, విభాతి; అత్ర మార్కణ్డేయః -

'విశ్వకర్మా త్వనుజ్ఞాతః శాకద్వీపే వివస్వతా
భ్రమ మారోప్య తత్తేజ శ్శాతనా యోపచక్రమే.' ఇతి.

అస్య ప్రయాణేషు సమగ్రశక్తే రగ్రేసరై ర్వాజిభి రుత్థితాని
కుర్వన్తి సామన్తశిఖామణీనాం ప్రభాప్రరోహా స్తమయం రజాంసి. 33

టీక.—సమగ్రశక్తేః - సమగ్ర = సంపూర్ణములైన - శక్తేః - ప్రభుమంత్రోత్సాహశక్తులుగలవాఁడయిన, అస్య = ఈ యవంతిరాజుయొక్క, ప్రయాణేషు - గెలుపుయాత్రలయందు, అగ్రేసరైః = ముందటఁ బోవు, వాజిభిః = గుఱ్ఱముల

చేత, ఉత్థితాని = లేచిన, రజాంసి = దుమారములు, సామ...నాం - సామన్త = శత్రురాజులయొక్క - శిఖా = సిగయందలి - మణీనాం = మాణిక్యములయొక్క, ప్రభా...యం - ప్రభా = వెలుఁగులయొక్క - ప్రరోహ = మొలకలయొక్క - అస్త మయం = నాశమును, కుర్వన్తి = చేయుచున్నవి.

తా.—శక్తిత్రయసంపన్నుఁ డయిన యీ యవంతిరాజు విజయయాత్ర సేయు నప్పుడు సేనాముఖమందలి గుఱ్ఱములు లేపినధూళియే శత్రురాజుల సిగల మాణిక్యముల వెలుంగులను నాశముచేయును. శత్రువుల నితఁడు జయించువాఁ డని భా.

వ్యా.—అస్యేతి.—సమగ్రశక్తేః శక్తిత్రయసంపన్నస్య, అస్య అవన్తినాథస్య, ప్రయాణేషు జైత్రయాత్రాసు, అగ్రేసరైః పురోగమైః, వాజిభి రశ్వైః, ఉత్థితాని, రజాంసి, సామన్తానాం సమన్తా ద్భవానాం రాజ్ఞాం - యే శిఖామణయః తేషాం, ప్రభాప్రరోహాస్తమయం తేజోఽఙ్కురనాశం, కుర్వన్తి ; నాసీరై రేవాస్య శత్రవః పరాజీయన్త ఇతి భావః.

అసౌ మహాకాళనికేతనస్య వసన్నదూరే కిల చన్ద్రమౌళేః [34
తమిస్రపక్షేఽపి సహ ప్రియాభి ర్జ్యోత్స్నావతో నిర్విశతి ప్రదోషాన్.

టీక.—అసౌ = ఈతఁడు, మహా...స్య - మహాకాళ = మహాకాళమనెడి క్షేత్రమే - నికేతనస్య = స్థానముగాఁగలిగిన, చన్ద్రమౌళేః = సిగయందు చంద్రుఁడు గలశివునికి, అదూరే = సమీపమునందు, వసన్ = వసించువాఁడుగనుకనే, తమిస్రపక్షేపి = చీఁకటిపక్షమందు సయితము, ప్రియాభిః సహ = కాంతలతోఁగూడ, జ్యోత్స్నావతః = వెన్నెలగలిగిన, ప్రదోషాన్ = రాత్రులను, నిర్విశతి కిల = అనుభవించుచున్నాఁడుగద.

తా.—ఈయవంతిరాజు మహాకాళ మనెడు క్షేత్రమునందుండు శివునికి సమీపమున వసించువాఁ డగుటచే కృష్ణపక్షమునందుఁగూడ శివశిరమునందలి చంద్రుని వెన్నెలగలరాత్రులను కాంతలతోఁగూడ అనుభవించును.

వ్యా.—అసావితి—అసౌ అవన్తినాథః, మహాకాళం నామ క్షేత్రవిశేషః - త దేవ నికేతనం స్థానం - యస్య తస్య; చన్ద్రమౌళే రీశ్వరస్య, అదూరే సమీపే, వసన్ తిష్ఠన్, అత ఏవ హేతోః, తమిస్రపక్షేఽపి కృష్ణపక్షేఽపి, ప్రియాభిః సహ, జ్యోత్స్నావతః చన్ద్రికావతః, ప్రదోషాన్ రాత్రీః, నిర్విశతి, అనుభవతి కిల; నిత్య జ్యోత్స్నావిహారిత్వ మేతస్యైవ నాన్యస్యేతి భావః.

అనేన యూనా సహ పార్థివేన రమ్భోరు కచ్చి న్మనసో రుచి స్తే
శిప్రాతరఙ్గానిలకమ్పితాసు విహర్తు ముద్యానపరమ్పరాసు ? 35

టీక.—హే రమ్భోరు = అరఁటికంబములవంటి తొడలుగలదానా, యూనా = యౌవనవంతుఁడైన, అనేన పార్థివేన సహ = ఈ రాజుతోఁ గూడ, శిప్రా...సు - శిప్రా = శిప్రానదియొక్క - తరఙ్గ = అలలయొక్క - అనిల = గాలిచేత - కమ్పితాసు = కదలింపఁబడిన, ఉద్యా...సు - ఉద్యాన = ఆరామములయొక్క - పరమ్పరాసు = వరుసలయందు, విహర్తుం = విహరించుటకు, తే = నీయొక్క, మనసః = మనసునకు, రుచిః కచ్చిత్ = కోర్కి కలదా !

తా.—అనఁటికంబములవంటి తొడలుగల యోసుందరీ అవంతిదేశము నేలెడి యీవయసువానితోఁ గూడ శిప్రానదియలల గాలికి కదలెడి యుద్యానరాజాలలో విహరింప నీ కిచ్ఛ గలదా ?

వ్యా.—అనే నేతి.—రమ్భే కదళీ స్తమ్భా వివ ఊరూ యస్యాః సా రమ్భోరూః-తస్యాః సంబోధనం హే రమ్భోరు * 'ఊరూ త్తరపదా దౌపమ్యే' ఇ త్యూఙ్ ప్రత్యయః * నదీత్వాత్ హ్రస్వః, యూనా, అనేన, పార్థివేన రాజ్ఞా, సహ, శిప్రా నామ తత్ర త్యా నదీ - తస్యాః తరఙ్గాణామ్ అనిలేన - కమ్పితాసు, ఉద్యానానాం - పరమ్పరాసు పఙ్క్తిషు, విహర్తుం, తే తవ, మనసః, రుచిః కచ్చిత్ స్పృహాఽ స్తి కి మి త్యర్థః * 'అభిషఙ్గే స్పృహాయాం చ గభస్తౌ చ రుచిః స్త్రియా మి' త్యమరః.

తస్మి న్నభిద్యోతితబన్ధుపద్మే ప్రతాపసంశోషితశత్రుపఙ్కే [36
బబన్ధ సా నోత్తమసౌకుమార్యా కుముద్వతీ భానుమ తీవ భావమ్.

టీక.—ఉత్త...ర్యా - ఉత్తమ = శ్రేష్ఠమయిన - సౌకుమార్య = అఙ్గమార్దవముగల, సా = ఆయిందుమతి, అభి...ద్మే - అభిద్యోతిత = వికసింపఁజేయఁబడిన-బన్ధు = బంధువులనెడి - పద్మే = కమలములుగలవాఁడును, ప్రతా...ఙ్కే - ప్రతాప = తేజస్సుచేత - సంశోషిత = ఇగిరింపఁబడిన - శత్రు = శత్రువులనెడి - పఙ్కే = బురదలు గలవాఁడును, (అయిన), తస్మిన్ = ఆయవంతిరాజునందు, కుముద్వతీ = తెల్లగలువ తీఁగ, భానుమతి ఇవ = సూర్యునియందుంబోలె, భావం = మనస్సును, న బబన్ధ = కట్టదాయును.

తా.— తామరలకు వికాసహేతువును బురదలకు శోషణహేతువును అయిన సూర్యునిపయి తెల్లగలువతీఁగ యెట్లు రంజిల్లదో అట్లే మిత్త్రులకు వికాసహేతువును శత్రువులకు నాశహేతువును అయిన యాయవంతిరాజు పయిని అత్యంతకోమలాంగి యగు నాయిందుమతి మన స్సుంపదాయును

వ్యా.— తస్మిన్నితి. — ఉత్తమసౌకుమార్యా ఉత్కృష్టాఙ్గమార్దవా, సా ఇన్దుమతీ, అభిద్యోతితాః ఉల్లసితాః - బన్ధవ ఏవ పద్మాని యేన తస్మిన్, ప్రతాపేన తేజసా- సంశోషితాః శత్రవ ఏవ - పఙ్కాః కర్దమాః యేన తస్మిన్, అవన్తినాథే, కుముద్వతీ కుముదినీ * 'కుముద నడ వేతసేభ్యో డ్మతు బ్'ఇతి డ్మతుప్ ప్రత్యయః, భానుమతి అంశుమతీవ, భావం చిత్తం, న బబన్ధ - న తత్రానురాగం చకారేత్యర్థః; బన్ధూనాం పద్మత్వేన శత్రూణాం పఙ్కత్వేన చ నిరూపణాత్ రాజ్ఞః సూర్యసామ్యం వ్యజ్యతే.

తాం మగ్రతస్తామరసాన్తరాభా

మనూపరాజస్య గుణై రనూనాం

నిధాయ సృష్టిం లలితాం విధాతు

ర్జగాద భూయః సుదతీం సునన్దా. 37

టీక.—సునన్దా = సునంద, తామ...భాం - తామరస = కమలముయొక్క- అన్తర = లోపలివైపుయొక్క - ఆభాం = కాంతివంటికాంతిగలదియు, గుణైః = రూపశీలాదిగుణములచేత - అనూనాం = తక్కువకానిదియు, సుదతీం = శోభనదంతములుగలదియు, విధాతుః = బ్రహ్మయొక్క, లలితాం సృష్టిం = మనోహరనిర్మాణమును, (అయిన), తామ్ = ఆయిందుమతీదేవిని, అనూపరాజస్య = అనూపదేశరాజుయొక్క, అగ్రతః = ముందఱను, నిధాయ = ఉంచి, భూయః = మరల, జగాద = పలికెను.

తా.—కమలోదరకాంతివంటి కాంతి కలదియు రూపశీలాదిగుణములచేత తక్కువపడనిదియు శోభనదంతములు కలదియు నయిన యాయిందుమతిని అనూపరాజు మ్రోల ఆఁపి సునంద యిట్లు వెండియు వక్కాణింపఁ దొడంగెను.

వ్యా.— మితి.—తామరసాన్తరాభాం పద్మోదరసమానకాన్తిం - కనకగౌరీమిత్యర్థః, గుణైః రూపశీలాదిభిః, అనూనా మధికామిత్యర్థః, శోభనాః దన్తాః యస్యాస్తాం సుదతీం * 'వయసి దన్తస్య దతృ'ఇతి దత్రాదేశః * 'ఉగితశ్చే'తి ఙీప్, తాం ప్రకృతాం ప్రసిద్ధాం వా, విధాతుః, లలితాం సృష్టిం మధురనిర్మాణం స్త్రీరత్నమిత్యర్థః, అనుగతాః ఆపః యేషు తే అనూపా నామ దేశాః * ఋక్పూరబ్ధూః పథామానక్షే' ఇతి అప్రత్యయః సమాసాన్తః * 'ఊదనోర్దేశే' ఇత్యూకారాదేశః - తేషాం రాజ్ఞః అనూపరాజస్య, అగ్రతః, నిధాయ వ్యవస్థాప్య, భూయః పునః, జగాద ఉవాచ.

సంగ్రామనిర్విష్టసహస్రబాహు రష్టాదశద్వీపనిఖాతయూపః

అనన్యసాధారణరాజశబ్దో బభూవ యోగీ కిల కార్తవీర్యః. 38

టీక.—సంగ్రా...హుః - సంగ్రామ = యుద్ధములయందు - నిర్విష్ట = అనుభవింపఁబడిన - సహస్ర = వేయి - బాహుః = భుజములుగలవాఁడును, అష్టా...పః - అష్టాదశ = పదునెనిమిది - ద్వీప = దీవులయందు - నిఖాత = నాటఁబడిన - యూపః = యూపస్తంభములుగలవాఁడును, అనన్య...బ్దః - అనన్యసాధారణ = ఒరులకు సాధారణముగానట్టి - రాజశబ్దః = రాజు అనెడిశబ్దముగలవాఁడును, యోగీ=బ్రహ్మవిద్యావంతుఁడును, (అయిన), కార్తవీర్యః = కార్తవీర్యుఁడను రాజు, బభూవ కిల = ఉండెనుగద.

తా.—ఉత్తయప్పుడు రెండే బాహువు లయినను యుద్ధములో వేయి బాహువులు అగువాఁడును, సకలభూమికిని ఈశ్వరుఁడై పదునెనిమిది దీవులయందును సకల యాగములను కావించినవాఁడును, జరాయుజాది సర్వభూతములను రంజించుటచేత ఒరులకు చెందని రాజశబ్దమును పొందినవాఁడును, బ్రహ్మవిద్యావంతుఁడును, అయిన కార్తవీర్యుఁడు ఉండెను గదా.

వ్యా.—సంగ్రా మేతి.— సంగ్రామేషు యుద్ధేషు - నిర్విష్టాః అనుభూతాః సహస్రం బాహవో యస్య స తథోక్తః, యుద్ధాదన్యత్ర ద్విభుజ ఏవ దృశ్యత ఇత్యర్థః, అష్టాదశసు ద్వీపేషు - నిఖాతాః స్థాపితాః - యూపాః యేన స తథోక్తః సర్వక్రతుయాజీ సార్వభౌమ శ్చేతి భావః, జరాయుజాది సర్వభూతరఞ్జనాత్ అన్యసాధారణో న భవతీ త్యనన్యసాధారణః రాజశబ్దో యస్య స తథోక్తః, యోగీ బ్రహ్మవిద్యావానిత్యర్థః, స కిల భగవతో దత్తాత్రేయా ల్లబ్ధయోగ ఇతి ప్రసిద్ధిః, కృతవీర్య స్యాపత్యం పుమాన్ కార్తవీర్యో నామ రాజా బభూవ కిల; అయం చాస్య మహిమా దత్తాత్రేయలబ్ధవరప్రసాద ఇతి భారతే దృశ్యతే.

అకార్యచిన్తాసమకాల మేవ ప్రాదుర్భవం శ్చాపధరః పురస్తాత్
అన్తశ్శరీరే ష్వపి యః ప్రజానాం ప్రత్యాదిదేశావినయం వినేతా. 39

టీక.—వినేతా = శిక్షకుఁడైన, యః = ఏకార్తవీర్యార్జునుఁడు, అకా...వ- అకార్య=తప్పుపనియొక్క-చిన్తా = ఆలోచనతోడను-సమ=ఒక్కటియే-కాల మేవ = కాలము అగునట్లుగా, పురస్తాత్ = ఎదుట, చాపధరః=విలుదాలుపై, ప్రాదుర్భవన్ = తోఁచుచు, ప్రజానాం = జనులయొక్క, అన్తశ్శరీరేషు = మనస్సులయందలి, అవినయమపి = తప్పిదమును కూడ, ప్రత్యాదిదేశ = నివారించెను.

తా.—ఆకార్తవీర్యుఁడు ప్రజలలో ఎవఁడేని తప్పుపని చేయుటకు తలంచినంతనే వాని ముందర ధనుర్ధరుఁడై తోఁచి మనస్సులో నయితము అపరాధమును తొలఁగించుచుండెను.

వ్యా.—అకార్యేతి.— వినేతా శిక్షకః, యః కార్తవీర్యః, అకార్యస్య అసత్కార్యస్య - చిన్తయా కరిష్యామీతి బుద్ధ్యా - సమకాల మేకకాల మేవ యథా తథా, పురస్తాదగ్రే, చాపధరః ప్రాదుర్భవన్ సన్ ప్రజానాం * 'ప్రజా స్యాత్సంతతౌ జనే' ఇత్యమరః, అన్తశ్శరీరేషు అన్తఃకరణేషు - శరీరశబ్దేన ఇన్ద్రియం లక్ష్యతే, అవినయ మపరాధ మపి, ప్రత్యాదిదేశ మానసాపరాధ మపి నివారయామాసేత్యర్థః; అన్యే తు వాక్కాయాపరాధమాత్రప్రతికర్తార ఇతి భావః.

జ్యాబన్ధనిష్పన్దభుజేన యస్య వినిశ్శ్వసద్వక్త్రపరమ్పరేణ
కారాగృహే నిర్జితవాసవేన లఙ్కేశ్వరేణోషిత మాప్రసాదాత్. 40

టీక.—జ్యా...న - జ్యా = అల్లెత్రాటిచేతనైన - బన్ధ = కట్టుటచేత - నిష్పన్ద = నిశ్చలములైన - భుజేన = బాహువులుగలవాఁడును, వినిశ్శ్వ...ణ - వినిశ్శ్వసత్ = నిట్టూర్పు పుచ్చుచున్న - వక్త్ర = ముఖములయొక్క - పరమ్పరేణ = వరుసగలవాఁడును, అయిన, నిర్జి...న - నిర్జిత = జయింపఁబడిన - వాసవేన = దేవేంద్రుఁడుగల, లఙ్కేశ్వరేణ = రావణాసురునిచే, యస్య = ఏకార్తవీర్యునియొక్క, కారాగృహే = చెఱసాలయందు, ఆప్రసాదాత్ = అనుగ్రహపర్యంతము, ఉషితమ్ = ఉండుటయో.

తా.—ఇంద్రునినయితము జయించిన రావణాసురుని ఆకార్తవీర్యార్జునచక్రవర్తి అల్లెత్రాటితో కదల మెదల నీయకుండ పెడ రెక్కలు విఱిచి కట్టి పదిమోములతోను బుసకొట్టుచుండ చెఱసాలలో వైచెను. రావణుఁడు అటనుండి తప్పించుకొనిపోవుటకు శక్తుఁడు గాక ఆచక్రవర్తికి అనుగ్రహము కలుగువఱకు అందే పడియుండెను.

వ్యా.—జ్యాబన్ధేతి.—జ్యయా మౌర్వ్యా - బన్ధేన బన్ధనేన - నిష్పన్దాః నిశ్చేష్టాః భుజాః యస్య తేన, వినిశ్శ్వసతీ జ్యాబన్ధోపరోధాద్దీర్ఘం నిశ్శ్వసతీ - వక్త్రాణాం ముఖానాం - పరమ్పరా దశముఖీ యస్య తేన, నిర్జితః వాసవో యేన తేన ఇన్ద్రవిజయినా - ఇన్ద్రాదయోఽప్యనేన జితప్రాయా ఏవేతి భావః, లఙ్కేశ్వరేణ దశాస్యేన, యస్య కార్తవీర్యస్య కారాగృహే బన్ధనాగారే * 'కారా స్యాద్బన్ధనాలయే' ఇత్యమరః, ఆప్రసాదా దనుగ్రహపర్యన్తమ్, ఉషితం స్థితం * నపుంసకే భావే క్తః, ఏతత్ప్రసాద ఏవ తస్య మోక్షోపాయః న చ శక్తి మితి భావః.

తస్యాన్వయే భూపతిరేష జాతః
ప్రతీప ఇత్యాగమవృద్ధసేవీ,
యేన శ్రియః సంశ్రయదోషరూఢం
స్వభావలోలేత్యయశః ప్రమృష్టమ్. 41

టీక.—ఆగ...వీ - ఆగమ = శాస్త్రముచేత - వృద్ధ = పెద్దలయినవారిని - సేవీ = కొలుచువాఁడు, ప్రతీప ఇతి = ప్రతీపుఁడనెడి, ఏషః భూపతిః = ఈరాజు, తస్య = ఆకార్తవీర్యునియొక్క, అన్వయే = వంశమందు, జాతః = పుట్టెను, యేన - ఏప్రతీపరాజుచేత, సంశ్ర...ఘం - సంశ్రయ = ఆశ్రయింపఁబడినవానియొక్క - దోష = వ్యసనాదులగు తప్పిదములచేత - రూఘం = పుట్టినట్టిది, శ్రియః = లక్ష్మియొక్క, స్వభావ లోలా - స్వభావ = ప్రకృతిచేత - లోలా = చంచలురాలు, ఇతి = అనెడి, అయశః = అపకీర్తి, ప్రమృష్టమ్ = తుడిచివైవఁబడినదో.

తా.—ఈరాజు ఆకార్తవీర్యుని వంశమున జనించినవాఁడు; ఈయనపేరు ప్రతీపుఁడు; ఈయన శాస్త్రజ్ఞానముగల పెద్దలను సేవించువాఁడు, దుర్వ్యసనములు లేనివాఁడు; దానంచేసి సిరి ఈయనను ఎప్పుడును బాయకయున్నదై, చపలస్వభావురాలను నపకీర్తిని పోఁగొట్టుకొన్నది.

వ్యా.—తస్యేతి.— ఆగమ వృద్ధ సేవీ శ్రుత వృద్ధ సేవీ, ప్రతీప ఇతి ఖ్యాత ఇతి శేషః, ఏష భూపతిః, తస్య కార్తవీర్యస్య, అన్వయే వంశే, జాతః, యేన ప్రతీపేన సంశ్రయస్య పుంసః - దోషైః వ్యసనాదిభిః - రూఘమ్ ఉత్పన్నం, శ్రియః సంబన్ధి స్వభావ లోలా ప్రకృతిచఞ్చలా, ఇత్యేవం రూపమ్, అయశః దుష్కీర్తిః, ప్రమృష్టం నిరస్తమ్; దుష్టాశ్రయత్యాగ శీలాయాః ప్రకృతిచాపలప్రవాదః మూఢజనపరికల్పిత ఇత్యర్థః, అయం తు దోషరాహిత్యాన్న కదాచిదపి శ్రియా త్యజ్యత ఇతి భావః.

ఆయోధనే కృష్ణగతిం సహాయ
మవాప్య యః క్షత్త్రియ కాళరాత్రిం
ధారాం శితాం రామపరశ్వధస్య
సంభావయత్యుత్పలపత్త్రసారామ్. 42

టీక.—యః = ఏప్రతీపమహారాజు, ఆయోధనే = యుద్ధమునందు, కృష్ణగతిం = అగ్నిని, సహాయం = తోడుగా, అవాప్య = పొంది, క్షత్త్రి...త్రిం - క్షత్త్రియ = క్షత్త్రియులకు - కాళరాత్రిం = సంహారనిశయైనదానిని, రామ...స్య - రామ = పరశురామునియొక్క - పరశ్వధస్య = గండ్రగొడ్డటియొక్క, శితాం = వాఁడియైన, ధారాం = వాదరను, ఉత్ప...రాం - ఉత్పల = కలువయొక్క - పత్త్ర = రేకుయొక్క - సారాం = పటిమ గలదానినిగ, సంభావయతి = తలంచునో.

తా.—ఈ ప్రతీప మహారాజునకు యుద్ధములో అగ్నిదేవుఁడు తోడ్పడి యాతని శత్రువులను దహించును. దానంజేసి యాతఁడు సర్వక్షత్త్రియులకును సంఘాతమారిణి యగు జామదగ్న్య కుఠార ధారను కలువరేకునుంబోలె పేలవముగాఁ దలంచును.

వ్యా.—ఆయోధన ఇతి.—యః ప్రతీపః, ఆయోధనే యుద్ధే, * 'యుద్ధ మాయోధనం జన్య మి' త్యమరః,కృష్ణగతింకృష్ణవర్త్మాన మగ్నిం,సహాయ, మ వాప్య, క్షత్త్రియాణాం-కాళరాత్రిం సంహారరాత్రి మి త్యర్థః, రామపరశ్వధస్య జామదగ్న్యపరశోః * 'ద్వయోః కుఠారః స్వధితిః పరశు శ్చ పరశ్వధ' ఇ త్యమరః, శితాం తీక్ష్ణాం, ధారాం ముఖం * 'ఖడ్గాదీనాం చ నిశితముఖే ధారా ప్రకీర్తితే'తి విశ్వః, ఉత్పలపత్త్రస్య సార ఇవ సారో యస్యా స్తాం తథాభూతాం, సంభావయతి మన్యతే; ఏతన్నగరజిగీషయా ఆగతాన్ రిపూన్ స్వయ మేవ ధక్ష్యా మీతి భగవతా వైశ్వానరేణ దత్తవరోఽయం రాజా, దహ్యన్తే తథాగతాః శత్రవ ఇతి భారతీ కథాఽత్రానుసంధేయా.

అ స్యాఙ్కలక్ష్మీ ర్భవ దీర్ఘబాహో
ర్మాహిష్మతీవప్రనితమ్బకాఞ్చీం
ప్రాసాదజాలై ర్జలవేణిరమ్యాం
రేవాం యది ప్రేక్షితు మస్తి కామః. 43

టీక.— మాహి...ఞ్చీం - మాహిష్మతీ = మాహిష్మతీపురియొక్క - వప్ర = ప్రాకారమనెడి - నితమ్బ = పిఱుదునకు - కాఞ్చీం = ఒడ్డాణమైన, జల...మ్యాం - జల = నీటియొక్క - వేణి = జాలుచేత - రమ్యాం = మనోహరమయిన, రేవాం = నర్మదను, ప్రా...లైః - ప్రాసాద = మేడలయొక్క - జాలైః = కిటికీలనుండి, ప్రేక్షితుం = చూచుటకు, కామః = కుతూహలము, అస్తి యది = కలదేని, దీర్ఘబాహోః- దీర్ఘ = నిడుదలైన - బాహోః = భుజములుకలవాడైన, అస్య = ఈప్రతీప మహారాజునకు, అఙ్కలక్ష్మీః - అఙ్క = తొడయందలి - లక్ష్మీః = శ్రీదేవివి, భవ = కమ్ము.

తా.—ఈయునకు రాజధాని యైనమాహిష్మతీపురియొక్క ప్రాకారమనెడు పిఱుందునకు ఒడ్డాణముంబోని నర్మదానదియొక్క మనోహర మైననీటిజాలును మేడలకిటికీలనుండి కాంచుటకు నీకు కుతూహలము కలదేని, విష్ణుమూర్తివంటివాఁడగు నీయాజానుబాహునియొక్క తొడను మహాలక్ష్మివంటిదానవు నీవు అలంకరింపుము.

వ్యా.—అ స్యేతి.— దీర్ఘబాహోః, అస్య ప్రతీపస్య - అఙ్కే లక్ష్మీః భవ ఏనం వృణీ ష్వే త్యర్థః - అనేన అయం విష్ణుతుల్య ఇతి ధ్వన్యతే, మాహిష్మతీ నామ అస్య నగరీ - తస్యాః - వప్రః ప్రాకార - ఏవ నితమ్బః - తస్య - కాఞ్చీం రశనాభూతాం, జలానాం - వేణ్యా ప్రవాహేణ - రమ్యాం * 'ఓఘః ప్రవాహో వేణీ చే'తి హలాయుధః, రేవాం నర్మదాం, ప్రాసాదస్య - జాలైః గవాక్షైః * 'జాలం సమూ

హ ఆకారయో గవాక్ష ద్వారకా వపీ' త్యమరః, ప్రేక్షితుం ద్రష్టుం, కామః ఇచ్ఛా, అస్తి యది, ఏవం వృణీ ష్వేతి పూర్వే ణాన్వయః.

తస్యాః ప్రకామం ప్రియదర్శనోఽపి న స క్షితీశో రుచయే బభూవ
శరత్ప్రమృష్టామ్బుధరోపరోధః శశీవ పర్యాప్తకళో నళిన్యాః. 44

టీక.—ప్రకామం = మిక్కిలి, ప్రియదర్శనోఽపి - ప్రియ = ప్రీతికరమైన - దర్శనోఽపి = ఆకారముకలవాఁడైనను, సః క్షితీశః = ఆరాజు, శరత్...ధః - శరత్ = శరదృతువుచేత - ప్రమృష్ట = తోసివేయఁబడిన - అమ్బుధర = మేఘములచేతనైన - ఉపరోధః = కప్పుదలగలవాఁడును, పర్యాప్తకళః - పర్యాప్త = సంపూర్ణములైన - కళః = కళలుగలవాఁడును, (అయిన), శశీ = చంద్రుఁడు, నళిన్యా ఇవ = తామరతీఁగ యొక్కయుంబోలె, తస్యాః = ఆయిందుమతీదేవియొక్క - రుచయే = కోరికకొఱకు, న బభూవ = కాఁడాయెను.

తా.—మిక్కిలి అందగాఁడే అయినను, ఆరాజు, మేఘావరణము తొలఁగి సమస్తకళలతోను వెలుఁగుచున్న శరత్కాలచంద్రుఁడు తామరతీఁగకు ఎట్లో అట్లే ఆయిందుమతికి అభిలషణీయుఁడు కాఁడాయెను.

వ్యా.—తస్యా ఇతి.—ప్రకామం, ప్రియం ప్రీతికరం - దర్శనం యస్య సోఽపి దర్శనీయోఽపీ త్యర్థః, సః క్షితీశః, శరదా - ప్రమృష్టామ్బుధరోపరోధః నిరస్తమేఘావరణః పర్యాప్తకళః, శశీ, నళిన్యా ఇవ, తస్యాః ఇన్దుమత్యాః, రుచయే న బభూవ రుచిం నాజీజన దిత్యర్థః, లోకో భిన్నరుచి రితి భావః.

సా శూరసేనాధిపతిం సుషేణ ముద్దిశ్య లోకాన్తరగీతకీర్తిమ్
ఆచారపూతోభయవంశదీపం శుద్ధాన్తరక్ష్యా జగదే కుమారీ. 45

టీక.—లోకా—ర్తిం - లోకాన్తర = ఇతరలోకములందు - గీత - పాడఁబడిన - కీర్తిం = యశస్సుగలవాఁడును, ఆచా...పం - ఆచార = మంచినడవడిచేత - పూత = పరిశుద్ధములైన - ఉభ = రెండైన - అనఁగా - తల్లిదండ్రుల - వంశ = వంశములకు - దీపం = ప్రకాశకుఁడును, (అయిన), శూరసేనాధిపతిం = శూరసేనదేశరాజును, సుషేణం = సుషేణుఁడను వానిని, ఉద్దిశ్య = గుఱించి, శుద్ధా...క్ష్యా - శుద్ధాన్త = అంతఃపురమును - రక్ష్యా = పాలించునదైన సునందచేత, సా = ఆ, కుమారీ = ఇందుమతి, జగదే = చెప్పఁబడెను.

తా.—అంతట సునంద ఎల్లలోకములందును పాడఁబడిన కీర్తిగలవాఁడును సదాచారముచే పవిత్రములయిన తల్లిదండ్రుల వంశములకు కెంటికిని మఱియు ప్రకాశముం దెచ్చినవాఁడును అగు శూరసేనరాజును సుషేణుఁ డనువానిని ఇందుమతికి చూపి యిట్లు చెప్పెను.

వ్యా.—సేతి.—లోకాన్తరే స్వర్గాదావపి - గీతా కీర్తిర్యస్య తమ్, ఆచారేణ - పూతయోః శుద్ధయోః - ఉభయోః వంశయోః మాతాపితృకులయోః - దీపం ప్రకాశకమ్ * ఉభయవంశేత్యత్ర ఉభయపక్షవన్నిర్వాహః, శూరసేనానాం దేశానామధిపతిం సుషేణం నామ నృపమ్, ఉద్దిశ్య అభిసంధాయ, శుద్ధాన్తరక్ష్యా అన్తఃపురపాలికయా * కర్మణ్యణ్ - టిడ్ఢాణఞితి ఙీప్ * 'శుద్ధాన్తశ్చావరోధశ్చ' ఇత్యమరః, సా కుమారీ, జగదే ఉక్తా.

నీపాన్వయః పార్థివ ఏష యజ్వా,
గుణైర్య మాశ్రిత్య పరస్పరేణ
సిద్ధాశ్రమం శాన్తమివైత్య సత్త్వై
ర్నైసర్గికోఽప్యుత్ససృజే విరోధః. 46

టీక.—యమ్ = ఎవనిని, ఆశ్రిత్య = అండగొని, గుణైః = జ్ఞానమౌనాదిగుణముల చేత, శాన్తం = నెమ్మదిగలిగిన, సిద్ధాశ్రమమ్ = మునిపల్లెను, ఏత్య = పొంది, సత్త్వైరివ = గజసింహాదిజంతువులచేతనుంబోలె, నైసర్గికోఽపి = సహజ మయినను, పరస్పరేణ = ఒండొకటితోడి, విరోధః = వైరము, ఉత్ససృజే = వదలఁబడినదో, అట్టి, యజ్వా = విధి ప్రకారము యాగముచేసిన, ఏషః పార్థివః = ఈ రాజు, నీపాన్వయః - నీప = నీపుల నెడు - అన్వయః - వంశముకలఁవాఁడు.

తా.—ఈరాజు నీపవంశస్థుఁడు, యథావిధిగా యజ్ఞములు చేసినవాఁడు; నెమ్మదిగలవైన తపస్సిద్ధుల యాశ్రమములందు సింహగజాది జంతువులు ఎట్లు స్వాభావికము నయినను అన్యోన్యవైరమును మాని ఒద్దికగా నుండునో, అట్లే, ఈయనయందు, లక్ష్మీసరస్వతులు, జ్ఞానమౌనములు, ఐశ్వర్యౌదార్యములు - ఇత్యాది సహజవిరోధ గుణములు, అనఁగా స్వాభావికముగా ఒకటియున్నచోట ఇంకొకటి యుండనిసుగుణములు, అవిరోధముగా నివసించి యున్నవి.—ఈప్రభువు శీలగుణభూషితుఁ డనుట.

వ్యా.—నీ పేతి.—యజ్వా విధివదిష్టవాన్ * 'సుయజోర్ఙ్వనిప్' ఇతి ఙ్వనిప్ ప్రత్యయః * 'యజ్వా తు విధినేష్టవాన్' ఇత్యమరః, ఏష పార్థివః, నీపానామాన్వయో యస్యేతి నీపాన్వయః నీపవంశజః, యం సుషేణమ్, ఆశ్రిత్య గుణైః జ్ఞానమౌనాది

భిః, శాన్తం ప్రసన్నం, సిద్ధాశ్రమమ్ ఋష్యాశ్రమమ్, ఏత్య ప్రాప్య, సత్త్వైః గజసింహా దిభిః ప్రాణిభి రివ, నైసర్గికః స్వాభావికోఽపి, పరస్పరేణ విరోధః, ఉత్సస్పృజే త్యక్తః.

యస్యాత్మగేహే నయనాభిరామా
కాన్తి ర్హిమాంశో రివ సన్నివిష్టా,
హర్మ్యాగ్ర సంరూఢ తృణాఙ్కురేషు
తేజోఽవిషహ్యం రిపుమన్దిరేషు. 47

టీక.—హిమాంశోః = చంద్రునియొక్క, కాన్తి రివ = ప్రకాశమువలె, నయనాభిరామా - నయన = కన్నులకు - అభిరామా = ఇంపయిన, యస్య = ఏరాజుయొక్క, కాన్తిః = ప్రకాశము, ఆత్మగేహే = తన యింట, సన్నివిష్టా = సంబంధించినదో, అవిషహ్యం = సహింపనలవిగాని, తేజః = పరాక్రమమన్నను, హర్మ్య...షు - హర్మ్య = మేడలయొక్క - అగ్ర = కొనలయందు - సంరూఢ = మొలచిన - తృణ = గడ్డియొక్క - అఙ్కురేషు = మొలకలుగలిగిన, రిపుమన్దిరేషు = శత్రునగరములందు, సన్నివిష్టమ్ = సంబంధించినదో.

తా.—ఈరాజుయొక్క శోభ తనయింట తనవారిపట్ల చంద్రుని వెన్నెలవలె కన్నుల పండువుగా నున్నది. ప్రతాప మన్నను వైరులు వదలి పలాయితు లయినందున మేడలయందు గడ్డి మొలచి యున్నట్టి వారి నగరములయందు ఓర్వరానిదై యున్నది.

వ్యా.—యస్యేతి.—హిమాంశో శ్చన్ద్రస్య, కాన్తి శ్చన్ద్రి కేవ, నయనాభిరామా, యస్య సుషేణస్య, కాన్తిః శోభా, ఆత్మగేహే స్వభవనే, సన్నివిష్టా సంక్రాన్తా, అవిషహ్యం విసోఢు మశక్యం, తేజః ప్రతాప స్తు, హర్మ్యాగ్రేషు సంరూఢాః తృణాఙ్కురాః యేషు తేషు శూన్యే ష్వి త్యర్థః, రిపుమన్దిరేషు శత్రునగరేషు *'మన్దిరం నగరే గృహే' ఇతి విశ్వః, సన్నివిష్టమ్; స్వజనాహ్లాదకః ద్విషన్తప శ్చేతి భావః.

యస్యావరోధ స్తనచన్దనానాం ప్రక్షాళనా ద్వారివిహారకాలే
కళిన్దకన్యా మథురాం గతాఽపి గఙ్గోర్మి సంసక్తజ లేవ భాతి. 48

టీక.—యస్య = ఎవనియొక్క, వారి...లే-వారివిహార = జలక్రీడలయొక్క - కాలే = సమయమునందు, అవ...నామ్ - అవరోధ = రాణివాసములయొక్క - స్తన = కుచములయందలి - చన్దనానాం = గంధములయొక్క, ప్రక్షాళనాత్ = కడుగుటవలన, కళిన్దకన్యా = యమునానది, మథురాం = మథురాపురమును, గతాఽపి = చేరినదై

నను, గఙ్గో...వ - గఙ్గా = భాగీరథియొక్క - ఊర్మి = అలలతో - సంసక్త = కూడిన - జలేవ = నీళ్లుకలదియుంబోలె, భాతి = ప్రకాశించుచున్నదో.

తా.—ఈరాజు యమునలో జలకేళి సలుపునప్పుడు రాణివాసముల స్తనచందనము కరఁగి నీట వ్యాపించుటచే ఆనీరు తెల్లనగుటచేత యమునానది ఇంకను గంగతో కలయకముందే తెల్లని గంగాతరంగములతో కలసినదియుంబోలె నొప్పారును.

వ్యా.—యస్యేతి.—యస్య సుషేణస్య, వారివిహారకాలే జలక్రీడాసమయే, అవరోధానామ్ అన్తఃపురాఙ్గనానాం - స్తనేషు - చన్దనానాం మలయజానాం-ప్రక్షాళనాద్ధేతోః, కళిన్దో నామ శైలః - తత్కన్యా యమునా * 'కాళిన్దీ సూర్యతనయా యమునా శమనస్వసే' త్యమరః, మధురా నామ అస్య రాజ్ఞః నగరీ - తాం-గతాఽపి - గఙ్గాయాః విప్రకృష్టాఽపీ త్యర్థః, మధురాయాం గఙ్గాభావం సూచయ త్యపిశబ్దః, కాళిన్దీతీరే మధురాం లవణాసురవధకాలే శత్రుఘ్నేన నిర్మాస్యత ఇతి వక్ష్యతి, తత్కథ మధునా మధురాసంభవ ఇతి చిన్త్యమ్ - 'మధురా మధురాపురీ'తి శబ్దభేదః - యద్వాసాఽన్యేతి, గఙ్గాయాః భాగీరథ్యాః- ఊర్మిభి స్తరఙ్గైః-సంసక్తజలేవ భాతి - ధవళచన్దన సంసర్గా త్పూర్వ మేవాగా దన్యత్రా ప్యత్ర గఙ్గాసంగతేవ భాతీ త్యర్థః, సితాసితే హి గఙ్గాయమునే ఇతి ఘుణ్టాపథః.

త్రస్తేన తార్క్ష్యాత్కిల కాళియేన
మణిం విసృష్టం యమునౌకసా యః
వక్షఃస్థలవ్యాపిరుచిం దధానః
సకౌస్తుభం హ్రేపయతీవ కృష్ణమ్. 49

టీక.—తార్క్ష్యాత్ = గరుడునివలన, త్రస్తేన = వెఱచినవాఁడై, యమునౌకసా - యమునా = యమునానదియే - ఓకసా = స్థానముగాఁగలిగిన, కాళియేన = కాళియుఁడనునాగునిచేత, విసృష్టం కిల = ఈఁబడినదియఁటగద, వక్ష...చిం - వక్షఃస్థల = అఱ్ఱుయొక్క ప్రదేశమునందు - వ్యాపి = ప్రసరించెడు - రుచిం = కాంతిగలదైన, మణిం = ఆరత్నమును, దధానః = తాల్చుచున్న, యః = ఏసుషేణరాజు, సకౌస్తుభం = కౌస్తుభరత్నముతోడి, కృష్ణం = విష్ణుమూర్తిని, హ్రేపయతీవ = లజ్జింపఁజేయుచున్నట్లున్నాఁడో.

తా.—పూర్వము కాళియనాగుఁడు గరుత్మంతునివలని యపాయము లేకుండ యమునాప్రవాహములో తాను నివసించుటకై అభయదానార్థమై యాతని పూర్వులకు ఇచ్చిన

దఁట యీమణి ; అొమ్మనం దంతటను కాంతులు పర్వుచున్న యీమణిచేత ఈరాజు కౌసుభమణిం దాల్చిన శ్రీనారాయణుని మించియున్నాఁడు.

వ్యా.–త్రస్తే నేతి.—తార్క్ష్యాత్ గరుడాత్, త్రస్తేన భీతేన, యమునా-ఓకః స్థానం-యస్య తేన కాళియేన కాళియనామకనాగేన, విసృష్టం కిల అభయదాననిష్క్రియత్వేనదత్తం, కిలే త్యైతిహ్యే, వక్షస్థ్సలవ్యాపిరుచిం, మణిం దధానో య స్సుషేణః, సకౌస్తుభం, కృష్ణం విష్ణుం, హ్రేపయ తీవ వ్రీడయ తీవ * 'అతిఃహ్రీ'త్యాదినా పుగాగమః; కౌస్తుభమణే ర ప్యుత్కృష్టోఽయం మణి రితి భావః.

———

సంభావ్య భర్తార మముం యువానం
మృదుప్రవాళోత్తరపుష్పశయ్యే
బృన్దావనే చైత్రరథా దనూనే
నిర్విశ్యతాం సున్దరి యౌవనశ్రీః. 50

టీక.—యువానమ్ = వయసువానిని, అముం = ఈసుషేణరాజును, భర్తారం = పతినిగ, సంభావ్య = అంగీకరించి, మృదు...య్యే - మృదు = కోమలములైన - ప్రవాళ = చిగుళ్లే - ఉత్తర = పైతలమందుఁ గలిగినట్టి - పుష్ప = పువ్వులయొక్క - శయ్యే = పానుపుగలిగిన, చైత్రరథాత్ = కుబేరోద్యానముకంటె, అనూనే = తక్కువకాని, బృన్దావనే = బృందావన మనుపేరి యుద్యానవనమునందు, హే సున్దరి = ఓయందగత్తియా, యౌవనశ్రీః - యౌవన = జవ్వనముయొక్క - శ్రీః = ఫలము, నిర్విశ్యతామ్ = పొందఁబడును గాక.

తా.—ఓసుందరాంగీ, ప్రాయపువానిని ఈ సుషేణ మహారాజును పెండ్లియై కుబేరోద్యానమునకు తక్కువగాని బృందావనమందు మెత్తని తలిరులు పైఁబఱచిన పూఁబాన్పునందు యౌవనఫలమును అనుభవింపుము.

వ్యా.—సంభావ్యేతి.—యువానం తరుణమ్, అముం సుషేణం, భర్తారం, సంభావ్య మత్వా - పతిత్వే నాఙ్గీకృ త్యే త్యర్థః, మృదుప్రవాళోత్తరా ఉపరిప్రసారిత కోమలపల్లవా - పుష్పశయ్యా యస్మిన్ తస్మిన్, చైత్రరథాత్ కుబేరోద్యానవనాత్, అనూనే సమానే, బృన్దావనే బృన్దావననామకోద్యానే, హే సున్దరి, యౌవనస్య - శ్రీః ఫలం, నిర్విశ్యతాం భుజ్యతామ్.

———

అధ్యాస్య చామ్భఃపృషతోక్షితాని శైలేయగన్ధీని శిలాతలాని
కలాపినాం ప్రావృషి పశ్య నృత్తం కాన్తాసు గోవర్ధనకన్దరాసు. 51

టీక.—కించ = మఱియు, ప్రావృషి = వర్షర్తువునందు, కాన్తాసు = రమణీయములయిన, గోవర్ధ...సు - గోవర్ధన = గోవర్ధనగిరియొక్క - కన్దరాసు = గుహలయందు, అమ్బుః...ని - అమ్బుః = నీటియొక్క - పృషత = బొట్టులతో - ఉక్షితాని = చిలుకరింపఁబడిన, శై...ని - శైలేయ = శిలాజిత్తుయొక్క - గన్ధీని = తావిగలిగిన, శిలాతలాని = ఱాలమైప్రదేశములను, అధ్యాస్య = అధిష్ఠించి, కలాపినాం= నెమళ్లయొక్క, నృత్తం = ఆటను, పశ్య = చూడుము.

తా.—మఱియును, వర్షర్తువులో నీటిబొట్లు రాలినందున శిలాజతుపరిమళము వీచుచున్న రాతిబండలమీఁద కూర్చుండి రమణీయములయిన గోవర్ధనగిరి గుహలయందు నెమళ్లయొక్క నృత్తోత్సవమును విలోకింపుము.

వ్యా.—అధ్యా స్యే.—కించ, ప్రావృషి వర్షాసు * 'స్త్రియాం ప్రావృట్ స్త్రియాం భూమ్ని వర్షా' ఇత్యమరః, కాన్తాసు మనోహరాసు, గోవర్ధన స్యాద్రేః - కన్దరాసు * 'దరీ తు కన్దరో వా స్త్రీ' త్యమరః, అమ్బసః - పృషతైః బిన్దుభిః - ఉక్షితాని సిక్తాని - శిలాయాం భవం శైలేయం * 'శిలాజతు చ శైలేయ మి'తి యాదవః - యద్వా - శిలాపుష్పాఖ్య ఓషధివిశేషః * కాలానుసార్య వృద్ధాశ్మపుష్ప శీతశివాని తు శైలేయ మి'త్యమరః * 'శిలాయా ఢ'ఇ త్యత్ర 'శిలాయా' ఇతి యోగవిభాగా దివార్థే ఢప్రత్యయః - తద్గన్ధ వన్తి శైలేయగన్ధీని, శిలాతలాని, అధ్యాస్య అధిష్ఠాయ, కలాపినాం బర్హిణాం, నృత్తం పశ్య.

నృపం త మావ ర్తమనోజ్ఞనాభిః సా వ్యత్యగా దన్యవధూ ర్భవిత్రీ
మహీధరం మార్గవశా దుపేతం స్రోతోవహా సాగరగామినీవ. 52

టీక.—ఆవ...భిః - ఆవర్త = నీటిసుడివలె - మనోజ్ఞ = రమణీయమైన - నాభిః = పొక్కిలిగలట్టిదియు, అన్యవధూః - అన్య = మఱియొకనికి - వధూః = భార్య, భవిత్రీ = కాఁగలదియు, (అయిన), సా = ఆయిందుమతి, తం నృపం = ఆరాజును, సాగరగామినీ - సాగర = సముద్రమునుగూర్చి - గామినీ = పోవుచుండు, స్రోతోవహా = నది, మార్గవశాత్ = మార్గాధీనతవలన, ఉపేతం = ప్రాప్తించిన, మహీధర మివ = కొండనుంబోలె, వ్యత్యగాత్ = కడచిపోయెను.

తా.—సముద్రమున కేఁగునట్టినది దారిలో ప్రాప్తించిన కొండను ఎట్లు తలఁగి పోవునో అట్లే నీటిసుడివంటి యందంపుఁ బొక్కిలిగల దైన యాయిందుమతి మఱియొకనికి భార్య కాఁగలదై ఆసుషేణమహారాజును కడచి పోయెను.

వ్యా.—నృప మితి.—ఆవర్తః ఉదకభ్రమః * 'స్యా దావర్తోఽమ్భసాం భ్రమః' ఇ త్యమరః - ఆవర్త ఇవ మనోజ్ఞా నాభి ర్యస్యా సా - ఇదం చ నదీసామ్యార్థ ము

క్తమ్, అన్యవధూః అన్యస్య పత్నీ, భవిత్రీ భావినీ, సా కుమారీ, తం నృపం, సాగరగామినీ సాగరం గచ్ఛన్తీ, స్రోతోవహా నదీ, మార్గవశా, దుపేతం ప్రాప్తం, మహీధరం పర్వత మివ, వ్యత్యగాత్ అతీత్య గతా.

అథాఙ్గదాశ్లిష్టభుజం భుజిష్యా
హేమాఙ్గదం నామ కళిఙ్గనాథమ్
ఆసేదుషీం సాదితశత్రుపక్షం
బాలా మబాలేన్దుముఖీం బభాషే. 53

టీక.—అథ = తర్వాత, భుజిష్యా = పరిచారకురాలు (సునంద), అఙ్గ...జం = అఙ్గద = బాహుపురులతో - ఆశ్లిష్ట = కట్టఁబడిన - భుజం = బాహువులుగలవానిని, సా...క్షం - సాదిత = తెగటార్పఁబడిన - శత్రుపక్షం - శత్రువర్గముగలవానిని, హేమాఙ్గదన్నామ = హేమాంగదుఁడను పేరి, కళిఙ్గనాథం = కళింగరాజును, ఆసేదుషీం = సమీపించినదానిని, అబాలేన్దుముఖీం - అబాల = సంపూర్ణుఁడైన - ఇన్దు = చంద్రుని వంటి - ముఖీం = ముఖముగలదానిని, బాలాం = కుమారిని ఇందుమతిని గూర్చి, బభాషే = పలికెను.

తా.—తర్వాత పరిచారిక సునంద వైరులను పరిమార్చినవాఁడును బాహుపురులు దాల్చి శోభించుచున్నవాఁడును అయిన కళింగరాజును హేమాంగదుఁ డను పేరి వానిని సమీపించియున్న యాపూర్ణచంద్రానన కుమారిని ఇందుమతిని గూర్చి యిట్లు వక్కాణించెను.

వ్యా.—అ థేతి.—అథ భుజిష్యా కిఙ్కరీ సునన్దా * 'భుజిష్యా కిఙ్కరీ మతే' తి మాలాయుధః, అఙ్గదాశ్లిష్టభుజం కేయూరసన్నద్ధబాహుం, సాదితశత్రుపక్షం వినాశిత శత్రువర్గం, హేమాఙ్గదం నామ కళిఙ్గనాథం కళిఙ్గదేశాధిపతిమ్, ఆసేదుషీ మాసన్నాం, మబాలేన్దుముఖీం, బాలామ్ ఇన్దుమతీం బభాషే.

అసౌ మహేన్ద్రాద్రి సమానసారః
పతి ర్మహేన్ద్రస్య మహోదధే శ్చ
యస్య క్షరత్సైన్యగజచ్ఛలేన
యాత్రాసు యాతీవ పురో మహేన్ద్రః. 54

టీక.—అసౌ = ఈతఁడు మహే...రః—మహేన్ద్రాద్రి = మహేంద్రపర్వతమునకు - సమాన = తుల్యమయిన - సారః = దార్ఢ్యముకలవాఁడు, మహేన్ద్రస్య = మహేంద్రపర్వతమునకును, మహోదధేశ్చ = మహాసముద్రమునకును, పతిః = దొర, యస్య = ఎవనియొక్క, యాత్రాసు = గెలుపుప్రయాణములందు, క్షు...న—క్షరత్ = మదమును స్రవించుచుండెడి - సైన్య = దండులోని - గజ = ఏనుఁగులయొక్క - ఛలేన = మిషచేత, మహేన్ద్రః = మహేంద్రపర్వతము, పురః = ముందు, యాతీవ = పోవుచున్నట్లుండునో.

తా.— ఈరాజు మహేంద్రపర్వతముతో సమానమయిన దార్ఢ్యము కలవాఁడు. ఈయనకు మహేంద్రమే గిరిదుర్గంబును, మహాసముద్రమే జలదుర్గంబును గా నున్నవి; ఈతని జైత్రయాత్రలలో ముందు నడచు సేనాగజముల యౌన్నత్యమును చూడఁగా మహేంద్ర పర్వతమే ముందునడచుచున్నదా యనున ట్లుండును.

వ్యా.—అసా వితి.—మహేన్ద్రాద్రేః సమానసారః తుల్యస్థేమా, అసౌ హేమాఙ్గదః మహేన్ద్రస్య తన్నామ్నః కులపర్వతస్య, మహోదధేశ్చ, పతిః స్వామీ, మహేన్ద్రాద్రిమహోదధీ ఏవ అస్య గిరిజలదుర్గే ఇతి భావః; యస్య యాత్రాసు జైత్రయాత్రాసు, క్షరతాం మదస్రావిణాం - సైన్యగజానాం - ఛలేన వ్యాజేన, మహేన్ద్రః అద్రిః పురోఽగ్రే యాతీవ; అద్రికల్పా అస్య గజా ఇతి భావః.

జ్యాఘాతరేఖే సుభుజో భుజాభ్యాం
బిభర్తి యశ్చాపభృతాం పురోగః
రిపుశ్రియాం సాఞ్జనబాష్పసేకే
బన్దీకృతానా మివ పద్ధతీ ద్వే. 55

టీక.—సుభుజః = మంచి బాహువులుగలవాఁడును, చాపభృతాం = విలుకాండ్రలో, పురోగః = ముందునడుచువాఁడును, (అయిన), యః = ఏ హేమాంగదమహారాజు, బన్దీకృతానాం = ఖయిదీలుగాఁజేయఁబడిన, రిపుశ్రియాం = శత్రులక్ష్మలయొక్క, సా...కే - సాఞ్జన = కాటుకతోఁగూడిన - బాష్ప = కన్నీళ్లయొక్క - సేకే = ఓడికలుగలిన, పద్ధతీ ఇవ స్థితే = దారులో యన్నట్లున్నట్టి, ద్వే = రెండైన, జ్యా...ఖే - జ్యా = అల్లెలయొక్క - ఘాత = దెబ్బలయొక్క - రేఖే = రేఖలను, భుజాభ్యాం = బాహువులచేత, బిభర్తి = ధరించుచున్నాఁడో.

తా.—బాహుశాలియు విలుకాండ్రలో శ్రేష్ఠుఁడును అయిన యీ రాజు సవ్యసాచి, గాన రెండుబాహువులందును నారిదెబ్బలవల్ల రేఖలను దాల్చి యున్నాఁడు. ఆ రేఖలు ఈతఁడు బలాత్కారమున బంది తెచ్చిన శత్రులక్ష్ముల కాటుకకన్నీటితోడి రెండు దారు

లో యన నొప్పుచున్నవి. శత్రులక్ష్ములను గ్రాహుబలముననే తెచ్చినందున ఆబాహువుల మీఁదనే ఏర్పడిన వారిదెబ్బల నల్లగీఱలు వారికాటుక కన్నీటితోడిదారులుగా ఉత్ప్రేక్షింపఁబడినవి.

వ్యా.—జ్యాఘాతేతి.—సుభుజః, చాపభృతాం ధనుర్ధరాణాం, పురోగః అగ్రేసరః, యః, హేమాఙ్గదః, బన్దీకృతానాం ప్రగ్రహీకృతానామ్ * 'ప్రగ్రహోపగ్రహౌ బన్ద్యామి' త్యమరః, రిపుశ్రియాం, సాఞ్జనః బాష్పసేకో యయో స్తే కజ్జలమిశ్రాశ్రుసిక్తే ఇత్యర్థః, పద్ధతీ ఇవ, ద్వే, జ్యాఘాతానాం మౌర్వీకిణానాం - రేఖే రాజీ, భుజాభ్యాం బిభర్తి; ద్వివచనా త్సవ్యసాచిత్వం గమ్యతే, రిపుశ్రియాం భుజాభ్యామేవ ఆహరణా త్తద్గతరేఖయో స్తత్పద్ధతిత్వేన ఉత్ప్రేక్షా, తయోః శ్యామత్వాత్ సాఞ్జనాశ్రుసేకోక్తిః.

యమాత్మనః సద్మని సన్నికృష్టో
మన్ద్రధ్వనిత్యాజితయామతూర్యః
ప్రాసాదవాతాయనదృశ్యవీచిః
ప్రబోధయత్యర్ణవ ఏవ సుప్తమ్. 56

టీక.—ఆత్మనః = తనయొక్క, సద్మని = ఇంట, సుప్తం = శయనించిన, యం = ఏహేమాంగదమహారాజును, సన్నికృష్టః = చెంతనున్నవాఁడును, ప్రాసా...చిః- ప్రాసాద = మేడలయందలి-వాతాయన = కిటికీలచేత-దృశ్య = చూడఁదగిన - వీచిః = అలలుగలవాఁడును, మన్ద్ర...ర్యః - మన్ద్ర = గంభీరమయిన - ధ్వని = శబ్దముచేత - త్యాజిత = మాన్పఁబడిన - యామ = జాముయొక్క - తూర్యః = వాద్యముగలవాఁడును, (అయిన), అర్ణవ ఏవ = సముద్రుఁడే, ప్రబోధయతి = మేలుకొలుపుచున్నాఁడో.

తా.—ఈరాజును, ఇంటిచెంతనే యుండువాఁడును, ఇతనిమేడల కిటికీలనుండి అగపడెడు కరుళ్లు గలవాఁడును, జాముజామునకు వాయింపఁబడు వాద్యములను తనగంభీరంపు మ్రోఁతచేత మించువాఁడును, అయిన మహాసముద్రుఁడే, నిద్రనుండి మేలుకొలుపును:— సముద్రునికి నయితము సేవ్యుఁడు, ఇతరులకు సేవ్యుఁడని చెప్పవలయునా - అనుట.

వ్యా.—య మితి.—ఆత్మనః, సద్మని గృహే, సుప్తం, యం హేమాఙ్గదం, సన్నికృష్టః గృహసమీపస్థః, అత ఏవ, ప్రాసాదవాతాయనైః సౌధగవాక్షైః - దృశ్యవీచిః పరిదృశ్యమాన తరఙ్గః, మన్ద్రేణ గమ్భీరేణ - ధ్వనినా - త్యాజితః విసర్జితః -యామస్య తూర్యః ప్రహరావసానసూచకవాద్యం - యేన సః తథోక్తః * 'గంభీరే మన్ద్ర

స్తు గవ్యాభరే' -'ద్వౌ యామప్రహరౌ సమౌ' వి'తి చామరః, అగ్నన ఏవ ప్రబోధయతి, అగ్నవ స్యైవ తూర్యకారత్వా త్తద్వైయర్థ్యం; సముద్ర స్యాప సేవ్యః కిము తాం స్యేపా మితి భావః.

అనేన సాకం విహరామ్బురాశే స్తీరేషు తాళీవన మర్మరేషు
ద్వీపాన్తరానీతలవఙ్గపుష్పై రపాకృతస్వేదలవా మరుద్భిః. 57

టీక.—అనేన సాకం = ఈయనతోఁగూడ, తాళీ...షు - తాళీ = తాటిచెట్లయొక్క - వన = అడవులచేత - మర్మరేషు = మరమరయని ప్రోగాయుచుండునట్టివైన, అమ్బురాశేః = సముద్రముయొక్క, తీరేషు = గట్టులయందు, ద్వీపా...ష్పైః - ద్వీపాన్తర = వేఱుదీవులనుండి - ఆనీత = తేఁబడిన - లవఙ్గపుష్పైః = దేవకుసుమములుగల, మరుద్భిః = తెమ్మెరలచేత, అపా...వా సతీ - అపాకృత = పోఁగొట్టఁబడిన - స్వేద లవా సతీ = చెమట బొట్టులుకలదానవై, త్వం = నీవు, విహర = క్రీడింపుము.

తా.—తాటియడవులు మరమర యని మ్రోయుచుండెడు సముద్రతీర భూముల యందు తెమ్మెరలు వెలిదీవులనుండి లవంగపుష్పములను తెచ్చి వానిచే పరిమళించుచు నీ నెమ్మేని క్రొంజెమరును హరించుచుండ, ఈరాజుతోఁగూడ విహారములు సల్పుము.

వ్యా.—అనేనేతి —అనేన రాజ్ఞా, సాకం సహ * 'సార్ధం తు సాకం సత్రా సమం స' హే'త్యమరః, తాళీవనైః - మర్మరేషు మర్మ రతి ధ్వనత్సు * 'అథ మర్మరః స్వనితే వస్త్రపర్ణానా' మి' త్యమరవచనా ద్గుణ పర స్యాపి మర్మరశబ్దస్య గుణిపరత్వం ప్రయోగా దవసేయమ్, అమ్బురాశేః, స్తీరేషు, ద్వీపాన్తరేభ్యః - ఆనీతాని - లవఙ్గపుష్పాణి దేవకుసుమాని యేషు తైః * 'లవఙ్గం దేవకుసుమ' మి'త్యమరః, మరుద్భిః వాతైః, అపాకృతాః ప్రశమితాః - స్వేదస్య-లవాః బిన్దవో యస్యాః సా తథా భూతా సతీ, త్వం, విహర క్రీడాం కురు.

ప్రలోభితాఽప్యాకృతిలోభనీయా విదర్భరాజావరజా తయైవమ్
తస్మా దపావర్తత దూరకృష్టా నీత్యేవ లక్ష్మీః ప్రతికూలదైవాత్. 58

టీక.— ఆకృతి...యా = రూపముచేత - లోభనీయా = ఆకర్షింపఁదగినదైన, విదర్భరాజావరజా - విదర్భరాజ = భీమరాజుయొక్క - అవరజా = చెల్లలయిన దమయంతి, తయా = ఆసునందచేత, ఏవం = ఈవిధముగ, ప్రలోభితాఽపి = ప్రోత్సహింపఁబడినదైనను, నీత్యా = పురుషకారముచేత, దూరకృష్టా - దూర = దూరముగ - కృష్టా = తేఁబడిన, లక్ష్మీః = సిరి, ప్ర...వ - ప్రతికూల = విరుద్ధమైన -

దైవా దివ = దైవముగలవానినుండియుంబోలె, తస్మాత్ = ఆ హేమాంగదరాజునుండి, అపావర్తత = తొలఁగిపోయెను.

తా.—రమణీయాకృతిని మెచ్చునదైనను ఇందుమతి సునందచేత ప్రోత్సహింపఁబడియును, ఆ రాజును వరింపక అవలి కరిగినది; అది - పురుషప్రయత్నముచేత దూరమునుండి తేఁబడినదయ్యును సిరి పుణ్యహీనునికి పట్టక తొలఁగిపోయినట్లుగా - ఉండెను.

వ్యా.—ప్రలోభి తేతి.—ఆకృత్యా రూపేణ - లోభనీయా ఆకర్షణీయా - న తు వర్ణనామాత్రేణే త్యర్థః, విదర్భరాజస్య అవరజా భోజానుజా ఇన్దుమతీ, తయా సునన్దయా, ఏవం, ప్రలోభితాఽపి ప్రచోదితాఽపి, నీత్యా పురుషకారేణ, దూర కృష్టా దూర మానీతా, లక్ష్మీః, ప్రతికూలం దైవం యస్య తస్మా త్పుంస ఇవ, తస్మా ద్ధేమాఙ్గదా, దపావర్తత ప్రతినివృత్తా.

అథోరగాఖ్యస్య పురస్య నాథం
దౌవారికీ దేవసరూప మేత్య
ఇత శ్చకోరాక్షి విలోకయేతి
పూర్వానుశిష్టాం నిజగాద భోజ్యామ్. 59

టీక.—అథ = తర్వాత, దౌవారికీ = ద్వారపాలకురాలు సునంద, దేవసరూపం = వేలుపులతో సమానుని, ఉరగాఖ్యస్య = సర్పనామముగల, పురస్య = (నాగ) పురముయొక్క, నాథం = ప్రభువును, ఏత్య = సమీపించి, హే చకోరాక్షి = చకోర నేత్రములవంటి నేత్రములుగల ఓయిందుమతీ, ఇతః = ఇటు, విలోకయ = చూడుము, ఇతి = అని, పూర్వానుశిష్టాం - పూర్వ = ముందుగా - అనుశిష్టాం = హెచ్చరింపఁబడిన, భోజ్యాం = ఇందుమతినిగూర్చి, నిజగాద = పలికెను.

తా.—తర్వాత సునంద దేవతలతో సమానమయిన రూపసంపదకలవానిని నాగపురాధీశ్వరుని సమీపించి ఇందుమతిని 'ఓ చకోరలోచనా ఇటు చూడుము' అని ముందుగా హెచ్చరించి యిట్లు పలికెను.

అ థేతి.—అథ, ద్వారే నియుక్తా దౌవారికీ సునన్దా, * 'తత్ర నియుక్తః' ఇతి ఠక్ప్రత్యయః * 'ద్వారాదీనాం చే'త్యైజాగమః ఔకారః, దేవసరూపం దేవతుల్యమ్, ఉరగాఖ్యస్య పురస్య పాణ్డ్యదేశే కాయకుశాఖ్య నదీ తీరవర్తినః నాగపురస్య, నాథ, మేత్య ప్రాప్య, హే చకోరాక్షి, ఇతో, విలోకయేతి, పూర్వానుశిష్టాం పూర్వ ముక్తాం, భోజస్య రాజ్ఞోఽపత్యం స్త్రీ భోజ్యా - తా మిన్దుమతీం * 'క్రౌడ్యాదిభ్య శ్చే'

త్యత్ర * 'భోజాత్ క్షత్త్రియ' ఇ త్యుపసంఖ్యానాత్ ష్యఙ్, *'యఙశ్చా బి'తి చాప్, నిజగాద; ఇతో విలోకయేతి పూర్వ ముక్త్వా పశ్చా ద్వక్తవ్యం నిజగాదే త్యర్థః.

పాణ్డ్యోఽయ మంసార్పితలమ్బహారః క్లృప్తాఙ్గరాగో హరిచన్దనేన
ఆభాతి బాలాతపరక్తసానుః సనిర్ఝరోద్గార ఇ వాద్రిరాజః. 60

టీక.—అంసా...రః - అంస = భుజశిరస్సులయందు - అర్పిత = ఉంపఁబడిన- లమ్బ=వ్రేలుచుండెడి - హారః = ముత్తెపుఁ బేరులుగలవాఁడును, హరిచన్దనేన=గోశీర్షమను చందనముచేత, క్లృప్తాఙ్గరాగః - క్లృప్త = చేయఁబడిన - అఙ్గరాగః = మైపూఁతకలవాఁడును, (అయిన), అయం = ఈ, పాణ్డ్యః = పాండుదేశాధీశుఁడు, బాలా...నుః-బాలాతప= లేఁతయెండచేత - రక్త = ఎఱ్ఱనైన - సానుః = చఱియలుకలిగినదైన, సనిర్ఝరోద్గారః= సెలయేళ్ల వెల్లికలతోడి, అద్రిరాజ ఇవ = పర్వతశ్రేష్ఠమువలె, ఆభాతి = ప్రకాశించుచున్నాఁడు.

తా.—బుజములయందు ధరింపఁబడి వ్రేలుచున్న ముత్యాలపేరులు గలిగి గోశీర్షమను పేరి చందనముతో చేయఁబడిన మైపూఁతం దాల్చి యీపాండ్యరాజు లేయండచే నెఱ్ఱనయిన చఱియలతోను కొండవాఁకల వెల్లికలతో ఒప్పుచున్న పర్వతశ్రేష్ఠమువలె ప్రకాశించుచున్నాఁడు.

వ్యా.—పాణ్డ్య ఇతి.—అంసయోరర్పితాః న్యస్తాః - లమ్బన్త ఇతి లమ్బాః - హారాః యస్య సః, హరిచన్దనేన గోశీర్షాఖ్యేన చన్దనేన * 'తిలపర్ణీ తు గోశీర్షం హరిచన్దన మస్త్రియా మి'త్యమరః, క్లృప్తాఙ్గరాగః సిద్ధానులేపనః, అయం పాణ్డూనాం జనపదానాం రాజా పాణ్డ్యః - జనపదేతి సూత్రే * 'పాణ్డో ర్డ్యణ్వక్తవ్య' ఇతివచనాత్ డ్యణ్, బాలాతపేన - రక్తాః అరుణాః - సానవో యస్య సః, సనిర్ఝరోద్గారః ప్రవాహస్యన్దనసహితః * 'ప్రవాహో నిర్ఝరో ఝర ఇ' త్యమరః, అద్రిరాజ ఇవ ఆభాతి.

విన్ధ్యస్య సంస్తమ్భయితా మహాద్రే
ర్నిశ్శేషపీతోజ్ఝిత సిన్ధురాజః
ప్రీత్యాఽశ్వమేధావభృథార్ద్రమూర్తేః
సౌస్నాతికో యస్య భవ త్యగస్త్యః. 61

టీక.—విన్ధ్యస్య = వింధ్యమను పేరి, మహాద్రేః = గొప్పకొండకు, సంస్తమ్భయితా = నివారకుఁడును, నిశ్శే...జః - నిశ్శేష = మిగులులేకుండ - పీత = త్రాగఁ

బడి - ఉజ్ఝిత = విడువఁబడిన - సిన్ధురాజః = మహాసముద్రుఁడు కలవాఁడును, (అయిన), అగస్త్యః = అగస్త్యుఁడు, అశ్వ... ర్తేః - అశ్వమేధ = అశ్వమేధయాగముయొక్క - అవభృథ = దీక్షాంతకర్మమునందు - ఆర్ద్ర = తడిసియున - మూర్తేః = శరీరముగల, యస్య = ఏపాండ్యునికి, ప్రీత్యా = స్నేహముచేత, సౌస్నాతికః = మంచిస్నానమును అడుగువాఁడు, భవతి = అగునో.

తా.—మహాపర్వతమయిన వింధ్యమును ఎదుగనీకుండ ఆఁపినవాఁడును మహాసముద్రము నంతయు త్రాగి మరల విడిచినవాఁడును అయిన యగస్త్యమహాముని ఈరాజునకు అశ్వమేధ దీక్షాంతస్నానము కాఁగానే ప్రీతితో ఇతనిని 'నీవు సుఖముగా స్నానమయినదా?' అని ప్రశ్న చేయువాఁడు.

వ్యా.—విన్ధ్యస్యేతి.—విన్ధ్యస్య విన్ధ్యాఖ్యస్య మహాద్రేః - తపనమార్గనిరోధాయ వర్ధమానస్యేతి శేషః, సంస్తమ్భయితా నివారయితా, నిశ్శేషం పీతః - ఉజ్ఝితః పునస్త్యక్తశ్చ - సిన్ధురాజః సముద్రో - యేన సః, అగస్త్యః, అశ్వమేధస్య - అవభృథే దీక్షాన్తే కర్మణి *'దీక్షాన్తోఽవభృథో యజ్ఞ' ఇత్యమరః - ఆర్ద్రమూర్తేః స్నాతస్యేత్యర్థః, యస్య పాణ్డ్యస్య, ప్రీత్యా స్నేహేన, న తు దాక్షిణ్యేన, సుస్నాతం పృచ్ఛతీతి సౌస్నాతికః భవతి *'పృచ్ఛతౌ సుస్నాతాదిభ్య' ఇత్యుపసంఖ్యానాత్ ఠక్.

అస్త్రం హరాదాప్తవతా దురాపం
యేన న్ద్రలోకావజయాయ దృప్తః
పురా జనస్థానవిమర్దశఙ్కీ
సంధాయ లఙ్కాధిపతిః ప్రతస్థే. 62

టీక.—పురా = పూర్వము, జన...శ్కీ - జనస్థాన = ఖరాలయమునకు - విమర్ద - ఉపద్రవమును - శఙ్కీ = ఊహించువాఁడై, దృప్తః = గర్వితుఁడైన, లఙ్కాధిపతిః = రావణుఁడు, దురాపమ్ = దుర్లభమైన, అస్త్రం = బ్రహ్మశిర మను పేరి యస్త్రమును, హరాత్ = శివునివలన, ఆప్తవతా = పొందిన, యేన = ఏపాండ్యునితో, సంధాయ = సంధిచేసికొని, ఇన్ద్ర...య -ఇన్ద్రలోక = స్వర్గముయొక్క - అపజయాయ = గెలుపుకొఱకు, ప్రతస్థే = తరలెనో.

తా.—పూర్వము ఇంద్రవిజయార్థము స్వర్గముమీఁదికి దండెత్తిపోవువాఁడై రావణాసురుఁడు బ్రహ్మశిర మను దుర్లభాస్త్రమును శివునివలనం బడసిన యీపాండ్యరాజు ఖరాలయమైన జనస్థానము నాక్రమించు నని భయపడినవాఁడై గర్వితుఁ డయ్యును ఈయనతో సంధిచేసికొని మఱి తరలెను.

వ్యా.—అస్త్రమితి.—పురా పూర్వం, జనస్థానస్య ఖరాలయస్య - విమర్ద శఙ్కీ ఉపప్లవశఙ్కీ, లఙ్కాధిపతిః రావణః, దురాపం దుర్లభం, మస్త్రం బ్రహ్మశిరో నామకం, హరాదీశ్వరాత్, ఆప్తవతా, యేన పాణ్డ్యేన, సన్ధాయ సన్ధిం కృత్వా, ఇన్ద్రలోకాప జగామ ఇన్ద్రలోకం జేతుం, ప్రతస్థే; ఇన్ద్రవిజయినో రావణ స్యాపి విజేతే త్యర్థః.

అనేన పాణౌ విధివద్గృహీతే మహాకులీనేన మహీవ గుర్వీ
రత్నానువిద్ధార్ణవమేఖలాయా దిశః సపత్నీ భవ దక్షిణస్యాః. 63

టీక.—మహాకులీనేన = గొప్పకులమందు పుట్టిన, అనేన = ఈ పాండ్యరాజుచేత, పాణౌ = నీచేయి, విధివత్ = శాస్త్రముప్రకారము, గృహీతే సతి = చేకొనఁబడినది కాఁగా, గుర్వీ = గొప్పదైన, మహీ ఇవ = భూమివలె, రత్నా...యాః - రత్న = మణులచేత - అనువిద్ధ = వ్యాప్తమైన - అర్ణవ = సముద్రమే - మేఖలాయాః = ఒడ్డాణము గాఁగలదైన, దక్షిణస్యా దిశః = దక్షిణదిక్కునకు, సపత్నీ = సవతివి, భవ = కమ్ము.

తా.—గొప్పకులమువాఁడయిన యీపాండ్యరాజును యథావిధిగా వివాహమైనీవు గొప్పదయిన భూమివలె రత్నములతో వ్యాప్తమయిన సముద్రమే ఒడ్డాణముగాఁగలదైన దక్షిణదిక్కునకు సవతివి గమ్ము.

వ్యా.—అనేనేతి — మహాకులీనేన మహాకులే జాతేన * 'మహాకులాదఞ్ఖఞౌ' ఇతి ఖఞ్ ప్రత్యయః, అనేన పాణ్డ్యేన, పాణౌ త్వదీయే, విధివత్ యథాశాస్త్రం, గృహీతే సతి, గుర్వీ గురుః * 'వోతో గుణవచనా'దితి ఙీష్, మహీవ, రత్నైః - అనువిద్ధో వ్యాప్తః - అర్ణవ ఏవ మేఖలా యస్యాః తస్యాః - ఇదం విశేషణం మహ్యామిన్దుమత్యాం చ యోజ్యం, దక్షిణస్యాః దిశః, సపత్నీ భవ; అనేన సపత్న్యన్తరాభావో ధ్వన్యతే.

తామ్బూలవల్లీపరిణద్ధపూగా స్వేలాలతాలిఙ్గితచన్దనాసు
తమాలపత్త్రాస్తరణాసు శశ్వత్ ప్రసీద రన్తుం మలయస్థలీషు. 64

టీక.— తామ్బూ...సు - తామ్బూలవల్లీ = తమలపుఁదీఁగలచేత - పరిణద్ధ = కౌఁగిలింపఁబడిన - పూగాసు = పోఁకచెట్లుకలవియు, ఏ...సు - ఏలాలతా = ఏలకితీఁగలచేత - ఆలిఙ్గిత = కౌఁగిలింపఁబడిన - చన్దనాసు = గంధపుమ్రాఁకులుకలవియు, తమా...సు - తమాల = చీఁకటిచెట్లయొక్క - పత్త్ర = ఆకులే - ఆస్తరణాసు = పఱపులుగాఁగలవియు, (అయిన), మలయస్థలీషు - మలయ = మలయపర్వతము

యొక్క - స్థలీషు = అకృత్రిమభూములయందు, శశ్వత్ = మాటిమాటికిని, రన్తుం = క్రీడించుటకు, ప్రసీద = అంగీకరింపుము.

తా.—తములపుఁదీఁగలు చుట్టుకొనియుండు పోఁకచెట్లును, ఏలకితీఁగలు అల్లుకొనియుండు గందపుమ్రాఁకులును, చీఁకటియాకుల పఱపులును, గలవైన మలయపర్వతస్థలములయందు తఱచుగా క్రీడించుటకు ఇచ్ఛగింపుము.

వ్యా.—తామ్బూల్లేతి.—తామ్బూలవల్లీభిః - పరిణద్ధాః పరివద్ధాః - పూగాః క్రముకాః - యాసు తాసు * 'తామ్బూలవల్లీ తామ్బూలీ నాగవల్ల్యపి' ఇతి - 'ఘోణ్టా తు పూగః క్రముక' ఇతి చామరః, ఏలాలతాభిః ఆలిఙ్గితాః - చన్దనాః మలయజాః - యాసు తాసు * 'గన్ధసారో మలయజో భద్రశ్రీశ్చన్దనోఽస్త్రియా మి' త్యమరః, తమాలస్య తాపిఞ్ఛస్య - పత్రాణ్యే స్తరణాని - యాసు తాసు * 'కాలస్కన్ధ స్తమాలః స్యా త్తాపిఞ్ఛోఽపి' త్యమరః, మలయస్థలీషు, శశ్వత్ ముహు ర్ముహుః - సదా వా, రన్తుం, ప్రసీద అనుకూలా భవ.

ఇన్దీవరశ్యామతను ర్నృపోఽసౌ
త్వం రోచనాగౌరశరీరయష్టిః
అన్యోన్యశోభాపరివృద్ధయే వాం
యోగ స్తటిత్తోయదయో రివాస్తు. 65

టీక.—అసౌ = ఈ, నృపః = రాజు, ఇన్దీ...నుః - ఇన్దీవర = నల్లగలువవలె-శ్యామ = నల్లనైన - తనుః = మేనుకలవాఁడు, త్వం = నీవు, రోచ...ష్టిః - రోచనా = గోరజమువలె - గౌర = పచ్చనైన - శరీర యష్టిః = దండమువంటి మేనుగలదానవు, తటిత్ తోయదయో రివ = మెఱపు మొగిళులకుంబోలె, వాం = మీకిరువురకు, యోగః = కూడిక, అన్యో...యే - అన్యోన్య = ఒండొరుల - శోభా = కాంతియొక్క - పరివృద్ధయే = పెంపునకు, అస్తు = అగును.

తా.—నల్లగలువవంటి చామనచాయవాఁడు ఈయన, గోరోచనమువంటి పచ్చనిదానవు నీవు; మీ యిరువురకూడిక మెఱపునకును మేఘమునకును కూడికవలె ఒండొరుల శోభను పెంచునట్టిది అగును.

వ్యా.—ఇన్దీవ రేతి.—అసౌ నృపః, ఇన్దీవరశ్యామతనుః, త్వం రోచ నేవ గోరోచ నేవ - గౌరీ శరీరయష్టిః యస్యాః సా, అతః, తటిత్తోయదయోః విద్యున్మేఘయో రివ, వాం యువయోః, యోగః సమాగమః, అన్యోన్యశోభాయాః-పరివృద్ధయే, అస్తు స్యాత్.

స్వసు ర్విదర్భాధిపతే స్తదీయో లేభేఽన్తరం చేతసి నోపదేశః,
దివాకరాదర్శనబద్ధకోశే నక్షత్రనాథాంశు రి వారవిన్దే. 66

టీక.—విదర్భాధిపతేః = విదర్భరాజుయొక్క, స్వసుః = చెల్లెలియొక్క, చేతసి = మనస్సునందు, తదీయః = ఆసునందదియైన, ఉపదేశః = వాక్యము, దివా...శే = దివాకర = సూర్యునియొక్క - అదర్శన = అగపడుటలేమిచేత - బద్ధ = కట్టఁబడిన - కోశే = మొగ్గగల, అరవిన్దే = కమలమునందు, నక్ష...వ - నక్షత్రనాథ= చంద్రునియొక్క - అంశు రివ=కిరణమువలె, అన్తరం=అవకాశమును, న లేభే = పొందదాయెను.

తా.—సునంద చేసిన యీయుపదేశము - సూర్యునిం గననందున ముణుంచుకొనియున్న తామరయందు చంద్రునికిరణమువోలె - ఇందుమతిమనస్సులోనికి చొరదాయెను.

వ్యా.—స్వసు రితి.—విదర్భాధిపతే ర్భోజస్య, స్వసు రిన్దుమత్యాః, చేతసి చిత్తే, తదీయః తస్యాః అయం సునన్దాసంబన్ధీ, ఉపదేశః వాక్యం, దివాకరస్య అదర్శనేన - బద్ధకోశే ముకుళితే, అరవిన్దే, నక్షత్రనాథాంశుః చన్ద్రికిరణ ఇవ, అన్తర మవకాశం, న లేభే న ప్రాప.

సంచారిణీ దీపశిఖేవ రాత్రౌ
యం యం వ్యతీయాయ పతింవరా సా
నరేన్ద్రమార్గాట్ట ఇవ ప్రపేదే
వివర్ణభావం స స భూమిపాలః. 67

టీక.—పతింవరా — మగనివరించెడి, సా = ఆయిందుమతి, రాత్రౌ = రాత్రియందు, సంచారిణీ = సంచరించుచుండెడి, దీపశిఖేవ = దీపజ్వాలవలె, యం యం = ఏయేరాజును, వ్యతీయాయ = కడచిపోయెనో, స సః = ఆ యా, భూమిపాలః= రాజు, నరే..ఇవ - నరేన్ద్రమార్గ = రాజవీధియందలి - అట్ట ఇవ = అట్టాలకమువలె, వివర్ణభావం = విచ్ఛాయత్వమును - చీఁకటికమ్ముటను, ప్రపేదే = పొందెను.

తా.—రాత్రి రాజవీథివెంట దీపముం గొనిపోయిన, దానిజ్వాల యేయే యట్టాలకమును దాఁటిపోవునో ఆయాయట్టాలకము వెంటనే చీఁకటిలో మునుంగునట్లు, ఈ తీరున ఇందుమతి మగని వరించుటకై యేయేరాజును కడచి పోయెనో ఆ యా రాజు ముఖము విచ్ఛాయ మాయెను.

వ్యా.—సంచారిణీతి.—పతింవరా సా ఇన్దుమతీ, రాత్రౌ, సంచారిణీ దీపశిఖేవ యం యం భూమిపాలం, వ్యతీయాయ అతీత్య గతా, సః సః భూమిపాలః సర్వ ఇత్యర్థః

* 'నిత్యవీప్సయో' రితి వీప్సాయాం ద్విర్వచనం, నరేన్ద్రమార్గే రాజపథే - అట్టః క్షౌమాఖ్యో గృహభేద ఇవ * 'స్యాదట్టః క్షౌమమస్త్రియామి' త్యమరః, వివర్ణభావం విచ్ఛాయత్వమ్ - అట్టస్తు తమోవృతత్వం, ప్రపేదే ప్రాప.

తస్యాం రఘోః సూనురుపస్థితాయాం
వృణీత మాం నేతి సమాకులోఽభూత్
వామేతరః సంశయమస్య బాహుః
కేయూరబన్ధోచ్ఛ్వసితైర్నునోద. 68

టీక.—తస్యామ్ = ఆయిందుమతీదేవి, ఉపస్థితాయాం సత్యాం = సమీపించినది కాఁగా, రఘోః = రఘుమహారాజుయొక్క, సూనుః = కొడుకు (అజమహారాజు), (మాం = నన్ను,) వృణీత = వరించునో, న వా = వరింపదో, ఇతి = ఇటని, సమాకులః = సంశయపడినవాఁడై, అభూత్ = ఆయెను; అస్య = వానియొక్క, వామేతరః = కుడిదైన, బాహుః = భుజము, కేయూ...తైః - కేయూరబన్ధ = అంగదస్థానము యొక్క - ఉచ్ఛ్వసితైః = అదరుటలచేత, సంశయం = సందేహమును, నునోద = పోఁగొట్టెను.

తా.—ఇందుమతి సమీపింపఁగానే అజమహారాజు తన్ను వరించునో లేదో అని సంశయపడెను. అంతలో అతని కుడిభుజమున అంగదస్థానము అదరుటచే ఆసంశయము తీరెను.—కుడిభుజ మదరుట శుభము గాన తన్నే వరించు నని యూహించుకొనెను- అని భావము.

వ్యా.—తస్యామితి తస్యామ్ ఇన్దుమత్యామ్, ఉపస్థితాయాం సత్యాం, రఘోః సూనుః అజః, మాం వృణీత వా న వేతి, సమాకులః సంశయితః, అభూత్, అథ అస్య, వామేతరః వామాదితరః దక్షిణః, బాహుః, కేయూరం బధ్యతే అత్రేతి కేయూరబన్ధః అఙ్గదస్థానం - తస్య ఉచ్ఛ్వసితైః స్ఫురణైః, సంశయం నునోద.

తం ప్రాప్య సర్వావయవానవద్యం
వ్యావర్తతాన్యోపగమాత్ కుమారీ;
న హి ప్రఫుల్లం సహకారమేత్య
వృక్షాన్తరం కాఙ్క్షతి షట్పదాలీ. 69

టీక.—కుమారీ = ఆకన్య, సర్వా...ద్యం - సర్వ = సమస్తములయిన - అవయవ = అవయవములయందు - అనవద్యం = దోషరహితుఁడైన, తం = ఆయజమహా

రాజును, ప్రాప్య = సమీపించి, అన్యోపగమాత్ - అన్య = మఱియొక రాజుయొక్క - ఉపగమాత్ = సమీపించుటనుండి, వ్యవర్తత = నివర్తిలెను, న హి — అట్లరయే గదా, షట్పదాళీః - షట్పద = తుమ్మెదల - ఆళీః = బారు, ప్రఫుల్లం = వికసించిన, సహకారం = తీయమామిడిని, ఏత్య = చేరి, వృక్షాన్తరం = మఱియొక చెట్టును, న కాఙ్క్షతి = కోరదు.

తా.— ఆ పతింవర సర్వావయవశోభనుని అజమహారాజును సమీపించి మఱియొకనికడ కేఁగు తలంపును మానుకొనెను; ఎందుకనగా వికసించిన తీయమామిడిం జేరిన తుమ్మెదల బారు మఱియొక చెట్టుం గోరదుగదా.

వ్యా.— తమితి — కుమారీ ఇన్దుమతీ, సర్వేషు అవయవేషు అనవద్యమ్ అదోషం, తమ్ అజం, ప్రాప్య, అన్యోపగమాత్ రాజాన్తరోపగమాత్, వ్యవర్తత నివృత్తా, తథా హి, షట్పదాళీః షట్పదపఙ్క్తిః ప్రఫుల్లం వికసితం - పుష్పితమిత్యర్థః * 'ఫుల్ల వికసనే' - పచాద్యచ్ - ఫలతేస్తు ప్రఫుల్తమితి పఠితవ్యమ్ - అనుపసర్గాదితి నిషేధాత్ - ఇత్యన్యథా గుణధాతుపాఠ కాచిదనుపపత్తిరిత్యుక్తం ప్రాక్, సహకారం చూతమ్, ఏత్య ప్రాప్య * 'ఆమ్రశ్చూతో రసాలోఽసౌ సహకారోఽతిసౌరభః' ఇత్యమరః, వృక్షాన్తరం, న కాఙ్క్షతి, న హి సర్వోత్కృష్టలాభే సతి వస్త్వన్తరే స్పృహా స్యాదిత్యర్థః.

తస్మిన్ సమావేశితచిత్తవృత్తి మిన్దుప్రభామిన్దుమతీ మవేక్ష్య ।
ప్రచక్రమే వక్తుమనుక్రమజ్ఞా సవిస్తరం వాక్యమిదం సునన్దా. 70

టీ.— తస్మిన్ = ఆ యజమహారాజునందు, సమా... వేశిత = ఉంచఁబడిన - చిత్తవృత్తిం = మనోవ్యాపారము గలదియు, ఇన్దుప్రభామ్ - ఇన్దు = చంద్రుని యొక్క - ప్రభామ్ = కాంతివంటి కాంతిగలదియు, (అయిన), ఇన్దుమతీమ్ = ఇందుమతిదేవిని, అవేక్ష్య = చూచి, అనుక్రమజ్ఞా - అనుక్రమ = వరుసను - జ్ఞా = ఎఱింగిన, సునన్దా = సునంద, సవిస్తరమ్ = విరివితోడి, ఇదం వాక్యం = ఈ వాక్యమును, వక్తుం = చెప్పుటకు, ప్రచక్రమే = తొడంగెను.

తా.— చంద్రుని కాంతివలె ఆహ్లాదముసంగుచున్న దానిని అజమహారాజునందు మనస్సుంచినట్టి దానినగు ఇందుమతినిఁ జూచి వాక్యములయొక్క ముందు వెనుకల పాటును ఎఱింగినదైన యా సునంద యిట్లు చెప్పందొడంగెను.

వ్యా.— తస్మిన్నితి.— తస్మిన్ అజే, సమావేశితా సమ్మతా - చిత్తవృత్తిర్యస్యాస్తామ్, ఇన్దోః ప్రభేవ ప్రభా యస్యాస్తామ్ - ఆహ్లాదకత్వాదిన్దుసామ్యం - న తు స్వరూపతః, ఇన్దుమతీమ్, అవేక్ష్య, అనుక్రమజ్ఞా వాక్యపౌర్వాపర్యాభిజ్ఞా, సునన్దా, ఇదం వ

క్ష్యమాణం, సవిస్తరం సప్రపఞ్చం * 'ప్రథనే వావశబ్దే' ఇతి ఘఞో నిషేధాత్ 'ఋదోరప్' ఇతి అప్ప్రత్యయః * 'విస్తారో విగ్రహో వ్యాసః స తు శబ్దస్య విస్తరః' ఇత్యమరః, వాక్యం వక్తుం, ప్రచక్రమే ఉపచక్రమే.

ఇక్ష్వాకువంశ్యః కకుదం నృపాణాం
కకుత్స్థ ఇత్యాహితలక్షణోఽభూత్
కాకుత్స్థశబ్దం యత ఉన్నతేచ్ఛాః
శ్లాఘ్యం దధత్యుత్తరకోసలేన్ద్రాః. 71

టీక.— ఇక్ష్వాకువంశ్యః - ఇక్ష్వాకు = ఇక్ష్వాకువుయొక్క - వంశ్యః = వంశమునందుఁబుట్టినవాఁడు, నృపాణాం = రాజులలోపల, కకుదమ్ = శ్రేష్ఠుఁడు, ఆహితలక్షణః = గుణములచే ప్రసిద్ధుఁడు, కకుత్స్థ ఇతి = కకుత్స్థుఁడను రాజు, అభూత్ = ఉండెను; యతః = ఏకకుత్స్థరాజువలన, ఉన్నతేచ్ఛాః = గొప్పకోరిక గలవారు, శ్లాఘ్యం = ప్రసిద్ధమైన, కాకుత్స్థశబ్దం = కాకుత్స్థుఁడనెడి నామమును, దధతి = ధరించుచున్నారో.

తా.— పూర్వము, ఇక్ష్వాకువంశములో రాజశ్రేష్ఠుఁ డొకఁడు గుణములకు ప్రఖ్యాతుఁడు కకుత్స్థుఁడను వాఁడు ఉండెను. అప్పటినుండి అతనిసంతతివారయిన యుత్తరకోసల రాజులు దిలీపాదులు శ్లాఘ్యమయిన కాకుత్స్థనామమును గొప్పతనముకోసము వహించుచున్నారు.

వ్యా.— ఇక్ష్వాక్వితి.— ఇక్ష్వాకోర్మనుపుత్రస్య - వంశ్యః వంశే భవః, నృపాణాం కకుదం శ్రేష్ఠః * 'కకుచ్చ కకుదం శ్రేష్ఠే వృషాంసే రాజలక్ష్మణి' ఇతి విశ్వః, ఆహితలక్షణః ప్రఖ్యాతగుణః * 'గుణైః ప్రతీతే తు కృతలక్షణాహితలక్షణౌ' ఇత్యమరః, కకుది వృషాంసే తిష్ఠతీతి కకుత్స్థ ఇతి ప్రసిద్ధః కశ్చిద్రాజా, అభూత్, యతః, కకుత్స్థాదారభ్య, ఉన్నతేచ్ఛాః మహాశయాః * 'మహేచ్ఛస్తు మహాశయః' ఇత్యమరః, ఉత్తరకోసలేన్ద్రాః రాజానో దిలీపాదయః, శ్లాఘ్యం ప్రసిద్ధం, కకుత్స్థస్యాపత్యం పుమాన్ కాకుత్స్థః ఇతి, శబ్దం సంజ్ఞాం దధతి బిభ్రతి, తన్నామ సంస్పర్శోఽపి వంశస్య కీర్తికర ఇతి భావః; పురా కిల పురఞ్జయో నామ సాక్షాద్భగవతో విష్ణోరంశావతారః కశ్చిదైక్ష్వాకో రాజా దేవైః సహ సమయబన్ధేన దేవాసురయుద్ధే మహోక్షరూపధారిణో మహేన్ద్రస్య కకుది స్థిత్వా పినాకిలీలయా నిఖిలమసురకులం నిహత్య కకుత్స్థసంజ్ఞామలభతేతి పౌరాణికీ కథాఽనుసన్ధేయా; వక్ష్యతే చాయమర్థః ఉత్తరశ్లోకే.

మహేన్ద్రమాస్థాయ మహోక్షరూపం
యః సంయతి ప్రాప్తపినాకిలీలః
చకార బాణై రసురాఙ్గనానాం
గణ్డస్థలీః ప్రోషితపత్త్రరేఖాః. 72

టీక.—యః = ఏకకుత్స్థమహారాజు, సంయతి = యుద్ధములో, మహో...పం- మహోక్షు = ఆఁబోతుయొక్క - రూపం = ఆకారమువంటి యాకారముగలిగిన - మహేన్ద్రం = దేవేంద్రుని, ఆస్థాయ = ఎక్కి, ప్రాప్త...సన్ - ప్రాప్త = పొందఁబడిన - పినాకి = శివునియొక్క - లీలః సన్ = విలాసముగలవాఁడై, బాణైః = బాణములతో, అసురాఙ్గనానాం = దానవస్త్రీలయొక్క, గణ్డస్థలీః చెక్కిటిప్రదేశములను, ప్రోషి...ఖాః - ప్రోషిత = ఎడఁబాసిన - పత్త్రరేఖాః = మకరికాపత్త్రరేఖలుగలవానినిగా, చకార = చేసెను.

తా.—ఆఁబోతురూపము దాల్చిన యింద్రుని ఎక్కి ఆరాజు ఎద్దు నెక్కిన కొండవిలుకాఁడగు శివునివలె ప్రకాశించుచు యుద్ధములో బాణములు ప్రయోగించి అసురులను సంహరించుటచే వారి స్త్రీలకు చెక్కిళ్లయందు పత్త్రరచనలు లేకుండఁ జేసెను.

వ్యా.—మహేన్ద్ర మితి.— యః కకుత్స్థః, సంయతి యుద్ధే, మహాన్ ఉక్షా మహోక్షః * 'అచతు రే'త్యాదినా నిపాతః - తస్య రూప మివ రూపం యస్య తం, మహేన్ద్రమ్, ఆస్థాయ ఆరుహ్య, అత ఏవ, ప్రాప్తా - పినాకినః మహేశ్వరస్య - లీలా యేన స తథోక్తః సన్, బాణైః, అసురాఙ్గనానాం, గణ్డస్థలీః, ప్రోషితపత్త్రరేఖాః నివృత్తపత్త్రరచనాః చకార; తద్భర్తౄన్ అసురాన్ అవధీ దిత్యర్థః; న హి విధవాః ప్రసాధ్యన్తే ఇతి భావః.

ఐరావణాస్ఫాలనవిశ్లథం యః
సంఘట్టయ న్నఙ్గద మఙ్గదేన
ఉపేయుషః స్వా మపి మూర్తి మగ్ర్యా
మర్ధాసనం గోత్ర భిదోఽధితస్థౌ. 73

టీక.—యః = ఏకకుత్స్థరాజు, ఐరా......థం - ఐరావణ = ఐరావతముయొక్క - ఆస్ఫాలన = అప్పళించుటచేత - విశ్లథమ్ = వదులయిన, అఙ్గదమ్ = ఇంద్రుని బాహుపురిని, అఙ్గదేన = తన బాహుపురితో, సంఘట్టయన్ సన్ = ఒరయుచున్నవాఁడై, స్వామ్ = తనదైన, అగ్ర్యాం = శ్రేష్ఠమయిన, మూర్తిమ్ = దేహమును, ఉపే

యుషః = పొందినట్టి, గోత్రభిదః = దేవేంద్రునియొక్క, అర్ధాసనమపి = అర్ధాసనమునుకూడ, అధ్యష్ఠాత్ = ఎక్కెను.

తా.—ఆకకుత్స్థమహారాజు ఆఁబోతురూపమున నున్న యింద్రుని మాత్రమే గాక, శ్రేష్ఠమయిన నిజ దేహమును దాల్చిన యాయింద్రునియొక్క బాహుపురిని ఐరావణగజమును తాటించుటచేత సడలినదానిని తన బాహుపురితో ఒరసికొనుచు అతనియర్ధాసనమునుగూడ, ఎక్కినవాఁడు.

వ్యా.—ఐరావణేతి.—యః కకుత్స్థః, ఐరావణస్య స్వర్గజస్య - ఆస్ఫాలనేన కరతలతాడనేన - శ్లథం శిథిలమ్, అఙ్గదమైన్ద్రమ్, అఙ్గదేన స్వకీయేన సంఘట్టయన్ సంఘర్షయన్, స్వామ్, అగ్ర్యాం, శ్రేష్ఠాం, మూర్తిం, ఉపేయుషోఽపి ప్రాప్తస్యాపి, గోత్రభిదః ఇన్ద్రస్య అర్ధమాసనస్యార్ధాసనమ్ * 'అర్ధం నపుంసక' మితి సమాసః, అధ్యష్ఠాత్ అధిష్ఠితవాన్ * 'స్థాదిష్వభ్యాసేన చాభ్యాసస్యే'తి అభ్యాసస్యవాయేఽపి షత్వం, న కేవలం మహోక్షరూపధారిణః ఇన్ద్రస్య కకుది ఆరురుక్షత్, కింతు నిజరూపధారిణోఽపి ఇన్ద్రస్య అర్ధాసనమితి అపిశబ్దార్థః, అథవా అర్ధాసనమపీత్యపేరన్వయః.

జాతః కులే తస్య కిలోరుకీర్తిః కులప్రదీపో నృపతిర్దిలీపః,
అతిష్ఠదేకోనశతక్రతుత్వే శక్రాభ్యసూయావినివృత్తయే యః 74

టీక.—ఉరుకీర్తిః - ఉరు = గొప్పదైన - కీర్తిః = యశస్సుగలవాఁడును, కులప్రదీపః = వంశప్రకాశకుఁడును, (అయిన), దిలీపః = దిలీపుఁడనెడి, నృపతిః = రాజు, తస్య = ఆకకుత్స్థునియొక్క, కులే = వంశమునందు, జాతఃకిల = పుట్టెనుగదా, యః = ఏదిలీపమహారాజు, శక్రా...యే - శక్ర = ఇంద్రునియొక్క - అభ్యసూయా = అసూయయొక్క - వినివృత్తయే = తొలఁగుటకొఱకు, ఏకో...త్వే - ఏక = ఒకటిచేత - ఊన = కొఱవడిన - శత = నూఱయిన - క్రతుత్వే = యాగములుకలవానితనమందు, అతిష్ఠత్ = ఉండెను.

తా.—ఆ కకుత్స్థుని వంశమందు గొప్ప కీర్తిమంతుఁడును వంశప్రకాశకుఁడును అయిన దిలీపమహారాజు జనించెను గద. ఆదిలీపమహారాజు తొంబదితొమ్మిది యాగములు చేసి నూఱవదానిని ఇంద్రునికి ప్రీతిగా మానినవాఁడు గదా.

వ్యా.—జాత ఇతి.—ఉరుకీర్తిః మహాయశాః, కులప్రదీపః వంశప్రకాశకః, దిలీప ఇతి నృపతిః, తస్య కాకుత్స్థస్య కకుత్స్థస్య, కులే జాతః కిల, యః దిలీపః, శక్రాభ్యసూయాయాః వినివృత్తయే న త్వశక్యతయేతి భావః, ఏకేన ఊనాః శతం క్రతవో యస్య

సః ఏకోనశతక్రతుః - తస్య భావే తత్త్వే, అతిష్ఠత్; ఇన్ద్రప్రీతయే శతతమం క్రతుం అవశేషితవా నిత్యర్థః.

యస్మిన్ మహీం శాసతి వాణినీనాం
నిద్రాం విహారార్ధపథే గతానామ్
వాతోఽపి నాస్రంసయ దంశుకాని
కో లమ్బయే దాహరణాయ హస్తమ్? 75

టీక.—యస్మిన్ = ఏదిలీపమహారాజు, మహీం = భూమిని, శాసతిసతి = పాలించుచుండఁగా, విహా...థే - విహార = క్రీడాస్థానముయొక్క - అర్ధపథే = సగముదారియందు, నిద్రాం = నిద్రను, గతానాం = పొందిన, వాణినీనాం = మత్తలైన చెలువలయొక్క, అంశుకాని = వలువలను, వాతోఽపి = గాలి సయితము, నాస్రంసయత్ = కదలింపలేదో, ఆహరణాయ = దొంగిలించుటకు, కః = ఎవఁడు, హస్తం = హస్తమును, లమ్బయేత్ = చాఁచును.

తా.—ఆదిలీపమహారాజుయొక్క భూపరిపాలనలో క్రీడాస్థానమున కేఁగుచు - డిదారిలో నైపుచే నిద్రితలయిన చెలువల వలువలను గాలి యితము కదలింప దాయెను; ఇఁక కొంగిలించుటకు చేయి యెవఁడు చాఁచును!

వా.—యస్మిన్నితి.—యస్మిన్ దిలీపే, మహీం, శాసతి సతి పరిపాలయతి సతి, విహారస్య క్రీడేతి విహారః క్రీడాస్థానం - తస్య - అర్ధపథే మార్గమధ్యే, నిద్రాం గతానాం, వాణినీనాం మత్తాఙ్గనానాం * 'వాణినీ నర్తకీ మత్తా విదగ్ధవనితాసు చే' తి విశ్వః * 'మత్తా విదగ్ధా వాణినీ స్యా' దిత్యమరశ్చ, అంశుకాని వస్త్రాణి, వాతోఽపి నాస్రంసయత్ నాకమ్పయత్, ఆహరణాయ ఆహర్తుం, కః హస్తం, లమ్బయేత్ ప్రసారయేత్; తస్యాజ్ఞానియన్త్రణా దకుతోభయసంచారాః ప్రజా ఇత్యర్థః; * అర్ధశ్చాసౌ పన్థా శ్చేతి విగ్రహః - సమప్రవిభాగే ప్రమాణాభావాత్ నైకదేశీ సమాసః.

పుత్త్రో రఘు స్తస్య పదం ప్రశాస్తి
మహాక్రతో ర్విశ్వజితః ప్రయోక్తా;
చతుర్దిగావర్జితసంభృతాం యో
మృత్పాత్రశేషా మకరో ద్విభూతిమ్. 76

టీక.—విశ్వజితః = విశ్వజిత్తనెడు, మహాక్రతోః = గొప్పయాగముయొక్క, ప్రయోక్తా = అనుష్ఠాతయైన, తస్య = ఆదిలీమహారాజుయొక్క, పుత్త్రః = కొమరుఁ

డైన, రఘుః = రఘుమహారాజు, పదం = రాష్ట్రమును, ప్రశాస్తి = ఏలుచున్నాఁడు, యః = ఏరఘుమహారాజు, చతు...తాం - చతుః = నాలుగైన - దిక్ = దిక్కుల నుండి - ఆవర్జిత = తేఁబడిన - సంభృత = కూడఁబెట్టఁబడిన, విభూతిం = సంపదను, మృత్పాత్రశేషాం - మృత్పాత్ర = మట్టి ముంతయే - శేషాం=మిగులుగాఁగలదానినిగా, అకరోత్ = చేసెనో.

తా.—ఆదిలీపమహీపాలుని రాజ్యమును ఇప్పుడు తత్పుత్త్రుఁడు రఘుమహారాజు ఏలుచున్నాఁడు; ఈయన నాలుగు దిక్కులనుండి తెచ్చిన ధనసంచయమును విశ్వజిత్తనెడి మహాయాగములో దక్షిణగా వినియోగించి మట్టిముంతతో మిగిలినవాఁడు.

వ్యా.—పుత్త్ర ఇతి.—విశ్వజితో నామ మహాక్రతోః, ప్రయోక్తా అనుష్ఠాతా, తస్య దిలీపస్య, పుత్త్రః రఘుః, పదం పిత్ర్య మేవ, ప్రశాస్తి పాలయతి, యః రఘుః, చతస్పృభ్యో దిగ్భ్యః - ఆవర్జితా ఆహృతా - సంభృతా సమ్యగ్వర్ధితా చ - యా తాం చతుర్దిగావర్జిత సంభృతాం, విభూతిం సంపదం, మృత్పాత్ర మేవ శేషో యస్యా స్తామ్, అకరోత్, విశ్వజిద్యాగస్య సర్వస్వదక్షిణాకత్వా దితి భావః.

ఆరూఢ మద్రీ నుదధీ న్వితీర్ణం
భుజఙ్గమానాం వసతిం ప్రవిష్టమ్
ఊర్ధ్వం గతం యస్య న చానుబన్ధి
యశః పరిచ్ఛేత్తు మియత్తయాఽలమ్. 77

టీక.—అద్రీన్ = కొండలను, ఆరూఢమ్ = ఎక్కినట్టిదియు, ఉదధీన్ = సముద్రములను, వితీర్ణం = దాఁటినట్టిదియు, భుజఙ్గమానాం = సర్పములయొక్క, వసతిం = నివాసమైనపాతాళలోకమును, ప్రవిష్టమ్ = ప్రవేశించినట్టిదియు, ఊర్ధ్వం = స్వర్గాదిలోకమును, గతం = పొందినట్టిదియు, అనుబన్ధి చ = అవిచ్ఛిన్నమును, (అయిన), యస్య = ఏ రఘుమహారాజుయొక్క, యశః = కీర్తి, ఇయత్తయా = ఈపాటిదని, పరిచ్ఛేత్తుం = కొలుచుటకు, నాలమ్ = శక్యమైనదికాదో.

తా.—కొండల నెక్కినదియు, సముద్రములను దాఁటినదియు, పాముల నివాసము యిన పాతాళమును జొచ్చినదియు, స్వర్గాద్యూర్ధ్వలోకములను వ్యాపించినదియు, శాశ్వతమును, అయిన యారఘుమహారాజు కీర్తిని ఇంత అంత అని కొలిచి చెప్ప నలవిగాదు.

వ్యా.—ఆరూఢ మితి.—కించ అద్రీన్ ఆరూఢమ్, ఉదధీన్, వితీర్ణమ్ అవగాహం, సకలభూలోకవ్యాపక మిత్యర్థః, భుజఙ్గమానాం, వసతిం పాతాళం, ప్రవిష్టమ్, ఊర్ధ్వం స్వర్గాదికం, గతం వ్యాప్తమ్, ఇత్థం సర్వదిగ్వ్యాపీ త్యర్థః, అనుబధ్నా తీ త్యనుబన్ధి

చ అవిచ్ఛేది - కాలత్రయవ్యాపకం చే త్యర్థః, అత ఏవ ఏవంభూతస్య యస్య యశః, ఇయ త్తయా దేశతః కాలతో వా కేనచి త్స్థా నేన, పరిచ్ఛేత్తుం పరిమాతుం, నాలం న శక్యమ్.

అసౌ కుమార స్త మజోఽనుజాత స్త్రివిష్టప స్యేవ పతిం జయ న్తః
గుర్వీం ధురం యో భువనస్య పిత్రా ధుర్యేణ దమ్యః సదృశం బిభర్తి. 78

టీక.—అజః = అజుఁడనెడు, అసౌ కుమారః = ఈ పుత్త్రుఁడు, త్రివిష్టపస్య = స్వర్గమునకు, పతిం = ప్రభువైనయింద్రుని, జయ న్త ఇవ = జయంతుఁడువలె, తం = ఆరఘుమహారాజును, అనుజాతః = అనుసరించిపుట్టినాఁడు, దమ్యః = శిక్షణీయుఁడైన, యః = ఏయజమహారాజు, గుర్వీం = గొప్పదయిన, భువనస్య = జగముయొక్క, ధురం = భారమును, ధుర్యేణ = భారమునువహించుచుండిన, పిత్రా = తండ్రితో, సదృశం = సమానముగా, బిభ ర్తి = ధరించుచున్నాఁడో.

తా.—స్వర్గమునకు దొర యగునింద్రునికి జయంతుఁడువలె ఆరఘుమహారాజునకు ఈ యజమహారాజు జనించినాఁడు. ఈయన శిక్షణీయ దశలోనే ఉన్నవాఁడయ్యు భూభారమును చిరకాలమునుండియు వహించుచున్న తండ్రితో సమానముగా తానును వహించుచున్నాఁడు.

వ్యా.—అసా వితి.—అసౌ అజాఖ్యః, కుమారః, త్రివిష్టపస్య స్వర్గస్య, పతి మిన్ద్రం జయ న్త ఇవ * 'జయ న్తః పాకశాసని రి' త్యమరః, తం రఘుమ్, అనుజాతః తస్మా జ్జాత ఇ త్యర్థః - తజ్జాతోఽపి తదనుజాతో భవతి జన్యజనకయో రాన న్తర్యాత్ * 'గత్యర్థాకర్మక శ్లిష శీఙ్ స్థాస వస జ నే' తి క ర్తరి క్తః - సోపసృష్టత్వా త్సకర్మ కత్వమ్ - అహ చా త్రైవ సూత్రే వృ త్తికారః - 'శ్లిషాదయ స్సోపసృష్టాః సకర్మకా భవ న్తీ'తి, దమ్యః శిక్షణీయావస్థః, యః, గుర్వీం భువనస్య ధురం, ధుర్యేణ చిరని రూఢేన, పిత్రా రఘుణా, సదృశం తుల్యం యథా తథా, బిభ ర్తి - యథా కశ్చి ద్వత్స తరోఽపి ధుర్యేణ మహోక్షేణ సమం వహ తీ త్యుపమాలంకారో ధ్వన్యతే * 'దమ్య వత్సతరౌ సమౌ వి' త్యమరః.

కులేన కాన్త్యా వయసా నవేన
గుణైశ్చ తై స్తై ర్వినయప్రధానైః
త్వ మాత్మన స్తుల్య మముం వృణీష్వ
రత్నం సమాగచ్ఛతు కాఞ్చనేన. 79

టీక.—కులేన = వంశముచేతను, కాన్త్యా = లావణ్యముచేతను, నవేన = లేఁత దైన, వయసా = ప్రాయముచేతను, వినయప్రధానైః - వినయ = వినయమే - ప్రధానైః=ముఖ్యముగాఁగలిగిన, తైః తైః గుణైశ్చ = ఆయా శ్రుత శీలాదిగుణములచేతను, ఆత్మనః = నీకు, తుల్యం = తగినవాఁడైన, అముం = ఈయజమహారాజును, త్వం = నీవు, వృణీష్వ = వరింపుము, రత్నం = మణి, కాఞ్చనేన = బంగారముతో, సమాగచ్ఛతు = కూడునుగాక.

తా.—కులముచేతను, లావణ్యముచేతను, యౌవనముచేతను, వినయము లోనుగాఁగల సకలసుగుణములచేతను, నీకు తగినవాఁ డయిన యీ యజమహారాజును నీవు వరింపుము. మీసమాగమము రత్నకాంచనములదియుంబోలె అత్యంతరమణీయముగా నుండును.

వ్యా.—కులే నేతి.—కులేన, కాన్త్యా లావణ్యేన, నవేన వయసా యౌవనేన, వినయః ప్రధానం యేషాం తైః తైః గుణైః శ్రుతశీలాదిభిశ్చ, ఆత్మనః తుల్యం స్వానురూపమ్, అము మజం, త్వం వృణీష్వ; కిం బహునా, రత్నం కాఞ్చనేన, సమాగచ్ఛతు సంగచ్ఛతాం * ప్రార్థనాయాం లోట్, రత్నకాఞ్చనయో రివ అత్యన్తానురూపత్వా ద్యువయోః సమాగమః ప్రార్థ్యత ఇ త్యర్థః.

తతః సునన్దావచనావసానే లజ్జాం తనూకృత్య నరేన్ద్రకన్యా [80
దృష్ట్యా ప్రసాదామలయా కుమారం ప్రత్యగ్రహీత్ సంవరణస్రజేవ.

టీక.—తతః = అంతట, సున...నే - సునన్దా = సునందయొక్క - వచన = మాటయొక్క - అవసానే = తుదను,నరేన్ద్రకన్యా = ఇందుమతి, లజ్జాం = సిగ్గును, తనూకృత్య = కుఱుచపఱిచి, ప్రసాదామలయా - ప్రసాద = మనోనైర్మల్యముచేత - అమలయా = తేట యైన, దృష్ట్యా - చూపుచేత, సంవరణస్రజేవ - సంవరణ=స్వయంవరార్థమయిన - స్రజేవ - మాలికచేతనుంబోలె, కుమారం = అజమహారాజును, ప్రత్యగ్రహీత్ = అంగీకరించెను.

తా.—అంతట సునందయొక్క మాట ముగియఁగానే ఇందుమతి లజ్జను తొలఁగఁద్రోచి ప్రసన్నమైన మనస్సుగలదై తేటయైన చూపుతో అజమహారాజును చూచెను; ఆచూపు అతనిపై వరణమాల్యముపోలె నొప్పారి, ఆచూచుటయె వరించుట యాయెను.

వ్యా.—తత ఇతి.—తతః, సునన్దావచనస్య - అవసానే అన్తే, నరేన్ద్రకన్యా ఇన్దుమతీ, లజ్జాం, తనూకృత్య సంకోచ్య, ప్రసాదేన మనఃప్రసాదేన - అమలయా ప్రసన్నయా, దృష్ట్యా, సంవరణస్రజా స్వయంవరార్థం స్రజేవ, కుమార మజం, ప్రత్యగ్రహీత్ అఙ్గీచకార - సమ్య క్సానురాగ మపశ్య దిత్యర్థః.

సా యూని తస్మి న్నభిలాషబన్ధం
శశాక శాలీనతయా న వక్తుమ్
రోమాఞ్చలక్ష్యేణ స గాత్రయష్టిం
భిత్త్వా నిరాక్రామ దరాళకేశ్యాః. 81

టీక.—సా = ఆయిందుమతీదేవి, యూని = యౌవనవంతుఁడైన, తస్మిన్ = ఆయజమహారాజునందు, అభిలాషబన్ధం - అభిలాష = ప్రేమయొక్క - బన్ధం = ముడిని శాలీనతయా = ధార్ష్ట్యములేమిచేత, వక్తుం = చెప్పుటకు, న శశాక = చాలదాయెను. తథాఽపి = అయినను, అరాళకేశ్యాః = వంకర వెండ్రుకలు కలదైన యా యిందుమతియొక్క, సః = ఆప్రేమముడి, రోమా...ణ—రోమాఞ్చ = గగుర్పాటుయొక్క - లక్ష్యేణ = మిషచేత, గాత్రయష్టిం = దండమువంటిదేహమును, భిత్త్వా = పొడుచుకొని, నిరాక్రామత్ = వెలువడెను.

తా.—లేఁబ్రాయమువాఁడైన యాయజమహారాజునందు తనకుం గలిగినప్రేముడిని ఆయిందుమతి తాను దిట్టగానంపున చెప్పఁజాలకుండెను. కాని అది ఆ కుటిలకుంతలయొక్క పులకలమిషమున దేహమును పొడుచుకొని వెలికి వచ్చెను; అనఁగా పులకలచేత ప్రేమ తెలియవచ్చెను.

వ్యా.—సేతి.—సా కుమారీ ఇన్దుమతీ, యూని తస్మిన్నజే, అభిలాషబన్ధమ్ అనురాగగ్రన్థిం, శాలీనతయా అధృష్టతయా * 'స్యా దధృష్టే తు శాలీన' ఇత్యమరః * 'శాలీనకౌపీనే అధృష్టాకార్యయో' రితి నిపాతః, వక్తుం న శశాక; తథాఽపి అరాళాః వక్రాః - కేశాః యస్యాః సా అరాళకేశీ - తస్యా ఇన్దుమత్యాః, సః అభిలాషబన్ధః, రోమాఞ్చలక్ష్యేణ పులకవ్యాజేన * 'వ్యాజోఽపదేశో లక్ష్యం చే' త్యమరః, గాత్రయష్టిం భిత్త్వా నిరాక్రామత్ - సాత్త్వికావిర్భావలిఙ్గేన ప్రకాశిత ఇత్యర్థః.

తథాగతాయాం పరిహాసపూర్వం
సఖ్యాం సఖీ వేత్రభృ దాబభాషే.
'ఆర్యే వ్రజామోఽన్యత' ఇ త్యథైనాం
వధూ రసూయాకుటిలం దదర్శ. 82

టీక.—సఖ్యాం = స్నేహితురాలయిన యిందుమతీదేవి, తథాగతాయాం సత్యాం = ఆప్రకారము కాఁగా - (అనురాగము నొందఁగా అనుట), సఖీ = చెలియైనది, వేత్రభృత్ = బెత్తమును పట్టుకొనియుండునట్టిది (సునంద), హే ఆర్యే = ఓపూజ్యురా

లా, అన్యతః = మఱియొక రాజుకడకు, వ్రజావః = పోవుదము, ఇతి = అని, పరిహాసపూర్వం = వేళాకోళముగా, ఆబభాషే = పలికెను. అథ = అంతట, వధూః = ఇందుమతీదేవి, ఏనామ్ = ఈసునందను, అసూయాకుటిలం - అసూయా = కోపముచేత - కుటిలం = వంకరగా, దదర్శ = చూచెను.

తా.—ఇందుమతియొక్క యనురాగము ఇట్లు స్పష్టపడఁగా, ప్రతీహారి యగు చెలి సునంద 'ఇంకొక రాజుకడకు పోవుదము, రావమ్మా' అని యామెను ఎగతాళి చేసెను. అందుల కామె సునందను అసూయతో వంకరగా చూచెను.

వ్యా.—త థేతి.—సఖ్యామ్ ఇన్దుమత్యాం,తథాగతాయాం సత్యాం దృష్టానురాగాయాం సత్యా మి త్యర్థః * తథాగ తేతి 'సుప్సు పే'తి సమాసః, సఖీ సహచరీ * 'స ఖ్యశి శ్వీతిభాషాయా మి'తి నిపాతనాత్ జీప్, వేత్రభృత్ సునన్దా, హే ఆర్యే పూజ్యే, అన్యతః అన్యం ప్రతి వ్రజావః, ఇతి, పరిహాసపూర్వమ్ ఆబభాషే, అథ వధూః ఇన్దుమతీ, ఏనాం సునన్దామ్, అసూయయా రోషేణ - కుటిలం, దదర్శ అన్యగమనస్య అసహ్యత్వా దితి భావః.

సా చూర్ణగౌరం రఘునన్దనస్య
ధాత్రీకరాభ్యాం కరభోపమోరూః
ఆసఞ్జయామాస యథాప్రదేశం
కణ్ఠే గుణం మూర్త మి వానురాగమ్. 83

టీక.—కర...రూః - కరభ = కరప్రదేశవిశేషమే - ఉపమ=సాటిగాగల - ఊరూః = తొడలుకలదైన, సా = అయిందుమతి, చూర్ణగౌరం - చూర్ణ = మంగళార్థమైన కుంకుమపొడిచేత - గౌరం = ఎఱ్ఱనయిన, గుణం=మాల్యమును, మూర్తం= మూర్తినొందిన, అనురాగ మివ = ప్రేమనుబోలె, ధాత్రీకరాభ్యాం - ధాత్రీ = దాదియయినసునందయొక్క - కరాభ్యాం = చేతులతో, రఘునన్దనస్య = అజమహారాజుయొక్క, కణ్ఠే = కణ్ఠమునందు, యథాప్రదేశం = సరియైనతావున, ఆసఞ్జయామాస = తగిలించెను.

తా.—కరభ మనఁగా మనికట్టు మొదలు చిటికెనవ్రేలివఱకు నుండుచేతి బయటి భాగము, దానివంటితొడలుగలదైన యాయిందుమతీదేవి, మంగళార్థ మయిన కుంకుమపొడి చూర్ణముచేత నెఱ్ఱనయిన యావరణమాల్యమును మూర్తీభవించిన యనురాగమును బోలె రఘుపుత్రుఁ డయిన యాయజమహారాజుయొక్క కంఠమందు సరియయిన తావున అనౌచిత్యము లేకుండుటకై తనచేతులతోఁగాక దాదిచేతులతో తగిలించెను.

వ్యా.—నేతి.—కరభః కరప్రదేశవిశేషః * 'మణిబన్ధా దాకనిష్ఠం కరస్య కరభో బహి' రిత్యమరః - కరభః ఉపమా యయో స్తౌ ఊరూ యస్యాః సా కరభో పమోరూః * 'ఊరూ త్తరపదా దౌపమ్య' ఇతి ఊఙ్ప్రత్యయః, సా కుమారీ చూర్ణేన మఙ్గళ చూర్ణేన - గౌరం లోహితం గుణం స్రజం, మూర్తం మూర్తిమ న్తమ్, అనురాగ మివ, ధాత్ర్యాః ఉపమాతుః సునన్దాయాః - కరాభ్యాం, రఘునన్దనస్య అజస్య, కణ్ఠే, యథాప్రదేశం యథాస్థానమ్, ఆసఞ్జయామాస ఆసక్తం చకార, న తు స్వకరాభ్యా మనౌచిత్యాత్.

తయా స్రజా మఙ్గళపుష్పమయ్యా విశాల వక్షస్స్థల లమ్బయా సః
అమంస్త కణ్ఠార్పితబాహుపాశాం విదర్భరాజావరజాం వరేణ్యః. 84

టీక.—వరేణ్యః = వరింపనర్హుఁడైన, సః = ఆయజమహారాజు, మఙ్గ...య్యా = (ఇప్పపూవులోనగు) శుభపుష్ప ప్రచురమైన, విశాల...యా - విశాల = వెడందయైన - వక్షస్స్థల = ఱొమ్ముప్రదేశమునందు - లమ్బయా = వ్రేలుచుండెడి, తయా స్రజా = ఆ మాలికచేత, విదర్భ...జాం - విదర్భరాజ = భోజరాజుయొక్క - అవరజాం = చెల్లెలైన యిందుమతీదేవిని, కణ్ఠా...శాం - కణ్ఠ = మెడయందు - అర్పిత = ఉంపఁబడిన - బాహు = భుజములనెడి - పాశాం = త్రాళ్లుగలదానినిగా, అమంస్త = తలంచెను.

తా.—వరణీయుఁడయిన యజమహారాజు తనవెడఁదఱొమ్మున వ్రేలుచున్న యా మధూకాది మంగళపుష్పమాలచేత ఎట్లు ఆనందించె ననఁగా - ఇందుమతి త్రాళ్లతో కట్టినట్లు బాహువులతో తనమెడను కవుంగిలించికొని ఱొమ్ముపయి వ్రేలుచున్నట్లు ఆనందించెను.

వ్యా.—త యేతి—వరేణ్యః వరణీయః ఉత్కృష్టః * 'వృఞ ఏణ్యః,' సః అజః మఙ్గళపుష్పమయ్యా మధూకాదిమఙ్గళకుసుమప్రచురయా, విశాలే వక్షస్స్థలే లమ్బయా లమ్బమానయా, తయా, ప్రకృతయా స్రజా, విదర్భరాజావరజాం భోజానుజామ్ ఇన్దుమతీం, కణ్ఠార్పితౌ బాహూ ఏవ పాశౌ యయా తామ్, అమంస్త * మన్యతే ర్లఙ్, బాహుపాశార్పణసుఖ మన్వభూ దిత్యర్థః.

శశిన ముపగ తేయం కౌముదీ మేఘముక్తం,
జలనిధి మనురూపం జహ్నుకన్యాఽవతీర్ణా;
ఇతి సమగుణయోగప్రీతయ స్తత్ర పౌరాః
శ్రవణకటు నృపాణా మేకవాక్యం వివవ్రుః. 85

టీక.—తత్ర = ఆస్వయంవరస్థానమునందు, సమ...యోః- సమ = తుల్యములైన-గుణ = గుణములు కలిగినయిందుమతీయజులయొక్క - యోగ = కూడికచేతనైన - ప్రీతయః = సంతోషముకలిగిన, పౌరాః = పురజనులు, ఇయం = (అజమహారాజును పొందిన) యీయిందుమతి, మేఘముక్తం - మేఘ = మేఘముచేత - ముక్తం = విడువబడిన, శశినం = చంద్రుని, ఉపగతా = పొందిన, కౌముదీ = వెన్నెల,అనురూపం= తుల్యుఁడైన, జలనిధిం = సముద్రుని, అవతీర్ణా = ప్రవేశించిన, జహ్నుకన్యా=గంగ, ఇతి = అని, నృపాణాం = రాజులకు, శ్రవణకటు = చెవికిచేఁదయిన, ఏక వాక్యం- ఏక = ఒకటియేవిధమైన, వాక్యం = మాటను, వివవ్రుః = స్ఫుటముగాఁ బల్కిరి.

తా.—సమానగుణు లయిన యీయిందుమ త్యజమహారాజుల కూడికకు సంతోషించినవారై పురజనులు 'తనకు తగినవానిని మబ్బువిడిచినచంద్రునింగూడినవెన్నెల సుమా ఈమె, తనకు తగిన వానిని సముద్రుని చొచ్చినగంగ సుమా ఈమె,' అనఁగా అట్లున్నదని అందఱును ఒకటియే మాట పలికిరి. అమాట కడమరాజుల చెవులకు చేఁదుగా నుండెను.

వ్యా.—శశిన మితి— తత్ర స్వయంవరే, సమగుణయో స్తుల్యగుణయో, రిన్దుమతీరఘునన్దనయో ర్యోగేన ప్రీతి ర్యేషాం తే సమగుణయోగప్రీతయః, పౌరాః పురే భవాః జనాః, ఇయమ్ అజమ్ ఉపగతా ఇన్దుమతీ, మేఘైః ముక్తం శశినం శరచ్చన్ద్రమ్, ఉపగతా కౌముదీ, అనురూపం సదృశం, జలనిధి, మవతీర్ణా ప్రవిష్టా, జహ్నుకన్యా భాగీరథీ, తత్సదృశీ త్యర్థః, ఇ త్యేవం నృపాణాం, శ్రవణయోః కటు పరుషమ్, ఏకమ్ అవిసంవాది, వాక్యం, వివవ్రుః స్ఫుట మూచుః. మాలినీవృత్తం - 'ననమయయయుతేయం మాలినీ భోగిలోకై రి'తి లక్షణాత్.

ప్రముదితవరపక్ష మేకత స్తత్
క్షితిపతిమణ్డల మన్యతో వితానమ్,
ఉషసి సర ఇవ ప్రఫుల్లపద్మం
కుముదవనప్రతిపన్ననిద్ర మాసీత్. 86

ఇతి శ్రీ కాళిదాసకృతౌ రఘువంశే మహాకావ్యే షష్ఠ స్సర్గః.

టీక.—ఏకతః = ఒక చోట, ప్రము...క్షం - ప్రముదిత = ఆనంద మొందినదైన - వర = అల్లునియొక్క - పక్షమ్ = వర్గముకలదై, అన్యతః = మఱియొకచోట, వితానం = శూన్యమయిన, తత్ క్షితిపతిమణ్డలం = ఆ రాజ సమూహము, ఉషసి =

వేకువయందు, ప్రఫుల్లపద్మం - ప్రఫుల్ల = వికసించిన - పద్మం = తామరలుగలదై, కుము...ద్రం - కుముద = తెల్లగలువలయొక్క - వన = గుబురుచేత - ప్రతిపన్న = పొందఁబడిన- నిద్రం = ముగుడుటకలిగిన, సర ఇవ = చెఱువు వలె, ఆసీత్ = ఆయెను.

తా.—అంతట ఒకచోట వరుని వంక వారెల్ల సంతసించుచుండిరి, కడమరాజు లెల్ల మఱియొకచోట దుఃఖించుచుండిరి. అట్లున్న యా రాజసమూహము వేకువను ఒక్కెడ వికసించిన తామరలును మఱొక్కెడ ముణుఁచుకొన్న కలువలును గల కొలనిం బురణించుచుండినది.

వ్యా.—ప్రముదితేతి.— ఏకతః ఏకత్ర, ప్రముదితః హృష్టః - వరస్య జామాతుః. పక్షో వర్గో యస్య తత్తథోక్తమ్, అన్యతః అన్యత్ర, వితానం శూన్యం - భగ్నాశత్వాదప్రహృష్టమిత్యర్థః, తత్ క్షితిపతిమణ్డలం రాజమణ్డల, ఉషసి ప్రభాతే, ప్రఫుల్లపద్మం వికసితకమలం, కుముదవనేన - ప్రతిపన్న నిద్రం ప్రాప్త నిమీలనం, సర ఇవ సరస్తుల్య మాసీత్. పుష్పితాగ్రావృత్తమ్.

ఇతి శ్రీ పద వాక్య ప్రమాణ పారావార పారీణ శ్రీ
మహామహోపాధ్యాయ కోలచలమల్లినాథసూరి
విరచితాయాం సంజీవినీసమాఖ్యాయాం
రఘువంశవ్యాఖ్యాయాం
షష్ఠః సర్గః.

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

T

Cl. No. 891.21 Acc. No. 29415

K12P

DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

19 FEB 2001	1/1/87	
	5/9/2	
26 APR 2002	8/u/07	
	12	

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

T Acc. No. 29415

Call No. 891.21 K12R

Author

Title

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

Help to keep the book fresh and clean